*నీవూ బైబిలును అర్థము చేసికోగలవు!*

# ప్రకటన గ్రంధము


బాబ్ యుట్లే

వ్యాఖ్యాన ప్రొఫెసర్

(బైబిలు వ్యాఖ్యానము)


*అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యాన సరళి*

*క్రొత్తనిబంధన, వా. 3బి*


బైబిలు లెసన్స్, మార్షల్, టెక్సాస్

# ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)

| | |
|---|---|
| ఎబి | *యాంకర్ బైబిల్ కామెంటరీస్త, ఎడ్. విలియమ్ ఫోక్స్ వెల్ ఆల్బ్రైట్ అండ్ డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్* |
| ఎబిడి | *యాంకర్ బైబిల్ డిక్షనరీ* (6 శీర్షికలు), ఎడ్, డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్ |
| ఎ కె ఓ టి | *యనలిటికల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్,* జాన్ జోసెఫ్ ఓవెన్స్ |
| ఎ ఎన్ ఇ టి | *ఏన్షియంట్ నీయర్ ఈస్ట్రన్ టెక్ట్స్,* జేమ్స్ బి. ప్రిచర్డ్ |
| బి డి బి | *ఎ హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెక్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్,* ఎఫ్. బ్రౌన్, ఎస్. ఆర్. డ్రైవర్ అండ్ సి. ఎ. బ్రిగ్స్ |
| ఐ డి బి | ది ఇంటర్ప్రెటార్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్ (4 శీర్షికలు), ఎడ్. జార్జి ఎ. బట్రిక్ |
| ఐ ఎస్ బి ఇ | *ఇంటర్నె షనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా* (5 శీర్షికలు), ఎడ్. జేమ్స్ ఒర్ |
| జెబి | జెరూషలేము బైబిల్ |
| జె పి ఎస్ ఓ ఎ | *ది హోలీ స్క్రిప్చర్స్ అకార్డింగ్ టు ది మెసోరెటిక్ టెక్ట్: ఎ* న్యూ ట్రాన్స్లేషన్ (ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరియా |
| కెబి | *ది హీబ్రూ అండ్ యరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్,* లుడ్విగ్ కోహ్లెర్ అండ్ వాల్టర్ బాంగార్టెర్ |
| ఎల్ ఎ ఎమ్ | *ది హోలీ బైబిల్ ఫ్రమ్ ఏన్షియన్ట్ ఈస్ట్రన్ మాన్యుస్క్రిప్ట్స్* (ది పెషిట), జార్జి ఎమ్. లంసా |
| ఎల్ ఎక్స్ ఎక్స్ | సప్ట్యూజింట్ (గ్రీక్-ఇంగ్లీష్), జోన్డర్వాన్, 1970 |
| ఎమ్ ఓ ఎఫ్ | *ఎ న్యూ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్,* జేమ్స్ మోఫాట్ |
| ఎమ్ టి | మెసోరిటిక్ హీబ్రూ టెక్ట్స్ |
| ఎన్ ఎ బి | న్యూ అమెరికన్ బైబిల్ టెక్ట్స్ |
| ఎన్ ఎ ఎస్ బి | న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ |
| ఎన్ ఇ బి | న్యూ ఇంగ్లీష్ బైబిల్ |
| ఎన్ ఇ టి | ఎన్ ఇ టి బైబిల్: న్యూ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్, రెండవ బేటా ముద్రణ |
| ఎన్ ఆర్ ఎస్ వి | న్యూ రెవైజ్డ్ స్టాండర్డ్ బైబిల్ |

| | |
|---|---|
| ఎన్ ఐ డి ఓ టి టి ఇ | *న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎగ్జెసిస్* (5 శీర్షికలు), ఎడ్. విలియమ్ ఎ. వాన్ జెమెరన్ |
| ఎన్ ఐ వి | న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్ |
| ఎన్ జె బి | న్యూ జెరూషలేమ్ బైబిల్ |
| ఓ టి పి జి | *ఓల్డ్ టెస్టమెంట్ పాసింగ్ గైడ్,* టాడ్ ఎస్. బీల్, విలియం ఎ. బాంక్స్ మరియు కొలిన్ స్మిత్ |
| ఆర్ ఇ బి | రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిల్ |
| ఆర్ ఎస్ వి | రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ |
| ఎస్ ఇ పి టి | ది సప్త్యూజింట్ (గ్రీక్-ఇంగ్లీష్), జోర్డెర్వాన్, 1970 |
| టి ఇ వి | టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్, యునైటెడ్ బైబిల్ సొసైటీస్ వారి నుండి |
| వై ఎల్ టి | *యంగ్ లిటరెల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది హోలీ బైబిల్,* రాబర్ట్ యంగ్ |
| జెడ్ పి బి ఇ | *జోర్డెర్వాన్ పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా* (5 శీర్షికలు), ఎడ్. మెరిల్ సి. టెన్నే |

## రచియిత నుండి ఒక మాట:

# ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?

పూర్వకాలమందు ఎప్పుడో గ్రంధకర్త ఆత్మ పూర్ణుడై వ్రాసిన వాటిని సరిగా అర్థం చేసుకోవాలంటే బైబిల్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో యుక్తసిద్ధత మరియు ఆత్మసంబంధిత పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే దేవుడిచ్చిన సందేశాని సరిగా అర్థం చేసుకొని మన కాలానికి తగినట్లుగా అన్వయించుకోగలము.

ఆత్మసంబంధిత విధానం ఎంతో ముఖ్యమై ఉన్నప్పటికీ దీనిని సరిగ్గా నిర్వచించడం ఎంతో కష్టము. దేవునికి మనలను మనము అప్పగించుకోవడము, యదార్ధతతో ఉండడము అనే అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. ఇక్కడ తప్పని సరిగా దేవుని (1) తెలుసుకోవాలి (2) పరిచర్య చేయాలనే (3) తపన కలిగి ఉండాలి. ఈ కొనసాగింపులో ప్రార్ధన, ఒప్పుకోలు, జీవన శైలిని మార్చుకోవాలనే ఆశ ఉండాలి. ఈ ప్రక్రియలో ఆత్మనడిపింపు ఎంతో ప్రధానమై ఉన్నప్పటికి, నిజాయితీ, దైవభీతి కలిగిన క్రైస్తవులు బైబిలును ఎందుకు తప్పుగా అర్థం చేసికొంటున్నారనేది అంతుపట్టని రహస్యం.

యుక్తసిద్ధమైన విధానాన్ని వ్యాఖ్యానించడము చాల సులభం. నిలకడ, అంశము పట్ల నిజాయితీగా ఉండి, మనలను మనము వ్యక్తిగత లేక మతపరమైన పక్షపాతములో పడకుండా కాపాడుకోవాలి. గత అనుభవ సంఘటను బట్టి మనము అందరము కూడా వ్యవస్థీకరించబడ్డాము. ఎవరుగాని తటస్థంగా లేక మధ్యస్థంగా వ్యాఖ్యానించ లేరు. ఇలా పక్షపాత వైఖిరి లేకుండ ఉండాలంటే మూడు మూల వివిరణ సూత్రాలను ఈ వాఖ్యానము స్వాగతిస్తున్నది.

**మొదటి మూల సూత్రం**

బైబిలు లోని పుస్తకం ఎలాంటి ప్రత్యేక చారిత్రాత్మక సందర్భంలో వ్రాయబడినదో గుర్తించడమే మొదటి మూలసూత్రం. తెలియ చెప్పడానికి ఆది గ్రంథకర్తకు ఒక ప్రత్యేక ఉద్దేశము ఒకటి ఉంటుంది. ప్రాచీన, ఆదిమ, దైవావేశిత గ్రంధకర్త తెలియచేయ తలపెట్టిన భావము తప్ప మరొక ఆలోచన మనకు కలగకూడదు. తన భావమే గాని – మన సొంత చరిత్రకు సంబంధించిన, ఆవేశపూరితమైన, సాంస్కృతి పరమైన, వ్యక్తిగత లేక మత పరమైన భావమై ఉండకూడదు – ఇదే కీలకం. వ్యాఖ్యానంతో పాట, దానిని జీవితానికి వర్తింప చేసికోవడం అనేది అంతర్భాగమై ఉండాలి. కాబట్టి దీనిని తనకు తాను ముందు అన్వర్తించుకొని ఆ తరువాత వ్యాఖ్యానించడమే సరియైన పని. బైబిలు యొక్క మూల వాక్యానికి ఒకే ఒక అర్థము ఉంటుందని నొక్కిచెప్పబడింది.

ఆది గ్రంథకర్త ఆత్మ నడిపింపుతో ఆ రోజులలో ఏమి తెలియ చెప్పాలకోన్నాడో అదే అసలు ఉద్దేశము. ఈ ఉన్న ఒకే ఉద్దేశాన్ని విభిన్న సంస్కృతులకు, సందర్భాలకు తగినట్లు అన్వర్తింపచేసికొనే అవకాశము ఉంది. అయితే ఈ అన్వయింపు అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేవశముతో అనుసంధానమై ఉండాలి. దీని కొరకే బైబిలులోని ప్రతి పుస్తకానికి ముందు పరిచయ మాటలతో ఈ వాఖ్యాన అభ్యాసశిక్షణ రూపించ **బడినది.**

**రెండవ మూల సూత్రం**

సాహిత్యానికి సంబంధించిన వాటిని గుర్తించడం రెండవ మూలసూత్రం. బైబిలు లోని ప్రతి పుస్తకం సమకూర్చ బడియున్న ఒక సాధనము. ఒక సత్యాని ఎంచుకొని మరొక సత్యాని విడిచిపెట్టే అధికారము వ్యాఖ్యాతలకు లేదు. అందుచేత ఒక్కొక్క సాహిత్యాన్ని విడమర్చి చెప్పేముందు మొత్తము బైబిలు పూర్తి ఉద్దేశాన్ని మనము అవగాహన చేసికోవాలి. విడి భాగాలు - అధ్యాయాలు, పంక్తులు, వాక్యాలు - పూర్తి అర్థాన్ని ఇవ్వలేవు. వ్యాఖ్యానములో ఊహించిన పూర్తి విషయమే విడి భాగాలకు ప్రేరకము కావాలి. అందుకొరకే విద్యార్థి సులభముగా

విశ్లేషించు కొనుటకు వీలుగా సాహిత్య పద్దులు (పారాగ్రాఫ్లు)గా ఈ వాఖ్యన అభ్యాస శిక్షణ రూపొందించ బడింది. పద్దులు, అలాగే అధ్యాయాల విభజనలు దైవాపేశముచే చేయబడినవి కదు కానీ అవి మనకున్న భావాలను విభజించుకోవడానికి సహాయ పడగలవు.

వాక్యాలు, ఉప వాక్యాలు, అసంపూర్ణ వాక్యాలు లేక పదముల వాటి వాటి స్థాయిలను బట్టి గాక – పద్దుల (పారాగ్రాఫ్ల) స్థాయిని బట్టి మాత్రమే వ్యాఖ్యానించడం ఎంతో కీలకం. అప్పుడు మాత్రమే బైబిలు గ్రంథకర్త ఉద్దేశించిన అర్థాన్ని చెప్పగలము. ఒక అంశాన్ని ఐక్య పరుచుటకు పేరాగ్రాఫ్లు ఒక ఆధారము. దీనినే ఇతివృతం లేక స్థానిక వాక్యం అని అంటారు. పేరాగ్రాఫ్ లోని ప్రతి పదము, అనంపుర్ణ వాక్యము, ఉప వాక్యము, ఏదో ఒక విధముగా ఐక్య సారాంశానికి సంబంధించి ఉంటుంది. అవి దీని యొక్క హద్దు, విస్తరణ, వివరణలను మరియు/లేక ప్రశ్నిస్తాయి. యుక్తమైన వ్యాఖ్యానానికి నిజమైన కీలకము ఏమిటంటే పేరాగ్రాఫ్ వెంబడి పేరాగ్రాఫ్ లలో గ్రంధకర్త ఎలా తన ఆలోచనను సాగించి బైబిలు గ్రంధాన్ని వ్రాసాడో అలాగే మనం కూడా అనుసరించడమే. అలా చేయడానికి విబిన్న ఆధునిక ఇంగ్లీషు తర్జుమాలను విద్యార్థి పోల్చు కోవడానికి వీలుగా ఈ పఠణ వ్యాఖ్యానం రూపొందించబడింది. ఈ తర్జుమాలు విభిన్న తర్జుమా సిద్ధాంతాలను కలిగి ఉన్నాయి గనుక ఈ క్రింది వాటిని ఎన్నుకోవడం జరిగింది.

1. నాల్గవ సారి సవరించి వ్రాయబడిన ది యునైటెడ్ బైబిలు సొసైటిస్ గ్రీక్ టెక్స్ట్ (యు.బి.ఎస్4). ఈ పాఠం ఆధునిక మూల పాఠ పండితుల ద్వారా పేరాగ్రాఫ్ లు చేయబడింది.

2. ది న్యూ కింగ్ జేమ్స్ వర్షన్ (ఎన్.కె.జె.వి) తెక్తుస్ రేసెప్తుస్ అని పిలువబడే గ్రీక్ పారంపర్య చేతివ్రాత ఆధారంగా పదానికి పదం ఉన్నదున్నట్లు తర్జుమా చేయబడింది.

3. ది న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ ఎస్ వి) సరిదిద్దిన పదానికి పదముగా తర్జుమా చేయబడింది. ఇది రెండు ఆధునిక తర్జుమాలకు మధ్యస్థంగా ఉంటుంది. దీని పేరాగ్రాఫ్ల విభజన కథా విషయాన్ని గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

4. ది టుడేస్ ఇంగ్లిష్ వెర్షన్ (టి ఇ వి) యునైటెడ్ బైబిలు సొసైటీ వారిచే ముద్రింపబడిన చలన శీలతకు సరిసమానమైన తర్జుమా. ఇది బైబిలును ఎలా తర్జుమా చేసిందంటే ఒక ఆధునిక ఆంగ్ల భాష మాట్లాడే లేక చదివే వ్యక్తి గ్రీక్ అర్థాలను అవగాహన చేసికొనగలిగేటట్లు చేసింది. పలుమార్లు, ప్రత్యేకించి సువార్తలలో, ఇది విషయాన్ని బట్టి కాకుండా వక్తను బట్టి పేరాగ్రాఫ్ లను విభజించింది. ఎన్ ఐ వి కూడా ఇలాగే చేసింది. వ్యాఖ్యాత ఉద్దేశాలకు ఇది ఉపయోగపడదు. గుర్తించవలసిన ఆసక్తికరమైన విషయము ఏమిటంటే యు బి ఎస్ మరియు టి ఇ వి రెండు కూడా ఒకే వాస్తువికత నుండి ముద్రింపబడినప్పటికి, వాటి పేరాగ్రాఫ్ ల విధానం పేరు.

5. ది జరుసలేము బైబిలు (జె బి) ఫ్రెంచ్ కాతోలిక్ తర్జుమాను ఆధారం చేసుకొని చేయబడిన చలనశీలతకు సరిసమానమైన తర్జుమా. యూరోపు దేశస్థుల కోణంలో పేరాగ్రాఫ్ లను సరి పోల్చుకోవడానికి ఇది చాల సహాయపడుతుంది.

6. 1995 లో ఆధునీకరించి ముద్రించిన న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు (ఎన్ ఏ ఎస్ బి), పదానికి పద వివరణ పేరాగ్రాఫ్ లను అనుసరించింది.

**మూడవ మూల సూత్రం**

బైబిలు పదాలను లేక వాక్యాలను ఆకళింప చేసికొని, వీలైనంత విస్తృతంగా అర్థం చేసికోవడానికి (సెమాటిక్ పరిధి) విభిన్న బైబిలు తర్జుమాలను చదవడమే మూడవ మూలసూత్రం. చాలాసార్లు ఒకే గ్రీకు పదం లేక వాక్యము ఎన్నో రకాలుగా అర్థమవుతుంది. ఈ విభిన్న

తర్జుమాలు గ్రీకు చేతివ్రాతలో ఉన్న తేడాలను గుర్తించి వివరించు కొనడానికి ఉపయోగపడుతాయి. ఇవి మత సిద్ధాంతాలను ప్రభావితం చేయవుగాని, దైవాపేశంతో ఆసలు గ్రంథకర్త వ్రాసిన అసలు పాఠాన్ని ఉన్నది ఉన్నట్లుగా తిరిగి పొందడానికి సహాయ పడుతుంది.

ఒక విద్యార్థి తన విశ్లేషణలను సులభముగా సరి చూసుకోవడానికి ఈ వ్యాఖ్యానము ఉపకరిస్తుంది. ఇది ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి ఉద్దేశింపబడలేదు గాని సమాచారాన్ని అందించడానికి అలాగే ఆలోచనలను రేకెతించడానికి ఇవ్వబడింది. చాలాసార్లు ఇతర తర్జుమాలు మనలను మరీ సంకుచితగా, పిడివాదులుగా, మత వర్గీయులు కావడానికి దోహదపడుతుంటాయి, అలా కాకుండా ఉండటానికి ఇది సహాయపడుతుంది. ప్రాచీన పాఠము ఎంత సందిగ్ధమై ఉందో గుర్తించడానికి వాఖ్యత అనేక తర్జుమాలను పరిగణనలోకి తీసుకోవాలి. బైబిలు ఒక్కటే సత్యానికి మార్గము అని చెప్పుకొనే క్రైస్తవుల మధ్య కొంతైనా అంగీకారము లేకపోవడం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది.

చరిత్రాత్మక బంధీనైన నన్ను ఆ స్థితి నుండి బయటకు తీసికొని వచ్చి, పూర్వ మూలఅంశాల కొరకు పోరాడుటకు ఈ సూత్రాలు నాలో ఒత్తిడి పెంచాయ. మీకు కూడా ఇది ఒక అశీర్వాదకరంగా ఉండగలదని నా ఆశ.

బాబ్ యుట్లే
ఈస్ట్ టెక్సాస్ బాప్తిస్ట్ యునివర్సిటీ
జూన్ 27, 1996

# బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు:

## సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన

క్రింద ఇవ్వబడినది డా. బాబ్ యుట్లే యొక్క వ్యాఖ్యానానికి సంబంధించిన మరియు తన వ్యాఖ్యానానికి ఉపయోగింపబడిన పద్ధతుల యొక్క క్లుప్త వివరణ

[బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు – 40 నిమిషాలు]

మనము సత్యాని తెలిసికోగలమా? అది ఎక్కడ ఉంటుంది? తర్కానుసారముగా దీనిని మనము కనుగొనగలమా? దీనికి అంతిమ ప్రమాణం ఉందా? మన జీవితాలను, మన ప్రపంచాన్ని నడిపించగల సంపూర్ణతలు ఏవి? జీవితానికి అర్థం ఉందా? మనం ఎక్కడికి వెళ్ళుతున్నాము? ఈ ప్రశ్నలు – ఆలోచింపగల ప్రజలను వేధించే ప్రశ్నలు – ఆదికాలము నుండి ఇవి మనుష్యుల మేధస్సులను పట్టి పీడిస్తున్నాయి (ప్రసంగి 1:13-18; 3:9-11). నా జీవిత పరిపూర్ణ కేంద్రియత కొరకు నేను చేసిన నా సొంత పరిశోధన నాకింకా గుర్తుంది. యౌవ్వన వయస్సులోనే నేను క్రీస్తును అంగీకరించాను. ప్రధమంగా దీనికి కారణం మా కుటుంబనకు సంబంధించిన ప్రముఖుల ఇచ్చిన సాక్షాలు. అయితే నేను పెరిగి పెద్దయ్యే కొద్ది నా గురించిన, నా ప్రపంచాన్ని గురించిన నాకున్న ప్రశ్నలు కూడా నాతో పాటు పెద్ద వైనాయి. కేవలం స్వల్పమైన సాంస్కృతిక మతసాంప్రదాయాల కట్టుబాట్లు నేను చదివిన అనుభవాలకు లేక సంఘర్షణలకు పూర్తి అర్థాన్ని ఇవ్వలేక పోయాయి. నేను గందరగోళంతో, పరిశొధనలతో, ఆత్రుతో ఉన్న రోజులు అవి. నేను నివసించే కఠిన ప్రపంచము, మృదువైన నాకు చాలాసార్లు నిరాశనే మిగిల్చింది.

ఈ ముగింపు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని చాలమంది చెప్పుకొన్నారు కానీ పరిశోధించిన తరువాత నేను కనుగొన్నది ఏమిటంటే వీరిచ్చిన సమాధానాలు అన్నీ కేవలము (1) సొంత వేదాంతాలు (2) పురాతన నమ్మకాలు (3)సొంత అనుభవాలు (4) మానసిక ప్రక్రియలను ఆధారం చేసుకొన్నాయి అని. నాకు పరిశీలన, కొంత ఆధారము, కొంత విచక్షణ లాంటి ఆధారాలు నాకున్న ప్రపంచ దృక్పధానికి, సంపూర్ణ కేంద్రియతకు, నా జీవిత ఉద్దేశానికి కొంత మేరకు అవసరము.

ఇవన్ని నేను నా సొంత బైబిలు అధ్యయనంలో కనుగొన్నాను. అటు తరువాత నా నమ్మకాన్ని దృఢపరచుకోనేందుకు ఋజువుల కొరకు వెదకటం ప్రారంభించాను. అందులో భాగంగా నేను కనుగొన్నవి: (1) బైబిలుకు ఉన్న పురావస్తు శాస్త్రముచే నిర్ధారింపబడి నమ్మదగిన చరిత్ర (2) పాత నిబంధనలోని ప్రవచనాల ఖచ్చితత్వం, (3) పదహారు వందల సంవత్సరాల ఉత్పాదన అయిన ఐక్యత గలిగిన బైబిలు సందేశము, మరియు (4) బైబిలుతో నిత్యము ఉన్న సంబంధాన్ని బట్టి జీవితాలు మార్చబడ్డాయి అని చాలామంది నాకు చెప్పిన వారి సొంత సాక్షాలు. క్రైస్తవత్వము ఒక విశ్వాసము మరియు నమ్మకాల ఐక్య పద్ధతి కలిగిఉన్నట్లు ఇది మానవ జీవితం లోని అతి క్లిష్టమైన ప్రశ్నలతో వ్యవహరించగల సామర్ధ్యంము ఇది కలిగి ఉంది. ఇది నాకు విచక్షణ గల చట్రాన్ని మాత్రమేకాదు, బైబిలు విశ్వసంచడానికి నాకు కలిగిన అనుభవ ఉద్రిక్తానందాన్ని, నిలకడను కూడా ఇచ్చింది.

నేను లేఖనాల ద్వారా క్రీస్తును అర్థము చేసికొన్న ప్రకారము నా జీవితానికి పరిపూర్ణత దొరికిందనుకొన్నాను. ఇది ఒక ఉత్తేజక అనుభవము, వ్యాకులము నుండి విడుదల మాత్రమే అయింది. అయినా, ఈ గ్రంధానికి ఇన్ని విభిన్న అర్థాలున్నాయన్న వాదన, మరి ముఖ్యముగా కొన్నిసమయాలలో ఒకే రకమైన సంఘాలు, వివేకాన్ని బోధించే పాఠశాలల లోపలనే ఇవి ఉన్నాయని తెలుసికొన్న మొదట్లో నేనెంత విభ్రాంతికి, బాధకు గురైయ్యానో, నాకింకా గుర్తుంది. బైబిలు యొక్క దైవావేశాన్ని, విశ్వాస్యతను ఉద్ఘాటించుట అనేది కేవలం

ప్రారంభమే గాని,  ముగింపు కాదు. లేఖనము లోని అనేక కష్టమైన భాగాలను చాలామంది భిన్నముగా మరియు ఒకదానితో ఒకటి సంబంధము లేనట్లు వ్యాఖ్యానించి, మాదే న్యాయమైనదని ఆరోపించు కొనుచుండగా వీటిని నేను ఎలా పరీక్షించాలి లేక ఎలా త్రోసిపుచ్చాలి?

ఈ కార్య భారమే నా జీవితానికి ఉన్న గురి, విశ్వాస యాత్రగా మారింది.  క్రీస్తులో నాకున్న విశ్వాసము నాకు తెలిసి ఈ క్రింది వాటిని నాకు కలుగజేశాయి (1) ఇది నాకు గొప్ప సమాధానము మరియు సంతోషము కలిగించింది. నా సాంస్కృతిక తారతమ్యాల మధ్య నా మనస్సు సత్యాల కోసం ఆరాట పడుతూ ఉండేది (ఆధునికతకు ముందు); (2) మత విభేధ వితండవాద పద్ధతులు (ప్రాపంచిక మతాలు); (3) మత శాఖల అహంకారము.  పురాతన సాహిత్యాని వ్యాఖ్యానించడానికి న్యాయమైన అందుబాటు కొరకు నేను వెతుకుతున్నపుడు, చరితాత్మక, సాంస్కృతి పరమైన, మతపరమైన, అనుభవపరమైన పక్షపాతం నాలోనే ఉందని తెలిసికొని ఆశ్చర్యపడ్డాను. చాలాసార్లు కేవలము నా సొంత కోణాలను దృఢపరచుకొనేందుకు బైబిలును చదివేవాడ్ని.  నా సొంత అభద్రతలను అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడేది.  ఇలా చేశానని నాకు తలంపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎన్నటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించుట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావీణ్య తను పొందగలిగాను.  నేను ఏవి చెప్పాలనుకొన్నానో వాటిని చెప్పనీయకుండా నన్ను అడ్డుకోనేవేవో గుర్తించినప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగలిగాను. వాటినుండి పూర్తిగా విడుదల పొందలేదు గాని కొంత సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యాతే అర్థవంతంగా బైబిలు చదవడానికి అతి పెద్ద విరోధి!

నేను బైబిలు చదివేటప్పుడు నాకున్నకొన్ని పూర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవుకూడా,ఒక పాఠకునిగా నాతో పాటు పరిశీలించి, తెలుసు కోవచ్చు:

## I. పూర్వోహాలు

1. ఒక సత్య దేవుడు స్వయంగా తన్నుతాను తెలియజేసికొన్న ఒకే ఒక దైవావేశ గ్రంథం బైబిలు అన్నది నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్రాత్మక నేపధ్యములో, ఒక మానవ గ్రంధకర్త ద్వారా చెప్పబడిన అసలు దైవ గ్రంధకర్త (ఆత్మ) యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించబడాలి.

2. బైబిలు ఒక సామాన్యమైన వ్యక్తికి – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తానే అనుగుణ్యపరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు.  దేవుడు సత్యాన్ని దాచుకోలేదు – మనకు విపులంగా  అర్థం కావాలని ఆశించాడు. కనుక తన కాలపు కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు.  బైబిలును మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని భావము మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో అర్థం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

3. బైబిలు మొత్తానికి ఒకే సమాచారము, ఒకే ఉద్దేశము ఉందని నా నమ్మకము. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే సంధించుకొనదు. కాబట్టే బైబిలుకు మంచి వ్యాఖ్యత ఎవరని అడిగితే అది - బైబిలే.

4. అసలైన మరియు దైవావేశిత గ్రంధకర్త ఇచ్చ ప్రకారం బైబిలు వాక్యాలన్నిటికీ ఒకే అర్థము ఉందని నా నమ్మకము. అసలు గ్రంధకర్త ఉద్దేశము ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్థం కానప్పటికీ, చాలా సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:
    a. సందేశాన్ని వ్యక్తము చేయడానికి ఎన్నుకొనిన పద్ధతి (సాహిత్యానికి సంబంధించిన పద్ధతి)
    b. లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భము

c. గ్రంథము మొత్తములో ఉన్న సాహిత్య సందర్భముతో పాటు ఒక్కొక్క సాహిత్య భాగము
d. ప్రతి వాచిక భాగము, సందేశమంతటితో ఏకీభవించునట్లుగా మూలగ్రంథ రూపకల్పన
e. సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ నిర్మాణము
f. సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలము
g. గ్రంథములోని సమాంతర భాగాలు

గ్రంథంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన విషయాలు మన గురిగా ఉండాలి. బైబిలును అర్థవంతముగా చదవడానికి నేను అనుసరించిన పద్ధతిని వివరించడానికి మునుపు, విభిన్నరకాల వ్యాఖ్యానాలకు కారణమైన యుక్తముకాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వివరిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలిపెట్టాలి:

## II. యుక్తముకాని పద్ధతులు

1. బైబిలు లోని సాహిత్య సందర్భానుచిత గ్రంథాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి పదాలను సయితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశాలతో సంబంధము లేని వివరణలను కూడా సత్యాలనే చెప్పడము. దీనినే మామూలాగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.

2. గ్రంథాల చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులు ఏవైతే మూల గ్రంథానికి కొద్దో గొప్పో లేక అసలు పూర్తిగా బలపరచకుండా ఉంటాయో వాటిని పొందుపరచడం.

3. గ్రంథాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, ఇదేదో ఈ దినపు ఆధునిక క్రైస్తవుల కొరకు వ్రాయబడిన పట్టణ ప్రాతఃకాల వార్తాపత్రిక లాగా చదవడం.


4. పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను, దృష్టాంతాల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉద్దేశముతోగాని, అసలు ఆదిమ శ్రోతలతో గాని సంబంధం లేని తత్వ/వేదాంత జ్ఞానముతో సందేశాన్ని ఇవ్వడము.

5. ఒకని సొంత మతపద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంథకర్త ఉద్దేశాలకు సంభందించి ఉండవో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి, మార్చి వేయడము. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు బైబిలును తనకు అనుకూలముగా మార్చుకొని చదివినప్పుడు. దీనినే మామూలుగా "రీడెర్ రెస్పాన్స్" ("గ్రంథం- నాకు -తోచినట్లు" వ్యాఖ్యానము) అని సూచిస్తారు.

మానవ వ్రాతమూలకాన్నిటిలో, సమాచారాలలో సంబంధమున్న కనీసపు అంతర్భాగాలను మూడు కనుగొనవచ్చు:



గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలురకాల చదివే పద్ధతుల కొరకు వాడేవారు. అయితే దైవావేశమైన బైబిలును ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, సవరించిన క్రింది రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:




వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రికరింప బడింది: మూల గ్రంథకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) "రీడర్ రెస్పాన్స్ " వ్యాఖ్యానము (ఏమి నాకు అర్థమైనదో అది). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మనము ఎప్పుడూ మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, సూచనలు లేనట్లయితే తనిఖీ చేసుకోవడం ఎలా? ఇక్కడే నేను వీలైనంత విలువైన వ్యాఖ్యానాన్ని ఇవ్వడానికి, గ్రంథకర్త యొక్క ఉద్దేశము మరియు మూలగ్రంధ విధానము నాకు సూచనలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం వెలుగులో స్థిరంగా కొనసాగడానికి, పరిశీలించుకోవడానికి, అర్థవంతముగా బైబిలు చదవడానికి, వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి?

### III. అర్థవంతముగా బైబిలు చదవడానికి వీలైన పద్ధతులు

ఈ సందర్భములో ఒకే రకమైన వాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని బైబిలులోని అన్ని వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్థం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేకమైన పుస్తకాలను అర్థం చేసికోవడానికి చదవవలసిన మంచి పుస్తకం ఏదంటే *హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, ముద్రణ: జొన్డెర్వాన్.

మొదట నా విధానము పాఠకుడు పరిశుద్ధాత్మచే వెలిగింపబడుట పైన కేంద్రీకరించాను. ఇలా వెలిగింపబడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వారా జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ అంశాన్ని, పాఠకుని ప్రముఖులుగా ఉంచుతుందే గాని, అధమముగా కాదు. ఇది పాఠకుని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: "బైబిలు వ్యాఖ్యానాలకే పరిమితమైపోయింది" అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైన సందర్భము ఉండాలన్నదే నా విన్నపము. మనము గ్రంథములోని వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను బలపరచుకోవాలి. కనీస పరిశీలకు ఐదు విధానాలు ఉన్నాయి:

1. చారిత్రాత్మక నేపథ్యము
2. సాహిత్య సందర్భము
3. వ్యాకరణ నిర్మాణములు (శబ్దప్రయోగము)

4. సమకాలీన కార్య ప్రయోగం
5. రచనకు సంబంధించిన సాహిత్యము
6. సాహిత్యప్రక్రియ

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనమే అందించకలిగి ఉండాలి. మన విశ్వాసానికి, కార్యాలకు బైబిలు ఒకటే మనకున్న మూలాధారము. విచారకర విషయమేమిటంటే ఇది ఏమైతే బోధిస్తున్నదో లేక నొక్కిచెప్పుతున్నదో దానిసే తరచుగా క్రైస్తవులు అంగీకరించరు. బైబిలు దైవావేశిత గ్రంధమని ఆరోపించుటకొనుట చేత స్వాపజయము, తరువాత ఇది ఏమైతే బోధిస్తుందో లేక ఏదైతే దీనికి అవసరమై ఉందో అది విశ్వాసులు అంగీకరింపకపోవడము! వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

1. మొదటి పఠనావలయం
   a. పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. మరొక విభిన్నతర్జుమాతో మళ్ళీ చదువు, ఈసారి వీలైతే విభిన్న సిద్ధాంతము ఉన్న తర్జుమాలో చదువు
      (1) పద పదానికి (ఎన్ కె జె వి , ఎన్ ఎ ఎస్ బి , ఎన్ ఆర్ ఎస్ వి)
      (2) చలనశీలతతో సరిసమానమైన (టి ఇ వి, జె వి)
      (3) వ్యాఖ్యానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
   b. పుస్తకమంతటిలో ఉన్న మూల ఉద్దేశము కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.
   c. (వీలైతే) ఇతివృత్తాన్నిలేదా మూల ఉద్దేశాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరాగ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని వేరుచేయండి.
   d. ప్రధానమైన సాహిత్యాన్ని గుర్తించు
      (1) పాతనిబంధన గ్రంధం
         a) హీబ్రూ వివరణాత్మకము
         b) హీబ్రూ కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)
         c) హీబ్రూ ప్రవచనాలు (గధ్యము, పధ్యము)
         d) ధర్మశాస్త్ర సాంకేతికాలు
      (2) క్రొత్త నిబంధన
         a) వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తులుల కార్యాలు)
         b) ఉపమానాలు (సువార్తలు)
         c) ఉత్తరాలు/పత్రికలు
         d) అంత్యకాల సాహిత్యాలు
2. రెండవ పఠన వలయం
   a. మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కొరకు వెతకండి.
   b. ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటిలో ఉన్న ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.
   c. మీ ఉద్దేశానికి సంబంధించిన వాక్యాలను పరిశీలించి విశద పరచుకోండి.
3. మూడవ పఠన వలయం

a. మళ్ళీ మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, వ్రాయబడిన బైబిలు గ్రంధములో నుండే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.

b. బైబిలు గ్రంధములో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాల పట్టిక తయారు చేయండి.

(1) గ్రంధకర్త

(2) కాలము

(3) పొందినవారు

(4) వ్రాయడానికి గల ప్రత్యేక కారణం

(5) వ్రాయడానికి గల ఉద్దేశానికి సంబంధించిన సంస్కృతిక కోణాలు

(6) చారిత్రాత్మక ప్రజలు మరియు సంఘటనల సూచనలు

c. బైబిలులో ఏ భాగానైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపొందించుకో. ఇవి చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు. ఇది అసలు గ్రంథకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింపచేస్తుంది.

d. నీవు అధ్యయన ఉపకరణాలను ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

4. నాల్గవ పఠన వలయం

a. ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విభిన్న తర్జుమాలో మరొకసారి చదవండి

(1) పదానికి పదం (ఎన్ కె జె వి, ఎన్ ఎ యస్ బి, ఎన్ ర్ ఎస్ వి)

(2) చలనశీలతకు సరిసమానమైన (టి ఇ వి, జె వి)

(3) భావానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)

b. సాహిత్యము లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి

(1) మళ్ళీ మళ్ళీ వచ్చిన వచనాలు, ఎఫెసి1:6,12,13

(2) మళ్ళీ మళ్ళీ వచ్చిన వ్యాకరణ నిర్మాణాలు, రోమా 8:31

(3) విభేదించు కొనే అంశాలు

c. క్రింద ఇవ్వబడిన అంశాలను గుర్తించండి

(1) ప్రాముఖ్యమైన షరతులు

(2) అసాదారణ షరతులు

(3) ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు

(4) విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు

d. పొంతన ఉన్న సమాంతర విషయాలు కొరకు చూడండి

(1) వీటిని ఉపయోగించి నీ అంశము మీద స్పష్టంగా బొధించగలిగిన విషయాలు చూడండి a) "సిస్టమాటిక్ థియాలజీ" పుస్తకాలు b) అన్వయింప బడిన బైబిళ్ళు c) పదాల పట్టికలు

(2) నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయోమో చూడు. బైబిలు సత్యాలు చాలా తార్కిక పరమైన జతలుగా ఉంటాయి. బైబిలు యొక్క బిగువును పూర్తిగా అర్ధం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిలు మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్ధం కొరకు వెతకాలి.

(3) ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకములో ఉన్న సమంతరాల కొరకు చూడండి. బైబిలు తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త, ఒకే ఆత్మ.

e. చారిత్రాత్మక పరిస్థితులను మరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.

(1) అధ్యయన బైబిళ్ళు

(2) బైబిలు యొక్క సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.

(3) బైబిలు ఉపోద్ఘాతాలు

(4) బైబిలు వ్యాఖ్యానాలు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుటకు గతము మరియు వర్తమాన విశ్వసించిన సమాజాన్ని ఆహ్వానించు).

## IV. బైబిలు వ్యాఖ్యానాన్ని అన్వయించుకోవడం

ఈ సమయంలో అన్వయింపు వైపు తిరుగుదాము. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్ధం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి. నేను బైబిలు యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిలు అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని ఈ రోజులకు అన్వర్తించుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాలము మరియు తర్కము ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి. దాని కాలములో బైబిలు ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తించుకోలేము. బైబిలు వాక్యాలు అర్థం కాకపోతే అవి ఎప్పటికి అర్థం కావు.

పేరాగ్రాఫ్ స్థాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3) నీ నడిపింపు. దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో ఉండకూడదు. సందర్భాలను బట్టి పదాలకు అర్థం ఉంటుంది; అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థము యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకూడిన దైవావేశిత వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపింపును కేవలము మనము అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపబడడమంటే దైవావేశితము పొందడమని <u>కాదు</u>. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంధకర్త ఉద్దేశానికి మనలను మనము అప్పచెప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తము రచన యొక్క సహజ ఉద్దేశానికి సంబంధించి దరఖాస్తు ఉండాలి. ప్రత్యేక సాహిత్య భాగాలు మరియు పేరాగ్రాఫ్ స్థాయిలు, ఆలోచనల యొక్క ఉత్పత్తి.

మన దైనందిక వ్యవహారములు మన బైబిలు వ్యాఖ్యానము కాకూడదు, బైబిలునే మాట్లాడనివ్వాలి. ఇలా చేయాలంటే మనము అంశము యొక్క సూత్రాల వైపునకు లాగబడాలి. అంశము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ. దురదృష్టవశాత్తు చాలాసార్లు మన సిద్ధంతాలు కేవలం "మన" సిద్ధాంతాలే - పాఠ్యము యొక్క సిద్ధంతాలు కావడము లేదు.

బైబిలుని అన్వయించు కొనేటప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిలు వాచనానికి ఒకే ఒక భావమే అర్థవంతమైనది. అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో ఆదే భావమై ఉండాలి. ఈ ఒక్క భావము నుండే అవసరమైన అనేక అర్థాలు ఉత్పత్తి అవుతాయి. అన్యయించుకొనే వారి అవసరాలను ఆధారం చేసికొని అర్థాలు ఉన్నా అవి అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

## V. ఆత్మ వైపుగా వ్యాఖ్యానము

ఇప్పటివరకు నేను వాఖ్యనము మరియు అన్వర్తింపులలో చేరిక ఉండే తర్కము మరియు పాఠ్య అనుసరణలను గురించి తర్కించాను. ఇప్పుడు ఆత్మ వైపుగా ఉన్న వ్యాఖ్యానమును గురించి క్లుప్తంగా వివరిస్తాను.

1. ఆత్మ సహాయము కొరకు ప్రార్థించండి (1 కొరింథి. 1:26-2:16).
2. వ్యక్తిగత క్షమాపణ మరియు తెలిసి మరింత ఆశ కలగాలని ప్రార్థించండి (చూ. కీర్త. 19:7-14; 42:1; 119:1 సగము).చేసిన పాపముల పరిహారము కొరకు ప్రార్థించండి (చూ. 1 యోహాను 1:9)
3. దేవుని గురించి తెలిసుకోవడానికి
4. వెంటనే మీ సొంత జీవితానికి ఏ నూతన దృక్పధాన్నైనా అన్వయింపజేసికోండి .
5. వినయముగా ఉండి నేర్చుకోవాలనే తపన కలిగి ఉండండి.

తర్క విధానాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాన్ని రెంటిని సమతూల్యము చేయడము చాల కష్టం. ఈ రెంటిని సమతౌల్యము చేయడానికి క్రింద ఇవ్వబడిన ఉదాహరణలు నాకు సహాయపడ్డాయి:

1. జేమ్స్ డబ్ల్యు. సైర్, *స్క్రిప్చర్ ట్విస్టింగ్*, పేజీలు.17-18 నుంచి:

   “దేవుని ప్రజల మనసులకు వెలిగింపు వస్తుంది – కేవలము ఒక ఆత్మ కార్యమే కాదు. బైబిలుపరమైన క్రైస్తవ్యములో గురు తరగతులు ఉండవు, వెలిగించము గాని ఉండదు, సరియైన వ్యాఖ్యానము తీసికొని వచ్చే ప్రజలు ఉండరు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి, ఆత్మ నడిపింపు కలిగి ఉంటే వారు దానిని ఒక హోదాగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నా, వ్యాఖ్యానించడానికి బైబిలే అధికారి. దాని ద్వారానే ఒకరు నేర్చుకోవాలి, తీర్మానించాలి ప్రతిపాదించాలి. సంగ్రహించి చెప్పాలంటే బైబిలంతటి మీద నాకు కలిగిన ఊహ ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు పరచిన సత్యము. అది మాట్లాడే విషయాలకు అదే చివరి అధికారి. ఇదేమి అర్ధము కాని ఒక అద్భుతము కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్ధమవుతుంది.”

2. బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, *ప్రొటెస్టంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్*, పే. 75:
   కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిలు చదవాలంటే అందులోని వ్యాకరణము, చరిత్ర అర్ధం చేసికోవడం చాలా అవసరము. “బైబిలును ఒక దేవుని పలుకులా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బొటని వేలిపైన లేచి – ఆతృతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిలును ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక ఒక పాఠ్య పుస్తకంలాగా, లేక ఒక ఆచారముగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు.”

3. హెచ్. హెచ్. రోలె *ది రెలెవెన్సె ఆఫ్ ది బైబిల్*, పే. 19 లో చెప్పినట్లు:
   “కేవలం జ్ఞానంతో బైబిలుని అర్థం చేసికొన్నంత మాత్రాన అందులోని సంపదనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవని కాదు గాని పూర్తి అర్థానికి అవి మాత్రమే సరిపోవు. ఆ ఆత్మ సంబంధ అవగాహనకు మేధస్సుకు మించిన మరికొంత ఏదో అవసరమై ఉంది. ఆత్మ విషయాలను గ్రహించడానికి ఆత్మే అవసరమై ఉంది. బైబిలు విద్యార్థులు ఆత్మ విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగి ఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆతృత కలిగి వాళ్ళను వారు దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి. గ్రంధాలన్నిటిలోని అత్యున్నత సంపదను స్వాధీనపరచుకోవాలి.”

## VI. ఈ వ్యాఖ్యానము యొక్క పద్ధతి

అధ్యయన వ్యాఖ్యాన శిక్షకుడు ఈ క్రింది పద్ధతుల ద్వారా మీ వ్యాఖ్యాన విధానాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపొందించ బడినది:

1. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి. “చదివే ప్రక్రియ #3” చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.
2. ప్రతి అధ్యాయ ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి.  విద్యా విభాగాలు ఎలా నిర్మించబడ్డాయో చూడడానికి ఇవి మీకు సహాయం చేస్తాయి.
3. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేక అధునిక తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:
    a. ది యునైటెడ్ బైబిలు సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (యు బి ఎస్)
    b. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు, 1995 అధునిక (ఎన్ ఎ ఎస్ బి)
    c. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (ఎన్ కె జె వి)
    d. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ ఎస్ వి)
    e. టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (టి ఇ వి)
    f. ది జెరూసలెం బైబిలు (జె బి)

పేరాగ్రాఫ్ విభజనలు దైవపేశంతో జరిగినవి కావు.  అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునిక తర్జుమాలను పోల్చి, అసలు గ్రంథకర్త ఉద్దేశాన్ని విశ్లేషించగలిగాము.  ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగి ఉంది. దీనిని “విషయ వాక్యము” లేక “మూల వాక్యము యొక్క కేంద్రము” అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైన వ్యాఖ్యానించినా, బోధించినా, ఉపన్యసించినా ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్, దాని చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల
ముఖ్యము.  దైవావేశుడైన అసలు గ్రంథకర్త అంశము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.

4. బాబ్ యొక్క వ్యాఖ్యాన నోట్స్ వాక్యము వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:
    a. సాహిత్య విషయాలు
    b. చారిత్రాత్మక, సాంస్కృతిక దృక్పధాలు
    c. వ్యాకరణ సమాచారము
    d. పదముల ధ్యానము
    e. సంభందించిన సమాంతర వాక్యాలు
5. కొన్ని ముఖ్య వ్యాఖ్యాన సందర్భాలలో, అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:
    a. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (ఎన్ కె జె వి), ఇవి “టెక్సుస్ రేసెప్తుస్” చేతివ్రాత విషయాలను అనుసరించింది.
    b. ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి     వాక్యం పునర్విమర్శ
    c. ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (టి ఇ వి), ఇది అమెరికన్ బైబిలు సొసైటి నుంచి క్రియాశీలక సరియైన  తర్జుమ.

d. ది జెరూసలెం బైబిలు (జె బి), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమా.

6. ఎవరైతే గ్రీకు భాషను చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించడానికి ఇది సహాయ పడుతుంది.

a. చేతివ్రాతల తేడాలు

b. పదాల అర్థాలకు ప్రత్యామ్నాయాలు

c. మరియు కట్టడాలు మరియు వ్యాకరణ సమస్యలు

d. సంధిగ్ధమైన విషయాలు ఈ సమస్యలను ఇంగ్లీష్ తర్జుమాలు పరిష్కరించ నప్పటికీ, అవి మరింత లోతుగా చదవడానికి ఉంచబడ్డాయి.

e. ప్రతి అధ్యాయ ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయాలలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాన్ని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

# ప్రత్యేక అంశము: భౌష్యత్తు యొక్క పాతినిబంధన భావికథనాలు వర్సెసె కొత్తనిబంధన భావికథనాలు

(ప్రకటన గ్రంధానికి "కీలకమైన పరిచయము")

అనేక సంవత్సరాల నా పరలోక శాస్త్రము యొక్క అధ్యయనం తరువాత నేను తెలిసికొన్నదేమిటంటే, చాలా మంది క్రైస్తవులుకు ఒక పద్ధతి ప్రకారమైన, అభివృద్ధి చెందిన అంత్యకాలవృత్తాంతాలు లేవు, లేదా పెంపొందించుకోవాలసే ఆశ లేదు. కొంతమంది ఎవరైతే దీనిమీద మనసు ఉంచారో లేక ఈ క్రైస్తవత్వములో పండిపోయి ఉన్నారో వారు సిద్దాంతపరమైన, మేధస్సుపరమైన, లేక మతశాఖల కారణాల వలన దీనిపైన మనస్సు ఉంచారు. ఈ క్రైస్తవులు ఇది ఎలా సమాప్తమవుతుందో అనే విషయాల మీద నలుగగొట్టబడి, ఏదో రకంగా సువార్త యొక్క అత్యవసరత కోల్పోయారు! విశ్వాసులు దేవుని యొక్క మరణాంతరపరమైన (అంత్యకాల) ప్రక్రియకు గురికారు, అయితే వారు సువార్త ఆదేశాలలో పాల్గొనలేదు (చూ. మత్తయి 28:19-20; లూకా 24:46-47; అ.కా. 1:8). చాలామంది విశ్వాసులు క్రీస్తు రెండవరాకడను మరియు దేవుని అంత్యకాల పరిసమాప్తి యొక్క వాగ్ధానాలను నొక్కిచెపుతారు. అనేక బైబిలుపరమైన విరుద్ధ వైపరీత్యాల నుండి వచ్చిన ఈ ఐహిక పరిసమాప్తి ఎలా అర్థము చేసికోవాలన్న దానిపై విశ్లేషణాత్మక సమస్యలు తలెత్తాయి (**ప్రత్యేక అంశము: లేఖనాలలోని వైపరీత్యాలు (Special Topic: Paradox in Scripture)** చూడుము).

1. పాత ఒడంబడిక ప్రవచన నమూలు మరియు క్రొత్త ఒడంబడిక అపోస్తుల నమూనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత
2. బైబిలు యొక్క ఏకదేవారాధన (అందరికి ఒకే దేవుడు) మరియు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (ఒక ప్రత్యేక జనాగం) ల మధ్య ఉన్న ఉద్రిక్తత
3. బైబిలుపరమైన షరతులు కోణములోని ఒడంబడికలు మరియు వాగ్ధానాలు ("ఇలా అయితే. . .అప్పుడు") మరియు పతనమైన మానవాళి విమోచనకు దేవుని షరతులు లేని విశ్వసనీయతల మధ్యనున్న ఉద్రిక్తత
4. తూర్పసమీప సాహిత్యప్రక్రియలు మరియు ఆధునిక ప్రాశ్చాత్య సాహిత్య నమూనాల మధ్య ఉన్న ఉద్రిక్తత
5. దేవుని యొక్క రాజ్యము వచ్చింది, ఇంకా రాబోతున్న అనే విషయాల మధ్య ఉన్న ఉద్రిక్తత
6. క్రీస్తు త్వరగా రానున్నాడు మరియు మొదట కొన్ని సంఘటనలు జరగాలి అనే విశ్వాసాల మధ్య ఉద్రిక్తత.

ఒక్కొక్కటిగా ఈ ఉద్రక్తలను గురించి చర్చిద్దాము.

**మొదటి ఉద్రిక్తత** (పా.ని. జాతి, దేశ, మరియు భౌగోళిక తరగతులు వర్సెస్ ప్రపంచమంతా ఉన్న విశ్వాసులు)

పా.ని. ప్రవక్తలు పాలస్తీన కేంద్రాయముగా యెరూషలేములోని యూదా రాజ్యము పునర్నించబడి, భూజనులందరూ అక్కడ సమకూడి దావీదు వంశ పరిపాలకుని స్తుతించి, సేవచేస్తారు అని ప్రవచించారు కానీ యేసు గానీ లేక మరే ఇతర అపోస్తలులు గానీ ఈ అజెండా మీద గురి పెట్టలేదు. పా.ని. దైవావేశిత గ్రంధము కాదా (చూ. మత్తయి 5:17-10)? క్రొ.ని. గ్రంధకర్తలు కీలకమైన అంత్యాకాల సంఘటనలను వదిలేశారా?

ప్రపంచ అంతము గురించిన సమాచారము పొందడానికి కొరకు అనేక ఆధారాలు ఉన్నాయి.

1. పా.ని. ప్రవక్తలు (యెషయా, మీకా, మలాకీ)
2. పా.ని. అంత్యకాల గ్రంధకర్తలు (చూ. యెహెజ్కేలు 37-39; దానియేలు 7-12; జకర్యా)
3. నిబంధనల మధ్యాకాల, ప్రసిద్ధికాని యూదా అంత్యకాల గ్రంధకర్తలు (I ఈనోకు వలె, ఇది యూదాలో సూచించబడింది)
4. స్వయాన యేసే (చూ. మత్తయి 24; మార్కు 13; లూకా 21)
5. పౌలు రచనలు (చూ. 1 కొరింథీయులకు 15; 2 కొరింథీయులకు 5; 1 థెస్సలోనీయకులకు 4-5; 2 థెస్సలోనీయకులకు 2)

6. యోహాను రచనలు (1 యోహాను మరియు ప్రకటన గ్రంధము)

ఇవన్నీ స్పష్టంగా అంత్యకాల ప్రక్రియను బోధిస్తున్నాయా (సంఘటనలు, కాలక్రమము, వ్యక్తులు)? ఒకవేళ బోధించకపోతే, ఎందుకు? అవన్నీ దైవావేశితాలు కావా (యూదాతత్వ నిబంధనమధ్యకా రచనలు తప్ప)?

ఆత్మ పా.ని. గ్రంధకర్తలకు వారు అర్థము చేసికోగలిగిన పదాలతో మరియు వర్గాలతో సత్యాలను బయలుపరచింది. ఏదిఏమైనా, వృద్ధిక్రమానుసార బయలుపాటుల ద్వారా పరిశుద్ధాత్మ ఈ పా.ని. పరలోకశాస్త్ర అంశాలను ఒక అంతర్జాతీయ అవకాశంగా విస్తురపరచింది ("క్రీస్తు యొక్క మర్మము," చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇక్కడ కొన్ని సంబంధిత ఉదాహరణలు ఇవ్వబడ్డాయి:

1. పా.ని.లో యెరూషలేము పట్టణము దేవుని ప్రజలకు సాదృశ్యముగా చెప్పబడింది (సీయోను), అయితే క్రొ.ని. లోనికి ఇది ఒక మారుమనస్సు పొందివారు, విశ్వసించే మానవులందకి దేవుని అంగీకారాన్ని తెలియపరచే పదము వలె ప్రదర్శించబడింది (ప్రకటన 21-22 లోని "క్రొత్త యెరూషలేము"). దేవుని నూతన ప్రజల (విశ్వసించే యూదులు మరియు అన్యులు) లోనికి శాబ్ధిక, భౌతిక పట్టణము సిద్ధాంతపరమైన విస్తరణ, ఆ.కా. 3:15 లోని పతనమైన మానవాళి విమోచనకు దేవుని వాగ్ధానము ఒక నీలినీడగా ఉంది. అబ్రహాము ఇచ్చిన పిలుపులో కూడా అన్యులు ఇమిడి ఉన్నారు (చూ. అ.కా. 12:3; నిర్గ. 19:5). ప్రత్యేక అంశము: యెహోవా నిత్యవిమోచన ప్రణాళిక చూడుము.
2. పా.ని.లో చుట్టుప్రక్కలున్న పురాతన తూర్పుసమీక జనములు దేవుని ప్రజల శత్రువులుగా ఉన్నారు, అయితే క్రొ.ని. వారు అవిశ్వాస, దేవునివిరోధ, సాతానుతరుపున ప్రేరేపింపబడిన వారందరూ విరోధులుగా విస్తరింపబడ్డారు. యుద్ధము ఒక భౌగోళిక, ప్రాంతీయ ఘర్షణ నుండి విశ్వవ్యాప్త, జగత్సంబంధానికి కదలిపోయింది (చూ. కొలస్సీయులకు వ్రాసిన పత్రిక).
3. పా.ని.లో ఎంతో ప్రాముఖ్యమైన వాగ్దాన దేశము (ఆదికాండము యొక్క పితృక్రమానుగత వాగ్ధానాలు, చూ. అ.కా. 12:7; 13:15; 15:7,15,16; 7:8) ఇప్పుడు భూమి అంతటికి మారింది. క్రొత్త యెరూషలేము తిరిగి సృష్టించబడ్డ భూమికి దిగి వచ్చింది, కానీ ప్రత్యేకించి కేవలము తూర్పు సమీపానికి మాత్రమే కాదు (చూ. ప్రకటన 21-22).
4. విస్తరించబడినవిగా ఉన్న మరికొన్ని పా.ని. అంశాలకు కొన్ని ఉదాహరణలు ఏవంటే
    a. అబ్రహాము సంతానము ఇప్పుడు ఆత్మీయ సున్నతి పొందినవారు (చూ. రోమా 2:28-29)
    b. నిబంధన ప్రజలలో ఇప్పుడు అన్యులు కూడా కలిశారు (చూ. హోషియా 1:10; 2:23 వచనాలు రోమా. 9:24-26లో, అలాగే లేవీ. 26:12; నిర్గ. 29:45 వచనాలు 2 కొరింథీ. 6:16-18లో మరియు నిర్గ. 19:5; ద్వితీ. 14:2 వచనాలు తీతు 2:14లో సూచించబడ్డాయి)
    c. దేవాలయము ఇప్పుడు యేసు (చూ. మత్తయి 26:61; 27:40; యోహాను 2:19-21) మరియు తన ద్వారా స్థానిక సంఘాలు (చూ. 1 కొరింథీ. 3:16) లేక వ్యక్తిగత విశ్వాసి (చూ. 1 కొరింథీ. 6:19)
    d. చివరికి ఇశ్రాయేలు మరియు దాని లక్షణాలుగా చెప్పబడిన పా.ని. పదాలు కూడా ఇప్పుడు దేవుని ప్రజలందరినీ సూచిస్తున్నాయి (అది., "ఇశ్రాయేలు," చూ. రోమా 9:6; గలతీ. 6:16, అది., "యాజకరాజ్యము," చూ. 1 పేతురు 2:5, 9-10; ప్రక. 1:6)

ప్రవచనాత్మక నమూనాలు నెరవేర్చబడ్డాయి, విస్తరించబడ్డాయి మరియు ఇప్పుడు మరింత చేరిక అయ్యాయి. యేసు మరియు అపోస్తుల గ్రంధకర్తలు అంత్యకాలాన్ని పా.ని. ప్రవక్తలు ప్రదర్శించిన విధానములో ప్రదర్శించలేదు (చూ. మార్టిన్ వ్యాన్గార్డెన్, ది *ఫ్యూచర్ ఆఫ్ ది కింగ్డమ్ ఇన్ ప్రాఫసీ అండ్ ఫెల్ఫిల్మెంట్*). ఆధునిక విశ్లేషకులు ఎవరైతే పా.ని. నమూలాను అక్షరాక్షరము లేక నిర్ణాయకంగా చేస్తున్నారో వారు ప్రకటన గ్రంధాన్ని సరిగ్గా యూదుల గ్రంధముగా త్రిప్పి, పరమాణూకరించబడిన, స్పష్టతలేని యేసు మరియు పౌలు వచనాలను దానికి సరిపడే అర్థానికి బలవంతపెట్టుతున్నారు! క్రొ.ని. గ్రంధకర్తలు పా.ని. ప్రవక్తలను

ఖండించకూడదు, కానీ వారి అంతిమ అంతర్జాతీయ భావాలను చూపించగలగాలి. యేసు లేక పౌలు యొక్క మరణానంతర జీవశాస్త్రానికి క్రమబద్ధమైన, తాత్విత పద్ధతులు లేవు. వారి ఉద్దేశ్యాలు ప్రాధమికంగా విమోచన లేక గురుసంబంధితాలు.

ఏది ఏమైనా, క్రొ.ని. లోకూడా ఉద్రిక్తత చోటుచేసికొని ఉంది. మరణానంతర జీవినచరిత్రకు సంబంధించిన సంఘటనలలో స్పష్టమైన ద్వైహికాలు లేవు. అనేక విధాలుగా ప్రకటన గ్రంధము యేసు భోదలకు బదులు పా.ని.ఊహాభావాలను ఆశ్చర్యరీతిగా ఉపయోగించుకొంది (చూ. మత్తయి 24; మార్కు 13)! ఇది యెహెజ్కేలు, దానియేలు, జకర్యా ప్రారంభించిన సాహిత్యప్రక్రియలు అనుసరించింది, అయితే ఇవి బాగా నిబంధనమధ్యకాలములో ఎక్కువగా అభవృద్ధి చెందాయి (యూదా అంత్యకాల సాహిత్యము). ఇది బహుశా పాత మరియు కొత్త ఒడంబడికలను కలపడానికి యోహాను విధానము కావచ్చు. ఇది తరతరాలు మానవుని తిరుగుబాటు విధానము మరియు విమోచించుటకు దేవుని అంకితభావమును తెలియజేస్తున్నది! కానీ ఇది పా.ని. భాష, వ్యక్తులు, సంఘటనలను ఉపయోగించుకొన్నప్పటికి, ఇది వాటిని మొదటి శతాబ్ద రోము వెలుగులో తిరిగి విశ్లేషించింది (చూ. ప్రకటన 17).

**రెండవ ఉద్రిక్తత** (ఏకదేవతారాధన వర్సెస్ ప్రజలను ఎన్నుకొనుట)

బైబిలుపరమైన ఉద్ఘాటన ఒక వ్యక్తి, ఒక ఆత్మ, ఒక సృష్టికర్త-విమోచకుడైన దేవుని మీద ఉంది (చూ. నిర్గ. 8:10; యెషయా 44:24; 45:5-7,14,18,21-22; 46:9; యిర్మీయా 10:6-7). తన కాలములో పా.ని. యొక్క ప్రత్యేక దాని ఏకదేవతారాధన (**ప్రత్యేక అంశము: ఏకదేవతారాధన ,** చూడుము **(Special Topic: Monotheism)** (**ప్రత్యేక అంశము: లేఖనాలలోని వైపరీత్యాలు (Special Topic: Paradox in Scripture)** చుట్టుప్రక్కలుండిన వారంతా బహుదేవతారాధకులు. దేవుని ఏకత్వము పా.ని. బయలుపాటు యొక్క గుండె (చూ. ద్వితీ. 6:4). సృష్టి తన పోలిక మరియు స్వరూపములో చేయబడిన మానవాళి మరియు దేవుని సహవాసమునకు ఒక వేదికగా ఉద్దేశింపబడింది (చూ. ఆ.కా. 1:26-27). ఏదిఏమైనా, మానవాళి తిరగబడింది, దేవుని ప్రేమకు, నాయకత్వానికి, ఉద్దేశ్యానికి విరోధంగా పాపము చేసింది (చూ. ఆదికాండము 3). దేవుని ప్రేమ మరియు ఉద్దేశ్యాలు స్థిరమైనవి మరియు యదార్ధమైనవి కాబట్టి ఆయన పతనమైన మానవాళిని విమోచించడానికి వాగ్దానము చేశాడు (చూ. ఆ.కా. 3:15)!

ఎప్పుడైతే దేవుడు మానవాళిని చేరడానికి ఒక వ్యక్తి, ఒక కుటుంబము, ఒక జాతిని ఎన్నుకొన్నాడో అప్పుడే ఉద్రిక్తత బయలుదేరింది. దేవుడు అబ్రహామును (చూ. ఆదికాండము 12; 15; 17; 18) మరియు యూదులను యాజకరాజ్యముగా (చూ. నిర్గ. 19:4-6) ఎన్నుకోవడమును బట్టి సేవకు బదులు గర్వము, చేరికకు బదులు మినహాయింపులకు కారణమైంది. అబ్రహాముకు దేవుడిచ్చిన పిలుపులో మానవాళి అందరి ఆశీర్వాదము ఉద్దేశింపబడి ఉంది (చూ. ఆ.కా. 12:3). పా.ని.లోని ఎన్నికలు పరిచర్యకే గాని రక్షణకు కాదు అనే విషయం గుర్తుంచుకోవాలి, ఉద్ఘాటించాలి. ఇశ్రాయేలీయులందరూ దేవునితో సరిగా లేదు, కేవలము వారి జన్మహక్కును బట్టి ఎప్పుడూ నిత్యపరమైన రక్షణ పొందలేదు (చూ. యోహాను 8:31-59; మత్తయి 3:9), అయితే వ్యక్తిగత విశ్వాసము మరియు విధేయతను బట్టి మాత్రమే రక్షింపబడ్డారు (చూ. ఆ.కా. 15:6 వచనాలు రోమా 4:3,9,22; గలతీ. 3:6లో సూచించబడ్డాయి. ఇశ్రాయేలీయులు వారి కర్తవ్యాన్ని పోగొట్టుకొన్నారు (ఇప్పుడు సంఘము యాజకసమూహముగా ఉంది, చూ. ప్రక. 1:6; 1 పేతురు 2:5,9) ఇంకా ఆదేశము ఆధిక్యతగా, పరిచర్య ప్రత్యేకతగా మారిపోయాయి! దేవుడు అందరినీ ఎన్నుకోవడానికి ఒకనిని ఎన్నుకొన్నాడు!

**మూడవ ఉద్రిక్తత** (షరతులున్న ఒడంబడికలు వర్సెస్ షరతులులేని ఒడంబడికలు)

షరతులు మరియు షరతులు లేని ఒడంబడికల మధ్య సిద్ధాంతపరమైన ఉద్రిక్తత లేక వైరుధ్యము ఉంది. దేవుని విమోచన ఉద్దేశ్యము/ప్రణాళిక నిస్సందేహంగా షరతులు లేనిది (చూ. ఆ.కా. 15:12-21). అయినా ఆదేశించిన మానవ స్పందన ఎప్పుడూ షరతులుతో కూడినదే (చూ. ఆ.కా. 15:12-21).

"అయితే. . .అప్పుడు" అనే విధానము పా.ని. మరియు క్రొ.ని. రెంటిలోనూ కనిపిస్తుంది. దేవుడు నమ్మకమైన వాడు; మానవుడు కాదు. ఈ ఉద్రిక్తత ఎక్కువ ఆందోళనకు గురి చేసింది. విశ్లేషకులు ఒకే ఒక "సందిగ్ధత శృంగం" మీద గురి ఉంచాలను కొన్నారు, దేవుని విశ్వసనీయత లేక మానవ ప్రయత్నము, దేవుని సర్వాధిపత్యము లేక మానవుని స్వతంత్ర చిత్తము. రెండుకూడా బైబిలుపరమైనవే మరియు అవసరమైనవే. **ప్రత్యేక అంశము: ఎన్నిక/ముందుగా నిర్ణయించుకొనుట మరియు సిద్ధాంతపరంగా సరితూచుకొనే అవసరత (Special Topic: Election/Predestination and the Need for a Theological Balance)**

ఇది మరణానంతర జీవన శాస్త్రానికి, ఇశ్రాయేలీయులకు దేవుని పా.ని. వాగ్దానాలకు సంబంధించి ఉంది. దేవుడు వాగ్దానమిస్తే, అది నెరవేర్చబడుతుంది! దేవుడు తన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నాడు; తన పేరుప్రతిష్టలు ఇందులో ఇమిడి ఉన్నాయి (చూ. యెహె. 36:22-38). దేవుని షరతులు లేని మరియు షరతులు ఉన్న ఒడంబడికలు క్రీస్తులో నెరవేరాయి (చూ. యెషయా 53), ఇశ్రాయేలీయులలో కాదు! దేవుని అత్యున్నతమైన విశ్వాస్యత మారుమనస్సు పొంది, విశ్వసించే వారందరిని విమోచిస్తుంది, అంతేకానీ నీ తండ్రి/తల్లి ఎవరు అనే దానిని బట్టి కాదు! దేవుని ఒడంబడికలకు, వాగ్దానాలకు యేసే కీలకము, ఇశ్రాయేలీయులు కాదు. ఒకవేళ బైబిలులో ఏదైనా సిద్ధాంతపరమైన బ్రాకెట్టు ఉంటే సంఘానికి కాదు, ఇశ్రాయేలీయులకే ఉంటుంది (చూ. అపోస్తులుల కార్యములు 7 మరియు గలతీయులకు 3).

ప్రపంచానికి సువార్త ప్రకటించే కర్తవ్యము సంఘానికి ఇవ్వబడింది (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అ.కా. 1:8). ఇది ఇప్పటికి షరతులు కలిగిన ఒడంబడికే! దీని అర్థము దేవుడు పూర్తిగా యూదులను తృణీకరించాడని కాదు (చూ. రోమా 9-11). విశ్వసించిన ఇశ్రాయేలీయులకు అంత్యకాలములో స్థానము మరియు ఉద్దేశ్యము ఉండచ్చు (చూ. జకర్యా 12:10).

**నాల్గవ ఉద్రిక్తత** (తూర్పు సమీప సాహిత్య నమూనాలు వర్సెస్ ప్రాశ్చాత్య సమూనాలు)

బైబిలును సరిగ్గా విశ్లేషించడానికి సాహిత్యప్రక్రిక చాలా క్లిష్టమైన విషయము (ఫీ మరియు స్టువర్ట్, *హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వొర్త్*). సంఘాలు ప్రాశ్చాత్య (గ్రీకు) సంస్కృతి వాతావరణంలో అభివృద్ధి చెందాయి. తూర్పు ప్రాంత సాహిత్యాలు, ఆధునిక ప్రాశ్చాత్య సంస్కృతి యొక్క సాహిత్య నమూనాల కంటె మరింత ఉపమాన విశిష్టతమై, అలంకారికమై, సంకలితసంఖ్యాపరంగా ఉంటాయి (**ప్రత్యేక అంశము: తూర్పుప్రాంత సాహిత్యము (Special Topic: Eastern Literature (biblical paradoxes).** ఇది సంక్షిప్త ప్రతిపాదన సత్యాల మీద కంటె ప్రజలు, సంఘర్షణలు, సంఘటనల మీద ఎక్కువ గురి ఉంచుతుంది. క్రైస్తవులు బైబిలుపరమైన ప్రవచనాలను (పా.ని. మరియు క్రొ.ని. రెండు) విశ్లేషించడానికి వారి చరిత్ర మరియు సాహిత్య నమూనాలను ఉపయోగించడానికి అపరాధభావం కలిగి ఉంటారు. ప్రతి తరము మరియు భౌగోళికపరమైన తత్వము ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించడానికి దాని సంస్కృతి, చరిత్ర, కల్పనకథలను ఉపయోగించుకొంటాయి. వాటిలో ప్రతి ఒక్కటి తప్పే! బైబిలుపరమైన ప్రవచనాలు ఆధునిక ప్రాశ్చాత్య సంస్కృతి గురి కలిగి ఉన్నాయని ఆలోచించడము అహంకారమవుతుంది!

అసలు, దైవావేశిత గ్రంధకర్త రచించడానికి ఎన్నుకొన్న సాహిత్యప్రక్రియ పాఠకుని సాహిత్య ఒప్పందముతో కూడినదై ఉంది (బ్రూస్ కొర్లే). ప్రకటన గ్రంధము చారిత్రాత్మక కథనం కాదు. ఇది ఉత్తరము (1-3 అధ్యాయాలు), ప్రవచనము, మరెక్కువగా అంత్యకాల సాహిత్యాల మిశ్రమమై ఉంది. అసలు గ్రంధకర్త ఉద్దేశించిన దానికంటె బైబిలును తక్కువచేసి చెప్పడం ఎంత తప్పో ఎక్కువ చేసి చెప్పడము కూడా అంతే తప్పు అవుతుంది! విశ్లేషకుల అహంకారము మరియు పిడివాదము ప్రకటన గ్రంధములాంటి దానికి మరింత అక్రమమై ఉంది.

ప్రకటన విశ్లేషణల మీద సంఘాలు ఎన్నటికీ సమ్మతింపవు. కొన్ని ప్రత్యేక భాగము/లు మాత్రమే కాకుండా బైబిల మొత్తాన్ని విని, వ్యవహరించాలనేది నా ఆలోచన. బైబిలు యొక్క తూర్పుప్రాంత మనస్తత్వము సత్యాన్ని ఉద్రిక్తపూరిత ద్వందపదాలతో ప్రదర్శిస్తుంది. ప్రతిపాదిక సత్యము పట్ల ప్రాశ్చాత్య వైఖిరి పనికిరానదని కాదు, అయితే అసమతౌల్యము! రాబోవు తరముల విశ్వాసులకు వీలుగా దీని మార్పులను దృష్టించి, ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించునపుడు దాని జఠిలత్వ అంశాలను కొన్ని తొలగించగించుటకు వీలవుతుందని నా ఆలోచన. ప్రకటన గ్రంధము తన సొంత కాలము మరియు తన సొంత సాహిత్యప్రక్రియలలో విశ్లేషంపబడాలని చాలామంది వ్యాఖ్యనాకులకు స్పష్టమే.

ప్రకటన గ్రంధానికి చారిత్రాత్మక సమీకరణ మొదటి పాఠకుడు ఏమి పొందాడో, ఏమి కలిగి ఉండినాడో, అర్థమై ఉండినదో వాటితో తప్పని సరిగా వ్యవహరించాలి. చాలా విధాల అధునిక విశ్లేషకులు ఈ గ్రంథములోని అనేక చిహ్నాల అర్థాలను పోగొట్టుకొన్నారు. ప్రకటన గ్రంథము యొక్క పాథమిక ఉద్దేశ్యము హింసకు గురి అవుతున్న విశ్వాసులను ఓదార్చడమే. ఇది పరిస్థితుల మీద దేవునికున్న ఆధీనతను (పా.ని. ప్రవక్తలకు చూపినట్లు) తెలియజేస్తున్నది; ఇది చరిత్ర దాని నియమిత గమ్యస్థానము, తీర్పు లేక ధన్యతల వైపునకు కదులుతూ ఉందని తెలియజేస్తున్నది (పా.ని. ప్రవక్తలకు చేసినదానివలె). ఇది మొదటి శతాబ్ధ యూదా అంత్యకాల పదాలైన దేవుని ప్రేమ, ప్రత్యక్షత, శక్తి మరియు సర్వోన్నతలను ఉద్ఘాటించి చెప్పుతున్నది!

ఇదే సిద్ధాంతపరమైన విధానాలలో ప్రతి యుగ విశ్వాసులకు ఇది పనిచేస్తున్నది. మంచి చెడుల మధ్యన జరిగే విశ్వజనీన పోరాటాన్ని వర్ణిస్తున్నది. మొదటి శతాబ్ధ వివరాలు మనకు కొన్ని అందకపోయి ఉండచ్చు, కానీ శక్తివంతమైన, ఆధరణ కలిగించే సత్యాలను మనము పోగొట్టుకోలేదు. ఆధునిక ప్ఛాశ్చాత్య విశ్లేషకులు ప్రకటన గ్రంధ వివరాలను వారి సమాకాలీక చరిత్రకు, పద్దతులలోనికి బలవంతంగా లాగున్నంత వరకు తప్పుడు విశ్లేషణలు కొనాగుతూనే ఉంటాయి!

చివరి తరములోని విశ్వాసలు కొరకు గ్రంథము యొక్క వివరాలు కొట్టొచ్చినట్లు అక్షరాక్షరంగా మారే అవకాశము ఎంతైనా ఉంది (క్రీస్తు యొక్క జన్మము, జీవితము మరియు మరణమునకు సంబంధించి పా.ని. ఇలానే చేసింది) వారు దేవుని విరోద నాయకుని (చూ. 2 థెస్సలోనీకయులకు 2) మరియు సంస్కృతుల దాడులను ఎదుర్కోవలసి వస్తుంది. యేసు (చూ. మత్తయి 24; మార్కు 13; మరియు లూకా 21) మరియు పౌలు (చూ. 1 కొరింథీయులకు 15; 1 థెస్సలోనీకయులకు 4-5; మరియు 2 థెస్సలోనీకయులకు 2) మాటలాడే వరకు ఈ అక్షరాక్షర నెరవేర్పులు ఎవరికి గాని తెలియవు. అవి చారిత్రాత్మక ఆధారాలుగా కూడా మారాయి. ఊహించడము, కల్పించడము, పిడివాదము లాంటివన్ని సరైనవి కావు. అంత్యకాల సాహిత్యాలు ఇలాంటి వాటికి తెరతీస్తాయి. చారిత్రాత్మక వృత్తాంతాలను సయితము దాటిపోగల ఊహాగానాలు మరియు చిహ్నాలను వాడినందకు దేవుని ధన్యవాదాలు! దేవుడు ఆధీనముచేసికొని ఉన్నాడు; ఆయన పరిపాలిస్తాడు; ఆయన వస్తాడు!

చాలామంది ఆధునిక విశ్లేషకలు సాహిత్య ప్రక్రియను వదిలేస్తుంటారు! ఆధునికి ప్రాశ్చాత్య విశ్లేషకులు తరచూ స్పష్టమైన, తర్కబద్ధమైన సిద్ధాంతాల కొరకు వెతుకుతుంటారు, వారు అస్పష్టమైన, సాంకేతికమైన, నాటకీయ ప్రక్రియలతో ఉన్న యూదా అంత్యకాల సాహిత్యాలతో ఇమడలేరు. ఈ సత్యము రాల్ఫా పి. మార్టిన్ తన న్యూ *టెస్టమెంట్ ఇంటర్ప్రెటేషన్* గ్రంథములోని "అప్రోచ్చస్ టు న్యూ టెస్టమెంట్ ఎక్జెజెసిస్," శీర్షికలో వివరించాడు, ఈ గ్రంథము ఐ. హోవర్డ్ మార్షల్ చేత ఈ కింది విధంగా సంపాదకీయం చేయబడింది:

> "ఈ రచన యొక్క నాటకీయ నాణ్యతను మరియు మత సత్యాన్ని తెలియజేయడానికి ఒక వాహనం వలె ఉపయోగింపబడిన భాషా విధానాన్ని మనము గుర్తించేతప్ప, అంత్యకాల సాహిత్యాన్ని మనము అర్థం చేసికోవడంటో సరిదిద్దుకోలేని తప్పును చేసినవారమవుతాము మరియు అనుభవాత్మక సంఘటనలు మరియు చరిత్ర దాచివుంచిన సమాచారాలను వివరాలను చెప్పే అక్షరాక్షర పాఠ్యపుస్తకమైనట్లు వాటి దర్శనాలను తప్పుగా విశ్లేషించువారవుతాము. అలా చేయడానికి ప్రయత్నములో విశ్లేషణలో ఏర్పడే అనేక సమస్యలకు లోనవుతాము. మరింత తీవ్రంగా ఇది వక్రీకరణ యొక్క అంత్యకాల అగత్య అర్థానికి దారి తీసి, ఒక క్రీస్తు యందు దేవుని సర్వాదిపత్యము యొక్క పురాణీకణ భాషలోని నాటకీయ ఉద్ఘాటన వలె ఉన్న క్రొత్త నిబంధన యొక్క గొప్ప విలువను పోగొట్టుతుంది, మరియు బలము మరియు ప్రేమ మిశ్రమముగా ఉన్న వైరుధ్యమైన తన పాలనను పోగొట్టుతుంది (చూ. ప్రక. 5:5,6; సింహమే గొఱ్ఱపిల్ల)" (పే. 235).

డబ్ల్యూ. రేండాల్ఫ్ టేట్ తన గ్రంధమైన బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్స్:

> "బైబిలులోని ఏ ఇతర సాహిత్యప్రక్రియ ఇంత ఉద్రేకపూర్వకంగా చదవబడలేదు, ముఖ్యంగా దానియేలు మరియు ప్రకటన గ్రంథము. దీని ప్రాథమిక సాహిత్య నిర్మాణాలు, రూపకల్పన, ఉద్దశ్యాలను అపార్థము చేసికొనుట ద్వారా దీని సాహిత్యము తప్పుడు విశ్లేషణలకు గురి అయింది. త్వరలో జరుగుబోతుంది అనే దీని బయలుపాటు ఆరోపణను బట్టి, అంత్యకాల

సాహిత్యము భౌష్యత్తుకు ఒక రోడ్డు మాప్ మరియు బ్లూప్రింట్ వలె చూడబడింది. దీనివలన దీనిని గ్రంథకర్త యొక్క కోణముకంటె పాఠకుని సమకాలీన కోణములో చూస్తున్నాడు. అంత్యకాల సాహిత్య (ముఖ్యముగా ప్రకటన గ్రంథము) తప్పు సమీకరణాలు ఈ పనిని సమీకాలీన సంఘటనలు కూడా పాఠ్యము యొక్క చిహ్నాలుగా ఉన్నాయని గుర్తిస్తున్నారు. . .మొదట, విశ్లేషకుడు అంత్యకాల సాహిత్యము తన సందేశాన్ని ప్రతీకవాదంతో తెలియజెప్పుతున్నదని గుర్తించాలి. ఒక చిహ్నము సాదృశ్యమైనప్పుడు దానిని అక్షరాక్షరంగా విశ్లేషించడము తప్పు విశ్లేషణ అవుతుంది. సంఘటనలు అంత్యకాలసాహిత్యాలా లేక చారిత్రాత్మకాలా అనేది విషయము కాదు. సంఘటనలు చారిత్రాత్మకాలు కావచ్చు; అవి యాధార్థంగా జరిగి ఉండచ్చు కూడా, జరగబోవచ్చు కూడా, అయితే గ్రంథకర్త ఊహాభావాలు మరియు ఆదిమూలాల ద్వారా సంఘటనలు మరియు అర్థాలను ప్రదర్శిస్తున్నాడు" (పే. 137).

వైల్ హోస్ట్ మరియు లాంగ్ మాన్ III, *డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ ఇమాజెరీ,* రికెన్ ద్వారా సంపాదకీయం చేయబడింది:

"ఈ సాహిత్యం ద్వారా ఈ కాలములోని పాఠకులు తరచూ అయోమయానికి గురి అవుతున్నారు. ఊహించని ఊహాభావం మరియు ఈ ప్రపంచములో ఉండబోము అనే అనుభవాలు కలవరపరచి, మిగిలిన లేఖనాలతో ఇమడలేకపోతున్నాయి. ఈ సాహిత్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీసికొన్న అనేక మంది పాఠకులు దిక్కుతోచక 'ఏది ఎప్పుడైనా జరగని" అని నిర్ణయించుకొన్నారు, అందుచేత అంత్యకాల సాహిత్య సందేశము యొక్క ఉద్దేశము తప్పిపోతున్నది" (పే. 35)

**ఐదవ ఉద్రిక్తత** (దేవుని రాజ్యము వచ్చింది అయినా రాబోతుంది)

దేవుని రాజ్యము వచ్చే ఉన్నది, భౌష్యత్తులో రాబోతుంది. ఈ సిద్ధాంతపరమైన వైరుధ్యము మరణాంతర జీవనశాస్త్రం వైపు గురిపెటేట్టు చేస్తున్నది. ఒకవేళ ఒకడు పా.ని. లోని ఇశ్రాయేలీయుల ప్రవచనాలన్నీ అక్షరాక్షర నెరవేర్పులుగా ఎదురుచూచినట్లైతే, అప్పుడు రాజ్యము పునరుద్దరింబడిన ఇశ్రాయేలీయుల రాజ్యముగా మారేది. ఇది భౌగోళిక ప్రాంతము మరియు ఒక సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను పొందేది! 5వ. అధ్యాయంలోని సంఘము యొక్క రహస్య పారవశ్య అవసరతకు ఇది ఆవశ్యకం అయ్యేది, మిగిలిన అధ్యాయాలన్ని ఇశ్రాయేలీయులకు సంబంధించి ఉండేవి (అయితే ప్రక. 22:16 నోట్స్).

ఏదిఏమైనా, ఒకవేళ గురి వాగ్దానము చేయబడ్డ పా.ని. మెస్సయ ప్రారంభించిన రాజ్యము మీద అయితే, అప్పుడు ఇది క్రీస్తు మొదటి రాకడను ప్రదర్శిస్తుంది, మరియు అప్పుడు ఈ గురి క్రీస్తు యొక్క మానవావతారము, జీవితము, బోదలు, మరణము పునరుత్థానముల మీద ఉంటుంది. ప్రస్తుత రక్షణ మీదనే సిద్ధాంత ఉద్ఘాటన. దేవుని రాజ్యము వచ్చింది, పా.ని. క్రీస్తులో నెరవేరింది, అయన కేవలము తన వెయ్యేండ్ల పరపాలన లోని కొంతమందికే గాక అందరికీ తన రక్షణ అందిస్తున్నాడు!

బైబిలు రెండు రాకడలను గురించి మాట్లాడుతున్నది వాస్తవమే, అయితే దేన్నిపైన ఉద్ఘాటన ఎక్కువగా ఉంది? నాకైతే ఎక్కవ పా.ని. ప్రవచనాలు మొదటి రాకడ, మెస్సయకు సంబంధించిన రాజ్యము (చూ. దానియేలు 2) మీద గురిపెట్టాయి. అనేక విధాలుగా ఇది దేవుని నిత్యపరిపాలకు సాదృశ్యమై ఉంది (చూ. దానియేలు 7). పా.ని.లో దేవుని నిత్యపరిపాలన మీద గురి ఉండినది, అయితే ఈ పరిపాలన యొక్క ప్రత్యక్షత యొక్క సాంకేతికత మెస్సయ యొక్క పరిచర్యగా ఉంది (చూ. 1 కొరింథీ. 15:25-27). ఏది సత్యము అనేది ప్రశ్న కాదు; రెండు సత్యాలే, అయితే ఉద్ఘాటన ఎక్కడుంది? కొంతమంది విశ్లేషకులు ఎక్కువగా మెస్సయ్య యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచారు అంటారు (చూ. ప్రకటన గ్రంథము 20 కు ఇవ్వబడిన సందర్భానుచిత అంత్దృష్టి), కాబట్టి వారు తండ్రి నిత్య పరిపాలన మీద ఉన్న బైబిలు పరమైన గురిని కోల్పోతున్నారు. క్రీస్తు పరిపాలన ప్రాధమిక సంఘటన. క్రీస్తు రెండు రాకడలు పా.ని. లో స్పష్టముగా లేవు గనుక, రెండుకూడా మెస్సయ యొక్క తాత్కాలిక పరిపాలనుగా ఉన్నాయి!

యేసు యొక్క బోధలకు మరియు ఉపదేశాలకు కేంద్రము దేవుని రాజ్యము. ఇది ఇప్పుడు (రక్షణ మరియు పరిచర్య), మరియు భౌష్యత్తు (పారవశ్యములో మరియు శక్తిలో). ఒకవేళ ప్రకటన గ్రంథము మెస్సయ యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచి ఉండినట్లైతే

(చూ. ప్రకటన 20) ఇది ప్రాధమికమే తప్ప, అంతిమము కాదు (చూ. ప్రకటన 21-22). పా.ని. నుండి చూస్తే, తాత్కాలిక పరిపాలన అవసరమైనట్లు స్పష్టముగా లేదు, అయితే వాస్తవానికి, దానియేలు 7వ. అధ్యాయంలోని మెస్సయ పరిపాలన నిత్యపరిపాలన, వెయ్యేండ్ల పాలన కాదు.

**ఆరవ ఉద్రిక్తత** (క్రీస్తు త్వరగా వచ్చుట వర్సెస్ అలస్య పరౌసియా)

చాలామంది విశ్వసులు యేసు త్వరగా వస్తున్నాడు, అకస్మాత్తుగా, అనుకోని విధంగా వస్తున్నాడు అని బోధింపబడ్డారు (చూ. మత్తయి 10:23; 24:27,34,44; మార్కు 9:1; 13:30; ప్రక. 1:1,3; 2:16; 3:11; 22:7,10,12,20; (**ప్రత్యేక అంశము: త్వరగా తిరిగివచ్చుట (Special Topic: Soon Return)** చూడుము. అయితే ప్రతి తరములోని విశ్వాసుల ఎదురుచూపు ఇప్పటివరకు తప్పు! యేసు యొక్క త్వరిత (వెంటనే) తిరిగి వచ్చుట ప్రతి తరానికి ఒక బలమైన నిరీక్షణ వాగ్దానము, అయితే వాస్తవమైంది ఒక్కరికే (మరియు ఆ ఒక్కరు హింసబడుతున్న ఒకరు). ఒకవేళ ఆయన ఆలస్యము చేస్తే, విశ్వాసులు ఆయన రేపు వస్తున్నట్లు జీవించాలి, అయితే ప్రధాన ఆజ్ఞ (చూ. మత్తయి 28:19-20) కొరకు ప్రణాళిలు వేసికొని, పనిచేయాలి.

సువార్తలలోని కొన్ని వాక్యభాగాలు మరియు 1 మరియు 2 థెస్సలోనీకయులకు ఆలస్యమైయ్యే రెండవరాకడ (పరౌసియా)ను ఆధారము చేసికొని ఉన్నాయి. దానికి ముందు కొన్ని చారిత్మాక సంఘటనలు జరగాలి:

1. విశ్వవ్యాప్త సువార్త పరిచర్య (చూ. మత్తయి 24:14; మార్కు 13:10)
2. "పాపమనుష్యుడు" బయలుపాటు (చూ. మత్తయి 24:15; 2 థెస్సలోనీకయులకు 2; ప్రకటన 13)
3. గొప్ప శ్రమలు (చూ. మత్తయి 24:21,24; ప్రకటన 13)

ఇక్కడ తీవ్రమైన అస్పష్టత నెలకొని ఉంది (చూ. మత్తయి 24:42-51; మార్కు 13:32-36)! ప్రతిరోజు నీ చివరి రోజుగా జీవించు అయితే ముందు ముందు సువార్త పరిచర్యకు ప్రణాళిక వేసికొని సిద్ధపడు!

**నిలకడ మరియు సమతౌల్యత**

వివిధ పాఠశాలల యొక్క ఆధునిక పరలోకశాస్త్రము యొక్క విశ్లేషణలలో అర్ధసత్యాలు ఉన్నాయి. కొన్ని పాఠ్యభాగాలను వారు బాగా వివరించి, విశ్లేస్తున్నారు. అయితే సమస్య అంతా నిలకడ మరియు సమతౌల్యతలో ఉంది. తరచూ పూర్వోహాల నిశ్చాతాలు ఉంటాయి, అవి బైబిలు పరమైన పాఠ్యభాగాలను ఇప్పటికే నిర్ధారించుకొన్న సిద్ధాంత చట్రాలతో నింపుతాయి. ఇది ఒక కుటుంబ ఆల్బమ్ లాంటిది. ఫోటోలు వాస్తవమే కానీ క్రమంగా ఉండవు, ఇప్పటి సందర్భానికి తార్కిక క్రమము అని చెప్పచ్చు. కొన్ని ఫోటోలు ఆల్బమ్ లోనుండి ఊడి వచ్చేసి ఉంటాయి, ఆ తరువాత వచ్చిన కుంటుబ సభ్యులకు వాటిని ఏ వరుసలో ఉంచాలో అర్ధము కాదు. ప్రకటన గ్రంధ విశ్లేషణకు ప్రధానమైంది అసలు గ్రంధకర్త తన ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియలో బయలుపరచిన ఉద్దేశ్యము. చాలామంది విశ్లేషకులు క్రొ.ని. ఇతర సాహిత్య ప్రక్రియల నుండి వారి వాఖ్యాన పరికరాలను మరియు పద్ధతులను తీసికొని ప్రకటన వ్యాఖ్యానం లోనికి వెళ్ళుతుంటారు. వారు సిద్ధాంతపరమైన నిర్మాణలను మరియు ప్రకటన కార్యాలను ఒక ఉదాహరణగా చేయడానికి యేసు మరియు పౌలు బోధలను తీసికొనడానికి బదులు పా.ని. మీద దృష్టి ఉంచుతారు.

ప్రకటన గ్రంధము మీద నా వ్యాఖ్యానాన్ని కొంత భయముతోను, వణకుతోను ప్రారంభిస్తున్నానని ఒప్పుకొంటున్నాను, ప్రక. 22:18-19 లోన ఉన్న శాపాన్ని బట్టి కాదు కానీ, ఈ గ్రంధము యొక్క విశ్లేషణలు దేవుని ప్రజల మధ్యలో ఏర్పరచిన మరియు ఏర్పరస్తూ ఉన్న వివాదాలు దీనికి కారణం. దేవుని బయలుపాటు నా కెంతో ఇష్టము. మనుష్యులందరూ అబద్ధికులైప్పుడు ఇది సత్యమై ఉంది (చూ. రోమా 3:4)! దయయుంచి ఈ వ్యాఖ్యానాన్ని మేధస్సుకు మేతగా తీసికోండి గాని నిర్ణయాత్మకంగా పరిగణించవచ్చు, ఒక దారి గుర్తులగా తీసికొండి గానీ దారి సూచకులగా తీసికోకండి, "ఒకవేళ అయితే"గా తీసికోండిగాని, "ప్రభువు ఇలా అన్నాడు" అని కాదు. నా సొంత బలహీనతలను,

పక్షపాతవైఖిరిని, సిద్ధాంత ప్రక్రియలను ముఖాముఖిగా ఎదర్కొన్నాను. ఇతర విశ్లేషకులను కూడా చూశాను. ప్రజలందరూ వారికి ఏమి కావాలనుకొంటున్నారో దానినే వారు ప్రకటన గ్రంథములో చూస్తున్నారు. సాహిత్యము తనకు తానే నిందించుకొంటున్నది! అయినా, ఇది బైబిలులో ఉద్దేశపూర్వకంగానే ఉంచబడింది. ముగింపు "మాట"గా ఉంచబడిన దీని స్థానము యాదృచ్ఛికం కాదు. ప్రతి తరములోని తన పిల్లలకు దేవుడిచ్చిన సందేశము ఇందులో ఉంది. మనము అర్థము చేసికోవాలని దేవుడు కోరుకొంటున్నాడు! మనమందరమూ చేతులు కలుపుదాము, క్యాంపులు చేయడానికి కాదు; సత్యాలుగా అనిపించేవి, బహుశా అనేవి, ఉండచ్చు అనే వాటిమీద కాకుండా స్పష్టమైన మరియు ముఖ్యమైన వాటిని ఉద్ఘాటించుదాము. దేవుడు మనకందరికి సహాయము చేస్తాడు!

## ప్రత్యేక అంశము: పా.ని. ప్రవచనాలు

I. పరిచయము

A. ప్రారంభ వాక్యాలు

1. ప్రవచనాలను ఎలా విశ్లేషించాలి అనేదాని మీద విశ్వాసుల సమాజానికి ఏకీభావం లేదు. మిగిలిన సత్యాలు శతాబ్దాలుగా పూర్వాచారణ స్థాయిలలో నిర్మించబడ్డాయి కాని ఇది చేయబడలేదు.

2. పా.ని. ప్రవచనానికి బాగా నిర్వచింపబడ్డ అనేక స్థాయిలు ఉన్నాయి

a. పూర్వ-ఏకచత్రాధిపత్యము

(1) ఒక వ్యక్తి ప్రవక్తగా పిలువబడ్డాడు

(a) అబ్రహాము – ఆ.కా. 20:7

(b) మోషే – సంఖ్యా. 12:6-8; ద్వితీ. 18:15; 34:10

(c) అహరోను – నిర్గ. 7:1 (మోషే తరుపున మట్లాడువాడు)

(d) మిర్యాము – నిర్గ. 15:20

(e) ఎల్దాదు మరియు మేదాదు – సంఖ్యా. 11:24-30

(f) దెబోరా – న్యాయా. 4:4

(g) పేరు చెప్పబడలేదు – న్యాయా. 6:7-10

(h) సమూయేలు 1 సమూ. 3:20

(2) ఒక సమూహముగా ప్రవక్తలను సూచించుట – ద్వీ. 13:1-5; 18:20-22

(3) ప్రవక్తల గుంపు లేక సమాజం – 1 సమూ. 10:5-13; 19:20; 1 రాజులు 20:35,41; 22:6,10-13; 2 రాజులు 2:3,7; 4:1,38; 5:22; 6:1, మొ.

(4) మెస్సయ ఒక ప్రవక్తగా పిలువబడుట – ద్వితీ. 18:15-18

b. వ్రాయబడని ఏకపత్యాధిపత్యము (వారు రాజును సంబోధిస్తారు):

(1) గాదు – 1 సమూ. 22:5; 2 సమూ. 24:11; 1 దిన. 29:29

(2) నాతాను – 2 సమూ. 7:2; 12:25; 1 రాజులు 1:22

(3) అహీయా – 1 రాజులు 11:29

(4) యెహూ – 1 రాజులు 16:1,7,12

(5) పేరు చెప్పబడలేదు – 1 రాజులు 18:4,13; 20:13,22

(6) ఏలీయా – 1 రాజులు 18 – 2 రాజులు 2

(7) మీకాయా – 1 రాజులు 22

(8) ఎలీషా – 2 రాజులు 2:9,12-13

c. సాంప్రదాయక రచనల ప్రవక్తలు (వారు ప్రజలను అలాగే రాజును కూడా ఉద్దేశిస్తారు): యెషయా – మలాకీ (ఒక దానియేలు తప్ప)

B. బైబిలు పరమైన పదాలు

1. *రోయా* = "చూచువాడు" (బిడిబి 906, కెబి 1157), 1 సమూ. 9:9. ఈ ఉదాహరణ తనకు తానే నబి అనే పదానికి పరివర్తనను చేస్తున్నది. రోయా అనేది "చూడడానికి" అనే సహజ పదము నుండి వచ్చింది. ఈ వ్యక్తి దేవుని విధానాలను మరియు ప్రణాళికలను అర్ధముచేసికొని దేవుని చిత్తాన్ని స్థిరపరచుకొనుటకు సంప్రదించాడు.
2. *హోజే* = "చూచువాడు" (బిడిబి 302, కెబి 3011), 2 సమూ. 24:11. ఇది ప్రధానంగా రోయాకు పర్యాయపదము. ఇది అరుదైన పదము "చూచుటకు" అనే దాని నుండి వచ్చింది. అసమాపక క్రియ రూపకము తరచుగా ప్రవక్తలను సూచించడానికి ఉపయోగపడింది (అది., "అదోచూడు").
3. నబి = "ప్రవక్త" (బిడిబి 611, కెబి 661), అకాడియన్ యొక్క క్రియ నబు యొక్క సజాతీయ పదము = "పిలుచుటకు" మరియు అరాబిక్ *నబా'య* = "ప్రకటించుటకు". పా.ని.లో ఒక ప్రవక్తను నిర్దేశించుటకు ఎక్కువుగా చెప్పబడిన పదము. ఇది 300 కు పైగా ఉపయోగింపబడింది. సరైన సహజార్థము తెలియదు అయితే ఇప్పటికి "పిలుచుటకు" అనేదే మంచి ఎన్నిక. బహుశా మంచి అవగాహన అహరోను ద్వారా ఫరోతో మోషే సంబంధము ఎలా ఉండాలో అని యెహోవా ఇచ్చిన వివరణలో ఉంది (చూ. నిర్గ. 4:10-16; 7:1; ద్వితీ. 5:5). తన ప్రజలతో దేవుని తరుపున మట్లాడేవాడు ప్రవక్త (ఆమోసు 3:8; యిర్మియా 1:7,17; యెహె. 3:4).
4. 1 దిన. 29:29లో మూడు పదాలు ఒక ప్రవక్త యొక్క కార్యనిర్వాహణకు ఉపయోగింపబడ్డాయి; సమూయేలు – *రోయా*; నాతాను – *నాబి* మరియు గాదు – *హోజే*.
5. వచనము, ఇష్ హా – 'ఎలోహిమ్, "దేవుని మనుష్యుడు", దేవుని తరుపున మాట్లాడే వ్యక్తికి మంచి విశాల నిర్ధారణాపదము. "ప్రవక్త" అనే భావముతో పా.ని.లో ఇది 76 సార్లు ఉపయోగింపబడింది.
6. "ప్రవక్త" అనే పదము గ్రీకు మూలము నుండి వచ్చింది. ఇది (1) ప్రో = "ముందు" లేక "కొరకు" మరియు (2) ఫెమి = "మాట్లాడుటకు" నుండి ఇది వచ్చింది.

II. ప్రవచనము యొక్క నిర్వచనము

A. "ప్రవచనము" అనే పదము ఇంగ్లీషు కంటె హెబ్రూలో విస్తృత సెమాటిక్ పరిధి ఉంది. యెహోషువా నుండి రాజుల వరకు ఉన్న చరిత్ర గ్రంధాలు (ఒక రూతు తప్ప) యూదుల ద్వారా "ముందు ప్రవక్తలు" అని ముద్రింపబడ్డారు. అబ్రహాము (ఆ.కా. 20:7; కీర్త. 105:15) మరియు మోషే (ద్వితీ. 18:18) ఇద్దరూ కూడా ప్రవక్తలవలె పేరుపొందారు (మిర్యాము కూడా, నిర్గ. 15:20). కాబట్టి ఊహించి చెప్పే ఇంగ్లీషు నిర్వచనాల విషయములో జాగ్రత్తపడండి!

B. "ప్రవచనావాదం దేవుని శ్రద్ధ, దేవుని ఉద్దేశ్యము, దేవుని జోక్యము విధానాలలో శాస్త్రసమ్మతంగా చరిత్రను అర్ధముచేసికొనడము అని నిర్వచింపబడింది", *ఇంటెర్ప్రెటేర్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్*, వా. 3, పే. 896.

C. "ప్రవక్త అనువాడు తత్వవేత్త గాని లేక క్రమబద్ధమైన మతవేదాంతి కాని కాడు, కానీ ఒక ఒడంబడిక యొక్క మధ్యవర్తి. ఆయన దేవుని వాక్యాన్ని తన ప్రజలకు వారి ప్రస్తుత పరిస్థితి సూచించి భౌష్యత్తును క్రమబద్ధమైన రూపములోనికి తీసికొని వస్తాడు," <u>ప్రవక్తలు మరియు ప్రవచనాలు</u>, *ఎన్సైకోపీడియా జుడైకా* వా. 13 పే. 1152.

III. ప్రవచానాల ఉద్దేశాలు

A. ప్రవచము దేవుడు తన ప్రజలతో మాట్లాడడానికి ఒక మార్గము, ప్రస్తుత పరిస్థితులలతో నడిపించును అనుగ్రహించి, వారి జీవితాలను మరయి ప్రాపంచిక సంఘటనలను తన ఆధీనములో ఉంచుకొని వారికి నిరీక్షణ ఇవ్వడానికి మాట్లాడుతాడు. వారికిచ్చే సందేశము సహజముగా సమూహకమై ఉంటుంది. ఇది గద్దించుటకు, ప్రోత్సహించుటకు, విశ్వాసము మరియు మారుమనస్సును కలిగించుటకు, మరియు దేవునిప్రజలకు తనను గురించి మరియ తన ప్రణాళికలను గురించి

తెలియజేయుటకు ఇవి ఉద్దేశింపబడి ఉన్నాయి. వారు దేవుని ప్రజలను ఆయన ఒడంబడికలకు భక్తిశ్రద్ధలతో ఉంచుతారు. ఇది తరచుగా దేవుని ఎన్నికలను స్పష్టంగా తన ప్రతినిధికి బయలుపరచడానికి ఉపయోగింపబడుతున్నదనే విషయాన్ని దీనిని జతచేయవలసి ఉంటుంది (ద్వితీ. 13:1-3; 18:20-22). ఇది, అంతిమంగా, మెస్సయను సూచిస్తున్నది అని పరిగణించాలి.

B. తరచూ, ప్రవక్త తన కాలములోని చారిత్రిక మరియు మతసిద్ధాంత విపత్తులను తీసికొని, దానిని మరణాంతర జీవనశాస్త్ర వాతావరణానికి ప్రదర్శిస్తాడు. ఈ చారిత్రిక అంత్యకాల కోణము ఇశ్రాయేలీయులో ఉన్న ప్రత్యేకత, దానిని బట్టి వారి యొక్క దేవుని ఎన్నిక మరియు ఒడంబడికల వాగ్దానాలు దృష్టింపబడుతాయి.

C. ప్రవక్త యొక్క కార్యభారము, దేవుని చిత్తాన్ని ఎరుగునట్లుగా ఒక ప్రధాన యాజకుని కార్యభారానికి సమానముగా (యిర్మీయా 18:18) మరియు ఆక్రమిస్తున్నట్లుగా కనిపిస్తుంది. యురిమ్ మరియు తుమిమ్ దేవుని ప్రతినిధి నుండి చెప్పబడిన సందేశములో కలిసి పోయాయి. మలాకీ తరువాత ఇశ్రాయేలీయులలో ప్రవక్త కార్యభారము కూడా కనిపించకుండా పోయింది. ఆ తరువాత 400 సంవత్సరాల తరువాత గానీ బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చువరకు తిరిగి కనిపించలేదు. క్రొత్త నిబంధన "ప్రవచించే" తలాంతు ఎలా పా.ని. ప్రవచనానికి ఎలా సంబంధించి ఉందో చెప్పలేము. క్రొ.ని. ప్రవక్తలు (అ.కా. 11:27-28; 13:1; 15:32; 1 కొరింథీ. 12:10,28-29; 14:29,32,37; ఎఫెసీ. 4:11) క్రొత్త బయలుపాటును లేక లేఖనాన్ని బయలుపరచువారు కారు కానీ ఒడంబడిక పరిస్థితులలో దేవుని చిత్తాన్ని బయటపెట్టవారు లేక ముందుగా చెప్పేవారు.

D. స్వభావసిద్ధంగా ప్రవచనము అనేది ఒక ప్రత్యేకమైన లేక ప్రాధమికమైనది కాదు. భొష్యత్తును చెప్పడం తన పనిని మరియు తన సందేశాన్ని నిర్ధారించుకొనుటకు ఒక విధానము అయితే "పా.ని. యొక్క 2% ప్రవచనాలు మెస్సయకు సంబంధించినవి. 5% కంటె తక్కువ ప్రవచనాలు ప్రత్యేకించి క్రొత్త ఒడంబడిక యుగాన్ని వివరించాయి. 1% కంటె తక్కు ప్రవచనాలు రాబోవు సంఘటనలను గురించి చెప్పాయి." (ఫీ మరియు స్టువర్ట్, *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వొర్త్*, పే. 166).

E. ప్రవక్తలు దేవునిని ప్రజలకు ప్రదర్శిస్తుండగా, యాజకులు ప్రజలను దేవునికి ప్రదర్శిస్తారు. ఇది సాధారణ వ్యాఖ్య. హబకక్కూ లాంటి వారి విషయంలో కొన్ని మినహాలు ఉన్నాయి, వారు దేవునిని ప్రశ్నలు అడుగుతారు.

F. ప్రవక్తలను అర్థము చేసికోడానికి కష్టమైన కారణాలలో మరొక కారణము ఏమిటంటే, వారి గ్రంధాలు ఎలా నిర్మాణమై ఉన్నవో మనకు తెలియదు. అవి కాలక్రమ పద్ధతులలో ఉండవు. కనిపించడానికి అవి ప్రాతిపదికాపూర్వకంగా ఉన్నట్లుంటాయి కానీ ప్రతిసారి మనము అనుకొన్నట్లుగా ఉండవు. తరచూ స్పష్టమైన చారిత్రక వాతావరణము, కాలము, చట్రము లేక చెప్పిన మాటలో స్పష్టమైన విభజన ఉండదు. ఈ గ్రంధాలు ఈ కింది విషయాలకు కష్టముగా ఉంటాయి

1. ఒక్కసారిగా చదవడానికి
2. అంశాలు అంశాలుగా విభజించడానికి
3. ప్రధానమైన సత్యాన్ని లేక ప్రతి నుడివిలో గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యాన్ని నిర్ధారించుకోవడానికి

IV. ప్రవచనము యొక్క లక్షణాలు

A. పాత నిబంధనలో "ప్రవక్త" మరియు "ప్రవచనము" అనే భావము అభివృద్ధి చెందినట్లుగా కనిపిస్తుంది. తొలి ఇశ్రాయేలీయులు ప్రవక్తలతో మంచి సహవాసము పెంపొందించుకొన్నారు, వారు ఏలియా లేక ఎలీషా లాంటి ప్రజాకర్షణగల నాయకుల ద్వారా నడిపింబడ్డారు. కొన్నిసార్లు ఈ పదము "ప్రవక్తల కుమారులు" ఈ గుంపును నిర్ధారించడానికి ఉపయోగింపబడింది (2 రాజులు 2). ప్రవక్తలు తన్మయత్వంపొందువారు అన్నట్లుగా సూచించబడ్డారు (1 సమూ. 10:10-13; 19:18-24).

B. ఏదిఏమైనా, ఈ కాలము త్వరగా వ్యక్తిగతమైన వ్యక్తుల ప్రవక్తలలోనికి మారింది. అప్పుడు ప్రవక్తలు (నిజమైన మరియు అబద్ధమైన, ఇద్దరూ) ఉండేవారు, వారు రాజుతో అంతఃపురంలో నివసించేవారు (గాదు, నాతాను). అలాగే స్వతంత్రుగా,

కొన్నిసార్లు పూర్తిగా ఇశ్రాయేలు సమాజముతో సంబంధము లేకుండా ఉండిన ప్రవక్తులు కూడా ఉండేవారు (ఆమోసు). వారిలో పురుషులు మరియు స్త్రీ ప్రవక్తులు ఉండేవారు (2 రాజులు 22:14).

C. మమూలుగా ప్రవక్త భౌష్యత్తును బయలుపరచి, మానవుడు త్వరగా స్పందించేటలట్లు నియంత్రించేవాడు. తరచూ ప్రవక్త యొక్క కార్యభారము మానవ సమాధానము లేకుండా ప్రభావితము కాని దేవుని విశ్వజనీన ప్రణాళికలను తన సృష్టికి విప్పిచెప్పేడము. ఈ అంర్జాతీయ అంత్యకాల ప్రణాళిక పూరాతన తూర్పుసమీపాలలోని ప్రవక్తలలో ప్రత్యకమై ఉండేది. భౌష్యత్తును చెప్పడం మరియు ఒడంబడిక భక్తిశ్రద్ధలు ప్రవచన సందేశాలలో జంటనాభులుగా ఉండేవి (చూ. ఫీ మరియు స్టువర్ట్, పే. 150). ఇది ప్రాధమికంగా ప్రవక్తలందరూ గురి విషయంలో సామూహికంగా ఉండేవారని తెలుపుతుంది. సహజంగా, అందరూ కాకపోయినా, వారందరూ జాతిని సంబోధించేవారు.

D. ప్రవచించే విషయమంతా ఎక్కవుగా మాటల ద్వారా ఉండేది. ఆ తరువాత ఇది సిద్ధాంతం, కాలక్రమం, లేక మనము ఇప్పుడు పోగొట్టుకొన్న తూర్పుసమీప ప్రాంతాల సాహిత్యాల మిశ్రమము ద్వారా ఉద్దేశింపబడేది. ఇవి చెప్పడం వలన ఉండేవి కాబట్టి వ్రాయబడిన గద్యభాగాలుగా నిర్మించబడలేదు. ఇది నేరుగా చదవడానికి మరియు చారిత్రిక పరిస్థితి తెలియకుండా అర్థము చేసికోవడం కష్టమయ్యేది.

E. ప్రవక్తలు తమ సందేశాలను అందించడానికి అనేక విధానాలను ఉపయోగించారు.

   1. న్యాయస్థాన వాతావరణాలు – దేవుడు తన ప్రజలను న్యాయస్థానాలకు తీసికొళ్ళేవాడు, తరచూ విడాకుల కేసుల కొరకు. యెహోవా తన భార్యను (ఇశ్రాయేలీయులు) ఆమె అవిశ్వాస్యతను బట్టి న్యాయస్థానాకి తీసుకొని వెళ్ళేవాడు (హోషయా 4; మీకా 6).
   2. అంత్యక్రియల విశాదగీతిక – ఇలాంటి రకమైన సందేశము మరియు దాని లక్షణాలకు ప్రత్యేక కొలబద్ధ "దుఃఖం" ఒక ప్రత్యేక నిర్మాణమువలె ఉంచుతుంది (యెషయా 5; హబకక్కూ 2).
   3. ఒడంబడిక ఆశీర్వాద ప్రవచన ప్రకటన – ఒడంబడిక షరతుల స్వభావము ఏదనగా ఉద్ఘాటన మరియు పర్యవసానాలు, సానుకూలము మరియు వ్యతిరేకము రెండూను, భౌష్యత్తు కొరకు చెప్పుట (ద్వితీయోపదేశ కాండము 27-28).

V. ప్రవచనాలను విశ్లేషించడానికి ఉపయోగకరమైన మార్గదర్శకాలు

A. ప్రతి పలుకు వెనకాలు ఉన్న చారిత్రిక మరియు సాహిత్య సందర్భాలను గుర్తించుట ద్వారా అసలు ప్రవక్త (సంపాదకుడు) యొక్క ఉద్దేశాన్ని కనుగొనుము. సహజంగా ఇది ఇశ్రాయేలీయులు మోషే ఒడంబడికలును పాటించకుండా ఉన్న దానితో ఏదో విధంగా సంబంధించి ఉంటాయి.

B. కొంత భాగాన్ని మాత్రమే కాకుండా, చెప్పిన దాన్నిమొత్తము చదువు. ఒక్క విషయం లోనికి క్రోడీకరించు. అటు ఇటు చెప్పబడిన మిగాతా ప్రవచనాలతో ఎలా కలపగలవో ప్రయత్నించు. గ్రంధానంతా సంగ్రహించడానికి ప్రయత్నించు.

C. పాఠ్యభాగము తనంతటతానే ఒక సాదృశ్య ఉపయోగానికి వచ్చేవరకు వాక్యభాగాన్ని ఉన్నది ఉన్నట్లు తీసికో; అప్పుడు సాదృశ్య పరిభాషను గద్యములోనికి తీసికొనుము.

D. సాంకేతిక క్రియను చారిత్రిక పరిస్థితి మరియు సమాంతర వాక్యభాగాలు వెలుగులో విశ్లేషించు. ఈ తూర్పు సమీప సాహిత్యము ప్రాశ్చాత్యము లేక అధునికి సాహిత్యము కాదని గుర్తుంచుకోవడానికి మరచిపోకు.

E. భావికథనాలతో జాగ్రత్తగా వ్యవహరించు

   1. అవి ప్రత్యేకముగా గ్రంధకర్త కాలానికి సంబంధించినవా?
   2. అవి ఇశ్రాయేలీయుల చరిత్రలో ఆ తరువాత కాలంలో నెరవేరబోవునవా?

3. అవి ఇంకా భౌష్యత్తు సంఘటనలు కావా?
4. వాటికి సమకాలీన నెరవేర్పులు ఉన్నాయా మరియు అయినప్పటికి అవి భౌష్యత్తు నెరవేర్పులా?
5. నీ సమాధానాలను నడిపించడానికి బైబిలు గ్రంధకర్తలను పరిగణలోనికి తీసికో, అధునిక గ్రంధకర్తలను కాదు.

F. ప్రత్యేక శ్రద్ధలు

1. భావికథనం షరతులుగల సమాధానానికి యోగ్యతకలిగి ఉన్నదా?
2. ప్రవచనము ఎవరికి (మరియు ఎందుకు) సంబోధింపబడి ఉందో తెలియజేస్తున్నదా?
3. ఇది బైబిలుపరంగాను మరియు/లేక చారిత్రాత్మకంగాను, అనేక రకాలుగా నెరవేరే అవకాశము దీనికి ఉందా?
4. దైవావేశంతో క్రొ.ని. గ్రంధకర్తలు పా.ని.లో స్పష్టంగా కనిపించని మెస్సయ చెప్పబడిన ప్రాంతాలను చూడగలిగారు. అవి టైపోలజీగా లేక పదవిన్యాసాలుగా ఉపయోగింపబడినట్లు కనిపించాయి. మనము దైవావేశితము కాదు కాబట్టి వాటి సమీకరణాలను వారికే విడిచిపెట్టడము మంచిది.

VI. సహాయపడగల పుస్తకాలు

A. కార్ల్ ఇ. అమెండింగ్ మరియు డబ్ల్యూ. వార్డ్ బాస్క్ చేత వ్రాయబడిన *ఎ గైండ్ టు బిబ్లికల్ ప్రాఫెసీ*
B. గోర్డన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్ లచే వ్రాయబడిన *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్*
C. ఎడ్వర్డ్ జె. యంగ్ చే వ్రాయబడిన *మై సర్వెంట్స్ ది ప్రాఫెట్స్*
D. డి. బ్రెంట్ సాండీ చే వ్రాయబడిన *ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రీథింకింగ్ ది లాంగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రాఫెసీ అండ్ అపోకలిప్టిక్*
E. *న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎగ్జెజెసిస్*, వా. 4, 1067-1078 పేజీలు
F. జి. బి. కాయిర్డ్ చే వ్రాయబడిన *ది లాంగ్వేజ్ అండ్ ఇమాజరీ ఆఫ్ ది బైబిల్*

# ప్రకటన గ్రంధానికి పరిచయము

## ప్రారంభ పలుకులు

A. నా యౌవ్వన పాఠశాల/సిద్ధాంతపరమైన జీవితములో నాకు ఎక్కువగా బైబిలును విశ్వసించేవారు దీనిని "శబ్దార్ధముగా" (అది.,మాటకు మాటగా, మరియు చారిత్రిక వృత్తాంతాలకు ఇది ఖచ్చితంగా ఉండవలసిందే) తీసికొంటారనే పూర్వావగహన ఉండేది. అయినా, పోను పోను ప్రవచనాలను, పద్యాలను, ఉపమానాలను మరియు గ్రంధసంభందిత సాహిత్యాన్ని ఉన్నది ఉన్నట్లు తీసికోవడము వలన ఆత్మావేశితముగా చెప్పబడిన వాక్య విషయాన్ని పోగొట్టుకొంటామని నాకు మరింత ఎక్కువగా స్పష్టమైంది. శబ్దార్థము కాదు ఆది గ్రంధకర్త యొక్క ఉద్దేశము బైబిలును సరిగా అర్థము చేసికోవడానికి కీలకము. బైబిలును ఎక్కువ చేసి చెప్పడము (ప్రత్యేకించి మతసిద్ధాంతము), తొలి మరియు ఆత్మావేశిత గ్రంధకర్త,ద్వారా ఏమి చెప్పబడిందో దానిని చెప్పకపోవడము ఎంత ప్రమాదకమై ఉందో, అంతే ప్రమాదకరమై తప్పుత్రోవపట్టిస్తుంది. సందర్భ విశాలత, చారిత్రాత్మక పరిస్థితి, ఆదిగ్రంధకర్త యొక్క ఉద్దేశమైన పాఠ్యభాగము మరియు ఎన్నుకొన్న సాహిత్యరకములపై గురి ఉంచాలి. సాహిత్య రకము గ్రంధకర్త మరియు పాఠకుని మధ్యనున్న సాహిత్య ఒప్పందము. ఈ కిటుకును వదిలేయడమంటే, తప్పుడు వ్యాఖ్యానానికి ఖచ్చితంగా తొలిగి పోవడమే అవుతుంది!

ప్రకటన గ్రంధము ఖచ్చితంగా యదార్థము, చారిత్రాత్మక వృత్తాంతము కాదు, సాహిత్యపరంగా తీసికోన ఉద్దేశించినది కాదు. మనము వినగలిగితే సాహిత్య రకమే ఈ అంశాన్ని మనకు ఒడగట్టి చెప్పుతున్నది. అలాగని ఇది ఆత్మావేశితము కాదు అని కాని లేక యధార్ధము కాదని కాదు; ఇది కేవలము అలంకారికము, నిగూఢము, సాంకేతికము, భావగర్భితము. మొదటి యుగ యూదులు మరియు క్రైస్తవులు ఈ రకమైన సాహిత్యానికి అలవాటుపడ్డారు, అయితే మనము తెలియదు! *ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్* లేక *ది క్రానికల్స్ ఆఫ్ నార్ని యా* లోని క్రైస్తవ ప్రతీకవాదం బహుశా దీనికి ఒక ఆధునిక సమాంతరాలు.

B. ప్రకటన గ్రంధము ఒక ప్రత్యేకమైన యూదాతత్వ సాహిత్య రకము, ఒక గ్రంధసంబంధితము. ఇది మామూలుగా ఉద్రిక్తత-నిండిన సమయాలలో దేవుడు కాలాలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు మరియు తన ప్రజలకు ఆయన విడుదల తెస్తాడు అని చెప్పేటప్పుడు ఉపయోగిస్తారు (అది., అన్యుల శక్తులను ఇశ్రాయేలీయులు అధికమించినప్పుడు). ఈ రకమైన సాహిత్యము ఈ కింది వాటి చేత చిత్రీకరింపబడుతుంది

1. దేవుని యొక్క విశ్వజనీన సారభౌమత్వము యొక్క బలమైన భావము (ఏకదేవతారాధన మరియు నిర్ధారణవాదం)
2. ఈ పాపిష్టి యుగములో మిరయు రాబోవు నీతి యుగములో మంచికి చెడుకు మధ్య ఉండే ఘర్షణ (ద్వంద్వవాదం)
3. రహస్య సంహిత పదాల వాడకము (సహజముగా పా.ని. నుండి లేక యూదా నిబంధనమధ్యకాల గ్రంధసంబంధిత సాహిత్యము)
4. రంగులు, జంతువులు, కొన్నిసార్లు జంతువులు/మానవుల వాడకము
5. సాంకేతిక సంఖ్యల వాడకము (అది., 4, 6, 7, 10, 12)
6. దర్శనాలు మరియు కలల ద్వారా దేవదూతల మధ్యవర్తత్వ వాడకము, అయితే సహజముగా దూతల భాషాంతరాల ద్వారా
7. ప్రాథమికంగా త్వరలో వస్తున్న, అంత్యకాల వాతావరణ సంఘటనల మీద గురి (క్రొత్త యుగము)
8. దేవుని నుండి వచ్చే అంత్యకాల సందేశాన్ని తెలియజేయుటకు, యధార్థత కాకుండా ఒక నిశ్చిత సంకేతికాల వాడకము

9. ఈ రకమైన వాటికి కొన్ని ఉదాహరణలు:
   a. పాతనిబంధన
      (1) యెషయా 13-14; 24:27; 56-66
      (2) యెహెజ్కేలు 1; 26-28; 33:48
      (3) దానియేలు 7-12
      (4) యావేలు 2:28-3:21
      (5) జకర్యా 1-6, 12-14
   b. క్రొత్తనిబంధన
      (1) మత్తయి 24, మార్కు 13, లూకా 21 మరియు 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక 15 (కొన్ని విధాలుగా)
      (2) 2 థెస్సలోనీయులకు వ్రాసిన పత్రిక 2 (చాలా విధాలుగా)
      (3) ప్రకటన గ్రంథము (4-22 అధ్యాయాలు)
   c. దానియేలు 7-12 మరియు ప్రకటన 4-22 బైబిలులో ఈ రకమైన సాహిత్యానికి ప్రామాణిక ఉదాహరణలు
10. సూత్రబద్ధము కానిది (డి. ఎస్. రూసెల్, *ది మెథడ్ అండ్ మెసేజ్ ఆఫ్ జూయిష్ అపోకలిప్టిక్*, 37-38 పేజీలు)
   a. I ఇనోక్, II ఇనోక్ (ఇనోక్ రహస్యాలు)
   b. ది బుక్ ఆఫ్ జుబిలీస్
   c. ది సిబిలైన్ ఒరాకల్స్ III, IV, V
   d. ది టెస్టిమెంట్ ఆఫ్ ది ట్వల్వ్ పేట్రియార్క్స్
   e. సొలొమోను కీర్తనలు
   f. ది అజంప్షన్ ఆఫ్ మోజస్
   g. ది మార్టిర్డమ్ ఆఫ్ యెషయ
   h. ది అపోకలిప్స్ ఆఫ్ మోజస్ (ఆదాము మరియు హవ్వల జీవితము)
   i. ది అపోకలిప్స్ ఆప్ అబ్రహామ్
   j. ది టెస్టమెంట్ ఆఫ్ అబ్రహామ్
   k. II ఎస్ట్రాస్ (IV ఎస్ట్రాస్)
   l. II & III బరూక్
11. ఈ రకములో ఒక విధమైన ద్వందత్వము ఉంది. ఇది యధార్థాలను ఈ కిందివాటి మధ్య వరుస ద్వంద్వవాదాలు, వైపరీత్యాలు లేక ఉద్రిక్తతలు వలె చూస్తుంది (యెహోవాను యొక్క రచనలలో ఇవి సర్వసాధారణం)
   a. ఆకాశము – భూమి
   b. పాపిష్టి యుగము (పాపిష్టి మానవులు మరియు పాపిష్టి దూతలు) – నీతి కొత్త యుగము (దైవభక్తి మానవులు మరియు దైవభక్తి దూతలు)
   c. ప్రస్తుతము ఉన్నవి – భౌష్యత్తులో ఉండబోవునవి

ఇవన్నీ కూడ దేవుడు తీసికొని రాబోతున్న సమాప్తి వైపుకు కదులుతున్నాయి. దేవుడు ఉద్దేశించిన లోకము ఇది కాదు, అయినా ఆయన ప్రణాళికలు వేసి, పనిచేసి, ఏదేను వనములో ప్రారంభమైన సన్నిహిత సహవాసమైన తన చిత్తము కొరకు

కార్యనిర్వహణ చేస్తూనే ఉన్నాడు. దేవుని ప్రణాళికకు క్రీస్తు సంఘటన ఒక నదీ ఉత్పత్తి స్థానము, అయితే రెండు రాకడలు ప్రస్తుత ద్వంద్వవాదాన్ని తీసికొని వచ్చాయి.

C. ఈ గ్రంధసంబంధిత కార్యాలు ఎన్నడూ మాటల రూపములో చెప్పబడలేదు; అవి ఎప్పుడూ వ్రాతలలోనే ఉన్నాయి. అవి ఉన్నత నిర్మాణాలు, సాహిత్య కార్యరూపాలు. సరైన విశ్లేషణకు నిర్మాణము కీలకము. ప్రకటన గ్రంధము యొక్క యోచించి చేసిన నిర్మాణాల ప్రధాన భాగము ఏడు సాహిత్య భాగాలు. కొంతవరకు ఇవి ఒకదానితో మరొకటి సమాంతరాలుగా ఉన్నాయి (ఉదా. ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఏడు పాత్రలు). ప్రతి ఆవృతితో న్యాయతీర్పు పెరిగింది: ముద్రలు, ¼ నాశనము; బూరలు, 1/3 నాశనము; పాత్రలు, పూర్తి నాశనము. ప్రతి సాహిత్య భాగములో క్రీస్తు రెండవ రాకడ లేక ఏదో ఒక అంత్యకాల సంఘటన జరిగింది: (1) ఆరవ ముద్ర, ప్రకటన 6:12-17; (2) ఆరవ బూర, ప్రకటన 11:15-18; ప్రకటన 14:14-20లోని అంత్యకాల దూతల తీర్పు; (3) ఏడవ పాత్ర, ప్రకటన 16:17-21 మరియు మళ్ళీ ప్రకటన 19:11-12 మరియు మళ్ళీ ఇంకా ప్రకటన 22:6-16లో వచ్చింది (ఇంకా ప్రకటన 1:4,8లోని దేవుని మరియు క్రీస్తు యొక్క మూడింతన బిరుదు "ఎవరైతే ఉన్నాడో, ఉండినాడో, రాబోవుతున్నాడో" అన్నదాన్ని గమనించండి, అలాగే ప్రకటన 11:17లో మరియు ప్రకటన 16:5లో భౌష్యత్తు అంశము చెప్పబడకపోవడాన్ని కూడా గమనించండి, అంటే భౌష్యత్తు రాబోతున్నదని అర్థము [రెండురాకడ]). ఇది గ్రంధము ఒక క్రమ పద్ధతిలో వ్రాయబడలేదని, అయితే అనేక కార్యాలలో ఒక నాటిక వలె ఉంది. ఇది పా.ని. మూలగాధలలో క్రమక్రమంగా అభివృద్ధి చెందిన హింసాత్మక తీర్పు కాలాన్ని ముందుగా చూసింది (చూ. జేమ్సు బ్లెవిన్స్, *రెవెలేషన్ యాజ్ డ్రామా* మరియు రివ్యూ అండ్ ఎక్స్పోజిటార్, నందలి "డి సెంటర్ ఆఫ్ రెవెలేషన", సెప్టంబరు, 1980, 393-408 పేజీలు చూడుము.

ఇక్కడ ఏడు సాహిత్యభాగాలు, ప్లస్ ఒక ప్రస్తావన మరియు ఒక ఉపసంహారము ఉంది

1. ప్రస్తావన, ప్రకటన 1:1-8
2. ప్రకటన 1:9-3 (క్రీస్తు మరియు ఏడు సంఘాలు)
3. ప్రకటన 4-8:1 (ఆకాశము మరియు ఏడు ముద్రలు [ప్రకటన 2:1-17 వాక్యభాగము 6వ. మరియు 7వ. ముద్రల మధ్య విరామముగా ఉంది])
4. ప్రకటన 8:2-11 (బూరలతో ఏడు దూతలు [ప్రకటన 10:1-11:13 వాక్యభాగము 6వ. మరియు 7వ. బూరల మధ్య విరామము ఉంది])
5. ప్రకటన 12-14 (రెండు సమాజాలు మరియు వారి నాయకులు)
6. ప్రకటన 15-16 (ఏడు దూతలు మరియు పాత్రలు)
7. ప్రకటన 17-19 (బబులోను మరియు దాని తీర్పు)
8. ప్రకటన 20-22:5 (తీర్పు మరియు క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి)
9. ఉపసంహారము, ప్రకటన 22:6-21

ఈ పునరావృత సిద్ధాంతాన్ని విశ్వసించిన మరొక గ్రంధకర్త విలియమ్ హెండ్రిక్సన్. ఆయన గ్రంధము, *మోర్ దాన్ కాంకరర్స్* లో ఆయన పుస్తకాన్ని ఇలా అవుట్ లైన్ చేశాడు:

1. ప్రకటన 1-3 (ఏడు దీప స్థంభాల మధ్య క్రీస్తు)
2. ప్రకటన 4-7 (ఏడు ముద్రలతో ఉన్న గ్రంధము)
3. ప్రకటన 8-11 (ఏడు బూరల తీర్పు)

4. ప్రకటన 12-14 (స్త్రీ మరియు మగశిశువు మహాఘటసర్పము మరియా దాని దూతల [క్రూరమృగము మరియు వేశ్య ] చేత హింసింపబడుట
5. ప్రకటన 15-16 (కోపముతో నిండిన ఏడు పాత్రలు)
6. ప్రకటన 17-19 (గొప్ప వేశ్య మరియు క్రూరమృగాల పతనము)
7. ప్రకటన 20-22 (క్రొత్త ఆకాశము మరియు కొత్త భూమి, యెరూషలేము తరువాత క్రూరమృగము (సాతాను) మీద తీర్పు), పే. 28

*మోర్ దాన్ కాంకరెర్స్*లో విలియంమ్స్ హాండ్రిసన్ ప్రకటన గ్రంధములో అనేక తరగతులు ఉన్నాయి అని చెప్పాడు: ప్రకటన 1-3; 8-11; 12-14; 15-16; 20:22 మరియు వీటిలో ప్రతి ఒకటి సమాంతరాలుగా ఉండి, క్రీస్తు మొదటి రాక మరియు రెండవ రాకకు మధ్యలోని కాలాన్ని విస్తరింపుచేసికొన్నది. ప్రతి ముగింపు ఏదో ఒక రకముగా తీర్పు మరియు రెండవ రాకడకు సంబంధించి ఉన్నాయి (22-31 పేజీలు).

నాటకీయమైన ముద్రల, బూరల మరియు పాత్రల సమాంతరాత్వాన్ని నేను సమ్మతించినప్పటికి నేను 20-22 కు సమాంతరముగా ఉన్న 17-19లకు నేను చాలా ఆకర్షింపబడ్డాను కూడా (ప్రకటన 19:11-12లో రెండవ రాకడ చెప్పబడింది మరియు మరొక రెండవ రాకడ ప్రకటన 22:6-15లో ఉంది; ప్రత్యేకించి 15వ. వచనాన్ని గమనించండి; దుష్టుడు ఇంకా ప్రారద్రోలబడలేదు, అది., ప్రకటన 19:14-15), కీస్తు పునరాగమనం లో తాను చెప్పిన ఏడు తరగతులు ఎక్కడ ముగించబడ్డాయో నాకు కనిపించలేదు, ప్రత్యేకించి 1-3 ఆధ్యాయాలలో, ఒక అంత్యకాల సంఘటన వలె తీర్పు అంశము మాత్రమే ఉంది (చూ. ప్రకటన 2:5,7,11,16-17,25-26; 3:5,10,12,18-12). ఏది ఏమైనా నా వరకైతే, ఈ ఏడింతల క్రోడీకరణ పూర్తి గ్రంధము యొక్క సమాంతర నిర్మాణాన్ని అర్థము చేసికొనడానికి మరింత వీలుకలిగించున్నట్లు అయింది.

D. "ఏడు" అనే సంఖ్య ఈ గ్రంధము యొక్క నిర్మాణములో పెద్ద పాత్రను పోషింస్తున్నట్లు మనకు స్పష్టముగా తెలుస్తున్నది. దీనిని మనము ఏడు సంఘాలు, ఏడు ముద్రలు, ఏడు బూరలు; ఏడు పాత్రల వలె చూడగలము. "ఏడు" మరి కొన్ని ఉదాహరణలు:

1. 7 ఆశీర్వాదాలు, ప్రకటన 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14
2. 7 దీపస్థంభాలు, ప్రకటన 1:12
3. 7 దేవుని ఆత్మలు, ప్రకటన 1:4; 3:1; 4:5; 5:6
4. 7 నక్షత్రాలు, ప్రకటన 1:16,20; 2:1
5. 7 అగ్ని దీపాలు, ప్రకటన 4:5
6. చుట్టలలోని 7ముద్రలు, ప్రకటన 5:1
7. 7 కొమ్ములు, గొర్రెపిల్ల 7 కళ్ళు, ప్రకటన 5:6
8. యేసు స్తుతి యొక్క 7 గుణవిశేషాలు, ప్రకటన 5:12
9. ప్రకృతిలో 7 గుర్తులు, ప్రకటన 6:12-14
10. 7 రకాల మనుష్యులు, ప్రకటన 6:15
11. దేవుని 7 గుణవిశేషాలు స్తుతులు, ప్రకటన 7:12
12. దేవుని యెదుట 7 దూతలు, ప్రకటన, ప్రకటన 8:2,6
13. ఏడు దూతలతచే పట్టబడిన 7 బూరలు, ప్రకటన 8:6 (ప్రకటన 15:1,6,7,8; 17:1; 21:9)

14. 7 పాటలు పాడుట, ప్రకటన 12:1-3; 13:13,14; 15:1; 16:14; 19:20
15. 7 తలలు, 7 ఎర్ర ఘటసర్పము యొక్క 7 కిరీటాలు
16. సముద్ర సర్పఘటము యొక్క 7 తలలు, ప్రకటన 13:1; 17:3,7
17. 7 దూతలు, ప్రకటన 14:6-20
18. 7 తెగులు, ప్రకటన 15:1; 21:9
19. 7 పర్వతాలు, ప్రకటన 17:9
20. 7 రాజులు, ప్రకటన 17:10
21. 21-22 అధ్యాయాలలోని ఇక ఉండబోనివి (ప్రకటన 21:1,4 [నాలుగు సార్లు]; ప్రకటన 21:25; 22:3)

E. ఈ గ్రంధము యొక్క వాఖ్యాలు మతసిద్ధాంత పక్షపాతాలకు ఎక్కువ విసుకును కలిస్తున్నాయి. ఒకని పూర్వోహాలు అస్పష్టమైన వివరణల వ్యాఖ్యాల వైపుకు నడిపిస్తున్నాయి. ఈ సిద్ధాంతపరమైన పర్వోహాలు అనేక స్థాయిలలో పనిచేస్తాయి
   1. గుర్తులు మొదలైన స్థలము
      a. పాత నిబంధన ఉదాహరణలు
         (1) సృష్టి, పతనము, వరదలు, నిర్గమము, యెరూషలేము పునర్నాణము లాంటి సిద్ధాంతాలు
         (2) పా.ని. ప్రవక్తల నుండి వందలాది ఉదాహరణలు (ప్రత్యక్ష సూచనలు కావు)
      b. నిబంధనల మధ్యకాల యూదుల సాహిత్యము (I ఎనోక్, II బరూక్, సిబిలిన్ ఒరాకల్స్, II ఎస్డ్రాస్)
      c. మొదటి శతాబ్ద గ్రీకు-రోమా ప్రాపంచికము
      d. పూరాతన తూర్పు ప్రాంత ఖగోళ-సృష్టి వృత్తాంతాలు (ప్రత్యేకించి ప్రకటన 12)
   2. గ్రంధము యొక్క కాలచట్రము
      a. మొదటి శతాబ్దము
      b. ప్రతి శతాబ్దము
      c. చివరి తరము
   3. క్రమపద్ధతిలో అల్లిన మతసిద్ధాంతపరమైన అల్లికలు (పే. 14లోని నిర్వచనాలను చూడుము, "హిస్టారికల్ థియెరీ ఆఫ్ ఇంటర్ప్రెటేషన్," సి; ఒక మంచి సంగ్రహము, *ఫోర్ వ్యూస్ ఆన్ ది బుక్ ఆఫ్ రెవెలేషన్,* ఎడ్. సి. మార్విన్ పేటే)
      a. ప్రెటెరిస్ట్ (అంత్యకాలములో అన్ని ప్రవచనాల నెరవేర్పు)
      b. చరిత్రాధ్యాయకుడు
      c. ఫ్యూచరిస్ట్ (భౌష్యత్వాది)
      d. శూన్యవాది
   4. 20వ. అధ్యాయము మీద సిద్ధాంత స్థాయిలు (పే. 193లోని చార్టు చూడుము; మంచి సంగ్రహాలు: (1) *ది మీనింగ్ ఆఫ్ ది మిల్లేనియమ్ అండ్ బియాండ్*, ఎడ్. డారెల్ ఎల్. బాక్)
      a. వెయ్యేళ్ళ పరిపాలన
      b. వెయ్యేళ్ళ పరిపాలన తరువాత
      c. వేయ్యేళ్ళ పరిపాలనకు ముందు
      d. వేయ్యేళ్ళ పరిపాలనకు ముందు దైవవిధి

వ్యాఖ్యాన వ్యాప్తి వెలుగులో (విశ్లేషణకు వివిధ కందకాలు) మరియు సరికాని పిడివాదతత్వము (అన్ని తెలుసు అనే తత్వము), విశ్లేషకుడు ఎలా ముందుకు సాగుతున్నాడు?

1. ఆధునిక ప్రాశ్చాత్య క్రైస్తవులు సాహిత్య ప్రక్రియ అర్థము చేసికోలేరని, మొదటి శతాబ్ద క్రైస్తవులు చారిత్రిక ఉదాహరణలను అర్థముచేసికొన్నంత త్వరగా వీరు గుర్తించలేరని ఒప్పుకొందాము.
2. ప్రతి తరములోని క్రైస్తవులు వారి వ్యక్తిగత చారిత్రిక పరిస్థితులకు అనుకూలంగా ప్రకటన గ్రంధమును లాగుకొన్నారు, ఇప్పటి వరకు అందరూ తప్పుచేసిన వారే.
3. సిద్ధాంతపరమైన పద్ధతులను చదవకముందే బైబిలును చదువుదాము. ప్రతి దర్శనము/దైవవాక్కుల యొక్క సాహిత్య సంబంధాన్ని గమనించి, ఒక నిర్ణయాత్మక వాక్యాములో ముఖ్య సత్యాన్ని తెలుసుకొందాము. కీలక సత్యము ప్రతి తరములోని విశ్వాసికి ఒకటే అయి ఉండగా, మొదటి మరియు/లేక చివరి తరము యొక్క విశ్వాసులకు మాత్రమే ప్రత్యేకింపబడ్డ వివరాలు సంబంధించి ఉంటాయి. వివరాలు సరిపోయి ఉండచ్చు అయితే సిద్ధాంతాలు కాదు, చరిత్రే వాటి నెరవేర్పును బయలుపర్చుతాయి.
4. ఈ గ్రంధము ప్రాధమికంగా అవిశ్వాసుల వలన విశ్వాసులకు కలిగే హింసల మధ్య, ఆదరణ మరియు ప్రొత్సాహాన్ని ఇచ్చే ఒక మాట అని గుర్తుంచుకొందాం. ఈ గ్రంధము ప్రతి తరములోని విశ్వాసుల యొక్క ఆతృతలకు ఒక సమాధానాన్ని ఇవ్వడానికి లేక అంత్యకాల సంఘటనల యొక్క ప్రణాళిక వివరాలను ఇవ్వడానికి ఉద్దేశింపడలేదు.
5. పతనమైన మానవ సమాజము దేవుని రాజ్యముతో ఒక సంఘర్షతో ఉంది అని చెప్పడము సరిగ్గా ఉంటుంది. మొదట లోకమబు జయించినట్లు (కల్వరిలో లాగా) కనిపిస్తుంది కానీ ఆగి చూండండి; దేవుని సర్వశక్తిమంతుడు, ఆయన కాలాన్ని, జీవన మరణాలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. తన ప్రజలు ఆయనలో విజయము పొందుతారు!

F. విశ్లేషణలో ఉన్న గజిబిజీ మరియు కష్టముతో పాటుగా, ఈ గ్రంధములో ప్రతి యుగములోని తన ప్రజలకు దేవుని నుండి ఆత్మావేశితమైన సందేశాన్ని కలిగి ఉంది. ఈ అద్వితీయ గ్రంధాన్ని అధ్యాయనం చేయడానికి మరి కొంత ఎక్కువు శ్రమపడడము ఆవశ్యకము. క్రొ.ని. లో దీని కీలక స్థాయే, దీని సందేశ తనమానికము. అలాన్ జాన్, *ది ఎక్సోపోజిటార్స్ బైబిల్ కాంమెంటరీ* లో, వా. 12 నందు ఇలా చెప్పాడు

> "నిజానికి, సువార్తలు కాకుండా, క్రైస్తవ సిద్ధాంతాల మీద గంభీరమైన మరియు కదిలించే బోధలు మరియు పరిశుద్ధ వాక్యములో ఎక్కడ కనుగొనని శిష్యరికము ఈ ఆవిష్కరణ కలిగి. క్రీస్తు పైన కాక, ప్రవచనాల మీద దృష్టి ఉంచిన మతపిచ్చివాదులైన కొందరు కానీ, విశ్లేషణ దృష్టికోణాల విభిన్నతలు కానీ ఈ అద్భుతమైన గ్రంధములోని క్రైస్తవ సత్య అన్వేషణ నుండి మనలను నిరుత్సాహపరచనీయవు గాక" (పే. 399).

గుర్తించుకోండి, తన సంఘానికి యేసు ఇచ్చిన చివరి మాటలు ఇవి! ఆధునిక సంఘాలు వాటిని విస్మరించడానికి కాని లేక కుదించడానికి కాని సాహసించకూడదు! ఇవి విశ్వాసులను వారు ఎదుర్కొంటున్న హింసలు మరియు సంఘర్షణలు, (ఏకదేవతారాధన), దుష్టుని నిజస్వరూపము (ద్వంద్వవాద పరిమితి), పతనము వలన కొనసాగుతున్న పర్యావసానము (మానవ తిరుగుబాటు), మరియు మానవుని విమోచనకు దేవుని వాగ్ధానాలు (షరతులు పెట్టని నిబంధన, చూ. ఆ.కా. 3:15; 12:1-3; నిర్గ. 19:5-6; యోహాను 3:16; 2 కొరింథీ. 5:21) దేవుని సారభౌమత్వ వెలుగులో సిద్ధపరచడానికి ఉద్దేశింపబడ్డాయి.

## గ్రంధకర్త

A. అపోస్తులుడైన యోహాను గ్రంధకత్వానికి అంతర్గిత ఆధారాలు

1. యెహాను గ్రంధకర్త అని తనను తాను నాలుగు సార్లు చెప్పుకొన్నాడు (చూ. ప్రకటన 1:1,4,9; 22:8)
2. ఇంకా తనను తాను ఇలా చెప్పుకొన్నాడు
    a. దాసుడు (చూ. ప్రకటన 1:1; 22:6)
    b. మీ సహోదరుడను, యేసునుబట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహనములోను పాలివాడు (చూ. ప్రక. 1:9)
    c. ఒక ప్రవక్త (చూ. ప్రకటన 22:9), మరియు తన గ్రంధాన్ని ఒక ప్రవచనము అని చెప్పుకొన్నాడు (చూ. ప్రకటన 1:3; 22:7,10,18,19)
3. ఆయనకు పా.ని. (ఎల్ ఎక్స్ ఎక్స్ దీనిని చెప్పలేదు, అయితే తర్గమ్స్ చెప్పింది) అలాగే అరణ్యవాస కాలము, ప్రత్యక్షగుడారము మరియు సమకాలీన సమాజమందిరాల పద్ధతులు తెలుసు.

B. ఆది క్రైస్తవ గ్రంధకర్తల నుండి అపోస్తులుడైన యోహాను గ్రంధకత్వానికి బహిర్గిత ఆధారాలు
1. జబెదయ కుమారుడైన అపోస్తులుడైన యోహాను
    a. జస్టిస్ మార్టైర్ (రోమా క్రీ.శ. 110-165) *డైయలాగ్ విత్ ట్రైఫో* 81.1 నందు
    b. *అగైన్స్ట హెరేసిస్* IV, 14.2; 17:6; 21.3; V. 16,1; 28:2; 30.3; 34:6; 35.2 నందు ఇరేనయిస్ (ల్యోన్స్ క్రీ.శ. 120-202)
    c. *అగైన్స్ట పెరాక్సియస్* 27 నుందు టర్టూలియన్ (నార్త్ ఆఫ్రికా క్రీ.శ. 145-252)
    d. ఈ కింది వాటియందు ఓరిజన్ (అలెగ్జాండ్రియా క్రీ.శ. 181-252)
        (1) *ఆన్ ది సోల్*, ఎల్:8:1
        (2) *అగైన్స్ట్ మార్షియన్*, II:5
        (3) *అగైన్స్ట హెరిటిక్స్*, III:14,25
        (4) *అగైన్స్ట* సెల్సస్, VI, 32; VIII:17
    e. ది మురేటోరియన్ కనాన్ (రోమ్ క్రీ.శ. 180-200)
2. ఇతర వ్యక్తులు
    a. జాన్ మార్కు – ఇది మొదట డయోనిసియస్, అలెగ్జాండ్రియ బిషప్ (క్రీ. శ. 247-264) చేత ప్రస్తావించబడింది. ఈయన యోహాను గ్రంథకర్తృత్వాన్ని నిరాకరించాడు కానీ ఇది ధర్మశాస్త్రానికి సంబంధించినది పని అని భావించాడు. ఇలా నిరాకరించడానికి పద ఉచ్చారణ, శైలి మరియు నామరహిత యోహాను ఇతర రచనల లక్షణాలు కారణాలు. ఆయన ఈ విషయములో ఇసిబియస్ యొక్క కైసరును ఒప్పించాడు.
    b. పెద్ద అయిన యెహాను – ఇది పాపియస్ నుండి వచ్చిన యుసెబిస్ లోని ఒక ఉదహరణనుండి వచ్చింది (*ఎక్లే. హిస్.* 3:39.1-7). అయినప్పటికి, పాపియస్ యొక్ ఉదాహరణ కూడా ఈ బిరుదును అపోస్తులుడైన యోహానుకే ఇచ్చింది కానీ ఇది చెప్పుతున్న మరొక గ్రంధకర్తకు కాదు.
    c. బాప్తిస్మమిచ్చు యోహాను – (ఆ తరువాత సవరణలోని చేర్పులతో) అని జె. మాసింగ్బోర్డ్ ఫోర్డ్ యాంకర్ బైబిలు కామెంటరీలో ప్రతిపాదించాడు. దీనికి ప్రధానంగా బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకు "గొఱ్ఱె" అనే పదాన్ని ఉపయోగించడమే ఆధారము. బిరుదు ఉపయోగింపబడిన ఇతర ప్రదేశము కేవలము ప్రకటన గ్రంధము మాత్రమే.

C. అలెగ్జాండ్రియ బిషప్పు మరియు ఒరిజన్ శిష్యుడు అయిన డయానిసియస్ (క్రీ.శ. 247-264) అపోస్తులుడైన యోహాను గ్రంథకర్తృత్వాన్ని గురించి మొదట సందేహించాడు (ఆయన వ్రాసిన పుస్తకము దొరకలేదు కానీ ఆయనతో సమ్మతించిన కైసరు యొక్కయుసిబియస్ సూచించాడు), దీనికి ఆధారాలు

1. యెహాను తనను తాను సువార్తలలో గానీ, పత్రికలలో గాని ఎప్పుడూ యోహానుగా చెప్పలేదు, కానీ ప్రకటన గ్రంథములో "యోహాను" నుండి అని ఉంది
2. సువార్త మరియు పత్రికతో పోల్చిచూచినప్పుడు ప్రకటన గ్రంథము యొక్క నిర్మాణము భిన్నముగా ఉంది
3. సువార్త మరియు పత్రికల పదజాలముతో పోల్చిచూచినప్పుడు ప్రకటన గ్రంథ పదజాలము భిన్నముగా ఉంది
4. సువార్త మరియు పత్రికలతో ఉపయోగించిన వ్యాకరణము పోల్చి చూచినప్పుడు ప్రకటన గ్రంథ వ్యాకరణము కొంత తక్కువ రకంగా ఉంది.

D. బహుశా యోహాను గ్రంథకర్తృత్వము మీద ఉన్న అతి తీవ్రమైన ఆధునిక సవాలు ఆర్ హెచ్. చార్లెస్ యొక్క *సెయింట్ జాన్*, వా. I పే. xxxixff నుండి వచ్చింది.

E. ఆధునిక పాండిత్యములోని అధికభాగం క్రొ.ని. గ్రంథాల పరంపర గ్రంథకర్తృత్వాలను త్రోసిపుచ్చినాయి. ప్రకటన యొక్క గ్రంథకర్తృత్వానికి సంబంధించి ఈ ధోరణికి మంచి ఉదాహరణ బహుశా కాథలిక్ ప్రసిద్ధి అయిన జహనైన్ పండితుడు రేమాండ్ ఇ. బ్రౌన్. యాంకర్ బైబిల్ కామెంటరీ శీర్షిక పరిచయ భాగము "యోహాను అను పేరుగల యూదా క్రైస్తవుని చేత వ్రాయబడింది, ఆయన జెబదయ కుమారుడైన యోహాను కాదు లేక యోహాను సువార్త లేక పత్రికల గ్రంధకర్త కాదు" (పే. 774) అని చెప్పింది.

F. చాలా విధాలుగా చూస్తే గ్రంథకర్తృత్వము సందేహపూరితమే. అపోస్తులుడైన యోహాను యొక్క ఇతర రచనలకు పోలికలూ ఉన్నాయి అలాగే తేడాలు కూడా ఉన్నాయి. ఈ గ్రంధాన్ని అర్థముచేసికొనుటకు కీలకము మానవ గ్రంధకర్త కాదు కానీ దైవ గ్రంధకర్తే కీలకము! దీని గ్రంధకర్తే తనను తాను ఆత్మావేశిత ప్రవక్త అని విశ్వసించాడు (చూ. ప్రకటన 1:3; 22:7,10,18,19).

## కాలము

A. ఇది ఖచ్చితంగా మొత్తం మీద గంధకర్తృత్వము మరియు విశ్లేషణ దృష్టికోణానికి సంబంధింపబడి ఉంది (చూ. చారిత్రాత్మక సిద్ధాంతాలు సి చూడుము)

B. అవకాశమున్న కొన్ని కాలాలు

1. పరంపరల కాలము డొమెనీషయ్ యొక్క పరిపాలన కాలము (క్రీ. శ. 81-96) ఎందుకంటే అంతర్గత హింస ఆధారాలకు సరిపోతుంది.
    a. *అగైన్స్ట్ హెరేసియస్*, 5.30.3. లో ఇరేనయిస్ (ఇసేబియస్ చేత ఉదహరించబడిన) "ఇది (ఈ హింస) జరిగి ఎంతో కాలము పట్టలేదు, మా తరములోనే, డోమిటియన్ పరిపాలనకు దగ్గరగా జరిగింది".
    b. అలెగ్జాండ్రియా క్లెమెంట్
    c. ఓరిజన్ యొక్ అలెగ్జాండ్రియా
    d. సిసిరియా యొక్క ఇసేబియస్, *చర్చ్ హిస్టరీ*, iii 23.1.
    e. విక్టోరినస్, *అపోకాలిప్స్* x.11
    f. జరోమే

2. ఇసేబియస్, మూడవ శతాబ్ద గ్రంధకర్త, *హేయర్*, 51.12,32, యోహాను దీనిని క్లేదియస్ పరిపాలనలో (క్రీ. శ. 41-54) పద్మాస్ దీవుల నుండి విడుదల కాబడిన తరువాత వ్రాసాడు అని చెప్పాడు.
3. మరి కొంత మంది ఇది నీరో పరిపాలన కాలము (క్రీ. శ. 41-54)లో అని అంటున్నారు, ఎందుకంటే:
    a. స్పష్టముగా తెలియబడిన చక్రవర్తి మతవిధాన హింస నేపధ్యము
    b. హెబ్రీలో వ్రాయబడిన *సీసర్ నీరో*, క్యారమ్మగాల సంఖ్య 666 సరిసమానమైంది
    c. ఒకవేళ యోహాను ప్రకటన గ్రంధము యెరూషలేము నాశనాన్ని సూచిస్తున్నట్లైతే, ఇది ప్రవచన గ్రంధమైనట్లు, క్రీ.శ. 70 కంటె ముందు ఇది వ్రాయబడి ఉండాలి.

## గ్రహీతలు

A. ప్రకటన 1:4 ప్రకారము ఆది గ్రహీతలు ఆసియాలోని రోమా సాంమ్రాజ్యములోని ఏడు సంఘాలు అనేది స్పష్టముగా తెలుస్తున్నది. ఈ సంఘాలు ఎంతబాగా చెప్పబడ్డాయి అంటే ఈ ఉత్తరాన్ని అందించడానికి వెళ్ళినవాని ప్రయాణ దారిని కూడా తెలియజేసింది.

B. ప్రకటన గ్రంధములోని సందేశము పతనమైన లోక విధానములో హింసను అనుభవించే సంఘాలు మరియు విశ్వాసుల అందిరికి సంబంధించి ఉంది.

C. క్రొ.ని.కు ధర్మశాస్త్ర ముగింపు వలె ఈ గ్రంధము అన్ని యుగాల విశ్వాసులందరికి ఒక ముగింపు సందేశముగా ఉంది.

## సందర్భము

B. యూదాతత్వానికి అనుగుణ్యముగా రోమా చట్టపరమైన కాపుదల నుండి స్థానిక సంఘాలు వేరుచేయుట ద్వారా కలిగిన శ్రమల సందర్భము ఇది. ఈ విభజన అధికారపూర్వకంగా క్రీ.శ. 70లలో జరిగింది, అప్పుడు జమ్నియా రబ్బీలు నజరేయుడైన యేసును దూషించమని స్థానిక సంఘాల సభ్యులను ఆదేశించినప్పుడు సంభవించింది.

B. నీరో చక్రవర్తి (క్రీ. శ. 54-68) నుండి డోమిటాన్ (క్రీ. శ. 81-96) వరకు సంఘాలకు చక్రవర్తి ఆరాధనలు పెద్ద సమస్యగా ఉండేదని రోమీయులు పత్రాలు తెలిపాయి. అయినా, అక్కడ సాంమ్రాజ్య వ్యాప్త హింసలు జరిగినట్లు అధికారిక ప్రతాలు ఏమీ లేవు. రోమా సాంమ్రాజ్య తూర్పు ప్రాంతాలలో స్థానిక చక్రవర్తి ఆరాధన మతవిధానాల బాహుళ్యత ఉండేది అని ప్రకటన గ్రంధము స్పష్టంగా ప్రతిబింబించింది (చూ. "బిబ్లికల్ ఆర్కియాలజీ రెవ్యూ," మే/జూన్ 1993 పే. 29-37).

## వాక్య విన్యాసము

A. ఈ గ్రీకు పాఠ్యభాగములో వ్యాకరణమునకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయి.

B. ఈ సమస్యలకు కారణమైన కొన్ని కారణాలు

1. యోహాను అరామియ అలోచన విధానము

2. ఆయన కొరకు వ్రాయడానికి పద్మాసు దీవిలో లేఖరి ఎవ్వరూ లేరు

3. దర్శనాల ఉద్వేగాలు ప్రబలమైనాయి.

4. ఫలపర్వసానానికి అవి ఉద్దేశింపడినాయి

5. సాహిత్యప్రక్రియ (ఈ గ్రంధ సంబంధితము) ఎక్కువ అలంకారికము.

C. ఇదే వ్యాకరణ విశేషభావాలు ఇతర యూదా గ్రంధసాహిత్య రచనలలో కనుగొనవచ్చు. కాబట్టి, ప్రకటన గ్రంధము తక్కువ రకమైన వ్యాకరణము శైలితో వ్రాయబడలేదు కానీ విలక్షణ వ్యాకరణపరమైన సాహిత్యప్రక్రియలో వ్రాయబడింది.

## పండిత ఆమోదము

A. తొలుత ఇది తూర్పు సంఘము చేత తృణీకరించబడింది; పెషిటా(ఐదవ శతాబ్ద సిరియాక్ భాషీయము)లో ఈ గ్రంధము లేదు.

B. నాల్గవ శతాబ్ద ప్రారంభములోని యూసెబియస్ ప్రకటన గ్రంధము అపోస్తులుడైన యోహాను చేత వ్రాయబడలేదు అంది. ఇది మూడవ శతాబ్ద చివరిలోని అలెగ్జాండ్రియా డియోనిసియస్ ను ఇది అనుసరించింది. ఇది దీనిని "వివాదగ్రస్తమైన" గ్రంధాల పట్టికలో ఒకటిగా చేర్చింది అయితే ధర్మశాస్త్ర సంబంధిత పట్టికలో ఉంచింది (చూ. *ఎక్లీపియస్టికల్ హిస్టరీ*, III.24,18; III,25.4; మరియు III. 39.6).

C. లియోడిసియా (దాదాపు క్రీ.శ. 360) యొక్క కౌన్సిల్ ధర్మశాస్త్ర సంబంధిత గ్రందాలలో నుండి దీనిని తొలగించింది. జెరోము దీనిని ధర్మశాస్త్ర సంబంధింతముగా తృణీకరించాడు అయితే కార్తేజ్ సమాజము (క్రీ. శ. 397) దీనిని కలుపుకొంది. క్రొ.ని. శాస్త్రములోనికి హెబ్రీయులకు వ్రాసిన పత్రికను మరియు ప్రకటన గ్రంధాన్ని ఆమోదించిన తూర్పు మరియు పశ్చిమ సంఘాలు దీని విషయములో ఏకాభిప్రాయానికి రావడాన్ని బట్టి ప్రకటన గ్రంధము ఆమోదించబడింది.

D. ఒక క్రైస్తవ ధర్మశాస్త్రానుగుణమైన అభివృద్ధిచేసే చారిత్రాత్మక పద్ధతిని పరిశుద్ధాత్మ నడిపించినదనే విశ్వాసుల పూర్వోహ విశ్వాసము ఇది అని మనము గుర్తుంచుకోవాలి.

E. ప్రొటెస్టంట్ సంస్కర్తలు అయిన మొదటి ఇద్దరు మతసిద్ధాంతవేతలు దీనిని క్రైస్తవ సిధాంతాలలో చేర్చడానికి తృణీకరించారు

1. మార్టిన్ లూథర్ ఇది ప్రవచము లేక అపోస్తులులకు ఇద్దరినీ సంబంధించినది కాదని చెప్పాడు, సారాంశపరంగా ఇది ఆత్మావేశితము కాదు అని చెప్పాడు.

2. ఒక ప్రకటన గ్రంధము మీద తప్ప మిగిలిన అన్ని క్రొత్త నిబంధన గ్రంధాలన్నిమీద వ్యాఖ్యానము వ్రాసిన జాన్ కాల్విన్, సారాంశపరంగా దీని ప్రాముఖ్యతను త్రోసిపుచ్చాడు.

## విశ్లేషణల చారిత్రాత్మక సిద్ధాంతాలు

A. వ్యాఖ్యానించడానికి ఇది కష్టమని ప్రసిద్ధమైంది; కాబట్టి, పిడివాదము సరైనది కాదు!

B. గర్తులు ఈ కిందివాటి నుండి తీసికోబడ్డాయి

1. పాతనిబంధన సాహిత్యపరమైన భాగాల నుండి

a. దానియేలు

b. యెహెజ్కేలు

c. జకర్యా

d. యెషయా

2. నిబంధనల మధ్యాకాల యూదుల సాహిత్య పాండిత్యము
3. మొదటి శతాబ్దపు గ్రీకు-రోమా చారిత్రిక పరిస్థితి (ప్రత్యేకించి ప్రకటన 17)
4. పురాతన తూర్పు ప్రాంత పురాణసంబంధిత సృష్టి వృత్తాంతాలు (ప్రత్యేకించి ప్రకటన 12)

C. సహజంగా ఇక్కడ నాలుగు విశ్లేషణాత్మక జాలకాలు లేక పూర్వోహాలు ఉన్నాయి

1. భూతకాలవాదులు – ఈ గ్రూపు ఈ గ్రంథాన్ని ఒక ప్రాధమిక లేక కేవలము ఆసియా రోమా రాజ్యభాగములోని మొదటి శతాబ్ద సంఘాలకు మాత్రమే సంబంధించిన గ్రంధముగా చూశారు (యోహాను ఎల్ బ్రే, *మాత్యు 24 ఫుల్ఫిల్డ్* చూడుము).
2. చరిత్రవాదులు – ఈ గ్రూపు ఈ గ్రంధాన్ని ఒక చరిత్ర సమీక్షగా, ప్రాధమికంగా ప్రాశ్చాత్య నాగరిత మరియు మరో విధంగా రోమన్ కాథిలిక్ సంఘాల చరిత్ర పరిశీలనగా తీసికొంది. 2 మరియు 3 అధ్యాయాలలోని ఏడు సంఘాలకు వ్రాసిన ఉత్తరాలు తరచూ ఒక నిర్ణీత కాల అధ్యయనం వలె ఉపయోగింపబడ్డాయి. కొంతమంది దీనిని తాత్కాలిక సమకాలికముగా చూడగా మరికొంతమంది క్రమవృత్తాంత పరంపరాగతంగా చూశారు.
3. భౌష్యత్ వాదులు – ఈ గ్రూపు ఈ గ్రంధాన్ని పరౌసియా (క్రీస్తు రెండవ రాకడ) కు ముందు వెనుక జరగబోయే సంఘటన సూచనలగా చూశారు. ఇవి ఉన్నవి ఉన్నట్లుగా మరియు చారిత్రాత్మకంగా నెరవేరుతాయని పరిగణించారు (క్రేగ్ ఎ. బ్లేసింగ్ మరియు డారెల్ ఎల్ బాక్ ల చేత వ్రాయబడిన *ప్రోగ్రెసివ్ డిస్పెన్షేషనల్జిజమ్* చూడుము).
4. శూన్యవాదులు – ఈ గ్రూపు ఈ గ్రంధాన్ని పూర్తిగా ఒక చారిత్రాత్మక సూచనలు లేని చెడు మరియు మంచిల మధ్య సాంకేతిక పరమైన పోరాటము వలె చూసింది (రే సమ్మెర్స్ యొక్క *వర్థీ ఈస్ ది లాంబ్*; విలియమ్ హాండ్రిక్సన్ యొక్క *మోర్ దాన్ కాంకరెర్స్* చూడుము).

చెప్పబడినవన్నీ న్యాయసమ్మతాలే, అయితే అవి యోహాను కావాలనే సందిగ్ధతలో ఉంచడానికి ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియ మరియు ఊహాభావాలను గమనించలేక పోయాయి. ఏది సరైందో కాదో అని చెప్పలేము, సమస్య అంతటా ఉంది.

## గ్రంధము యొక్క ఉద్దేశ్యము

A. చరిత్రలో దేవుని సారభౌమత్వము మరియు ఆయన యందున్న ప్రతిదాని పరమోన్నతి వాగ్ధానాన్ని చూపించడము ఈ ప్రకటన గ్రంధము యొక్క ఉద్దేశ్యమై ఉంది. ఈ పతన లోక విధానములోని హింసలు మరియు దురాక్రమణల మధ్య విశ్వాసులు తమ విశ్వాసము మరియు నిరీక్షణలను కాపాడుకోవాలి. మొదటి శతాబ్ద మరియు ప్రతి శతాబ్దములోని విశ్వాసులు ఎదుర్కొనే హింసలు (తూర్పు ప్రాంత రాజ్యాలలోని నియంతల ఆరాధన) మరియు విశ్వాస్యతలు (అబద్ధ ప్రవక్తలు మరియు సాంప్రదాయాలతో రాజీపడడము) మీద ఈ గ్రంధము గురి ఉంచింది (చూ. 2:10). గర్తుంచుకోండి, ప్రస్తుత కాలాన్ని సంస్కరించడానికి ప్రవక్తలు భౌష్యత్తును గురించి మాట్లాడారు. ప్రకటన గ్రంధము ఎలా సమాప్తము కాబోతుంది అన్నదానిగురించి మాత్రమే కాదు, ఇప్పుడెలా జరుగుతున్నది అనేదానిని గురించి కూడా. రాబర్టు ఎల్. సాంన్సీ ది

*ఎక్సోసిటార్స్ బైబిల్ కామెంటరీ వా. I లోని వ్యాసములో*

"బైబిలు ప్రవక్తలు ప్రాధమికంగా కాలము మరియు క్రమానుగుణమైన భౌష్యత్తు సంఘటన సిద్ధపాట్లపై మనస్సు ఉంచలేదు. వారికి వారి సమకాలీనుల ఆధ్యాత్మిక పరిస్థితి మరియు అనీతిమంతులకు తీర్పు తీర్చడానికి దేవుని మాహా అంత్యకాల దర్శనము మరియు దైవభక్తుల ఆశీర్వాదము తెలియజేసి ప్రస్తుతకాలములో నీతి ప్రభావాన్ని తేవడానికి ముఖ్యాంశముగా ఉండినది" (పే. 104).

B. టి ఇ వి మరియు ఎన్ జె బి తర్జుమాల క్లుప్త పరిచయానికి దీని సాధారణ ఉద్దేశ్యము సంగ్రహించబడింది

1. టి ఇ వి, పే. 1122, "యోహాను యొక్క ప్రకటన గ్రంధము క్రైస్తవులు వారి యేసు క్రీస్తులో ఉన్న విశ్వాసాన్ని బట్టి హింసింపబడుతున్న కాలములో వ్రాయబడింది. గ్రంధకర్త యొక్క ప్రాధాన అక్కర తన పాఠకులకు నిరీక్షణ మరియు ప్రోత్సాహాన్ని అందించి, శ్రమ మరియు హింసల కాలములో విశ్వాసముగా ఉండమని అర్థించడమే."

2. ఎన్ ఐ బి, పే. 1416, "ఈ పుస్తకముల యొక్క గొప్ప సాంకేతికత్వము మరియు నిరీక్షణ సందేశములో బైబిలు మొత్తము సంగ్రహించబడింది. ఇది దేవుని ప్రజలను ఆవరించి ఉన్న బాధలను నుండి తప్పించుకొనుటకు ఒక దర్శనము, మహిమానిత్వమైన భౌష్యత్తుకు ఒక వాగ్దానము, కాబట్టి పా.ని.తో సుపరిచితమున్న పాఠకునికి ప్రతి ఆకృతి, జంతువులు, రంగులు, సంఖ్యలు భూతాదులను పిలుచుటకు మరియు పూర్తి విశేషార్థసూచనలుగా ఉంటాయి. ఈ విధంగా రాబోవు దానికి ఇది ఒక రహస్య మరియు సూచకపూర్వ బయలుపాటు, ఆరాధన యొక్క గొప్పకార్యాల సహజ ప్రతీకవాదం మరియు క్రొత్త పరిశుద్ధ పట్టణము యొక్క మెస్సయ ప్రకాశిత అంత్య దర్శనాలు స్పష్టంగా ఉన్నప్పటికి, ఇది ఒక బయలుపాటు. దానియేలు కాలము నుండి యూదాతత్వములో హింలలో ఉన్న దేవుని ప్రజలను బలపరచి, అంత్యకాల విమోచన మరియు విజయభేరి అభయాన్ని ఇవ్వడానికి ఇలా వ్రాయడము ఒక సాంప్రదాయముగా ఉండేది."

C. విశ్లేషకుడు విమోచన సిద్ధాంతానికి ప్రాధాన్యతను ఇవ్వడము ఇక్కడ కీలకము.

1. దేవుడు కీస్తు ద్వారా వ్యక్తులకు, సమాజానికి, విశ్వమంతటికి రక్షణ తీసికొని వస్తాడు.

2. దేవుని విమోచన ఆత్మ మరియు శరీరము రెంటింకి సంబంధించినది. సంఘము రక్షింపబడింది కానీ సురక్షతముగా లేదు! ఒకరోజుకు ఉండబోతుంది!

3. దేవుడి ఇప్పటికీ పడిపోయిన, తిరుగుబాటు చేసిన, స్వార్థపూరిత మానవాళిని ప్రేమిస్తున్నాడు. ముద్రలు మరియు బూరలు మీద దేవునికున్న ఉగ్రత విమోచించడానికి (చూ. ప్రకటన 9:20-21; 14:6-7; 16:9,11; 21:6బి-7; 22:17).

4. దేవుడు పతనమైన మానవాళిని మాత్రమే కాక పతనమైన సృష్టిని కూడా పునరుద్ధరిస్తాడు (చూ. రోమా 8:18-25). ప్రతి స్థాయిలో చెడు ప్రాయశ్చిత్తము చేయబడుతుంది!

పోగొట్టుగొన్న మానవాళిని సువార్తతో అందుకోవడానికి దేవుని పలుమార్లు చేస్తున్న ప్రయత్నము దేవుని కనికర స్వభావాన్ని వెయ్యింతలు చేస్తున్నది. గిన్నెల తీర్పు అవిధేయించిన చెడు యొక్క ఫలితమే తప్ప, ప్రేమించని దేవునిది కాదు. దేవుడు కేవలము పశ్చాత్తాపము నొందడానికి చెడు మళ్ళీ మళ్ళీ నిరాకరిస్తే తీర్పు చేస్తాడు, బయటికి త్రోసి వేస్తాడు. అనేక విధాలా ఈ గ్రంధము పతనమైన, తిరిగి చక్కబెట్టలేని మానవాళి యొక్క దేవుని తీర్పును నిరూపిస్తున్నది! ఈ గ్రంధము సువార్తకు ఆహ్వానము పలుకుతూ ముగించబడుతున్నది (చూ. 22:17).

D. ఈ గ్రంథాన్ని రెండవ రాకడకు సంబంధించిన సంఘటనల వరుస పట్టికలాగా, కాలాలులాగా చూడకూడదు. తరచూ ఇది ప్రాశ్చాత్య చరిత్ర యొక్క "రహస్యము"గా వ్యాఖ్యానించబడింది (ఏడు సంఘాలు కూడా యుగాలుగా ఎంచబడ్డాయి). ప్రతి తరము గ్రంథమనకు సంబంధించిన గుర్తులలోని దీని చరిత్రకు సెట్టబడ్డారు; ఇప్పటికి వరకు ప్రతి ఒక్కరూ తప్పిదము చేసినవారే!

ఈ ప్రవచనాల వివరణలు క్రీస్తు విరోధిచేత బాధింపబడబోవు చివరి తర విశ్వాసులకు మరింత ఎక్కువగా స్పష్టమవుతుంది (చూ. 2 థెస్సలోనీయకులకు 2). ఉన్నది ఉన్నట్లు చేసిన వ్యాఖ్యానమును బట్టి కొంతమంది (కాల్విన్) ఈ గ్రంథాన్ని విస్మరించారు, మరికొందరు (లూథర్, అపోస్తులుడు గానీ, ప్రవక్త గానీ), మరి కొందరు (శతాబ్దవాదులు) ఉన్నదానికంటె ఎక్కువ చేశారు.

## వ్యాఖానించడానికి బాబ్ యొక్క కీలకాలు

A. మనము పా.ని. వృత్తాంత కోణాలను పరిగణలోనికి తీసికోవాలి

1. పా.ని. గ్రంధసంబంధిత సాహిత్య ప్రక్రియ ఎక్కువగా గుర్తులు సాహిత్య రకము.
2. అనేక సాదృశ్యాలు పా.ని. నుండి తీసికోబడ్డాయి (కొంతమంది 404 వచనాలలో 275 పా.ని. వాక్యాలలోని ఉదాహరణల చేరికే అని అంచనా వేశారు); ఈ గుర్తుల అర్థాలు మొదటి శతాబ్ద రోమీయుల కోణాలకు తగినట్లు తిరిగి విశ్లేషించుకోవాలి.
3. ముందుగా సూచిస్తున్న ప్రవచనాలు ప్రస్తుత సంఘటనలను అంత్యకాల సంఘటనను కప్పిపుచ్చే దిశగా తీసికెళ్ళుతున్నాయి. తరచూ ఈ మొదటి శతాబ్ద చారిత్రాత్మక నెరవేర్పులు తిరుగులేని అంత్యకాల చారిత్రిక నెరవేర్పులను చూపిస్తున్నాయి.

B. మొత్తము మీద ఈ గ్రంథము యొక్క నిర్మాణము గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యాన్ని చూడడానికి సహాయపడుతున్నది

1. ముద్రలు, బూరలు, గిన్నెలు ప్రధానంగా ఒకే కాల సమయాన్ని సూచిస్తున్నాయి (6-16 అధ్యాయాలు). ప్రకటన గ్రంథము క్రమబద్ధమైన కార్యాల డ్రామాగా ఉంది.
2. ప్రకటన 17-19 వచనాలు ప్రకటన 20-22 వచనాలకు సమాంతరలుగా ఉండే అవకాశము ఉంది. 19వ. అధ్యాయము లోని భాగాలు ప్రకటన 20:7-10 లో పునర్బంధనమైయ్యాయి.
3. పరిచయ పలుకులు సి. లో ఇవ్వబడిన ఏడు సాహిత్య భాగాలను చూడండి.

C. ఏ విశ్లేషణాత్మక గ్రంధములోనైనా చారిత్రాత్మక సందర్భాలను పరిగణలోనికి తీసికోవాలి

1. చక్రవర్తి ఆరాధన యొక్క ప్రత్యక్షత
2. తూర్పు సాంమ్రాజ్యాలలోని స్థానిక శ్రమలు
3. ఉద్దేశము లేకుండా బైబిలు ఎప్పుడుగానీ ఉద్దేశింపదు. ప్రకటన గ్రంథము యొక్క విశ్లేషణము ముందు యోహాను రోజులకు సంబంధింపచేసికోవాలి. దీనిని అనేక నెరవేర్పులు లేక అన్వయింపులు ఉండచ్చు, అయితే అవన్నికూడా మొదటి శతాబ్దములో స్థాపింపబడాలి.

D. మన సంస్కృతి, భాష మరియు ఉనికి పరిస్థితులను బట్టి కొన్ని అగోచిరమైన పదాల అర్థాలు మనము పొందలేక పోవచ్చు. బహుశా అంత్యకాల సంఘటనలు తమకు తాముగా ఈ గుర్తుల అర్థాలకు సరైన వెలుగును ఇవ్వబోతాయోమో. ఈ

గ్రంధసంబంధిత డ్రామాలోని అన్ని వివరాలను ఇచ్చే ప్రయత్న విషయములో జాగ్రత్త వహించండి. ఈ ప్రతి దర్శనములో ఆధునిక విశ్లేషకులు ప్రధాన సత్యాన్ని వెదకాలి.

E. కొన్ని విశ్లేషణ అంశాల కీలకాలను సంగ్రహపరుస్తాను

1. ప్రతీకవాదం యొక్క చారిత్రిక మూలాలు

   a. పా.ని. సిద్ధాంతాలు, పా.ని. సూచనలు

   b. పురాతన తూర్పు సమీప ఇతిహాసము

   c. నిబంధన మధ్యకాల గ్రంధసంబంధిత సాహిత్యాలు

   d. మొదటి శతాబ్ధ గ్రీకు-రోమా వాతావణ పరిస్థితులు

2. తన ప్రతీకవాదానికి గ్రంధకర్త యొక్క నిర్వచన విధానాలు

   a. దేవదూతల నడిపింపులతో ఉన్న సంభాషణలు

   b. పరలోక గణాల సంగీత గానాలు

   c. గ్రంధకర్తే తెలియజేసిన అర్ధాలు

3. ఈ గ్రంధము యొక్క నిర్మాణము (నాటకీయ సమాంతరత్వము)

F. మరికొన్ని సహాయాలు

1. ప్రకటన గ్రంధము మీద వ్యాఖ్యానించిన నా కిష్టమైన వారు జార్జి ఎల్డన్ లాడ్ మరియు అలాన్ ఎఫ్. జాన్సన్. వారు సమ్మతించలేదు. దైవజనులు, విద్యావంతులు, మంచి పండితులలో చాలా వివాదాలు ఉండగా ఒక మంచి సరైన హెచ్చిరి అవసరము. అలాన్ జాన్సన్ జోర్డాన్ వారిచే ముద్రింపబడిన తన *కామెంటరీ ఆన్ రెవెలేషన్స్* లో ఇచ్చిన ఒక వ్యాఖ్యను పొందుపరుస్తున్నాను:

   > "ప్రకటన 4:1 నుండి ప్రకటన గ్రంధము చివరి వరకు ఉన్న విస్తృత ఉపయోగాల ఊహాభావాలు మరియు దర్శనాలు మరియు 1-3 అధ్యాయాలకు ఈ వ్యాసము ఎలా సంబంధించినది అనే ప్రశ్నలను దృష్టించినప్పుడు, ఈ అధ్యాయాలను పరిగణించడములో విశ్లేషకులుకు ఉన్న విస్తృత తేడాకు ఆశ్చర్యపడవలసిని అవసరము లేదు. విశ్లేషించడములో ఉన్న ఒక సమస్య: ఊహాభావము మరియు దర్శనము అంటే అర్ధము ఏమిటి? మరోక సమస్య కాలక్రమానికి సంబంధించినది: ఇవి ఎప్పుడు జరిగాయి? ఇంకా చూస్తే, యోహాను తాను పాతనిబంధన ఊహాభావాల విశ్లేషణలను సరిగ్గా వాటి పాతనిబంధన ఆధారాలతో చేశాడా లేక స్వేచ్ఛగా తన ఊహాభావాల ప్రకారము చేశాడా? ఏది సాంకేతికము, ఏది శబ్ధార్ధము? ఈ ప్రశ్నకు సమాధానాలే విశ్లేషకుని సమీకరణను నిర్ణయిస్తుంది. ఈ ప్రశ్నలలో కొన్ని పడివాద సమాధానాలను ఇవ్వజూపుతుండగా, వివిధ సమీకరణల కొరకు ఓపిక అవసరమై ఉంది, ఆత్మ విశాల హృదయ తర్కణలను ఉపయోగించికొని మనలను ఈ గ్రంధము యొక్క అర్ధాల విషయమై మరింత ముందుకు నడిపించగలదని ఆశిద్దాము" (పే. 69).

2. పా.ని.కు ప్రకటనల గ్రంధము యొక్క సంబంధానికి ఒక సాధారణ పరిచయము కొరకు, జాన్ పి. మిల్టన్ వ్రాసిన *ప్రాఫెసీ ఇంటర్ప్రెటెడ్* మరియు జాన్ బ్రైట్ వ్రాసిన *ది అధారిటీ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్* లను నేను ప్రతిపాదిస్తున్నాను. పౌలుకు సంబంధించి ప్రకటన గ్రంధము మీద మంచి తర్కణ కొరకు జేమ్స్ ఎస్. స్టువర్ట్ వ్రాసిన ఎ మాన్ ఇన్ క్రైస్ట ను ప్రతిపాదిస్తున్నాను.

## చదివే చక్రం ఒకటి ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

కాబట్టి, ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. గ్రంధము మొత్తములోని ముఖ్య అంశాన్ని నీ సొంత పదాలలో వక్కణించు.

1. గ్రంధము మొత్తములోని ఇతివృత్తం
2. సాహిత్య (ప్రక్రియ) రకము

## చదివే చక్రం రెండు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

కాబట్టి, ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా రెండవసారి చదువు. ముఖ్యమైన అంశాలను సంగ్రహించి, విషయాన్ని ఒక్క వాక్యములో తెలియజేయి.

1. మొదటి సాహిత్యము భాగము యొక్క అంశము
2. రెండవ సాహిత్య భాగము యొక్క అంశము
3. మూడవ సాహిత్య భాగము యొక్క అంశము
4. నాల్గవ సాహిత్య భాగము యొక్క అంశము
5. మొదలుగున్నది.

# ప్రకటన 1:1-20

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎన్ కె జె వి | ఎన్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | జె బి |
|---|---|---|---|---|
| పరిచయము మరియు అభివాదము | పరిచయము మరియు ఆశీర్వాదము | పూర్వరంగము | పరిచయము | పూర్వరంగము |
| 1:1-3 | 1:1-3 | 1:1-2 | 1:1-3 | 1:1-3 |
| | | 1:3 | | |
| | ఏడు సంఘాలకు శుభములు | పరిచయ అభివాదము | ఏడు సంఘాలకు శుభములు | పరిచయము మరియు శుభములు |
| 1:4-5ఎ | 1:4-8 | 1:4-5ఎ | 1:4-5ఎ | 1:4-8 |
| 1:5బి-7 | | 1:5బి-7 | 1:5బి-6 | |
| | | | 5:7 | |
| 5:8 | | 5:8 | 5:8 | |
| క్రీస్తు దర్శనము | మనుష్య కుమారుని దర్శనం | సిద్ధపాటు దర్శనం | క్రీస్తు దర్శనం | ప్రారంభ దర్శనం |
| 1:9-11 | 1:9-20 | 1:9-11 | 1:9-11 | 1:9-16 |
| 1:12-16 | | 1:12-16 | 1:12-20 | |
| 1:17-20 | | 1:17-20 | | 1:17-20 |

*దైవవేశాలు కానప్పటికి, అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అర్ధంచేసుకొని అనుసరించడానికి పేరాగ్రాఫ్లు కీలకము. అధునిక తర్జుమాలు అన్నీ పేరాగ్రాఫ్లుగా విభజించి సంక్షిప్తపరచ బడ్డాయి. ప్రతి పేరాగ్రాఫుకు ఒక కేంద్ర భావము, సత్యము, ఆలోచన ఉంటాయి. ప్రతి భాషాంతరము అంశాలను వాటి వాటి సొంత విధానాలలో సంపూటి కరించుకొన్నాయి. అంశాన్ని నీవు చదివేటప్పుడు, తర్జుమలాలలో ఏది నీ ఉద్దేశ అర్ధానికి సరిపోగలదో ప్రశ్నించుకో.

ప్రతి అధ్యాయములోని అంశాలను (పేరాగ్రాఫ్లు) గుర్తించడానికి మొదట బైబిలును తప్పనిసరిగా చదివాలి. తరువాత మన అవగాహనను ఇతర ఆధునిక తర్జుమాలతో పోల్చుకొని చూడాలి. ఎప్పుడైతే అసలు గ్రంధకర్త యొక్క తలంపును తన తార్కిక మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్ధము చేసికొంటామో అప్పుడే బైబిల్ని మనము నిజంగా అర్ధము చేసికొన్నట్లు. అసలు గ్రంధకర్త ఒకడు మాత్రమే దైవావేశితుడైనాడు కనుక – మార్చడానికి గాని లేక సవరించడానికి గాని పాఠకులకు అధికారము లేదు. దైవావేశితాలైన సత్యాలను వారి అనుదిన జీవితాలకు ఆపాదించు కోవలసిన బాధ్యత బైబిలు పాఠకులకు ఉంది.

సాంకేతిక పదాల, అబ్రివేషన్స్ (పొట్టి పదాలు) అన్నీ పూర్తిగా కింద ఇవ్వబడిన పత్రాలలో ఇవ్వబడ్డాయి, గమనించండి: **గ్రీకు వ్యాకరణ నిర్మాణాలకు క్లుప్త నిర్వచనాలు, పాఠ్యభాగ విమర్శలు,** మరియు **పారిభాషిక పదకోశాలు.**

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

## ప్రకటన 1:1-3:22

A. ప్రకటన 1:1-3 ప్రవచన మొత్తానికి పూర్వరంగాన్ని నిర్మిస్తున్నది. మొదటి మూడు వచనాలు గ్రంధకర్త, కాలము, సాహిత్యప్రక్రియ, ధన్యతలను పరిచయం చేస్తున్నాయి.
   1. గ్రంధకర్త యోహాను (ఒక సహజ యూదుల పేరు).
   2. కాలము సమీపములో ఉంది (ప్రకటన 1:1బి, 3సి).
   3. దర్శనాలు, దూతగళాల మధ్యవర్తిత్వము చేత చెప్పబడే సందేశాలు, ఇవి "ప్రవచనము" అని పిలువబడుతున్నాయి (ప్రకటన 1:3). మొదటి మూడు అధ్యాయాలు మొదటి శతాబ్దములో ఉత్తరాల సహజ స్థితిలో ఉన్నాయి.
   4. హింసల మధ్యలో ఎవరైతే దీనిని చదివి విని, దాని ఉద్బోధకు లోబడుతారో ధన్యత వారికి సంబంధించి ఉంది.

B. ఆ తరువాత రెండు వచనాలు (4-7) ఏడు సంఘాలు (ప్రకటన 1:11) మరియు వాటి ఏడు ఆత్మల (చూ. ప్రక. 1:4,20; 3:1; 4:5; 5:6) నిర్మాణములోని గ్రహీతలను సంబోధించింది. ఈ భాగము ఈ క్రింది వాటికి ప్రాముఖ్యమై ఉంది
   1. యెహోవా చిత్రీకరించబడ్డాడు (ప్రక. 1:4)
   2. యేసు చిత్రీకరించబడ్డాడు (ప్రక. 1:5,6బి,7)
   3. విశ్వాసులు చిత్రీకరించబడ్డారు (ప్రక. 1:6ఎ)
   4. యెహోవా మాట్లాడుతున్నాడు (ప్రక. 1:8)

C. 1:9-3:22 యేసు తన సంఘాని(ల) కు చెప్పిన చివరి మాటలు. ప్రకటన 1:9-20 మరియు ప్రతి ఏడు సంఘాలను సంబోధించిన ప్రారంభములో, పా.ని. బిరుదులతో మరియు యెహోవాకు ఉపయోగించిన వివణాత్మకాలతో యేసు చెప్పబడ్డాడు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

| ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:1-3 |
|---|

**[1]యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనైయున్నవి; ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను. [2]అతడు దేవుని వాక్యమునుగూర్చియు యేసుక్రీస్తు సాక్ష్యమునుగూర్చియు తాను చూచినంత మట్టుకు సాక్ష్యమిచ్చెను. [3]సమయము సమీపించినది గనుక ఈ ప్రవచనవాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు.**

**1:1 "ప్రత్యక్షత"** గ్రీకు పదము *అపోకలిప్సిస్* ఈ గ్రంథములో ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది. ఇది "దాచిపెట్టబడిన స్థలము నుండి" లేక "బయలుపరుచుటకు లేక తెరతీయుటకు" అని అర్థమిచ్చే రెండు గ్రీకు పదాల నుండి వచ్చింది. ఇది అనేక భావాలతో ఉపయోగింపబడింది (బి ఎ జి డి, పే. 92).

1. సత్యము యొక్క బయలుపాటు – లూకా 2:32; రోమా 16:25; 1 కొరింథీ. 14:6,26; గలతీ. 1:12; ఎఫెసీ. 1:17
2. రహస్యము బయలుపరచుట – ఎఫెసీ. 2:11-3:13
3. దర్శనము/స్వప్నాల ద్వారా బయలుపరచుట – 2 కొరింథీ. 12:1,7; గలతీ. 2:2
4. అంత్యకాలానికి సంబంధించిన బయలుపాటు – లూకా 17:30; 1 కొరింథీ. 1:7; 2 థెస్స. 1:7; 1 పేతురు 1:7,13; 4:13; 5:1

ఈ గ్రంథములో దర్శనాలు మరియు దూతల మధ్యర్తముతో దేవుడు యేసు క్రీస్తు ద్వారా తన సత్యాన్ని తెలియజేయడము అని అర్థము. ఇది ఉన్న దుర్మార్గతను మరియు విశ్వాస విజయాన్ని దేవుని సర్వాధికార జోక్యముతో కలిగే విజయము మీద గురి ఉంచింది దేవుని విషయాలన్ని చక్కపర్చతాడు!

▣ **"యేసు క్రీస్తు యొక్క"** ఇది బహుశా యేసు క్రీస్తును గురించిన సందేశానికి సంబంధించిన ఆబ్జక్టివ్ జనెటివ్ గానీ లేక యేసు క్రీస్తు ద్వారా ఇవ్వబడిన సందేశానికి సంబంధించిన సబ్జక్టివ్ జనటివ్ గానీ కావచ్చు.

▣ **"యేసు"** ఈ హెబ్రీ పదానికి "యెహోవా కాపాడును", "యెహోవా రక్షణ అయి ఉన్నాడు", యెహోవా రక్షణ తీసికొనివస్తాడు" అనే అర్థముంది. ఇది పా.ని. పదము "యెహోషువా" లాంటిదే. "యేసు" అనే పేరు హెబ్రీ పదము రక్షణ నుండి వచ్చింది, "హోషియా" దేవుని పేరు అయిన "యెహ్వా"కు ముందు కలపబడింది (**ప్రత్యేక అంశము: దేవుని పేర్లు, డి)** చూడుము (**Special Topic: Names for Deity**, D). ఈ పేరు ప్రభువు దూత ద్వారా దేవుని చేత పెట్టబడింది (చూ. మత్తయి 1:21).

▣ **"క్రీస్తు"** ఇది హెబ్రీ పదము "మెస్సయ"కు సమానమైన గ్రీకు పదము, దీని అర్థము "అభిషేకింపబడిన వాడు". ఇది "ఒక ప్రత్యేక పనికి దేవుని ద్వారా సిద్ధపరచబడి, పిలువబడిన వాడు" అని సహజార్థము కలిగి ఉంది. పా.ని.లో అభిషేకించబడిన మూడు వర్గాల నాయకులు ఉన్నారు: యాజకుటు, రాజులు, ప్రవక్తలు. యేసు ఈ మూడు కార్యభారాలను ఒకడే నెరవేర్చాడు (చూ. హెబ్రీ. 1:2-3). క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము: మెస్సయ చూడుము.

**ప్రత్యేక అంశము: మెస్సయ (SPECIAL TOPIC: MESSIAH)**

▣ **"ఆయనకు అనుగ్రహించిన"** త్రండి అనుమతి లేక బయలుపాటు లేకుండా యేసు ఏమీ బోధించలేదు లేక చేయలేదు (చూ. యోహాను 3:11-13, 31-36; 4:34; 5:19-23; 6:38; 7:16; 8:26,28-29,40; 12:49-50; 14:10,24; 15:15). సిద్ధాంతపరంగా ఇది యెహోవాను రచనలను సూచిస్తున్నది.

▣ **"యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనైయున్నవి"** ఈ ప్రారంభ పేరాగ్రాఫ్ ప్రకటన 22:6-21 లకు ఎలా అద్దము పట్టుతున్నాయో గమనించండి. ఇది మొదటి శతాబ్ధములోని సాహిత్య మెళుకువ (అది.,ఇంక్లూషియో).

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** **"త్వరలో జరగబోవు విషయాలు"**

**ఎస్ ఆస్ ఎస్ వి** **"త్వరలో జరగబోవునవి ఏవో"**

**టి ఇ వి** **"చాలా త్వరగా ఏమి సంభవింపనున్నవో"**

**ఎస్ జె బి** **"ఇప్పుడు ఏవైతే త్వరగా జరగనున్నవో"**

పూర్తి గ్రంధాన్ని విశ్లేషించడానికి కాలము అనే విషయము చాలా ప్రాముఖ్యమై ఉంది ఎందుకంటే ఇది స్పష్టముగా యోహాను సందేశము ఆయన కాలానికి అలాగే భౌష్యత్తు కాలానికి సంబంధమున్నట్లు చెప్పుతున్నది. "ఖచ్చితంగా" (డెన్)కు అర్ధము "ఏదైతే కట్టివేసి ఉందో, ఏదైతే నీతి అయినదో, ఏదైతే సరైనదో లేక తప్పనిసరి అయినదో" (చూ. ప్రకటన 22:6). కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము: త్వరలో తిరిగిరానున్న చూడుము.

**ప్రత్యేక అంశము: త్వరలో తిరిగి రానున్న (SPECIAL TOPIC: SOON RETURN)**

▣ **"ద్వారా వర్తమానము"** దీని అసలు అర్ధము "గురించబడెను" (సెమైనో) (చూ. ఎస్ కె జె వి). "గుర్తులు" యోహాను తన సువార్తలలో తన సందేశాలను తెలియజేయడానికి ఉపయోగించిన సాహిత్య నిర్మాణాలలో ఒకటి (సెమెయోన్, చూ. ప్రకటన 12:33; 18:32; 21:19). ఇది బహుశా పా.ని. ప్రవక్తలతో పా.ని. లింకు కావచ్చు (చూ. యెషయా 7:11,14; 8:18; 19:20; 20:3; 37:30; 38:7,22; 55:13; 66:18; యిర్మీయా 10:2; 32:20-21; 44:29 మరియు యెహె. 4:3; 14:8; 20:12,20). "గర్తులు" మరియు "ప్రవచనాలు" ద్వారా "ప్రకటన" అని పిలువబడే ఈ గ్రంధము ఈ పుస్తకము యొక్క సాహిత్య ప్రక్రియకు ఒక ఆధారాన్ని మనకు ఇస్తున్నది. ఈ పుస్తకాన్ని వివరించడానికి వాడుతున్న సాహిత్య ఆధునిక "అంత్యకాల గ్రంధము" యోహానుకు తెలియదు.

▣ **"తన దాసునికి"** బిరుదుకు ఈ గ్రంధములో అనేక ఉపయోగాలు ఉన్నాయి.

1. ఈ పరిచయ వాక్యములో, ఈ వచనము గ్రంధము యొక్క అపోస్తులిక గ్రంధకర్తను సూచిస్తున్నది.
2. ఈ గ్రంధములో మిగతా స్థలాలలో దేవుని ప్రవక్తలు/వార్తావహులు/బోధకులకు బహువచనము ఉపయోగింపబడింది (చూ. ప్రకట, 10:7; 11:18; 22:6).
3. అయినా, ఈ గ్రంధములోని ఇతర స్థలాలలో ఈ బిరుదు విశ్వాసులంరికి ఉపయోగింపబడింది (చూ. ప్రకటన 7:3; 19:2,5; 22:3,), ఇది విశ్వాసులందరూ సాక్ష్యులుగా ఉండాలని తెలియజేస్తున్నది (చూ. మత్తయి 28:18-20; కొలస్సీ. 4:6; 2 తిమోతి 2:24-25; 1 పేతురు 3:15). అనుకరించడానికి యేసు ఒక మాదిరిగా ఉన్నాడు (చూ. ప్రకటన 1:5; 3:14; యోహాను 20:21)! యేసు లాగా అనేక మంది చంపబడ్డారు (చూ. ప్రకటన 6:9; 12:17; 17:6; 18:24; 20:4). ఈ గ్రంధము యొక్క సిద్ధాంతము మరణాంతరముగా విశ్వాసముగా ఉండడమే! నేను (యేసు) సాధించాను!

**ప్రత్యేక అంశము: నా దాసుడు (Special Topic: My Servant)**

▣ **"యోహాను"** చాలామంది అపోస్తులుల గ్రంధకర్తల వలె కాకుండా, యోహాను తనకు తాను ఒక ప్రత్యేకతను సంతరించుకొని, తన ప్రవచనా సాక్ష్య ప్రారంభాన్ని ఏడు ఉత్తరాల నిర్మాణములో చేశాడు (1-3 అధ్యాయాలు). కొంతమంది ప్రకటన గ్రంధము యొక్క గ్రంధకత్వము

అపోస్తులుడైన యోహాను కాదని నిరాకరించారు ఎందుకంటే తన ఇతర రచనలలో పేర్వేరుగా చెప్పుకొన్నాడు (సువార్తలో "ప్రియమైన శిష్యుడు" అని, 2, 3 యోహాను పత్రికలలో "పెద్ద"ను అని తనను తాను పిలుచుకొన్నాడు), అయితే ప్రకటన 1:4,9; 22:8లలో తన పేరును తాను చెప్పుకొన్నాడు.

**1:2 "యేసు క్రీస్తు సాక్ష్యము"** ప్రకటన 1:1, ఇది యేసును గురించిన సాక్ష్యమును తెలిపే ఒక ఆబ్జక్టివ్ కాని లేక యేసు ఇచ్చిన సాక్ష్యమును తెలిపే సబ్జక్టివ్ జనిటివ్ గానీ కావచ్చు. కొన్ని సార్లు యోహాను రచనలలో రెండింటిని కలబోసి ఉద్దేపూర్వముగా చేసిన అస్పష్టతలు కూడా ఉంటాయి.

**1:3 "ధన్యత"** ఇది ఈ గ్రంధములోని ఏడు ధన్యతలలో మొదటిది (చూ. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14). వాస్తవము ఏమటింటే, ఏవరైతే దీనిని చదివి ధన్యులు అయ్యారో వారు దీని ప్రేరణ పొందటమే కాక, ఆ కాలము మరియు ప్రతి కాలములోని ప్రజలకు ఒక మాదిరిగా నిలిచారు.

**ప్రత్యేక అంశము: ధన్యత (పా.ని.) (Speial Topic: Blessing (OT)**

▣ **"సంగతులను గైకొనువారు"** ఎన్ ఆర్ ఎస్ వి దీనికి "గట్టిగా" అని చేర్చింది, అర్ధము బాహాటంగా చదవడము (చూ. 1 తిమో. 4:13). వాక్యాన్ని సమాజములో చదవడానికి సహజముగా సమాజమందిరాలలో (కాంటర్) ఉన్నట్లే సంఘాలలో కూడా ప్రత్యేక శిక్షణ పొందిన వారు ఉండేవారు. సంఘాలు అంతకు మునుపు ఉండిన సమాజమందిరాల ఆరాధనా పద్ధతులను అనుసరించింది (చూ. లూకా 4:16; అ.కా. 13:15; కొలస్సీ. 4:16; 1 థెస్స. 5:27). లేఖనాలను బాహాటంగా చదివే ఒక చారిత్రిక ఆధారము మనకు జస్టీస్ మార్టైర్, క్రీ.శ. 167 నుండి మనకు ఉంది. ఆయన సంఘాలు కొంత సువార్తల నుండి, కొంత ప్రవక్తల నుండి చదివేవి అని ప్రస్తావించాడు.

▣ **"విని. . .దానికి గైకొనువారు"** ఈ వినడము మరియు చేయడము (రెండూ వర్తమాన క్రియాశీలక అసమాపక క్రియలు) హెబ్రీ పదము "షెమా"కు చాలా కీలకము (చూ. ద్వితీ. 5:1; 6:4-6; 9:1; 20:3; 27:9-10; లూకా 11:28). ధన్యతకు ఉన్న షరతుల లక్షణాన్ని గమనించండి. ధన్యత కేవలము జ్ఞానానికి మాత్రమే కాకుండా, జీవన శైలికి కూడా జతచేయబడి ఉంది.

▣ **"ఈ ప్రవచన వాక్యములు"** ఈ పదము ఈ పుస్తకములోని దైవ అంశాలను మరియు సాహిత్య ప్రక్రియలు రెంటిని సంబోధిస్తున్నది. ఈ గ్రంధము ఒక అంత్యకాల ప్రదర్శన (ముద్రలు, బూరలు, పాత్రలు) మరియు ప్రవచనాలు (చూ. ప్రకటన 22:7,10,18,19) కలిగిన ఉత్తరాల సంమ్మేళనము. "ప్రవచనము" నకు రెండు సహజార్థాలు ఉన్నాయని గుర్తించుకోవడము ఆవశ్యకము:

1. ప్రస్తుత శ్రోతలుకు దేవుని సందేశాన్ని ఇవ్వడము
2. భౌష్యత్తు సంఘటనలును ప్రస్తుత విశ్వాసము ఎలా ప్రభావితము చేస్తుందని చూపడము

ఇది ఒక ప్రకటన మరియు భౌష్యత్తువాణి రెండూను.

▣ **"సమయము సమీపించినది గనుక"** ఇది మరొకసారి ఆ కాలానికి ప్రవచనానికి సంబంధాన్ని చూపుతున్నది (చూ. ప్రక. 22:10, రోమా. 16:20లో మరో ఉదాహరణ ఉంది).

**ప్రత్యేక అంశము: త్వరలో రానున్న (Speical Topic: Soon Return)**

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:4-7

**[4]యోహాను ఆసియలో ఉన్న యేడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉన్నవానినుండియు, ఆయన సింహా సనము ఎదుటనున్న యేడు ఆత్మలనుండియు, [5]నమ్మకమైన సాక్షియు, మృతులలోనుండి ఆది సంభూతుడుగా లేచిన వాడును, భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండియు, కృపాసమాధానములు మీకు కలుగునుగాక. [6]మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాక, ఆమేన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను. [7]ఇదిగో ఆయన మేఘా రూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమేన్.**

**1:4 "ఏడు సంఘములకు"** సరిగ్గా ఏడు సంఘములు అని ఎందుకు చెప్పబడ్డాయో మనకు తెలియదు. దీనిమీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. కొంత మంది ప్రకారము ఈ ఏడు సంఘాలతో యోహానుకు ఒక ప్రత్యేకమైన పరిచర్య సంబంధాలు ఉండినవి అంటారు
2. మరికొంత మంది ఆసియా లోని రోమా ఆధిపత్యములోని ఉన్న వీటికి సమాచార రహదారుల కలయిక ఉంది అని అంటారు
3. యూదులకు ఏడు అనే సంఖ్య చాలా ప్రాముఖ్యమైనది. మరి ముఖ్యముగా బైబిలు మధ్యకాలాల అంత్యకాల సాహిత్యములో ఇది మరింత ప్రాముఖ్యతను సంపాదించుకొంది

ఆదికాండము 1వ. అధ్యాయములోని దీని ఉపయోగమును బట్టి ఇది ఒక సంపూర్ణ సంఖ్య. కాబట్టి బహుశా ఇది ఒక ఉన్నది ఉన్నట్లు తీసికొనే భావములో – యోహాను చిన్న ఆసియా లోని రోమా సమాచార రహదారి నిర్మాణములో ఉన్న అనేక సంఘాలకు వ్రాశాడు – మరియు సాంకేతికపరంగా ఇది అన్ని కాలాలలోని అన్ని సంఘాలకు ఒక సూచన వంటిది. క్రింద ఉన్న ప్రత్యేక అంశాలు చూడుము.

**ప్రత్యేక అంశము: లేఖనాలలోని సాంకేతిక సంఖ్యలు (SPECIAL TOPIC: SYMBOLIC NUMBERS IN SCRIPTURE)**

**ప్రత్యేక అంశము: సంఘము (ఎక్లేపియా) (SPECIAL TOPIC: CHURCH (*EKKLESIA*)**

▣ **"ఆసియాలో"** ఇది ఆధునిక దేశమైన టర్కీ యొక్క పశ్చిమ చివరి భాగాన్ని సూచిస్తున్నది, ఇది మునుపటి దేశము పెర్గియాలోని అతి పెద్ద భాగము, ఆ తరువాత ఇది రోమా ఆధిపత్యము యొక్క "చిన్న ఆసియా"గా మారింది.

▣ **"శుభములు"** ఇది శుభములు చెప్పు ఒక సాంప్రదాయక విధానము, పౌలు ఉత్తరాలలో దీనిని మనము ఎక్కువ సార్లు చూడగలము. చాలామంది సాంప్రదాయక గ్రీకు సాహిత్య శుభములను క్రైస్తవులు "చారియన్" (చూ. యాకోబు 1:1) లాగా మార్చుకొన్నారు, ఇలాంటి శబ్దమే క్రైస్తవులు చెప్పుకొనే శుభము చారీస్ లో కూడా కనిపిస్తుంది. దీని అర్థము "కృప".

"శాంతి" అనే పదము హెబ్రీ పదము "షాలోము" ను సూచిస్తున్నది. ఇలా గ్రీకు మరియు హెబ్రీ పదాల కలయి ఉన్న శుభములు సంఘాలలో ఉన్న రెండు గుంపులకు సంబంధించి ఉన్నాయి. ఏది ఏమైన ఇవన్ని కూడా ఊహాగానాలే.

▣ **"వర్తమాన భూతభవిష్య త్కాలములలో ఉన్నవానినుండియు"** ఇది స్పష్టముగా మారని నిబంధన దేవుని యొక్క పేరు అని తెలుస్తున్నది (చూ. కీర్త. 102:7; మలాకీ 3:6; యాకోబు 1:17). గ్రీకులో దీని వ్యాకరణ నిర్మాణము వికారముగా ఉంది అయితే ఇది అరామియ నేపథ్యాన్ని ప్రతిబింబిస్తున్నది. దీని అసలు వచనము "ఉన్నవాని నుండి, ఉండిన వాని నుండి, రాబోవు వాని నుండి" (చూ. ప్రకటన 4:8). ఈ పదబంధము పా.ని. నిబంధన పేరు "ఉన్నవాడను" (యెహోవా, చూ. నిర్గ. 3:14, **ప్రత్యేక అంశము: దేవుని పేర్లు** చూడుము (**SPECIAL TOPIC: NAMES FOR DIETY**) ను ప్రతిబింబిస్తున్నది. ఈ పదబంధము ప్రక. 1:4 మరియు 8లో తండ్రి అయిన దేవుని కొరకు, ప్రక.

1:17 మరియు 18 లో యేసు క్రీస్తు కొరకు ఉపయోగింపబడింది (హెబ్రీ 13:8). ఉద్దేశపూర్వకముగా క్రొ.ని. గ్రంథకర్తలు యెహోవా పేర్లను యేసుకు బట్వాడీ చేయడములో యేసును ఒక దేవునిగా ఉద్ఘాటించి చెప్పడమే కారణము.

గతము, వర్తమానము, భొష్యత్తు వలె చెప్ప బడిని దేవుని మూడింతల పదబంధము ప్రక. 11:17లో (అది., బూరలు) మరియు 16:5 (అది., పాత్రలు) గా సవరించబడింది. ఇక్కడ బూరలు ముగింపులో రెండవ రాకడ కేవలము వర్తమానము మరియు గతముగా ఉంది, ఎందుకంటే భొష్యత్తు (అంత్యకాలము) మొదలైపోయింది.

▣ **"ఆయన సింహా సనము ఎదుటనున్న యేడు ఆత్మలనుండియు"** క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

[**ప్రత్యేక అంశము: ఏడు ఆత్మలు (SPECIAL TOPIC: SEVEN SPIRITS)**]

**1:5** "**నమ్మకమైన సాక్షియు. . . యేసుక్రీస్తు నుండియు"** యేసును మెస్సయ వలె వివరిస్తున్న మూడు పదబంధాలలో ఇది మొదటిది. ఈ ప్రారంభ వచనాలు ప్రక. 20:6-21 లోని వచనాలకు సమానముగా ఉన్నాయి. "విశ్వసనీయత" కు ఒక పా.ని. లో విధేయత, సత్యము, ఆధారపడతగిన వ్యక్తి అనే గూఢార్థము కూడా ఉంది. (చూ. యెషయా 55:3-5). వ్రాయబడిన దేవుని వాక్యము (బైబిలు) నమ్మదగినదిగా ఉన్నట్లు, తన అత్యున్నత బయలుపాటు, సజీవ వాక్యము అయిన యేసు కూడా నమ్మతగిన వాడు (చూ. ప్రక. 3:14). సువార్త నమ్మడానికి, వ్యక్తిని స్వీకరించడానికి, నమ్మిన వ్యక్తిని జీవితములో వెలిగింపచేసికొనడానికి ఇవ్వబడిన సందేశము.

"నమ్మకమైన సాక్షి" అనే గ్రీకు పదము ఈ క్రింది అర్థాలను ఇవ్వగలదు.

1. నా సాక్షి, నా విశ్వసనీయుడు" – రెండు వచనాల వలె, ప్రక. 2:13 చూడుము (వ్యక్తిగత సర్వనామముతో కలిపి)
2. "నమ్మతగిన మరియు సత్య సాక్షి", ప్రక. 3:14 చూడుము ("మరియు సత్యము" అనే దానితో కలపబడింది)

**"మృతులలోనుండి ఆది సంభూతుడుగా లేచిన వాడును"** [**ప్రత్యేక అంశము: మొదటపుట్టినవాడు (SPECIAL TOPIC: FIRSTBORN)**] చూడుము.

▣ **"భూపతులకు అధిపతియునైన"** ఈ వచనము, మునుపటి వచనము వలె, కీర్త. 89:27 (చూ. కీర్త. 72:11; యెషయా 48:23)నను సూచిస్తున్నది, ఇది యెసును ఒక వాగ్దాన మెస్సయగా చెప్పుతున్నది. ఇంకా ఇది ఈ కింది వాటికి యోహాను యొక్క ప్రతిచర్యను కూడా ప్రతిబింబిస్తున్నది

1. రోమా సామ్రాజ్యములోని తూర్పు ఆధిపత్య ప్రాంతాలలో చక్రవర్తి అస్థానము
2. రాచరిక మెసొపొటేమియా వచనము "రాజాధిరాజు" యొక్క ఉపయోగము (చూ. ప్రక. 11:15; 17:14; 19:16)

[ప్రత్యేక అంశము: ప్రత్యేకముగా రానున్న వానికి ఇవ్వబడిన పాతనిబంధన పేర్లు **(Special Topic: Old Testament Titles of the Speical Coming one)**]

▣ **"మనలను ప్రేమించుచున్న"** ఇది ఒక వర్తమాన యాక్టివ్ అసమాపక క్రియ, "యేసు మనలను ప్రేమిస్తూనే ఉంటాడు" అనే అర్థానిస్తున్నది. ఏడు సంఘాలలోని ఐదు సంఘాల బలాలు బలహీనతల దృష్ట్యా ఈ ఉద్ఘాటన చాలా ముఖ్యమై ఉంది (చూ. 2-3 అధ్యాయాలు).

▣ **"మన పాపములనుండి మనలను విడిపించినవానికి"** ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ అసమాపక క్రియ. వల్గేట్ మరియు కోప్టిక్ భాషీయాలు, అలాగే కొన్ని సూక్ష్మ గ్రీకు చేతివ్రాత చుట్టలు మరియు కింగ్ జేమ్స్ వర్షన్ లలో "కడగబడిన" (లోఇయో) అనే క్రియ ఉంది. ఇది సరిగ్గా

"విడుదల చేయబడిన" (*లెయియో*) అనే పదము వలె పలుకబడిందిప్రాచీన లేఖకులు ఒకడు గట్టిగా వాక్యాన్ని చదువుతుండే, మిగిన వారు దానిని వ్రాసుకొనే దాన్నిబట్టి క్రొ.ని. పాఠ్యభాగాలు తయారైనాయి.

"విడుదలచేయబడ్డ" (కొన్ని చేరికలతో) గ్రీకు చేతివ్రాత చుట్టలు పి[18], ㅁ[*] (ఉపసర్గముతో), ㅁ[2], ఎ, మరియు సి లలో కనిపిస్తుందడగా, "కడుగబడిన" కేవలము ఆతరువాత వచ్చిన అనధికారిక చేతివ్రాత చుట్టలలో, పి (ఆరవ శతాబ్దము9) మరియు 046, అలాగే ఆ తరువాతి అనేక సూక్ష్మ (వ్రాసే గ్రీకు చేతివ్రాత) చేతివ్రాత చుట్టలలో కనిపించింది. కాబట్టి, "విడుదల చేయబడిన" లేక "వదిలిపెట్టిన" అనేది చదవ తగినది. యు బి ఎస్[4] "విడుదలచేయబడిన" కు ఒక "సరైన" అనే రేటింగ్ ఇచ్చింది.

**ప్రత్యేక అంశము: పాఠ్యాంశ విమర్శ (Special Topic: Textual Criticism)**

▣ **"తన రక్తమువలన"** ఇది యేసుక్రీస్తు యొక్క బలియర్పణ (చూ. లేవీకాండము 1-7), ప్రత్యామ్నాయ బలియాగమును స్పష్టముగా సూచిస్తున్నది (చూ. ప్రకటన 5:9; 7:14; 12:11; మార్కు 10:45; 2 కొరింథీ. 5:21; యెషయా 52:13-53:12). "తన రక్తము ద్వారా" అనేది మళ్ళీ మళ్ళీ కనిపిస్తున్న సువార్త సత్యము (చూ. రోమా 3:25; ఎఫెసీ. 1:7; 2:13; కొలస్సీ. 1:20; 1 పేతురు 1:18-19). ఎలాగైనా దేవుని రహస్యములో తన న్యాయము మరియు కనికరాలు యేసు యొక్క ప్రత్యామ్నాయ మరణములో పతనమైన మానవాళికి ఇవ్వబడింది (చూ. హెబ్రీ. 9:11-28). క్రింద ఉన్న ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఆది సంఘము యొక్క *కెరిగ్మా* (SPECIAL TOPIC: THE *KERYGMA* OF THE EARLY CHURCH)**

**1:6 "ఆయన మనలను చేసెను"** ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్. యేసు మనలను మన పాపములనుండి విడిపించినట్లే (ప్రక. 1:5), ఆయన మనలను ఆయనకు ప్రాతినిధ్యము వహించుటకు తన రాజ్య యాజకులగా కూడా చేసెను!

**ఎస్ ఎ ఎస్ బి "తన దేవునికి ఒక రాజ్య యాజకులు"**

**ఎస్ కె జె వి "తన దేవునికి రాజులు మరియు యాజకులు"**

**ఎస్ ఆర్ ఎస్ వి "తన దేవునికి పరిచర్య చేయడానికి ఒక రాజ్యము, యాజకులు**

**టి ఇ వి, ఎస్ జె బి "తన దేవునికి పరిచర్య చేయడానికి యాజకుల రాజ్యము"**

నిర్గ. 19:6 మరియు యెషయా 61:6లో ఇశ్రాయేలీయుల కొరకు ఉపయోగించిన పా.ని. పదాలకు ఒక జాడ ఇది, ఇక్కడ ప్రజలు ఒక యాజకుల రాజ్యముగా పరిగణింపబడ్డారు. పతనమైన లోకాన్ని ఎన్నుకొనుటకు ఇశ్రాయేలీయలను, ఇశ్రాయేలీయులను ఎన్నుకొనుటకు అబ్రహామును దేవుని ఎన్నుకొన్నాడు (చూ. ఆ.కా. 3:15; 12:3). ఇశ్రాయేలీయుల ఒక సాక్ష్య జాతిగా ఉండడానికి ఉద్దేశింపబడ్డారు (అది., యాజకులు), అయితే వారు ఈ సువార్త పరిచర్య భారము విషయములో తప్పిపోయారు (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అ.కా. 1:8). ఇశ్రాయేలీయుల కొరకు ఉపయోగించిన ఈ వచనాలే ఇప్పుడు సంఘాల కొరకు ఉపయోగింపబడుతున్నాయి (చూ. గలతీ. 3:29; 6:16; ఫిలప్పీ. 3:3; 1 పేతురు 2:5,9; ప్రక. 1:6; 5:10; 20:6).

"విశ్వాసుల యాజకత్వము" యొక్క సామూహిక, బైబిలు పరమైన ఉద్ఘాటనను గమనించడము ప్రాముఖ్యము. ప్రాశ్చాత్య క్రైస్తవత్వము వ్యక్తిగత పాత్ర మరియు స్థానాలను ఎన్నడు ఎక్కువుగా చెప్పలేదు, అలాగే బైబిలు పరమైన సామూహిత్వాన్ని కూడా తక్కువ చేసి చెప్పలేదు. క్రొ.ని.లోని సాదృశ్యము అయిన క్రీస్తు యొక్క శరీరము (చూ. 1 కొరింథీ. 12) ఇలాంటి సాదృశ్యము వంటిదే. విశ్వాసులు వారి వ్యక్తిగత స్వేచ్ఛలకు పా.ని. లోని పేర్లు ఎప్పటికీ ఒక సాకుగా తీసికొనకూడదు. ఈ ఉద్ఘాటన తన కాలములోని మార్టిన్ లూథర్ మరియు కాథలిక్ సంఘాల మధ్యలోని ఘర్షణల వలన పెంపొందింది. ఈ సందర్భము సువార్త పరిచర్య మీద గురి ఉంచింది (చూ. ప్రక. 1:7), క్రీస్తు

ఎవరికొరకైతే మరణించాడో, ఏవరైతే దేవుని పోలికతో సృష్టించబడ్డారో, ఎవరైతే పతనమై, అవరతలో ఉన్నారో ఆ ప్రతి మానవుని చేరడానికి ప్రతి విశ్వాసి కృషి చేయాలి (చూ. యోహాను 3:16; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14). క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: క్రైస్తవత్వము ఒక సమూహికము (SPECIAL TOPIC: CHRISTIANITY ISCORPORATE)**

▣ **"తన తండ్రియగు దేవునికి"** ఈ వచనము కుమారుని సంపూర్ణ దైవత్వాన్ని కొంత తగ్గిస్తున్నట్లు కనిపిస్తున్నది కానీ యేసు, మానవరూపధారిగా, యొక్క విధేయతను నొక్కి చెప్పడానికి ఇది ఒక నిజమైన విధానము. ఇదే వచనాన్ని పౌలు రోమా 15:6లో ఉపయోగించాడు. ఇద్దరూ సమానమే అనే భావము ప్రక. 3:21; 14:1లో మనము చూడగలము.

**ప్రత్యేక అంశము: త్రియేకత్వము (SPECIAL TOPIC: THE TRINITY)**

**ప్రత్యేక అంశము: దేవుని తండ్రి స్వభావము (SPECIAL TOPIC: THE FATHERHOOD OF GOD)**

▣ **"మహిమయు ప్రభావమును. . .కలుగును గాక"** "మహిమ" అనే పదము ఒక పా.ని. వాణిజ్య పదము (కొలుగోలుకు ఉపయోగించే తూకాలు), అర్థము "బరువుగా ఉండుటకు"; అంటే బరువుగా ఉండడము అంటే విలువైనదిగా ఉండుటగ (ఉదా. బంగారు). ఈ పదము పోను పోను నిర్గమకాండములో షెకినా మేఘము నుండి, దేవునిన ప్రకాశిత, న్యాయము, పరిశుద్ధతలకు ఉపయోగించబడుతూ వచ్చింది. మహిమ తరచూ క్రొ.ని. లోని తండ్రియైన దేవునికి అపాదించబడింది (చూ. రోమా 11:36; 16:27; ఎఫెసీ. 3:21; ఫిలిప్పీ 4:20; 1 తిమో. 1:17; 2 తిమో. 4:18; 1 పేతు. 4:11; 5:11; 2 పేతు. 3:18; యూదా 25; ప్రక. 1:6; 5:13; 7:12). **ప్రత్యేక అంశము: మహిమ (*డోక్సా*, కొ.ని.) (SPECIAL TOPIC: GLORY (*DOXA*, NT)** చూడుము.
"రాజ్యము" అనే పదము తండ్రియైన దేవునికి ఉద్దేశింపబడినట్లే, మతసిద్ధాంతపరంగా కుమారుని యొక్క విధేయత్వానికి కూడా ఉద్దేశింపబడింది (చూ. యోహాను 17). అన్ని విషయాలలో యేసు తండ్రి యొక్క ప్రతినిధి అయితే గురి తండ్రిని అత్యున్నతముగా మహిమపరచడమే (చూ. 1 కొరింథీ. 15:27-28).

**ప్రత్యేక అంశము: నిరంతరము (గ్రీకు జాతీయపదము) (SPECIAL TOPIC: FOREVER (GREEK IDIOM)**

**ప్రత్యేక అంశము: నిరంతరము (*'ఓలమ్*) (SPECIAL TOPIC: FOREVER (*'OLAM*)**

▣ **"ఆమెన్"** ఇది "విశ్వాసము" కొరకు చెప్పబడే పా.ని. హెబ్రీ పద నిర్మాణము (చూ. హబ. 2:4). దీని అసలు శబ్దలక్షణము "స్థిరము లేక ఖచ్చితముగా ఉండడము". ఏదిఏమైనా, సహజార్థము నొక్కి చెప్పబడుటగా మారింది (చూ. 2 కొరింథీ. 1:20). విశ్వసనీయత, విధేయత, నిలకడ, నమ్మకముగా ఉన్న వారిని సాదృశ్యముగా చెప్పడానికి ఉపయోగింపబడింది (ప్రక. 3:14 లో యేసు పేరు, చూ. 2 కొరింథీ. 1:20). కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఆమెన్ (SPECIAL TOPIC: AMEN)**

**1:7 "ఇదిగో ఆయన మేఘా రూఢుడై వచ్చుచున్నాడు"** బహుశా ఈ వచనము ప్రక. 1:1లో దూత యొక్క భావాతియము కావచ్చు. ఇది క్రీస్తు రెండవ రాకడకు ఒక స్పష్టమైన సూచకము. క్రింద ఇవ్వబడిన ప్రకత్యేక అంవము చూడుము.

**ప్రత్యేక అంశము: మేఘూరూరుఢై వచ్చుట (SPECIAL TOPIC: COMING ON THE CLOUDS)**

▣ "**ప్రతి నేత్రము ఆయనను చూచును"** చూడడానికి ఇది శారీరకంగా, భౌతికంగా, కనిపించేట్లు విశ్వావ్యాప్తంగా తిరిగి రానున్న క్రీస్తు సూచిస్తున్నట్లుంది, విశ్వాసుల రహస్య పారవశ్యము కాదు. నా ఉద్దేశ్యము బైబిలు ఎప్పుడు గానీ రహస్య పారవశ్యము లేక రాకడను గురించి బోధించ లేదు. నోవహు కాలాన్ని సందర్భానుసారము పోల్చుకొనుటకు రహస్య పారవశ్యాన్ని తరచూ బలపరచుకొనుటకు సువార్తలలోని (చూ. మత్తయి 24:37-44; లూకా 17:22-37) లోని ఆ వచనాలు ఉపయోగపడుతున్నాయి. ఈ వాక్యభాగాలు ఆయన రాకడ యొక్క ఎదరుచూడని అకస్మాత్తును తెలియజేస్తున్నాయి. నోవహు కాలములో ఎన్నుకొన్న విధానము నాశనము! దేవావేశిత అసలు పరిస్థితిని నుండి నిర్ధారక-పాఠ్యాలుగా తీసికొనేప్పుడు మరియు వాటిని మీ పూర్వోహాపరమైన సిద్ధాంతాల అంత్యకాల పద్దతికి ఉపయోగించేటప్పుడు జాగ్రత పడండి!

▣ **"ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు"** ఇది జకర్యా 12:10,12 కు ఒక సూచితముగా ఉంది (చూ. యోహాను 19:37). యోహాను ఎలా పా.ని. పాఠ్యాలను రోమీయుల పరిస్థితి అనుకూలంగా ఎలా తిరిగి వాడుకొన్నాడనడానికి ఇది ఒక మంచి ఉదాహరణ (యూదల తిరిగి విశ్లేషించుకొనే విధానాన్ని *పెషెర్* అని పిలుస్తారు). జకర్యా పాఠ్యభాగము యోహాను కొత్త అన్వయింపుకు ఒక ఆధారము. జకర్యాలో పాఠ్యభాగము "పొడవబడిన" వానిని బట్టి యెరూషలేము వాసుల యొక్క దుఃఖాన్ని సూచించింది, అయితే ఇక్కడ యోహాను దీనిని క్రీస్తును సిలువ వేసిన రోమా మరియు యూదా నాయకుల కొరకు ఉపయోగించాడు (చూ. యోహాను 19:37). "వారు" అనే సర్వనామము హెబ్రీ మెసోరిటక్ పాఠ్యములో "భూమిమీదున్న అన్ని జాతులు" అని మార్చింది (చూ. మత్తయి 24:30, ఈ వచనము సప్త్యూజింట్ నుండి రాలేదు). జకర్యాలోని అలాగే "విచారము" సందర్భము తరచుగా రోమా 11కు సంబంధించునట్లుగా విశ్లేషించబడింది, ఇక్కడ యూదులు మారుమనస్సు పొంది యేసును ఒక మెస్సయా విశ్వసించారు. ఏది ఏమైనా, ప్రక. 1:7 లోని విచారము మారుమనస్సు పొందడము అని కాదు కానీ దేవుని తీర్పు అన్ని జాతుల అవిశ్వాసుల మీదకి వచ్చింది (చూ. మత్తయి 24:30). "మెగిదో మైదానాలు" ప్రస్తాపన ద్వార అన్యదేశాల యొక్క అంత్యకాల న్యాయతీర్పులను జకర్యా పాఠ్య సందర్భము సూచిస్తున్నది. హెబ్రీలో ఇది ఆర్మగెదోన్ అని పిలువబడుతుంది (చూ. జకర్యా 12:11; 2 దిన. 35:22 మరియు కీర్తనలు 2; ప్రక. 16:16), ఇది దేవుడు మరియు తన ప్రజలు మరియు సాతాను తన ప్రజలలైన అవిశ్వాస అన్యజాతులు మద్య జరిగే యుద్ధము ప్రాంతము. కింద ఉన్న ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: దుఃఖ ఆచారాలు (SPECIAL TOPIC: GRIEVING RITES)**

▣ **"అవును ఆమేన్"** ఇది నొక్కి చెప్పడానికి ఉపయోగించే గ్రీకు పదము (నాయ్) మరియు నొక్కిచెప్పడానికి ప్రక్క ప్రక్కనే ఉంచే హెబ్రీ పదమై (ఆమెన్) ఉంది (చూ. ప్రక. 22:20).

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:8

**8అల్ఫాయు ఓమెగయు నేనే. వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధి కారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.**

**1:8** ఈ వచనాన్ని యెహోవాయే స్వయంగా మాట్లాడుతున్నాడు, ఆయన యేసును గురించి మునుపు చెప్పిన సత్యాలను బలపరస్తున్నాడు. ఇది ఆయనకు ఉన్న నాలుగు బిరుదులను కలుపుకొని ఉండి, ఐదు మరియు వీలైతే ఆరవ దానిని కూడా సూచిస్తున్నేది. స్పష్టంగా ప్రక. 1:8 వచనము ఈ కింది ఇవ్వబడిన అద్భుతమైన పేర్లను ఉపయోగించడము ద్వారా పైన చెప్పబడిన వ్యాఖ్యలకు దేవుడు తన సొంత ఉద్ఘాటనను జత చేస్తున్నాడు.

1. "నేను", ఇది యెహోవా యొక్క నిబంధన పేరును సూచిస్తున్నది (చూ. నిర్గ. 3:14), ఇది "ఉన్నవాడను" అనే క్రియారూపకము. యేసు దీని తన కోసము ఉపయోగించుకొన్నాడు (చూ. యోహాను 8:56-59).
2. "ఆల్పా ఒమేగా" అనేవి గ్రీకు అక్షరమాలలో మొదటి చివరి అక్షరాలు, ఇది దేవుడు ఆది మరియు అంతము అని భావాన్నిస్తున్నాయి, ఆయన చరిత్రను ఆధీనము చేసికొని ఉన్నాడు (చూ. యెషయా 44:6; ప్రక. 21:6), ఈ నామము యేసుకు కూడా ప్రక. 1:17 మరియు 22:13 ఉపయోగించబడింది.
3. "ప్రభువు" అనేది యెహోవాకు ఇవ్వబడిన అధునిక పేరు (క్రొ.ని. లోని "ప్రభువు" [క్యూరియోస్] పా.ని. లోని ఈ పేరును ప్రతిబింభిస్తున్నది).
4. ఆ.కా. 2:4 లోని "దేవుడు" నందు యెహోవా మరియు ఎలోహీమ్ రెండింటి మిశ్రమము (ప్రభువా దేవా), ఇది దేవునికి పెట్టబడిన పేరు. "బలవంతుడు" అనే మూలపదము నుండి వచ్చిన ఏల్ తూర్పు ప్రాంత సమీపాలలో దేవునికి వాడబడుతున్న సహజ పేరు.
5. "ఏవరైతే ఉండెనో, ఎవరైతే రాబోతున్నాడో ఆయనే ఈయన" మునుపు ప్రక. 1:4 నందు ఉపయోగింపబడిన పదము, ఇది మారని దేవుడు, నిత్య నివాసి అని తెలియజేస్తున్నది (చూ. కీర్త. 102:27; మలాకీ 3:6), యాకోబు 1:17). ఈ పదము తండ్రి అయిన దేవుడు, యెహోవా అని ప్రక. 1:4 మరియు 8 లో మరియు ప్రక. 1:17,18 మరియు 22:13లో యేసు, దేవుని కుమారడు అనిచెప్పడానికి ఉపయోగించబడింది (చూ. హెబ్రీ. 13:8).
6. పా.ని. పదమైన "సర్వశక్తిమంతుడు", (ఎ) "ఏల్-షద్దాయి,'" దేవునికి ఉన్న పితరులు పిలిచిన పేరు (చూ. నిర్గ. 6:3) లేక (బి) ఎల్ ఎక్స్ ఎక్స్ యొక్క "సర్వశక్తిమంతుడైన ప్రభువైన దేవుడు నుండి వచ్చిన "యెహోవా సబ్బోత్,". ఇది తరచూ ఈ గ్రంధములో మనకు కనబడుతుంది (అది., *పాంటోక్రేటర్*, చూ. ప్రక. 4:8; 11:17; 15:3; 16:7,14; 19:6,11; 21:22) కానీ క్రొ.ని.లోని మిగిలిన పుస్తకాలలో కేవలము ఒకసారి మాత్రమే ఉంది (అది., 2 కొరింథీ. 6:18). **ప్రత్యేక అంశము: షద్దాయి (Special Topic: Shaddai)** చూడుము.

అలేఫ్ (א*) అనే ఒక తొలి గ్రీకు చేతివ్రాత చుట్ట, మరియు ఆ తరువాతి అనేక చేతివ్రాతలు "ఆది మరియు అంతము" అని ఆతరువాత "అల్పా ఒమేగా" అని జతచేశాయి. లేఖకుల ప్రక. 21:6 నుండి దీనిని చేర్చారు, అయితే బహుశా ఇది దైవావేశిత మైన అసలు గ్రీకు వాక్యభాగాలోని భాగము కాకపోవచ్చు. యు బి ఎస్[4] ఈ మినహాయింపుకు "సరైనది"గా రేటింగ్ ఇచ్చింది. కింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అశము: దేవునికి ఉన్న పేర్లు (NAMES FOR DEITY)** సి. మరియు డి.

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:9-11

**[9]మీ సహోదరుడను, యేసునుబట్టి కలుగు శ్రమ లోను రాజ్యములోను సహనములోను పాలివాడనునైన యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని. [10]ప్రభువు దినమందు ఆత్మ వశుడనై యుండగా బూరధ్వనివంటి గొప్పస్వరము [11]నీవు చూచు చున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నావెనుక వింటిని.**

**1:9-20** ఇది యోహాను యొక్క పునర్థానుడైన, ఆరోహణుడైన, హెచ్చించబడిన క్రీస్తును గురించిన దర్శనము. ఇదే వివరణలు ఏడు సంఘాలను ఉద్దేశించడానికి ఉపయోగించబడ్డాయి (2-3 అధ్యాయాలు). యోహాను తన పాఠకులకు తన గుర్తింపును వీటి ద్వారా ఇచ్చాడు (1) "నీ సహోదరుడు" అనే పద ప్రయోగము మరియు (2) తన సొంత శ్రమలు, రాజ్యము మరియు నిలకడల గురించిన అనుభవాలను ప్రస్తావించడము. శ్రమలు, రాజ్యము మరియు నిలకడగా ఉండడము అనే ప్రధాన పదాలు యేసు జీవితము యొక్క అనుభవాలు కూడా. వాటిని యోహాను వంటి పాఠకులు సంతరించుకొన్నారు (చూ. యోహాను 16:33; అ.కా. 14:22; రోమా 8:17).

ప్రకటన గ్రంధాన్ని ఆధునిక ప్రాశ్చాత్య విశ్లేషకులు అర్థము చేసికొనలేపోతున్నందు కారణము మొదటి శతాబ్ద రోమా కాలములోని హింసలు, శ్రమలు మనము ఎన్నడూ అనుభవించలేదు. ప్రకటన గ్రంధము భయానకమైన విశ్వాసుల బాధలు, మరణాల ప్రపంచకము.

**1:9 "సహనములోను పాలివాడనునైన"** ప్రక. 7:14 లోని నోట్ చూడుము.

**ప్రత్యేక అంశము: శ్రమలు (SPECIAL TOPIC: TRIBULATION)**

▣ **"రాజ్యము"** **ప్రత్యేక అంశము: దేవుని రాజ్యము (SPECIAL TOPIC: KINGDOM OF GOD)**

▣ **"సహనము"** ఈ పదము ప్రక. 2:2,3,19; 3:10; 13:10; 14:12 లలో ఉపయోగింపబడింది.

**ప్రత్యేక అంశము: ఓర్పుతో కొనసాగుట (SPECIAL TOPIC: PERSEVERANCE)** చూడుము

▣ **"పత్మాసు ద్వీపమున"** రోమీయులు చిన్న ఆసియా కోస్తా ప్రాంతములోని ఈ చిన్న ద్వీపాలను రాజకీయ ఖైదీలను బహిష్కరించడానికి ఉపయోగించేవారు (చూ. టాసిటస్ *అనాల్స్*, 3:68; 4:30; 15.71). యోహాను మిలాతస్ నుండి 37 మైళ్ళ దూరంలో ఉన్న ఈ దీవికి బహిష్కరించబడ్డాడు. ఈ ద్వీపము అర్ధచంద్రాకారములో ఉండి, దూర్పు తట్టుగా, పది మైళ్ళు పొడవు, ఆరు మైళ్ళ వెడల్పు ఉండేది.

▣ **"దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును"** ఈ వచనానికి వీలగు విశ్లేషణలు రెండు ఉన్నాయి. ఇవి (1) యోహాను యొక్క సువార్త బోధ లేక (2) యోహాను బయలుపాటును పొందుట. యోహాను రాజకీయ బహిష్కరణకు అనేక చారిత్రాత్మక ఉదాహరణలు మనకు ఉన్నాయి.

1. టర్ట్యూలియన్, *ఆన్ ది ప్రిస్క్రిప్షన్ ఆఫ్ హెరిటిక్స్*, 36
2. ఓరిజన్, *హోమోలీస్ ఆన్ మాత్యూ*
3. అలెగ్జాండ్రియా యొక్క క్లెమెట్, *ది రిచ్ మాన్స్ సాల్వేషన్*, 47
4. ఇసిబియస్, *ఎక్లేసియాస్టికల్ హిస్టరీ*, III.20.8-9; మరియు (4) జరోమ్, *కంసెర్నింగ్ ఇల్లస్ట్రియస్ మాన్*, 9

**1:10 "ఆత్మ వశుడనై యుండగా"** యోహాను పొందిన వివిధ దర్శనాలను గుర్తించడానికి ఇది ఒక ప్రత్యేక వచనముగా ఉంది (చూ. ప్రక. 1:10; 4:2; 17:3; 21:10). ఇది బహుశా బయలుపాటు ఇవ్వబడడానికి ఒక పరవశము లాంటిది కావచ్చు. ఇది యూదా అంత్యకాల సాహిత్యము యొక్క లక్షణము.

**ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని ఆత్మ (*నియోమా*) (SPECIAL TOPIC: SPIRIT *(PNEUMA)* IN THE NT)**

▣ **"ప్రభువు దినమందు"** బైబిలులో ఆదివారమును సూచించిన ఒకేఒక సూచన ఇది, ఈ వచనములో ఇది ఉంది. ఆదివారము యోహాను 20:19; అ.కా. 20:7 మరియు 1 కొరింథీ. 16:2 "వారములో మొదటి దినము"గా సూచింపబడింది.

▣ **"బూరధ్వనివంటి గొప్పస్వరము"** ఈ వచనము సీనాయి పర్వతము మీద దేవుడు పది ఆజ్ఞలు ఇచ్చిన సందర్భములో ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 19:16). ఏది ఏమైనా, ప్రక. 1:12ఎ మరియు 4:1 లను బట్టి, ఇది ఒక దూత స్వరాన్ని కూడా సూచించవచ్చు. యూదా అంత్యకాల సాహిత్యాలకు దూతగణాల మధ్యర్తము ఒక లక్షణంగా ఉంది. క్రొ.ని.లోని మరే ఇతర గ్రంధాలకన్నా, ప్రకటన గ్రందము దూతలను గురించి ఎక్కువగా చెప్పుతున్నది.

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయులచే ఉపయోగించబడిన బూరలు (SPECIAL TOPIC: HORNS USED BY ISRAEL)**

**1:11 "గ్రంధములో"** ఇది *బిబ్లియన్* అనే గ్రీకు పదము. ఇది ఒక చిన్న పుస్తకము లేక గ్రంధపు చుట్ట అనే భావముతో ఉపయోగింపబడింది. ఆ తరువాత ఇది రాతప్రతి లేక గ్రంధము కొరకు ఉపయోగించబడింది. యోహాను తన దర్శనాలను వ్రాయమని ఆదేశింపబడ్డాడు. అవి దేవుడు స్వయాన బయలుపరచినవి. ఇవి యోహాను వ్యక్తిగత లాభము కొరకు కాదు కానీ సంఘు ప్రయోజనము కొరకు. అంత్యకాల సాహిత్యాలలో ఉన్న ఒక లక్షణము పా.ని. ప్రవచనాల వలె ఇది ఉన్నతంగా నిర్మితమైన వ్రాత సాహిత్య ప్రక్రియ. యూదా సాహిత్యాలలో పలుమార్లు వ్రాయబడుతున్న గ్రందము లేక గ్రంధపు చుట్ట భౌష్యత్తు పాఠకులకు సందేశాన్ని అందించడానికి వ్రాయబడ్డాయి.

▣ **"ఏడు సంఘములకు పంపుమని"** ఈ చెప్పబడిన సంఘాల క్రమము రోమావారి తపాలా రహదాలను అనుసరించి ప్రారంభించబడి ఎఫెసీతో ముగించబడింది. పౌలు యొక్క సరఫరా గ్రంధము అని చెప్పబడిన "ఎఫెసీయలకు వ్రాసిన పత్రిక" ఈ దారిలోనే పంపబడిం. దేవుని బయలుపాటు ఎన్నటికీ ఒక వ్యక్తికి కాదు, కానీ దేవుని ప్రజలైన క్రీస్తు శరీరానికి వ్రాయబడింది!

**ప్రత్యేక అంశము: లేఖనాలలోని సాంకేతిక సంఖ్యలు (SPECIAL TOPIC: SYMBOLIC NUMBERS IN SCRIPTURE)** . #4

▣ ది కింగ్ జేమ్స్ తర్జుమా "నేనే ఆల్ఫా మరియు ఒమేగా" అని పదాన్ని దీనిని జతచేసింది. అయితే ఈ వచనములో దీనిని బలపరచే పురాతన గ్రీకు చేతివ్రాత చుట్టలు లేవు.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:12-16**

**[12]ఇది వినగా నాతో మాటలాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని. [13]తిరుగగా ఏడు సువర్ణ దీపస్తంభములను, ఆ దీపస్తంభములమధ్యను మనుష్యకుమారునిపోలిన యొకనిని చూచితిని. ఆయన తన పాదములమట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారుదట్టి కట్టుకొనియుండెను. [14]ఆయన తలయు తలవెండ్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను; [15]ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయు చున్న అపరంజితో సమానమై యుండెను; ఆయన కంఠ స్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె ఉండెను. [16]ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను; ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను.**

**1:12 "ఏడు సువర్ణ దీపస్తంభములను. . .చూచితిని"** ఇది గుడారము మెనొరాను(ఏడు-దీపముల కొమ్మల స్థంభము; చూ. నిర్గ. 25:31-40) లేక జకర్యా 4:2లోని దీపస్థంభాన్ని గాని సూచించదు. ఇవి వేర్వేరు దీపపు స్థంభాలు, ఏడు సంఘాలను సూచిస్తున్నాయి (చూ. ప్రక. 1:20; 2:1).

[ప్రత్యేక అంశము: ప్రకటన గ్రంధములోని ఏడు ఆత్మలు (SPECIAL TOPIC: SEVEN SPEIRITS IN REVELATION)]()

**1:13-18** యేసును గురించిన ఈ వివరణ ఎక్కువగా పా.ని. లోని రెండు ఊహాభావాలన నేపథ్యానికి అవకాశముంది: (1) యెహోవా, అయితే (2) దానియేలు 10 లోని దూత కూడా.

**1:13**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"ఒక మనుష్యకుమారుని పోలిన"** |
| **ఎస్ కె జె వి** | **"ఆ మనుష్యకుమారుని పోలిన"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"ఆ మనుష్యకుమారుని పోలిన"** |
| **టి ఇ వి** | **"మానవుని పోలి ఉండిన"** |
| **ఎస్ జె బి** | **"ఒక మనుష్యకుమారుని పోలిన"** |

ఆంగ్లములో కొన్ని పెద్ద అక్షరాలు మరికొన్ని చిన్న అక్షరాలు వ్రాయబడడాన్ని గమనించండి. దానికి కారణము ఈ పదము మీద ఉన్న అస్పష్టత మాత్రమే (చూ. కీర్త. 8:4; యెహె. 2:1 మరెన్నో). ఏది ఏమైనా, ఇది దాని. 7:13 మరియు చూడడానికి యెహె. 1:26 లలో మనుష్య మెస్సయను కిరకు ఉపయోగింపబడింది, అలా దేవునిగా ఆరోపించడానికి (చూ. ప్రక. 2:18, ఇక్కడ ఇదే వ్యక్తీకరణ "దేవుని కుమారుడు" అని పిలువబడింది) ఈ కింద కారణాలు ఉన్నాయి:

1. ఆయన దేవుని యెదుట కనిపించాడు
2. ఆయన ఆకాశమేఘూరూరుడైనాడు
3. ఆయనకు నిత్యరాజ్యము ఇవ్వబడింది

యేసు ఈ పదాన్ని తనను తాను సూచించుకోవడానికి ఉపయోగించాడు ఎందుకంటే, దీనికి రబ్బీసంబంధిత ఉపయోగము, జాతీయతా ప్రయోగము లేక సైనిక సహజార్తము గాని లేదు. ఇది మానవ మరియు దైవికమైన యేసు మూర్తిమంత కలయిక ఉంది (చూ. 1 యోహాను 4:1-3; యోహాను 1:1-2,14).

[ప్రత్యేక అంశము: మనుష్యకుమారుడు (SPECIAL TOPIC: SON OF MAN)]()

▣ **"ఆయన తన పాదములమట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారుదట్టి కట్టుకొనియుండెను"** ఈ వచనము అనేక విధాలుగా అర్ధము చేసికొనబడింది.

1. ఒక ప్రధానయాజకునికి సూచన వలె (చూ. నిర్గ. 28:4; 29:5; లేవీ. 16:4 మరియు జకర్యా 3:4)
2. ఒక రాచరిక, సంపన్న వ్యక్తికి సూచన వలె (చూ. 1 సమూ. 18:24; 24:12 మరియు యెహె. 26:16)
3. దాని. 10:5-21 యొక్క మహిమాయుత దూత దర్శనము వలె, ఇది దేవుని సందేశాన్ని తీసికొస్తున్న యేసుకు గుర్తువలె.

జోసెఫెస్ తన గ్రంథము, *యాంటిక్విటీస్ ఆఫ్ ది జూస్* III. 7.2.4, లో ఇలా అన్నాడు, ప్రధాన యాజకుడు బంగారుతో అల్లికలతో దిగివున్న అంగీని ధరించుకొని ఉండేవారు. కాబట్టి యేసు పరలోక ఆలయానికి (చూ. హెబ్రీ. 8:1-13; కీర్తనలు 110) ప్రధానయాజకుడు (చూ. కీర్త. 110:4-7; జకర్యా 3).

**1:14 "ఆయన తలయు తలవెండ్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై"** ఇది దాని. 7:9లోని పురాతన రోజులను సూచిస్తున్నది. క్రొ.ని. గ్రంథకర్తలు యెహోవా నామాలను, బిరుదులను యేసుకు రూపొందించి, ఆయన దైవత్వాన్ని పెంచుతున్నారనుటకు ఇది మంచి ఉదాహరణ.

▣ "**ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను"** ఇది ఆయన లోతైన జ్ఞానాన్ని సూచిస్తున్నది (చూ. దాని. 10:6; ప్రక. 2:18; 19:12).

**1:15**

**ఎస్ ఎ ఎస్ బి "కొలిమిలో పుటము వేయబడి మెరయు చున్న అపరంజితో సమానమై యుండెను"**

**ఎస్ కె జి వి "అగ్నిలో పుటము వేయబడిన ఇత్తడి వలె"**

**ఎస్ ఆర్ ఎస్ వి "అగ్నిలో పుటము వేయబడి, మెరుగు చేయబడిన అపరంజి వలె"**

**టి ఇ వి "పుటము వేయబడి, మెరుగుచేయబడిన ఇత్తడి వలె"**

**ఎస్ జె బి "పుటము వేయబడి మెరుగుచేయబడినప్పుటి మెరిసే అసరంజి"**

అపరంజికి (*చాల్కో లిబనోన్*) ఇవ్వబడిన పేరు స్పష్టముగా లేదు. ఇత్తడి దీనికి దగ్గరగా ఉండే పదము, చాల్కోస్ (చూ. మత్తయి 10:9; 1 కొరింథీ. 13:1; ప్రక. 18:22). ఇది యెహె. 1:7 లో కెరూబు యొక్ పాదముకు, దాని. 10:6 లో ఒక దూత వార్తావహుని కొరకు ఉపయోగింపబడింది. యేసు పరలోకవాసి లేక ఔన్నత్య లక్షణాన్ని తెలియజేయడానికి తన పాదాలను వివరిస్తున్నప్పుడు కూడా ఇదే పదాలను ఉపయోగించారు.

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి, ఎస్ ఇర్ ఎస్ వి "కంఠ స్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె ఉండెను"**

**టి ఇ వి "కంఠ స్వరము గర్జిస్తున్న జలపాతము వలె ఉండెను"**

**ఎస్ జె బి "కంఠ స్వరము సముద్రపు ఘోషవలె ఉండెను"**

ఇది ఈ కింది వారి కొరకు ఉపయోగింపబడింది

1. యెహె. 1:24; 43:2 లో యెహోవా కొరకు
2. యెహె. 1:24 లో సెరాసు యొక్క రెక్కల కొరకు
3. దాని. 10:6 లో దూత వార్తావహుని కొరకు (కావచ్చు)

స్పష్టముగా ఇది పరలోక అధికారి యొక్క స్వరానికి గుర్తుగా చెప్పబడింది (చూ. ప్రక. 14:2; 19:6).

**1:16 "తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను"** ఈ వచనము ప్రక. 1:16,20; 2:1; 3:1 వచనాలలో మళ్ళీ వచ్చింది. ఇది తన స్థానికి సంఘాల యెడల యేసు యొక్క శ్రద్ధను తెలియజేస్తున్నది.

▣ **"ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను"** *ప్రోంపాయయా* అనే పదము రోమా సైనికుల దగ్గర ఉండే పెద్ద త్రాషియన్, వెడల్పైన ఖడ్గాన్ని సూచిస్తున్నది. ఈ సాదృశ్యము పా. ని. యెషయా 11:4; 49:2 లలో కనపిస్తుంది. ఇది ఈ రెంటిని సూచిస్తున్నది

1. యుద్ధము (చూ. ప్రక. 2:16; 6:8)
2. దేవుని వాక్యబలమ, ప్రత్యేకించి తీర్పుకాలములో (చూ. ప్రక. 2:12; 19:15,21; 2 థెస్స. 2:8).
3. హెబ్రీ. 4:12 మరో రకమైన ఖడ్గాన్ని(మచాయిరా) ఉపయోగించింది, అయితే ఉద్దేశము ఇదే – దేవుని వాక్యము యొక్క శక్తి.

▣ **"ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను"** ఇదే వచనము దాని. 10:6 మరియు ప్రక. 10:1 వచనాలలో ఒక దూత వార్తావహుని చెప్పాడానికి ఉపయోగింపబడింది. దా.ని. 12:3 (చూ. మత్తయి 13:43) లో ఇది నీతిమంతుల పునరుత్థానానికి చిహ్నముగా ఉంది. యేసు తన రూపాంతరములో ఇదే పదాలతో వివరింపబడ్డాడు (చూ. మత్తయి 17:2).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 1:17-20**

**17 నేనాయ నను చూడగానే చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి నాతో ఇట్లనెనుభయపడకుము; 18 నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి. 19 కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవువాటిని, 20 అనగా నా కుడిచేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము. ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు. ఆ యేడు దీపస్థంభములు ఏడు సంఘములు.**

**1:17 "చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని"** ఈ రకమైన బయలుపాటు స్వీకరించడానికి మానవుని ద్రిగ్భ్రాంతికి గురిచేస్తుంది (చూ. దాని. 8:17; 10:9; యెహె. 1:28; 3:23; II బరూక్ 21:26; IV ఎజ్రా 5:14). తనంతట తానుగా మానవాతీత ఆత్మసంబంధ రంగము మానవునికి బయలుపరచుకొనుట ఒక మహాత్తైన విషయము.

▣ **"ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి"** ఈ శారీరక భంగిమ యేసుకు తన ప్రజల పట్ల ఉన్న శ్రద్ధాసక్తులను తెలిజేస్తున్నది (చూ. దాని. 8:18; 10:10, 18).

▣ **"భయపడకుము"** ఇది వ్యతిరేక అనమాపక క్రియతో కలసి ఉన్న ఒక వర్తమాన ప్రార్థనార్థకము, సహజముగా ఇది ఇప్పటికే కొనసాగుతున్న ఒక పనిని ఆపడానికి ఉద్దేశింపబడింది. మానవులు మానవాతీత ప్రక్రియలను భయపడుతారు (చూ. మత్తయి 14:27; 17:7; 28:10; మార్కు 6:50; లూకా 5:10; 12:32; యోహాను 6:20 యేసు పలుకులను మరియు మత్తయి 28:5; లూకా 1:13,30; 2:10 లలోని దూత పలుకులను).

▣ **"నేను మొదటివాడను కడపటివాడను"** ఇది సహజముగా యెహోవాను సూచిస్తుంది (చూ. యెషయా 41:4; 44:6; 48:12), అయితే ఇక్కడ ఇది క్రీస్తును హెచ్చించడానికి ఉపయోగింపబడింది (చూ. ప్రక. 1:8; 2:8; 22:13). ఇది "అల్ఫా మరియు ఒమేగా" అనే పదానికి సమానమై ఉంది. ప్రక. 1:4 మరియు 8 వచనాలలోని నోట్స్ చూడుము.

**1:18**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ ఆర్ ఎస్ వి** | **"జీవించువాడు"** |
| **ఎస్ కె జె వి** | **"ఏవరైతే జీవిస్తున్నాడో వాడు నేనే"** |
| **టి ఇ వి** | **"జీవిస్తున్న వాడను నేను"** |

**ఎస్ జె బి** **"జీవిస్తున్న వాడను నేను"**

ఇది దేవుని నిబంధన పేరు, యెహోవాకు సూచనగా ఉంది, ఇది హెబ్రీ పదము "ఉన్నవాడను" నుండి వచ్చింది (చూ. నిర్గ. 3:14). ఆయన నిరంతరము జీవించువాడు, జీవించే ఒకేఒక దేవుడుగా ఉన్నాడు (చూ. దాని. 12:7; యోహాను 5:26). ఇది మళ్ళీ క్రొ.ని. గ్రంధకర్తలు దేవుని పా.ని. పేర్లను యేసుకు ఉపయోగిస్తున్నారు. ఇది యోహాను 8:58లో యేసు తనకు తానుగా యెహోవా అని ఉపయోగించుకొన్నదానికి సమానముగా ఉంది.

**ప్రత్యేక అంశము: దేవుని పేర్లు** డి. **(Special Topic: Names for Deity )**

▣ **"మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను"** పునరుత్థానము ఇలా ఉంది:

1. తండ్రి యొక్క అనుమతి ముద్ర (చూ. అ.కా. 2:24; 3:15; 4:10; 5:30; 10:40; 13:30,33,34,37; 17:31; రోమా 4:24; 10:9; 1 కొరింథీ. 6:14; 15:15; ఎఫెసీ. 1:20; కొలస్సీ. 2:12; హెబ్రీ. 13:20; 1 పేతురు 1:21).
2. ఆత్మ శక్తిని ప్రదర్శించడము (చూ. రోమా 8:11)
3. యేసు యొక్క వ్యక్తిగత శక్తిని ప్రదర్శించుట (చూ. యోహాను 10:11,15,17,18)

ఈ యేసు యొక్క మరణము బహుశా ఆయన మానవీకరణను నిరాకరిస్తున్న నోస్టిక్ అబద్ధబోధకులను అడ్డుకోవడానికి ఇది ఒక విధానము కూడా కావచ్చు.

▣ **"పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి"** యూదులు మరణాన్ని గేట్లు ఉన్న ఒక చెరసాల వలె పరిగణిస్తారు (చూ. యోబు 38:17; కీర్త. 9:13; 107:18; యెషయా 38:10; మత్తయి 16:19). తాళపు చెవిలు అధికారానికి సాదృశ్యము. ఇది తనకు మరియు తన అనుచరులకు మరణము మీద యేసుకున్న అధికారానికి చిహ్నము (చూ. ప్రక. 5:9-10; 1 కొరింథీ. 15).

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి, ఎస్ ఆర్ ఎస్ వి, ఎస్ జె బి** **"పాతాళము"**

**టి ఇ వి** **"మరణించిన వారి లోకము"**

దీనిని కింగ్ జేమ్స్ వర్షన్ "నరకము" అని తర్జుమా చేసింది, అయితే ఇది గ్రీకు పదాలు హెడ్స్ మరియు *గెహెన* పదాలుకు ఇంగ్లీషు తర్జుమా గడబిడ చేసింది. హేడ్స్ పా.ని. పదము షియోలు పదముకు సంబంధించి ఉంది (చూ. ప్రక. 6:8; 20:13-14). పా.ని.లో మానవులు భూమి లోనికి దిగిపోయి కుటుంబాలను ఏర్పరుచుకొన్నారు అని వర్ణింపబడింది. ఇది అతఃకరణము గాని ఆనందము లేని బ్రతుకు. అయితే మెల్లమెల్లగా (క్రమానుగుణంగా బయలుపాటు) దేవుడు మరణానంతర జీవితాన్ని గురించి బయలుపరచడము ప్రారంభించాడు. షియోలు లో నీతిమంతుల (పరదైసు) మరియు దుష్టుల (టార్టరస్) విభాగాలుంటాయని చెపుతారు (చూ. లూకా 23:43). బైబిలు మరణానంతర జీవితము విషయంలో చూచాయగా ఉంది. ఇది పరలోకము (అది., సువర్ణపు వీధులు, 1500 మైళ్ళ పట్టణము, మూయబడిన గుమ్మములు ఉండవు మొ.) నరకము (అగ్ని, చీకటి, పురుగులు, మొ.) లను సాదృశ్యాలుగా తెలియజేసింది.

**ప్రత్యేక అంశము: మరణించిన వారు ఎక్కడ ఉన్నారు?** I, బి. మరియు II. బి **(Special Topic: Where Are the Dead)**

**1:19** ఈ పదము ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించుట కొరకు ఉన్న విధానము వలె ఉపయోగింపబడింది. ఇది రెండింత లేక మూడింతల దర్శనము వలె చూడబడింది. గ్రీకు పదము ఇప్పుడు ఏముందో, ఏమి జరగబోతుందో వివరించడానికి రెండితల పదము. ఈ గ్రంధము ప్రవచన భావాలతో ఉన్న ప్రస్తుత సంఘటనలను మరియు అంత్యకాల సంఘటనల సూచనల రెండు కోణాలను ఒకటి చేసింది. ఈ గ్రంధము యోహాను కాలములోని హింసలను మరియు ప్రతి యుగములోని హింసలను అలాగే అంత్యకాల క్రీస్తువిరోధి అంతిమకాల శ్రమలను తెలియజేసింది (చూ. దాని. 9:24-27; 2 థెస్సలోనీకయులకు 2).

**1:20 "యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును"** ఈ పదము (*మస్టేరియన్*) పౌలు చేత అనేక విధాలుగా ఉపయోగింపబడింది అయితే ఇవన్ని కూడా నిత్యానికి సంబంధించి ఉన్నాయి కానీ మానవ రక్షణ నిమిత్తము దేవుని రహస్య ప్రణాళిక, అది క్రీస్తు శరీరంలో యూదులు మరియు అన్యులు ఒక్కటి అవుతారు అని యూదుల విశ్వాసము (చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇక్కడ ఇది యేసు 2 మరియు 3 అధ్యాయాలలో చెప్పుతున్న ఏడు సంఘాల సంబంధితముగా ఉపయోగింపబడింది. 20వ. వచనాన్ని బట్టి ఏడు ఆత్మలు, ఏడు నక్షత్రాలు, ఏడు దీపస్థంభాలు, ఏడు దూతలు ఏదో విధంగా ఏడు సంఘాలకు చిహ్నాలుగా ఉన్నాయనుట స్పష్టముగా ఉంది. ఈ పదము ప్రక. 17:7 లోని గుర్తు యొక్క రహస్య అర్థానికి సమానముగా ఉపయోగింపబడింది. **ప్రత్యేక అంశము: మర్మము (Special Topic: Mystery)**

▣ **"దూతలు"** దీనికి గ్రీకు పదము (*యాంజెలోస్*) మరియు హెబ్రా పదము (*మలాక్*) రెండూ "వార్తావహులు" లేక "దూతలు" అని తర్జుమా చేయబడ్డాయి. వాటి గుర్తింపు మీద అనేక రకాల సిద్ధాంతాలు ఉన్నాయి.

1. కొంతమంది అవి 2వ. వచనములో చెప్పబడిన ఏడు ఆత్మలు అని అంటారు
2. మరికొంతమంది వారు ఈ సంఘాల కాపరులు అని అంటారు (చూ. మలాకీ 2:7).
3. మిగిలినవారు ఈ సంఘాల కాపరి దూతను సూచిస్తున్నదని అంటారు (చూ. దాని. 10:13,20,21).

అవి మొత్తము మీద అవి పాస్టర్లకు లేక దూతలకు చిహ్నాలైనా, అవి సంఘాల యొక్క మానవీకరణను సూచిస్తున్నట్లు పరిగణించడము మంచిది.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 1వ. అధ్యాయం ప్రకటన గ్రంధాన్ని ఎలా విశ్లేషించాలో అనే సూచనను ఏమైనా ఇచ్చిందా? ఒకవేళ, ఇచ్చి ఉంటే అవి ఏవి?
2. ప్రకటన గ్రంధము ప్రాధమికంగా అప్పటి కాలానికా లేక చివరి దినాలుకా? ఎందుకు?
3. ఎందకని యోహాను అనేక పాత నిబంధనను సూచనలుగా తీసికొన్నాడు, వాటిని నేరుగా ఎందుకు ప్రయోగించలేదు?
4. ఈ అధ్యాయంలో ఎందకని దేవునికి ఉన్న విభిన్న పేర్లు ఉపయోగింపబడ్డాయి?
5. ఎందుకని ప్రక. 1:12-20 లో చెప్పడిన సంఘాల వివరాలు 2 మరియు 3వ. అధ్యాయాలలో ఏడు సంఘాలలో ప్రతి దాన్ని పరిచయము చేయునప్పుడు ఉపయోగింపబడ్డాయి?
6. ఎందుచేత యేసు దాని. 10వ. అధ్యాయము లోని దూత చెప్పబడినలాగా మహిపపరచ బడ్డాడు?

# ప్రకటన 2-3

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎన్ కె జె వి | ఎన్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎన్ జె బి |
|---|---|---|---|---|
| ఎఫెసీయులకు సందేశము | ప్రేమరాహిత్య సంఘము | తొలి పత్రిక | ఎఫెసీయులకు సందేశము | ఎఫెసీయులకు |
| 2:1ఎ | 2:1-7 | 2:1 | 2:1ఎ | 2:1-7 |
| 2:1బి-7 | | 2:2-7 | 2:1బి-7ఎ | |
| | | | 2:7బి | |
| స్ముర్నకు సందేశము | హింసింపబడుతున్న సంఘము | రెండవ ఉత్తరము | స్ముర్నకు సందేశము | స్ముర్న |
| 2:8ఎ | 2:8-11 | 2:8 | 2:8ఎ | 2:8-11 |
| 2:8బి-11 | | 2:9-11 | 2:8బి-10 | |
| | | | 2:11ఎ | |
| | | | 2:11బి | |
| పెర్గముకు సందేశము | రాజీపడుతున్న సంఘము | మూడవ ఉత్తరము | పెర్గముకు సందేశము | పెర్గము |
| 2:12ఎ | 2:12-17 | 2:12 | 2:12ఎ | 2:12-13 |
| 2:12బి-17 | | 2:13-17 | 2:12బి-16 | 2:14-17 |
| | | | 2:17ఎ | |
| | | | 2:17బి | |
| తుయతైరకు సందేశము | మోసకరమైన సంఘము | నాల్గవ ఉత్తరము | తుయతైరకు సందేశము | తుయతైర |
| 2:18ఎ | 2:18-29 | 2:18 | 2:18ఎ | 2:18-29 |
| 2:18బి-29 | | 2:19-29 | 2:18బి-23 | |
| | | | 2:24-28 | |
| | | | 2:29 | |
| సార్దీస్ కు సందేశము | మృత సంఘము | ఐదవ ఉత్తరము | సార్దీస్ కు సందేశము | సార్దీస్ |
| 3:1ఎ | 3:1-6 | 3:1ఎ | 3:1ఎ | 3:1-6 |
| 3:1బి-6 | | 3:1బి-6 | 3:1బి-5 | |
| | | | 3:6 | |
| ఫిలదెల్ఫియాకు సందేశము | విశ్వాస సంఘము | ఆరవ ఉత్తరము | ఫిలదెల్ఫియాకు సందేశము | ఫిలదెల్ఫియా |
| 3:7ఎ | 3:7-13 | 3:7 | 3:7ఎ | 3:7-13 |
| 3:7బి-13 | | 3:8-13 | 3:7బి-12 | |
| | | | 3:13 | |
| లవొదికయకు సందేశము | నులివెచ్చని సంఘము | ఏడవ ఉత్తరము | లవొదికయకు సందేశము | లవొదికయ |
| 3:14 | 3:14-22 | 3:14 | 3:14ఎ | 3:14-22 |
| 3:14బి-22 | | 3:15-22 | 3:14బి-21 | |
| | | | 3:22 | |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

## సాధారణ పూర్వరంగం

A. ఈ సాహిత్య భాగము (2-3 అధ్యాయాలు) మెస్సయకు ఉపయోగించిన యెహోవాకు ఉన్న పా.ని. బిరుదులతో కలపబడింది (చూ. ప్రకటన 1:12-20). క్రొ.ని. గ్రంథకర్త యేసు దైవత్వాన్ని నొక్కి చెప్పిన విధానము ఇది ఒకటి. యోహాను ప్రకటన పాతనిబంధన యెహోవా బిరుదులు మరియు కార్యాలను ఆరోహింపబడిన, మహిమాన్వితుడైన మెస్సయకు బట్వాడ చేశాడు.

B. మొదటి శతాబ్ద సంఘాలకు అవసరమై ఉన్న ఆధ్యాత్మిక అవసరాలను తెలియజేయడమే దీని ఉద్దేశ్యమై ఉంది, సాదృశ్యమంగా అన్నిసంఘాలకు చెప్పడింది (అది., ఏడవ సంఖ్య). యోహాను పరిచర్య తన ముసలితనంలో చిన్న ఆసియా, ముఖ్యముగా ఎఫసీలో జరిగింది. యోహానుకు ఈ సంఘాలు మరియు పట్టణాలతో భాగా పరిచయమున్న వ్యక్తి. ఈ ఉత్తరాలు క్రైస్తవత్వము యొక్క నీతినియమాల కోణాలను తెలియజేస్తున్నాయి. విశ్వాస్యత మరియు దైవిభక్తిని ఉత్తరాలు కోరుతున్నాయి. సంఘము కూడా తీర్పులో నిలబడాలి (చూ. 2 కొరింథీ. 5:10).

C. యోహాను కాలములో చిన్న ఆసియాలోని రోమీయుల సాంమ్రాజ్యములో అనేక సంఘాలు ఉండేవి. గ్రంధకర్త కేవలము వాటిలోని ఏడు సంఘాలకు మాత్రమే వ్రాసాడు?

   1. సంపూర్ణతను సూచించడానికి ఇది ఒక బైబిలు పరమైన సంఖ్య (చూ. ఆదికాండము 1). యోహాను ప్రవచనాలలో ఎన్నో సాహిత్య నిర్మాణ ఏడు సంఖ్యలు ఉన్నాయి.
   2. ఈ సంఘాలు ఒక ప్రయాణ మార్గాలను కూడా కలిగి ఉన్నాయి, ఎఫెసీ మొదలు లవొదికయ వరకు ఇది ఉంది. ఇది బహుశా పశ్చిమ సాంమ్రజ్య దారి కావచ్చు.
   3. ఈ సంఘాలు కొంతమేరకు ప్రతి యుగము మరియు సంస్కృతితులలో ఉన్న సంఘాలను ప్రాతినిధ్యాన్నికలిగి ఉన్నాయి.

D. మన కాలానికి ఈ సాహిత్య భాగము ఎలా ముఖ్యమై ఉంది?

   1. కొంతమంది ఈ సంఘాలను పెంతుకోస్తు నుండి రెండవ రాకడ వరకు ఇవ్వబడిన ప్రాశ్చాత్య చరిత్ర ప్రవచన వివరాలుగా విశ్లేషించారు

a. ఎఫెసీ = అపోస్తులుల కాలము, క్రీ.శ. 33-100 (పెంతుకోస్తు నుండి యోహాను వరకు)

b. స్ముర్న = హింసలకు గురైన కాలము, క్రీ.శ. 100-313 (యోహాను నుండి కాన్స్టంటైన్ వరకు)

c. పెర్గము = కాన్స్టంటైన్ కాలము, క్రీ.శ. 313-590 (కాన్స్టంటైన్ నుండి గ్రెగరీ వరకు)

d. తుయతైర = పపాల్ రోమా, క్రీ.శ. 590-1517 (గ్రెగరీ నుండి లూథర్ వరకు)

e. సార్దిస్ = సంస్కరణ, క్రీ.శ. 1517-1792 (లూథర్-క్యారీ)

f. ఫిలదెల్ఫియా = ఆధునిక మిషనరీ ఉద్యమం, క్రీ.శ. 1792-1914 (క్యారీ నుండి పారవశ్యము వరకు)

g. లవొదికయ = అపోస్తసీ కాలము, క్రీ.శ. 1914 – పరౌసియా (డబ్ల్యూ డబ్ల్యూ ఐ – పరౌసియా)

ఇది దీనికి సంబంధించి ఈ మధ్య వచ్చిన విశ్లేషణాత్మక అల్లిక. ఇది "డిస్పెన్షేషనల్ ప్రిమిలేనియలిజమ్" ను చిత్రీకరించడానికి వచ్చింది (ఇది సహజంగా మత్తయి 13 అధ్యాయాన్ని 7 సంఘాలకు సమాంతరముగా చూస్తున్నది). అయినా, వాక్యభాగాలలో దీనిని బలపరిచే ఏలాంటి వచనాలు లేవు). కొన్ని ప్రాశ్చాత్య చరిత్ర ఈ ప్రక్రియకు కొంత సరిపోతున్నప్పటికి, మిగతావి సరిపోవుట లేదు. బైబిలు కేవలము ప్రాశ్చాత్యులకే సంస్కృతికే వ్రాయబడింది అని చెప్పడము దురహంకారమవుతుంది. ఈ ప్రక్రియ మొదటి శతాబ్ద శ్రోతలకు అర్ధరహితము.

2. కొంతమంది ఈ సంఘాలను అన్నియుగాల మరియు సంస్కృతులలోని సంఘాలకు ప్రాతినిధ్యము ఉన్న ఉదాహరణలుగా విశ్లేషించారు.

E. ఈ ప్రవచాన్ని/నిగూఢరహస్యాన్ని విశ్లేషించడానికి నాకు సహాయపడిన పుస్తకాలు ఏవనగా డి. బ్రెంట్ సాండీ, *ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రిథింకింగ్ ది లాంగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రాఫెసీ అండ్ అపోకలిప్టిక్.* 2-3 అధ్యాయాలలో విశ్వాసులకు ఇచ్చిన అన్ని వాగ్దానాల గురించి ఆయన సిద్ధాంతపరమైన ఆసక్తికర విషయాన్ని చెప్పాడు (28-32 పేజీలు). వాగ్దానాలను ఆయన ఈ క్రింది విధంగా పట్టిక చేశాడు

1. జీవ వృక్షము
2. జీవ కిరీటము
3. తెల్ల రాయి
4. జనుల మీద అధికారము
5. ఉదయ తార
6. తెల్లటి వస్త్రాలు
7. దేవుని ఆలయములోని స్థంభము
8. దేవుని నామము
9. యెరూషలేము యొక్క నామము
10. దేవుని సింహాసనము మీద ఆసీనత

వీటిని అక్షరాక్షరంగా లేక వ్యక్తుల కొరకు విశ్లేషించడానికి ఉద్దేశించినవి కావు కానీ ప్రకటన 21:3లో వలె ఇవి సమాహిక నెరవేర్పుకు ఉద్దేశించబడినట్లు విశ్లేషించాలి. ఈ సాహిత్య ప్రక్రియకు ఇదే సరైన వ్యాఖ్యాన సమీకరణ అని నేను భావిస్తున్నాను.

## ఏడు ఉత్తరాల నిర్మాణాత్మక ఐక్యత

A. చాలామంది విశ్లేషకులు అన్ని ఏడులు ప్రతి సంఘములో చెప్పబడక పోయినప్పటికిని, ఏడు నిర్మాణ అంశము ప్రతి ఉత్తరములోను ఉంది అన్నట్లు చూస్తున్నారు.

1. యేసు సాధారణ సంబోధన "సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము. . ." (చూ. ప్రకటన 2:1,8,12,18; 3:1,7,14).
2. యేసును గురించిన వివరణలు ప్రకటన 1:12-20 నుండి తీసికొనబడ్డాయి, ఇవి యెహోవా యొక్క పాతనిబంధన బిరుదులు మరియు క్రియలు, ప్రతి సందేశాన్ని పరిచయము చేశాయి.
3. సంఘాలను గురించిన యేసు యొక్క జ్ఞానము, సానుకూలంగా మరియు వ్యతిరేకంగా రెండూను, "నాకు తెలుసు. . ." (చూ. ప్రకటన 2:2, 9,13,19; 3:1,8,15).
4. యేసు వ్యక్తిగతంగా సంఘాలను వాటి సంస్కృతులను, భౌగోళిక మరియు ఆధ్యాత్మిక అవకాశాలను సంబోధించాడు.
5. యేసు తన అకస్మాత్తు, త్వరలో ఉన్న రాకడను గురించి, అది ఐహిక తీర్పు లేక రెండవ రాకడ కావచ్చు, మాట్లాడాడు (చూ. ప్రకటన 1:1,3; 2:5,16,25; 3:3,11).
6. యేసు ఆత్మసంబంధమైన ఆలకింపు మరియు అవగాహనల గురించి హెచ్చరించాడు, (చూ. ప్రకటన 2:7,11,17,29; 3:6,13,22). యేసు సువార్తలలో "చెవులు గలవాడు వినును గాక" అని ఉపయోగించాడు (చూ. మత్తయి 11:15, 13:9, 43; మార్కు 4:24)
7. యేసు విశ్వాసానుచరులకు బహుమానాన్ని ప్రమాణము చేశాడు (చూ. ప్రకటన 2:7,11,17,25-26; 3:4-5,11-12,21)

ఈ ఏడు అడుగులు ప్రతి ఉత్తరములో స్థిరముగా లేవు. క్రమము మారింది, కొన్ని సంఘాలలో కొన్ని అంశాలు విడిచిపెట్టబడినవి, అయితే మొత్తము మీద ఈ నిర్మాణము యోహాను యొక్క ఏడింతల సాహిత్య నిర్మాణాలలో ఒకదానికి చూపుతున్నది.

## ఉత్తరాలు పంపబడిన పట్టణాలు

A. ఎఫెసు

1. చిన్న ఆసియాలో రోమా సాంమ్రాజ్యములోని అతి పెద్ద పట్టణము ఇది. రోమా గవర్నరు ఇక్కడ నివాసమున్నప్పటికి, ఇది ముఖ్యపట్టణము కాదు. దీనికున్న అద్భుతమైన సహజసిద్ధ నౌకాయానమును బట్టి ఇది ఒక వాణిజ్య కేంద్రము.
2. ఇది పన్నుమినహాయింపు గల పట్టణము, ఇది స్థానిక ప్రభుత్వానికి ఎక్కువ స్వేచ్ఛ ఇచ్చింది మరియు దానితో పాటు రోమా సైనికుల దండు ఇక్కడ లేరు.
3. ఈ పట్టణములో మాత్రమే ఆసియా క్రీడలు రెండు సంవత్సరాలకు ఒకసారి జరగడానికి అనుమతించబడింది.
4. అర్తిమయ (లాటిన్ లో డయాన) దేవాలయ స్థలము ఇది, ఆ కాలములో ఇది ప్రపంచ ఏడు వింతలలో ఒక వింతగా ఉండేది. ఇది 425' x 220' తో 127 గదులు ఉండి, 60' పొడవు; అందులో 86 బంగారుతో కప్పబడి ఉండేది (ప్లిన్నీ యొక్క హిస్ట్. నాట్. 36:95 సగం చూడము). అర్తిమయ యొక్క విగ్రహము ఉల్క వలె ఉండి, అది అనేకమంది స్త్రీల స్తన్యములను పోలి ఉన్నట్లు ఉండేది. దీని అర్థము అక్కడ అనేక దేవతా వ్యభిచారులు ఆ పట్టణములో ఉండేవారని అర్థాన్నిస్తున్నది (చూ. అ.కా. 19). ఇది చాలా అనీతికరమైన, పలుసంస్కృతులు కలిగి ఉన్న పట్టణము.
5. పౌలు ఈ పట్టణములో మూడు సంవత్సరముల కంటె ఎక్కువ కాలము ఉండినాడు (చూ. అ.కా. 18:18 సగము; 20:13).
6. పాలస్తీనాలో మరియ మరణము తరువాత యోహానుకు ఇది తన నివాసస్థలముగా మారిందని పరంపరలు నొక్కిచెప్పుతున్నాయి.

B. స్ముర్న

1. ఇది స్ముర్న అనే పేరు గలిగిన ఒక అమేజోన్ (బలమైన స్త్రీ నాయకురాలు) చేత కనుగొనబడిన వీలుంది. యోహాను కాలములో ఇది దాదాపు 200,000 జన సంఖ్యగల పట్టణము.
2. ఇది అగియన్ సముద్రము తీరాన్న స్థాపించబడి ఉండేది. దీనికి ఒక ప్రత్యేక సహజసిద్ధ వాడరేవు ఉండేది కనుక చిన్న ఆసియాలో ఎఫెసును అతిక్రమించగల ఒకే ఒక వాణిజ్య కేంద్రమై ఉండేది. ఇది చాలా సంపన్నవంతమైన పట్టణము.
3. దాదాపు క్రీ.పూ. 600 సం. లో ఇది లిదియన్స్ చేత నాశనము చేయబడింది, అయితే మళ్ళీ లిసిమికస్ చేత తిరిగి అలెగ్జాండరు చక్రవర్తి ప్రణాళికలే నిర్మించబడింది, అందువలన ఈ పట్టణములోని ప్రతి వీధికి సముద్రపు గాలులు వీస్తాయి.
4. ఇది కూడా పన్ను మినహాయింపుగల పట్టణము ఎందుకంటే మిత్రాడేట్స్ ద్వారా రోమా సైనికులు ఓడింపబడిన తరువాత వారికి ఇది తిరిగి నిలదొక్కుకొనడానికి సహాయము చేసింది.
5. రోమా దేవతను (క్రీ. పూ. 195) ఆరాధనకు మరియు చక్రవర్తి సంస్థానానికి ఇది కేంద్రముగా ఉండేది. ఇందులోనే తిబేరియ చక్రవర్తి మొదటి దేవాలయము ఉండేది (క్రీ.శ. 26).
6. ఇది సైబేలు మరియు హోమెర్ దేవగణ ఆరాధనకు మత కేంద్రమై ఉండేది. ఇంకా హోమర్ జన్మస్థానం ఇదే అనే పరంపరలు కూడా ఉండేది. దీనికి సంబంధించిన అనేక దేవాలయాలు జెయస్ మరియు సైబేలు దేవాలయాల మార్గము మధ్యలో బంగారు రోడ్డుతో ఉండి పెగాస్ అని పిలువబడే అక్రోపోలీస్ మీద ఉండేవి.
7. ఇందులో క్రైస్తవులకు విరోధులైన యూదుల పెద్ద జనసంఖ్య ఉండేది.
8. ఈ పట్టణములోనే పోలికార్ప్ (అపోస్తులుడైన యోహాను శిష్యుడు) క్రీ.శ. 155లో హతసాక్షి అయ్యాడు.

C. పెర్గము

1. వాణిజ్య రహదారి మీద ఇది లేకపోయినా, ఇది సంపన్నమైన పట్టణము మరియు చిన్న ఆసియా యొక్క ముఖ్యపట్టణము (క్రీ.పూ. 282 నుండి).
2. అలెగ్జాండ్రియా వెలుపల ఐగుప్తులో రోమీయుల ప్రాపంచికములో గర్వించతగ్గ గ్రంధాలయము ఇక్కడ ఉండేది. ఇందులో దాదాపు 200,000 మించి తోలు కాగితాల చుట్టలు ఉండేవి!
3. వెలమ్ (ఖరీదైన చర్మపు కాగితము) ఇక్కడే కనుగొనబడింది. వ్రాయడానికి జంతు చర్మాన్ని చేసే విధానము ఇది. అలెగ్జాండ్రియ, ఐగుప్తు వీరిని పపీరస్ రెల్లులు అమ్మడము మానివేసిన కారణాన ఈ వ్రాసే సాధనం ఇక్కడ అభివృద్ధి చెందింది. ఇది ఇలా ఆపేయడానికి కారణము వారి రాజు యుమెనెస్ II (క్రీ.పూ. 197-159) అరిస్టోఫేన్స్ అనే లైబ్రరీయన్ ను జీతానికి ఉంచుకోవడానికి ప్రయత్నించడమే. ఎప్పుడైతే అలెగ్జాండ్రియా యొక్క ఎపిఫేన్స్ (కీ. పూ. 205-182) ప్టోలేమెన్ రాజు దీనిని కనుగొనినప్పుడు, లైబ్రేరియన్ ను బంధించి, పెర్గానమ్ నుండి వెళ్లే పేపైరి యొక్క నౌకలను నిషేధించాడు. ఈ రెండు అభ్యాసక కేంద్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉండేది. తరువాత ఆంథోనీ పెర్గియమ్ గ్రంధాలయాన్ని అలెగ్జాండ్రియా లోని క్లియోపాత్రకు ఒక బహుమానముగా పంపాడు.
4. ఇది గేలన్ వైద్యుని యొక్క స్వస్థలము మరియు అస్క్లెపియాస్ యొక్క స్వస్థతా మెళకువల కేంద్రము. ఇంకా అస్క్లెపియాస్ "ఒక పెర్గమమ్ దేవుడు" అని కూడా పిలువబడ్డాడు. ఈ దేవునికి చిహ్నాము ఒక పాము.

5. ఇక్కడ ఇంకా రోమా మరియు అగస్టస్ (క్రీ.శ. 29) లకు దేవాలయాలు ఉండేవి, చక్రవర్తి యొక్క మత విధానానికి ఇక్కడ ఒక కార్యనిర్వాహక కేంద్రము (నియోకోరోస్) ఉండేది. రోమాకు దీని రాజభక్తి పేరెన్నికగా ఉండేది.
6. గ్రీకు దేవతాగణాల సంరక్షణకు మరియు ఆరాధానకు ఇది ప్రసిద్ధిచెంది ఉండేది. జెయస్ కు ఇక్కడ అక్రోపొలిస్ మీద ఒక పెద్ద దేవాలయము ఉండేది, ఇక్కడ నుండి పట్టణమంతా కనిపించేది. ఇది ఒక సింహాసనము ఆకారములో ఉండేది (అది, సాతాను సింహాసనము).

D. తుయతైర

1. ఇది ఒక చిన్న వాణిజ్య-పేరున్న పట్టణము. దీని అనేక మరియు శృంగార వాణిజ్య సమూహాలు, వాటి వాటి సొంత విధానాల దేవతలతో ఉండినవి. ఇది పెర్గమమ్ మరియు సార్దిస్ మధ్య పెద్ద రహదారిలో ఉంది, ఈ రహదారి పిలదెల్ఫియా మరియు లయోదిషియా వరకు ఉంది. ఇది తన ఊలు ఉత్పత్తికి ప్రస్తిద్ధి చెందింది. ఊదారంగు వస్త్రాల వ్యాపారి, లిదియా (చూ. అ.కా. 16:14), ఈ పట్టణము నుండే వచ్చినదే.
2. ఇది సెలేకస్ నికాటియో వలన విస్తరించబడింది, ఆయన తన మాసిదోనియా సైన్యాన్ని ఇక్కడ ఉంచాడు.
3. ఇక్కడ స్థానిక దేవతల కొరకు కట్టిన అనేక దేవాలయాలు ఉండేవి
    a. తెరిమ్నోస్ (అపోల్లో) – సూర్యదేవుడు
    b. అర్తిమస్ (దయాన) – ప్రేమ దేవత
    c. సిబిల్ సంబేతె – జాతకాలు చెప్పే ఒక స్థానిక స్త్రీ

E. సార్దీస్

1. ఇది ఒక పురాతన పెద్ద, సంపన్న పట్టణము. చాలా సంవత్సరాల వరకు లిదియాన సాంమ్రాజ్యములో దీని అత్యున్నత మిలటరీ హోదాను బట్టి ఇది ఒక భాగ్యవంతమైన కేంద్రముగా ఉండేది, 1500' పర్వత శిఖరము మీద ఇది ఉండేది. దీనిని ఈ పట్టణాన్ని సైరసు చక్రవర్తి కైవసము చేసికొనిన దాన్ని బట్టి ఇది పెర్షియా గ్రంథాలలో ప్రస్తావించబడింది. అలాగే ఇది ఒబాదు. 1:20లో కూడా ప్రస్తావించబడింది. యోహాను కాలానికి ఇది బాగా క్షీణించిపోయి ఉండినది.
2. ఇది దీని అద్దక ఊలు ఉత్పత్తులకు ప్రసిద్ధిచింది ఉండేది. ఈ విధానము అక్కడే కనిపెట్టబడింది, కాబట్టి వారు దానికి ప్రసిద్ధిచెంది ఉండారు.
3. తల్లి దేవత అయిన సైబేలుకు ఆరాధనకు ఇది కేంద్రముగా ఉండేది. అక్రోపోలిస్ లో ఇప్పటికి మనము ఈ దేవాలయ శిధిలాలను చూడగలము. ఈ ఆరాధన ఆధిక్యతలు రోమా సాంమ్రజ్యమంతటా తెలిసి ఉండేది, గర్వించుకొనేట్లు ఉండేది.

F. ఫిలదెల్ఫియా

1. ఇది ఒక పీఠభూమి ఉండి, నీళ్ళచేత కాపాడబడేది. ఇది ఆవశ్యకమైన గొప్ప మిలటరీ స్థాయిని చేసికొంది. ఏడు పట్టణాలలో ఇది చాలా కొత్త పట్టణము. ఇది అట్టాలస్ II ద్వారా కనుగొనబడింది (క్రీ. పూ. 159 – 138).
2. ఇది సార్దిస్ కు వెళ్ళే పెద్ద వాణిజ్య రహదారిపై ఉన్నది, ఇది ప్రసిద్ధిగాంచినది
3. ఇది మంచి వ్యవసాయ ప్రాంతము, ముఖ్యముగా ద్రాక్షాపండే ప్రాంతములో ఉంది. వీరి ముఖ్యదేవతలలో బెకస్ లేక దయానిసస్ ఒకరు. ఇంకా ఇది పెద్ద భూకంప ప్రాంతముగా ఉండి, క్రీ.శ. 17లో పెద్ద భూకంపముతో నాశనముకావించబడింది, దీని వలన ఈ ప్రాంతములోని పది పెద్ద పట్టణాలు కూడా నాశనమైయ్యాయి. ఈ పరాగతాలు కొనసాగుతున్నందున ఇక్కడున్న ప్రజలు చుట్టుప్రక్కల దేశాలకు తరలిపోయారు.

4. అలాగే ఇది చక్రవర్తి మతసభల కేంద్రము కూడా (స్ముర్నా మరియు పెర్గములో ఉండినట్లు), బహుశా ఈ ప్రాంతాలలో క్రైస్తవ సంఘాల హింసలకు ఇదే కారణమై ఉండచ్చు.
5. గ్రీకునాగరికతాభిమానులకు ఇది కేంద్రము, దీని ప్రభావము విధిగా ఇతరప్రాంతాలకు ప్రాకింది. దీని కారణాన్ని బట్టే మైసియా, లిదియా, ప్రిగియా ప్రాంతాల సరిహద్దులలో గ్రీకు ప్రభావము కనుగొనబడినట్లుంది.

G. లికస్ నది ఒడ్డున ఉన్న లవొదికయ

1. ఇది లికస్ నదీ తీరములో ఉన్న మూడు పట్టణాలలో ఒకటి (మిగిలిన పట్టణాలు, కొలస్సీ మరియు హియరాపొలిస్). ఈ ప్రతి పట్టణములోను సంఘాలు స్థాపించబడ్డాయి, బహుశా దీనికి కారణము ఎపఫ్రాస్ లో పౌలు మార్పు కావచ్చు (చూ. కొలస్సీ 1:17; 4:12-13).
2. ఇది సెలెసిడ్ నాయకుడు, యాంథియోకస్ II చేత కనుగొనబడింది, క్రీ. పూ. 250 లో దీనికి ఆయన తన భార్య పేరు లియోదిసి అని పేరు పెట్టాడు. ఇది పిలదెల్ఫియా లాంటి మిలటరీ రక్షణ ఉన్న స్థలములో ఉది.
3. ఇది ప్రధాన తూర్పు/పడమర వాణిజ్య రహదారిలో ఉంది. ఆర్థిక లావాదేవీల కేంద్రముగా ఇది ప్రసిద్ధిగాంచి ఉండినది.
4. ఇది సారవంతమైన వ్యవసాయ మరియు పచ్చటి మైదానాలు ప్రాంతము, ప్రత్యేకించి ఇది ఒక ప్రత్యేకత గల నల్లటి గొఱ్ఱెలను పెంచడానికి అనువైన ప్రాంతము, ఇవి ప్రపంచ ఖ్యాతి పెందాయి. వీటి నుండి తీసిన "ట్రిమెట" అనే పైన తొడుగుకొనే నల్లటి చర్మపు వస్త్రాలకు ప్రసిద్ధి.
5. ఇక్కడ చాలా ఎక్కువమంది యూదా జనసంఖ్య ఉండేది.
6. పెర్గము వలెనే ఇది స్వస్థత దేవుడు, అక్లోపియాస్ ఆరాధనకు కేంద్రముగా ఉండేది. ఈ పట్టణములో వైద్య పాఠశాల ఉండేది, ఇది చెవి మరియు కళ్ళ మందులకు ప్రసిద్ధి చెందింది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఏ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 2:1**

**1ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని యేడు దీపస్తంభములమధ్య సంచరించువాడు చెప్పు సంగతు లేవనగా**

**2:1 "దూత"** హెబ్రీ మరియు గ్రీకు పదాలలో దూత అనేది ఒక వార్తావహుడు అనే అర్థానిస్తున్నది. ఇది ఈ కింది వాటిని సూచించవచ్చు

1. సంఘ కాపరి (చూ. మలాకీ 2:7)
2. సంఘపు దూత (చూ. దానియేలు 10)
3. ఒక వ్యక్తిగత సంఘము యొక్క ప్రత్యేక ఆత్మ లేక లక్షణము (చూ. ప్రకటన 2:1,8,12,18; 3:1,14).

▣ **"సంఘము"** ఈ గ్రీకు మిశ్రమ పదము ఎక్లీషియా "బయటకు" మరియు "పిలువబడిన" అనే రెండు గ్రీకు పదాల మిశ్రమము. ఇది హెబ్రీ పదము, కొహల్, లేక "ఇశ్రాయేలు సమాజము" అనేదాన్ని ఇలా సప్ట్యూజింట్ లో తర్జుమాచేశారు. ఆది క్రైస్తవులు దీనిని వారిని గురించి వారు చెప్పుకోవడానికి ఈ కింది కారణాలను బట్టి ఉపయోగించుకొన్నారు

1. ఇశ్రాయేలీయులు వలె వారిని వారు దేవుని ప్రజలుగా చెప్పకోవడానికి
2. రక్షణ మరియు పరిచర్య దేవునిచేత పిలువబడిన వారుగా వారిని వారు పరిగణించుకొన్నారు

ప్రకటన 1:4లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ఏడు నక్షత్రములను తన కుడిచేత పట్టుకొని ఉన్నవాడు"** ఇది ప్రకటన 1:16లో యేసును గరించిన వివరణ నుండి తీసికొనబడింది. ఈ ఏడు నక్షత్రాలు సంఘాలను సూచించడానికి తీసికొనబడ్డాయి (చూ 1:20). "పట్టుకొని" (వర్తమాన కర్తరి ప్రయోగ అసమాపక క్రియ) ఒక గట్టి, ఖచ్చితమైన పిడికిలిని తెలియజేయుచున్నది (యోహాను 10:28). వారువారుగా పశ్చాత్తాపపడడానికి, అనుసరించడానికి నిరాకరిస్తే తప్ప, యేసు చేతి నుండి ఈ సంఘాలను ఎవరూ లేక ఏది వేరుచేయలేదు.

▣ **"కుడిచేత"** ఇది బలము మరియు అధికారమును తెలియజేయడానికి ఉపయోగించిన మానవీకరణ (దేవుని భౌతిక పదాలతో వివరించడము). సాదృశ్యము (చూ. ప్రకటన 1:16,17,20; 2:1; 5:1,7).

▣ **"మధ్య సంచరించువాడు"** ఈ మానవీకరణ సాదృశ్యము ఆ.కా. 3:8 లో మానవాళితో దేవుని ప్రత్యక్షత తెలియజేయడానికి ఒక గర్తుగా ఉపయోగించబడింది (చూ. లేవీ. 26:12).

**[ప్రత్యేక అంశము: దేవుడు మానవునిగా వివరించబడుట (మనవావతరణ భాష) (SPECIAL TOPIC: GOD DESCRIBED AS A HUMAL (ANTHROPOMORPHIC LANGUAGE)]**

▣ **"దీపస్తంభములు"** మెనోరా మందస గుడారాన్ని ఇది సూచించడము లేదు, ఏడు సంఘాలకు ఇది మరొక చిహ్నము (చూ. 1:12-13).

▣ "**చెప్పేను"** సంఘానికి యేసు ఇచ్చిన చివరి పలుకులు మత్తయి 28:18-20 లేక అ.కా. 1:7-11లో ఉన్నవి కావు, అవి ప్రకటన 2-3 అధ్యాయాలలో ఉన్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 2:2-7**

**2నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును నేనెరుగుదును; నీవు దుష్టులను సహింపలేవనియు, అపొ స్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివనియు, 3నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును. 4అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. 5నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారు మనస్సుపొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లుచేసి నీవు మారు మనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను నీయొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును. 6అయితే ఈ యొకటి నీలో ఉన్నది, నీకొలాయితుల క్రియలు నీవు ద్వేషించుచున్నావు; నేనుకూడ వీటిని ద్వేషించుచున్నాను. 7చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్నమాట వినునుగాక. జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్షఫలములు భుజింప నిత్తును.**

**2:2 "నేనెరుగుదును"** ఈ నిర్మాణము ఒయిడయ యొక్క సంపూర్ణ సానుకూల ఇండికేటివ్ అయితే వర్తమానములో తర్జుమా చేయబడింది. యేసు తన సంఘాలను చూస్తున్నాడు, అర్థము చేసికొంటున్నాడు, జాగురత కలిగి ఉన్నాడు. తన అక్కర దృవీకరణ మరియు క్రమశిక్షణ రెంటినీ కలిగి ఉంది (ఇది ఒక తల్లిదండ్రుల ప్రేమ నిర్మాణము). ఇదే పదము ఏడు ఉత్తరాలన్నిటిలో పునరావృతమైంది (చూ. ప్రకటన 2:4,13,19; 3:1,8,15).

ఈ పదము యొక్క పా.ని. భావము సన్నిహిత, వ్యక్తిగత సంబంధాలను తెలియజేస్తున్నది (చూ. ఆ.కా. 4:1; యిర్మియా 1:5).

**[ప్రత్యేక అంశము: ఎరుగుట (ఎక్కువగా ద్వితీయోపదేశ కాండమును ఒక ఉదాహరణగా తీసికొని) (SPECIAL TOPIC: KNOW (USING MOSTLY DEUTERONOMY AS A PARADIGM)]()**

▣ **"నీ క్రియలను నీ కష్టమును"** ఇది ఒక క్రియాశీలక సంఘము, అయితే వారు క్రీస్తుతో సహవాసము అనే దానికి ప్రాధాన్యతనివ్వడాన్ని మరచిపోయారు (చూ. ప్రకటన 2:4). అత్యున్నతమైన దాని నుండి వారిని అనేక మంచి విషయాలు దూరం చేశాయి (చూ. గలతీ. 3:1).

▣ **"సహనము"** ఈ పదము ఒక స్వచ్చంద, క్రియాశీలక, స్థిరముగా కొనసాగడాన్ని తెలియజేస్తున్నది. ఇదే ఈ గ్రంధము యొక్క ప్రధాన సిద్ధాంతము (చూ. ప్రకటన 1:9; 2:2,3,19; 3:10; 13:10; 14:12).

సహనము అనేది భద్రతతో సంతులిత కలిగి ఉండాలి (చూ. ప్రకటన 2:7,11,17,26; 3:5,11-21). బైబిలు సత్యాలు చాలావరకు సంభాషణపరంగా, చూడడానికి అసంబద్ధ జతులుగా ప్రదర్శించబడ్డాయి. రెండుకూడా ఒకదాని కొకటి సమానమైన సత్యాలే, అయితే ఒకటి లేకుండా మరొకటి సత్యము కాదు. రక్షణ అనేది ఒక ప్రారంభ పశ్చాత్తాపము మరియు పశ్చాత్తాప జీవనశైలి, విశ్వాసము, విధేయత, పరిచర్య, నిలకలడతో సాగుతున్న విశ్వాసమై ఉంది! క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**[ప్రత్యేక అంశము: నిలకడగా కొనసాగుట ప్రత్యేక అంశము: (SPECIAL TOPIC: PERSEVERANCE)]()**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"దుష్టులు"** |
| **ఎస్ కె జె వి** | **"ఎవరైతే దుష్టులుగా ఉన్నారో"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"దుష్టకార్యములు చేయువారు"** |
| **టి ఇ వి** | **"దుష్టజనులు"** |
| **ఎస్ జె బి** | **"దుర్మార్గులు"** |

దీని అసలు అర్థము *కకొస్* (కకోస్), తరచూ ఈ పదము "దుష్ట జనులకు" ఉపయోగింపబడింది. పొనేరస్ అనే పర్యాయపదము చెడు (నపుంసక లింగము) లేక దుష్టజనాంగము మరియు చివరికి వీడు దుష్టుడు (పుంలింగము, చూ. మత్తయి 5:37, 13:38; యోహాను 17:15). సందర్భము మరియు ఉపయోగము ఈ వాక్యము సంఘాలలోని (అబద్ద ప్రవక్తలు) లేక వీలైతే సమాజములోని "చెడ్డ ప్రజలు" ను గురించి అని నిర్ధారణ చేస్తున్నది (చూ. రోమా 2:9; 13:4).

*కకోస్* అనే పదము ప్రకటన గ్రంధములో కేవలము రెండు సార్లు మాత్రమే ఉపయోగింపడింది, ఇక్కడ మరియు ప్రకటన 16:2లో "దేవుని కోపముతో నింపబడిన పాత్రల" (అది., పుండులు) ఫలితాలను వివరించడానికి ఉపయోగింపబడింది.

▣ **"పరీక్షించి"** ఈ గ్రీకు పదము (*పేయిరాజో*)కు అర్థము మంచి లేక చెడు (ప్రధానంగా) ఉద్దేశాలతో పరీక్షించడము (చూ. ప్రకటన 2:2,10; 3:10). దీనికి సంబంధించిన ఇలాంటి పదము (*పెయిరాస్మోస్*)కు నాశనము చేయడానికి ఉద్దేశించి పరీక్షించడము అనే సహజార్థము ఉంది. రెండింటికి సరితూకముగల అర్థము ఉన్న పదము 1 యోహాను 4:1లో ఉంది, ఇక్కడ దేవుని తరుపున ఎవరు మాట్లాడవచ్చో చెప్పడానికి విశ్వాసులను పరీక్షించుట (*డొకిమజో*) అనే అర్థమును కలిగి ఉంది. దేవుని తరుపున మాట్లాడుటకు విశ్వాసులను పరీక్షించడానికి ఇచ్చే పిలుపు రెండు నిబంధనలలో కూడా కనుగొనగలము (చూ. ద్వితీ. 13:1-5; 18:22; మత్తయి 7:15-23; 1 యోహాను 4:1-6).

విశ్వాసులు ఒకరినొకరు విమర్శనాత్మక తీర్పుచేసికోవడమును గురించి క్రొ.ని. లో ఉద్రిక్తత నెలకొని ఉంది (చూ. మత్తయి 7:1-5). కానీ నాయకత్వాన్ని వహించడానికి క్రైస్తవులు ఒకరినొకరు అంచనావేసికోవడానికి పిలువబడ్డారు (చూ. మత్తయి 7:5,6,15; 1 కొరింథీ. 5:1-12; 1 తిమోతి 3; 1 యోహాను 4:1-6). వైకిరి మరియు ఉద్దేశాలు సరిగా అంచనావేయుటకు కీలకాలు (చూ. గలతీ. 6:1; రోమా 2:1-11; 14:1-23; యాకోబు 4:11-12).

**ప్రత్యేక అంశము: "పరీక్ష" మరియు దాని సహజార్థాల కొరకు ఉపయోగించిన గ్రీకు పదాలు (SPECIAL TOPIC: GREEK TERMS FOR "TESTING" AND THEIR CONNOTATIONS)**

▣ **"తాము అపొస్తలులమని చెప్పుకొను వారిని"** "అపోస్తులులు" అనే ఈ పద ఉపయోగము పండ్రెండు మంది శిష్యులను సూచించకుండా, విస్తృతమైన అర్థముతో ఉపయోగింపబడింది (చూ. అ. కా. 14:14; రోమా 16:7; 1 కొరింథీ. 15:7; గలతీ. 1:19; ఎఫెసీ. 4:11; 1 థెస్స. 2:6). క్రొ.ని. తరచూ అబద్ధ అపోస్తులులు లేక బోధకుల విషయమై చెప్పుతున్నది (చూ. మత్తయి 7:15-16; 24:24; అ.కా. 20:29; 2 కొరింథీ. 11:13-15; 1 యోహాను 4:1 మరియు గురుసంబంధిత పత్రికలన్నిటలో). ఈ సంఘము సరిగ్గా ఈ అబద్ధ అపోస్తులులను గుర్తించి వారిని త్రోసివేసింది.

**2:3** ఈ సంఘము శ్రమల పరిస్థితు మరియు హింసల మధ్యలో సహితము విశ్వాసముగా ఉండినది. వారు యేసును తృణీకరించక లేక మంచి చేయుటలో విసుకక ఉండినది (చూ. గలతీ. 6:9; హెబ్రీ 12:3; యాకోబు 5:7-8). ప్రక. 2:7లోని నోట్ చూడుము.

**2:4**

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** **"నీ మొదటి ప్రేమను వదిలితివి"**
**ఎస్ ఆర్ ఎస్ వి** **"నీకు మొదట ఉన్న ప్రేమను నీవు వదిలివేసితివి"**
**టి ఇ వి** **"నీవు మొదటిలో నన్ను ప్రేమించినట్లు ఇప్పుడు ప్రేమించుట లేదు"**
**ఎస్ జె బి** **"ముందు నీకున్న ప్రేమకంటె ఇప్పుడు నీకు తక్కువ ప్రేమ ఉంది"**

దీని అర్థాల మీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి

1. టి ఇ వి మరియు చార్లెస్ విలియమ్స్ తర్జుమాలు దీని అర్థము క్రీస్తు ప్రేమ అని ఊహిస్తున్నాయి
2. జేమ్స్ మొఫాట్ ఇది ఒకరినొకరు ప్రేమించుకోవడమనే అర్థమిస్తున్నదని భావించాడు
3. హెర్షల్ హోబ్స్ తన వాఖ్యానములో తప్పిపోయినవారిని ప్రేమేమించడము అనే అర్థమిస్తున్నట్లు భావించాడు
4. జె. బి. ఫిలిప్స్ తన తర్జుమాలో పైనున్న వాటికన్నిటికి ఇది సంబంధించి ఉందని తెలియజేశాడు
5. కొంతమంది ఇది రెండవ తరములోని విశ్వాసులకు సంబంధించిన సమస్యగా ఉన్నట్లు తలంచారు (చూ. న్యాయ. 2:7-10).
6. కొంతమంది ఇది సంప్రదాయాల మాత్రమే అనుసరించి, ప్రేమలేని సంఘము వలె చూశారు (చూ. కొరింథీ. 13).

**2:5 "జ్ఞాపకము చేసికొనుట"** ఇది ఒక వర్తమాన సానుకూల ప్రార్థనార్థకమై, "ఎప్పుడూ మనస్సులో ఉంచుకొను" అని అర్థాన్ని కలిగి ఉంది. విశ్వాసులు తరచూ పూర్వము వారు పాపములో ఉన్నప్పుటి స్థితిని మరియు క్రీస్తు ద్వారా దేవుని కృపాకనికరములలో ఉన్న క్రొత్త స్థితిని గుర్తుతెచ్చుకోమని హెచ్చరింపబడ్డారు,.

▣ **"నీవు ఏ స్థితిలోనుండి పడితివో"** ఇది ఒక సంపూర్ణ సానుకూల నిశ్చితార్థప్రయోగము. వారి "మొదటి ప్రేమ" ను విడిచిపెట్టడము ఒక నిర్లక్ష్య స్థితిగా మారింది!

▣ **"మారు మనస్సుపొంది ఆ మొదటి క్రియలను చేయుము"** ఇవి రెండు యారిస్ట్ సానుకూల ప్రార్థనార్థకాలు. మొత్తము మీద సంఘానికి ఒక నిర్ణయాత్మక పశ్చాత్తాపమునకు పిలుపు ఇవ్వడాన్ని గమనించండి (చూ. 2 దిన. 7:14) మరియు క్రీస్తు పట్ల, ఒకరిపట్ల మరొకరు, తప్పిపోయినవారి పట్ల తన ప్రేమలో క్రియాశీలంగా ఉండమని చెప్పడాన్ని గమనించండి.

దేవునితో విశ్వాస సంబంధానికి పశ్చాత్తాపము ప్రాముఖ్యమై ఉంది (చూ. మత్తయి 3:2; 4:17; మార్కు 1:15; 6:12; లూకా 13:3,5; అ.కా. 2:38; 3:19; 20:21). దీని హెబ్రీ పదానికి క్రియలను మార్చుకోవడము అనే అర్థముండగా, గ్రీకు పదానికి మనుస్సు మార్చుకోవడము అనే అర్థముంది. పశ్చాత్తాపము అంటే ఒక స్వార్థము నుండి బయట పడి దేవుని చేత చెప్పబడి, నడిపింపబడే జీవితములోనికి వెళ్ళడము. ఇది ఒకని స్వార్థపూరిత ప్రాధాన్యతలు మరియు బంధాలనుండి వెను తిరగడానికి పిలుపునిస్తున్నది. ప్రధానంగా ఇది ఒక కొత్త ప్రవర్తన, ఒక కొత్త ప్రాపంచిక దృష్టి, ఒక కొత్త యాజమాన్యము. పశ్చాత్తాపము తన పోలికలో చేయబడి, పతనమైన ప్రతి ఆదాము సంతానము యెడల దేవుని చిత్తమై ఉంది (చూ. యెహెజ్కేలు 18:21,23,32 మరియు 2 పేతురు 3:9).

పశ్చాత్తాపము కొరకు ఉన్న వివిధ గ్రీకు పదాలను ప్రతిబింబించే క్రొ.ని. వాక్యభాగము 2 కొరింథీ. 7:8-12.

1. ల్యూప్, "దుఃఖము" లేక "విచారము" ప్రక. 2:8 (రెండుసార్లు), ప్రక. 2:9 (మూడుసార్లు), ప్రక. 2:10 (రెండుసార్లు), ప్రక. 2:11
2. మెటామిలోమయి, "పశ్చాత్తాపము," "మరల బ్రతుకుట", ప్రక. 2:8 (రెండుసార్లు), ప్రకటన 2:9
3. మెటానోయియో, "పశ్చాత్తాపము", "మనుసు మార్చుకొనుట", ప్రక. 2:9, 10

ఒక అబద్ధ పశ్చాత్తాపము (మెటామోలోమయి, చూ. యూదా, మత్తయి 27:3 మరియు ఏశావు, హెబ్రీ. 12:16-17) మరియు ఒక యథార్థ పశ్చాత్తాపానికి (మెటానోయియో, చూ. పేతురు, యోహాను 21:15-23, మత్తయి 26:75; మార్కు 14:72; లూకా 22:62) మధ్య వ్యత్యాసముంది.

యథార్థ పశ్చాత్తాపము సిద్ధాంతపరంగా ఈ కిందివాటికి సంబంధించి ఉంది

1. క్రొత్త ఒడంబడిక షరతుల మీద యేసు బోధలు (చూ. మత్తయి 4:17; మార్కు 1:15; లూకా 13:3,5)
2. అపోస్తులుల కార్యాలలోని అపోస్తులుల ప్రసంగాలు (*కెరిగ్మా*, చూ. అ.కా. 3:16,19; 20:21)
3. దేవుని సారభౌమత్వ బహుమానము (చూ. అ.కా. 5:31; 11:18 మరియు 2 తిమో. 2:25)
4. నాశనమగుట (చూ. 2 పేతురు 3:9)

పశ్చాత్తాపము ఒక ఐచ్ఛిక విధానము కాదు!

▣ **"లేనియెడల నేను నీయొద్దకు వచ్చి"** ఇదే ఈ గ్రంథములోని సహజ సిద్ధాంతము; క్రీస్తు త్వరలో రానున్నాడు (చూ. ప్రక. 1:2,3; 2: 5,16; 25; 3:3,11). పా.ని. లో ప్రభువు రాకడ ఆశీర్వాదాన్ని గానీ లేక తీర్పును గానీ తెస్తున్నది. ఈ సందర్భములో క్రీస్తు తన సంఘాన్ని కట్టుబాటు చేయడానికి వస్తున్నాడు (చూ. 1 పేతురు 4:17)! కాబట్టి ఇది ఐహికము అలాగే అంత్యకాల ప్రదర్శన రెంటిని కలిగి ఉంది.

▣ **"నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును"** దీపస్థంభము సంఘము అంతటికి ఒక చిహ్నమై ఉంది. ఇది క్రీస్తు సన్నిధిని మరియు ఆశీర్వాదాలను తీసివేయడాన్ని తెలియజేస్తున్నది. సమాజమంతా మతభ్రష్టత్వాన్ని ఎదుర్కోవడము లేదు కానీ వారి చురుకైన పరిచర్యను వదులుకొన్నారు. ఇదే పెర్గము (చూ. ప్రక. 2:16); తుయతైర (చూ. ప్రక. 2:22-23); సార్దీస్ (చూ. ప్రక. 3:3); మరియు లవొదికయ (చూ. ప్రక:3:13) సంఘాలకు కూడా అన్వర్తించింది. బహుశా ఈ సంఘాలన్నీ నికోలాయితుల లాంటి రకమైన అబద్ధబోధలతో ప్రభావితము చేయబడే అవకాశముంది. ఈ రకమైన బోధలు అన్య సంస్కృతితో ఏకీభవించేటట్లు చేస్తాయి.

**2:6 "నీకొలాయితుల క్రియలు నీవు ద్వేషించుచున్నావు"** ఈ నికోలాయితులు ఎవరు, వారి నమ్మకాలు ఏమిటి అనే విషయమై అనేక ఊహాగానాలు ఉన్నాయి. దీని విషయమై మనకున్న బైబలు ఆధారము ప్రకటన 2:6, 14-15 మాత్రమే. ఈ ఊహాగానాలు ఆది సంఘాలలో దాదాపు క్రీ. శ. 180లో ప్రారంభమైంది. అప్పుడు ఇరేనయిస్ మరియు హిపోలిటస్ లు ఈ నికొలాయితులు అ.కా. 6:5లో ఎన్నుకొనబడిన "ఏడు మంది" లో నికొలాసు అను వారి అనుచరులు వీరు అని భావించారు. ఇది పూర్తిగా నిరాధారమైనది. ఇరేనయిస్ తన గ్రంథము, *కాంట్రా-హెరేసియస్*, 3:11:7లో వీరు రెండవ శతాబ్దములోని సిరేనీయుల నోస్టిజమ్ ను అనుసరించేవారు అని భావించాడు. ఇసేబస్ తన గ్రంథమైన *ఎక్లేసియాస్టికల్ హిస్టరీ*, 3:29:1 లో చెప్పబడిన ఈ ప్రత్యేక తెగ ఎక్కువ కాలము నిలబడలేదు అని చెప్పాడు.

ప్రకటన 2:14-15లో, బలాము మరియు నికొలాయితుల బోధలు ఒకేలాగున్నాయి. గ్రీకులో వారి పేరుల మధ్యన సహజార్థాల సంబంధమున్న అవకాశము ఉంది; దీని అర్థము "విజేత" మరియు "ప్రజలు" (నికోదేము పేరుకు ఉన్న అర్థము లాంటిదే). విషయమేమిటంటే, ఇద్దరూ కూడా విశ్వాసులను అన్యదేవతారాధనలో పాల్గొనుటకు ప్రోత్సహించిచారు, ఈ ఆరాధనలో లైంగిక క్రియలు భాగమై ఉంటాయి. ఈ భావములో నికొలాయితులు మరియు బలామీయులు (చూ. సంఖ్య. 25:1-9; 31:18-18) బోధల విషయములో యెజెబెలు బోధల వంటివే (చూ. 2:20).

**2:7 "చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక"** ఈ హెచ్చరిక ఏడు సంఘాలకు వ్రాసిన ఉత్తరాలలో పలుమార్లు చెప్పబడింది (చూ. ప్రక. 2:7,11,17,29; 3:6,13,22). ఈ వచనము యేసు మాటలలో నుండి వచ్చింది (చూ. మత్తయి 11:15; 13:9,43). ఆత్మకు సంబంధించిన సత్యము మనస్సు మరియు చేతుల ద్వారా ప్రతిఫలించాలి. ఇది హెబ్రీ పదము షేమా "అనుసరించునట్లు వినుడి" అనే దానికి సమానముగా ఉంది (చూ. ద్వితీ. 5:1; 6:4; 9:1; 20:3; 27:9-10).

▣ **"సంఘాలు"** ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"జయించువానికి"** విశ్వాసులు నిలకడగా కొనసాగాలనే సిద్ధాంతపరమైన ఉద్ఘాటన కొనసాగుతూనే ఉంది (చూ. ప్రక. 2:7, 11, 17,25-26; 3:4-5,11-12,21). నిజమైన మార్పుకు ఇది ఒక అనుభవాత్మక ఋజువుగా ఉంది (చూ. మత్తయి 24:13; గలతీ. 6:9)! జోనాతాన్ ఎడ్వార్డ్ ఇలా అన్నాడు "ఒక మనిషి యొక్క రక్షణ దేవుని నిత్యత్వ మనస్సు మరియు ఉద్దేశాలలోనుండి నిర్ధారించబడింది, అయినా ఇది విశ్వాస షరతును కలిగి ఉంది, ఈ విశ్వాసము నిలకడ కలిగి ఉండి మరియు జయిస్తుంది." ప్రక. 2:2లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"దేవుని పరదైసులో ఉన్న జీవవృక్షఫలములు భుజింప నిత్తును"** ఇది ఏదేను వనములోని ఒక వృక్షాన్ని సూచిస్తున్నది (చూ. ఆ.కా. 2:9). ప్రారంభములో మానవులు దేవునితో మరియు పశుపక్ష్యాదులతో ఎలా సహవాసము కలిగి ఉండిరో అదే విధంగా బైబిలు ముగించబడింది (చూ. యెషయా 11:6-9; ప్రకటన 22:2,14,19).

"పరదైసు" అనే పదము సంస్థానాధిపతుల ప్రహరీగల తోట కొరకు ఉపయోగింపబడిన పారసీకుల పదముగా ఉండేది, ఇది ఏదేను వనాన్ని తర్జుమా చేయడానికి ఉపయోగింపబడిన పదము (చూ. యెహె. 28:13; 31:8). ఏడు సంఘాలకు వ్రాయబడిన ఉత్తరాలలో మెస్సయ యుగానికి చెప్పబడిన అనేక ఉదాహరణలలో ఇది ఒక ఉదాహరణ.

"పరదైసు" అనే పదము రెండు భావాలతో ఉపయోగింపబడింది: (1) లూకా 23:4లో ఇది షియోల్/హేడ్స్ (ప్రకటన 1:8లోని ప్రత్యేక అంశము చూడుము) యొక్క నీతి పక్షాన్ని తెలియజేసింది. యేసు పశ్చాత్తాపము పొందిన దొంగతో నీవు నాతో కూడా పరదైసులో ఉంటాడని చెప్పాడు (యేసు 40 దినాల వరకు పరలోకానికి తిరిగి వెళ్ళలేదు, చూ. యోహాను 20:17) మరియు (2) 2 కొరింథీ. 12:3 లో ఇది దేవుని ప్రత్యక్షత, దేవుని పరలోక సింహాస ప్రాంతము ("మూడవ ఆకాశము) ను తెలియజేస్తున్నది.

తన పోలికలో, స్వరూపములో సృష్టింపబడిన (ఆ.కా. 1:26-27) మానవాళి పట్ల దేవుని ప్రణాళిక ఎప్పటికీ కూడా నిత్యత్వమై ఉంది. ఆదికాండము 3 మరియు మిగతా బైబిలు అంతా కూడా మానవాళి విమోచన మరియు ఆయనతో వారి నిత్య సహవాసమును గురించిన దేవుని సంకల్పమును నమోదుచేశాయి. ఈ పతనమైన లోకము మరియు సహవాసములో సంపూర్ణత లేని ఈ స్థితి దేవుని చిత్తము కాదు కానీ మానవాళి యొక్క సిగ్గుచేటు. దేవుడు సృష్టిని తన ఉద్దేశము కొరకు పునరుద్ధరించుకొంటాడు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 2:8-11**

**8స్ముర్నలోఉన్న సంఘపుదూతకు ఈలాగు వ్రాయుము మొదటివాడును కడపటివాడునై యుండి, మృతుడై మరల**

**బ్రదికినవాడు చెప్పు సంగతులేవనగా [9]నీ శ్రమను దరిద్రతను నేనెరుగుదును, అయినను నీవు ధనవంతుడవే; తాము యూదులమని చెప్పుకొనుచు, యూదులు కాక సాతాను సమాజపు వారివలన నీకు కలుగు దూషణ నే నెరుగుదును [10]ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; పది దినములు శ్రమ కలుగును; మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను. [11]సంఘములతో ఆత్మచెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించువాడు రెండవ మరణమువలన ఏ హానియుచెందడు.**

**2: 8 "మొదటి వాడను, కడపటి వాడను"** ప్రకటన 1:17 మరియు 22:13లలో పలుమార్లు కనుగొనపడిన యేసు బిరుదులలో ఇది ఒకటి. ప్రాథమికంగా ఇది యెహోవాను సూచించింది (చూ. యెషయా 41:4; 44:6; 48:12). ఇది "నేను ఆల్ఫా మరియు ఒమేగానై ఉన్నాను (చూ. ప్రకటన 1:8; 21:13) మరియు "ప్రారంభము మరియు ముగింపు" (చూ. ప్రకటన 21:6; 22:13) అనే పర్యాయపదాలకు సమానము. ప్రకటన 1:8లో ఇవ్వబడిన పూర్తి నోట్స్ చూడుము.

▣ **"మృతుడై మరల బ్రదికినవాడు"** ఇది బహుశా తల్లి దేవత అయిన సిబేలు ప్రకృతి ఆచారానికి చెంపదెబ్బ కావచ్చు. పురాతన ప్రకృతిఆరాధన మతాల చాలా వాటి ప్రాపంచిక దృష్టి ప్రకృతి ఋతువులను ఆధారము చేసికొని ఉండేవి, శీతాకాలము మరణము, వసంత కాలము మళ్ళీజన్మించడము. ఈ సందర్భము సిద్ధాంతపరంగా 1:18; 5:6 కు సంబంధించి ఉంది, అక్కడ యేసు గొఱ్ఱవలె వధించబడిను కానీ ఇప్పుడు జీవముతో ఉన్నాడు. ఇది యేసు ఒక్కసారిగా (మళ్ళీ చేయబడలేదు) అందరి కొరకు ప్రతిగా మరణించి, పునరుత్థానుడయ్యెను (చూ. హెబ్రీ. 7:27; 9:12,28; 10:10).

**2:9 "నీ శ్రమను దరిద్రతను నేనెరుగుదును"** ఇవి రెండూ చాలా బలమైన గ్రీకు పదాలు. అవి స్ముర్న బాగా సంపన్నమైన పట్టణము కనుక అవి బలమైన పదాలైనాయి. నిజానికి ఆ సంఘము పేదగా ఉండడము చేత అది ఆర్థిక శ్రమలకు గురైనట్లుంది. ఈ ప్రకటన గ్రంథములో అవిశ్వాసులు మరియు దుష్టులు విశ్వాసులను "శ్రమలకు" గురిచేస్తున్న అంశము సిద్ధాంతగపరంగా ప్రాముఖ్యమై ఉంది, అయితే అవిశ్వాసులు "దేవుని కోపాని"కి గురి అవుతారు. ప్రకటన 7:14లోని పూర్తి నోట్స్ చూడుము. విశ్వాసులు దేవుని తీర్పు నుండి ఎప్పుడూ కాపాడబడుతారు (ముద్ర వేయబడిన, ప్రకటన 7:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: హింసలు (SPECIAL TOPIC: TRIBULATION)**

▣ **" (అయినను నీవు ధనవంతుడవే)"** ప్రాంపంచిక హోదాలను బట్టి విశ్వాసులు వారి క్రీస్తులో ఉన్న హోదాలను తీర్పుతీర్చుకొనకూడదు (చూ. మత్తయి 6:33).

**ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి "దూషణ"**
**ఎన్ ఆర్ ఎస్ వి, ఎన్ జె బి "అపవాదము"**
**టి ఇ వి "నీకు విరోధముగా చెడు విషయాలు మాట్లాడుకొనుట"**

దీని అసలు పదము "దేవదూషణ", దీనికి పా.ని. సహజార్థము "తిట్టుటకు" అని ఉంది. సహజముగా ఇది యెహోవా మీద మాటల దాడి అనే సహజార్థముతో ఉపయోగింపబడేది (చూ. లేవీ. 24:13-23). పా.ని.లో రెండు సార్లు "ధన్యత" (*బెరాక్*) అనే పదము దూషణ అనే అర్థముతో ఉపయోగింపబడింది (చూ. 1 రాజులు 21:10,13). ఈ సందర్భములో ఈ యూదా మతవాదులు దేవుని తెలిసికొనుటకు ("దేవుని స్తుతించుట")కు అని అన్నారు కానీ వారు ఆ పని చేయలేదు (చూ. మత్తయి 7:21-23).

▣ **"తాము యూదులమని చెప్పుకొనుచు, యూదులు కాక"** సరిగ్గా ఇలాంటి వచనమే ప్రకటన 3:9లో ఉంది; అక్కడ స్పష్టముగా వారు జాతిపరంగా యూదులుగా ఉండి, దేవుని ప్రజలు అని చెప్పుకొనుచున్నారు, కానీ వారు కాదు (చూ. యోహాను 8:44; రోమా 2:28-29; గలతీ. 3:29; 6:16). అపోస్తులుల కార్యాలు మరియు గలతీయులలో యూదులు దేవుని సువార్త ప్రకటనకు తీవ్రమైన వ్యతిరేకతకు కారణమైయ్యారు అని మనము తెలిసికొన్నాము (చూ. అ.కా. 13:50; 14:2, 5, 19; 17:5).

▣**"సాతాను సమాజమందిరము"** యోహాను లోకాన్ని పరస్పర వైపరీత్యముగా చూశాడు, దేవుడు వర్సెస్ సాతాను. సాతాను (ప్రకటన 12:3 లోని ప్రత్యేక అంశము: సాతాను చూడుము **(SPECIAL TOPIC: SATAN)** ఈ గ్రంథములో తరచుగా ప్రస్తావించబడింది (చూ. 2:9,13; 3:9; 12:9,10; 20:2,7). వాడు విశ్వాసులను దూషించి, వారిని శ్రమల పాలు చేస్తాడు. ఆధ్యాత్మికపరమైన పరిధిలోని ఈ వైపరీత్యము లేక ద్వంద వాదము ఈ గ్రంథసాహిత్యముగా చెప్పబడింది. ఆదాము పిల్లల హృదయాలను, మనస్సులను ఆధీనము చేసికోవడానికి యుద్ధము జరుగుతున్నది.

**2:10 "భయపడకుము"** ఇది వ్యతిరేక అసమాపక క్రియతో ఉన్న ఒక వర్తమాన మధ్య లేక సానుకూల (ఆధారిత) ప్రార్థనార్థకము, సహజముగా ఇది జరుగుతన్న ఒక పనిని ఆపివేయడమే అర్థాన్నిస్తున్నది. ఈ సంఘాలు భయపడుతున్నాయి. శ్రమలు వారి రక్షణకు మరియు దేవుని ఆశీర్వాదలకు గురుతులు (చూ. మత్తయి 5:10-12).

▣ **"అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు"** దుష్టమానవ నాయకుల వెనకాల దుష్టుని మానవాతీత వ్యక్తిగత బలము పొంచి ఉంటుంది (చూ. ఎఫెసీ. 6:10-19).

సాతాను అనే పదము పా.ని. పేరు మరియు వానికి ఇవ్వబడిన వివరణ. మానవునికి ప్రత్యామ్నాయముగా తిరుగుబాటు, స్వార్థము ఇవ్వడమే వానికి దేవుడు ఇచ్చిన కార్యభారమై ఉంది, అప్పుడు వారు శోధనకు గురి అయినప్పుడు వారిపై నిందారోపణ మోపుతాడు (చూ. ఆదికాండము 3; యోబు 1-2; జక్కయ 3). పా.ని.లో దుష్టుని యొక్క క్రమాభివృద్ధి చెప్పబడింది. సాతాను ఒక పరిచారుకుడుగా సృష్టించబడి, ఒక విరోధిగా పెంపొందాడు (చూ. ఎ. బి. డేవిడ్ సన్ చే వ్రాయబడిన *యాన్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ*, పే. 300-306 చూడుము).

ఇది ఖచ్చితంగా యెషయా 14 యొక్క బాగా చెప్పబడిన అలంకారిక భాష నుండి తీసికోబడిన ఒక ఊహాభావము, ఇది నేరుగా బబులోను దుర్మార్గ రాజును మరియు నేరుగా సూచిస్తున్న అహంకార తైరు రాజును సూచిస్తున్న యెహెజ్కేలు 28 సూచిస్తున్నది. అలా ఇది ఆత్మపరమైన అహకారము మరియు సాతాను పతనాన్ని గుర్తిస్తున్నది. యెహెజ్కేలు 28 యొక్క భాష ఏదేను తోట యొక్క వివరణ నుండి తీసికొనబడింది. ఏదేను నుండి తీసికోబడిన దేవదూతల పదాలతో మానవ, చారిత్రాత్మక, అన్యరాజు యొక్క వివరణను ఆమోదించడము కష్టము (చూ. ఆదికాండము 3). ఏదిఏమైనా, 31వ. అధ్యాయములో ఐగుప్తు రాజు పట్ల యెహెజ్కేలు సరిగ్గా ఇలాగే చేశాడు. ఆయన ఏదేను వనములోని పెద్ద వృక్షముగా చెప్పబడ్డాడు.

విశ్వాసులందరు దేవుని, దూతల, సాతాను మొ. వాటి పుట్టకలను గురించిన సమాచారము కొరకు ఎదురుచూస్తున్నారు. సాదృశ్యాలు, ప్రవచన వివరింపులు పిడివాద సిద్ధాంతాలుగా మార్చబడిన విషయములో జాగ్రత్త వహించాలి. ఆధునిక సిద్ధాంతాలు చాలా వరకు సంబంధములేని, సిద్ధాంతపరంగా మరియు సాహిత్యపరంగా ఉన్న ఆధునిక అలంకారిక వాక్యభాగాలతో ముడిబడిన అంశాల నుండి వచ్చాయి (డాంటే మరియు మిల్టన్).

క్రొ.ని.లో వాడు అపవాది అని పిలువబడ్డాడు (చూ. ప్రకటన 12:9,12; 20:2,10), ఇది మిశ్రమ గ్రీకు పదములో "బయటకు పారవేయబడిన", "దూషించేవాడు," లేక "విరోధముగా నేరారోపణ చేయువాడు" అనే అర్థాలను కలిగి ఉంది. ఇది మళ్లీ తన నిందలుమోపే, శోధించే తన కార్యభారాన్ని ప్రతిబింబిస్తున్నది. ప్రకటన గ్రంథములో ఈ పదాలు పర్యాయపదాలుగా ఉన్నాయి (చూ. ప్రకటన 12:9; 20:2). ప్రకటన 12:9లోని ప్రత్యేక అంశము: దుష్టుని స్వకీయము **(SPECIAL TOPIC: PERSONAL EVIL)** చూడుము.

▣ **"పది దినములు"** "పది దినములు" గురించిన ఊహాగానాలు చాలా ఉన్నాయి.

1. కొంతమంది యోహాను కాలములో స్మిర్నా లో జరిగిన పది దినముల హింసను ఉన్నది ఉన్నట్లుగా సూచిస్తున్నదని భావించారు
2. మరికొంత మంది పది సంపూర్ణ సంఖ్య కనుక, ఇది హింస జరిగిన పూర్తి దినములను తెలుపుతున్నదని అన్నారు
3. మరికొంత మంది ఇది హింస ఎన్ని రోజులు జరిగిందో తెలయని కాలాన్ని తెలుపుతున్నదని అన్నారు

శుభవార్త ఏమిటంటే హింసకు హద్దు ఉండినది. దానికి ముగింపు ఉండినది!

ఏది ఏమైనా, అంత్యకాల గ్రంధములో సంఖ్యలు సాదృశ్యాలుగా లేక సాహిత్యపరంగా వాడబడ్డాయో చెప్పడము కష్టము. ఒకవేళ సంఖ్య పా.ని. తరచుగా ఉపయోగింపబడి మరియు నిబంధనల మధ్యాకాలంలో అంత్యకాల సాహిత్యము ఒక ఛిహ్నాల గుర్తుతో ఉండినట్లైతే, అప్పుడు ఇది సాదృశ్యముగా ఉపయోగింపబడింది. తరచూ ఉపయోగింపబడే గుర్తుల సంఖ్యలు 3, 4, 6, 7, 10, 12 మరియు వాటి గుణింపులు (ప్రక. 1:4 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"మరణము వరకు నమ్మకముగా ఉండుము"** ఇది ఒక వర్తమాన మధ్య లేక సకర్మక (ఆధారితి) ప్రార్ధనార్ధకము, ఒకవేళ మరణము పొందవలసి వచ్చిన ఒక విశ్వాసి తన విశ్వాసాన్ని కొనసాగించవలసి ఉంటుందని ఉద్ఘాటిస్తున్నది (చూ. మత్తయి 2:13; 12:11; 10:22; 24:13; లూకా 12:4; గలతీ. 6:9). కొంతమంది విశ్వాసులు చంపబడ్డారు, చంపబడుతున్నారు. ఇదే సర్వాధికారి అయిన దేవుడు మరియు ఈ పతన లోకంలో మనము అనుభవవాన్నికి మధ్య తేడా.

▣ **"నేను నీకు జీవకిరీట మిచ్చెదను"** ఇది జయము పొందినవారి కిరీటము, దీనిని "స్టెఫనోస్" అని పిలుస్తారు (చూ. 1 కొరింథీ. 9:25). ఇది క్రైస్తవ హతసాక్షలుకు ఇవ్వబడే జీతము. మనము ఇసోమియ యొక్క *ఎక్లేసియాస్టికల్ హిస్టరీ*, 4:15 నుండి ఇక్కడ స్ముర్నా యొక్క బిషప్ పాలికార్ప్ తో సహా అనేక హతసాక్షలు ఉన్నారని తెలుసికొన్నాము. క్రొత్త నిబంధనలో ఇతర కిరీటాలు కూడా ఉన్నాయి (జీతాలు) అని చెప్పబడింది (చూ. 2 తిమోతి 4:8; యాకోబు 1:12; 1 పేతురు 5:4; ప్రక. 3:11).

యోహాను ఈ పదాన్ని జీవము, జియో కొరకు, నిత్యజీవము, పునురుత్థాన జీవితముల కొరకు ఉపయోగించాడు (చూ. యోహాను 1:4; 3:15,36; 4:14,36; 5:24,26,29,39,40,47,48,51,53,54,63,68; 8:12; 10:10,28; 11:25; 12:25,50; 14:6; 17:2,3; 20:31; ప్రక. 2:7,10; 3:5; 13:8; 17:8; 20:12,15; 21:6,27; 22:1,2,14,17,19). వాస్తవమైన జీవితము భౌతిక ఉనికి కంటె అధికమై ఉంది!

**ప్రత్యేక అంశము: బహుమానాలు మరియు శిక్షల స్థాయిలు (SPECIAL TOPIC: DEGREES OF REWARDS AND PUNISHMENT)**

**2:11 "జయించువాడు"** ఇది కూడా పలుమార్లు వస్తున్న విశ్వసనీయత (చూ. ప్రకటన 2:7,17,26; 3:5,12,21; 21:7). ఇది ఖచ్చితంగా స్థిరముగా కొనసాగుట మీద ఉన్న ఉద్ఘాటన అయివుంది (ప్రక. 2:2లోని ప్రత్యేక అంశము చూడుము).

▣ **"రెండవ మరణమువలన ఏ హానియుచెందడు"** ఇది యారిస్ట్ పాసివ్ సంబ్జంక్టివ్ తో కలిసి ఉన్న ఒక డబుల్ నెగటివ్ కంస్ట్రక్షన్, మరణపాత్రులైన వారి పట్ల దేవుని అత్యున్నత శ్రద్ధను ఇది తెలియజేస్తున్నది (చూ. ప్రక. 12:11). "రెండవ మరణము" నరకాన్ని (ప్రక. 1:18లోని ప్రత్యేక అంశము చూడుము) లేక దేవుని సన్నిధినుండి నిత్య ఎడబాటును తెలియజేస్తున్నది (చూ. ప్రకటన 20:6,14; 21:8).

▣ **"చెవులుగలవాడు వినును గాక"** ఆత్మసంబంధ జాగురత మరియు వివేకానికి పలుమార్లు చెప్పబడుతున్న ఒక హెచ్చరిక (చూ. ప్రక. 2:7,11,17,29; 3:6,13,22; 13:9).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 2:12-17**

**[12]పెర్గములోఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము వాడియైన రెండంచులుగల ఖడ్గముగలవాడు చెప్పు సంగతులేవనగా**
**[13]సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని నేనెరుగుదును. మరియు సాతాను కాపురమున్న ఆ స్థలములో,**
**నాయందు విశ్వాసియైయుండి నన్నుగూర్చి సాక్షియైన అంతిపయనువాడు మీ మధ్యను చంపబడిన దినములలో నీవు నా**
**నామమును గట్టిగా చేపట్టి నాయందలి విశ్వాసమును విసర్జింపలేదని నేనెరుగుదును. [14]అయినను నేను నీమీద కొన్ని తప్పిదములు**
**మోపవలసియున్నది. అవేవనగా, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులకు**
**ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పిన బిలాము బోధను అనుసరించువారు నీలో ఉన్నారు. [15]అటువలెనే నీకొలాయితుల బోధ**
**ననుసరించు వారును నీలో ఉన్నారు. [16]కావున మారుమనస్సు పొందుము; లేనియెడల నేను నీయొద్దకు త్వరగా వచ్చి నా నోటనుండి**
**వచ్చు ఖడ్గముచేత వీరితో యుద్ధముచేసెదను. [17]సంఘ ములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక.**
**జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింప నిత్తును. మరియు అతనికి తెల్లరాతినిత్తును; ఆ రాతిమీద చెక్కబడిన యొక**
**క్రొత్తపేరుండును; పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు.**

**2:12 "వాడియైన రెండంచులుగల ఖడ్గముగలవాడు"** ప్రక. 1:16లోని మహిమాన్వితుడైన యేసుకు ఇవ్వబడిన సూచనకూడా ఇదే. పా.ని.లో యెహోవాకు ఉన్న పా.ని. సాదృశ్యము కూడా ఇదే (చూ. యెషయా 11:4; 49:2). క్రొ.ని.లో ఇది దేవుని దూసుకువెళ్ళే వాక్యమునకు ఉపయోగింపబడింది (చూ. ప్రక. 2:16; 2:16; 2 థెస్స. 2:8; హెబ్రీ. 4:12).

**2:13 "నీవు కాపురమున్నావని నేనెరుగుదును"** "నివాసము" పా.ని.లో "'స్థిరముగా ఒకదానితో నివాసము చేయుట" అనే అర్థాన్ని కలిగి ఉంది. ఈ విశ్వాసులు బలమైన స్థానిక ప్రభుత్వ మరియు సాతాను పరమైన ఒత్తుడులను ఎదుర్కొన్నారు. యేసుకు వారి సంగతి మరియు వారి ఆపత్కాల పరిస్థితులు తెలుసు. ఆయన వారితోకూడా ఉండాడు.

▣ **"సాతాను సింహాసనమున్న స్థలములో"** ఈ వచనానికి అనేక రకాల విశ్లేషణలు ఉన్నాయి:

1. ఇది బహుశా పెర్గములో స్థాపించబడిన జెయస్ యొక్క పెద్ద సింహాసాన్ని సూచిస్తుండవచ్చు.
2. ఇది బహుశా స్వస్థత దేవుడు ఎస్క్లేపయోస్ ను సూచిస్తుండవచ్చు, ఆయన గర్తు ఒక సర్పము.
3. ఇది చూడడానికి పట్టణమంతా ఒక రాక్షసి సింహాసములా అనిపిస్తున్నది ఎందుకంటే పట్టణపు ఎత్తుకంటె వంద అడుగుల ఎత్తులో అక్రొపొలిస్ అక్కడ నిలబెట్టబడి ఉన్నాడు.
4. ఇది కంసీలియా ఒక సూచనగా ఉండి ఉండచ్చు, ఇది చక్రవర్తి ఆస్థానాన్ని ముందుకు తీసికొనివెళ్ళే ఒక స్థానికి సంస్థగా ఉండేది, పెర్గములో ఇది చాలా బలమైన సంస్థగా ఉండి ఉండేది.

చారిత్రాత్మక సందర్భాన్ని బట్టి తీసికొంటే, #1 లేక #2 గానీ దీనికి సరిగ్గా సరిపోవచ్చు.

▣ **"నీవు నా నామమును గట్టిగా చేపట్టి"** ఇది ఒక వర్తమాన సానుకూల ఇండికేటివ్. ఇది ఒక వ్యక్తియొక్క యొక్క స్వభావలక్షణాలను తెలియజేస్తున్న పేరు యొక్క ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నది. విశ్వాసులు తన పేరుపెట్టి పిలుచుట యందు నమ్మిక కలిగి ఉన్నారు (చూ. యోహాను 1:12; 3:18; రోమా 10:9-13) అలాగే తన నామమును బట్టి ఆరాధించుట యందు నమ్మక కలిగి ఉండినారు (చూ. 4:26; 12:8; 26:25) తన నామమును బట్టి స్థిరముగా కొనసాగుటయందు నమ్మిక కలిగి ఉండాడు (చూ. 17:11-12).

**ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నామము (SPECIAL TOPIC: THE NAME OF THE LORD)**

▣ **"నాయందలి విశ్వాసమును విసర్జింపలేదని"** ఇది ఒక ఆరిస్ట్ మిడిల్ (ఆధారిత) ఇండికేటివ్. ఈ క్రైస్తవత్వ ప్రారంభ యుగాలలో, కొన్ని సమాజాలలలో ఇప్పటకి, భౌతిక మరియు న్యాయస్థాన శిక్షలు వచ్చినప్పుడు ఒకని కలిమి మరియు ప్రాణము కాపాడుకొనుటకు క్రీస్తు మీదున్న విశ్వాసాన్ని విసర్జించే వాస్తవిక శోధనలను ఉన్నాయి. ఈ విధమైన మతభ్రష్టతలతో ఎలా వ్యవహరించాలనే ప్రయసము సంఘానికి ఎప్పటికీ ఉండనే ఉంది.

[**ప్రత్యేక అంశము: విశ్వాసము (పిస్టిస్ [నామవాచకము], పిస్టియో, [క్రియాపదము], పిస్టోస్ [విశేషణము]) (SPECIAL TOPIC: FAITH (*PISTIS* [NOUN] *PISTEUO* [VERB], *PISTOS* [ADJECTIVE])**]

▣ **"సాక్షియైన అంతిపయనువాడు"** ఈ వ్యక్తిని గురించి మనకు అసలేమి తెలియదు. ఆయనకు ఇవ్వబడిన ఈ పేరు ప్రకటన 5:1లో క్రీస్తుకు ఉపయోగింపబడిన పేరు లాంటిదే. "సాక్షము" అనే దానికి "హతసాక్షి" అనే అర్థము ఉంది (చూ. 11:3; 17:6). అంతిపయనువాడు కాచిన పెద్ద ఇత్తడిలో వేయించబడ్డాడు అని తర్టూలియన్ చెప్పాడు, అయినా ఇది కేవలము ఆ తరువాత వచ్చిన పరంపరలే.

**2:14 "అయినను నేను నీమీద కొన్ని తప్పిదములు మోపవలసియున్నది"** ఏడు సంఘాలలో ఆరింటి మీద యేసు నేరము మోపాడు. కొన్ని సందర్భాలలో నీతిగా నివసించడము ఇతరులలోని పాపాలకు పరిహారము కాదు!

▣ **"బిలాము బోధ ననుసరించు వారును నీలో ఉన్నారు"** బిలాము దేవుని ప్రవక్త (చూ. సంఖ్యా. 24:2), ఆయన ఇశ్రాయేలు ప్రజలు నెమ్మదిపరచబడునట్లు ప్రేరేపింపించుటకు సహాయము చేసినవాడు (చూ. సంఖ్యా. 22-25 మరియు 31:16). ఆయన పా.ని. మరియు క్రొ.ని. రెంటిలోను దండను గురైయ్యాడు (చూ. సంఖ్యా. 31:16; 2 పేతురు 2:15; యూదా 11).

బిలాము అనే పేరుకు హెబ్రీలో "ప్రజల విజేత" అనే అర్థముండే అవకాశముంది, గ్రీకులు నీకొలాయుతుకు గ్రీకులో ఇదే అర్థముంది (యోహాను 3లోని నీకొదేముకు ఇదే అర్థముంది). ఈ రెండు వర్గాలను వారి అనీతి క్రియలకు వలె ఇది సూచిస్తున్నది (చూ. యెజెబేలు, 2:20).

▣ **"ఇశ్రాయేలీయులకు ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పిన"** భూదేవత అయిన బయలు దేవత యొక్క ఆరాధనలో ఇశ్రాయేలీయులు పాల్గొనునట్టు చేయమని మోయాబు రాజైన బలాకుకు బలాము సలహా ఇచ్చాడు (చూ. సంఖ్యా. 25:1-3). మొదటి యుగ అన్యులకు లింగిక ఆరాధన ఆచారాల సాంస్కృతి శోధనలు కొనసాగుతూనే ఉండేవి.

[**ప్రత్యేక అంశము: ఇశ్రాయలీయులు (నామము) (SPECIAL TOPIC: ISRAEL (THE NAME)**]

▣ **"విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయునట్లును"** ఈ రెండు క్రియలు అన్యదేవతాధనలో భాగాలు (చూ. సంఖ్యా. 25:1-3 మరియు 31:16). ఇక్కడ కేవలము విగ్రహాల ఆరాధనలో భాగముగా అర్పించే ఆహారము మాత్రమే కాకుండా (చూ. 1 కొరింథీ. 8:1-13), తరచూ లైంగిక అవినీతి కూడా సర్వసాధారణమై మరియు కోరతగిన సంస్కరణగా ఈ అన్యసమూహాల కలయికలో ఉండేది. మానవ లైంగికత్వము ఆరోగ్యము మరియు పశుమందల, పంటల, సమాజాభివృద్ధిలకు ఒక బరోసాగా ఎంచబడేది.

**2:15 "అటువలెనే నీకొలాయితుల బోధ ననుసరించు వారును నీలో ఉన్నారు"** బలాము, నికొలాయితు (చూ. 2:6), మరియు యేబేలు బోధలు ఒకలాగే ఉండడాన్ని బట్టి ముగ్గురు కూడా అన్య, విగ్రహారధన ఆరాధన ఆచారాలను సూచించారు. విశ్వాసులు తిరిగి వెనుకకు వెళ్ళకూడదు లేక అన్య సంస్కృతులకు రాజీ కాకూడదు.

**2:16 "కావున మారుమనస్సు పొందుము"** ప్రకటన 2:5లోని నోట్ చూడుము.

▣ **"లేనియెడల నేను నీయొద్దకు త్వరగా వచ్చి నా నోటనుండి వచ్చు ఖడ్గముచేత వీరితో యుద్ధముచేసెదను"** ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్ధనార్ధకము. ఇది పశ్చాత్తాపమును గురించి ఒక కొనసాగుతున్న అంశము (చూ. ప్రక. 2:5,16,22; 3:3,19). ఈ రాకడ బహుశా సంఘాలకు విరోధముగా ఇవబోవు ఐహిక తీర్పుకు సంబంధించి లేక లోకానికి క్రీస్తు ఇవ్వబోవు తీర్పుకు సంబంధించిన రెండవరాకడను గురించినది కావచ్చు. కొంతమంది చేసే పాపముల కారణాన్ని బట్టి మొత్తానికి ఇది సంఘాలు మారుమనస్సు పొందుట అనేది ఒక ప్రాముఖ్యమైన అంశముగా ఇది తెలియజేస్తున్నది (చూ. ప్రక. 3:20; 2 దిన. 7:14); ఒకవేళ ఆ కొద్ది మంది పాపము చేయకపోతే, అప్పుడు సామూహిక క్రమశిక్షణ ప్రభావము ఉండేది! ప్రత్యేక అంశము: ప్రక. 1:2లోని త్వరలో తిరిగిరానున్న చూడుము.

**2:17 "మన్నాను భుజింప నిత్తును"** అరణ్యసంచార కాలములో తన పిల్లలైన ఇశ్రాయేలీయులకు మన్నా దేవుడు అనుగ్రహించిన ఒక అద్భుతమైన ఆహారము (చూ. నిర్గ. 16:14-15,31; కీర్త. 78:17-33, ప్రత్యేకించి ప్రక. 2:24). ఈ ఈ నిగూఢమైన వచన వ్యాఖ్యానించడానికి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. ఇది బహుశా యిర్మియా చేత నేబో పర్వతములో దాచి ఉంచిన నిబంధన మందసాన్ని బయటికి తీసికొనిరావడాన్ని సూచిస్తున్నది (చూ. II మెకాబీస్ 2:4-8) ఎందుకంటే ఇందులో మన్నాతో నింపబడిన గిన్నె ఉంది (చూ. నిర్గ. 16:32-34; హెబ్రీ. 9:4).
2. ఇది బహుశా అధునిక నీతి ఆహారాన్ని సూచించవచ్చు (చూ. II బెరక్ 29:8).

దీని సరైన సూచన ఏమిటో చెప్పడము కష్టము అయితే ఇది క్రీస్తుచేత ప్రారంభము కాబోయే క్రొత్త ఆత్మ యుగానికి ఒక జాడ అన్నది స్పష్టము. మరికొంతమంది యోహాను 6:31-35 కారణాన్ని బట్టి క్రీస్తే స్వయంగా మన్నాకు సూచనై ఉన్నాడని కూడా ఉద్ఘాటిస్తున్నారు. ఈ గ్రంథములోని కొన్ని ప్రత్యేక వివరాలు విశ్లేషించుటలో ఉన్న ఇబ్బందులకు ఇది ఒక ఉదాహరణ. అప్పటికాల శ్రోతలు అర్థముచేసికొనగలిగారు, అయితే దీనికి సంబంధింన సరైన సూచన మనకు లభ్యముకాలేదు.

▣ **"మరియు అతనికి తెల్లరాతినిత్తును"** పురాతన తూర్పుసమీప ప్రాంతాలలో తెస్సెర అని పిలువబడిన ఈ రాయికి చాలా ఉపయోగాలుండేవి.

1. ప్రత్యేక విందుసమావేశాలలో ఇది ఒక ప్రవేశ టిక్కట్టుగా ఉపయోగింపబడేది
2. కోర్టుద్వారా నిర్దోషి అని చెప్పడానికి దీనిని ఒక ఓటు వలె ఉపయోగించేవారు
3. క్రీడాకారుని విజయము కొరకు దీనిని ఒక గుర్తుగా ఉపయోగించేవారు
4. ఒక బానిస సర్వస్వతంత్రుడైనాడని చూపడానికి దీనిని ఒక గుర్తుగా ఉపయోగించేవారు.

ఈ సందర్భానికి #1 బాగా సరిపోతుంది, ఇది మెస్సయా సంబంధింత విందును సూచిస్తున్నది (యూదుల అంత్యకాల సాహిత్యములో ఇది సహజ సూత్రము).

**"ఆ రాతిమీద చెక్కబడిన యొక క్రొత్తపేరుండును; పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు"** ఈ క్రొత్త పేరు క్రొత్త యుగానికి లేక మెస్సయకు ఇవ్వబడిన బిరుదుకు ఒక చిహ్నముగా ఉండచ్చు (చూ. యెషయా 56:5; 62:2; 65:15; ప్రక. 1:1లోని **ప్రత్యేక అంశము:**

మెస్సయ చూడుము [(SPECIAL TOPIC: MESSIAH)](#). ప్రకటన గ్రంథములో ఈ కొత్తపేరు చాలాసార్లు ఉపయోగింపబడింది (చూ. ప్రక. 3:12; 14:1; 19:12,13,16; 22:4).

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 2:18-29**

**18తుయతైరలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము అగ్ని జ్వాలవంటి కన్నులును అపరంజినిపోలిన పాద ములునుగల
దేవుని కుమారుడు చెప్పు సంగతులేవనగా 19నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును
నేనెరుగుదును; నీ మొదటి క్రియల కన్న నీ కడపటి క్రియలు మరియెక్కువైనవని యెరుగు దును. 20అయినను నీమీద తప్పు ఒకటి
నేను మోపవలసి యున్నది; ఏమనగా, తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీ వుండనిచ్చుచున్నావు. జారత్వము
చేయుటకును, విగ్రహములక 21మారుమనస్సు పొందుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని అది తన జారత్వము విడిచిపెట్టి
మారుమనస్సు పొందనొల్లదు. 22ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితోకూడ వ్యభిచరించు వారు దాని క్రియలవిషయమై
మారుమనస్సు పొందితేనే గాని వారిని బహు శ్రమలపాలు చేతును, 23దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందువలన
అంతరింద్రియములను హృదయములను పరీక్షించువాడను నేనే అని సంఘము లన్నియు తెలిసికొనును. మరియు మీలో ప్రతివానికి
వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను. 24అయితే తుయతైరలో కడమవారైన మీతో, అనగా ఈ బోధను అంగీకరింపక
సాతానుయొక్క గూఢమైన సంగ తులను ఎరుగమని చెప్పుకొనువారందరితో నేను చెప్పుచున్నదేమనగా మీపైని మరి ఏ భారమును
పెట్టను. 25నేను వచ్చువరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టు కొనుడి. 26నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు
జయించుచు, అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను. 27అతడు ఇనుపదండముతో
వారిని ఏలును; వారు కుమ్మరవాని పాత్రలవలె పగులగొట్టబడుదురు; 28మరియు అతనికి వేకువ చుక్కను ఇచ్చెదను.
29సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినునుగాక.**

**2:18 "దేవుని కుమారుడు"** యేసును "కుమారుడు" వలె సూచించడము సర్వసాధారణము. ఈ సాదృశ్యాన్ని సహజముగా ఉపయోగించుకొనే బిరుదు "మనుష్యకుమారుడు", యేసే స్వయాన తనకు తాను ఎంచుకొన్న పేరు ఇది. మరొక పదము "దేవుని కుమారుడు", యోహాను రచనలలో మామూలుగా ఇవ్వబడిన హోదానామము ఇది (చూ. యోహాను 1:34,49; 5:25; 9:35; 10:36; 11:4,27; 19:7; 20:31; 1 యోహాను 3:8; 4:15,10,12,13,20). "కుమారుడు" అనే పదము యొక్క మూడవ ఉపయోగము హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో కనుగొనగలము (చూ. హెబ్రీ. 1:2; 3:6; 5:8; 7:28). ఇక్కడ యేసు పరిచారకుడు అనే దానిని వ్యతిరేకించాడు (అది., మోషే, ప్రవక్తలు). ఆయన తండ్రితో ఉన్న పూర్తి కుటుంబ సభ్యుడు.

ఇది 1వ. అధ్యాయములోని వివరణాత్మక పదము మాత్రమే కాదు. "కన్యకు పుట్టిన" అనే పదములాంటి పదాలు ప్రత్యేకించి క్రొ.ని. గ్రంథకర్తల ద్వారా ఉపయోగింపబడ్డాయి ఎందుకంటే అన్య శ్రోతలు పై పదాలను అపార్థము చేసికొనే అవకాశము కలదు. సహజముగా ఆ పదాలు అన్యదేవతాగళముకు సంబంధింపచేసికొనే అవకాశము కూడా ఉన్నది. హోమెరిక్ దేవుళ్ళు మరియు దేవతలు తరచూ మానవులతో సంయోగించి ప్రత్యేక సంతానాలను కలిగించేవారు.

**[ప్రత్యేక అంశము: దేవుని కుమారుడు (SPECIAL TOPIC: SON OF GOD)](#)**

▣ **"అగ్ని జ్వాలవంటి కన్నులును అపరంజినిపోలిన పాద ములునుగల"** ఇది ప్రకటన 1:14,15 నుండి తీసికొనబడిన యేసు యొక్క మరొక నామము. యేసు పరలోకము నుండి వచ్చినవాడు అని తెలియజేయుటకు దానియేలు 10:6 నుండి ఇది సూచించబడింది. ఈ పదము తుయతైర అనే పట్టణానికి కూడా సంబంధింపబడే అవకాశము కూడా ఉంది, ఎందుకంటే ఈ పట్టణము దాన్ని ఇత్తడి సామగ్రికి ప్రసిద్ధి.

**2:19** ఈ వచనము తుయతైరలోని విశ్వాసుల పరిచర్యకు యేసు యొక్క గుర్తింపు. వారు దేవునిరాజ్య పరిచర్య కార్యములో చురుకుగా ఉండి, పోను పోను మరింత చురుకుగా ఈ పరిచర్యను చేస్తుండిరి. ఈ ఉద్ఘాటన ప్రకటన 2:20లో చెప్పబడిన నాస్థికత్వానికి మినహాయింపు కాదు.

**2:20 "అయినను నీమీద తప్పు ఒకటి నేను మోపవలసి యున్నది; ఏమనగా, తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీ వుండనిచ్చుచున్నావు"** ఇది 1 రాజులు 16:31-33; 2 రాజులు 9:21-22లోని యెజెబెలుకు ఒక సూచనగా ఉంది. అలగ్జాండ్రినస్ (ఎమ్ ఎస్ ఎస్ ఎ) యెజెబెలు అనే పేరుకు ముందు "నీ యొక్క" అనే పదాన్ని చేర్చింది, అంటే ఆమె ఈ సంఘ కాపరి లేక సంఘ నాయకుని భార్యగా ఉండే అవకాశము గలదని ఇది తెలియజేస్తున్నది. అయితే ఇది కేవలము ఊహాభావము మాత్రమే. ఆమె బోధలు (చూ. ప్రకటన 2:20సి) ప్రక. 2:14బి లోని బలామీయులు మరియు ప్రక. 2:15లోని నికోలాయితుల బోధల లాంటివే.

యెజెబేలు స్త్రీ ప్రవక్తి అయిన కారణాన్ని బట్టి ఆమె తృణీకరించబడలేదు. బైబిలులో అనేక మంది స్త్రీ నాయకులు ఉండిరి అనుటకు అనేక ఉదాహరణలు కలవు.

1. మిర్యాము, నిర్గ. 15:20
2. దెబోర, న్యాయా. 4:4
3. హుల్దా, 2 రాజులు 22:14
4. అన్నా, లూకా 2:36
5. పిలిప్పు యొక్క కుమార్తెలు, అ.కా. 21:9
6. ఫీబే, రోమా. 16:1

**ప్రత్యేక అంశము: బైబిలులోని స్త్రీలు (SPECIAL TOPIC: WOMEN IN THE BIBLE)**

**2:21** దేవుని కృప మరియు ఓర్పు, అలాగే ఆయన నీతిన్యాయాలు ప్రక. 2:21-23లో ఋజువుకాబడ్డాయి (చూ. రోమా. 2:5).

**2:22 "నేను దానిని మంచము పట్టించి"** ఇది ఆమె వ్యభిచార పడకకు సంబంధించిన ఒక ఎత్తిపొడుపు (అనీతి కార్యాలను గురించిన గుణపాఠాలు).

▣ **"బహుశ్రమలు"** ప్రకటన 2:9లోని **ప్రత్యేక అంశము: శ్రమలు (SPECIAL TOPIC: TRIBULATION)** చూడుము అలాగే ప్రక. 7:14 పెద్ద అంత్యకాలము చూడుము.

▣ **"వారు దాని క్రియలవిషయమై మారుమనస్సు పొందితేనే గాని"** ఇది ఖచ్చితంగా జరగబోయే భౌష్యత్తు క్రియను కొంత అనిశ్చిత్తితో ఉన్న మూడో తరగతికి సంబంధించిన షరతుగా ఉంది.

**2:23 "దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను"** ఇది అక్షరాక్షరముగా తీసికొనే సొంత పిల్లలను సూచించుటలేదు కానీ తనను అనుసరించేవారిని సూచిస్తున్నది (చూ. ప్రక. 2:22; 2 యోహాను 1:1).

▣ **"సంఘము లన్నియు తెలిసికొనును"** ఇది అన్ని సంఘాలు, అప్పుడు మరియు ఇప్పుడు కూడా చదివి, తగిన విధంగా అన్వయించుకోవాలని తెలియజేస్తున్నది. "సంఘము" కొరకు ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"అంతరింద్రియములను హృదయములను పరీక్షించువాడను నేనే"** మానవులందరి ఆలోచనలు మరియు తలంపులను దేవుడు ఎరిగి ఉన్నాడని బైబిలు నొక్కిచెప్పుతున్నది (చూ. కీర్త. 7:9, 26:2; 39:1; సామె. 24:12; యిర్మీయా 11:20; 17:10; లూకా 16:15; అ.కా. 1:24; హెబ్రీ. 4:12-13; 8:27).

**ప్రత్యేక అంశము: హృదయము (SPECIAL TOPIC: HEART)**

▣ **"మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను"** ఈ ఆత్మసంబంధమైన సత్యము గలతీ. 6:7లో స్పష్టముగా తెలియజేయబడింది. మనము ఏమి చల్లుతామో, అదే కోస్తాము. ఈ సిద్ధాంతము మానవ ప్రయత్నము వలన సంపాదించే రక్షణను తెలియజేయుట లేదు (చూ. ఎఫెసీ. 2:8-9) కానీ, ఎవరైతే క్రీస్తు ద్వారా దేవుని కలసికొని, దైవికమైన, ప్రేమకలిగి, సేవాజీవితాలను కలిగి ఉంటారో వారిని తెలియజేస్తున్నది (చూ. 3:12; మత్తయి 25:1-46; ఎఫెసీ. 2:10).

ఇది ఒక ఆధ్యాత్మిక సిద్ధాంతము. దేవుడు నీతిన్యాయాలు గలవాడు గనుక తనచే సృష్టింపబడిన వారు కూడా అలాగే ఉండాలి. మానవులు తామంతట తామే దేవుని స్థాయిల నుండి దూరమైపోయారు. మనమేమి చల్లుతామో అదే కోస్తాము. ఇది విశ్వాసులు (అయితే రక్షణకు ఇది సంబంధించదు) మరియు అవిశ్వాసులందిరి యెడల వాస్తవము (చూ. యోబు 34:11; కీర్త. 28:4; 62:12; సామె. 24:12; ప్రసంగి 12:14; యిర్మీయా 17:10; 32:19; మత్తయి 16:27; 25:31-46; రోమా 2:6; 14:12; 1 కొరింథీ. 3:8; 2 కొరింథీ. 5:10; గలతీ. 6:7-10; 1 తిమోతి 4:14; 1 పేతురు 1:17; ప్రక. 2:23; 20:12; 22:12).

**2:24 "సాతానుయొక్క గూఢమైన సంగ తులు'** ఈ వచనానికి సంబంధించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి. ఇది ఈ కింది వాటిని సూచించవచ్చు

1. యెజెబేలు మరియు ఆమె అనుచరులను సూచించే వచనము
2. జ్ఞానమే ప్రధానమని నమ్మే అబద్ధ నోస్టిక్ బోధకులు
3. రోమా సాంమ్రాజ్యములోని రహస్య మతాల ప్రారంభ ఆచారసంస్కరణలు
4. ఒక వ్యతిరేక విధములో, "దేవుని అతిరహస్య విషయాలు" (చూ. రోమా 11:33; 1 కొరింథీ. 2:10; ఎఫెసీ. 3:18)

▣ **"మీపైని మరి ఏ భారమును పెట్టను"** ఇది తుయతైర పట్టణములోని నిజమైన విశ్వాసులను గురించి చెప్పినమాట. వారికి చురకైన, పౌరుషముగల విశ్వాసము ఉండినది (చూ. ప్రకటన 2:19).

**2:25 "నేను వచ్చువరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టు కొనుడి"** క్రీస్తు అనుచరించేవారు శ్రమలు, నాస్తికత్వము మరియు అలసత్వముల మధ్య స్థిరముగా నిలబడగలగాలి (చూ. ప్రకటన 2:20). ఇది ఆజ్ఞ అయి ఉంది (యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము). యేసు తన మార్గములో ఉన్నాడు; త్వరగా వస్తాడు (చూ. ప్రక. 2:16; 22:7,20). ప్రతి తరములోని క్రైస్తవులకు ఇది ఒక ప్రోత్సాహకము మరియు నిరీక్షణగాను ఉంది.

**2:26-27** ఇది కీర్తన 2:8-9 కు ఒక నీలినీడవలె ఉంది, బహుశా యెషయా 30:14 మరియు యిర్మీయా 19:11లను కూడా దీనితో జతచేసికొనవచ్చు. యేసు మెస్సీయాకు సంబంధించిన రాజై ఉన్నాడు. లోక వ్యాప్తముగా బలము మరియు సమాప్తతలతో ఆయన రాజ్యము వస్తూ ఉన్నది. తన అనుచరులు తనను చూచుట ఎంతో ధన్యకరము!

**2:26 "జనముల మీద"** పా.ని. నుండి ఉపయోగింపబడిన ఈ పదము యెహోవా యొక్క నిబంధనకు సంబంధించని వారిని సూచిస్తున్నది (7:9 మినహా). దైవహీనత మరియు దుష్టజనులను ఉద్దేశించి చెప్పడానికి ఇది ఒక విధానము (చూ. ప్రకటన 2:26; 5:9; 10:11; 11:2,9; 10:11; 11:2,9,18; 12:5; 13:7; 14:6,8; 16:19; 17:15; 18:3,23; 19:15; 20:8).

**2:27 "నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు"** యేసుకు ఇప్పటికే అధికారము ఇవ్వబడి ఉంది (చూ. కీర్తన 2; మత్తయి 28:18; ఫిలిప్పీ. 2:9-11). యేసు రాజ్యము వచ్చి ఉన్నది, అయితే ఇంకా పరిసమాప్తి కాలేదు.

27వచనములోని పా.ని. వాక్యము కీర్త. 2:8 నుండి తీసికొనబడినది, ఇది ప్రధానంగా మెస్సయను సూచించినది (చూ. ప్రక. 12:5; 19:15), అయితే ఇక్కడ ఇది యేసు క్రీస్తు యందు నమ్మిక ఉంచిన విశ్వాసుల కొరకు ఉపయోగింపబడింది. వారు ఆయనతోపాటు పరిపాలిస్తారు. ప్రకటన 5:10లోని ప్రత్యేక అంశము చూడుము.

**2:28 "మరియు అతనికి వేకువ చుక్కను ఇచ్చెదను"** ఈ వచనమె అనేక విశ్లేషణలుకు దారితీసింది:

1. ఇది క్రీస్తుకు ఒక అలంకారిక భాషను సూచిస్తున్నది (చూ. ప్రకటన 22:16)
2. ఇది క్రీస్తుతో సన్నిహిత జ్ఞానము మరియు సహవాసాన్ని సూచిస్తున్నది (చూ. 2 పేతురు 1:19)
3. ఇది పునరుత్థానాన్ని సూచిస్తున్నది (చూ. దాని. 12:3)
4. ఇది సంఖ్యా. 24:17లో ప్రస్తావించబడిన మెస్సయ సైన్యమును సూచిస్తున్నది
5. ఇది దేవుని ప్రజల ఆనందాన్ని సూచిస్తున్నది (చూ. యోబు 38:7)
6. ఇది యెషయా 14:12లో సాతాను కొరకు ఉపయోగించిన వచనాన్ని సూచిస్తున్నది, అయితే ఇప్పుడు ఇది క్రీస్తును సూచిస్తున్నది

**2:29** ప్రక. 2:7లోని నోట్ చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 3:1-6**

**1సార్దీస్‌లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గలవాడు చెప్పు సంగతులేవనగానీ క్రియలను నేనెరుగుదును. ఏమనగా, జీవించుచున్నావన్న పేరుమాత్రమున్నది గాని నీవు మృతుడవే 2నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము. 3నీవేలాగు ఉపదేశము పొందితివో యేలాగు వింటివో జ్ఞాపకము చేసికొని దానిని గైకొనుచు మారుమనస్సు పొందుము. నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు. 4అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు సార్దీస్‌లో నీయొద్దఉన్నారు. వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతోకూడ సంచరించెదరు. 5జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములోనుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక, నాతండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును. 6సంఘములతో ఆత్మ చెప్పు చున్న మాట చెవిగలవాడు వినునుగాక.**

**3:1 "సంఘము"** ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గలవాడు"** ఈ వచనము మహిమాన్వితుడైన క్రీస్తును చెప్పడానికి ఇది మరొక సూచన (చూ. ప్రకటన 1:4,16,20). ఏడు నక్షత్రాలు ప్రక. 1:20లోని సంఘాలు మరియు వాటి నాయకులను సూచిస్తున్నాయి; ఏడు ఆత్మలు బహుశా సంబంధిత సాదృశ్యాలు కావచ్చు ఎందుకంటే ప్రక. 4:5లో అవి ఏడు దీపపు స్థంభాలుకు సంబంధించి చెప్పబడ్డాయి, అవి ప్రక. 1:20లో సంఘాలను సూచిస్తున్నట్లుగా ప్రస్తావించబడ్డాయి. ఈ దేవుని ఏడు ఆత్మలు ప్రక. 5:6లో గొఱ్ఱెపిల్ల వివరణలో భాగముగా కూడా ప్రస్తావించబడింది. ప్రత్యేక అంశము: ప్రక. 1:4లోని ఏడు ఆత్మలు చూడుము.

▣ **"నీ క్రియలను నేనెరుగుదును"** యేసు తన సంఘాల బలహీనతలు మరియు బలాలను ఎరిగి ఉన్నాడు (చూ. ప్రకటన 2:2,19; 3:1,8,15).

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"జీవించుచున్నావన్న పేరు మాత్రము నీకున్నది"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"జీవించుచున్న పేరు మాత్రము నీకు ఉన్నది"** |
| **టి ఇ వి** | **"నీవు జీవించి ఉన్నావని నీకున్న యోగ్యత ఏమిటి"** |
| **ఎస్ జె బి** | **"నీవు జీవించుచున్నావని ఎలా యోగ్యత కలిగి ఉన్నావు"** |

ఇది ఒక విధ్వంశకరమైన బయలుపాటు. దేవునితో సరిగ్గా ఉన్నామని, ఆధ్యాత్మికంగా ఆయనను ఆనందపరుస్తున్నామని వారు తలంచారు (చూ. యెషయా 29:13; రోమా 2:19-20; కొలస్సీ. 2:16-23; 2 తిమోతి 3:5), అయితే వారనుకొన్నట్లు వారు లేరు!

**3:2**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ ఆర్ ఎస్ వి,** | |
| **టి ఇ వి, ఎస్ జె బి** | **"లెమ్ము"** |
| **ఎస్ కె జె వి** | **"గమనింపుము"** |

ఇది ఒక వర్తమాన మధ్య (ఆధారిత) ప్రార్థనార్థకము (ఒక వర్తమాన సానుకూల అసమాపక క్రియతో కలసి)గా ఉంది, దీని అసలు అర్థము "మీరు నిరంతరము జాగ్రత్తగా ఉండుడి". ఇది 2 మరియు 3 వచనాలలోని కనిపిస్తున్న ఐదు వర్తమాన ప్రార్థకాలలో మొదటిది. తన సంఘాలకు యేసు జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాడు!

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"మిగిలిన వాటిని బలపరచుము"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"ఏవైతే మిగిలి ఉన్నాయో వాటిని బలపరచుము"** |
| **టి ఇ వి** | **"నీ దగ్గర ఇంకా ఏమి మిగిలి ఉన్నాయో వాటిని బలపరచుకో"** |
| **ఎస్ జె బి** | **"నీ దగ్గర ఇంకా కొంత మిగిలి ఉన్న బలాని రూఢి చేసికో"** |

ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము. మిగిలిన మరణిస్తున్న విశ్వాసాన్ని కాపాడుకోవాడానికి వారు ఇప్పుడే పని ప్రారంభించి, ఆ పనిని కొనసాగించాలి.

▣ **"నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు"** మొదటి క్రియాపదము ఒక పరిపూర్ణ యాక్టివ్ స్వార్థకమై ఉంది. వారు దైవభక్తిగలవారి వలె కనబడుతున్నారు గానీ (చూ. యెషయా 29:13), నిజానికి వారు మత్తయి 7:21-23 మరియు కొలస్సీ. 2:16-23లో చెప్పబడిన సాంప్రదాయక మత ప్రజల వలె ఉన్నారు.

"సంపూర్ణము" అనే పదము ఒక వర్తమాన సానుకూల అసమాపక క్రియగా ఉండి, "పరిపక్వత, సంపూర్ణ, ఇవ్వబడిన పనికి పూర్ణ సిద్ధపాటు" అనే అర్థాలను ఇస్తున్నది. విశ్వాసము దేనికొరకైతే ప్రారంభించబడిందో దానిని పూర్తిచేయడానికి దేవునిని వారు అనుమతింపనియ్యలేదు (చూ. ఫిలిప్పీ. 1:6)

**3:3 "నీవేలాగు ఉపదేశము పొందితివో యేలాగు వింటివో జ్ఞాపకము చేసికొని"** ఇది ఒక పరిపూర్ణ యాక్టివ్ స్వార్థకము ద్వారా అనుసరించబడుతున్న ఒక వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకమై ఉంది. ఇది వారు విన్న మరియు పొందబోవు సువార్తకు సంబంధించి ఉంది. క్రైస్తవత్వము కేవలము ఒక నిర్ణయము మాత్రమే కాదు కానీ ఇది ఒక జీవనశైలికి సంబంధించి ఉంది. ఇందులో సువార్తను విశ్వసించడము మరియు వ్యక్తిని అంగీకరించడము పాలిభాగమై ఉంది. పశ్చాత్తాపము (యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము, ప్రక. 3:3బి) మరియు విధేయత (వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకము, ప్రక. 3:3బి) గల జీవితము లోనికి మార్చబడుతూ ఉండడము, మార్పునొందడము దీని వలన కలిగే ఫలితాలు.

▣ **"దానిని గైకొనుచు"** ఇది నిరంతరము కొనసాగుతున్న ఆజ్ఞ అయిన ఒక వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకమై ఉంది.

▣ **"మారుమనస్సు"** ఇది ఒక సంపూర్ణ మారుమనస్సును తెలియజేస్తున్న ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకమై ఉంది. ప్రక. 2:5లోని నోట్ చూడుము.

▣ **"నీవు జాగరూకుడవై యుండనియెడల"** ఇది 2:22 లాగా ఒక మూడవ తరగతి షరతుగల వాక్యము. యేసు యొక్క ఆజ్ఞలకు వారి సమాధానము సమర్థవంతమై, తటస్తించే క్రియగా ఉంది కానీ రూఢియై లేదు.

▣ **"నేను దొంగవలె వచ్చెదను"** ఇది తరచుగా రెండవ రాకడ కొరకు ఉపయోగింపబడింది (చూ. మత్తయి 24:43-44; లూకా 12:39-40; 1 థెస్స. 5:2,4; 2 పేతురు 3:10; ప్రక. 16:15). ఏదిఏమైనా ఈ సందర్భములో ఇది ఈ సంఘానికి ఇవ్వబడిన ఐహిక తీర్పును సూచిస్తున్నది.

**3:4 "తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు సార్దీస్‌లో నీయొద్దఉన్నారు"** క్రైస్తవ జీవితానికి వస్త్రములు ధరించికొనుట, తీసివేసికొనుట అనేది ఒక సాదృశ్యముగా చెప్పబడింది (చూ. ఎఫెసీ. 4:22,24,25,31; కొలస్సీ. 3:8,10,12,14; హెబ్రీ. 12:1; యాకోబు 1:21; 1 పేతురు 2:1). కొంతమంది విశ్వాసులు అన్యుల సాంస్కృతిక ఆచారాలతో రాజీ పడలేదు.

▣ **"వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతోకూడ సంచరించెదరు"** ప్రకటన 3:4,5,18; 6:11; 7:9,13-14 వచనాలలో తెల్లటి వస్త్రాలు స్వచ్ఛత లేక విజయానికి చిహ్నాలుగా చెప్పబడ్డాయి. "నడచుట" అనే పదము తరచూ క్రైస్తవ జీవితానికి ఒక సాదృశ్యముగా ఉపయోగింపబడింది (చూ. ప్రక. 3:5; 21:24; 1 యోహాను 1:6,7; 2:6,11; 3 యోహాను 3-4).

**3:5 "జయించువాడు"** ఎవరైతే జయిస్తాడో వానికి నాలుగు విషయాలు చెప్పబడ్డాయి.

1. వారు మెస్సయతో నడుస్తారు, ప్రక. 3:4
2. వారికి తెల్లటి వస్త్రాలు ధరింపబడుతాయి
3. వారి పేర్లు జీవగ్రంథము నుండి ఎన్నటికి తొలిగింపబడవు
4. మెస్సయ వారిని తన తండ్రి మరియు దూతల సన్నిధిలో తన సొంతవారిగా గుర్తిస్తాడు

ప్రక. 2:2లో నిలకడగా కొనసాగుట అనే అంశము మీద ఉన్న ప్రత్యేక అంశము చూడుము.

▣ **"జీవ గ్రంథములోనుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక"** ఇది ఒక బలమైన ద్వంద వ్యతిరేక పదము. పౌరులు మరణించినప్పుడు వారి పేర్లు వారి పట్టణ లెక్కల నుండి చెరిపివేయబడుతాయి అయితే దేవుడు తన విశ్వాసుల పేర్లను ఎన్నడూ తొలిగించడు.

"జీవ గ్రంధము" అనే ఈ అలంకారిక సంబంధిత పదము ప్రక. 20:12-15లో కూడా కనుగొనగలము, ఇక్కడ రెండు గ్రంధాలు ప్రస్తావించబడ్డాయి:

1. జీవగ్రంధములో దేవుని ప్రజల యొక్క పేర్లు వ్రాయబడి ఉంటాయి (చూ. నిర్గ. 32:32-33; కీర్త. 69:28; యెషయా 4:3; దాని. 12:1; లూకా 10:20; ఫిలిప్పీ. 4:3; హెబ్రీ. 12:23; ప్రకటన 13:8; 17:8; 20:12,15; 21:27)
2. క్రియలు లేక జ్ఞాపక గ్రంధములో దుష్టులు మరియు నీతిమంతుల ఇద్దరి కార్యాలు నమోదుచేయబడి ఉంటాయి (చూ. కీర్త. 56:8, 139:16; యెషయా 65:6; మలాకీ 3:16)

"గ్రంధము" కొరకు ప్రక. 5:1లోని నోట్ చూడుము.

▣ **"నాతండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును"** విశ్వాసులు క్రీస్తును ఒప్పుకొంటున్నట్లు ("తన నామమును బట్టి పిలువబడువారు," చూ. రోమా 10:9-13), ఆయన కూడా వారిని తన తండ్రి యెదుట ఒప్పుకొంటాడు (చూ. మత్తయి 10:32; లూకా 12:8).

"ఒప్పుకొనుట" అనే పదము గ్రీకులో ఎక్సోములోజియో అనే పదము. ఇది మూడు భావాలతో ఉపయోగింపబడింది:

1. బహిరంగంగా అందరి యెదుల దేవునికి తమ పాపములను ఒప్పుకొనుట (చూ. మత్తయి 3:6; మార్కు 1:5; అ.కా. 19:18; యాకోబు 5:16)
2. క్రీస్తు మీద ఉన్న విశ్వాసాన్ని బాహిరంగంగా ఒప్పుకోవడము (చూ. ఫిలిప్పీ. 2:1; బహుశా రోమా. 14:11 కూడా)
3. బహిరంగంగా దేవుని స్తుతించుట (చూ. మత్తయి 11:25; లూకా 10:21; రోమా 14:11 {యెషయా 45:23}; 15:9 [కీర్త. 18:49])

దీనికి సంబంధించిన గ్రీకు పదము హోమోలోజియో అనే పదము ఇదే విధంగా ఉపయోగింపడింది:

1. పాపమును గుర్తించుట (చూ. 1 యోహాను 1:9)
2. క్రీస్తునందు ఉన్న విశ్వాసమును గుర్తించుట (చూ. మత్తయి 10:32; లూకా 10:32; యోహాను 9:22 [వ్యతిరేకార్ధముతో, యోహాను 1:20; 12:42])
3. ఏదైన ఒకదాన్ని మీదున్న విశ్వాసాన్ని నొక్కి చెప్పుట (చూ. అ.కా. 23:8; 24:14; హెబ్రీ. 11:13)

**ప్రత్యేక అంశము: ఒప్పుకొనుట (SPECIAL TOPIC: CONFESSION)**

**3:6** ప్రకటన 2:7లోని నోట్ చూడుము.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 3:7-13

**[7]ఫిలదెల్ఫియలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము దావీదు తాళపుచెవి కలిగి, యెవడును వేయ లేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ వేయువాడునైన సత్యస్వరూపియగు పరిశుద్ధుడు చెప్పుసంగతు లేవనగా [8]నీ క్రియలను నేనెరుగుదును; నీకున్న శక్తి కొంచెమై యుండినను నీవు నా వాక్యమును గైకొని నా నామము ఎరుగననలేదు. ఇదిగో తలుపు నీయెదుట తీసియుంచి యున్నాను; దానిని ఎవడును వేయనేరడు. [9]యూదులు కాకయే తాము యూదులమని అబద్ధమాడు**

**సాతాను సమాజపు వారిని రప్పించెదను; వారు వచ్చి నీ పాదముల యెదుట పడి నమస్కారముచేసి, ఇదిగో, నేను నిన్ను ప్రేమించితినని తెలిసికొనునట్లు చేసెదను. [10]నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూ నివా సులను శోధించుటకు లోకమంతటిమీదికి రాబోవు శోధన కాలములో నేనును నిన్ను కాపాడెదను. [11]నేను త్వరగా వచ్చుచున్నాను; ఎవడును నీ కిరీటము నపహరింపకుండునట్లు నీకు కలిగినదానిని గట్టిగా పట్టుకొనుము. [12]జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను; అందులోనుండి వాడు ఇకమీదట ఎన్నటికిని వెలు పలికిపోడు. మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వాని మీద వ్రాసెదను. [13]సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక.**

**3:7 "సత్యస్వరూపియగు పరిశుద్ధుడు"** 7వ. వచనము యెహోవా బిరుదులతో యేసును గురించిన వివరణాత్మక నాలుగు అంశాల వరుసలో ఒకటి. "పరిశుద్ధుడు" అనే పదము యెహోవాను గురించి యెషయా గ్రంథములో 30 సార్లు ఉపయోగింపబడింది. యోహాను సహజముగా ఈ పదానికి బదులు "నీతిమంతుడు" అనే పదాన్ని ఉపయోగించాడు (చూ. ప్రకటన 15:3; 16:7; 19:2). యెహోవాకు మామూలుగా "సత్యము" అనే పదము ఉపయోగింపబడింది (చూ. యెషయా 65:16; యిర్మీయా 10:10; 1 యోహాను 5:20; ప్రక. 15:3; 16:7; 19:2). మొదటి రెండు పదాలైన "పరిశుద్ధుడు" మరియు "సత్యవంతుడు" మళ్ళీ ప్రక. 6:10లో ఉపయోగింపబడ్డాయి. "సత్యము" అనే పదానికి గ్రీకులో "అబద్ధమునకు విరోధముగా సత్యము" అని అర్థముంది, అయితే హెబ్రీలో దీనికి "విశ్వాస్యత లేక నమ్మకత్వము" అనే అర్థముంది. యేసుకు రెండూ సరిగ్గా సరిపోతాయి (చూ. ప్రక. 3:14; 19:11; 21:5; 22:6).

▣ **"దావీదు తాళపుచెవి కలిగి"** ఇది 2 సమూ. 7లోని దావీదు రాజ వంశస్తుడైన మెస్సయకు సూచనగా ఉంది, అయితే ప్రత్యేకించి యెషయా 22:22 సరిపోతుంది, ఇక్కడ నుండే ఈ ఊహాభావము తీసికొనబడింది.

▣ **"యెవడును వేయ లేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ వేయువాడునైన"** ఇది సువార్త యొక్క బోధను సూచిస్తున్నది (ప్రక. 3:8లోని నోట్ చూడుము).

**ప్రత్యేక అంశము: క్రొ.ని.లో "ద్వారము" యొక్క ఉపయోగము (SPECIAL TOPIC: USE OF "DOOR" IN THE NT)**

**3:8 "ఇదిగో తలుపు నీయెదుట తీసియుంచి యున్నాను; దానిని ఎవడును వేయనేరడు"** ఇది ఒక పరిపూర్ణ సకర్మక నిర్ఛ్యార్థకం మరియు ఒక సంపూర్ణ కర్మణి ప్రయోగము. ఇది బహుశా వీటిలో దేనినైనా సూచించవచ్చు

1. బోధించే అవకాశాలు (తాళాలు, చూ. మత్తయి 16:19)
2. మెస్సయకు సంబంధించిన విందులోనికి ప్రవేశము (తెల్లటి వస్త్రాలు, చూ. ప్రక. 3:4)
3. సేవచేయడానికి ఒక దైవికసంబంధమైన అవకాశము (చూ. అ.కా. 14:27; 1 కొరింథీ. 16:9; 2 కొరింథీ. 2:12; కొలస్సీ. 4:3)

▣ **"నీకున్న శక్తి కొంచెమై యుండినను"** యేసు ఎందుకు అవకాశాల తలుపులు తెరిచాడో అన్న మూడు కారణాలలో ఇది ఒకటి. ఉన్న ఏడు సంఘాలలో ఈ ఒక్క సంఘము మీద మాత్రమే యేసు ఎలాంటి చెడును చెప్పలేదు.

▣ **"నా వాక్యమును గైకొని"** ఈ క్రియా కాలమానము (యారిస్ట్ సకర్మక స్వార్థకము) ఒక ప్రత్యేక సమయములోని శ్రమ లేక విధేయత నిర్ణయము వలన కలిగే శ్రమను గురించి తెలియజేస్తున్నది. వారికి కొంచెము విశ్వాసము మాత్రమే ఉండినది, అయితే వారు దానిని సరిగా ఉపయోగించుకొన్నారు!

▣ **"నా నామము ఎరుగననలేదు"** ఇది బహుశా స్థానిక చక్రవర్తి ఆస్థానమైన కన్సీలియా కోరిక మేరకు సంభవించిన శ్రమను సూచిస్తున్నది (చూ. ప్రకటన 2:13).

**3:9 "సాతాను సమాజపు వారిని రప్పించెదను"** బహుశా ఇది సువార్తకు వ్యతిరేకులైన యూదా సమాజాన్ని సూచిస్తుండవచ్చు. అవిశ్వాసులైన యూదులు కాదు, నిజమైన దేవుని ప్రజలు సంఘమే.

▣ **"వారు వచ్చి నీ పాదముల యెదుట పడి నమస్కారముచేసి. . . చేసెదను"** ఇది యెషయా 45:14; 49:23; 60:14 వచనాలకు నీలినీడగా ఉంది. ఈ వచనాలు ప్రారంభములో యూదుల దేశానికి అన్యులు రావడాన్ని గురించి మాట్లాడాయి, అయితే పేరుకు మాత్రమే యూదులైన వీరు మెస్సయను తృణీకరించిన కారణాన దేవుని ప్రేమను కనుపరచుటకు ఈ అన్య విశ్వాసులకు నమస్కారము చేయడానికి వారు రావలసి వచ్చింది (చూ. యెషయా 43:4,9). మొత్తము మీద క్రొ.ని., ప్రత్యేకించి చెప్పాలంటే యోహాను ఇశ్రాయేలీయులకు సంబంధించిన పా.ని. ప్రవచనాలను ఎలా సవరించిందో చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. పునరుద్ధరించబడిన యెరూషలేముకు యెహోవాను ఆరాధించడానికి అన్యులు రావడాన్ని గురించి తెలియజేయడానికి యోహాను వాక్యభాగాలను ఉపయోగించాడు, అయితే నీతి అనే కొత్త యుగములో ఈ భూగోళ-రాజకీయ ఊహాభావము విశ్వసించిన లోకానికి (యూదులు మరియు అన్యులు) కూడా కలుపుకొనుటకు విస్తరించబడి, అవిశ్వాస యూదులు వచ్చి నమస్కారము చేసే పరిస్థితిని కలిగింది! ఈ ఇశ్రాయేలీయుల మరియు యెరూషలేము యొక్క విశ్వవ్యాప్తికత, పా.ని. ప్రవచనాల యొక్క నెరవేర్పులు వాస్తవాలకు దూరంగా ప్రకటనను చూపించి, వారిని రూపాంతర పరచింది (చూ. ఎఫెసీ. 2:11-3:13). "యుగాలుగా దాచిపెట్టబడిన సువార్త యొక్క మర్మము" ఇది!

**3:10**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక"** |
| **ఎస్ కె జె వి, ఎస్ జె బి** | **"నీవు నా ఓర్పు విషయమైన నిబంధనను గైకొంటివి గనుక"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"నీవు నా నిరంతర ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక"** |
| **టి ఇ వి** | **"నీవు సహనముగా ఉండడానికి నా నిబంధనను గైకొంటి గనుక"** |

బహుశా ఇది యోహాను 8:51 లేక 17:6కు ఒక సూచనగా ఉండచ్చు. తన సంఘము శ్రమలపాలు కాదు అని యేసు వాగ్దానము చేయలేదు ఎందుకంటే ఉత్తరాలు వ్రాసిన ఏడు సంఘాలకు శ్రమలు, ఇంకా చెప్పాటంటే మరణాలు కూడా సంభవించాయి.

10వ. వచనము విశ్వవ్యాప్తముగా అవిశ్వాసుల మీద దేవుని యొక్క తీర్పును సూచిస్తున్నది. సహనముతో ఉన్న విశ్వాసులకు కలిగే "శ్రమలు"కు మరియు అవిశ్వాస లోకము మీదికి వస్తున్న "దేవుని కోపము"నకు మధ్య ఉన్న తేడాను చూడడము చాలా ప్రాముఖ్యము.

ఈ అంత్యకాల తీర్పు మధ్య సంఘము ఎలా తప్పించబడుతుందో అన్న విషయమై విశ్లేషకులు స్పష్టీకరించారు:

1. కొంతమంది సంఘము దేవుని ద్వారా రక్షింపబడబోతున్నట్లు భావించారు
2. మరి కొంతమంది ఈ కాలానికి ముందు విశ్వాసులు పొందబోవు రహస్య పారవశ్యముగా భావించారు

నేనైతే #1 సరైందని అంటాను. గ్రీకు-రోమా సంస్కృతులలో మొదటి కొన్ని శతాబ్దాలు సువార్త వ్యాప్తి చెందుచుండగా, దేవుని ప్రజలు హింసలు మరియు మరణముల నుండి తప్పించబడరు, అలాగే క్రొత్త యుగము యొక్క అంత్యకాల పురుటినొప్పుల నుండి తప్పించబడరు. హింసలు సంఘాన్ని ఎప్పుడుగాని ప్రాయశ్చితము చేస్తాయి, మరింత బలపరచుతాయి!

2-3 అధ్యాయాల సాహిత్య భాగములోని సంఘము అనుభవించే శ్రమలు, మరణించిన సంఘము పగ తీర్చుకొనుటకు ప్రార్థన చేస్తున్న పరలోక సాహిత్య భాగము చేత అనుసరించబడింది. ఈ "దేవుని ఉగ్రత" తీవ్రత తంతులువారీగా ఇవ్వబడి (ముద్రలు – ¼, బూరలు – 1/3, గిన్నెలు – పూర్తి వినాశనము), ప్రతి స్థాయి కూడా రక్షణను పోగొట్టుకొంటున్న వారిని పిలిచే ఉద్దేశముతో ఇవ్వబడింది. దేవుని యొక్క ఎదురులేని ఉగ్రత, రెండవ మరణము, అగ్నిగుండము (చూ. ప్రకటన 20), విమోచన కొరకు ఏమాత్రము ఉండబోవు కానీ అవి పూర్తిగా దండనాత్మకాలు.

హింసింపబడుతున్న సంఘము విజయశీలమైన సంఘము అవుతుంది, హింసిస్తున్న అవిశ్వాసులు హింసలను అనుభవిస్తారు! దేవుడు సమస్తాన్ని తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు! ప్రకటన 2:2లో ఉన్న ప్రత్యేక అంశము: నిలకడగా ఉండుట చూడుము.

▣ **"భూ నివా సులను శోధించుటకు"** ఈ వచనము అవిశ్వాసుల ద్వారా తిరుగుబాటు స్థితిలో ఉన్న వారిని సూచించడానికి మళ్ళీ మళ్ళీ ఉపయోగింపబడుతూనే ఉంది (చూ. ప్రక. 6:10; 18:13; 1:10; 12:12; 13:8, 12, 14; 17:8). దేవుడు మారుమనస్సు పొంది, విశ్వసించాలని ఆశిస్తున్నాడు (చూ. 1 తిమో. 2:4; 2 పేతురు 3:9), అయితే వారు ముద్రలు, బూరలు మరియు పాత్రలు యొక్క తీర్పుల విస్తరణ మధ్యలో సహితము వారు అది చేయలేదు. ప్రత్యేక అంశము: ప్రక. 2:2లోని శోధించుటకు ఉపయోగింపబడిన గ్రీకు పదాలు చూడుము.

**3:11 "నేను త్వరగా వచ్చుచున్నాను"** ప్రభువు రాకడ యొక్క శీఘ్రతను నొక్కి చెప్పడానికి ఎక్కువసార్లు చెప్పబడుతున్న పదము ఇది (చూ. ప్రకటన 1:1, 3; 2:16; 22:7,12,20). ఆది సంఘము ప్రభువు రాకడను వెంటనే ఎదురుచూసింది. క్రైస్తవులలోని ప్రతి తరములో ఉన్న నిరీక్షణ ఇది. ప్రత్యేక అంశము: ప్రక. 1:3లోని త్వరలో రానున్న చూడుము.

▣ **"నీకు కలిగినదానిని గట్టిగా పట్టుకొనుము"** ఇది "చివరివరకు గట్టిగా పట్టుకొనుము" అనే అర్థాన్నిచ్చే ఒక వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకము. అయితే ప్రక. 2:25 యొక్క యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము గట్టిగా పట్టుకొనుటకు ఒక నిర్ణయాత్మక క్రియ మీద గురి ఉంచింది (ప్రక. 2:2లోని ప్రత్యేక అంశము చూడుము). విశ్వాసులు దేవుని గట్టిగా పట్టుకొని ఉన్నట్లు, దేవుడు వారిని గట్టిగా పట్టుకొని ఉంటాడు (చూ. గలతీ. 6:9). ఇది దేవుని సర్వశక్తిత్వము యొక్క నిబంధన సంబంధము మరియు మానవాళి యొక్క తప్పనిసరి స్పందన!

మారుమనస్సు మరియు విశ్వాసము యొక్క ప్రారంభ నిర్ణయమే రక్షణ (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21) ఇది మారుమనస్సు మరియు విశ్వాసము, విధేయత, పరిచర్య మరియు నిలకడల అనుచరణను కలిగి ఉంటుంది. పరిపక్వత క్రైస్తవత్వానికి ఇవన్ని కూడా అవసరమై ఉన్నాయి.

▣ **"కిరీటము"** ఇది ప్రకటన 2:10లో ప్రస్తావించిన స్టెఫనోస్ కిరీటానికి మరొక సూచన. ఇది విశ్వాస్యతకు ఇవ్వబడే బహుమానము.

**3:12 "జయించువాడు"** 2:2లోని నోట్ చూడుము.

▣ **"నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను"** ఫిలదెల్ఫియ ఒక భూకంప ప్రాంతము; స్థంభము అనే సాదృశ్యము ఒక స్థిరత్వాన్ని తెలియజేస్తున్నది. ప్రముఖ పట్టణ పౌరుల పేర్లు ఫిలదెల్ఫియలోని దేవాలయ స్థంభాల మీద చెక్కబడి ఉండేవి. ఇక్కడున్న పదము

“దేవాలయము” “నివసించుటకు” అనే క్రియనుండి వచ్చింది, దేవత యొక్క ప్రత్యక్షనివాస స్థలము కొరకు ఇది ఉపయోగింపబడింది. జయించు విశ్వాసులు ఎన్నటికి దేవుని సన్నిధిని విడిచిపెట్టరు (చూ. కీర్త. 23:6; 27:4-6).

ఇది ఒక సాదృశ్యముగా చెప్పబడి ఉంటుంది ఎందుకంటే క్రొత్త యుగములో స్పష్టముగా దేవాలయాలు ఉండబోవని తెలుస్తున్నది (చూ. 21:22).

▣ **“నా దేవుని పేరును. . . వాని మీద వ్రాసెదను”** ప్రక. 3:12లో ఉన్న ఐదింతల “నా” అనే పద పునశ్చరణను గమనించండి. దేవునితో ఉన్న సన్నిహిత సంబంధానికి ఒక అద్భుతమైన గుర్తింపు ఇది. పేరు యాజమాన్యతకు ఒక చిహ్నము (చూ. 7:3; 14:1; 22:4).

▣ **“కొత్త యెరూషలేము. . .కొత్త పేరు”** ప్రకటన గ్రంథము యెషయా ప్రవచనాల నుండి తీసికొనబడింది.

1. కొత్త విషయాలు, యెషయా 42:9; 43:19; 48:6 (ప్రక. 21:5)
2. కొత్త పాట, యెషయా 42:10 (ప్రక. 5:9; 14:3)
3. కొత్త పేరు, యెషయా 62:2; 65:15 (ప్రక. 2:17)
4. కొత్త ఆకాశము మరియు కొత్త భూమి, యెషయా 65:17; 66:22 (ప్రక. 12:21:1).

కొత్త పరలోక పట్టణమైన యెరూషలేము కూడా యెషయా 40:2,9; 41:27; 44:20,28; 52:1,2,9; 62:1,6,7; 65:18,19; 66:10,13,20 (ప్రక. 21:2,10) ప్రవచింపబడింది. తన ప్రజలతో దేవుని యొక్క ప్రత్యక్షతకు ఇది ఒక సాదృశ్యము. పా.ని. ప్రవచనాలు సార్వత్రీకరణ చేయబడ్డాయి. క్రొత్త యెరూషలేము పాలస్తీనాలోని పట్టణము కాదు కానీ ఇది క్రొత్త నీతియుగము కొరకు ఇవ్వబడిన వాగ్దానము.

**3:13** ప్రక. 2:6లోని నోట్ చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 3:14-22**

**14లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతులేవనగా 15నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. 16నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను. 17నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు. 18నీవు ధనవృద్ధి చేసి కొనునట్లు అగ్నిలో పుటముపేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్ను లకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను. 19నేను ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారు మనస్సు పొందుము. 20ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము. 21నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. 22సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక.**

**3:14 "ఆమేన్"** ఇది యెషయా 65:16లో ఉన్న "ఆమెన్ అను దేవుడు" అనే యెహోవా నామాన్ని సూచిస్తున్నది. "ఆమెన్" అనే పదము "విశ్వాసము" లేక "నమ్మకము" అనే పా.ని. పదాల యొక్క నిర్మాణము (చూ. ఆ.కా. 15:16; హబ. 2:4). సహజముగా ఇది విశ్వసనీయతను లేక నమ్మకత్వాన్ని ఉద్ఘాటిస్తున్న పదము (చూ. 1:6; 2 కొరింథీ. 1:20). ప్రక. 1:6లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నమ్మకమైన సత్యసాక్షియు"** 1వ. అధ్యాయము నుండి తీసికొనబడిన మరొక పదబంధము ఇది (చూ. ప్రక. 1:5). సప్త్యూజింట్లో ఈ రెండు విశేషణలు యెహోవాను సూచించడానికి ఉపయోగింపబడ్డాయి. "విశ్వాసము," "నమ్మకము" అక "ఆధారపడడము" లకు ఉపయోగించే హెబ్రీ పదము ఎమెత్ అనే పదము *పిస్టోస్* (విశ్వాసము) మరియు *అలెథియో* (నమ్మకము) అనే పదాలుగా తర్జుమా చేసి ఉండే అవకాశము ఉంది. ఈ రెండు గ్రీకు పదాలు ప్రకటన గ్రంధములో తరచూ యేసు కొరకు ఉపయోగింపబడ్డాయి (చూ. ప్రక. 3:14; 19:11; 21:5; 22:6).

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"దేవుని సృష్టికి ప్రారంభము నందు"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"దేవుని సృష్టి యొక్క ప్రారంభము"** |
| **టి ఇ వి** | **"దేవుడు సృష్టించిన అన్నిటికంటె ముందు"** |
| **ఎస్ జె బి** | **"దేవుని యొక్క సృష్టి యొక్క నియమము"** |

ఇది ఆ.కా. 1:1 మరియు యోహాను 1:1 రెండింటికి ఒక సూచన. "ప్రారంభము" (హెబ్రీ, *బెరిషిత్*) మరియు "ఆది" (గ్రీకు, *ఆర్చే*) అనే రెండు పదాలుకు రెండు సహజార్థాలు ఉన్నాయి: (1) ప్రారంభము లేక (2) ఆది, ఆధారము.

ఈ పదబంధము అరియన్/అతానసియస్ (ట్రినిటారియన్)లో నాల్గవ శతాబ్ధము యొక్క వివాదము కొరకు ఉపయోగింపబడింది మరియు ఇది సామె. 8:22-31 ఒక నీలినీడగా ఉంది. యెహోవా మొదటి సృష్టి వివేకము, వివేకము ద్వారానే మిగిలినవన్ని సృష్టించబడ్డాయి. ఇదే బహుశా యోహాను తన సువార్తలో ఉపయోగించిన మొదటి ఉపయోగమైన "*లోగోస్*" (చూ. యోహాను 1:1). క్రీస్తు పూర్వ-గమనానికి ఉపయోగింపబడిన బలమైన పదము ఇది (చూ. యోహాను 1:1; 8:57-58; 2 కొరింథీ. 8:42 కొరింథీ. 8:4; ఫిలిప్పీ. 2:6-7; కొలస్సీ. 1:17), అలాగే సృష్టికార్యములో క్రీస్తు దేవుని ప్రతినిధిగా ఉన్నాడనుటకు కూడా బలమైన పదముగా ఉంది (చూ. యోహాను 1:3; 1 కొరింథీ. 8:16; కొలస్సీ. 1:15,18; హెబ్రీ. 1:2).

**ప్రత్యేక అంశము: *ఆర్చే* (SPECIAL TOPIC: *ARCHE*)**

**3:15 "నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక"** అక్కడున్న వేడి ఊటల కారణాన పట్టణములో అక్కడి స్థానిక ప్రజలు త్రాగే గోరువెచ్చని నీళ్ళకు ఇది ఒక ఉదాహరణ. సార్థీస్ సంఘము మీద కూడా ఇదే తప్పు మోపబడింది (చూ. 3:1).

**3:16 "నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను"** ప్రక. 2:5; 3:3,16,17 వచనాలలో మొదటి శతాబ్దలో కంటికి కనిపిస్తున్న సంఘాలకు ఇచ్చిన హెచ్చరికలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దీని అర్థము అది రక్షణను పోగొట్టుకొందని అర్థము కాదు కానీ చురకైన పరిచర్యను ఈ సంఘము చేయడము లేదు (చూ. ప్రక. 3:19; హెబ్రీ 12:5-13).

**3:17 "నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు"** 17 మరియు 18 వచనాలు లవొదికయ, ఒక వాణిజ్య కేంద్రము, ఉన్ని అద్దకానికి కేంద్రము మరియు కంటి అంజనానికి కేంద్రము లాగా ఇవి ఒక చారిత్రాత్మక ఉదాహరణలుగా ఉన్నాయి. అయితే వారి సంపన్నత విషయములో విచారించతగ్గ విషయమేమిటంటే, వారికి ఏమి లేకపోయినా, ఎంతో ఉన్నదని వారు భావించడము (చూ. 3:1).

[ప్రత్యేక అంశము: సంపద (SPECIAL TOPIC: WEALTH)]

**3:18 "నాయొద్ద కొనుమని"** ఇది బహుశా యెషయా 55:1-3ను ఉదహరిస్తున్నట్లుంది, అక్కడ దేవుడు ఇచ్చే రక్షణ ఉచితమని అయినా అది ఖరీదు కలిగి ఉన్నదాని వలె వివరించాడు.

▣ **"తెల్లటి వస్త్రాలు"** ప్రక. 3:4లోని నోట్ చూడుము.

▣ **"నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు"** పా.ని.లో దిసమొల్ల ఒక అపజయానికి, తీర్పు మరియు పేదరికానికి ఒక చిహ్నముగా చెప్పబడింది.

**3:19 "నేను గద్దించి"** ఈ గ్రీకు పదము ఎలగ్చో "స్వస్థత చేయడానికి లేక సవరించడానికి బయటపెట్టడము" అనే భావముతో ఉపయోగింపబడింది (చూ. యోహాను 3:20; ఎఫెసీ. 5:11-14).

▣ **"మరియు శిక్షించి"** దేవుని చేత శిక్షింపబడడము అనేది మనము ఆయన కుటుంబ సభ్యులమనడానికి చిహ్నమై ఉది (చూ. యోబు 5:17; సామె. 3:12; కీర్త. 94:12; హెబ్రీ. 12:6).

▣ **"ఆసక్తి కలిగి"** ఇది ఒక వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకము. ఇది ప్రక. 3:15-16లో ఉన్న "వేడి" లేక "ఉడుకుట" (జెస్టోస్) అనే పద మూలము నుండి వచ్చిన పదమే. దేవుని ఎరుగుల మరియు ఆయనకు సేవచేయుట ఒక రగులుకొనే ఆశ మరియు జీవనశైలి కావాలి.

▣ **"మారుమనస్సు"** ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము. ఈ ఏడు ఉత్తరాలన్నిటిలో కేవలము అవిశ్వాసులు మాత్రమే కాక క్రైస్తవులు కూడా పరిపక్వత, స్థిరత్వత మరియు ఆనందాల కొరకు మారుమనస్సు పొంది క్రీస్తు వద్దకు తిరిగి రావాలనే గట్టిపట్టు మళ్ళీ మళ్ళీ కనిపిస్తుంది (చూ. ప్రక. 2:5, 16, 22; 3:3, 19). మారుమనస్సు అనేది ఒక జీవినశైలి, కేవలము ప్రారంభ క్రియ మాత్రమే కాదు!

**3:20 "నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను"** ఇది "నేను తలుపు నొద్ద నిలుబడి, నిలబడుతూనే ఉన్నాను" అనే ఒక పరిపూర్ణ యాక్టివ్ నిశ్చయార్థకము. ఇది "మరియు తట్టుచునే ఉన్నాను" అనే దానికి అనుసరిస్తున్న ఒక వర్తమాన యాక్టివ్ నిశ్చయార్థకము. ఈ సంఘము మెచ్చుకొనే పదాన్ని ఒక దానిని కూడా పొందనప్పటికి, ఒక మంచి ఆహ్వానాన్ని అందుకొంది. ఇది క్రైస్తవుడుగా మారడానికి ఇచ్చిన ఆహ్వానము <u>కాదు</u> కానీ సంఘ సభ్యులకు తరిగి క్రీస్తుతో కూడా మంచి సహవాసానికి తరిగి రమ్మని ఇచ్చిన ఆహ్వానము. ఈ వచనము తరచూ ఒక సువార్త పరిచర్యను సూచించడానికి సందర్భరహితముగా ఉపయోగింపబడుతున్నది.

"ఒక తలుపు" యొక్క సాదృశ్యము సువార్తలలో(చూ. మార్కు 13:28-29; లూకా 12:36) క్రీస్తు యొక్క రెండవ రాకడ సమీపముగా ఉన్నదని చెప్పడానికి ఒక విధానముగా ఉపయోగింపబడింది. ప్రత్యేక అంశము: ప్రక. 3:7లోని తలుపు చూడుము.

▣ **"ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల"** ఇది సమర్థతను కానీ పలాన అనే క్రియను తెలియజేయని ఒక మూడవ తరగతి షరతుపరమైన వాక్యము. ప్రపంచములోని అనేక ప్రాంతాలలో తట్టుట అనేది నోటితో ఒక శుభము చెప్పేదానితో కలిసి వస్తుంది. స్వసంకల్పముకు సంబంధించిన అంశాన్ని గమనించండి; ఒక వ్యక్తి/సంఘము స్పంధించి, తలుపు తెరవాలి. ఇదే మానవులతో ఉన్న దేవుని సంబంధాలన్ని యొక్క నిబంధన అంశము ఇది. ఆయన ముందుకు వస్తాడు, అయన అజెండాను నిర్మిస్తాడు కానీ మానవులు అందుకు స్పంధించాలి. మరియు ఆ స్పంధన కేవలము ప్రారంభము మాత్రము కాక కొనసాగించబడేదిగా ఉన్నట్లు గమనించండి. రక్షణ అనేది ఒక

ఉత్పత్తి కాదు ఇది సంబంధము కలిగి ఉన్న ఒక జీవనశైలి. మిట్టపల్లాలు ఇది కలిగి ఉంటుంది అయితే అస్తిత్వ సహవాసము రూఢిగా కలిగి ఉంటుంది!

▣ **"అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము"** ఇది సమాధాన పిలుపుకు ఒక సూచనగా ఉంది (చూ. లేవీకాండము 3, మరియు 7), దేవుడు గుర్తుగా ఆహ్వానించిన వానితో కలిసి భోంచేసే ఒక సహవాస సమయము ఇది. కొంతమంది దీనిని అంత్యకాలములో మెస్సయ విందువలె సూచిస్తున్నట్లు భావిస్తున్నారు.

భోజనము కొరకు ఇక్కడ ఉపయోగించిన పదము దిన ముగింపులో ఉన్న భోజనము కొరకు ఉపయోగింపబడింది, ఈ భోజనము కుటుంబము కలిసికొని సహవాసము కలిగి ఉండే ప్రధాన సమయము. తూర్పు ప్రాంతాలలో భోజనము చేయుట అనేది ఒక ఒడంబడిక, స్నేహము మరియు సహవాసానికి చిహ్నామై ఉంది.

**3:21 "నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను"** ఇది ఒక సన్నిహిత సహవాసము మరియు కలుపుగోలుకు ఒక బలమైన ఊహాభావము. విశ్వాసులు క్రీస్తుతో కూడా పరిపాలిస్తారు అనేదానికి క్రొ.ని. లో అనేక సూచనాపదాలు ఉన్నాయి (చూ. ప్రకటన 2:26, 27; లూకా 22:30; మత్తయి 19:28; 1 కొరింథీ. 6:2 సగం; 2 తిమోతి 2:12; ప్రకటన 20:4). ప్రకటన 22:5లో క్రైస్తవులు క్రీస్తుతో కూడా నిత్యపరిపాలనలో ఉందునట్లు తెలియజేస్తున్నది. ప్రక. 5:10లోని దేవుని రాజ్యములో పరిపాలన మీదున్న ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము"** యేసు ఇప్పటికే లోకాన్ని జయించి ఉన్నాడని (చూ. యోహాను 16:33; ఎఫెసీ. 1:21-22) మరియు ఇప్పటికే ఆయన తండ్రి కుడిపార్శ్యమున కూర్చొని ఉన్నాడని (చూ. ఎఫెసీ. 1:20; 1 యోహాను 2:1 మరియు ప్రక. 22:1) మరియు తన విజయములో మనలను కూడా పాలొందమని ఆహ్వానిస్తున్నాడే విషయాన్ని తెలుసికోవడము ఒక అద్భుతమైన సంగతి!

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యోహాను యొక్క అంత్యకాల ప్రవచనాలు ఎందుచేత చిన్న ఆసియాలోని ఏడు సంఘాల (కేవలము ఏడు సంఘాలకు మాత్రమే)కు వ్రాసిన ఉత్తరముతో ప్రారంభమైనాయి?
2. ఎందుచేత ప్రతి ఉత్తరము 1వ. అధ్యాయము నుండి తీసికొనబడిన క్రీస్తు వివరణతో ప్రారంభమై ఉన్నాయి?
3. ఈ ఉత్తరాలు ఈనాటి సంఘాలకు ఎలా సంబంధించి ఉన్నాయి?
4. ఈ తీవ్రమైన హెచ్చరికలను ఈ సంఘాలకు ఉద్దేశించునట్లు నీవు ఎలా వ్యాఖ్యానించగలవు?

5. “ఒకసారి రక్షింపబడితే, ఎప్పటికి రక్షింపబడినట్లే” అనే సిద్ధాంతము ఈ హెచ్చరికలకు మరియు ఈ ఉత్తరాలలోని నిలకడగా కొనసాగుటకు ఇచ్చిన పిలుపుకు ఎలా సంబంధము కలిగి ఉంది.
6. ఎందుచేత 3:20వ. వచనము రక్షణ వాగ్దానము కాదు?
7. తదుపరి రాబోతున్న సాహిత్య భాగము ఎలా ఏడు సంఘాలకు సంబంధించి ఉంది? అంత్యకాల విశ్వాసులను దేవుడు హింసల నుండి తప్పిస్తాడా మొదటి శతాబ్ద విశ్వాసులను తప్పించడా?

# ప్రకటన 4 మరియు 5

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| పరలోకము నందలి ఆరాధన | పరలోక సింహాసన ఆస్థానము | దేవుని మరియు గొఱ్ఱెపిల్ల యొక్క మహిమ దర్శనాలు | పరలోకము నందలి ఆరాధన | దేవుడు గొఱ్ఱెపిల్లకు లోకము యొక్క భౌష్యత్తును అప్పగించుట |
| 4:1-6ఎ | 4:1-11 | 4:1-6ఎ | 4:1-6ఎ | 4:1-11 |
| 4:6బి-11 | | 4:6బి-11 | 4:6బి-8 | |
| | | | 4:9-11 | |
| గ్రంధపుచుట్టలు మరియు గొఱ్ఱెపిల్ల | గొఱ్ఱెపిల్ల గ్రంధపు చుట్టలను తీసికొనుట | | గ్రంధపు చుట్ట మరియు గొఱ్ఱెపిల్ల | |
| 5:1-14 | 5:1-7 | 5:1-5 | 5:1-5 | 5:1-5 |
| | గొఱ్ఱెపిల్ల విలువైనది | 5:6-10 | 5:6-10 | 5:6-10 |
| | 5:8-14 | | | |
| | | 5:11-14 | 5:11-14 | 5:11-14 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ రెండు అధ్యాయాలు ఒక సాహిత్య భాగాన్ని నిర్మిస్తున్నాయి; 4వ. అధ్యాయము దేవుణ్ని ఒక సృష్టికర్తగా (ఎలోహిమ్ యొక్క సహజార్థము, సృష్టికర్త, అనుగ్రహకుడు మరియు జీవరాసులన్నిటిని నిర్వహించువానివలె దేవుడు, చూ. కీర్తన 104) మరియు 5వ. అధ్యాయము దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల (యేసు) ఒక విమోచకుడుగా (యెహోవా యొక్క సహజార్థము, దేవుడు ఒక రక్షకుడు, విమోచకుడు మరియు నిబంధన నిర్మాణక దేవుని వలె, చూ. కీర్తన 103). పెద్దగా ఉన్న సాహిత్యభాగ సందర్భము ముద్రలు విప్పేవరకు కొనసాగింది. ఏది ఏమైన ముద్రలు 6వ. అధ్యాయములో ప్రారంభమై, 8:1 వరకు కొనసాగింది.

B. 4వ. అధ్యాయము ప్రకటన గ్రంథము యొక్క కేంద్ర సారాంశాన్ని (రక్షిత మహిమ మరియు యెహోవా యొక్క పరిపాలన) నిర్మిస్తున్నది. ఈ పరలోక సింహాసన పరిస్థితి హెబ్రీయులకు వ్రాసిన పత్రికలోని 8 మరియు 9 అధ్యాయాలలో చెప్పబడిన పరలోకపు గుడారము వలె ఉంది. ఈ వివిధ గాధల మూలాంశము (దేవుని పరలోకపు మహిమ) ఆది యూదా అనుభూతివాదం యొక్క ప్రధాన గురిని నిర్మాణము చేయుచున్నది.

C. ప్రకటన గ్రంథము ప్రధానముగా రెండవ రాకడ ఎలా, ఎప్పుడు వస్తుందని చెప్పడానికి ఉద్దేశింపబడింది కాదు; ఇది ప్రధానంగా మానవ చరిత్రలో దేవుని యొక్క సారభౌమత్వము కొరకు ఉద్దేశింపబడింది. ఈ రెండు అధ్యాయాలు ప్రాముఖ్యముగా ఈ గ్రంథము మరియు దీని ఉద్దేశాన్ని అర్థముచేసికొని దానిని గుర్తించుకోవడానికి తోడ్పడుతాయి!

D. ఈ రెండు అధ్యాయాల నుండి యోహాను ఆత్మ సంబంధ సత్యాలను వివరించడానికి అంత్యకాల భాషను ఉపయోగించాడనేది స్పష్టము. యోహాను పా.ని. చివరి కాండము యొక్క వాక్యభాగ ఊహాభావాలను, ప్రత్యేకించి యెహెజ్కేలు, 1 మరియు 10 అధ్యాయాలు; అలాగే 2:9,10; దానియేలు 4:7:13-14 మరియు I ఈనోకు లాంటి యూదుల నిబంధనల మధ్య అంత్యకాల లెక్కకు మించిన రచనల సూచనలను ఉపయోగించాడు. ఒకవేళ ఇదే నిజమైతే, అప్పుడు ప్రకటన గ్రంథాన్ని ఒక అక్షరాక్షర వాస్తవము, పూర్తిగా చారిత్రాత్మక జాలకము లోనికి లాగడము సరైనది కాదు, మరీ ముఖ్యముగా మనము మన కాలములోని సంఘటనలు, మన సంస్కృతి, మన భౌగోళిక పరిస్థితులను ఒక పురాతన అంత్యకాల గ్రంథములోని వివరములోనికి తీసికెళ్ళుతున్నప్పుడు ఇది మరింత సరైన పద్ధతి కాదు. ఇలా చెప్పడము వలన ప్రకటన గ్రంథము సత్యమైనది కాదు అనే భావాన్ని అందించడము కాదు. ఇది ఒక చారిత్రాత్మక వృత్తాంత వివరణములాగా విశ్లేషించడానికి ఉంద్దేశింపబడలేదు; బహుశా యేసు యొక్క ఉపమానాలు దీనికి కొంత సరైన వ్యాఖ్యాత్మకానికి మంచి మాదిరి కావచ్చు (ఫీ మరియు స్టువర్ట్ యొక్క *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్థ్*, పే. 256 చూడుము)!

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 4:1-11**

**1 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా, అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను. మరియు నేను మొదట వినిన స్వరము బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడినవాడు ఇక్కడికి ఎక్కిరమ్ము; ఇకమీదట జరుగవలసినవాటిని నీకు కనుపరచెదననెను 2 వెంటనే నేను ఆత్మవశుడనైతిని. అదిగో పరలోకమందు ఒక సింహాసనము వేయబడి యుండెను. సింహాసనమునందు ఒకడు ఆసీనుడై యుండెను, 3 ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు;**

**మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించియుండెను. [4]సింహాసనముచుట్టు ఇరువది నాలుగు సింహాసనములుండెను, ఈ సింహాసనములందు ఇరువదినలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని, తమ తలలమీద సువర్ణ కిరీటములు పెట్టుకొన్నవారై కూర్చుండిరి. [5]ఆ సింహాసనములో నుండి మెరుపులును ధ్వనులును ఉరుములును బయలు దేరుచున్నవి. మరియు ఆ సింహాసనము ఎదుట ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి; అవి దేవుని యేడు ఆత్మలు. [6]మరియు ఆ సింహాసనము ఎదుట స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రమున్నట్టుండెను. ఆ సింహాసన మునకు మధ్యను సింహా సనము చుట్టును, ముందు వెనుక కన్నులతోనిండిన నాలుగు జీవులుండెను. [7]మొదటి జీవి సింహమువంటిది; రెండవ జీవి దూడవంటిది;మూడవ జీవి మనుష్యుని ముఖము వంటి ముఖముగలది; నాలుగవ జీవి యెగురుచున్న పక్షిరాజువంటిది. [8]ఈ నాలుగు జీవులలో ప్రతి జీవికి ఆరేసి రెక్కలుండెను, అవి చుట్టును రెక్కల లోపటను కన్నులతో నిండియున్నవి. అవిభూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, అని మానక రాత్రింబగళ్లు చెప్పుచుండును. [9]ఆ సింహాసనము నందు ఆసీనుడైయుండి యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు ఘనతయు కృతజ్ఞతాస్తుతులును కలు గునుగాకని ఆ జీవులు కీర్తించుచుండగా [10]ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై యుండువాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు [11]ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము మీద వేసిరి.**

**4:1**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"ఈ సంగతులు తరువాత నేను చూడగా"** |
| **ఎస్ ఆర్ ఎస్** | **"దీని తరువాత నేను చూడగా"** |
| **టి ఇ వి** | **"దీని తరువాత నాకు మరొక దర్శనము మరియు దృష్టి కలిగింది"** |
| **ఎస్ జె బి** | **"తరువాత, నా దర్శనములో, నేను చూశాను"** |

ఈ వ్యాకరణ నిర్మాణము, చిన్న తేడాతో, ప్రక. 7:1,9; 15:5; 18:1 మరియు వీలైతే ప్రక. 19:1లలో కూడా కనుగొనవచ్చును. పా.ని. ప్రవచనాత్మక దర్శనాలు చాలావరకు నిబంధన షరతులు కలిగి, "ఒకవేళ. . .అప్పుడు" అనే ఇశ్రాయేలీయుల దేవుని యొక్క షరతులను ఉద్ఘాటించాయి. ఇశ్రాయేలీయుల యొక్క ప్రస్తుత విశ్వాసము వారి భౌష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రకటన గ్రంధములో యోహాను దర్శనాల విషయములో కూడా ఇది వాస్తవమై ఉంది.

1. ఏడు సంఘాలకు యేసు యొక్క వాక్యాలు షరతులతు కూడుకొని ఉన్నాయి. ఆయన హెచ్చరికలకు వారిచ్చే సమాధానము వారి భౌష్యత్తును నిర్ణయిస్తుంది.
2. ముద్రలు మరియు బూరల యొక్క తీర్పు కూడా షరతులు కలిగి ఉన్నాయి. అవిశ్వాసులు మారుమనస్సు పొంది, తన వైపుకు తిరగాలని దేవుడు ఆశిస్తున్నాడు.

పా.ని. వలెనే, దేవుని సార్వత్రిక విమోచన ప్రణాళిక (చూ. ఆ.కా. 3:15; 15:12-2; 17:1-8, అలాగే అ.కా. 2:23; 3:18; 4:28; 13:29) తన వాగ్దానాలను బట్టి నిర్నిబంధాకాలు అయినప్పటికీ మానవ నిబంధన స్పందనను బట్టి షరతులు కూడా కలిగి ఉన్నాయి (చూ. ఆ.కా. 12:1; ప్రకటన 2-3). 4 మరియు 5 అధ్యాయాల యొక్క పరలోక దృశ్యాలలో ఈ సార్వత్రిక విమోచన ప్రణాళిక బయలుపరచబడింది.

**ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH's ETERNAL REDEMPTIVE PLAN)**

▣ **"పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను"** ఇది తలుపు దేవునిచే తెరవబడి (పాసివ్ వాయిస్) ఎప్పటికి తెరవబడి (పర్ఫెక్టు కాలమానము) ఉండును అనే అర్థనిచ్చు ఇది పర్ఫెక్టు పాసివ్ అసమాపక క్రియ. దేవుడు తనను తానే మానవాళికి బయలుపరచుకొంటున్నాడని తెలిపే మరొక విధానము. ఇది ప్రక. 19:11; యెహె. 1:1; మత్తయి 3:16; యోహాను 1:51 మరియు అ.కా. 7:55-56 లతో సమానమై ఉంది. ప్రక. 3:7 లోని ప్రత్యేక అంశము చూడుము.

"ఆకాశము" అనే పదము యోహాను రచనలలో 50 సార్లు కంటె ఎక్కవగా ఉపయోగింపబడింది, ఒక ప్రక. 12:12లో తప్ప మిగిలిన వాడబడిన స్థలాలన్నిటిలో ఇది ఏకవచనముగా ఉంది. ఈ బహువచనము నుండి ఏకవచనముగా మార్చడానికి సరైన అర్థమేమిటో సిద్ధాంతపరంగా తెలియదు. రబ్బీలు మూడు లేక ఏడు ఆకాశాలు ఉంటాయని తలస్తుంటారు (చూ. 2 కొరింథీ. 12:2). యోహాను దేవుడు నివసించే ఒక ఆకాశము మీద దృష్టి ఉంచాడు. ఆయన రాజ్యముగా మనము పరిగణించాలని ఆయన కొరుకొన్నాడు. భూమి మీద గందరగోళము ఉన్నప్పటికి, పరలోకములో ఉండబోదు.

**ప్రత్యేక అంశము: ఆకాశాలు మరియు మూడవ ఆకాశము (SPECIAL TOPIC: THE HEAVENS AND THE THIRD HEAVEN)**

▣ **"మరియు నేను మొదట వినిన స్వరము బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని"** బూరవలె ఉన్న శబ్దము ప్రక. 1:10లో ప్రస్తావించబడింది (నోట్ చూడుము). మొదట ఇది యేసు మాట్లాడుతున్నట్లు అనిపించింది అయితే 4 & 5 అధ్యాయాలను బట్టి ఇవి సాహిత్య భాగాలు గా ఉండి, 5:5,9-10,12,13 వచనాల వరకు యేసు పరిచయము కాబడలేదు, ఇది బహుశా బయలుపర్చుతున్న దూతను సూచించవచ్చు (అంత్యకాల సాహిత్యములో ఇది ఒక లక్షణమై ఉంది). రెండవ రాకడను గురించి ఇచ్చిన పౌలు వివరణలో దేవదూత స్వరము మరియు బూర ఊదటలు కూడా సంబంధము కలిగిఉన్నాయి (చూ. 1 థెస్స. 4:16).

▣ **"ఇక్కడికి ఎక్కిరమ్ము"** ధర్మవ్యవస్థాపకులు ప్రకటన గ్రంధము మీద వారి కున్న పూర్వోహాల కారణాన్ని బట్టి, ఇది ఒక రహస్య సంఘ పారవశ్యము అని భావిస్తున్నారు (పా.ని. ప్రవచనాలు అన్నికూడా ఉన్నవి ఉన్నట్లుగా నెరవేర్చబడాలి; సంఘము మరియు ఇశ్రాయేలీయులు ఒకరికొకరు పూర్తిగా వేరు; సంఘము రహస్యముగా పరలోక పారవశ్యము పొందబోతుంది కాబట్టి భూసంబంధులైన ఆది ఇశ్రాయేలీయులకు పా.ని. ప్రవచనాలు నెరవేర్చబడగలవు). తరచూ ఈ వ్యాఖ్యానము నిశబ్ద తర్కణల ద్వారా బలపరచబడుతుంది ఎందుకంటే 3వ. అధ్యాయము తరువాత "సంఘము" అనే పదము కనిపించలేదు (ప్రక. 22:10లో తప్ప). ఏది ఏమైనా, ఈ పాఠ్యభాగములో ఎవరూ కాదు, యోహాను పరలోకానికి పిలువబడ్డాడు.

ప్రక. 4:5 యొక్క "మెరుపులు" మరియు "ఉరుములు" ల కారణాన్ని బట్టి, ఇది బహుశా దేవుని బయలుపాటును పొందడానికి సీనాయి పర్వతము మీదకి పిలువడిన (చూ. నిర్గ. 19:20,24) మోషేకు ఒక సూచనగా ఉంది (చూ. నిర్గ. 19:20, ప్రత్యే. 19:16-19).

అలాగే నిర్గ. 19:19లలో దేవుదని స్వరము ఒక పెద్ద బూరశబ్దము వలె చెప్పబడడాన్ని గమనించండి (ప్రత్యేక అంశము: ప్రక. 1:10లో ఇశ్రాయేలీయులు ఉపయోగించిన బూరలు చూడుము).

▣ **"ఇకమీదట జరుగవలసినవాటిని"** ఈ వచనము బహుశా దాని. 2:29,45కు సూచనగా ఉంది, ఒకవేళ అదే అయితే, ఇది వరసగా చారిత్రాత్మక సంఘటనలను సూచిస్తున్నదే గాని భౌష్యత్తు సంఘటనలను కాదు. ప్రకటన మొదటి శతాబ్ద విషయాలు మరియు ముందు ఎప్పుడో జరుగబోవు భౌష్యత్తు విషయాలు కాదు గానీ, ఇది ఈ కింది విషయాలు:

1. ప్రతి యుగములో జరుగుతాయి (చూ. మత్తయి 24:4-14)
2. క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవరాకడ మధ్య కాలానంతటిని (గ్రంధము యొక్క ఏడు సాహిత్య భాగాలు) ప్రతిబింబిస్తున్నది.

ఈ వచనము 1:1 వచనము వంటిదే. దేవుని వాక్యము మరియు అది ఖచ్చితంగా (డేయి) జరిగి తీరుతుంది. ఇక్కడ సమయము చెప్పబడలేదు కానీ (అది., దగ్గరలో) ఇందలో ఖచ్చితత్వము మాత్రము బాగా ఉంది. దేవుని తన విమోచన ప్రణాళికను సంపూర్తి చేస్తాడు!

**4:2 "వెంటనే నేను ఆత్మవశుడనైతిని"** ప్రక. 1:10; 17:3 మరియు 21:10లలో యోహాను ఆత్మపరవశుడైనట్లు చెప్పబడింది. ఇది బహుశా యెహెజ్కేలుకు యెహె. 8:1'4; 11:1 లలో, యేసుకు మత్తయి 4:8;లో, ఫిలిప్పుకు అ.కా. 8:39-40లో, పౌలుకు 2 కొరింథీ. 12:1-2లో జరిగిన వాటికి సమానము కావచ్చు. ఇది ఆత్మపరవశమో లేక శారీరక రూపాంతరమో అనేది సరిగ్గా చెప్పలేము.

▣ **"అదిగో పరలోకమందు ఒక సింహాసనము వేయబడి యుండెను. సింహాసనమునందు ఒకడు ఆసీనుడై యుండెను"** "సింహాసనము" (త్రోనోస్) అనే ఈ పదము ఈ గ్రంధములో 47 సార్లకు పైగా ఉపయోగింపబడింది. ఈ పరలోక దర్శనములో దేవుని పరిపాలన అనేది ముఖ్య భూమిక (4 & 5 అధ్యాయాలు). యెహోవా చరిత్రను ఆధీనము చేసికొని ఉన్నాడని చెప్పడానికి అంత్యకాల సాహిత్య విధానములో చెప్పడానికి మరియు ఒక చిహ్నము వలె ఉంది. దేవుడు ఒక ఆత్మ, నిత్య, వ్యక్తిగత ఆత్మ; ఆయన సింహాసనము మీద కుర్చోడు (ప్రక. 2:1లోని ప్రత్యేక అంశము చూడుము)!

సింహాసనము "నిలచిఉన్నట్లుగా" చెప్పబడింది. ఈ అన్యదతన భూతకాలానికి రెండు అర్థాలు ఉండచ్చు: (1) ఇది ఎప్పటికీ నిలచి ఉండచ్చు లేక (2) ప్రస్తుతానికి నిలబెట్టి ఉండచ్చు. ఇది దాని. 7:9 "సింహాసాలు నిర్మించబడి ఉన్నాయి" అనేదానికి సూచన కావచ్చు.

**4:3 "ఆసీనుడైనవాడు. . .వలె"** యోహాను దేవుని ప్రత్యక్షతను వివరించబోడు, ఎందుకంటే యూదుల ఆలోచనలలో ఇది సరైన విధానము కాదు (చూ. నిర్గ. 33:17-23; యెషయా 6:5). అయితే ఆయన దేవుని యొక్క మహిమను మూడు విలువైన రాళ్ళ రంగులలో వివరిస్తాడు. రాళ్ళు యెహె. 28:13లో పరలోక (దేవుని తోట) ఊహాభావాన్ని చెప్పడానికి ఉపయోగించబడ్డాయి.

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి,**
**ఎస్ ఆర్ ఎస్ వి, టి ఇ వి "మరకతము"**
**ఎస్ జె బి "వజ్రము"**

ప్రాచీన సాహిత్యములో రాళ్ళ రంగు మరియు పేర్లు చెప్పడము కష్టము. రాళ్ళ పేర్లు మరియు రంగులు దేశానికి దేశానికి, కాలానికి కాలానికి మారుతుంటాయి. మరకతము నిర్గ. 28:17-21లో ప్రధాన యాజకుని రొమ్ముకవచములో మొదటిసారిగా చెప్పబడింది. చూడడానికి ఈ రాయి ఒక స్వచ్ఛమైన రాయివలె అని పిస్తున్నది. ఇది "సముద్రపు అద్దము"తో సంబంధించబడింది (చూ. ప్రక. 4:6; 15:2; 21:11,18,21). ఇది మన వజ్రాన్ని సూచించవచ్చు.

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి "సార్దియస్"**
**ఎస్ ఆర్ ఎస్ వి, టి ఇ వి "కార్నెలియస్"**
**ఎస్ జె బి "కెంపు"**

సార్దియస్ అనేది ఒక ఎర్ర రక్తవర్ణపు రాయి. ఇది ప్రధానయాజకుని రొమ్ముకవచనములో చెప్పబడిన చివరి రాయి. ఇది బహుశా యూదాజాతి మెస్సయ వంశములో దేవుడు మొదటి మరియు చివరివాడుగా చెప్పబడిన సాదృశ్యము కావచ్చు (ఇంద్రధనస్సు వర్ణము). ఈ రెండు రాళ్ళు అన్ని ఆభరణాలను కలిపి చెప్పడానికి పురాతన రచనలలో వ్రాయబడ్డాయి.

▣ **"మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించియుండెను"** ప్రధానయాజకుని రొమ్ముకవచనము మీద ఉంచడానికి యూదా కొరకు మరకతము ఉండేది. ఇంద్రధనస్సు యొక్క ఉద్ఘాటన ఎక్కువగా భావించబడింది అయితే ఇక్కడ ప్రధానమైన రెండు సూత్రాలు ఉన్నాయి.

1. కొంతమంది దీనిని ఆ.కా. 9:19లో నిబంధన రక్షణ మరియు తుఫాను ఆగిపోయిందనే గుర్తుగా ఇచ్చిన ఇంద్రధనస్సును సూచిస్తున్నట్లు భావిస్తున్నారు; తీర్పుల మధ్యలలో వాగ్దానము మరియు కృప ఉంటుంది.
2. మరికొంతమంది దీనిని యెహె. 1:28కి సంబంధించి, యెహోవా యొక్క మహిమకు చిహ్నామైనట్లు భావించారు.

ఇంద్రధనస్సు తీర్పుకు చిహ్నాంగా ఉందో లేక నిబంధనకు చిహ్నాంగా ఉందో స్పష్టముగా తెలియదు కానీ తెలిసినంతవరకు ఇది ఒక అసహజ ఇంద్రధనస్సు అయి ఉంది ఎందుకంటే ఇది పచ్చరంగులో ఉంది, కేవలము మామూలు కాంతికి వచ్చిన ప్రతిబింబముగా లేదు.

**4:4 "సింహాసనముచుట్టు ఇరువది నాలుగు సింహాసనములుండెను"** ఇరువది నాలుగు సింహాల కారణానికి చాలా వివాదాలు ఉన్నాయి.

1. కొంతమంది దీనిని 1 దిన. 24:7-19లో దావీదు ద్వారా ఉంచబడిన అహరోను యాజకత్వ క్రమానికి సంబంధించినదిగా చూస్తున్నారు
2. మిగిలిన కొందరు దీనిని 1 రాజులు 22:19; యెషయా 24:23; దాని. 7:9-10,26 లో ప్రస్తావించబడిన పరలోక ఆస్థానానికి ఒక సూచనగా చూస్తున్నారు
3. ఇంకా మరికొందరు దీనిని దేవుని ప్రజల సంపూర్ణతకు చిహ్నముగా ఉన్న పండ్రెండు గోత్రాలు, పండ్రెండు అపోస్తుల సంబంధించిన కలయికగా చూస్తున్నారు (చూ. ప్రక. 21:12,14)

ఈ సంఖ్య యూదా నిబంధన మధ్యకాల అంత్యకాల సాహిత్యాలలో కనిపించకపోవడము ఆశ్చరపరుస్తున్నది.

▣ **"ఇరువదినలుగురు పెద్దలు. . .కూర్చొండిరి"** ఈ పెద్దలు ఎవరో గుర్తించే విషయములో ఎప్పటకీ తర్కణలు ఉన్నాయి. రెండు ప్రధాన సిద్ధాంతాలు ఉన్నాయి

1. వారు విశ్వాసులకు ప్రాతినిధ్యము వహిస్తున్నారు:
    a. తెల్లటి వస్త్రాలు ధరించి ఉన్నట్లు చిత్రీకరణ (చూ. 1 కొరింథీ. 9:25; 1 థెస్స. 2:19; 2 తిమోతి 4:8; యాకోబు 1:12; 1 పేతురు 5:4)
    b. దూతలు కిరీటాలు ధరించి, సింహాసనాలు మీద కూర్చొండి ఉన్నట్లు ఎన్నడూ చెప్పబడలేదు (చూ. ప్రక. 4:4,10)
    c. ప్రత్యేకించి దూతలును కూడా కలుపుకొన్నట్లు ఉన్న పట్టికలు ఉన్నాయి (చూ. ప్రక. 5:11)
    d. వల్గేట్, పెషిట మరియు ఆ తరువాత టెక్ట్స్ రెసెప్టస్ ప్రక. 5:9-10లలో విమోచన గీతాలలో పెద్దలను కూడా కలుపుకొన్నాయి
2. వారు దూతలకు ప్రాతినిధ్యము వహిస్తున్నారు:
    a. దూతలు తెల్లటి వస్తాలు ధరిస్తారు (చూ. మత్తయి 28:3; యోహాను 20:12; మార్కు 16:5; అ.కా. 1:10; ప్రక. 15:6 మరియు దాని. 10:5,6)
    b. ఈ పెద్దలు ఎప్పుడూ ప్రక. 5:11,14లో వలె జీవరాసులుతో గుర్తించబడ్డాయి, మూడు వివిధ క్రమాల దూతల పట్టికగా కనిపిస్తుంది.
    c. పెద్దలలో ఒకరు బయలుపరచు దూతవలె ప్రవర్తిస్తున్నాడు (చూ. ప్రక. 5:5)
    d. యెషయా 24:23లో దేవునిన పరలోక ఆస్థాన గణాలు "పెద్దలు"గా పిలువబడ్డారు

e. ప్రక. 5:10 యొక్క పాఠ్యనిర్మాణాధారాలు పెద్ద మానవ విమోచన గీతములో తనను తాను చేర్చుకొనలేదు అని తెలియజేస్తున్నది

**ప్రత్యేక అంశము: పెద్ద (SPECIAL TOPIC: ELDER)**

▣ **"సువర్ణ కిరీటములు"** లేఖనాలలో ఎక్కడా దూతలు కిరీటాలు ధరించినట్లు చెప్పబడలేదు (దానియేలు 10లోని బలమైన దూతతో సహా). ప్రక. 9:7లో పాతాళములోని దయ్యాల సేనలు సువర్ణ కిరీటాలవంటివి ధరించినట్లు వివరించబడ్డాయి.

**4:5** "**ఆ సింహాసనములో నుండి మెరుపులును ధ్వనులును ఉరుములును బయలు దేరుచున్నవి"** ఇది నిర్గ. 19:16-16లో సీనాయి పర్వతము మీద దేవుని ప్రత్యక్షతతో ఆవరించిన శరీర అద్భుత దృశ్యాలను వివరిస్తున్న దానివలె ఉంది. ఈ వచనాలు దేవుని ప్రత్యక్షత (చూ. ప్రకటన 11:19) లేక తన తీర్పులు (చూ. ప్రక. 8:5; 16:18) లను తెలియజేస్తున్నాయి.

▣ **"ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి"** ఇది వేర్వేరు దీపములుగా (టార్చెస్) ఉన్నట్లున్నాయి, ఒక దీపములో ఏడు ఒత్తులు కాదు (చూ. నిర్గ. 25:25:37; జకర్యా 4:2). ఇవి సరిగ్గా దేవుని ప్రత్యక్షతను సూచిస్తున్న ఇతర "ఏడులు" లాగానే పనిచేస్తున్నాయి.

▣ **"అవి దేవుని యేడు ఆత్మలు"** ఇదే వచనము ప్రక. 1:4; 3:1 మరియు 5:6లలో కూడా ఉపయోగించబడింది. ఇది తరచూ 1:4ను ఆధారము చేసికొని ఉన్న పరిశుద్ధాత్మకు సూచనవలె విశ్లేషించబడింది. ఈ వచనము సంఘాలతో (ఏడు నక్షత్రాలు, ప్రక. 3:1; ఏడు దీపాలు, ప్రక. 4:5) లేక గొఱ్ఱెపిల్ల యొక్క సర్వశక్తిమంతము మరియు సర్వదృష్టిలతో సమీకృతము చేయబడినట్లుంది. ప్రత్యేక అంశము: ప్రక. 1:4లోని ఏడు ఆత్మలు చూడుము.

**4:6 "స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రమున్నట్లుండెను"** ఈ వచనాన్ని గురించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. ఇది దేవాలయములోని ఒక పెద్ద తొట్టిని సూచిస్తున్నది (చూ. 1 రాజులు 7:23; 2 దిన. 4:2-6)
2. ఇది నిర్గ. 24:9-10లో ఉన్న స్ఫటిక సముద్రము అంశమునకు సంబంధించి ఉంది
3. ఇది యెహె. 1:22,26; 10:1లోని దేవుని మోసుకపోతగిన సింహాసన రథములో ఒక భాగమై ఉంది
4. ఇది దేవుని పరిశుద్ధత నుండి వేరుచేయబడిన స్థితికి చిహ్నముగా ఉంది (చూ. ప్రక. 15:2).

ప్రక. 21:1లో ఈ సముద్రము తీసివేయబడింది, మానవాళి యొక్క పాపపు శాపము (చూ. ఆదికాండము 3) మరియు ఎడబాటు తీసివేయబడినట్లు ఇది తెలియజేస్తున్నది. ప్రక. 21:1లోని నోట్ చూడుము.

▣ **"నాలుగు జీవులు"** ఈ జీవులు ప్రక. 4:6-8లో వివరించబడ్డాయి. అవి యెహె. 1:5-10లోని కెరూబులు మరియు యెషయా 6:2,3లోని సెరాపుల యొక్క మిశ్రమము. రెక్కల మరియు ముఖాల సంఖ్యలు తేడాగా ఉన్నాయి అయితే ఇది దేవుని సింహాసనము చుట్టు ఉన్నఈ మానవ/జంతువుల/దూతల మిశ్రమ దృశ్యము (చూ. ప్రక. 4:6,8,9; 5:6,8,11,14; 6:1,3,5,7; 7:11; 14:3; 15:7; 19:4).

**ప్రత్యేక అంశము: కెరూబులు (SPECIAL TOPIC:*CHERUBIM* )**

▣ **"ముందు వెనుక కన్నులతో నిండిన"** బహుశా ఇది నాలుగు ముఖములలోని ప్రతిదాని కన్నులను లేక దేవుని సర్వదృష్టికి బైబిలు పరమైన సాదృశ్యములను సూచించవచ్చు (చూ. ప్రక. 4:8; యెహె. 1:18; 10:12).

**4:7 "సింహము. . .దూడ. . .మనిషి. . .పక్షిరాజు"** ఇది యెహె. 1:6,10 వచనాలను సూచిస్తున్నదని స్పష్టముగా తెలిసికోగలము. రబ్బీల సాహిత్యములో ఇవి దేవుని సృష్టి యొక్క విభిన్న క్రమాల యొక్క బలాల వలె పట్టికచేయబడ్డాయి. ఇరానియస్ (క్రీ.శ. 120-202) నాలుగు సువార్త గ్రంథకర్తలను గురించి చెప్పడానికి ఈ వేర్వేరు నాలుగు ముఖాలను ఉపయోగించాడు (సంఘ పరంపరలు చివరికి యోహాను, పక్షిరాజు; లూకా, మనుష్యుడు; మార్కు, ఎద్దు; మత్తయి, సింహము అని స్థిరపరచాయి) అయితే ఇది కేవలము ఊహాభావము మరియు అలంకారికము. ఈ మిశ్రమ జీవులు సాంకేతిక చిహ్నాలు, అక్షరాక్షర వాస్తవాలు కావు. పా.ని.లోని దేవుని సృష్టి క్రమాల నిర్వహణ ఉద్ఘాటన, మానవ మరియు జంతువుల మిశ్రమాలు లేవీపరంగా అపవిత్రమైనవి. ఇది వాస్తవిక విషయాల మరియు సంఘటనల చారిత్రాత్మక వృత్తాంతాల యధార్థాలు కావు అయితే అత్యున్నత, ఆత్మసంబంధిత సత్యాలను వివరించడానికి ఉన్నత సాంకేతిక సాహిత్యరకము కోరబడుతున్నది; ఈ పరంగా దేవుడు నిత్య నివాసి (8,9వచనాలు), పరిశుద్ధుడు (8వ. వచనము), మరియు సమస్త సృష్టికర్త (11వ. వచనము) వలె ఉన్నాడు.

**4:8 "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు"** ఈ జీవులు యెషయా. 6:2,3లోని సెరాపుల గీతాన్ని తిరిగి పాడుతున్నారు. ప్రకటన గ్రంథములో ఉన్న అనేక కీర్తనలలో ఇది మొదటి కీర్తన (చూ. 4:8,11; 5:9-10,12,13; 7:12; 11:17-18; 12:10-12; 15:3-4; 16:5-7; 18:2-8; 19:1-3, 6-7). తరచూ కీర్తనలు దర్శనాలను విశ్లేషించడానికి ఉద్దేశింపబడుతున్నాయి. గాజువంటి సముద్రము లాంటి మరొక గుర్తు, అత్యున్నత దేవుని పరిశుద్ధతకు హెబ్రీభాషలో తమబర్ధక స్థితిని చెప్పుతున్నట్లు పనిచేస్తుంది.

▣ **"ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి"** ఈ మూడు దేవునికి ఉన్న పా.ని. పేర్లు (చూ. ప్రక. 1:8):

1. ప్రభువు = యెహోవా (చూ. నిర్గ. 3:14; కీర్తన 103)
2. దేవా = *ఎలోహీమ్* (చూ. కీర్తన 104)
3. సర్వసృష్టికర్త = *ఎల్ షద్దాయి*, దేవునికి ఉన్న పితరుల పేరు (చూ. నిర్గ. 6:3)

ప్రక. 1:8లో **ప్రత్యేక అంశము: దేవుని పేర్లు** చూడుము **(SPECIAL TOPIC: NAMES FOR DEITY)**

▣ **"భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు"** ఈ వచనము పలుమార్లు వస్తున్న వచనము (చూ. ప్రక. 1:4; 4:8; ప్రక. 1:4లోని పూర్తినోట్స్ చూడుము). ఇది "ఉన్నవాడు" అనే క్రియనుండి వచ్చిన యెహోవా అనే దేవుని నిబంధన పేరు మీద ఉన్న ఒక పదవిన్యాసము. ఇదే సిద్ధాంతము ప్రక. 4:9 మరియు 10లలో "ఇప్పుడు ఎప్పుడు నివసించు వానికి" అని తిరిగి తిరిగి చెప్పబడుతున్నది (చూ. ప్రక. 10:6; 15:7).

**4:9-11** గ్రీకులో ఇది ఒకే వాక్యము, ఇది సింహాసాసీనుడు, నిత్యనివాసి అయిన వానికి చెల్లించవలసిన అత్యున్నత ఆరాధనను చూపుతుంది (చూ. కీర్తన 47; దాని. 4:34; 12:7). పరలోక సమూహాలు అని పిలువబడే దూతల ప్రత్యక్షతకు ఇది నీలిజాడగా ఉంది (చూ. 1 రాజులు 22:19; యోబు 1:6; దాని. 7:10) లేక యూదుల "దూతల ప్రత్యక్షత" కావచ్చు (అది., టొబిట్ 12:15).

**4:9 "జీవులు"** గ్రంథములో ఈ ఈ దూతల జీవులను గురించి తరచూ ప్రస్తావించబడింది (చూ. ప్రక. 5:6,8,14; 6:1; 7:11; 14:3; 15:7; 19:4).

**4:10 "తమ కిరీటములను ఆ సింహాసనము మీద వేసిరి"** దేవుడు స్తుతి మరియు గౌరవము పొందతగినవాడు అనే వారి గుర్తింపుకు ఇది ఒక చిహ్నమై ఉంది! వారి పొంది ఉన్న కిరీటాలకు కారణము ఏమైనా, వారికి ఇవ్వబడిన అధికారము దేవుని నుండి వచ్చినదే అని వారు గుర్తించారు!

**4:11 "నీవు సమస్తమును సృష్టించితివి"** పెద్దలు మరియు జీవులు దేవునిని ఒక సృష్టికర్త, స్థాపకుడు మరియు అన్నిటికి అనుగ్రహించువాడుగా స్తుతిస్తున్నారు. ఇది ఎలోహీమ్ పేరును ఇవ్వబడిన సిద్ధాంతపరమైన ఉద్ఘాటన (చూ. అదికాండము 1; యోబు 38-41; కీర్తన 104). ఈ అధ్యాయము దేవుని కార్యాలను వివరించాడానికి ఉపయోగించిన తన రెండు ముఖ్యమైన పేర్లకు ఉన్న సిద్ధాంతపరమైన అర్థాలను ఉపయోగించింది. క్రమేపీ బయలుపరచబడుతున్న యేసు సృష్టిలో దేవుని ప్రతినిధి అనే క్రొ.ని. విషయాన్ని ఇది స్పష్టము చేస్తున్నది (చూ. యోహాను 1:3; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:16 మరియు హెబ్రీ. 1:2).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 5:1-5**

**[1]మరియు లోపటను వెలుపటను వ్రాతకలిగి, యేడు ముద్రలు గట్టిగా వేసియున్న యొక గ్రంథము సింహా సనమునందు ఆసీనుడైయుండువాని కుడిచేత చూచితిని. [2]మరియు దాని ముద్రలు తీసి ఆ గ్రంథము విప్పుటకు యోగ్యుడైనవాడెవడని బలిష్ఠుడైన యొక దేవదూత బిగ్గ రగా ప్రచురింపగా చూచితిని. [3]అయితే పరలోకమందు గాని భూమిమీదగాని భూమిక్రిందగాని ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తి లేకపోయెను. [4]ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను యోగ్యుడెవడును కనబడనందున నేను బహుగా ఏడ్చుచుండగా [5]ఆ పెద్దలలో ఒకడు ఏడువకుము; ఇదిగో దావీదుకు చిగురైన యూదా గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయముపొందెనని నాతో చెప్పెను.**

**5:1 "సింహా సనమునందు ఆసీనుడైయుండువాని కుడిచేత చూచితిని"** దీనికి సరైన భాషీయము "ఆయన కుడిచేతి వైపున" అనే వచనము (లంస మరియు యాంప్లిఫైడ్ బైబిలు ద్వారా పెషిటా ఇంగ్లీషులోనికి తర్జుమా చేయబడింది). దేవుడు ఈ గ్రంధాన్ని పట్టుకొని ఉండాలనేది ఉద్దేశము కాదు కానీ ఎవరైనా దీనిని తీసికొని, తెరవాలని ఆయన దీనిని పట్టుకొని ఉన్నాడు.

దేవుని బలము మరియు అధికారాన్ని వివరించడానికి "ఆయన కుడి చేయి" అనే వచనము బైబిలుపరమైన ఒక మానవరూపకల్పన (ప్రక. 2:1లోని ప్రత్యేక అంశము చూడుము). దేవునికి శరీరము లేదు; ఆయన ఆత్మ సంబంధి (చూ. యోహాను 4:21), సృష్టింపబడిని వాడు, నిత్యుడు.

▣ **"గ్రంధము"** దీని గ్రీకు పదము "*బిబ్లియోన్*". ఆ తరువాత ఈ పదము ఒక కొడెక్స్ ను (గ్రంధము) సూచించడానికి ఉపయోగింపబడింది. రెండవ శతాబ్దము వరకు గ్రంధాలు అనేవి ఏవీ కనిపించలేదని దాదాపు వాఖ్యానకర్తలందరూ అంగీకరించారు కాబట్టి ఇప్పుడు మనకు ఇక్కడ ఉండేది ఒక పేపరస్ లేక చర్మపు చుట్ట (ఎన్ కె జె వి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి మరియు ఎన్ జె బి). ఈ గ్రంధము యొక్క అర్థము మీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి.

1. యెహె. 2:8-10; మరియు 10:8-11లలో మ్రొక్కుబడుల గ్రంధము అని ఉపయోగింపబడింది
2. ప్రజలు చదవడానికి ఇష్టపడిని గ్రంధము ఎందుకంటే దేవుడు వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనము కలుగజేశాడు (చూ. యెషయా 29:11; రోమా 11:8-10,25)
3. అంత్యకాలములోని సంఘటనలు (చూ. దాని. 8:26)

4. రోమీయుల వీలునామా లేక నిబంధన, ఇది సాంప్రదాయకంగా ఏడు ముద్రలతో సీలు వేయబడింది
5. జీవ గ్రంథము (చూ. దాని. 7:10; 12:1), ప్రకటన గ్రంథములో ఈ పేరు తరచూ ప్రస్తావించబడింది (చూ. 3:5; 17:8; 20:12,15)
6. పాత నిబంధన (చూ. కొలస్సీ. 2:14; ఎఫెసీ. 2:15)
7. I ఈనోకు 81:1,2 యొక్క పరలోకపు పలకలు.

నా ఉద్దేశములో #1, #2, లేక #3 దృక్పధాలు అన్నిటికన్నా బాగున్నాయి; మానవాళి గమ్యము మరియు దేవుని యొక్క చరిత్ర యొక్క పరిసమాప్తి యొక్క గ్రంథపు చుట్టగా ఉన్నది.

▣ **"మరియు లోపటను వెలుపటను వ్రాతకలిగి"** ప్రాచీన ప్రపంచములో ఇది చాలా అసాధారణమైన విషయము ఎందుకంటే యెహె. 2:8-10 మరియు జకర్యా 5:3లలో ఇది ప్రస్తావన చేయబడినప్పటికి, పెపరసుకు ఇరువైపులా వ్రాయడమనేది చాలా కష్టమైన పని. మానవాళి గమ్యము మరియు చరిత్రలపైన దేవుని యొక్క పరిపూర్ణ మరియు సంపూర్ణ ఆధీనతకు ఇది చిహ్నముగా ఉంది.

చుట్టలను వివరిస్తున్న ఈ రెండు అసమాపక క్రియలు (వ్రాయబడి, ముద్రవేయబడి) పరోక్షభూతకాల సకర్మక క్రియలుగా ఉన్నాయి. మొదటిది లేఖనాలు ఆత్మప్రేరితాల వలె వివరించాడానికి ఉపయోగింపబడిన ఒక ప్రత్యేక వ్యాకరణాత్మక నిర్మాణము (అది., యోహాను 6:45; 8:17; 10:34, మొ.). రెండవది గ్రంథపు చుట్ట కాపాడబడినది, భద్రపరచబడినది, దేవుని చేత కేటాయించబడింది అని తెలియజేయడానికి ఉన్న ఒక విధానము.

▣ **"యేడు ముద్రలు గట్టిగా వేసియున్న"** ఏడు ముద్రలు రావడానికి రెండు అవకాశాలు ఉన్నాయి.

1. ఆదికాండము 1వ. అధ్యాయము మొదలు ఏడు ఒక సంపూర్ణ సంఖ్యాగా తీసికొనబడింది, కాబట్టి ఇది పరిపూర్ణముగా ముద్రవేయబడింది.
2. రోమీయుల వీలునామాలు ఏడు ముద్రలతో సీలువేయబడ్డాయి.

ముద్రలు యజమాని యొక్క వేలిముద్ర కలిగిన ఒక చిన్న రంగుముద్ద, ఇది గ్రంథము లేక గ్రంథపుచుట్ట ఎక్కడ తెరవబడుతుందో అక్కడ ఉంచబడుతుంది (ప్రక. 7:2లోని ప్రత్యేక అంశము చూడుము). ప్రక. 6:1-8:1 వచనాల ప్రకారము ఈ ముద్రలు భూమి సాక్షిగా పగులగొట్టబడుతాయి, అయితే గ్రంథపు చుట్ట యొక్క అంశము ఈ సాహిత్య భాగములో బయలుపరచబడలేదు. నిజానికి, ఈ గ్రంథము యొక్క నిర్మాణములో, ఏడవ ముద్ర అయిన ఏడవ బూరను ఏడవ ముద్ర ప్రారంభిస్తున్నది.

**5:2 "బలిష్ఠుడైన యొక దేవదూత"** కొంతమంది దీనికి గాబ్రియేలు దూత పేరుతో శబ్దవిన్యాసము ప్రకారము సంబంధమున్నట్లు భావిస్తున్నారు, ఈ పేరు అర్థము "దేవుని యొక్క బలిష్టమైన వ్యక్తి" అని. మరొక బలిష్టమైన దూత ప్రక. 10:1 మరియు 18:21లో ప్రస్తావించబడింది. దూతల మధ్యర్తత్వము యూదా నిబంధనల మధ్యకాల అంత్య సాహిత్యములో సర్వసాధారణము.

▣ **"బిగ్గ రగా ప్రచురింపగా"** ఆయన సృష్టి మొత్తాన్ని ఉద్దేశించి చెప్పాడు.

▣ **"[4]ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను యోగ్యుడు"** "యోగ్యుత" అనేది ఒక వాణిజ్యముకు సంబంధించి, ఒక తక్కెడ తూకాలకు ఉపయోగింపబడే పదము. ఇది రాను రాను "ఏదైతే దానికి సంబంధించినదో" అనే అర్థానిచ్చింది. తక్కెడకు ఒక వైపు పెట్టిన బరువు మరో వైపు పెట్టిన బరువుకు సమానముగా ఉండాలి. ఇది అనుకూల భావము మరియు వ్యతిరేక భావముతో కూడా ఉపయోగిస్తారు. ఇక్కడ పాపరహితుడైన రక్షకుని అంచనావేయలేని విలువను తెలియజేస్తున్నది. విమోచన కార్యభారానికి యేసు ఒక్కడు మాత్రమే తూగతగిన వాడు. యేసు ఒక్కడు మాత్రమే లక్షప్రాప్తికి తూగతగిన వాడు (చూ. ప్రక. 5:7, 9-10,12).

**5:3 "అయితే పరలోకమందు గాని భూమిమీదగాని భూమిక్రిందగాని ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తి లేకపోయెను"** దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి దేవదూతలైనా లేక మానవులైనా సమర్థులు కాదని ఇది తెలియజేస్తున్నది! తిరుగుబాటు దారుడు అందరీని ప్రభావితము చేశాడు! సృష్టి తనకు తాను సహాయము చేసికోలేని స్థితికి వెళ్ళిపోయింది! యోగ్యులెవ్వరూ లేకపోయారు!

**5:4 "నేను బహుగా ఏడ్చుచుండగా"** ఇది ఒక కార్యము ప్రారంభించబడడము లేక గత కార్యాన్ని మళ్ళీ చేయడాన్ని తెలియజేస్తున్న ఒక అన్యదతన పరోక్షభూతకాల కాలమాన క్రియ. ఇది ప్రాచీన తూర్పుప్రాంతము వాడుకలో ఉన్న "గట్టిగా రోదించుట" అనే అర్థాన్నిస్తున్నది.

**5:5 "[5]ఆ పెద్దలలో ఒకడు. . .నాతో చెప్పెను"** ఇక్కడ దానియేలు గ్రంథములో చెప్పబడినట్లు, పెద్దలలో ఒకడు దేవదూత యొక్క మధ్యర్త పాత్రను పోషిస్తున్నట్లు చూస్తున్నాము. ప్రక. 4:4లోని ప్రత్యేక అంశము: పెద్ద (SPECIAL TOPIC: ELDER) చూడుము.

▣ **"ఏడవకుము"** ఇది సహజముగా ఇప్పటికే కొనసాగుతున్న కార్యాన్ని ఆపడము అనే అర్థానిచ్చు వ్యతిరేక అసమాపక క్రియతో కలిసి ఉన్న ఒక వర్తమాన అన్యదతన భూతకాలము.

▣ **"యూదా గోత్రపు సింహము"** ఇది ఆ.కా. 49:9-10ని సూచిస్తున్నది (చూ. II ఎస్డ్రాస్ 12:31,32). మెస్సయ యూదా గోత్రము నుండి వచ్చిన జయించే సింహము (రాజు).

▣ **"దావీదుకు చిగురైన"** ఇది 2 సమూయేలు 7, మరి ముఖ్యముగా యెషయా 11:1-10ని సూచిస్తున్నది. ఇదే రాచరిక దావీదు వంశ మెస్సయ అనే భావము యిర్మియా 23:5; 33:5 మరియు ప్రక. 22:16లలో ఉంది

▣ **"జయము పొందెను"** ఇది సంపూర్తి చేయబడిన వాస్తవము అని తెలియజేస్తున్న ఒక యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ (అది., కల్వరి మరియు ఖాళీ సమాధి). సింహము తన సొంత శక్తితో జయించదు కానీ తన త్యాగపూరిత అర్పణతో జయిస్తున్నదనే విషయాన్ని గమనించండి (చూ. ప్రక. 5:6).

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 5:6-10

**[6]మరియు సింహాసనమునకును ఆ నాలుగు జీవులకును పెద్దలకును మధ్యను, వధింపబడినట్లుండిన గొఱ్ఱపిల్ల నిలిచియుండుట చూచితిని. ఆ గొఱ్ఱపిల్లకు ఏడు కొమ్ములును ఏడు కన్నులు నుండెను. ఆ కన్నులు భూమి యందంతటికి పంపబడిన దేవుని యేడు ఆత్మలు. [7]ఆయన వచ్చి సింహాసనమునందు ఆసీనుడైయుండువాని కుడిచేతిలో నుండి ఆ గ్రంథమును తీసికొనెను. [8]ఆయన దానిని తీసి కొనినప్పుడు ఆ నాలుగుజీవులును, వీణలను, ధూప ద్రవ్య ములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱపిల్ల యెదుట సాగిల పడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు. [9]ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని, [10]మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు.**

**5:6 "గొఱ్ఱెపిల్ల నిలిచియుండుట"** ఈ గొఱ్ఱెపిల్ల బలి (అది., చిన్న గొఱ్ఱెపిల్ల, అర్నియన్) యేసు క్రీస్తు యొక్క ప్రత్యామ్నాయ బలి మరియు పునరుత్థానాలను చిత్రీకరిస్తున్నది. ప్రకటన గ్రంథమంతా గొఱ్ఱెపిల్ల ప్రస్తావించబడింది (ప్రక. 5:6,8,12,13; 6:1,16; 7:9,10,14,17; 12:11; 13:8; 14:1,4 (రెండుసార్లు), 10; 15:3; 17:14; 19:7,9; 21:9, 14,22,23,27; 22:1,3). బలియర్పణ అనే సాదృశ్యము ఈ కింది వాటి నుండి వచ్చింది

1. పస్కా యొక్క గొఱ్ఱెపిల్ల (నిర్గమకాండము 12)
2. ప్రతిదినము ఉదయము మరియు సాయింతరము బలి ఇస్తున్న గొఱ్ఱెపిల్లలో ఒకటి (కొనసాగుతున్న, చూ. నిర్గ. 29:38-46; సంఖ్యా. 28:3,6,10,23,31; 29:11,16,19,22,25,28,31,34,38)
3. యెషయా 53:7 లేక యోహాను 1:7,29లలోని చంపబడుతున్న గొఱ్ఱెపిల్ల

ఈ సాదృశ్యము రెండు విభిన్న భావాలతో యేసు కొరకు ఉపయోగించబడింది: (ఎ) ఒక అపరాధ బలియర్పణ లాగా మరియు (బి) జయించిన వానిలాగా (అలాగే యూదుల అంత్యకాల సాహిత్యములో కూడా కనుగొనవచ్చును, చూ. I ఈనోక్ 90:9; యోసేపు నిబంధన 19:8-9). క్రొ.ని.లో యోహాను 1:29,36లో బాప్తిస్మమిచ్చు యోహాను మరియు ప్రకటన 5:6,8,12,13; 61:1లో వీరు మాత్రమే యేసును ఒక "గొఱ్ఱెపిల్ల" వలె సూచించారు (పౌలు 1 కొరింథీ. 5:7లో ఈ పదాన్ని ఉపయోగించకనే భావాన్ని నొక్కిచెప్పాడు).

▣ **"వధింపబడినవాడవై"** ఆయన మరణించాడు కానీ ఇప్పుడు సజీవుడై ఉన్నాడు. మెస్సయ పునరుత్థానము సముద్ర మృగము ద్వారా వ్యంగ్యముగా చెప్పబడెను (చూ. ప్రక. 13:3).

▣ **"ఏడు కొమ్ములును ఏడు కన్నులు నుండెను"** మొదటి పదము అధికారాన్ని లేక సర్వశక్తిమంతాన్ని సూచిస్తున్నది (చూ. నిర్గ. 27:2; 29:12; ద్వితీ. 33:17; 2 దిన. 18:10; కీర్త. 112:9; 132:17; యిర్మీయా 48:25; యెహె. 29:21; జకర్యా 1:18-21) రెండవ పదము దేవుని సర్వజ్ఞతను సూచిస్తున్నది (చూ. ప్రక. 4:6,8; యెహె. 1:18; 10:12; జకర్యా 3:9 మరియు 4:10). ఈ సాంకేతికత దాని. 7:13-14లో ఉన్నటువంటిదే.

▣ **"దేవుని యేడు ఆత్మలు"** ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము మరియు ప్రక. 4:5లోని నోట్ చూడుము.

**5:8 "ఆయన దానిని తీసి కొనినప్పుడు ఆ నాలుగుజీవులును,. . . ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱెపిల్ల యెదుట సాగిల పడిరి"** ఇది ప్రకటన గ్రంథము యొక్క ముఖ్య సారాంశమైన గొఱ్ఱెపిల్ల యొక్క ఆరాధన అలాగే దేవుని యొక్క ఆరాధనను (చూ. ప్రక. 5:13) తెలియజేస్తున్నది.

▣ **"ధూప ద్రవ్య ములతో నిండిన సువర్ణపాత్రలు. . . పరిశుద్ధుల ప్రార్థనలు"** బైబిళ్ళ మధ్యకాల యూదుల సాహిత్యాలలో దేవదూతలు దేవుని దగ్గరకు ప్రార్థనలను క్రమంగా తీసికెళ్లే రాయబారులు (చూ. టొబిట్ 12:15; III బరూచ్ 11). ప్రార్థనకు ప్రాతినిధ్యంగా ఉన్న సుగంధము యొక్క భావము లేఖనాలలో అనేకసార్లు ఉపయోగింపడింది (చూ. ప్రక. 8:3-4; కీర్త. 141:2; లూకా 1:10).

▣ **"పరిశుద్ధులు"** 3వ. అధ్యాయము తరువాత "సంఘము" అనే మాట కనిపించకపోయినా, "పరిశుద్ధులు" అనే భావము పుస్తకమంతా లేకపోయినా దేవుని ప్రజలను ఇది సూచిస్తూనే ఉంది. విశ్వాసులను "పరిశుద్ధులు" అని పిలవడము ప్రకటన గ్రంథములో సర్వసాధారణము (చూ. ప్రక. 8:3-4; 11:18; 13:7,10; 14:12; 16:6; 17:6; 18:20,24; 19:8 మరియు 20:9).

[ప్రత్యేక అంశము: పరిశుద్ధులు (SPECIAL TOPIC: SAINTS)]

**5:9-10** సర్వనామము "మా యొక్క" అనే దానికి సంభందించి గ్రీకు చేతివ్రాతలలో విభిన్న ప్రాముఖ్యతలు సంతరించుకొని ఉన్నాయి. ప్రక. 5:9లో సర్వనామము "మనము"అని ఎన్ కె జె విలో, ప్రక. 5:10లో "మమ్ములకు దేవునికి విమోచించాడు," అని మరియు ప్రక. 5:10లో "మన దేవుడు మనలను రాజులుగాను, యాజకులుగాను చేసెను" అని ఉంది. చాలా ఆధునిక తర్జుమాలలో (ఎన్ ఎ ఎస్ బి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి, ఎన్ జె బి) రెండు వచనాలలో కూడా "మన" అనే పదాన్ని తొలిగించాయి. ఒకవేళ రెండు వచనాలలో "మనము" అనే పదము వచ్చి ఉంటే, అప్పుడు యేసు యొక్క బలియాగ మరణము ఇరువది నాలుగు మంది పెద్దలను కలుపుకొని ఉంది, వీరు దేవదూత జీవులుగా కనిపిస్తున్నారు. బైబిలులో ఎక్కడగానీ యేసు యొక్క మరణము దేవదూతల విమోచనకు సంబంధించి లేదు. అలాగే ప్రక. 5:10 లోని "వారి" (ఆలోస్) ప్రత్యక్షత వ్యాకరణపరంగా "మనము" అనేది అసలు పదము కాదని త్రోసిపుచ్చింది. ది యునైటెడ్ బైబిల్ సొసైటీ నాల్గవ ముద్రణ ఈ రెండు బహువచన సర్వనామాలను త్రోసిపుచ్చడానికి "సరైనదే" అనే రేటింగ్ ఇచ్చింది.

**5:9 "క్రొత్తపాట పాడుదురు"** పా.ని.లో కొత్త పాటకు అనేక సూచనలు ఉన్నాయి (చూ. కీర్త. 33:3; 40:3; 98:1; 144:9; 149:1 మరియు యెషయా 42:10). పా.ని.లో ప్రతి ప్రధాన సంఘటలో దేవుని కార్యాలను స్తుతించడానికి దేవుని ప్రజలు క్రొత్తపాట పాడాలని ప్రోత్సహింపబడ్డారు. విశ్వాసులందరి తరుపున మెస్సయ మరియు మెస్సయ విమోచన పనిలో దేవుడు తనను తాను బయలుపరచుకొనే దాన్ని గురించి పాడిన అద్భుతమైన పాట ఇది (చూ. ప్రక. 5:9,12,13; 14:3).

యెషయా 42:66లో "క్రొత్త" విషయాలు అనే ఉద్ఘాటన ఒక కొత్త యుగము యొక్క లక్షణముగా ఉంది.

1. "క్రొత్త విషయాలు," యెషయా 42:9
2. "క్రొత్త పాట," యెషయా 42:10
3. "ఏదైనా క్రొత్తవి చేయడము," యెషయా 43:19
4. "క్రొత్త విషయాలు," యెషయా 48:6
5. "కొత్త పేరు," యెషయా 62:6
6. "కొత్త ఆకాశము కొత్త భూమి," ప్రక. 65:17; 66:22

ప్రకటన గ్రంధములో కూడా అనేక "క్రొత్త విషయాలు" చెప్పబడ్డాయి

1. "క్రొత్త యెరూషలేము," ప్రక. 3:12; 21:2
2. "కొత్త పేరు," ప్రక. 2:17; 3:12
3. "కొత్త పాట," ప్రక. 5:9,10,12,13; 14:3
4. "కొత్త ఆకాశము మరియు కొత్త భూమి," ప్రక. 21:1

▣ **"నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు"** ఈ కొత్త పాట (ప్రక. 5:9-10) కి గొఱ్ఱెపిల్ల యొక్క యోగ్యతను ఐదు రెట్ల వివరణను కలిగి ఉంది.

1. ప్రత్యామ్నాయ మరణము (చూ. ప్రక. 5:6,9,12; 13:8; 1 పేతురు 1:18-19)
2. విమోచన క్రయదనము చెల్లించెను (చూ. ప్రక. 5:9; 14:3-4; మార్కు 10:45; 1 కొరింథీ. 6:19-20; 7:23; 1 తిమోతి 2:6)
3. ప్రతిజాతిలో నుండి మనుష్యులను కొన్నాడు (చూ. ప్రక. 5:9; 7:9; 14:6)
4. విశ్వాసులను యాజకరాజ్యముగా చేశాడు (చూ. ప్రక. 1:6; 5:10)
5. వారు ఆయనతో పాటు పరిపాలన చేస్తారు (చూ. ప్రక. 3:21; 5:10; 20:4)

▣ **"ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను"** ఇది పలుమార్లు వస్తున్న విశ్వజనీన యొక్క సాదృశ్యము (చూ. ప్రక. 7:9; 11:9; 13:7; 14:6). బహుశా ఇది దాని. 3:4,7లకు నీలినీడ కావచ్చు.

▣ **"నీ రక్తమిచ్చి. . . దేవునికొరకు మనుష్యులను కొని"** ఇది ఖచ్చితంగా దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క ప్రత్యామ్నాయ బలిని సూచిస్తున్నది. యేసు ఒక పాపము కొరకు బలి అనే భావము ప్రకటన గ్రంధము యొక్క ముఖ్యాంశము (చూ. ప్రక. 1:5; 5:9,12; 7:14; 12:11; 13:8; 14:4; 15:3; 19:7; 21:9,23; 22:3) అలాగే ఇది క్రొ.ని. యొక్క ముఖ్యాంశముగా కూడా ఉంది (చూ. మత్తయి 20:28; 26:28; మార్కు 10:45; రోమా 3:24-25; 1 కొరింథీ. 6:20; 7:23; 2 కొరింథీ. 5:21; గలతీ. 3:13; 4:5; ఎఫెసీ. 1:7; ఫిలిప్పీ. 2:8; 1 తిమో. 2:6; తీతు 2:14; హెబ్రీ. 9:28; మరియు 1 పేతురు 1:18-10).

**ప్రత్యేక అంశము: విమోచన క్రయధనము/విమోచన (SPECIAL TOPIC: RANSOM/REDEEM)**

**5:10 "వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివిక"** ఇది నిర్గ. 19:6 మరియు యెషయా 61:6లకు ఒక సూచనగా ఉంది. ఈ భాషాపదము ఇప్పుడు దేవుని క్రొత్త ప్రధాన ఆజ ప్రజలైన సంఘమునకు ఉపయోగింపబడుతున్నది (చూ. ప్రక. 1:6; 20:6; 1 పేతు. 2:5,9) ప్రక. 1:6లోని నోట్ చూడుము.

▣ **"వారు భూలోకమందు ఏలుదురని"** కొంతమంది తర్జుమాదారులు దీనిని భౌష్యత్తు భావముగా మరికొంతమంది దీనిని ప్రస్తుత యధార్థతగా చూశారు. గ్రీకు చేతివ్రాతలలో ఎమ్ ఎస్ ఎస్ א, పి మరియు ఎమ్ ఎస్ ఎ (అలగ్జాండ్రినస్) లో వర్తమాన కాలముల తేడాలు ఉన్నాయి. ఒకవేళ ఇది వర్తమాన కాలములో ఉంటే, ఇది రోమా రోమా 5:17 మరియు ఎఫెసీ 2:6లకు సమానముగా ఉంది. ఒకవేళ ఇది భౌష్యత్తు అయితే అప్పడు ఇది క్రీస్తుతో పాటు దేవుని యొక్క ప్రజల పరిపాలనుతో వ్యవహరించే అవకాశముంది (చూ., మత్తయి 19:28; లూకా 22:30; 1 కొరింథీ. 4:8; 2 తిమోతి 2:12; ప్రక. 3:21;5:10). ఈ భౌష్యత్తు పరిపాలన కూడా రెండు విధాలుగా చూడబడుతున్నది.

1. ప్రకటన 20:4, 6లలో ఇది ఒక వెయ్యేళ్ళ పరిపాలనను సూచిస్తున్నది
2. ప్రకటన 22:5లో ఇది ఒక నిత్యపరిపాలనను సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది (చూ. కీర్త. 145:13; యెషయా 9:7; దాని. 2:44; 7:14,18,27)
3. బహుశా వెయ్యేళ్ళ పరిపాలన నిత్యపరిపాలనకు ఒక చిహ్నము కావచ్చు

యు ఎస్ బి[4] భౌష్యత్తు భావానికి "ఎ" రేటింగ్ (సరైన) ఇచ్చింది.

**ప్రత్యేక అంశము: దేవుని రాజ్యములో పరిపాలించుట (SPECIAL TOPIC: REIGNING IN THE KINGDOM OF GOD)**

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 5:11-14**

**[1]మరియు నేను చూడగా సింహాసనమును జీవులను, పెద్దలను ఆవరించి యున్న అనేక దూతల స్వరము వినబడెను, వారి లెక్క కోట్లకొలదిగా ఉండెను. [12]వారు వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి. [13]అంతట పరలోకమందును భూలోకమందును భూమి క్రిందను సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలోనున్న సర్వమును సింహాసనాసీనుడై యున్నవానికిని గొఱ్ఱెపిల్లకును స్తోత్ర [4]ఆ**

**నాలుగు జీవులుఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి.**

**5:11 "అనేక దూతలు"** ఈ వచనము మూడు గుంపుల దూతలను పట్టికచేసింది: (1) అనేక దూతలు (వేలవేల మంది); జీవులు (నాలుగు); లేక (3) పెద్దలు (ఇరువది నాలుగు).

▣ **"వారి లెక్క కోట్లకొలదిగా ఉండెను, వారి లెక్క కోట్లకొలదిగా ఉండెను"** ఇది దాని. 7:10లోని పరలోక న్యాయస్థానమునకు ఒక సూచనగా కనిపిస్తున్నది (ప్రక. 5:1లోని నోట్ చూడుము).

ఈ వచనములో దేవదూతల క్రమములో గొఱ్ఱెపిల్లకు ఏడు లక్షణాలు ఇవ్వబడ్డాయి:

1. బలము
2. గొప్పతనము
3. జ్ఞానము
4. బలము
5. గౌరవము
6. మహిమ
7. ధన్యత

ఈ లక్షణాలు బహుశా 1 దిన. 29:10-12 నుండి వచ్చి ఉండవచ్చు, గ్రీకు చేతివ్రాతల పరంపరలలో మత్తయి 6:13లోని ప్రభుప్రార్థనకు ఒక ప్రార్థనాప్రకరణ ముగింపుకు ఒక పా.ని. ఆధారము కావచ్చు.

ఎన్ ఎ ఎస్ బి స్టడీ బైబిలు (పే. 1855) దేవుని స్వభావలక్షణాలు ప్రక. 4:11లో మూడుతో, తరువాత ప్రక. 5:13లో నాలుగుతో, చివరికి ప్రక. 5:12 మరియు 7:12లో ఏడుతో కలుపుతూ నోట్స్ ఇచ్చింది. అంత్యకాల సాహిత్యము తరచూ సాంకేతిక సంఖ్యలను ఉపయోగించే అత్యున్నత నిర్మాణ ప్రక్రియ అని గమనించండి.

**5:13** ప్రక. 5:13లోని జ్ఞానమున్న మానవ సృష్టియంతా (బహుశా పెద్ద గాయకుల బృందము కాగల అవకాశముంది), మానవాళి (సజీవులు మరియు మృతులు) తండ్రి మరియు కుమారుని నాలుగంతల ఆశీర్వాదాలతో ఆశీర్వదించారు మరియు సింహాసనము చూట్టూ ఉన్న దూతగణాల క్రమము (నాలుగు జీవులు మరియు ఇరువది నాలుగు పెద్దలు) ఆశీర్వాదాన్ని ఉద్ఘాటించారు (చూ. ప్రక. 5:14).

**5:14 "ఆమెన్"** ఇది నాలుగు సింహాసానాల దేవదూతల ఉద్ఘాటనగా ఉంది (నాలుగు జీవులు). ప్రక. 1:6 లోని ప్రత్యేక అంశము చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 4 మరియు 5 అధ్యాయాలు ఈ గ్రంధము యొక్క ముఖ్య ఉద్దేశానికి ఎలా సరిపోతున్నాయి?
2. 4 మరియు 5 అద్యాయాల సాహిత్య ప్రక్రియ ఏమిటి?
3. యోహాను తన ఊహాభావాన్ని ఏ ఆధారము నుండి తీసికొన్నాడు?
4. పెద్దలు ఎవరు?
5. ప్రక. 4:7-10లో చెప్పబడిన జీవులు కెరూబులా లేక సెరాబులా?
6. 5వ. అధ్యాయములో కనుగొనబడిన మెస్సయా యొక్క పా.ని. బిరుదులను పట్టిక చేయండి.
7. ప్రక. 5:9 మరియు 10 లలో కనుగొనబడిన మెస్సయ యొక్క యోగ్యతను గురించిన ఐదింతల వివరణను పట్టిక చేయండి.

# ప్రకటన 6:1-7:17

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎన్ కె జె వి | ఎన్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎన్ జె బి |
|---|---|---|---|---|
| ముద్రలు | మొదటి ముద్ర: జయశీలుడు | మొదటి ఆరు ముద్రలను తెరచుట | ముద్రలు | గొఱ్ఱెపిల్ల ఏడు ముద్రలను పగులగొట్టుట |
| 6:1-2 | 6:1-2 | 6:1-2 | 6:1-2 | 6:1-2 |
| | రెండవ ముద్ర: భూమి మీద వివాదము | | | |
| 6:3-4 | 6:3-4 | 6:3-4 | 6:3-4 | 6:3-4 |
| | మూడవ ముద్ర: భూమి మీద ఎద్దడి | | | |
| 6:5-6 | 6:5-6 | 6:5-6 | 6:5-6 | 6:5-6 |
| | నాల్గవ ముద్ర: భూమి యంతట మరణము | | | |
| 6:7-8 | 6:7-8 | 6:7-8 | 6:7-8 | 6:7-8 |
| | ఐదవ ముద్ర: మరణించిన వారి ఏడ్పు | | | |
| 6:9-11 | 6:9-11 | 6:9-11 | 6:9-11 | 6:9-11 |
| | ఆరవ ముద్ర: అంతరిక్షములో అవాంతరాలు | | | |
| 6:12-17 | 6:12-17 | 6:12-17 | 6:12-17 | 6:12-17 |
| ఇశ్రాయేలీయుల 144,000 ముద్రలు | ఇశ్రాయేలీయుల ముద్రలు | ఒక ఉపనాట్యము | ఇశ్రాయేలీ ప్రజల 144,000 | దేవుని సేవకులు భద్రపరచపడుతారు |
| 7:1-8 | 7:1-8 | 7:1-8 | 7:1-8 | 7:1-8 |
| ప్రతిజాతి నుండి వచ్చిన జనసమూహాలు | గొప్ప హింసనుండి వచ్చిన జనసమూహాలు | | లెక్కింపలేని జనసమూహము | పరిశుద్ధలకు బహుమానము |
| 7:9-12 | 7:9-12 | 7:9-12 | 7:9-12 | 7:9-12 |
| 7:13-17 | | 7:13-17 | 7:13 | 7:13-17 |
| | | | 7:14ఎ | |
| | | | 7:14బి-17 | |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ పాఠ్యభాగము సందర్భానుచితంగా 4 మరియు 5 అధ్యాయాలకు సంబంధించి ఉంది. 4 మరియా 5 అధ్యాయాలు పరలోకములోని సంఘటనలను వివరిస్తుండగా, ప్రక. 6:1-8:1 భూమి మీద దేవుడు వెల్లడించు తీర్పులను వివరిస్తున్నాయి. వాస్తవానికి ప్రక. 4:1-16:21 ఒకే సాహిత్య భాగాన్ని నిర్మిస్తున్నాయి.

B. మొదటి రౌతు (చూ. ప్రక. 6:2) ఎవరో గుర్తించడము కష్టము అయితే ఇది దుష్టునికి ఒక చిహ్నముగా ఉందని ఊహించవచ్చు, నలుగురు రౌతులు పతనమైన, ప్రతికూల లోకములో (చూ. మత్తయి 24:6-7) విశ్వాసులు ఎదుర్కొనే హింసలకు ఒక చిహ్నముగా ఉన్నారు. "ఉపద్రవముల" (త్లిప్సిస్) అనే పదము ఏకరీతిగా ఉపయోగించబడి, అవిశ్వాసుల ద్వారా క్రైస్తవులకు కలుగు హింసల కొరకు మాత్రమే ఉపయోగింపబడింది.

   ఆరవ ముద్ర ప్రక. 6:12లో ప్రారంభించబడింది, ఇది అవిశ్వాసుల యెడల దేవుని ఉగ్రతను తెలియజేస్తున్నది. విశ్వాసులు దేవుని ఉగ్రత (*ఓర్జ్*, చూ. ప్రక. 6:16)ను తప్పింపబడ్డారు, అయితే వారు అవిశ్వాస లోకము యొక్క శ్రమ, క్రోధాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

C. ఈ భాగములో వ్యాఖ్యానించడాని మూడు ప్రధాన సమస్యలు ఉన్నాయి.
   1. ముద్రలు, బూరలు, పాత్రలు చరిత్రలో ఎలా ఒకదానితో మరొకటి సంబంధము కలిగి ఉన్నయి.
   2. ప్రక. 7:4 వచనములోని 144,000 ఎవరు వారు ప్రక. 7:9లో చెప్పబడిన రెండవ గుంపుకు ఎలా సంబంధించి ఉన్నారు
   3. ప్రక. 7:14 లోని గుంపు ఏ కాలములోని శ్రమలు మరియు ఏ రకమైన శ్రమలను సూచిస్తున్నాయి

### పదము మరియు పదబంధాల అధ్యయం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:1-2**

**[1]ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అని ఉరుమువంటి స్వరముతో చెప్పుట వింటిని. [2]మరియు నేను చూడగా, ఇదిగో ఒక తెల్లనిగుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు విల్లుపట్టుకొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీట మియ్యబడెను; అతడు జయించుచు, జయించుటకు బయలు వెళ్లెను**

**6:1 "ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు"** ఈ వచనము 5 మరియు 6 అధ్యాయాల మధ్య ఉన్నసంబంధాన్ని తెలియజేస్తున్నది. ఈ ముద్రలు గ్రంధము చదవముందే విప్పబడ్డాయి, చాలామంది విశ్లేషకులు దీనిని ప్రతి యుగములో వచ్చే సమస్యలకు ప్రాతినిధ్యంగా చెప్పబడ్డాయని భావిస్తున్నది (చూ. మత్తయి 24:6-12). ఏది ఏమైనా, తీర్పు యొక్క ఒరవడి పెరుగుతున్నందువల్ల, దీనిని కొంతమంది అంత్యకాలానికి సిద్ధబాటుగా పరిగణిస్తున్నారు. ఇక్కడే ఈ రాజ్యము దేనికి సంబంధించినది, వర్తమానమా లేక భౌష్యత్తా అన్న రెండింటి మధ్య వ్యాఖ్యాన ఒత్తిడి తలెత్తుతున్నది. క్రొ.ని.లో "ఇప్పుడే" మరియు "ఇంకా కాదు" అనే రెండింటి మధ్య ప్రవాహితము ఉంది. ప్రకటన గ్రంధము తనకు తానే ఈ ఒత్తిడిని ఉదహరిస్తున్నది. ఇది మొదటి శతాబ్ధములో (ప్రతి శతాబ్ధము) శ్రమలకు గురైన విశ్వాసులకు వ్రాయబడింది, అయినప్పటికి ప్రవచనాత్మకంగా చివరి తరములోని విశ్వసులను ఇది ఉద్దేశిస్తున్నది. ప్రతి యుగములోను శ్రమలు రావడము సర్వసాధారణము!

ఏడవ ముద్ర ఏడు బూరలు మరియు ఏడవ బూర ఏడు పాత్రలుగా ఉన్నాయి. గమనించినట్లు, ప్రతిది మునుపటి దాని కంటె ఎక్కువ తీవ్రముగా ఉంది. మొదటి రెండు విమోచనను ఉద్దేశిస్తున్నాయి. ప్రధానంగా అవి కేలవలం అవిశ్వాసులు మారుమనస్సు పొందని దానిపట్ల దేవుని తీర్పును సూచిస్తున్నాయి, కాబట్టి చివరి వృత్తము (అది., పాత్రలు) పశ్చాత్తాపానికి అవకాశము లేదు, కేవలము తీర్పు మాత్రమే! అయితే నాకైతే ఆరవ ముద్ర మరియు ఆరవ బూర యుగాంతాన్ని వివరిస్తున్నట్లు అనిపిస్తున్నది. కాబట్టి, ఇవి ప్రకృతిలోని సమకాలికాలే తప్ప ఒకదాని తరువాత మరొకటి క్రమంగా జరుగుతాయని కాదు.

ఒక రెండవ రాకడ మూడు సార్లు వివరించబడింది, ముద్రలు ముగింపు (చూ. ప్రక. 6:12-17) మరియు బూరల ముగింపు (చూ. ప్రక. 11:15-18)లలో చెప్పబడింది. ప్రక. 16:17-21 లోనిన పాత్రల ముగింపులో కాదు. మళ్ళీ ప్రక. 19:11-21లో చెప్పబడింది. ఈ గ్రంధము యొక్క నిర్మాణ విధానము ఇది. ఇది అనేక కార్యాలు కలిగిన అంత్యకాల డ్రామా! ప్రకటనకు పరిచయము, సి చూడండి.

▣ **"ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అని ఉరుమువంటి స్వరముతో చెప్పుట వింటిని"** నాలుగు జీవులు, పెద్దలు లాగా, దేవదూతల స్థాయిల సృష్టి. ఉరుము వంటి ఈ స్వరము ప్రక. 14:2 మరియు 19:6లలో కూడా చెప్పబడింది.

▣ **"రమ్ము"** ఈ పదానికి "రమ్ము" లేక "ముందుగు సాగు" అనే అర్థాలు కలిగి ఉంది. పురాతన గ్రీకు అనధికార చేతివ్రాత సినైటకస్ (א) దీనికి "మరియు చూడుము" అని జతచేసింది (చూ. కె జె వి, ఎన్ కె జె వి, ఇది యోహానును సూచిస్తున్నది), అయితే అలగ్జాండ్రినస్ (ఎ) లో కేవలము "రమ్ము" అని మాత్రమే ఉంది (ఇది నాలుగు గుర్రాలను సూచించవచ్చు). యు బి ఎస్[4] ఈ క్లిష్ట పదానికి "బి" రేటింగ్ (దాదాపు సరైనది) ఇచ్చింది. ఈ సందర్భాన్ని బట్టి ఈ ఆదేశము (వర్తమాన ప్రార్ధనార్ధకము) యోహాను లేక సంఘమును సూచించ లేదు, కానీ నాలుగు రౌతులను సూచిస్తున్నది (చూ. ప్రక. 6:3,5,7).

**6:2 "నేను చూడగా, ఇదిగో ఒక తెల్లనిగుఱ్ఱము కనబడెను"** ఈ సందర్భము జకర్యా 1:8 (ఏడు గుర్రాలు) మరియు జకర్యా 6:1-8 (నాలుగు రథాలు) లకు సూచనగా ఉంది. ఈ రౌతు ఎవరని గుర్తించే విషయములో అనేక తర్కణలు ఉన్నాయి. ఈ విశ్లేషణలు యేసు (ఇరేనియస్) నుండి క్రీస్తు విరోధి వరకు కూడా దారి తీసాయి. ఈ రకమైన గజిబిజీలలో, పిడివాదము సరైన పద్దతి కాదు. కొంతమంది ఇది క్రీస్తును

సూచిస్తున్నదని విశ్వసింస్తున్నారు ఎందకుంటే ఇదే రకమైన వివరణ ప్రక. 19:11-21లో కూడా ఉంది అయితే అందులో ఉన్న ఒకే ఒక పోలిక గుర్రము యొక్క రంగు మాత్రమే. మరికొంతమంది దీనిని సువార్త విస్తరణను సూచిస్తున్నట్లు చూస్తున్నారు. ఎందుకంటే వారు ఈ అధ్యాయాలను మత్తయి 24; మార్కు 13, మరియు లూకా 21లోని ఒలీవకొండ ప్రసంగము వలె ఉన్నట్లు భావించారు. కాబట్టి ఇది మత్తయి 24:14 మరియు మార్కు 13:10 లకు ఒక సూచనవలె ఊహించబడింది.

యెహెజ్కేలు 39ని అధారము చేసికొని ఇది ఇంకా దేవుని ప్రజలకు విరోధంగా దేవడు తన సమూహాలను నడుపుతున్నాడనే ప్రతిపాదన కూడా ఉంది. ఇది అంత్యకాలములోని క్రీస్తు విరోధికి సాంకేతిక గుర్తు అయి ఉంది (చూ. 2 థెస్సలోనీయకులకు 2). ఒక దేవుదూత యేసును రమ్మని చెప్పడము చాలా అసాధారణ విషయము. 6 మరియు 19వ. అధ్యాయాలలో యేసు కిరీటము ధరించి ఉన్నప్పటికి, గ్రీకు పదాలు ఈ కిరీటాలు వేరే విధమైనవని చెప్పుతున్నాయి. అక్కడ యేసు "విశ్వసనీయుడు మరియు సత్యవంతుడు", ఇక్కడ కాదు. రౌతు యొక్క విజయము పూర్తిగా చెప్పబడలేదు. 6వ. అధ్యాయములో రౌతు చేతిలో బాణము ఉన్నది, అయితే 19వ. అధ్యాయములో లేదు, క్రీస్తుకు తన నోటిలో రెండంచుల గల ఖడ్గము ఉంది, కాబట్టి, ఈ రెండింటికి పోలికలు లేవు. ఇది బహుశా పా.ని. లోని ఒక తెగులు కావచ్చు. లేవీకాండము 26 మరియు యెహె. 14:21 లో చెప్పబడిన తెగులను సూచిస్తున్న ఈ తెగులు ప్రక. 6:8లో చెప్పబడ్డాయి. తెలుపు కేవలము నీతికి మాత్రమే గుర్తు కాదు, సైనిక విజయానికి రోమీయులు చిహ్నాము కూడా. యుద్ధములో గెలిచిన రోమా సైన్యాధిపతులు తెల్ల గుర్రాలులాగ బడే రధాలలో రోమా పట్టణ వీధులగుండా స్వారి చేసేవారు.

▣ **"దానిమీద ఒకడు విల్లుపట్టుకొని కూర్చుండి యుండెను"** పార్థియన్ హోర్డెస్ (తెల్ల గుర్రాల మీద స్వారి చేసేవారు) అంబులను ధరించిన వారికి భయపడే వారు బాణాలను చేబూనేవారు. బాణము తరచూ క్రొ.ని.లో యెహోవా ఒక సైన్యాధిపతి అని చెప్పడానికి ఉపయోగింపబడింది (చూ. కీర్త. 45:4-5; యెషయా 41:2; 49:2-3; హబ. 3:9; జకర్యా 9:13 మరియు ఆ.కా. 9:13ను కూడా చెప్పచ్చు). యెహోవా ఇతర జాతులను వారి బాణాలను తెంచుట అనే సాదృశ్యమును బట్టి వారికి ఆయన తీర్పు చెప్పతున్నాడు అనే ఉదాహరణలు కూడా ఉన్నాయి (చూ. కీర్త. 46:9; యిర్మియా 51:56 మరియు హోషియా 1:5).

▣ **"అతనికి ఒక కిరీట మియ్యబడెను"** ఇది జయించిన వాని కిరీటము అనే అర్థానిచ్చే ఒక "స్టెఫెనోస్" కిరీటము, అయితే ప్రక. 19:11లో చెప్పబడిన క్రీస్తు కిరీటము ఒక "డైయాడెమా" రాచరిక కరీటమై ఉంది.

▣ **"అతడు జయించుచు, జయించుటకు బయలు వెళ్లెను"** ప్రక. 6:1లోని చిహ్నాలు యుద్ధము మరియు విజయము యొక్క గర్తులు. మొదటి మరియు రెండవ రౌతులు ఒకే ఉద్దేశానికి చెప్పబడుట వలన కొంతమంది దీనిని మొదటి వాడు యుద్ధ విజయము కొరకు రెండవ వాడు పౌర యుద్ధము కొరకు అన్నట్లు పరిగణించారు. ఇది ఒక ఊహాభావము మాత్రమే, అయితే రెండు గుర్రాలు ఏదో రీతిగా ఒకలాగే ఉన్నాయి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:3-4**

**3 ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని రెండవ జీవి చెప్పుట వింటిని 4 అప్పుడు ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము బయలువెళ్ళెను; మనుష్యులు ఒకని ఒకడు చంపు కొనునట్లు భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు ఈ గుఱ్ఱముమీద కూర్చున్నవానికి అధికార మియ్యబడెను; మరియు అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను.**

**6:4 "ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము"** ఇది మరొక రకమైన సైనిక మరణానికి ఒక సూచనగా ఉంది.

▣ **"అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను"** ఇది "మచారియిరా" అని పిలువబడే ఒక చిన్న రోమీయుల ఖడ్గము. రోమా సైనికుల బెల్టుతో దీని ఉంచుకొని ఉంటారు, రోమా మరణశిక్ష పొందిన రోమా పౌరులకు ఇది ఉపయోగించేవారు (చూ. రోమా 13:4). "మనుష్యులు ఒరినొకరు చంపుకొనిరి" అనేది చాలా ఆసక్తికరమైన పదము ఎందుకంటే పా.ని. ఇది తన ప్రజల శత్రువులను ఓడించడానికి యెహోవా ఉపయోగించిన ఉద్దేశాలలో ఇది ఒకటి (చూ. న్యాయ. 7:22; 1 సమూ. 14:20; 2 దిన. 20:22).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:5-6**

**[5]ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని మూడవ జీవి చెప్పుట వింటిని. నేను చూడగా, ఇదిగో ఒక నల్లని గుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు త్రాసుచేత పట్టుకొని కూర్చుండి యుండెను. [6]మరియు దేనార మునకు ఒక సేరు గోధుమలనియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు, నూనెను ద్రాక్షారసమును పాడుచేయ వద్దనియు, ఆ నాలుగు జీవులమధ్య ఒక స్వరము పలికినట్టు నాకు వినబడెను.**

**6:5 "ఇదిగో ఒక నల్లని గుఱ్ఱము కనబడెను"** ఇది యుద్ధము వచ్చిన తరువాత ఏర్పడిన కరువుకు గుర్తు (చూ. మత్తయి 24:7).

**6:6 "దేనార మునకు ఒక సేరు గోధుమలనియు"** ఒక దేనారము ఒక సైనికునికి లేక ఒక కూలికి ఇవ్వబడే దిన కూలి (చూ. మత్తయి 20:2). హెరోదతస్ ద్వారా మనము ఇది ఒక దినానికి ఒక మనిషికి సరిపడే ఆహారాన్ని దీనితో కొనవచ్చు అని తెలిసికొన్నాము. కరువు ఎంత తీవ్రముగా ఉన్నదో ఇది తెలియజేస్తున్నది: అంటే ఒక మనిషి రోజంతా పని చేసి తనకు మాత్రమే సరిపడే ఆహారాన్ని మాత్రమే పొందగలుగుతున్నాడు.

[ప్రత్యేక అంశము: యేసు కాలములో పాలస్తీనాలో ఉపయోగించిన నాణ్యాలు (SPECIAL TOPIC: COINS IN USE IN PALESTINE IN JESUS' DAY)]

▣ **"దేనారమునకు మూడు సేర్ల యవలనియు"** యవనలు (బార్లీ) పేదల ప్రధాన ఆహారము. "క్వార్ట్స్" అనే ఈ గ్రీకు పదము "కోయినిక్స్" మరియు ఇది దాదాపు 1.92 పాయింట్స్ కు సమానము.

▣ **"నూనెను ద్రాక్షారసమును పాడుచేయ వద్దనియు"** ఈ వివరము పైన ఎన్ని విశ్లేషణలు వచ్చాయో చూస్తే ఆశ్చర్యమేస్తుంది. చాలామంది యూదుల బలియర్పణల సూచనల కొరకు మృతసముద్ర చుట్టల దేవాలయ చుట్టలకు తిరిగి వెళ్ళినారు. మద్యధర ప్రాంత ప్రజలకు ద్రాక్షారసము మరియు నూనె ప్రధాన ఆహారము. నిజానికి ఇది చెప్పబడడము వలన కరువు తక్కువగా ఉందని అర్థము కాదు. ఈ కొరత కూడా ప్రక. 6:8లో చూడగలము. దేవుని తన తీర్పును అవిశ్వాసులు మారుమనస్సు పొందడానికి వీలుగా అలస్యము చేస్తున్నాడు (చూ. ప్రక. 16:9). ఈ రెండు కూడా ఒక వైద్యము కొరకు కూడా ఉపయోగించిన అవకాశము లేకపోలేదు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:7-8**

**[7]ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడురమ్ము అని నాలుగవ జీవి చెప్పుట వింటిని. [8]అప్పుడు నేను చూడగా, ఇదిగో పాండురంగ వర్ణముగల ఒక గుఱ్ఱము కనబడెను; దాని మీద కూర్చున్నవాని పేరు మృత్యువు. పాతాళ లోకము వానిని వెంబడించెను.**

**ఖడ్గమువలనను కరవువలనను మరణము వలనను భూమిలో నుండు క్రూరమృగముల వలనను భూనివాసులను చంపుటకు భూమి యొక్క నాలుగవ భాగము పైన అధికారము వారికియ్యబడెను.**

**6:8**

**ఎన్ ఎ ఎస్ బి "భూడితవర్ణ గుఱ్ఱము"**

**ఎన్ కె జె వి "పాండురంగ వర్ణముగల ఒక గుఱ్ఱము"**

**ఎన్ ఆర్ ఎస్ వి "ఒక పాలిపోయిన పచ్చరంగు గుఱ్ఱము"**

**టి ఇ వి "ఒక చాయిపోయిన రంగు గల గుఱ్ఱము"**

**ఎన్ జె వి "చావుకళ ఉన్న గుఱ్ఱము"**

"పాలిపోయిన" అనే పదము ఒక పసుపు పచ్చ లేక సగం తెలుపు రంగులను సూచిస్తున్నది. ఈ గ్రీకు పదము నుండే ఇంగ్లీషులో "క్లోరిన్" అనే పదాన్ని మనము పొందాము. ఇది బహుశా ఒక శవము రంగు అయ్యే అవకాశము కలదు. ప్రక. 6:8లో మరణాల కారణ పట్టికను బట్టి, ఇది బహుశా చంపబడిన లేక వన్యమృగాలచేత తినివేయబడిన వారిని సూచిస్తున్నది, ఇలా మరణించడము పా.ని.లో ఒక శాపముగా ఉంది (చూ. లేవీ. 26:22; యిర్మియా 15:3; యెహె. 5:17; 14:21).

▣ **"దాని మీద కూర్చున్నవాని పేరు మృత్యువు. పాతాళ లోకము వానిని వెంబడించెను"** ఇది సామె. 5:5 లేక హోషియా 13:14లకు ఒక పా.ని. సూచన. భౌతిక జీవిత ముగింపుకు ఇది ఒక మానవీకరణ పదబంధము. ప్రకటన గ్రంథములో ఈ రెండు పదాలు కలిపి మూడు సార్లు ఉపయోగించబడ్డాయి (చూ. ప్రక. 1:18; 20:13-14).

"హేడ్స్" అనే పదము పా.ని. పదమైన "షయోల్"కు ప్రర్యాయపదము, అర్థము "మరణించిన వారిని ఉంచే స్థలము." ప్రక. 1:18 లోని ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు? చూడుము. **(SPECIAL TOPIC: Where Are the Dead?)**

▣ **"భూమి యొక్క నాలుగవ భాగము పైన అధికారము వారికియ్యబడెను"** "వారికి" అనే పదము నాలుగు గుఱ్ఱాలు మరియు వాటి రౌతులన్నిటిని సూచిస్తున్నదని గమనించండి. బూరలలో తీర్పు యొక్క తీవ్రత ఉంది (అది., మూడవ భాగము, చూ. ప్రక. 8:7,8,10,12); పాత్రలలో పూర్తి నాశనము ఉంది (చూ. ప్రక. 16:1-21). ఈ భిన్నాలు దేవుని తీర్పులలో విమోచన ఉద్దేశాలు ఉన్నాయని చూపడానికి ఒక సాహిత్య సాధనాలు (చూ. ప్రక. 9:20-21; 14:7; 16:9,11) అయితే పతనమైన, తిరుగుబాటుదారులైన, కాఠిన్య మానవాళి స్పంధించలేదు (కొంతమంది స్పందించనప్పటికిని, చూ. ప్రక. 11:13).

▣ **"చంపుటకు"** ఈ రౌతులు నలుగురు పా.ని. నిబంధనల తీర్పులకు సూచనగా ఉన్నారు (చూ. లేవీ. 26:21-26; యిర్మియా 15:2-3; 24:10; 27:8; 29:17-18; 32:24,36; 34:17; యెహె. 5:12,17; 14:21; ఆమోసు 4:6-10). "ఖడ్గము" అనే పదము ప్రక. 6:4లో పేరుగా ఉంది. ఇక్కడ ఇది ఒక పెద్ద యుద్ధ ఖడ్గాన్ని ప్రోఫాయియా, సూచిస్తున్నది. పా.ని. తీర్పులైన నాలుగు, యుద్ధము, కరువు, తెగులు మరియు వన్యమృగాలు అన్న కూడా లేవీ. 26:21-26 మరియు యెహె. 14:21 లలో పట్టిక చేయబడ్డాయి. ఈ నిబంధన తీర్పులు ద్వితీయోపదేశకాండము 27-29లో స్పష్టముగా తర్కించబడ్డాయి. గుర్తుంచుకోండి, నిజానికి వాటి ముఖ్య ఉద్దేశము ఇశ్రాయేలీయులు తిరగి యెహోవా వైపుకు రప్పించడానికే. ఇక్కడ కూడా ఇవి ఇది విమోచనా భావముతోనే పని చేస్తున్నాయి (చూ. ప్రక. 9:20-21; 11:13; 14:7; 16:9,11).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:9-11**

9ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని. 10వారు నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూని వాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలువేసిరి. 1తెల్లని వస్త్రము వారిలో ప్రతివాని కియ్య బడెను; మరియు--వారివలెనే చంపబడబోవు వారి సహ దాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను.

**6:9 "బలిపీఠము క్రింద చూచితిని"** ఈ బలిపీఠము దేనిని సూచిస్తున్నదో అన్న అంశము మీద అనేక తర్కాణలు కలవు. ప్రకటన గ్రంథములో తరచూ "బలిపీఠము" అనే పదము ఉపయోగింపబడింది (చూ. ప్రక. 8:3,5; 9:13; 11:1; 14:18; 16:7). కొంతమంది ఇది లేవీ. 4:7 మరియు పౌలు ద్వారా ఫిలిప్పీ. 2:17లో చెప్పబడిన బలియర్పణ పీఠమును సూచిస్తున్నదని విశ్వసించుచుండగా, మరికొందరు మందసములో అతిపరిశుద్ధ స్థలములోని సుగంధద్రవ్యాల బలిపీఠాన్ని (చూ. ప్రక. 8:3-5) లేదా ప్రక. 11:1లోని దేవాలయాన్ని ఇది సూచిస్తున్నదని విశ్వసిస్తున్నారు. బహుశా ఇది బలియర్పణ పీఠము కావచ్చు ఎందుకంటే

1. రబ్బీలు ఈ స్థలాన్ని చాలా గౌరవప్రధమైన స్థలముగా పరిగణించారు
2. ఇది మృతవీరుల మరణాన్ని (రక్తము) సూచిస్తున్నది

"బలిపీఠము క్రింద మృతవీరులు ఎందుకు గుమికూడారు?" అని ఒకడు అడగచ్చు. పా.ని.లో "రక్తము" ప్రాణానికి చిహ్నము అని గుర్తుంచుకోండి (చూ. ఆ.కా. 9:4; లేవీ. 17:11,14). ఇశ్రాయలేలీయుల బలియర్పణ విధానములో రక్తము బలిపీఠము యొక్క కొమ్ములమీద ఉంచక, దాని మొదలులో పోసేవారు (అది., నిర్గ. 29:12; లేవీ. 4:7,18,25; 8:15; 9:9). కాబట్టి చంపబడిన మరణవీరుల జీవితము (అది., ఆత్మలు) బలిపీఠము యొక్క మొదలులో ఉండినవి.

▣ **"వధింపబడినవారి ఆత్మలను"** ఈ ఆత్మలు శరీరము విడిచిన (మరణము మరియు పునరుత్థానాలకు మధ్య) విశ్వాసుల ఆత్మలు (చూ. ప్రక. 13:15; 18:24; 20:4). ఇది చాలా ఆశ్చర్యంగా ఉంది ఎందుకంటే ఇది హెబ్రీ భావము కంటె ఎక్కువగా గ్రీకు ఆలోచనగా ఉంది. ఒకవేళ అవసరమైతే ప్రతి క్రైస్తవుడు మరణించడానికి పిలువబడ్డాడు (చూ. ప్రక. 2:10,13; మత్తయి 10:38-39; 16:24).

ఇక్కడ ప్రక. 6:1-8లో చంపబడిన నలుగురి రౌతులకు మరియు ఈ మృతవీరులకు మధ్య సంబంధమున్నట్లు కనిపించుటలేదు!

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును "** |
| **ఎస్ కె జె వి** | **"దేవుని వాక్యము కొరకు మరియు వారు ఉంచిన సాక్ష్యము కొరకు"** |
| **ఎస్ ఆర్ ఎస్** | **"దేవుని వాక్యము కొరకు మరియు వారు ఇచ్చిన సాక్ష్యము కొరకు"** |
| **టి ఇ వి** | **"వారు చాటించిన దేవుని వాక్యము నిమిత్తము మరియు వారు తమ సాక్ష్యము పట్ల విశ్వసముగా ఉన్నందుకు"** |
| **ఎస్ జె బి** | **"దేవుని వాక్యము బట్టి, దానికి సాక్ష్యముగా నిలుచుట కొరకు"** |

ఇది ప్రకటన గ్రంథములో పలుమార్లు వస్తున్న సిద్ధాంతము (చూ. ప్రక. 1:9; 12:11,17; 19:10; 20:4). "ఏవరైతే జయించాడో వానికి" అనే పదానికి ఇది సమాన అర్థము కలిగి ఉంది (చూ. ప్రక. 2:6,11,17,26; 3:5,12,21). వీరు క్రియాశీలక క్రైస్తవులు కనుక వారు చంపబడ్డారు.

**6:10 "యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము"** దీనిని చాలా మంది విశ్లేషకులు బలహీన క్రైస్తవులు వలె చేశారు. ఇలా భావించడానికి ఈ విశ్లేషకులు ఎన్నడూ అవిశ్వాసుల హించలకు గురికాలేదు. ఈ ప్రజలు పగ తీర్చుకొనుటకు అడుగుట లేదు కానీ న్యాయము చేయమని అడుగుచున్నారు! ఇది బహుశా ద్వితీ. 32:43కు ఒక సూచనగా ఉండచ్చు (చూ. ప్రక. 19:2). ఈ విన్నపము రోమా 12:19లో పౌలు ఇచ్చిన హెచ్చిరికను అనుసరిస్తున్నది.

▣ **"నాథా"** ఈ పదము "నాథా" (డెస్పోట్స్) పూర్తి అధికారాన్ని తెలియజేస్తున్నది. మన ఇంగ్లీషు పదము "డెస్పోట్" గ్రీకు పదము నుండి వచ్చింది. ఈ పదము లూకా 2:29 మరియు అ.కా. 4:24లో యెహోవా కొరకు, 2 పేతురు 2:1 మరియు యూదా 1:4లో యేసు కొరకు ఉపయోగించబడింది.

**6:11 "[1]తెల్లని వస్త్రము వారిలో ప్రతివాని కియ్య బడెను"** ఇది "విశ్రాంతి," "ధన్యత" లేక "విజయము" లకు ఒక సాదృశ్యము. ప్రాణము విడిచిన ఆత్మలు ఎలా సమాధాన వస్త్రాలు ధరించాయి అనే సిద్ధాంతపరమైన సమస్య కొందరికి ఉంది. అధిక యాధార్థవాదం, మరీ ముఖ్యంగా అంత్యకాల ప్రక్రియ డ్రామా విషయంలో జాగ్రత్త పడండి! విశ్లేషకులు సహితము ఈ విషయాన్ని తర్కించారంటే, ఎంతగా గ్రంథము యొక్క సాహిత్య ప్రక్రియను అపార్థము చేసికొన్నారో ఇది తెలుపుతున్నది! వివరాలను ప్రకటన గ్రంథములోనికి బలవంతంగా నెట్టకండి!

▣ **"మరియు--వారివలెనే చంపబడబోవు వారి సహ దాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను"** దేవుడు సమస్తాన్ని తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు అనేది ఈ గ్రంథము యొక్క ప్రధాన సత్యాలలో ఒకటి, చివరికి క్రైస్తవ విజయ మరణాలైనా సరే! చరిత్ర మొత్తము ఆయన చేతిలో ఉంది. దేవుడు ఏ సంఘటనను బట్టిగానీ, కార్యాలను బట్టిగానీ, బయటపడేవాటిని బట్టి గానీ ఆశ్చర్యపడడు. దుష్టుడుకు సంబంధించిన సమస్యల పూర్తి వివరాల కొరకు జాన్ డబ్ల్యూ. వెన్హామ్స్ వ్రాసిన *ది గుడ్నెస్ ఆఫ్ గాడ్* చూడండి.

వీరమరణాల పరిపూర్ణ సంఖ్య ఇవ్వడము యొక్క ఉద్దేశము (చూ. I ఈనోకు 47:4) మానవాళి కొరకు దేవుని యొక్క జ్ఞానము మరియు ప్రణాళికలకు ఒక సాంకేతిక విధానాన్ని తెలియజేయడానికి ఒక మార్గము. పౌలు యొక్క భావము "అన్యుల యొక్క సంపూర్ణత" (చూ. రోమా 11:12,25) కూడా ఇలాంటిదే. రక్షింపబడుతున్న అన్యులందరి యొక్క దేవుని జ్ఞానాన్ని ఇది సూచిస్తున్నది.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 6:12-17

**[12]ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను చూడగా పెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు కంబళివలె నలు పాయెను, చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను, [13]పెద్ద గాలిచేత ఊగులాడు అంజూరపు చెట్టునుండి అకాలపు కాయలు రాలినట్టు ఆకాశ నక్షత్రములు భూమిమీదరాలెను. [14]మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథము వలెనై తొలగిపోయెను. ప్రతికొండయు ప్రతిద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను. [15]భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును కొండ గుహలలోను [16]బండల సందులలోను దాగుకొని సింహాసనాసీనుడై యున్న వానియొక్కయు గొఱ్ఱపిల్లయొక్కయు ఉగ్రత మహాదినము వచ్చెను; దానికి తాళజాలినవాడెవడు? [17]మీరు మామీద పడి ఆయన సన్నిధికిని గొఱ్ఱపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను బండల తోను చెప్పుచున్నారు.**

**6:12 "ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు"** ఈ వచనము యుగ సమాప్తి కొరకు యూదుల అంత్యకాల సాహిత్యమై ఉంది (చూ. యోవేలు 2:30-31; 3:15-16; యెషయా 13:9,10; 34:4; యిర్మీయా 4:23-28; హగ్గయి 2:6; మత్తయి 24:29; మరియు ది అసంప్షన్ ఆఫ్ మోజస్, 10:5). ప్రక. 6:12-14 లో జరిగిన ఏడు విషయాలను గమనింపుము. ఈ భాషా ప్రక్రియ ప్రభువు దినము కొరకు పా.ని.లో

ఉపయోగింపబడింది. ఇక్కడ ఆరవ ముద్రలో మరియు ఆ తరువాత ఆరవ బూరలో అది ఉపయోగించడానికి కారణము, క్రీస్తు రెండవ రాకడ అయిన యుగ సమాప్తితో ఈ ఏడు వరుసలోని ప్రతిది ఒక్కొక్కటిగా తీసివేయబడింది అని నేను నమ్ముతున్నాను (చూ. ప్రక. 6:12-17; 11:15-18; 14:14-20; 16:17-21; 19:11-21; 22:6-16). ప్రకటన గ్రంథము క్రమబద్ధమైన వరుస కొరకు కాదు కానీ ఇది ఏడు కార్యాల యొక్క డ్రామా.

▣ **"పెద్ద భూకంపము కలిగెను"** ఈ గ్రంథములో అనేక భూకంపాలు చెప్పబడ్డాయి (చూ. ప్రక. 8:5; 11:13,19; 16:18). ఈ అంత్యకాలము, అంత్యకాల సంఘటనలో, ఏడు విషయాలు జరగడము గమనించడము చాలా ఆసక్తిదాయకం. అలాగే ప్రక. 6:15లో పట్టిక చేయబడిన ఏడు విభిన్న శ్రేణులు కూడా ఉన్నాయి (ప్రత్యేక అంశము: ప్రక. 1:4లోని లేఖనాలలోని సాంకేతిక సంఖ్యలు చూడుము). అంత్యకాల సాహిత్యము యొక్క ఉన్న నిర్మాణము, సాహిత్య ప్రక్రియకు ఇది మరొక ఉదాహరణ (చూ. ప్రక. 5:12).

▣ **"సూర్యుడు. . . నలుపాయెను, చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను"** న్యాయతీర్పు దినానికి ఒది ఒక పా.ని. సూచకము (చూ. యెషయా 13:10; 24:23; 50:3; యెహె. 32:7; యావేలు 2:2,10,31; 3:15; మత్తయి 24:29; మార్కు 13:24-25; లూకా 21:25).

**6:13 "ఆకాశ నక్షత్రములు భూమిమీదరాలెను"** ఈ సాదృశ్యానకి రెండు మూలాలు ఉన్నాయి:

1. దేవుని సృష్టి క్రమము యొక్క స్థిరత్వము (చూ. యోబు 38:31-33; కీర్త. 89:36-37; యెషయా 13:10; యిర్మయా 31:35-36; 37:20-26; ఈనోకు 2:1) దేవుని తీర్పు మధ్యలో కరిగిపోయింది (చూ. మత్తయి 24:29)
2. నక్షత్రములు రాలిపోవడము నిబంధన మధ్యకాల అత్యకాల సాదృశ్యాలలో సర్వసాధారణము (ఇది సహాజముగా దేవదూతలను సూచిస్తుంది, అది., ప్రక. 12:4; దాని. 8:10)

ఈ సందర్భానికి #1 బాగా సరిపోతుంది.

**6:14 "ఆకాశమండలము చుట్టబడిన గ్రంథము వలెనై తొలగిపోయెను"** పూర్వికులు ఆకాశాన్ని ఒక సాగదీసిన చర్మపు గట్టి కప్పువలె చూశారు (చూ. యోబు 22:14; కీర్త. 104:2; సామె. 8:27; యెషయా 40:22). ఇది దైవము ప్రకృతి క్రమాన్ని పగులు గొట్టడానికి ఒక సాదృశ్యము (చూ. యెషయా 34:4).

▣ **"ప్రతికొండయు ప్రతిద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను"** పా.ని.లో దేవుడు ఎప్పుడు తన సృష్టిని సందర్శించినా, ఆశీర్వదించడానికైనా లేక తీర్పుచేయడానికైనా, అది గడ గడ వణికిపోయింది. ఈ వివరణ తరచూ అంత్యకాల విధానములో చిత్రీకరించబడింది. ప్రక. 15-17లో అవిశ్వాస హింసకుల మీద దేవుని ఉగ్రత వివరించబడింది (చూ. ప్రక. 16:20). ఇవే వివరణలు పా.ని. లో దేవుని భౌతిక ప్రత్యక్షతను సులభము చేయడానికి, పర్వతాలు పడిపోవడము, నదులు ఎండిపోవడము మొ. లాంటివి ఉపయోగించబడ్డాయి (చూ. యెషయా 40:4).

**6:15 "కొండ గుహలలోను [16]బండల సందులలోను దాగుకొని"** హింసింపబడుతున్న దేవుని ప్రజలు అవిశ్వాసు హింసలనుండి దాగుకొని నట్లు (చూ. హెబ్రీ. 11:38), ఇప్పుడు ధనిక మరియు బలాఢ్యులు (కీర్త. 2:2 కు సూచన కావచ్చు) దేవుని కోపాగ్ని నుండి దాగుకొనుటకు స్థలము వెతకుతున్నారు (చూ. యెషయా 2:10,19,21). ఈ వచనము పతనమైన, అవిశ్వాస మానవాళిని ఏడు విధాల వివరిస్తున్నది. యోహాను గ్రంథములో ఈ ఏడుల ఉపయోగము ఒక ముఖ్య విధానము (ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము).

**6:16 "మీరు మామీద పడి. . .సింహాసీనుడైనవాని సన్నిధి నుండి. . . మమ్మును మరుగు చేయుడి"** ఇది హోషియా 10:8 కి ఒక సూచన (చూ. యెషయా 2:19,21 మరియు లూకా 23:30). తండ్రి మరియు కుమారుని యొక్క ఉగ్రత తమ విశ్వాస కుటుంబానికి జరిగిన దానికి ఒక విచారము వలె ఉండడాన్ని గమనించండి. చరిత్రలో వారు విశ్వాసులను తప్పించడానికి తిరుగుబాటుదారులను శిక్షించిడానికి పని చేశారు (చూ. గలతీ. 6:7).

▣ **"గొఱ్ఱపిల్ల ఉగ్రత"** ఇది ఒక బలమైన మిశ్రమ సాదృశ్యము. ఈ జయించిన గొఱ్ఱపిల్ల ఊహాభావము యూదుల నిబంధన మధ్యకాల సాహిత్యము నుండి వచ్చింది. "ఉగ్రత" (ఓర్గ్) కొరకు ప్రక. 7:14లోని నోట్ చూడుము.

**6:17** 17వ. వచనము చూడడానికి యావేలు 2:11 లేక మలాకీ 3:2 గానీ ఒక సూచనగా ఉన్నట్లుంది. చాలామంది విశ్లేషకులు ప్రక. 6:17 ను 7వ. అధ్యాములో ఉన్న ఉపనాటకానికి రంగము సిద్ధము చేస్తున్నట్లు భావిస్తున్నారు, ఇది "ఈ అంత్యకాల సంఘటనలు మరియు వరుస తీర్పులప్పుడు భూమి మీదున్న విశ్వాసుల విషయము ఏమిటి?" అనే ప్రశ్నకు ఇది సమాధానమివ్వ చూస్తున్నది. 6వ. అధ్యాయములోని ముద్రలు విమోచనకు సంబంధించినవా లేక న్యాయతీర్పుకు సంబంధించినవా అనే తర్కణ విశ్లేషకులలో ఎప్పటికీ ఉంది (చూ. ప్రక. 9:20-21,; 14:7-8; 16:9,11). 6వ. అధ్యాయము నమ్మడానికి నిరాకరించిన అవిశ్వాసుల మీద దేవుని తీర్పును సూచిస్తున్నది. ఈ తీర్పులు మొదట భూమి యొక్క ¼ భాగానికి ప్రభావితమై, తరువాత 1/3 మరియు చివరికి పాత్రలలో మొత్తము అవిశ్వాప ప్రపంచాని ప్రభావితమవుతుంది (చూ. జఫన్యా 1:14-18).

## 7:1-17 కు సందర్భానుచిత అంతర్దృష్టి

A. 7వ. అధ్యాయము ఆరవ ముద్ర మరియు ఏడవ ముద్ర ప్రారంభానికి మధ్య ఒక ఉపనాటకము వలె ఉంది (చూ. ప్రక. 8:1, ఆరవ మరియు ఏడవ బూరల మధ్య ప్రక. 10:1-11:13 వ్యవహరించినట్లు). ఇది అవిశ్వాసుల మీద దేవుని తీర్పు జరిగే ఈ వృత్తాలప్పుడు విశ్వాసులకు ఏమి జరుగుతుంది అనే ప్రశ్నతో ఇది వ్యవహరిస్తున్నది. ఏడవ ముద్ర ఏడు బూరలుగా మారింది.

B. ఈ ఉపనాటిక రెండు గుంపుల విశ్వాసులతో వ్యవహరిస్తున్నది
   1. భూమి మీద నుండి వచ్చిన 144,000 మంది పండ్రెండు జాతులు (చూ. ప్రక. 7:1-8, ప్రత్యేకించి ప్రక. 7:4)
   2. భూమంతటి నుండి వచ్చిన లేక్కించలేనంత మంది ఆథిథేయులు, ఇప్పడు వీరు పరలోకములో ఉన్నారు (చూ. ప్రక. 7:9-17, ప్రత్యే. ప్రక. 7:9)

C. దేవుడు తన ప్రజల తరుపున శక్తింతముగా, సంరక్షితముగా, అభయమిచ్చే విధానాలలో పనిచేస్తాడు. ప్రకటనలో విశ్వాసులైన యూదులకు మరియు అన్యులకు మధ్య ఏ మాత్రమే వ్యత్యాసము లేదు (చూ. రోమా. 2:28-29; 3:22; 1 కొరింథీ. 12:13; గలతీ. 3:28; కొలస్సీ. 3:11). పా.ని.లోని జాతుల తేడాలు విశ్వాసులు మరియు అవిశ్వాసులుగా సార్వజనీకరణ చేయబడింది.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 7:1-3**

**[1]అటుతరువాత భూమియొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి, భూమిమీదనైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను గాలి వీచ కుండునట్లు భూమియొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొని ఉండగా చూచితిని. [2]మరియు సజీవుడగు దేవుని ముద్రగల వేరొక దూత సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని. భూమికిని**

**సముద్రమునకును హాని కలుగజేయుటకై అధికారముపొందిన ఆ నలుగురు దూతలతో [3]ఈ దూత మేము మా దేవుని దాసులను వారి నొసళ్లయందు ముద్రించువరకు భూమికైనను సముద్రమునకైనను చెట్లకైనను హాని చేయవద్దని బిగ్గరగా చెప్పెను.**

**7:1 "భూమియొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి, . . . భూమియొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొని ఉండగా చూచితిని"** పా.ని.లో సంఖ్యల సాంకేతికము, నాలుగు భూమి మొత్తాన్ని సూచిస్తుంది (చూ. యెషయా 11:12; యిర్మీయా 49:36; దాని. 7:2; జకర్యా 1:8; 6:1,5; మత్తయి 24:31, ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము).

ఈ నాలుగు వాయువులకు అనేక విశ్లేషణలు కలవు.

1. రబ్బీలు త్రైమాసిక వాయువులను చెడులాగా చూసేవారు (చూ. అ.కా. 27:14)
2. కొంతమంది దీనిని చెడ్డ వాయువలు లేక యిర్మయా 49:36 మరియు దాని. 7:2 యొక్క దేవుని తీర్పులుగా సూచించారు.
3. మరికొంత దీనిని జకర్యా 1:8 మరియు 6:5 లోని నాలుగు సంఖ్యకు ఒక సూచనగా చూశారు, ఇక్కడ నలుగురు రౌతులు మరియు నాలుగు రథాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేవుని సేవకులు ఉన్నారు (మత్తయి 24:31)

▣ **"భూమిమీదనైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను గాలి వీచ కుండునట్లు"** ఇది, ప్రక. 6:6 మరియు 8 వలె మితమైన తీర్పును చూపుతున్నది (చూ. ప్రక. 7:3; 9:4).

**7:2 "వేరొక దూత సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని"** తూర్పు (సూర్యుడు) జీవితము, ఆరోగ్యము లేక ఒక క్రొత్త దినానికి చిహ్నముగా ఉంది.

▣ **"సజీవుడగు దేవుని ముద్రగల"** దేవుని ముద్ర మళ్లీ ప్రక. 9:4 మరియు 14:1 మరియు వీలైతే 22:4 కూడా సూచిస్తున్నది. సాతాను ముద్ర ప్రక. 13:16; 14:9 మరియు 20:4లలో చెప్పబడింది. ఈ ముద్ర యొక్క ఉద్దేశము దేవుని ఉగ్రత దేవుని ప్రజల మీదకు రాకుండునట్లు వారిని గుర్తించడానికి వేయబడింది. సాతాను ముద్ర వాని ప్రజలను గుర్తించడానికి, దేవుని ఉగ్రతకు వారే కర్త.

ప్రకటన గ్రంథములో "శ్రమలు" (అది., థ్లిప్సిస్) ఎప్పుడూ విశ్వాసులను అవిశ్వాసులు హింసింట కొరకు ఉండగా, ఉగ్రత/కోపము (అది., ఓర్జ్ లేక తుమోస్) వారు మారుమనస్సు నొంది క్రీస్తు వైపుకు తిరగడానికి అవిశ్వాల మీదికి దేవుని తీర్పు కొరకు చెప్పబడ్డాయి. ఈ సానుకూల తీర్పు ద్వితీయోపదేశ కాండము 27:28 యొక్క నిబంధన శాపాలు/ఆశీర్వాదాలలో చూడగలము.

"జీవముగల దేవుడు" అనే పదము యెహోవా నామము మీద ఉన్న పద విన్యాసము (చూ. నిర్గ. 3:14; కీర్త. 42:4; 84:2; మత్తయి 16:16, ప్రక. 1:8లోని ప్రత్యేక అంశము చూడుము). ఇదే పదవిన్యాసము తరచూ "దేవుడు జీవించుతున్నట్లుగా" వంటి బైబిలు ప్రమాణాలు లలో కనుగొనగలము.

[ప్రత్యేక అంశము: ముద్ర (SPECIAL TOPIC: SEAL)]

▣ **"భూమికిని సముద్రమునకును హాని కలుగజేయుటకై అధికారముపొందిన ఆ నలుగురు దూతలతో"** ఇది ఒక అరిస్ట్ పాసివ్ ఇండికేటివ్. దేవుడు భూమి పైన మరియు అవిశ్వాసుల మీద తీర్పులను తన ఆధీనములతో ఉంచుకొని ఉన్నాడు.

తీర్పును తాను పరిమితి చేయడానికి రెండు ఉద్దేశాలున్నాయి:

1. వారిని బట్టి విశ్వాసులు బాధింపబడకుండునట్లు

2. అవిశ్వాసులు మారుమన్సు పొంది, తన నామమును పిలుచునట్లు, తన మహిమను వారికిచ్చునట్లు (చూ. ప్రక. 9:20-21; 14:6-7; 16:9,11; 21:7; 22:17)

**7:3 "మేము మా దేవుని దాసులను వారి నొసళ్లయందు ముద్రించువరకు"** ఇది యెహె. 9:4,6 (చూ. ప్రక. 9:4; 14:1) కు సూచనగా ఉంది. ఈ ముద్రకు వ్యతిరేకమైనది సాతాను ముద్ర, ఇది మృగమునకు గుర్తు (చూ. ప్రక. 13:16,17; 14:9,11; 16:2; 19:20; 20:4).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 7:4**

**4మరియు ముద్రింపబడినవారి లెక్క చెప్పగా వింటిని. ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింప బడినవారు లక్ష నలువది నాలుగు వేలమంది.**

**7:4 "నలువది నాలుగు వేలమంది"** ఇదే అగోచరమైన గుంపు ప్రక. 14:1,3లో కూడా చెప్పబడింది. ఈ సంఖ్య మరియు ఇది ఎవరిని సూచిస్తున్నదన్న మీద చాలా తర్కణ చోటుచేసికొంది. ఈ కింది కారణాలను బట్టి ఈ సంఖ్య సాంకేతికము, అక్షరాక్షరము కాదు.

1. ఈ సంఖ్యే ఒక పూర్ణ సంఖ్యగా ఉంది, జాతులన్ని సమాన సంఖ్యను కలిగి ఉన్నాయి (పా.ని. అవి ఎప్పుడూ లేవు)
2. ఈ సంఖ్య పండ్రెడు యొక్క హెచ్చింపు సంఖ్య, ఇది ఒక సంస్థకు చెప్పబడే బైబిలు పరమైన సంఖ్య (లేక దేవుని ప్రజలకు చెప్పబడేది) ఇది సంపూర్తిని తెలియజేసే బైబిలు సంఖ్య (ప్రక. 1:4లోని ప్రత్యేక అంశము చూడుము)
3. 7వ. అధ్యాయము అంత్యకాల భాష కలిగి ఉంది
4. ఇశ్రాయేలీ జాతుల పట్టిక కొంత సవరించబడింది (దాను చెప్పబడలేదు, ఎఫ్రాయిము బదులు యోసేపు ఉంది). దీనిని ఉన్నది ఉన్నట్లు తీసికొనకూడదని ఒక యూదునికి తెలుసు.

ఈ గుంపును గురించిన కొన్ని విశ్లేషణలు ఇవ్వబడ్డాయి:

1. ఉన్నది ఉన్నట్లు చూస్తే వీరు అంత్యకాలములోని విశ్వాసులైన ఇశ్రాయేలీయులు (చూ. జకర్యా 12:10)
2. సంఘము రహస్యముగా పరిసమాప్తి అయిన తరువాత ప్రత్యక్షమైయ్యే క్రొత్తగా నమ్ముకొనే విశ్వాసులు
3. వీరు విశ్వసించే యూదుల శేషము (చూ. రోమీయులకు 11)
4. ఇది క్రొ.ని. సంఘానికి ఇవ్వబడిన పేరు (చూ. ప్రక. 1:6)

ముద్రలు వేయడము ప్రకటన గ్రంథములో ఒక గుంపుకు మాత్రమే పరిమితము కాలేదు కానీ తన ప్రజల పట్ల దేవుని యాజకత్వము మరియు కాపుదలను ప్రదర్శిస్తున్నది (చూ. 2:20; 11:18; 19:2,5; 22:36). తన అనుచరులందరికి సాతాను ముద్ర వేస్తుంది (చూ. 13:16,17; 14:9,11; 16:2; 19:20; 20:4), దేవుడ్ని వెక్కిరించుట్లు ఆయన చేసిన పనినే చేస్తుంది (చూ. 3:12; 7:3; 14:1; 22:4).

క్రొ.ని. తరచూ సంఘాన్ని ఇశ్రాయేలీయులకు ఉపయోగించిన రీతిలో వివరించింది (చూ. రోమా 2:28-29; 4:11; 9:6,8; గలతీ. 3:29; 6:29; 6:16; ఫిలిప్పీ 3:3) మరియు మరీ ముఖ్యముగా ప్రకటన గ్రంథములో ప్రక. 1:6లో సంఘము నిర్గ. 19:4-6లో చెపపబడినన పేరుతో చెప్పబడింది (చూ. 1 పేతురు 2:5,9). యాకోబు (చూ. 1:1) మరియు 1 పేతురు (చూ. 1:1) గ్రంథాలలో సంఘము "డయాస్పోరా," వలె వివరించబడింది, ఇది పాలస్తీనాలో నివసించక చెదిరిపోయి ఉన్న యూదుల కొరకు ఇవ్వబడిన పేరు.

ప్రక. 7:4 లోని ఈ 144,000 మంది మరియు ప్రక. 7:9 లోని "గొప్ప సమూహము" ఎవరో అని గుర్తించాడానికి నేను చేసిన అధ్యయనం తరువాత నాకు వీరు క్రొ.ని.లోని దేవుని ప్రజల అన్నట్లు నాకు అనిపించింది – వీరు క్రీస్తును విశ్వసించారు అయితే రెండు దృక్పథాలతో ఉపయోగింపడింది (విశ్వసిస్తున్న యూదులు మరియు విశ్వసిస్తున్న అన్యులు).

[ప్రత్యేక అంశము: సంఖ్య పండ్రెండు (SPECIAL TOPIC: THE NUMBER TWELVE)]

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 7:5-8**

**5యూదా గోత్రములో ముద్రింపబడినవారు పండ్రెండువేలమంది. రూబేను గోత్రములో పండ్రెండు వేలమంది, గాదు గోత్రములో పండ్రెండు వేలమంది, 6ఆషేరు గోత్రములో పండ్రెండు వేలమంది, నఫ్తాలి గోత్రములో పండ్రెండు వేలమంది, మనష్షే గోత్రములో పండ్రెండు వేలమంది, 7షిమ్యోను గోత్రములో పండ్రెండు వేలమంది, లేవి గోత్రములో పండ్రెండు వేలమంది, ఇశ్శాఖారు గోత్రములో పండ్రెండు వేలమంది, 8జెబూలూను గోత్రములో పండ్రెండు వేలమంది, యోసేపు గోత్రములో పండ్రెండు వేలమంది, బెన్యామీను గోత్రములో పండ్రెండు వేలమంది ముద్రింపబడిరి.**

**7:5 "5యూదా గోత్రములో"** ప్రక. 7:5లోని జాతుల పట్టిక పా.ని. లో ఇవ్వబడిన దాదాపు ఇరవైకి మించి ఉన్న పట్టికలలో దేనితో సరిపోలేదు. ప్రత్యేకించి ఇది యెహె. 48:2-7 లోని దేవుని ప్రజల అంతిమ జీవన చరిత్రలకు సంబంధించిన పట్టికతో సరిపోలేదు. దాను చెప్పబడలేదు, యూదా మొదటనే చెప్పబడింది, ఇఫ్రాయిము వదిలివేయబడ్డాడు అయితే యేసేపు తన స్థానములో చెప్పబడ్డాడు మరియు ఇతర జాతులతో లేవీ కలపబడ్డాడు. ఈ పట్టిక సరిగా లేదని మరియు దీనిని కేవలము సాంకేతికంగా తీసికోవాలని ప్రతి యూదుడు గుర్తించగలడు.

ఎఫ్. ఎఫ్. బ్రూస్, యాన్సర్స్ టు క్వచ్చన్స్, పే. 139లో దాను యొక్క జాతి పట్టిక నుండి తీసివేయడానికి కారణాన్ని ప్రస్తావించాడు, దీనికి ఆయన సఫ్ప్యాజంట్ లోని యిర్మియా 8:16 యొక్క ఇరేనియస్ విశ్లేషణ యొక్క పూర్వపు సంఘ పరంపరలను తీసికొన్నాడు. ఇందులో ఇలా ఉంది:

> "దాను నుండి వచ్చిన గుఱ్ఱపు సకిలింపులను మేము వింటిమి: తన గుఱ్ఱపు సకిలింపుల శబ్దము వలన భూమి మొత్తము కంపించింది; ఆయన వస్తాడు, మరియు భూమిని మరియు అందులోని సమస్తాన్ని; పట్టణము, దానిలో నివసించువాటినన్నిటిన కబళించి వేస్తాడు."

ఇరేనియస్ రాబోవు క్రీస్తు విరోధి దాను జాతి నుండి రాబోతున్నాడు అన్నట్లు భావించాడు. ఇది కేవలము ఊహాభావమే, వ్యాఖ్య కాదు!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 7:9-12**

**9అటు తరువాత నేను చూడగా, ఇదిగో, ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపుమట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్లత యెదుటను నిలువబడి 10సింహాసనా సీనుడైన మా దేవునికిని గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి. 11దేవదూతలందరును సింహాసనముచుట్టును పెద్దలచుట్టును ఆ నాలుగు జీవులచుట్టును నిలువబడియుండిరి. వారు సింహాసనము ఎదుట సాష్టాంగపడిఆమేన్; 12యుగయుగములవరకు మా దేవునికి స్తోత్రమును మహిమయు జ్ఞానమును కృతజ్ఞతా స్తుతియు ఘనతయు శక్తియు బలమును కలుగును గాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి; ఆమేన్**

**7:9** ఈ వచనములో చెప్పబడిన గొప్ప సమూహము ప్రక. 7:4లో చెప్పబడిన వంద నలుబది నాలుగు వేల సమూహమునకు భిన్నమై ఉంది. మొదటి గుంపు ఇశ్రాయేలు జాతి నుండి వచ్చినట్లే, ఈ గుంపు భూమి పైనుండి ప్రతి జాతి నుండి వచ్చింది. ఈ రెండు గుంపులు ఒకే

గుంపును రెండు విభిన్నా భావాలలో నివేదిస్తున్నది. ఒకవేళ ప్రక. 7:1-8 విశ్వసిస్తున్న యూదులను సూచిస్తున్నట్లైతే, అప్పుడు ప్రక. 7:9 ప్రజలందరి గుంపులలో నుండి వచ్చిన దేవుని ప్రజలను సూచిస్తున్నది (చూ. ప్రక. 5:9; 11:9; 13:7; 14:6; 17:15).

ఏదిఏమైనా, వాస్తవము ఏమిటంటే, వారు (1) గొప్ప శ్రమల నుండి వచ్చిన వారు (చూ. ప్రక. 7:14); (2) వారు సింహాసనము ఎదుట నిలుచుకొని ఉన్నారు (చూ. ప్రక. 7:9), వారు తెల్లటి అంగీలను ధరించి ఉన్నారు (చూ. 6:11), వారందరూ యుద్ధ మరణము పొందిన మొత్తము మందిగా గుర్తింపబడ్డారు (చూ. ప్రక. 6:11; 17:6; 18:24; 19:2; 20:4).

▣ **"యెవడును లెక్కింపజాలని"** ఇది బహుశా అబ్రహాముకు నీ సంతానమును అభివృద్ధి చేస్తాను అనే ప్రమాణానికి సూచన కావచ్చు.

1. భూరేణువుల వలె – ఆ.కా. 13:16; 28:14; సంఖ్యా 23:10
2. ఆకాశ నక్షత్రముల వలె – ఆ.కా. 15:5; 22:17; 26:4; ద్వితీ. 1:10
3. సముద్రపు ఇసుకరేణువుల వలె – ఆ.కా. 22:17; 32:12
4. ఒక సహజ వ్యాఖ్య – ఆ.కా. 16:10

▣ **"ఖర్జూరపుమట్టలు చేతపట్టుకొని"** కొంతమంది దీనిని లేవీ. 23:40 లేక నెహెమ్యా 8:15 లతో ఒక ఆనందానికి మరియు విజయానికి చిహ్నాము వలె గుర్తించడానికి ప్రయత్నించారు. కొంతమంది యోహాను 12:13 లోని పస్కాపండుగ యొక్క విందులోని సంస్కారాలకు సంబంధినదిగా పరిగణించగా, మరి కొందరు ఈ వాక్యభాగము మందసగుడార విందుతో ఉన్న అరణ్యసంచార కాలముతో సంబంధమున్నట్లు చూశారు. ఖర్జూరపు మట్టలు బహుశా కేవలము ఒక విజయానికి గుర్తు మాత్రమే.

**7:10 "మా దేవునికిని. . . మా రక్షణకై"** ఇది గ్రీకులో "రక్షణ" (*సోజో* నుండి *సోటారియోకు*) ఇవ్వబడిన సహజ పదము, అయితే ఇది బహుశా "విజయము" (ఎన్ ఇ బి) లేక "సంపూర్తిగా గెలుచుట" అన్న భావాలకు సహితము ఉపయోగింపబడి ఉండచ్చు. కాబట్టి, ఇది (1) భూమిపై జీవితములోని సమస్యల నుండి విడుదల లేక (2) ఆత్మ సంబంధ, నిత్య రక్షణలను సూచించవచ్చు. పా.ని. పదము (యెష)కు శారీరక విడుదల అనే అర్థము కలిగి ఉంది (చూ. యాకోబు 5:15). ఇదే పదము ప్రకటన గ్రంధములో మూడు సార్లు దేవునికి స్తోత్రములు చెప్పే వరుసలలో ఉపయోగింపబడింది (చూ. ప్రక. 7:10; 12:10; 19:1).

▣ **"గొఱ్ఱపిల్లకును"** యెహోవా స్తుతింపడు రీతిగానే మెస్సయ కూడా స్తుతింపబడడాన్ని గమనించండి. ఇది కుమారుని యొక్క దైవత్వాన్ని నొక్కి పలుకుతున్నది.

**7:11** అనేక గుంపులు వేర్వేరుగా ఉండడాన్ని గమనించండి

1. దేవదూతలు
2. పెద్దలు
3. నాలుగు జీవులు

ఈ గుంపులు అన్ని పరలోకములో దేవుని సంస్థానములోని సింహాసానికి సంబంధించబడ్డాయి. అవి 144,000 మంది మరియు గొప్ప సమూహాలకు భిన్నముగా ఉన్నాయి.

"పెద్దల" కొరకు ప్రక. 4:4లోని **ప్రత్యేక అంశము: పెద్దలు** చూడుము **(SPECIAL TOPIC: ELDER)**

**7:12 "చెప్పిరి"** దేవునికి (మరియు మెస్సయకు, చూ. ప్రక. 7:10) ఏడంతల స్తోత్రములను గమనించండి, ఇది ప్రక. 5:12 యొక్క వధింపబడిన గొఱ్ఱపిల్ల యొక్క ఏడింతల స్తోత్రములకు సమానముగా ఉంది.

▣ **"ఆమెన్"** స్తుతి ఎలా ప్రారంభమై ముగింపబడిందో గమనించండి. ప్రక. 1:6లోని ప్రత్యేక అంశము చూడుము.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 7:13-17**

**[13]పెద్దలలో ఒకడుతెల్లని వస్త్రములు ధరించుకొనియున్న వీరెవరు? ఎక్కడనుండి వచ్చిరని నన్ను అడిగెను. [14]అందుకు నేను అయ్యా, నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు; గొఱ్ఱపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి. [15]అందువలన వారు దేవుని సింహాసనము ఎదుట ఉండి రాత్రింబగళ్లు ఆయన ఆలయములో ఆయనను సేవించుచున్నారు. సింహాసనాసీనుడైన వాడు తానే తన గుడారము వారిమీద కప్పును; [16]వారికి ఇకమీదట ఆకలియైనను దాహమైనను ఉండదు, సూర్యుని యెండయైనను ఏ వడగాలియైనను వారికి తగులదు, [17]ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱపిల్ల వారికి కాపరియై, జీవజలముల బుగ్గలయొద్దకు వారిని నడిపించును, దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును.**

**7:14 "అందుకు నేను అయ్యా, నీకే తెలియుననగా"** ఇది దేవదూత వర్తావహులకు మానవులు ఇచ్చే మామూలు సమాధానము (చూ. జకర్యా 4:5,13; దాని. 10:16). ఇది దేవదూతల గుంపులతో పెద్దల గుర్తింపును బలపరచుతున్నది.

దేవదూతల మధ్యవర్తిత్వం మరియు విశ్లేషణలకు అంత్యకాల సాహిత్యము పెట్టింది పేరు. ఈ విశ్లేషణలు నిర్వచానికి మరియు సాంకేతిక భాషా ప్రక్రియ అవగాహనకు ఎంతో కీలకముగా (బృందగాన కీర్తనల వలె) మారాయి.

▣ **"వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు"** ఇది ఒక వర్తమాన అసమాపక క్రియ, యోహాను దినములలో హింసకు గురైన సంఘాలను ఇది సూచస్తున్నది (చూ. ప్రక. 1:9; 2:9,10,22). ఏది ఏమైనా ప్రకటన గ్రంథములో చెప్పబడిన చారిత్రిక సూచనలు ప్రతి యుగములోని పరిశుద్ధులకు సంభవించే శ్రమలను మరియు అంత్యకాల హింసల యొక్క తీవ్రతను తెలియజేస్తున్నాయి (చూ. దాని. 12:1). ఇది ఈ కింది వాటికి సంబంధించి ఉంది

1. దేవుని పిల్లల యొక్క శ్రములు (చూ. మత్తయి 24:21-22; మార్కు 13:19; 2 థెస్స. 2:3 సగం; ప్రక. 2:10; దాని. 12:1)
2. అవిశ్వాసుల పట్ల రాబోవు దేవుని ఉగ్రత (చూ. 2 థెస్స. 1:6-9; ప్రక. 3:10; 6:17; 8:2 సగం; 16:1 సగం)

ఈ సమస్యలు, కొంతవరకు, అన్ని యుగాలుకు సంబంధించి ఉన్నాయి. తరచూ క్రైస్తవులు యేసు నామమును బట్టి శ్రమపడుతారు (చూ. యోహాను 16:33; అ.కా. 14:22; రోమా 5:3; 1 పేతురు 5:3; 1 పేతురు 4:12-16). ఈ రెండు సంఘటనలు తరచుగా క్రొత్త నీతియుగము యొక్క కాన్పు నొప్పులు అని పిలువబడుతాయి (చూ. మార్కు 13:8 మరియు II బారచ్ యొక్క అప్రసిద్ధమైప గ్రంథము, 25-30 అధ్యాయాలు).

ప్రకటన గ్రంథములోని థ్లిప్సిస్ (శ్రమలు) అనే గ్రీకు పదము ఎప్పుడూ అవిశ్వాసుల చేతిలో విశ్వాసుల పడే శ్రమకు ఉపయోగింపబడింది (చూ. ప్రక. 1:9; 2:9,10,22; 7:14). గ్రీకు పదాలైన తుమోస్ (చూ. ప్రక. 12:12; 14:8,10,19; 15:1,7; 16:1; 18:3; 19:15) మరియు *ఓర్జ్* (చూ. ప్రక. 6:16,17; 11:18; 14:10; 16:19; 19:15) ఎప్పుడూ అవిశ్వాసుల మూర్ఖత్వము, తిరుగుబాటుల మీద తండ్రి లేక కుమారుని ఉగ్రతలకు ఉపయోగింపబడింది.

సిద్ధాంతానికి వేరుగా చూస్తే, ఒకవేళ గ్రంథము శ్రమలను అనుభవించే విశ్వాసులను ప్రోత్సహించడానికి వ్రాయబడినట్లే, ఎందుకని కొంతమంది విశ్లేషకులు రాబోవు తరములోని విశ్వాసులను శ్రమలనుండి తప్పించుటకు రహస్య పరిసమాప్తి మీద ఎందుకు పట్టుబట్టుతున్నారు? శ్రమలు మొదటి సంఘ నాయకులకు మరియు ప్రతి తరములోని విశ్వాసులకు కలిగిన ఒక భాగ్యము. అలాంటప్పుడు భవిష్యత్తులో ఒక గుంపు తప్పించబడవలసిన అవసరము ఏముంది?

▣ **"గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి"** ఇది స్పష్టముగా గొప్ప హింసలలో వారికి క్రీస్తులో ఉన్న విశ్వాసమును బట్టి ప్రాణాలను విడచిన వీరమరణాలను సూచిస్తున్నది. విమోచన కొరకు ఎంత మహత్తైన సాదృశ్యము (చూ. ప్రక. 22:14)! ఈ బలియాగ క్రీస్తు మరణము ద్వారా కడగబడడమనే ఆలోచన రోమా 3:25; 5:9; 2 కొరింథీ. 5:21; ఎఫెసీ. 1:7; కొలస్సీ. 1:20; హెబ్రీ. 9:14; 1 పేతురు 1:19; మరియు 1 యోహాను 1:7 లలో చూడగలము. ఈ శిలువ యొక్క సత్యము తరచూ ప్రకటన గ్రంథములో సూచించబడుతుంది (చూ. ప్రక. 1:5; 5:12; 7:14; 12:11; 13:8; 14:4; 15:3; 19:7; 21:9,23; 22:3).

క్రీస్తు అనుగ్రహము మరియు దేవుని ఆహ్వానానికి మానవాళి స్పందించవలసిన అవసరాల కలయికను గమనించండి. రెండు నిబంధనల యొక్క ఒడంబడికల కోణాలు దేవుని ఆహ్వానాన్ని మరియు అనుగ్రహాన్ని ఉద్ఘాటిస్తున్నాయి అయితే సారభౌముడైన దేవుడు కూడా పతనమైన మానవాళి ఖచ్చితంగా స్పదించాలని ఏర్పాటుచేశాడు (చూ. యోహాను 1:12; మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21; రోమా 10:9-13).

**7:15-16** భౌష్యత్తు కాలములోని పరమానందము మరియు పరలోక శాంతి పా.ని. పదాలలో వివరించబడింది. ఇది అరణ్యసంచాల కాలము మరియు మందసములకు ఒక సూచనై ఉంది (చూ. నిర్గ. 40:34-38; సంఖ్యా. 9:15-23). ఇది షకినా మహిమ మేఘానికి అదనపు సూచనగా ఉంది, ఇది దేవుని ప్రజలతో దేవుని ప్రత్యక్షతకు చిహ్నామై ఉంది (చూ. యెషయా 49:10; మత్తయి 5:6; యోహాను 4:14; 6:35; 7:37). ఇశ్రాయేలీయుల చరిత్రలోని ఈ కాలము ఒక తీర్పుకాలానికి వాస్తవము. ఏదిఏమైనా, ఈ తీర్పుకాలములో యెహోవా ఉన్నంత దగ్గరగా, ఎక్కువ జాగురతగా మరెన్నడూ లేడు. తరచూ ఈ కాలాము రబ్బీల చేత యెహోవా మరియు ఇశ్రాయేలీయుల యొక్క హనీమూను అని సూచించబడింది.

**7:15 "రాత్రింబగళ్లు. . . ఆయనను సేవించుచున్నారు"** పా.ని.లో ఇది లేవీయుల యాజకులను సూచించింది (చూ. కీర్త. 134:1; 1 దిన. 9:33). దేవుని లభ్యత మరియు దేవుని యొక్క సేవ (1) విశ్వాసులను మరియు (2) విశ్వాసులందరిని శ్రమలపాలు చేసింది. ఇకమీదట యూదా శ్రేష్ట యాజకత్వము ఉండబోదు! విశ్వాసులందరూ యాజకులే (చూ. 1 పేతురు 2:5,9; ప్రక. 1:6).

"రాత్రింబవళ్ళు" అనే పదబంధము నిరంతరము సాగుతున్నది అనుటకు ఒక సాదృశ్య పదము. ప్రకటన గ్రంథములో ఇది అనేక పర్యాయాలు కనుగొనగలము (చూ. ప్రక. 4:8; 7:15; 12:10; 14:11; 20:10).

▣ **"తన ఆలయములో"** ఈ వాక్యభావాన్ని (మరియు యెహెజ్కేలు 40-48) ప్రక. 21:22తో సంబంధింపచేయడము కొంత కష్టముతో కూడుకొన్న పని, పరలోకములో దేవాలయము ఉండబోదు అని ఇది తెలియజేస్తున్నది. కొంతమంది ఐహిక యుగాంతర పరిపాలన మరియు నిత్య పరిపాలన మధ్య వ్యత్యాసాన్ని చేయడానికి ప్రయత్నించారు. నిజానికి ఈ గ్రంథములోని సాదృశ్యాలు మరియు కాల చక్రాలు ధారావాహికము. ఇది బహుశా పరలోకములోని ఆత్మసంబంధ గుడారాన్ని సూచించవచ్చు (చూ. హెబ్రీ. 9:23).

▣ **"తానే తన గుడారము వారిమీద కప్పును"** ఇది తన ప్రజలకు సన్నిహితంగా ఉన్న దేవుని నివాసానికి ఇది ఒక మౌఖిక సాదృశ్యము. దేవుని గుడారము ప్రతి రకము మరియు జాతి నుండి ఉన్న తన క్రొత్త ప్రజలతో తన శాశ్వత సన్నిధిని సూచిస్తున్నది. ఆది ఉద్దేశమైన ఏదేను

వనము పునరుద్ధరించబడింది. మానవాళి విమోచింపబడింది (చూ. ఆ.కా. 3:15). మళ్ళీ దేవునితో సన్నిహిత సహవాసము సాధ్యమైంది (అది., ఆ.కా. 3:8).

**7:16-17** ఇవి కేవలము హతసాక్షులకు మాత్రము కాక విశ్వాసులనందరికి ఇవ్వబడిని ఆశీర్వాదాలు (పా.ని. నుండి).

**7:16 "వారికి ఇకమీదట ఆకలియైనను దాహమైనను ఉండదు"** 16వ. వచనము యెషయా 49:10-13లకు ఒక సూచనగా ఉంది. దేవుని భౌతిక అనుగ్రహాలు దేవుని ఆత్మ సంబంధ అనుగ్రాహాలకు గుర్తుగా ఉపయోగించబడ్డాయి (చూ. మత్తయి 5:6; యోహాను 4:14; 6:35; 7:37).

▣ **"సూర్యుని యెండయైనను ఏ వడగాలియైనను వారికి తగులదు"** ఇది 38 సంవత్సరాల అరణ్యసంచార కాలములో షకినా మహిమ మేఘము ద్వారా ఇవ్వబడిన నీడకు ఒక సూచనగా ఉంది (చూ. కీర్త. 121:5-7).

**7:17 "ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱపిల్ల వారికి కాపరియై"** ఇది యెహె. 34:23కు ఒక పా.ని. సూచనగా ఉంది. వధించబడి, తిరిగి లేచిన విమోచకుడు దేవుని విమోచన ప్రణాళికలో ప్రముఖ అంశముగా ఉంది. యోహాను 10:11లోని మంచి కాపరి ఇప్పుడు గొఱ్ఱెలన్నిటికి కాపరి అయ్యాడు (యోహాను 10:16).

▣ **"జీవజలముల బుగ్గలయొద్దకు వారిని నడిపించును"** ఎడారి ప్రాంత ప్రజలకు నీరు ఎప్పుడూ ఒక విస్తారత మరియు జీవితానికి ఒక చిహ్నము. ఇది యెషయా 49:10కి ఒక సూచన (చూ. కీర్త. 23:2), ఇది ప్రక. 21:6; 22:1 లో గ్రంధము ముగింపులో తిరిగి చెప్పబడింది.

▣ **"దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును"** ఇది యెషయా 25:6-9 (చూ. ప్రక. 21:4)లోని మెస్సయ యొక్క విందు మరియు దేవుని క్రొత్త పట్టణములకు ఒక సూచనగా ఉంది. యోహాను కాలములోని మరియు ప్రతి యుగములో హింసింపబడుతున్న విశ్వాసులకు ఇది ఎంత ఆదరణలను కలుగజేస్తున్నదో కదా!

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 144,000 మంది ఎవరు? ప్రకటన గ్రంధము నుండి నీ సమాధానాన్ని వివరింపుము.
2. ప్రక. 7:9లోని పెద్ద సమూహానికి 144,000 మంది ఎలా సంబంధించి ఉన్నారు?
3. విశ్లేషించడానికి ఈ చిహ్నాలు మనకెందుకు ఇంత కష్టముగా ఉన్నాయి?
4. 6 మరియు 7 అధ్యాయాల యొక్క ప్రధాన పీడనము ఏమిటి?

5. 7వ. అధ్యాయము ఉపనాటకము అని అంటే దాని అర్థము ఏమిటి? ఈ గ్రంథములో మిగతా ఉపనాటకాలు ఎక్కడ కనుగొనగలము?

# ప్రకటన 8:1-9:21

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| ఏడవ ముద్ర మరియు బంగారు బంగారు ధూపకలశము | ఏడవ ముద్ర: ఏడు బూరలకు ప్రవేశికము | ఏడవ ముద్ర | ఏడవ ముద్ర | ఏడవ ముద్ర |
| 8:1-2 | 8:1-6 | 8:1-2 | 8:1-2 | 8:1 |
| | | | | పరిశుద్ధుల ప్రార్థనలు రోబోవు గొప్పదినాన్ని త్వరతగతి చేయడము |
| | | | | 8:2-5 |
| 8:3-5 | | 8:3-5 | 8:3-5 | |
| బూరలు | | మొదటి ఆరు బూరలు | బూరలు | మొదటి నాలుగు బూరలు |
| 8:6 | మొదటి ఆరు బూరలు | 8:6 | 8:6 | 8:6-12 |
| 8:7 | 8:7 | 8:7 | 8:7 | |
| | రెండవ బూర: తెరువబడిన ముద్ర | | | |
| 8:8-9 | 8:8-9 | 8:8-9 | 8:8-9 | |
| | మూడవ ముద్ర: తెరవబడిన జలములు | | | |
| 8:10-11 | 8:10-11 | 8:10-11 | 8:10-11 | |
| | నాల్గవ ముద్ర: ఆకాశాలు తెరువడుట | | | |
| 8:12 | 8:12 | 8:12 | 8:12 | |
| 8:13-9:6 | 8:13 | 8:13 | 8:13 | 8:13 |
| | ఐదవ బూర: అడుగులేని గుంత నుండి వచ్చిన మిడుతలు | దయ్యాల మిడుతల తెగులు | | ఐదవ బూర |
| | 9:1-12 | 9:1-6 | 9:1-6 | 9:1-6 |
| 9:7-11 | | 9:7-11 | 9:7-11 | 9:7-11 |
| 9:12 | ఆరవ బూర: ఎఫ్రాటిస్ | 9:12 | 9:12 | 9:12 |

| | | | | |
|---|---|---|---|---|
| | నుండి వచ్చిన దూత | | | |
| 9:13-19 | 9:13-21 | 9:13-19 | 9:13-19 | 9:13-21 |
| 9:20-21 | | 9:20-21 | 9:20-21 | |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

### 8:1-9:21 లకు సందర్భానుచిత అంతృష్టి

A. ఏడవ ముద్ర నుండి ఏడు బూరలు వస్తుండగా, ప్రశ్న ఏమిటంటే, బూరలు, ముద్రలు మరియు పాత్రల మధ్యల ఉన్న సంబంధమేమిటి?" ఒకవేళ పూర్తిగా కాకపోయినా, కొద్దిగానైనా పునరావృత్తాలు ఉన్నాయి. అవి ఏక కాలములో చెప్పబడ్డాయి. అవి ఒకే విధంగా రూపొందిచంబడి, ఒకదానిలో మరొకటి ముందుకు సాగాయి. పార్శ్విక పునరావృత్త సిద్ధాంతము మొదట మూడవ శతాబ్దములో పెట్టు యొక్క విక్టోరినస్ ద్వారా అభివృద్ధి చెందింది (*ది యాంటే-నిసేన్ ఫాదర్స్*, వా. 7, 344-360 పేజీలు చూడుము). ఆయన మాత్రమే ముద్రలు మరియు పాత్రల మధ్యనున్న సమాంతర సంబంధాన్ని తెలియజేశాడు. వీటిని పోల్చి చూసినప్పుడు, అవి చివరికాల ముగింపుగా ఉండి, ఒకే మరణాంతర కాలములోని క్రమేమీ చోటుచేసుకొంటున్న నాశన సాదృశ్యాలుగా కనిపిస్తున్నాయి. ఆరవ ముద్ర (చూ. ప్రక. 6:12-17) మనలను ముగింపునకు తీసికెళ్ళుతున్నట్లుండగా, బూరలు (చూ. ప్రక. 11:15-19) మరియు ఏడు పాత్రలు (చూ. ప్రక. 16:17-21) అంత్యకాల సంఘటనలను వివరిస్తున్నాయి.

B. ఈ అంత్యకాల దర్శనాల కొరకు తన ఊహాభావాలను యోహాను ఎక్కడి నుండి తీసికొన్నాడు? దీని పైన అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. ఇక్కడ, ముఖ్యంగా 8 మరియు 9 అధ్యాయాలలో పా.ని. లోని ఐగుప్తు తెగులు, యోవేల 2 యొక్క మిడుతల దాడి అనేక ఉదాహరణలు ఉన్నాయి. ప్రకటన గంధములో ఎప్పటిలాగే దానియేలు, యెహెజ్కేలు, జకర్యాల ఊహాభావాలు ప్రధాన నేపధ్యాలను రూపొందించాయి.
2. I ఈనోకు లాంటి యూదా నిబంధనల మధ్యకాల సమాప్తి రచనలు. మొదటి శతాబ్ద యూదాతత్వానికి I ఈనోకు బాగా పరిచయము, అలాగే సంఘాలలో, క్రొ.ని. గ్రంధకర్తల ద్వారా ఉదహరించబడింది (చూ. 2 పేతురు 2 మరియు యూదా).
3. మొదటి శతాబ్ద చారిత్రిక వాతావరణము, ప్రాముఖ్యంగా రోమా చక్రవర్తుల మతవిధానము మరియు స్థానికంగా జరుగుతున్న హింసలు

    ఊహాభావాలకు మనము ఎన్నుకొనే ప్రధాన ఆధారాలు ఈ రెండు అధ్యాయాలను మనమెలా విశ్లేషిస్తామో అన్నదాన్ని నిర్ణయిస్తుంది. ఒకవేళ దీనిని మనము రోమా సాంమ్రాజ్యము యొక్క నేపధ్యానికి వ్యతిరేకముగా చూస్తే, మనము రోమా చరిత్రకు సరిపోతాము (భూతకాలవాదులు). ఒకవేళ దీనిని మనము యూదా అంత్యకాల సాహిత్యభాషకు విరోధముగా చూస్తే, ఎక్కువుగా మనము దీనిని సాంకేతికంగా విశ్లేషించిన వారవుతాము (శూన్యవాదులు). ఒకవేళ దీనిని మనము పా.ని. ప్రవచనాలకు వ్యతిరేకంగా చూస్తే, మనము దీనిని యూదా వాతావరణ ముగింపు కాలములోని దీనిని మనము చొప్పించినవారవుతావు (భౌష్యత్తువాదులు).

C. ఈ రెండు అధ్యాయాలు అంచల అంచలగా అవిశ్వాసలు మీద తీవ్రమవుతున్న తీర్పును తెలియజేస్తున్నాయి. ఏది ఏమైనా, వారు విమోచింపబడాలనే ఉద్దేశముతోనే దేవుని వారిమీదకి తీర్పు తీసికొనివస్తున్నాడనే విషయాన్ని నొక్కిచెప్పబడింది (చూ. ప్రక. 9:20-21; 14:7; 16:9,11). కాబట్టి, అవి ద్వితీయోపదేశ కాండము 27-29లోని నిబంధన శాపాల వలె పనిచేస్తున్నాయి.

D. మునుపటి అధ్యాయాలలో వలె, కొందరు విశ్లేషకులు క్రీస్తుకు ఆరోపించిన ప్రతీకవాదం చాలా అస్పష్టము ఉన్నట్లే, సాతానుకు కూడా కొంతమంది ఆరోపించారు. ఆ రకమైన ప్రతీకవాదం యొక్క అస్థిరస్థితిలో, పిడివాదము పూర్తిగా సరైంది కాదు. విశ్లేషకులు ఒక ప్రధానమైన సత్యములో పూర్తి దర్శనాన్ని సంగ్రహించాలి. ఈ కీలక సత్యము విశ్లేషణ వివరణలను నడిపించాలి, ప్రధాన సిద్ధాంత పరమైన అంశాలను ఉద్ఘాటించుటలోనే ఉండాలి!

## పదము మరియు పదబంధాల అధ్యయం

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:1-2**

**1 ఆయన యేడవ ముద్రను విప్పినప్పుడు పరలోక మందు ఇంచుమించు అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను. 2 అంతట నేను దేవునియెదుట నిలుచు ఏడుగురు దూతలను చూచితిని; వారికి ఏడు బూరలియ్యబడెను.**

**8:1 "ఆయన యేడవ ముద్రను విప్పినప్పుడు"** ఏడవ ముద్రను విప్పినవాడు యేసు అయితే ఇప్పటినుండి ఏడు బూరలను ఆ తరువాత ఏడు పాత్రలను ప్రకటించడములో దేవదూతలు పాల్గొనబోతున్నారు.

▣ **"పరలోక మందు ఇంచుమించు అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను"** ఈ నిశబ్దము మీద అనేక సిద్ధాంతాలు వచ్చాయి. రబ్బీలు ఈ నిశబ్దసమయాన్ని పరిశుద్ధుల ప్రార్ధనలు వినబడడానికి సంబంధించి ఉందని అంటున్నారు

1. కొంతమంది ఇది II ఎస్ద్రాస్ గ్రంధము 7:29-31 కు సంబంధింపచేస్తున్నారు, ఇక్కడ నిశబ్ధము క్రొత్తయుగానికి ప్రారంభముగా చెప్పబడింది
2. మరికొంతమంది ఇది రాబోవు దేవుని యెదుట మానవులు మౌనముగా ఉంటారు అనే పా.ని. లోని అనేక వాక్యభాగాలకు సంబందించినదిగా చూశారు (చూ. హబ. 2:20; జఫన్యా 1:7; జకర్యా 2:13)
3. మరికొంతమంది ఇది అవిశ్వాసుల మీదకి రోబోవు తీవ్రమైన తీర్పుల కొరకు నాటిక ప్రభావమునకు సంబంధించినదిగా చూశారు.
4. విక్టోరినస్ దీనిని నిత్యత్వ ప్రారంభానికి సంబంధించినదిగా పరిగణించాడు.

**8:2 "అంతట నేను దేవునియెదుట నిలుచు ఏడుగురు దూతలను చూచితిని"** ఇక్కడ "ఏడుగురు దూతలు" అనే నిర్ధాయక ఉపపదము కనిపించడము ఆసక్తికరంగా ఉంది. రబ్బీల యూదాతత్వంలో ఏడుగులు దూతల ప్రత్యక్షత టొబిట్ 12:15; జెబిలీస్ 1:27,29; 2:1-2,18 మరియు I ఈనోక్ 20:1-7 లలో పేర్లు చెప్పబడ్డాయి. వారు యురియేలు, రఫాయేలు, రగూయేలు, మిఖాయేలు, సరాకయేలు లేక సరియేలు, గాబ్రియేలు, రెమియేలు అనువారు. మరికొంతమంది ఈ వచనాన్ని యెషయా 63:9 లోని మెస్సయకు ("తన ప్రత్యక్షత దూత"కు సమాంతరంగా) లేక తిరుగుబాటుచేసిన మరియు పరిశుద్ధాత్మను బాధపెట్టిన (చూ. యెషయా 63:10) వారి మీదకు తీర్పుకు సంబంధించినట్లు చూస్తున్నారు. నిర్గమకాండ సంబంధాన్ని నిర్గ. 23:20-23; 33:12-16 లోని దూతలో చూడగలము.

▣ **"వారికి ఏడు బూరలియ్యబడెను"** ఇక్కడ ఏడు బూరలకు సంబంధించి ఏడుగురు దూతలు ఉన్నారు (చూ. ప్రక. 8:6). పా.ని.లో బూరలు తరచూ, మతపరంగా గాని లేక మిలటరీకి సంబంధించి గాని, దేవుని ప్రజలతో మాట్లాడడానికి ఉపయోగించబడ్డాయి (చూ. నిర్గ. 19:16; సంఖ్యా. 10:1-10; యెషయా 27:13; యిర్మియా 4:5-9; యావేలు 2:1; జఫన్యా 1:16; జకర్యా 9:14; II ఎజ్డ్రాస్ 6:23, ప్రక. 1:10లోని ప్రత్యేక అంశము చూడుము). క్రొ.ని.లో బూర క్రీస్తు యొక్క రాకడను ప్రకటించబోతుంది (చూ. మత్తయి 24:31; 1 కొరింథీ. 15:52-53; 1 థెస్స. 4:16).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:3-5**

**3మరియు సువర్ణధూపార్తి చేత పట్టుకొనియున్న వేరొక దూతవచ్చి బలిపీఠము ఎదుట నిలువగా సింహాసనము ఎదుట ఉన్న సువర్ణబలిపీఠముపైన పరిశుద్ధులందరి ప్రార్ధనలతో కలుపుటకై అతనికి బహు ధూపద్రవ్యములు ఇయ్యబడెను. 4అప్పుడా ధూపద్రవ్యముల పొగ పరిశుద్ధుల ప్రార్థనలతో కలిసి దూత చేతిలోనుండి పైకి లేచి దేవుని సన్నిధిని చేరెను. 5ఆ దూత ధూపార్తిని తీసికొని, బలి పీఠముపైనున్న నిప్పులతో దానిని నింపి, భూమిమీద పడ వేయగా ఉరుములు ధ్వనులు మెరుపులు భూకంపమును కలిగెను.**

**8:3 "సువర్ణధూపార్తి చేత పట్టుకొనియున్న వేరొక దూతవచ్చి బలిపీఠము ఎదుట నిలువగా"** ఈ వాక్యభాగము మరియు 5:8 దూతలు దేవుని దగ్గరకు ప్రార్ధనలను తీసికెళ్ళే వార్తావహులు అనే రబ్బీల మతసిద్ధాంతపరమైన అంశాన్ని పెంపొందించడానికి ఉపయోగింపబడ్డాయి. ఈ వివరాలను విశ్లేషించి చెప్పడంలో బైబిలు మౌనం వహించింది. ఈ సాంకేతిక వాక్యభాగాలు ఊహాజనిత మతసిద్ధాంత వివరాలను నిర్వచించడానికి ఉపయోగించకూడదు. ఇది ఒక దర్శనము, కొన్ని దూతల పాత్రలను నిర్వచించడానికి ఉద్దేశింపబడినవి కావు. ఇది ఇంకా పరిశుద్ధుల ప్రార్ధనలు దేవునిని ప్రభావితము చేస్తాయి అని ఉద్ఘాటించి చెప్పుతున్నది.

బలపీఠము పరిశుద్ధ స్థలములో ముసుకుకు ఎదుట ఉన్న సువర్ణధూపార్తినిగా (చూ. నిర్గ. 30:1-10) కానీ లేక బలియర్పణ పీఠంగా (చూ. ప్రక. 8:5; 9:13) గానీ గుర్తింపబడింది. ఏదిఏమైనా, ఈ దర్శనము భూమిమీదున్న గుడారము లేక యెరూషలేము దేవాలయమునకు

సంబంధించినది కాదు, పరలోకములోని దేవుని సింహాసనా స్థలానికి సంబంధించినది (చూ. హెబ్రీ. 8:2; 9:11,24). ఈ సందర్భానికి ధూపద్రవ్యాలపీఠము సరిగ్గా సరిపోతుంది.

▣ **"పరిశుద్ధులందరి ప్రార్థనలతో"** ఇది ఏ గుంపు పరిశుద్ధులను గురించి చెప్పుతున్నదో స్పష్టముగా తెలియదు కానీ ఇది దేవునికి తన ప్రజల అవసరాల తెలుసు, వాటికి తగిన విధంగా ఆయన స్పందిస్తాడనే విషయాన్ని తెలియజేస్తున్నది (చూ. నిర్గ. 3:7). ధూపద్రవ్యాలు ప్రార్థనకు చిహ్నాలు (చూ. కీర్త. 141:2; ప్రక. 5:8) ఎందుకంటే ధూపము పైకి వెళ్ళి, కనిపించే మండలము నుండి కనిపించని మండలానికి అదృశ్యమై పోతుంది.

"పరిశుద్ధులు" కొరకు ప్రక. 5:8లోని ప్రత్యేక అంశము: పరిశుద్ధులు **(SPECIAL TOPIC: SAINTS)** చూడుము.

**8:4** లేవీకాండము గ్రంధమంతా చూస్తే, ధూపద్రవ్యాలు పైకి దేవుని దగ్గరకు చేరుతున్నాయి, కాబట్టి, రాను రాను ఇవి దేవుని ప్రజల ప్రార్థనలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా పరిగణింపబడ్డాయి.

**8:5 "ఆ దూత ధూపార్తిని తీసికొని, బలి పీఠముపైనున్న నిప్పులతో దానిని నింపి, భూమిమీద పడ వేయగా"** ఇది యెహె. 10:2కు ఒక సూచనగా ఉంది. తెరకు ముందు ఉన్న ద్రవ్యధూప పీఠానికి కావలసిన బొగ్గులు నిజానికి గుడారానికి ముందు ఉన్న బలియర్పణ పీఠము నుండి తీసికొనబడుతాయి (చూ. ప్రక. 9:13; లేవీ. 16:11-13). ఇవి అస్థిర అర్థాన్ని కలిగి ఉన్న గుడార చిహ్నాలు. ఇది పరలోకములో దేవుని ఎదుట జరుగుతుంది అనేది ప్రధాన మతసిద్ధాంతపరమైన ఆలోచనగా ఉంది.

▣ **"ఉరుములు ధ్వనులు మెరుపులు భూకంపమును కలిగెను"** ఈ రకమైన భౌగోళిక అద్భుతాలు తరచూ యెహోవా ప్రత్యక్షతతో జరుగుతాయి (చూ. ప్రక. 4:5; 11:19; 16:18; నిర్గ. 19:16-19; కీర్త. 18:10-13).

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:6**

**[6]అంతట ఏడు బూరలు పట్టుకొనియున్న ఆ యేడుగురు దూతలు ఊదుటకు సిద్ధపడిరి.**

**8:1-6** ఈ వచనాలు నిశబ్దకాలములో జరిగిన కార్యాలను సూచిస్తున్నాయి.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:7**

**[7]మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు పుట్టి భూమిపైన పడవేయబడెను; అందువలన భూమిలో మూడవ భాగము కాలి పోయెను, చెట్లలో మూడవ భాగమును కాలిపోయెను, పచ్చగడ్డియంతయు కాలిపోయెను.**

**8:7 "రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు పుట్టి"** ఊహాభావాలలో ఎక్కువ భాగము ఐగుప్తీయుల తెగులు నుండి తీసికొనబడింది. ఈ వాక్యభాగము నిర్గ. 9:24కు ఒక సూచనగా ఉంది. అలాగే ఇది దేవుని సైనిక దండును పారద్రోలుటను గురించిన యెహె. 38:22 నుండి కూడా తీసికొనబడిన అవకాశము లేకపోలేదు.

▣ **"భూమిలో మూడవ భాగము కాలి పోయెను"** ఈ పరిమితమైన, విశేష్యమైన, శాతము రాబోవు కొన్ని అధ్యాయాలలో తరచుగా ప్రస్తావించబడింది (చూ. ప్రక. 8:7-8,9,10,11,12; 9:15,18; 12:4). రెండువ తీర్పు వరుసలు మొదటి వాటికంటె తీవ్రతరముగా ఉన్నాయి (చూ. 6:8, ఇక్కడ మూడవభాగము మాత్రమే చెప్పబడింది). యెహోవా ఇప్పటికి భౌతికపరమైన తెగులును ఉపయోగించి పాపపూరిత మానవాళిని చేరుకొనే ప్రయత్నము చేస్తున్నాడు (చూ. నిర్గమకాండము 7-11; ద్వితీయోపదేశ కాండము 28-29), అయితే వారు మారుమనస్సు మరియు విశ్వాసముతో స్పందించుట లేదు.

▣ **"పచ్చగడ్డియంతయు కాలిపోయెను"** ఇది మూడవ భాగములో ఉన్న పచ్చటి గడ్డి అంతా నాశనమగుటను సూచిస్తున్నది, ఎందుకంటే, ప్రక. 9:4లో పచ్చటి గడ్డి కాపాడబడింది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:8-9**

**[8]రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్ద కొండవంటిది ఒక్కటి సముద్రములో పడ వేయబడెను. అందువలన సముద్రములో మూడవ భాగము రక్తమాయెను. [9]సముద్రములోని ప్రాణముగల జంతువులలో మూడవ భాగము చచ్చెను, ఓడలలో మూడవ భాగము నాశన మాయెను.**

**8:8 "అగ్నిచేత మండుచున్న పెద్ద కొండవంటిది"** మరొకసారి రోమీయుల, యూదా బైబిళ్ళ మధ్యకాల లేక పా.ని. యోహాను ఆధారాల అంశము వచ్చింది.

1. ఒకవేళ ఇది పా.ని. అయితే, అప్పుడు ఇది కీర్త. 46:2 లేక నిర్గ. 20-21. 7:20-21 సూచనగా ఉంది.
2. ఒకవేళ యూదా అంత్యకాల సాహిత్యమైతే, అప్పుడు ఇది I ఈనోకు 18:13-16 లేక బహుశా సిబిలిన్ ఒరాకల్స్ 5:158 లను సూచిస్తున్నట్లుంది.
3. ఒకవేళ రోమీయులదైతే, అప్పుడు బహుశా ఇది విస్ఫోటనమైన వేసువియస్ పర్వతానాకి ఒక చారిత్రిక సూచనై ఉంది, ఈ పర్వతాన్ని యూదులు యెరూషలేమును నాశనము చేసినందులకు రోమీయుల మీద దేవుని తీర్పు వలె విశ్లేషించుకొన్నారు.

యోహాను యొక్క సాదృశ్యాలకు ఏవి ఖచ్చితమైన ఆధారాలో తెలయదు అయితే మనస్సులో విమోచన తెచ్చే ఉద్దేశముతో తిరగబడిన సృష్టి పట్ల దేవుని ఉగ్రతను గురించి మాట్లాడుతున్నాయి.

▣ **"సముద్రములో మూడవ భాగము రక్తమాయెను"** ఐగుప్తీయుల తెగులకు ఇది మరొక ఉదాహరణ (చూ. నిర్గ. 7:20-21)

**8:9 "ప్రాణముగల జంతువులలో మూడవ భాగము చచ్చెను"** ఐగుప్తీయుల తెగులకు ఇది మరొక ఉదాహరణ (చూ. నిర్గ. 7:21)

▣ **"ఓడలలో మూడవ భాగము నాశన మాయెను"** దీనికి సమాంతరమైంది పా.ని.లో గాని అంత్యకాల సాహిత్యములో గాని లేక మొదటి శతాబ్ద రోమా సాహిత్యాలలో గాని లేదు. వాణిజ్యానికి తాకిడి ఏర్పడింది, వస్తువులు మరియు ఆహారము కరవు అయింది. ఇది దేవుని స్వల్ప, క్రమంగా కొనసాగుతున్న తీర్పులను రూఢిచేస్తున్నది. తన తీర్పు పాత్రలలో మారుమనస్సు కాలము వెళ్ళిపోయి, మొత్తము, పూర్తిగా తీర్పు వచ్చే వరకు ఆయన తీర్పు తీవ్రతరమవుతూ ఉంటుంది ( ముద్రలలో ¼, బూరలలో 1/3).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:10-11**

**[10]మూడవ దూత బూర ఊదినప్పుడు దివిటీవలె మండుచున్న యొక పెద్ద నక్షత్రము ఆకాశమునుండి రాలి నదుల మూడవ**

**భాగముమీదను నీటిబుగ్గల మీదను పడెను. [11]ఆ నక్షత్రమునకు మాచిపత్రియని పేరు. అందువలన నీళ్లలో మూడవభాగము మాచిపత్రి యాయెను; నీళ్లు చేదై పోయినందున వాటివలన మనుష్యులలో అనేకులు చచ్చిరి.**

**8:10 "యొక పెద్ద నక్షత్రము ఆకాశమునుండి రాలి"** బహుశా ఇది యెషయా 14:12ను సూచిస్తున్నట్లుంది. చాలామంది దీనిని ప్రక. 6:13 లేక 9:1 సంబంధింపచేయడానికి ప్రయత్నించారు, అయితే ఇలా చేయడము యోహాను ఊహాభావాన్ని గట్టిగా బిగించివేయడానికి చేసే ప్రయత్నమే. సహజంగా యూదా అంత్యకాల సాహిత్యములో నక్షత్రము రాలిపోవుట ఒక దూతను సూచిస్తుంది (అది., 9:1).

**8:11 "ఆ నక్షత్రమునకు మాచిపత్రియని పేరు"** పా.ని.లో మాచిపత్రి ఒక విగ్రహారాధనకు సంబంధించినది (చూ. ద్వితీ. 29:17-18). దీనిని ఇంకా విషముతో కలపబడినట్లు కూడా చూడగలము, కాబట్టి ఇది మృతము (చూ. యిర్మీయా 9:15; 23:15; ఆమోసు 6:12). దేనితో కలపకపోతే మాచిపత్రి (చూ. టి ఇ వి) చేదుగా ఉండేది, ప్రాణహాని కాదు. ఇక్కడ ఇది దేవుని తీర్పుకు సాదృశ్యముగా చెప్పబడింది.

ప్రకటన గ్రంధాన్ని ఆధునికులు అనుయుక్తముగా తన కాలములోని మార్చడానికి చేసే ప్రయత్నానికి ఒక మంచి ఉదాహరణ ఏదంటే, కరిగిపోయిన రష్యావారి చెర్నోబిల్ న్యూక్లియరుకు రష్యాలో మాచిప్రతి అనే అర్థము ఉండుటచేత దీనిని ఒక ప్రవచన నెరవేర్పుగా పరిగణించడమే. ఉదయపు వార్తాపత్రిక వలె బైబిలును విశ్లేషించి చెప్పడము గడిచిన రెండు శతాబ్దాలుగా మామూలు అయిపోయింది, ఈ ప్రక్రియ ఈ పద్ధతి విషయములో మనము జాగ్రత్త వహించాలని హెచ్చరిస్తున్నది!

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:12

**[12]నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మినట్లును, పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింప కుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను.**

**8:12** అంధకారము ఎప్పుడూ దేవుని తీర్పుకు ఒక చిహ్నముగా చెప్పబడింది (చూ. నిర్గ. 10:21; యెషయా 13:10; 34:4; 50:3; యెహె. 32:7-8; యావేలు 2:2,10,31; 3:15; ఆమోసు 5:18; మార్కు 13:24). ఆకాశ మండలాలు తరచూ ఆత్మసంబంధిత శక్తులుగా ఆరాధించబడ్డాయి. వారిని దేవుడు సృష్టించాడు (చూ. ఆ.కా. 1:14-19; యెషయా 40:26); వాటికి పేర్లు పెట్టాడు (చూ. యెషయా 48:13); అవి ఆయనను స్తుతిస్తున్నాయి (చూ. కీర్త. 148:3).

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 8:13

**[13]మరియు నేను చూడగా ఆకాశమధ్యమున ఒక పక్షి రాజు ఎగురుచు--బూరలు ఊదబోవుచున్న ముగ్గురు దూతల బూరల శబ్దములనుబట్టి భూనివాసులకు అయ్యో, అయ్యో, అయ్యో, అని గొప్ప స్వరముతో చెప్పుట వింటిని.**

**8:13 "మరియు నేను చూడగా ఆకాశమధ్యమున ఒక పక్షి రాజు ఎగురుచు"** కె జె వి లో "ఒక పక్షి" మారుగా "దూత" అని ఉంది, అయితే ఇది ఆ తరువాతి తొమ్మిదవ శతాబ్ద గ్రీకు చేతివ్రాతల నుండి వచ్చింది. సినాయిటికస్ (א) మరియు అలెగ్జాండ్రినస్ (ఎ)లలో "పక్షిరాజు" అని ఉంది. ఇది వీటిని సూచించవచ్చు: ఒక రాబందు (లేక గద్ద), ఇది తరుచూ సంహారానికి గుర్తుగా చెప్పబడింది (చూ. యెహె. 17:3; హెబ్రీ. 1:8; మత్తయి 24:28; లూకా 17:37)

1. యెహె. 39:17-20; హోషేయా 8:1 లోని తీర్పు దృశ్యానికి ఒక జాడగా ఉంది

2. నిబంధన మధ్యకాల గ్రంథమైన II బారూక్ 77:21-22 కు సూచనను సూచిస్తున్నట్లుగా ఉంది, అందులో బాధింపబడుతున్న దేవుని ప్రజలకు ఒక రాబందు ద్వారా సందేశము పంపబడింది
3. రోమా సైన్యము పైన కొనలో గద్దలు గల ధ్యజాలు కలిగి ఉండేవారు

"ఆకాశమధ్యమున. . . ఎగురుచు" అనేది బహుశా ఆహారము కొరకు భూమికి ఎత్తుగా విహరించే పక్షులను మరొక సూచనగా ఉంది (చూ. ప్రక. 14:6; 19-17)

▣ **"అయ్యో, అయ్యో, అయ్యో"** బహుశా ఇది రాబోవు చివరి మూడు బూరలకు ఇది సంబంధించి ఉండచ్చు (చూ. ప్రక. 9:12; 11:14; 12:12); అలాగే ఇది బహుశా ఇది తీవ్రతకు ఒక చిహ్నము కావచ్చు (ప్రక. 4:8 యొక్క పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు లాగా). హెబ్రీ భాషలో మూడుసార్లు చెప్పడము తమబర్ధక స్థితి (సూపర్లేటివ్ డిగ్రీ) (చూ. యెషయా 6:3 యొక్క పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు). పా.ని.లో "అయ్యో" మరణము మరియు తీర్పుకు సంబంధించిన ఒక విలాప పధ్యకావ్యము.

▣ **"భూనివాసులకు"** ఈ వచనము విమోచింపబడని వారిని సూచిస్తున్నది (చూ. ప్రక. 3:10; 6:10; 11:10; 13:8; 17:2).

## ప్రకటన 9

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 9:1-6**

**[1]అయిదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశమునుండి భూమిమీద రాలిన యొక నక్షత్రమును చూచితిని. అగాధముయొక్క తాళపుచెవి అతనికి ఇయ్యబడెను. [2]అతడు అగాధము తెరవగా పెద్ద కొలిమిలోనుండి లేచు పొగవంటి పొగ ఆ అగాధములోనుండి లేచెను; ఆ అగాధములోని పొగచేత సూర్యునిని వాయుమండలమున చీకటి కమ్మెను. [3]ఆ పొగలోనుండి మిడతలు భూమి మీదికి వచ్చెను, భూమిలో ఉండు తేళ్లకు బలమున్నట్టు వాటికి బలము ఇయ్యబడెను. [4]మరియు నొసళ్లయందు దేవుని ముద్రలేని మనుష్యులకే తప్ప భూమిపైనున్న గడ్డికైనను ఏ మొక్కలకైనను మరి ఏ వృక్షమునకైనను హాని కలుగజేయకూడదని వాటికి ఆజ్ఞ ఇయ్యబడెను. [5]మరియు వారిని చంపుటకు అధికారము ఇయ్యబడలేదు గాని అయిదు నెలలవరకు బాధించుటకు వాటికి అధికారము ఇయ్యబడెను. వాటివలవ కలుగు బాధ, తేలు మనుష్యుని కుట్టినప్పుడుండు బాధవలె ఉండును. [6]ఆ దినములలో మనుష్యులు మరణమును వెదకుదురు గాని అది వారికి దొరకనే దొరకదు; చావవలెనని ఆశపడుదురు గాని మరణము వారియొద్దనుండి పారిపోవును.**

**9:1 "ఆకాశమునుండి భూమిమీద రాలిన యొక నక్షత్రమును చూచితిని"** దూత అని పిలువబడే ఈ మానవీకరణను గుర్తించే విషయములో అనేక సిద్ధాంతాలు ఉన్నాయి.

1. క్రియావాచకము పరోక్షభూతకాలము కాబట్టి, ఇది గతములో కిందకు పడిపోయిన సాతాను, పరలోకము నుండి పడుతూనే ఉంది (చూ. యెషయా 14:12; యెహె. 28:16; లూకా 10:18; ప్రక. 12:9)
2. సందర్భాన్ని బట్టి ఇది దేవుని తీర్పు కార్యములో ఉన్న మరొక సేవక దూత అయి ఉండచ్చు (చూ. ప్రక. 20:1)

రాలుతున్న నక్షత్రాల వలె దూతలను చెప్పడము తరచూ నిబంధనల మధ్యకాల యూదా సాహిత్యాలలో కనుగొనగలం.

▣ **"అగాధముయొక్క తాళపుచెవి అతనికి ఇయ్యబడెను"** "తాళపుచెవి" ప్రక. 1:18 మరియు 20:1లో చెప్పబడింది. దేవుడు దయ్యాల దళాల యొక్క తీర్పుపై కూడా అధికారము చేస్తాడు.

అగాధము అనే గ్రీకు పదానికి "లోతు" అనే అర్థము ఉంది, ఇది ఒక ఆల్ఫా ప్రైవేటివ్ చేత ఖండించబడుతున్నది.

1. ఆ.కా. 1:2; 7:11; కీర్త. 42:7; 107:26లలో సృష్టించినప్పటి అగాధజలముల కొరకు ఇది సప్త్యూజింట్ లో ఉపయోగింపబడింది (పా.ని. యొక్క గ్రీకు తర్జుమా).
2. కీర్త. 71:20 లో ఇది మరణించిన వారిని ఉంచే స్థలముగా సూచించబడింది.
3. ఇది పడత్రోయబడిన దూతల తాత్కాలిక మరియు ఆఖరి చెరశాల రెండూ అని చెప్పబడిన I ఈనోకు 18:12-16; 21:7-10; 108:3-6 కూడా వాస్తవమై ఉంది.
4. దుష్ట దూతలను చెరశాలలో ఉంచిన స్థలము అనే "టార్టారస్" అనే పదానికి ఇది పర్యాయపదముగా నాకు అనిపిస్తున్నది (చూ. లూకా 8:31; యూదా 6; ప్రక. 11:7; 17:8; 20:1-3; మరియు I ఈనోకు 10:4; 86:1; 88:1; జుబిలీస్ 5:6-11).
5. రోమా 10:7లో పౌలు ఈ పదాన్ని (అబిస్) మరణించిన వారి స్థలముగా ఉపయోగించాడు (యెషయా 24:21-22).
6. పోను పోను రబ్బీలు ఇది షియోలు/హేడ్స్ లో ఇది అనీతిమంతులను ఉంచే ప్రదేశము యొక్క పేరు అని చెప్పారు (ప్రక. 1:8 లోని ప్రత్యేక అంశము చూడుము).

▣ **"ఇవ్వబడెను"** 8 మరియు 9 రెండు అధ్యాయలలో కూడా వరుస సకర్మక క్రియలు ఉన్నాయి, ఇవి చరిత్ర మరియు దయ్యాల మండలాల మీద దేవుని అధికారమును ఉద్ఘాటిస్తున్నాయి (చూ. ప్రక. 8:3,7,8,11,12; 9:1,3,4,5). తరచూ దేవుని కార్యాలను చెప్పడానికి యూదా గ్రంధకర్తలు సకర్మక క్రియలను ఒక డొంకతిరుగుడు పదాలను ఉపయోగించేవారు.

**9:2 "పెద్ద కొలిమిలోనుండి లేచు పొగవంటి పొగ ఆ అగాధములోనుండి లేచెను"** పా.ని. ఈ పదజాలము అనేక భావాలతో ఉపయోగించబడింది:

1. ఇది సొదెము మరియు గొమొర్రాల మీద చేరిక కలిగి ఉంది (చూ. ఆ.కా. 19:28)
2. అన్యదేశాల మీద దేవుని తీర్పుతో ఇది చేరిక కలిగి ఉంది (చూ. యెషయా 34:10)
3. సీనాయి పర్వతము మీద దేవుని ప్రత్యక్షతతో ఇది చేరిక కలిగి ఉంది (చూ. నిర్గ. 19:18)

**9:3 "మిడతలు"** ఇవి తరచూ దేవుని ఉగ్రతకు చిహ్నముగా ఉపయోగించబడ్డాయి (చూ. నిర్గ. 10:12-15; యావేలు 1:4; 2:1 సగం) ఎందుకంటే అవి ఒక సైనిక దాడికి గుర్తుగా ఉన్నాయి (చూ. ప్రక. 9:7; యావేలు 2:4-5, 7-9).

**9:4 "భూమిపైనున్న గడ్డికైనను ఏ మొక్కలకైనను మరి ఏ వృక్షమునకైనను హాని కలుగజేయకూడదని వాటికి ఆజ్ఞ ఇయ్యబడెను"** ఈ దయ్యాల బలగాలుకు శిక్షించడానికి హద్దులు చేయబడ్డాయి. ఏ మొక్కకు గానీ అవి నాశనము చేయకూడదు, కేవలము బాధించడానికి తప్ప అవిశ్వాసులను అవి చంపలేవు (చూ. ప్రక. 9:5; 7:4); విశ్వాసులు దేవుని చేత కాపాడబడుతారు (ఐగుప్తు తెగులలో వారు కాపాడబడినట్లు).

▣ **"నొసళ్లయందు దేవుని ముద్ర"** ప్రక. 7:2లో పూర్తి నోట్స్ కొరకు చూడుము. ఇది యెహె. 9:4 నుండి తీసికొనబడిన ఉదాహరణ.

**9:5 "అయిదు నెలలు"** కొంతమంది ఈ కాలాన్ని మిడతల జీవించే కాలముగా విశ్లేషంచారు. ఏది ఏమైనా, ఇది పదిలో సగ భాగము కనుక ఇది మళ్ళీ పరిమితి అయిన తీర్పుకు సాదృశ్యముగా ఉండచ్చు (చూ. ప్రక. 6:6,8; 8:7-12).

▣ **"తేలు. . . కుట్టినప్పుడుండు బాధవలె"** తేలు కొండి మరొక పా.ని. సాదృశ్యము (చూ. 2 దిన. 10:11,14).

**9:6** ఇది 6:15-16కు సూటైన సమాంతరము, బహుశా ఇది ముద్రలు, బూరలు, పాత్రల యందు ఉన్న పునర్బంధన సిద్ధాంతానికి అదనపు ఆధారము కావచ్చు. ఇది బహుశా యిర్మియా 8:2-3 లో చెప్పబడిన యెరూషలేము యూదుల అవిశ్వాస విగ్రహారాధన యొక్క తీర్పుకు ఒక సాదృశ్యము కావచ్చు.

| ఎస్ ఏ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 9:7-11 |
| --- |
| **[7]ఆ మిడతల రూపములు యుద్ధమునకు సిద్ధపరచబడిన గుఱ్ఱములను పోలి యున్నవి. బంగారమువలె మెరయు కిరీటములవంటివి వాటి తలలమీద ఉండెను; వాటి ముఖములు మనుష్య ముఖములవంటివి, [8]స్త్రీల తలవెండ్రుకలవంటి వెండ్రుకలు వాటికుండెను. వాటి పండ్లు సింహపు కోరలవలె ఉండెను. [9]ఇనుప మైమరువులవంటి మైమరువులు వాటి కుండెను. వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు రథముల ధ్వనివలె ఉండెను. [10]తేళ్లతోకలవంటి తోకలును కొండ్లును వాటికుండెను. అయిదు నెలలవరకు వాటి తోకలచేత మనుష్యులకు హాని చేయుటకు వాటికి అధికారముండెను. [11]పాతాళపు దూత వాటిపైన రాజుగా ఉన్నాడు; హెబ్రీభాషలో వానికి అబద్దోనని పేరు, గ్రీసుదేశపు భాషలో వాని పేరు అపొల్లుయోను.** |

**9:7-9 "మిడతల రూపములు"** ఈ మిడతల రూపాలు యోవేలు 2:4-9లో చెప్పిన రూపాలు లాగే ఉన్నాయి, అలాగే బాగా ప్రాచుర్యములో ఉన్న అరేబియా సామెత ఒకటి ఇలా ఉంది, "మిడతల తల ఒక గుఱ్ఱపు తల లాగా, రొమ్ము ఒక సింహపు రొమ్ము లాగా, పాదాలు ఒక ఒంటె పాదాలు లాగా, శరీరము ఒక సర్ప శరీరము లాగా, స్పర్శకాలు ఒక కన్య వెంట్రుకల లాగా కలిగి ఉంటాయి."

ఇది యోవేలు గ్రంథము నుండి తీసికొనబడిన వివరణ అనేది స్పష్టముగా తెలుస్తున్నది:

1. సింహపు కోరలు (చూ. ప్రక. 9:8; యోవేలు 1:6)
2. యుద్ధములోని వేగముగా పరిగెడుతున్న అనేక రథాలు మరియు గుఱ్ఱాలు (చూ. ప్రక. 9:9 మరియు యోవేలు 2:5)

**9:8** కొంతమంది దీనిని పార్థీయుల దళాలు, పొడవాటి జుట్టు ఉన్న గుఱ్ఱాల దళాలను సూచిస్తున్నట్లుగా భావించారు. ఇవి అంబులను ధరించినట్లు వాటి నైపుణ్యతకు పేరెన్నిక కలిగి ఉన్నాయి. రోమీయులు ఈ ఆటవిక దళాలకు భయపడేవారు.

**9:11 "వాటిపైన రాజుగా ఉన్నాడు"** సామెతలు 30:27 మిడతలకు రాజు ఉండడు అని చెప్పుతున్నది, అయితే దయ్యాల సమూహాలకు చెప్పబడిన సాదృశ్యము, అంతేగాని భౌతికంగా కనిపించే మిడతల దండును గురించి కాదు.

▣ **"పాతాళపు దూత"** "అబ్బీస్" (పాతాళము) అనే పదము మృతుల మండలాన్ని సూచిస్తున్నది (చూ. ప్రక. 9:1,2,11; 11:7; 17:8; 20:1,3; మరియు రోమా 10:7).

ప్రక. 9:1లో పూర్తి నోట్స్ చూడుము.

▣ **"హెబ్రీభాషలో వానికి అబద్దోనని పేరు, గ్రీసుదేశపు భాషలో వాని పేరు అపొల్లుయోను"** హెబ్రీలోని (అరామియ) పదానికి "నాశనము", గ్రీకు పదానికి "నాశనము చేయువాడు" అనే అర్థాలు ఉన్నాయి. హెబ్రీ పదము షియోలు, మృతుల మండలము, అని చెప్పబడింది (చూ. యోబు 26:6; 29:22; 31:12; కీర్త. 88:11; సామె. 15:11; 27:20).

రాబర్ట్ బి. గిర్డిల్ స్టోన్ తన పుస్తకము *సినోనిమస్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంటు* లో ఒక ఆసక్తి కరమైన వాఖ్య ఇచ్చాడు: "ఈ పదము "నాశనము" అని దాదాపు వంద వాక్యభాగాలలో భాషాంతరము చేయబడింది. ఇది వ్యక్తులకు ఉపయోగించబడినప్పుడు సహజముగా మరణము అనే అర్థాన్ని కలిగి, నేలకు ఉపయోగింపబడినప్పుడు నాశనము అనే అర్థానిస్తున్నది" (పే. 273).

యోబు 28:22లో ఇది మరణముతో మానవీకరింపబడింది. ఈ మానవీకరణము మృత సముద్ర రాత చుట్టు మరియు నిబంధన మధ్యకాల యూదా అంత్యకాల సాహిత్యాల లక్షణాలుగా ఉన్నాయి. ఇది కొంతవరకు అసహజముగా ఉంది, ఎందుకంటే పా.ని. లో పాతాళపు దూత యెహోవా యొక్క సేవకుడుగా చెప్పబడింది (చూ. నిర్గ. 12:23; యోబు 15:21) లేక యెహోవా యొక్క మానవీరణము అయినా కావచ్చు (చూ. నిర్గ. 12:13,29). కానీ ఇక్కడ దూత ఖైదీలు, దయ్యాల సేనలకు పరిపాలకుడుగా ఉన్నట్లు అనిపిస్తుంది. బహుశా ఇది అన్నిటి మీద దేవుని ఆధిపత్యాన్ని చెప్పడానికి ఇది మరొక విధానము కావచ్చు.

కొంతమంది నీరో మరియు డొమీటియన్ చక్రవర్తులు అపోల్లో దేవుత యొక్క మానవావతరణ అని చెప్పబడుతుండగా, ఈ గ్రీకు పేరు ఒక అబాసపాలైన పేరు మరియు అపోలియోనుకు ఒక సూచనప్రాయమై ఉంది.
దీనిని బలపరచడానికి రెండు ఆధారాలు ఉన్నాయి,

1. మిడతలు అపోల్లోకు ఒక గుర్త
2. అపోల్లో మరియు అపోలియన్ రెండు కూడా ఒకే గ్రీకు మూల పదము నుండి వచ్చాయి

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 9:12**

**12మొదటి శ్రమ గతించెను; ఇదిగో మరి రెండు శ్రమలు ఇటుతరువాత వచ్చును.**

**9:12** ఈ వచనము ప్రక. 11:14 మరియు 12:2తో జతచేయబడి ఉంది

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 9:13-19**

**13ఆరవ దూత బూర ఊదినప్పుడు దేవుని యెదుట ఉన్న సువర్ణ బలిపీఠముయొక్క కొమ్ములనుండి యొక స్వరము యూఫ్రటీసు 14అను మహానదియొద్ద బంధింపబడియున్న నలుగురు దూతలను వదిలిపెట్టుమని బూర పట్టుకొని యున్న ఆ యారవ దూతతో చెప్పుట వింటిని. 15మనుష్యులలో మూడవ భాగమును సంహరింపవలెనని అదే సంవత్సరమున అదే నెలలో అదే దినమున, అదే గంటకు సిద్ధపరచబడియుండిన ఆ నలుగురు దూతలు వదిలిపెట్ట బడిరి. 16గుఱ్ఱపురౌతుల సైన్యముల లెక్క యిరువదికోట్లు; వారి లెక్క యింత అని నేను వింటిని. 17మరియు నాకు కలిగిన దర్శనమందు ఈలాగు చూచితిని. ఆ గుఱ్ఱ ములకును వాటి మీద కూర్చుండియున్న వారికిని, నిప్పువలె ఎరుపు వర్ణము, నీలవర్ణము, గంధకవర్ణముల మైమరువు లుండెను. ఆ గుఱ్ఱముల తలలు సింహపు తలలవంటివి, వాటి నోళ్లలోనుండి అగ్ని ధూమగంధకములు బయలు వెడలుచుండెను. 18ఈ మూడు దెబ్బలచేత, అనగా వీటి నోళ్లలోనుండి బయలువెడలుచున్న అగ్ని ధూమగంధక ములచేత, మనుష్యులలో మూడవ భాగము చంపబడెను, 19ఆ గుఱ్ఱముల బలము వాటి నోళ్లయందును వాటి తోకల యందును ఉన్నది, ఎందుకనగా వాటి తోకలు పాములవలె ఉండి తలలు కలిగినవైనందున వాటిచేత అవి హాని చేయును.**

**9:13 "సువర్ణ బలిపీఠముయొక్క నాలుగు కొమ్ములనుండి ఒక శబ్ధము నేను వింటిని"** గుడారములోని ధూపపీఠమునకు ఇది ఒక సూచనగా ఉంది (చూ. నిర్గ. 30:2,3,10). ఈ భాగములో రెండు పీఠాలు చెప్పబడ్డాయి: మనకు తెలిసి బలిపీఠము కింద ఉన్న హతసాక్షుల ఆత్మలు (చూ. ప్రక. 6:9-11), మరియు దేవుని ప్రజలు చేసే ప్రార్థనలను ఉంచే ధూపపీఠము (చూ. ప్రక. 8:3-5). పా.ని.లో కొమ్ములు అధికారానికి గుర్తు. ధూపపీఠము మరియు బలిపీఠము రెంటికి కొమ్ములుండేవి. ప్రక. 8:3లోని నోట్ చూడుము.

**9:14 "యూఫ్రటీసు అను మహానదియొద్ద బంధింపబడియున్న నలుగురు దూతలను వదిలిపెట్టుమని"** ఎవరైతే మొదటి శతాబ్ద చారిత్రాత్మక సూచనల కొరకు చూస్తున్నారో వారు దీనిని యూఫ్రటీసు నదికి పైన ఉన్న పార్థియన్ అల్లరి దళాల వలె చూడాలి (అది., రోమా సాంమ్రాజ్య సరిహద్దు, చూ. I ఈనోకు 56:5-8). అయినా మరి కొందరు, దీనిని జకర్యా 1:8 మరియు 6:1-8 ఉన్న అంత్యకాల సాహిత్యములోని గుఱ్ఱాల లాగా చూశారు, ఈ నాలుగు దూతలు పతనమైన, తిరగబడే లోకానికి తీర్పు ఇవ్వడానికి దేవునిచే నియమింపబడిన దాని కొరకు ఉన్న మరొక సాదృశ్యముగా ఉన్నట్లు కనిపిస్తున్నారు (చూ. ప్రక. 7:1). ఏదిఏమైనా, ఈ దూతలు బంధింపబడి ఉన్నాయి కనుకు బహుశా వీరు చెడు దూతలు కావచ్చు (చూ. యూదా 1:6). ఈ దూతలు మూడవ వంతు మానవాళిని సంహరించాయి (చూ. ప్రక. 9:18).

యూఫ్రటీస్ నది పుట్టే పశ్చిమ భాగము వాగ్ధాన దేశానికి ఈశాన్య దిశలో ఉంది (చూ. ఆ.కా. 15:18; ద్వితీ. 1:7; 11:24; యెహోషువా 1:4).

**9:15 "అదే సంవత్సరమున అదే నెలలో అదే దినమున, అదే గంటకు సిద్ధపరచబడియుండిన ఆ నలుగురు దూతలు వదిలిపెట్ట బడిరి"** ఇక్కడ ఈ వచనానికి పూర్తి నిర్ధారణను ఇస్తున్న నిర్దిష్టోపపదము "గంట"తో కలిసి ఉంది. ఇది దేవుని సర్వశక్తిమంతానికి మరియు చరిత్ర మీద ఆయనకు ఉన్న అధికారానికి ఇది ఒక సూచనగా ఉంది (చూ. I ఈనోకు 92:2). హింసలకు గురి అవుతున్న వారికి ఇది ఎంతో సహాయముగా ఉంది.

**9:16 "గుఱ్ఱపురౌతుల సైన్యముల లెక్క యిరువదికోట్లు"** విమోచింపబడని మానవాళిని కబళించిన దయ్యాల సేనలను చెప్పడానికి ఇది ఒక సాంకేతిక సంఖ్య. ఈ సంఖ్య దేవునిని సేవించే దూతల యొక్క పదివేల సంఖ్యతో పోల్చిచూడతగినది (చూ. ప్రక. 5:11; ద్వితీ. 33:2; కీర్త. 68:17; దాని. 7:10; హెబ్రీ. 12:22; యూదా 1:14).

మళ్ళీ, దీనిని ఆధునిక దేశమైన చైనాతో సంబంధాన్ని కలపడానికి ప్రయత్నించడము ప్రస్తుత చరిత్రలోనికి అలంకారికి సాహిత్యానికి బలవంతముగా నెట్టుతున్నారనుటకు మరొక ఉదాహరణ. భౌష్యత్తును తెలుసుకోవాలనే క్రైస్తవుల కోరిక మరియు ఒకరినొకరు నిగూఢమైన జ్ఞానాలతో ఆకట్టుకోవాలనే తపనే ప్రస్తుత సమస్యగా ఉంది.

**9:17-19 "ఆ గుఱ్ఱ ములకును వాటి మీద కూర్చుండియున్న వారికిని"** దీని తరువాత వచ్చే వివరణను బట్టి రౌతులు మరియు గుఱ్ఱాలు ఒకే భాగమైనట్లుంది. మరణము యొక్క నిజమైన ఏజెంట్లు మరియు హింస గుఱ్ఱాలుగానే ఉన్నాయి (చూ. ప్రక. 9:19). గుఱ్ఱాల రంగులు – ఎరుపు (అగ్ని), నీలము (గోమేధం) మరియు పసుపు (గంధకము) – ఈ ప్రత్యేకమైన దయ్యాల సేన ప్రక. 9:18లో చెప్పబడిన మూడు తెగులు, అగ్ని, నీలి పొగ, గంధకముకు సంబంధించినట్లు లెక్కించబడ్డాయి.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 9:20-21

**[20]ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు, దయ్యములను, చూడను విననను నడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కర్రలతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు. [21]మరియు తాము చేయు చున్న నరహత్యలును మాయమంత్రములును జారచోరత్వ ములును చేయకుండునట్లు వారు మారుమనస్సు పొందిన**

| |
|---|
| **వారు కారు.** |

**9:20 "ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు. . . తమ హస్తకృతములైన. . . విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు"** ఇది ఈ తెగుల విమోచన ఉద్దేశాలకు స్పష్టమైన, నిస్సందేహమైన వాఖ్య (చూ. ప్రక. 9:21; 14:6-7; 16:9,11; 21:7; 22:17).

దేవుడు (1) ఐగుప్తీయులు నమ్మి ఆయనను సేవించుటకు (2) ఇశ్రాయేలీయులు విశ్వాసములో నిలకడగా ఉండి ఆయన సేవించుటకు ఒక ప్రేరణగా ఐగుప్తు తెగులను ఉపయోగించినట్లు (చూ. ద్వితీయోపదేశ కాండము 27-28), అదేవిధంగా ఈ తెగులు అవిశ్వాస మానవాళి తమ సృష్టికర్త వైపుకు తిరిగడానికి ఉన్నాయి అయితే వారు తృణీకరించారు. వారి మొండి అవిశ్వాసము వారి తిరుగుబాటుకు ఋజువైంది (చూ. రోమా 1:24,26).

▣ **"తమ హస్తకృతములైన"** ఇది పా.ని. తరచుగా ప్రస్తావించబడిన విగ్రహారాధనను (అది., దయ్యాల ఆరాధన, చూ. ద్వితీ. 32:17; కీర్త. 106:37; 1 కొరింథీ. 10:20) సూచిస్తున్నది (చూ. ద్వితీ. 4:28; 28:36,64; 29:17; 32:17; కీర్త. 115:4-8; 135:15-18; యెషయా 2:8; 37:19; 40:19-20; 44:17; యిర్మియా 1:16; 10:3-5; దాని. 5:23; మీకా 5:13). క్రొ.ని.లో విగ్రహారాధన దెయ్యాలతో జతచేయబడి ఉండడాన్ని గమనించండి (చూ. ప్రక. 16:14; 1 కొరింథీ. 10:20; 1 తిమోతి 4:1).

**9:21** ఈ నాలుగు విషయాలు (విగ్రహారాధన, హత్య, సోదిచెప్పడము, దుర్నీని) పా.ని. లో ఖండించబడ్డాయి (చూ. ద్వితీ. 18:10-11,14,20; నిర్గ. 22:18; లేవీ. 20:6) మరియు అవి అవిశ్వాసుల అనీతి జీవినశైలిగా సూచించబడ్డాయి (చూ. రోమీయులకు 1-2; 1 తిమోతి 4:1; ప్రక. 18:23). ఇదే మారుమనస్సు పొందని అవిశ్వాసుల గుంపు చేరికను ప్రక. 13:15-17; 14:9; 16:2,9,11లో చెప్పబడ్డారు.

**ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి**

| | |
|---|---|
| **ఎన్ ఆర్ ఎస్ వి** | **"క్షుద్రవిద్యలు"** |
| **టి ఇ వి** | **"ఇంద్రజాలము"** |
| **ఎన్ జె బి** | **"మంత్రవిద్య"** |

మనము "ఫార్మసీ" అనే ఇంగ్లీషు పదము ఈ క్షుద్రవిద్యలుకు ఉపయోగించే గ్రీకు పదము నుండి వచ్చింది (ఫార్మాకియా; చూ. గలతీ. 5:20). ఇది బహుశా ఇంద్రజాల కషాయాలు లేక ముందు చెప్పబడిన మాచిపత్రి వంటి విషముతో ఉన్నదానికి సూచనగా ఉంది (చూ. ప్రక. 8:11). ప్రాచీన కాలములో మందులు తరచూ "మత" అనుభవాలను ప్రేరేపించేవిగా ఉండేవి.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఈ అధ్యాయాలలోని ఊహాభావాల యొక్క ఆధారాలను మనము ఎక్కడ కనుగొనగలము: (1) పా.ని; (2) యూదా అంత్యకాల సాహిత్యము; లేక (3) రోమా సామ్రాజ్య చారిత్రాత్మకమైన సంఘటనలు?
2. ఈ సంఘటనలు వీటిని సూచిస్తున్నాయా (1) మొదటి శతాబ్దము, (2) ప్రతి యుగము, లేక (3) భౌష్యత్తు?
3. ఈ అధ్యాయాలను ఉన్నవి ఉన్నట్లు తీసికోవాలా లేక అంత్యకాల సాహిత్యముగా పరిగణించాలా?
4. 8-9 అధ్యాయాలలోని ప్రధాన అంశాలు ఏవి?
5. 8 మరియు 9 అధ్యాయాలలో ఏడు ముద్రలు మరియు ఏడు బూరలు ఎలా సంబంధించి ఉన్నాయి?
6. రెండువ రాకడకు ముందు ఎందుకని దూతల మరియు దయ్యాల కార్యాలు ఎక్కువ అవుతాయి?

# ప్రకటన 10:1-11:19

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| దూత మరియు చిన్న పుస్తకము | పుస్తకముతో ఒక గొప్ప దూత | ఒక ఉపనాటిక | దూత మరియు చిన్న పుస్తకము | ఆఖరి శిక్ష యొక్క తీవ్రత |
| 10:1-7 | 10:1-7 | 10:1-7 | 10:1-4 | 10:1-7 |
| | యోహాను చిన్న పుస్తకాన్ని తినుట | | 10:5-7 | దృష్టించువాడు చిన్న పుస్తకాన్ని తినుట |
| 10:8-11 | 10:8-11 | 10:8-10 | 10:8 | 10:8-11 |
| | | 10:11 | | |
| ఇద్దరు సాక్షులు | ఇద్దరు సాక్షులు | దేవుని ఆలయాన్ని కొలుచుట మరియు ఇద్దరు సాక్షులను కొలుచుట | ఇద్దరు సాక్షులు | ఇద్దరు సాక్షులు |
| 11:1-13 | 11:1-6 | 11:1-3 | 11:1-3 | 11:1-3 |
| | సాక్షులు చంపబడుట | 11:4-6 | 11:4-6 | |
| | 11:7-10 | 11:7-10 | 11:7-13 | |
| | సాక్షలు తిరిగి లేచుట | | | |
| | 11:11-14 | 11:11-13 | | 11:11-13 |
| | | ఏడవ బూర | | |
| 11:14 | | 11:14 | 11:14 | 11:14 |
| ఏడవ బూర | ఏడవ బూర: రాజ్యము ప్రకటింపబడుట | | ఏడవ బూర | ఏడవ బూర |
| 11:15-19 | 11:15-19 | 11:15-19 | 11:15-18 | 11:15-18 |
| | | | 11:19 | 11:19 |

## చదివే చక్రం మూడు (“మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని” నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. మొదటి విష్కంభం (7వ. అధ్యాయం) ఆరవ మరియు ఏడవ ముద్రల మధ్యలో వచ్చింది. ఈ రెండవ విష్కంభం (ప్రక. 10:1-11:14) ఆరవ మరియు ఏడవ బూరల మధ్య వచ్చింది. ఆరవ మరియు ఏడవ పాత్రల మధ్య విష్కంభం లేదు (ప్రక. 16), కానీ వాటి ముందు మరొక విష్కంభం వచ్చింది (ప్రక. 12-14).

B. ఈ విష్కంభం, ప్రక. 7 లాగానే, పా.ని. పదాలను ఉపయోగించింది (గుడారము, పీఠము, యెరూషలేము). ఏది ఏమైనా, ప్రక. 7 లోని యూదా సూచిత విషయాలు క్రొ.ని. దేవుని ప్రజలు, సంఘము లాగా, ఈ అధ్యాయంలో కూడా ఉన్నాయి. ఈ సూచిత విషయాలు దానియేలు 9వ. అధ్యాయం నుండి తీసికొనబడ్డాయి అయితే అవి మొదటి శతాబ్ద గ్రీకు-రోమా పరిస్థితులను అలవరించుకొన్నాయి.

ఇక్కడ అలాన్ జాన్సన్ యొక్క *కామెంటరీ ఆన్ రెవలేషన్* నుండి ఒక క్లుప్త ఉదాహరణ, "యూదా దృష్టి ఈ అధ్యాయాన్ని 10వ. అధ్యాయ సందర్భానికి, ముద్ర విష్కంభ సమాంతరానికి (ప్రక. 7), రెండు సాక్షుల యొక్క పరిచర్య మరియు ప్రాముఖ్యతకు మరియు ప్రకటన గ్రంథములోని ముందు అధ్యాయాలకు (ప్రత్యే. 12-13) సంబంధింపచేయడానికి వీటి అస్పష్టతను బట్టి ఇబ్బంది పడింది. కాబట్టి, ప్రక. 11 ను క్రైస్తవ సమాజ మొత్తానికి సూచించబడినట్లు అర్థము చేసికొనడము మెరుగైన పని" (పే. 104).

C. అలాన్ జాన్సన్ ప్రక. 11ను దానికి ప్రక. 7,10 మరియు 12-13తో ఉన్న సంబంధాన్ని చూసినట్లే, జార్జి లాడ్ దీనిని యూదా ప్రజలు మరియు వారి చివరి రక్షణ యొక్క సంరక్షణకు సంబంధించి ఒక స్వతంత్ర సాహిత్య భాగాముగా చూశాడు (చూ. మత్తయి 23:39; లూకా 21:24; రోమా 11:26). ఆయన *కామెంటరీ ఆన్ ది రెవెలేషన్ ఆఫ్ జాన్*, 150-151 పేజీలు చూడండి.

ఈ రెండు కోణాల మధ్య ఏది మంచిదో నిర్ణయించడము కష్టము. నేనైతే దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ప్రమాణాలను బట్టి, అసలు లేక మతాంత ఇశ్రాయేలీయులకు, వారిలో అనేకమంది మళ్ళీ క్రీస్తు విశ్వాసములోనికి తిరిగి రావడానికి వీలుగా అంత్యకాల పునరుద్ధణ ఉంటుందని అభిప్రాయపడుతున్నాను (చూ. జకర్యా 12:10); ఈ భాగానికి సంబంధించి రోమీయులకు 11 వ. అధ్యాయంలో పౌలు యొక్క తర్కణ ఇదే (జకర్యా 12:10లో ఇవ్వబడిన పునరుద్ధణ సూచన మొదటి శతాబ్దము యొక్క పాలస్తీన సంఘాలకు జరిగాయి). ఏదిఏమైనా, ప్రకటన 7,10 మరియు 12-13 అధ్యాయాల సందర్భాలు సార్వత్రికంగా దేవుని ప్రజలందరి కాపుదల మరియు అవిశ్వాసులందరి విరోధంగా న్యాయతీర్పు రెండింటిని తెలుపుతున్నాయి. ఈ సందర్భములో యూదా విశ్వాసుల ఉద్ఘాటన లేక కనీసం యూదా వర్సెస్ అన్య ప్రజల ఉద్ఘాటన సయితం పక్కన పెట్టబడింది.

D. ఇద్దరు అంత్యకాల సాక్షులు ఉండబోతారా, లేక ఇది అంత్యకాల సాక్షానికి ఇది ఒక సాంకేతికంగా చెప్పబడిందా? ఈ గ్రంథములోని చిహ్నాలను ధైర్యముగా విశ్లేషించడము చాలా కష్టము. ఒకపేళ యోహాను వాటిని ఉన్నవి ఉన్నట్లు తీసికోవలని

ఆశించి ఉంటే, బహుశా ఆయన అన్ని యుగాల విశ్వాసులకు బయలుపరచడానికి వీలుగా మరోరకమైన సాహిత్య ప్రక్రియను ఎన్నుకొనేవాడేమో.

ఇది "రెండు సాక్షుల"కు, హింసలను అనుభవిస్తున్న మొదటి శతాబ్ద విశ్వాసులకు ఒక ప్రత్యేక అర్థాన్ని కలిగి ఉందని సూచిననను ఇస్తున్నదా (బహుశా చక్రవర్తుల మతవిధానాలు కావచ్చు)? అంతిమత్వానికి ఇది సమాధానం చెప్పుటలేదు. యోహాను యొక్క ఊహాభావాలు అనేక మూలాల నుండి తీసికోబడ్డాయి: పాత నిబంధన గ్రంథము, అంత్యాకాల సాహిత్యము, గ్రీకు-రోమావారి సంస్కృతులు, కొన్ని సమయాలలో తూర్పు ప్రాంత ఇతిహాసాలు (12వ. అధ్యాయము). ఆదిమ శ్రోతలు ఆయన ఆధారాలు మరియు సాంకేతికాలు పూర్తిగా, మొత్తమంగా అర్థం చేసికొన్నారా? బహుశా అర్థం చేసికొని ఉండరు, ఈ విధానంలో అర్థం చేసికొని ఉండక పోవచ్చు అయితే వారు సాహిత్య ప్రక్రియను అర్థం చేసికొని ఉంటారు! అన్ని వివరాలకు వారు ఉన్నది ఉన్నట్లు తీసికొనే చారిత్రాత్మక నెరవేర్పులకు వారు బలవంతం చేయబడి ఉండకపోవచ్చు.

ఈ వ్యాఖ్యను చెప్పడానికి నాకున్న ఒకే ఒక భయము ఏమిటంటే, ఎలా పా.ని. యొక్క ముందే చెప్పబడిన ప్రవచము ఆత్మావేశముగల క్రొ.ని. గ్రంథకర్తల ద్వారా విశ్లేషించబడింది! మామూలుగా వారు ఉన్నవి ఉన్నట్లు పా.ని. యొక్క నెరవేర్పు వివరాలు క్రీస్తు జీవితంలో చూశారు. ఇందులో కొన్ని నెరవేర్పులు రబ్బీల పదవిన్యాసాలు లేక చిహ్న/దృష్టాంత గుర్తులు. ఆత్మ నడిపింపులో (లేక యేసు బోధలు, చూ. లూకా 24:13-35) అపోస్తులుల ప్రస్తుత చారిత్రాత్మక పరిస్థితి పా.ని. ప్రవచనాల పాఠ్యాల ద్వారా చూడబడింది. ఇదే విషయము హింసింపబడే చివరి తరము విశ్వాసులకు జరుగుతుంది. ఏది ఏమైనా, నడుమవస్తున్న విశ్లేషకులు సిద్ధాంతము లేక భాష్యాత్మకము ద్వారా ఉన్న ఈ వివరాలను ఊహించలేక పోతున్నారు! ఆధునిక విశ్లేషకులు (1) వారి చరిత్రను ఈ అంత్యకాల పాఠ్యాలలోనికి సెట్టడము గాని లేక (2) అధిక సాంకేతిక సాహిత్య ప్రక్రియ కలిగి ఉన్న ఈ ప్రతి వివరము మీద అక్షరాక్షర నెరవేర్పులను ఆశించకూడదు. కాలమే నిర్ణయిస్తుంది!

E. ముద్రల మరియు బూరల యొక్క సాహిత్య విధానము మరియు ఊహాభావాలు చాలా వరకు గుర్తించతగినవే. రెండు కూడా మానవ చరిత్రను చివరి వరకు తీసికొని వెళ్ళతాయి (చూ. ప్రక. 6:12-17 మరియు 11:15-19).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 10:1-7

**1బలిష్ఠుడైన వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన
శిరస్సుమీద ఇంద్రధనుస్సుండెను; ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన పాదములు అగ్నిస్తంభములవలెను ఉండెను.
2ఆయన చేతిలో విప్ప బడియున్న యొక చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడిపాదము సముద్రముమీదను ఎడమ పాదము
భూమి మీదను మోపి, 3సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించినప్పుడు ఏడు ఉరుములు
వాటివాటి శబ్దములు పలికెను. 4ఆ యేడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగాఏడు ఉరుములు పలికిన
సంగతులకు ముద్రవేయుము, వాటిని వ్రాయవద్దని పరలోకమునుండి యొక స్వరము పలుకుట వింటిని. 5మరియు
సముద్రముమీదను భూమిమీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడిచెయ్యి ఆకాశముతట్టు ఎత్తి 6పరలోకమును
అందులో ఉన్న వాటిని, భూమిని అందులో ఉన్నవాటిని, సముద్రమును అందులో ఉన్న వాటిని సృష్టించి, యుగయుగములు
జీవించుచున్న వానితోడు ఒట్టుపెట్టుకొని ఇక ఆలస్యముండదు గాని 7యేడవ దూత పలుకు దినములలో అతడు బూర
ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్తప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.**

**10:1 "బలిష్ఠుడైన వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని"** యోహాను ప్రకటన 4-5లోని తన దర్శనము తరువాత తిరిగి భూమిమీదికి రావడాన్ని గమనించండి (ఒకవేళ ప్రక. 4 లోని యోహాను యొక్క పరలోకపు పిలుపు సంఘము యొక్క పారవశ్యము అయి ఉంటే, ఇది సంఘము యొక్క పతనమా మరి?). ఈ దూత పా.ని. యెహోవా మరియు ప్రక. 1:12-20లలో క్రీస్తుకు అన్వర్తించే పదాలతో వివరించబడింది. దీనిని బట్టి చాలా మంది ఇది స్వయాన క్రీస్తును గురించినదే అని భావించారు. ఏది ఏమైనా, ఈ కింది కారణాలను బట్టి ఇది సందేహాస్పదమే:

1. ప్రకటన గ్రంధములో క్రీస్తు ఎక్కడా దూత అని పిలువబడలేదు
2. ప్రకటన గ్రంధములో వేరే గొప్ప దూతలు పట్టిక చేయబడి ఉన్నారు (చూ. ప్రక. 5:2; 18:21)
3. ప్రక. 10:6లో ఈ దూత దేవుని ద్వారా ప్రమాణము చేయబోతున్నది, కాబట్టి ఇది క్రీస్తు అని చెప్పడానికి సరిపోదు
4. ఇలాంటి పదాలతో వివరించబడిన ఒక దూత దానియేలు 10 వ. అధ్యాయములోఉంది.

ఈ సవిస్తర వివరణ బహుశా ఈ వెలుగు దూత ప్రకటన 9 లోని పాతాళ దూతకు భిన్నముగా చెప్పుతున్నది. ప్రకటన 9లోని దూ ఆదేశింపబడింది, ఈ దూత తనంతట తానే నడిపింపబడుతున్నది. ఇది బహుశా దాని. 10:5-6 లేక దాని. 10:13 మరియు 12:1 లోని ఇశ్రాయేలీయుల ప్రధాన దూత మిఖాయేలుకు ఒక సూచికముగా ఉండచ్చు.

▣ **"మేఘము ధరించుకొని యుండెను"** పా.ని.లో మేఘాలు దేవునికి ఉన్న ప్రత్యేక ప్రయాణ వాహనము (చూ. కీర్త. 97:2; 104:3; దాని. 7:13; అ.కా. 1:9).

▣ **"ఆయన శిరస్సుమీద ఇంద్రధనుస్సుండెను"** చాలామంది దీనిని ప్రక. 4:3 మరియు దేవుని గతకాల శక్తి, అధికారకు మరొక పేరు వలె ఇది సూచిస్తున్నది. ఈ సూచన తిరిగి యెహె. 1:28లోనికి వెళ్ళుతున్నది, అక్కడ ఇంద్రధనుస్సు యెహోవా యొక్క మోసుకొనేపోయే సింహాసనము/రథముగా చెప్పబడింది.

▣ **"ఆయన ముఖము సూర్యబింబమువలెను"** ఇది ప్రక. 1:16 లో చెప్పబడిన క్రీస్తు చిత్రీకరణను అనుసరిస్తున్నది (చూ. మత్తయి 17:2).

▣ **"ఆయన పాదములు అగ్నిస్తంభములవలెను ఉండెను"** ఇది వర్ణన కూడా ప్రక. 1:15లో క్రీస్తుకు చెప్పబడిన వర్ణనలాగే ఉంది.

**10:2 "ఆయన చేతిలో విప్ప బడియున్న యొక చిన్న పుస్తకముండెను"** ఈ చిన్న పుస్తకాన్ని గురించి అనేక వాదనలు ఉన్నాయి. కొంతమంది ఈ పుస్తకము ప్రక. 5:1లో చెప్పబడిందే, ఇప్పుడు తెరవబడింది, అయితే రెండు వేర్వేరు గ్రీకు పదాలు వాడబడ్డాయి అంతే అని అంటున్నారు (ప్రక. 5:1 *బిబ్లియన్*; ప్రక. 10:2, *బిబ్లారిడియన్*). మరికొందరు దీనిని యెహెజ్కేలు 2:8-3:14కు సంబంధించి ఉన్నట్లు చూశారు. ఇది క్రీస్తు కాక ఒక దూతగా ఉంది గనుక యెహెజ్కేలు దీనిని బాగా సరిపోతున్న సూచన.

▣ **"ఆయన తన కుడిపాదము సముద్రముమీదను ఎడమ పాదము భూమి మీదను మోపి"** దూత పరిమాణము ఒక సార్వత్రిక సందేశాన్ని తెలియజేస్తున్నది. రబ్బీలు (తల్మాడులో) సాండిల్ఫోన్ అనే పేరు గలిగిన దూత అపరిమితమైన పొడవు కలిగి ఉండేదని, ఈ పొడవు 500 మైళ్ళ దూరంతో సమానమని, మిగిలి దూతలకంటె పొడవైనదని చెప్పుకొనేవారు (చూ. హగిగ 13బి).

**10:3 "సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను"** "ఆర్భటించుట" (ముకాయోమయి) అనే ఈ పదము సహజముగా ఒక ఎద్దు చేసే శబ్దానికి ఉపయోగింపబడేది (చూ. యిర్మీయా 25:30; హోషియా 11:10; యావేలు 3:16; ఆమోసు 3:8).

▣ **"ఏడు ఉరుములు వాటివాటి శబ్దములు పలికెను"** ఈ ఏడు ఉరుములు ఏవి అని చెప్పడంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇది బహుశా:

1. కీర్త. 29:3-9 లోని దేవుని "స్వరాలు"కు ఒక సూచకమై ఉంది
2. అవిశ్వాసుల మీదకి వారిని విమోచించే ఉద్దేశముతో ఇచ్చే దేవుని తీర్పుల యొక్క ఆవృత్తాలయిన ఏడు ముద్రలు మరియు ఏడు బూరలకు సమానముగా ఉంది (చూ. ప్రక. 8:5; 11:19; 16:18)
3. దేవుని సింహాసనము నుండి వచ్చే ఒక శబ్ధము (చూ. ప్రక. 4:5)
4. ఇది దేవుని ఏడు ఆత్మలకు కూడా సంబంధించి ఉంది (చూ. యెషయా 11:22 నుండి తీసికొనబడిన ప్రక. 1:4; 4:5; 5:6)

**10:4 "ముద్రవేయుము"** బైబిలులో చాలా చోట్ల ఎవరో ఒకరు దేవుని నుండి బయలుపాటు పొందడము జరిగింది అయితే వారికి ఇది బయలుపరచబడలేదు. వారులో ఇద్దరు ఎవరనగా (1) దానియేలు (చూ. దాని. 8:26; 12:4,9) మరియు (2) పౌలు (చూ. 2 కొరింథీ. 12:4). ఏదిఏమైనా, ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయము. ఆయన చూచినదానికి వ్రాయాలని యోహాను చెప్పబడ్డాడు (చూ. 1:11,19; 14:13; 19:9; 21:5). ప్రక. 22:10లో ఈ ప్రవచన వాక్యాలు ముద్రవేయబడ<u>కూడదు</u> అని చెప్పబడ్డాడు. ఇది కేవలము ఈ సందేశాన్ని మాత్రమే సూచించాలి!

**10:5 "తన కుడిచెయ్యి ఆకాశముతట్టు ఎత్తి"** ఇది ప్రమాణము చేసేటప్పుడు పెట్టే శారీరక భంగిమ (చూ. ఆ.కా. 14:22; నిర్గ. 6:8; సంఖ్యా. 14:30; ద్వితీ. 32:40; యెహె. 20:15,28; దాని. 12:7). ఈ ప్రమాణ విధానము దేవుని కొరకు ఉన్న బిరుదులను గర్తిస్తున్నది.

**10:6 "యుగయుగములు జీవించుచున్న"** ఈ దేవుని లక్షణము ఆయన అతి సహజ పా.ని పేర్లను గుర్తుచేస్తున్నది:

1. హెబ్రీ క్రియాపదము "ఉన్నవాడు" నుండి యెహోవా వచ్చింది (చూ. నిర్గ. 3:14). "నేను ఉన్నట్లే ఉన్నవాడను" దేవుని కొరకు ఉన్న నిబంధన పేరు; ఇది దేవుని ఒక రక్షకుడు మరియు విమోచకునిగా నొక్కిచెప్పుతున్నది (చూ. 14:19; నిర్గ. 20:11; నెహె. 9:6; కీర్త. 146:6).
2. ఎలోహీమ్, ఆదికాండము 1వ. అధ్యాయములో సృష్టికర్తగా, నిర్వాహకునిగా, భూమిమీదున్న సమస్తానికి అనుగ్రహించు వాని వలె ఇది ఒత్తిపలుకుతున్నది (చూ. ఆ.కా. 14:19; నిర్గ. 20:11; నెహెమ్యా 9:6; కీర్త. 146:6).

ఈ ఒట్టు దూత యొక్క సందేశాము యొక్క విశ్వసనీయతను నొక్కిచెప్పడానికి ఇది ఒక విధానము.

▣ **"ఇక ఆలస్యముండదు గాని"** ఇది బహుశా ప్రక. 6:10లో హతసాక్షులు అడిగిన ప్రశ్నకు సమాధానము కావచ్చు. నిజానికి ఇది "ఆ కాలము (క్రోనోస్) ఎంతో దూరంలో లేదు." సమయము అనే భావము ఈ గ్రంధములో అనేక కారణాలను బట్టి అత్యంత ప్రవాహితముగా ఉంది.

1. సమయాన్ని తెలియజేయడానికి గ్రీకులో రెండు విభిన్న పదాలు ఉన్నాయి
   a. *క్రోనోస్*, కాలాన్ని వెల్లపుచ్చుట (చూ. ప్రక. 10:6)
   b. *కైరోస్*, ప్రత్యేక కాలము, సందర్భము, లేక సంఘటన (చూ. 1:3; 11:18; 12,.14).
2. అనేక భాషీయాలు ఉపయోగింపబడ్డాయి:
   a. "త్వరలోనే జరగబోవు విషయాలు" (చూ. ప్రక. 1:1; 22:6)

b. “సమయము ఆసన్నమగుట” (చూ. ప్రక. 1:3; 3:11; 22:10)

c. “నేను త్వరగా వస్తున్నాను” (చూ. ప్రక. 2:5,16; 22:7,12,20)

d. “నేను దొంగవలె వచ్చెదను” (చూ. ప్రక. 3:3; 16:15)

ఇవన్ని సమీపతను తెలియజేస్తున్నాయి (ప్రక. 1:3లోని ప్రత్యేక అంశాన్ని చూడుము). కానీ, కొన్ని వాక్యభాగాలు ఆలస్యాన్ని తెలియజేస్తున్నాయి (చూ. ప్రక. 6:11; 10:6; 14:13). మరొక భాషీయము తీర్పు దినము మరియు ప్రతిఫలాలు వచ్చే ఉన్నయి “సమాప్తమైంది” (చూ. ప్రక. 16:17; 21:6) లేక “సమయము వచ్చేసింది” (చూ. ప్రక. 11:18; 20:12).

ఒక నిర్దిశ సమయాన్ని (మొదటి శతాబ్దము, ప్రతి యుగము, లేక చివరి తరము) నొక్కి చెప్పడానికి విభిన్న విశ్లేషిత పద్ధతుల ద్వారా ఈ ధారావాహికము సాహసకృత్యము చేయబడింది. అంత్యకాల సంఘటనలు ఇప్పుడు ప్రారంభము అవుతున్నాయనేది దూత యొక్క ఈ గంభీర ప్రమాణము. హతసాక్షలు ప్రార్థనను ఇప్పుడు అంగీకరించబడ్డాయి!

ప్రకటన గ్రంధాన్ని దాన్ని తొలి పాఠకులను దృష్టిలో ఉంచుకొని వ్యాఖ్యానించాలి (జాన్ బ్రే, మాత్యు *24* ఫుల్ఫిల్డ్ చూడుము).

**10:7**

**ఎస్ ఎ ఎస్ బి** **“దేవుని మర్మము పూర్తి అయింది”**

**ఎస్ కె జె వి** **“దేవుని మర్మము పూర్తిఅవుతుంది”**

**ఎస్ ఆర్ ఎస్ వి** **“దేవుని మర్మము నెరవేరుతుంది”**

**టి ఇ వి** **“దేవుని తన రహస్య ప్రణాళికను పూర్తిచేస్తాడు”**

**ఎస్ జె బి** **‘ ‘దేవుని రహస్యము నెరవేర్చబడుతుంది”**

ఈ పదానికి అనేక సహజార్థాలు ఉన్నాయి

1. పౌలు దీనిని మామూలుగా క్రీస్తులో విశ్వాసము ద్వారా యూదులు మరియు అన్యుల దేవుని నిత్య ప్రణాళిక అయిన విమోచనాన్ని సూచించడానికి ఉపయోగించాడు (చూ. ఎఫెసీ. 2:11-3:13, ప్రక. 4:1 లోని **ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH's ETERNAL REDEMPTIVE PLAN)** చూడుము.
2. ప్రకటన గ్రంధము తరచూ దర్శనములో ఒక భాగమును గురించిన మర్మాన్ని సూచిస్తుంది (చూ. ప్రక. 1:20; 17:5,7).
3. ప్రక. 10:7లో ఇది రోమా 16:25-26 మరియు ఎఫెసీ. 2:11-3:13లో పౌలు చేసినట్లు, దేవుని విమోచనము యొక్క నిత్య ప్రణాళికను సూచిస్తున్నది.

ఈ పదాన్ని యోహాను దానియేలు నుండి ప్రత్యేకించి 2వ. అధ్యాయం నుండి తీసికొని ఉండచ్చు (చూ. దాని. 2:18,19,27,28,29,30,47). ఒకవేళ అదే అయితే, ఇది తన కార్యాలను బయలుపరచడానికి దేవుని సామర్థ్యాన్ని సూచిస్తున్నది.

**ప్రత్యేక అంశము: సువార్తలలోని మర్మాలు (SPECIAL TOPIC: MYSTERY IN THE GOSPELS)**

▣ **“ప్రవక్తలు”**

**ప్రత్యేక అంశము: పాత నిబంధన ప్రవచనాలు (SPECIAL TOPIC: OLD TESTAMENT PROPHECY)**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 10:8-11**

**8అంతట పరలోకమునుండి నేను వినిన స్వరము మరల నాతో మాటలాడుచునీవు వెళ్లి సముద్రముమీదను భూమిమీదను**

**నిలిచియున్న ఆ దూత చేతిలో విప్పబడియున్న ఆ చిన్న పుస్తకము తీసి కొని [9]నేను ఆ దూత యొద్దకు వెళ్లిఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా ఆయనదాని తీసికొని తినివేయుము, అది నీ కడుపుకు చేదగును గాని నీ నోటికి తేనెవలె మధురముగా ఉండునని నాతో చెప్పెను. [10]అంతట నేను ఆ చిన్న పుస్తకమును దూత చేతిలోనుండి తీసికొని దానిని తినివేసితిని; అది నా నోటికి తేనెవలె మధురముగా ఉండెనుగాని నేను దానిని తిని వేసిన తరువాత నా కడుపుకు చేదాయెను [11]అప్పుడు వారు నీవు ప్రజలనుగూర్చియు, జనములనుగూర్చియు, ఆ యా భాషలు మాటలాడువారినిగూర్చియు, అనేకమంది రాజులనుగూర్చియు మరల ప్రవచింప నగత్యమని నాతో చెప్పిరి.**

**10:8 "అంతట పరలోకమునుండి నేను వినిన స్వరము మరల నాతో మాటలాడుచు"** దీనిని మాట్లాడిన వ్యక్తి ఎవరన్నదాని మీద అనేక ఊహాగానాలు ఉన్నాయి. కొంతమంది ఇది దేవుడు లేక క్రీస్తు లేక పరిశుద్ధాత్మ లేక శక్తివంతమంతమైన దూతలు అని నొక్కిచెప్పుతున్నారు.

ప్రక. 10:11 లోని స్వరము బహువచనమలో ఉంది, బహుశా త్రియేక దేవుని సూచించవచ్చు. పా.ని.లో (ఆ.కా. 1:26; 3:22; 7:11; యెషయా 6:8 యొక్క ఎలోహీమ్ నామము మరియు "మన") దేవుని కొరకు ఉపయోగించబడిన బహువచనాలు అనేక విధాలుగా వివరించబడ్డాయి.

1. "ఔన్నత్యము యొక్క బహువచనము" అని పిలువబడే ఒక వ్యాకరణ నిర్మాణము ఉన్నందువల్ల బహువచనము అంశాన్ని లేక పదాన్ని తీవ్రతరం చేస్తున్నది
2. యెహోవా సమూహికంగా దేవదూత గణాలను ఉద్దేశించి మాట్లాడుతున్నాడు (చూ. 1 రాజులు 22:19; యోబు 1:6; 2:1; యిర్మియా 23:18; దాని. 7:10)
3. త్రియేక దేవుని లేక త్రియేకత్వము యొక్క అంశాన్ని జోడించే నిర్మాణము (చూ. కీర్త. 110:1; జకర్యా 2:8; 17:10)

ప్రక. 1:8 లోని **ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు (SPECIAL TOPIC: NAMES FOR DIETY)** చూడుము.

**10:9 "తీసికొని తినివేయుము"** ఇది యెహె. 2:8-3:14 లేక యిర్మియా 15:16-17 లకు సూచితముగా ఉంది. ఇది దేవుని సందేశాన్ని మాట్లాడుము అనే కార్యభారానికి సాంకేతికముగా ఉంది. చిన్న పుస్తకము విశ్వాసులకు దేవుని అభయము (తేనె, చూ. 19:10-11; 119:103) మరియు అవిశ్వాసులకు న్యాయతీర్పు (చేదు) రెండూ ఉన్న దేవుని సందేశాన్ని సూచిస్తున్నది.

**10:11 "వారు నాతోచెప్పిరి"** శక్తిగల దూత లేక త్రియేక దేవుడు యోహానును ఒక ప్రవచన లేఖకునిగా మరియు తరుపున మాట్లాడే ప్రతినిధిగా నొక్కిచెప్పుతున్నాడు.

▣ **"ప్రజలనుగూర్చియు, జనములనుగూర్చియు, ఆ యా భాషలు మాటలాడువారినిగూర్చియు, అనేకమంది రాజులనుగూర్చియు"** ఈ పరిభాష అవిశ్వాసులు (చూ. ప్రక. 11:9; 13:7-8; 14:6; 17:15) మరియు విశ్వాసులు (అది., తీర్పుదినమునకు ముందు, చూ. ప్రక. 7:9; 14:4 మరియు తీర్పుదినమునకు తరువాత (చూ. ప్రక. 21:24,26; 22:2) ఇద్దరి కొరకు ఉపయోగించబడింది. ఈ వచనము బహుశా అన్ని జాతులకు (చూ. మత్తయి 24:14; మార్కు 13:10) సువార్తను బోధించడాన్ని(చూ. ప్రక. 10:11; 14:6) లేక ఇంకా రాబోవు దేవుని ఉగ్రతను గురించిన ఐహిక తీర్పుల పూర్వోహాను సూచించవచ్చు.

## ప్రకటన 11

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:1-6**

[1]మరియు ఒకడు చేతికఱ్ఱవంటి కొలకఱ్ఱ నాకిచ్చినీవు లేచి దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము. [2]ఆలయమునకు వెలుపటి ఆవరణమును కొలతవేయక విడిచి పెట్టుము; అది అన్యులకియ్యబడెను, వారు నలువది రెండు నెలలు పరిశుద్ధ పట్టణమును కాలితో త్రొక్కుదురు. [3]నేను నా యిద్దరు సాక్షులకు అధికారము ఇచ్చెదను; వారు గోనెపట్ట ధరించుకొని వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ప్రవచింతురు. [4]వీరు భూలోకమునకు ప్రభువైన వాని యెదుట నిలుచుచున్న రెండు ఒలీవచెట్లును దీపస్తంభములునై యున్నారు. [5]ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించినయెడల వారి నోటనుండి అగ్ని బయలు వెడలి వారి శత్రువులను దహించివేయును గనుక ఎవడైనను వారికి హానిచేయ నుద్దేశించినయెడల ఆలాగున వాడు చంపబడవలెను. [6]తాము ప్రవచింపు దినములు వర్షము కురువ కుండ ఆకాశమును మూయుటకు వారికి అధికారము కలదు. మరియు వారికిష్టమైనప్పుడెల్ల నీళ్లు రక్తముగా చేయుటకును, నానావిధములైన తెగుళ్లతో భూమిని బాధించుటకును వారికి అధికారము కలదు.

**11:1 "చేతికఱ్ఱవంటి కొలకఱ్ఱ"** మునుపటి భాగాలలో దూతలు చేస్తున్నప్పుడు యోహాను చూస్తుండేవాడు, అయితే ఏడవ ముద్రలో కార్యాలు చేయుటలో యోహాను పాలుపంచుకొంటున్నాడు.

"కొలకఱ్ఱ" (కలోమోస్, ఇక్కడ ఈ సమయములో మాత్రమే ఉపయోగించబడింది) బహుశా పా.ని. లో ఉపయోగించిన నీటిరెల్లులను ప్రతిబింబించవచ్చు, అవి సమతల కొలతను కొలిచే పనిముట్లుగా ఉపయోగించేవారు (ప్రక. 19:11 లోని **ప్రత్యేక అంశము: నీతి (SPECIAL TOPIC: RIGHTEOUSNESS)** చూడుము. అవి ఎనిమిది మరియు ఇరువది అడుగుల మధ్య పొడవు ఉండేవి (చూ. యెహె. 40:5-42:20).

▣ **"నీవు లేచి. . . కొలత వేసి"** కొలతవేయుట వీటికి గుర్తులు: (1) ప్రమాణము చేయబడిన అభివృద్ధి మరియు కాపుదల (చూ. యిర్మీయా 31:38-40; ప్రక. 21:15). ఇది బహుశా యెహెజ్కేలు అంత్యకాల దేవాలయమునకు (చూ. 40:48) లేక జకర్యా యొక్క క్రొత్త యెరూషలేము (చూ. జకర్యా 1:16; 2:1-13); లేక (2) న్యాయతీర్పుకు (చూ. 2 సమూ. 8:2; 2 రాజులు 21:13; యెషయా 28:17; విలా. 2:8) సూచితము కావచ్చు. ఇక్కడ, 7వ. అధ్యాయములో లాగా, ఇది విశ్వాసులకు దేవుని యొక్క కాపుదలకు గుర్తు. ఒకవేళ ఇది 7వ. అధ్యాయ సమాంతరాల విష్కంభం అయితే అప్పుడు ఈ దేవాలయము దేవుని ప్రజలందరికి గుర్తుగా ఉంది (విశ్వసిస్తున్న యూదులు మరియు విశ్వసిస్తున్న అన్యులు). అప్పుడు ఇది బహుశా ప్రక. 12 నకు సమాంతరము.

▣ **"దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి, ఆలయములో పూజించువారిని"** ఈ దేవాలయము యొక్క గుర్తింపు ఒకని పూర్వోహా విశ్లేషాత్మకము మీద ఆధారపడి ఉంటుంది.

1. ఒకవేళ యోహాను ఊహాభావాలు యెహెజ్కేలు 40:48 నుండి తీసికొనబడ్డాయి అని మనము భావించిన యెడల, అప్పుడు ఇది అచ్చంగా యెరూషలేములోని దేవాలయ అంత్యకాలము (చూ. 2 థెస్స. 2:4).
2. ఒకవేళ, ఏలాగైనా, ఊహాభావాలు జకర్యా 2వ. అధ్యాయాన్ని సూచిస్తున్నాయి అని అనుకొంటే అప్పుడు ఇది దేవుని పట్టణమైన నూతన యెరూషలేముకు యొక్క ఊహాభావము.
3. ఒకవేళ మనము పరలోక దేవాలయము అని భావిస్తే (చూ. ప్రక. 7:15; 11:19; 15:58; హెబ్రీ. 9:23) అప్పుడు ప్రక. 7:9 లోని గొప్ప సమూహము (సంఘము, మరియు ప్రక. 12 లోని స్త్రీ) బహుశా గురి కావచ్చు (చూ. ప్రక. 21:15-16).

యెహానును అక్కడ ఆరాధించే వారిని కొలువుము అని అడగడము ఆసక్తికరంగా ఉంది. ఇది అసహజ పదకోశము. దేవుని ఉగ్రతకు పాత్రులు కాబోతున్న అవిశ్వాసులలో ఎవరు విశ్వాసముగా ఉన్నారో వారిని గుర్తించుట అని ఊహించవచ్చు. కాబట్టి, విశ్వాసుల నుదుటి మీద దేవుని ముద్రకు ఇది సమాంతరము అవుతుంది (చూ. ప్రక. 7:3-4).

**11:2 "ఆలయమునకు వెలుపటి ఆవరణమును"** ఈ వెలుపలి ఆవరణము అనే భావము చారిత్రకంగా హేరోదు దేవాలయములోని అన్యుల ఆవరణమును సూచిస్తున్నది. యెరూషలేము మరియు దేవాలయము అన్యుల చేత పడగొట్టబడడము అనే ఆలోచనలో అనేక పా.ని. సూచనలు ఉన్నాయి (చూ. కీర్త. 79:1-7; యెషయా 63:18; దాని. 8:13; సఫ్ట్యాజింట్ లోని జకర్యా 12:3). యేసు లూకా 21:24 లో దాని. 8:13 నుండి ప్రత్యక్ష సూచినలు చేసినట్లు కనిపిస్తున్నది.

▣ **"అన్యులు"** ప్రక. 2:26 మరియు 10:11 లోని నోట్స్ చూడుము.

▣ **"నలువది రెండు నెలలు"** కింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: నలుబది రెండు నెలలు (SPECIAL TOPIC: FORTY-TWO MONTHS)**

▣ **"పరిశుద్ధ పట్టణము"** ఇది యెరూషలేమును సూచించవచ్చు (చూ. యెషయా 52:1; మత్తయి 27:53). ఏదిఏమైనా, క్రొ.ని. లోని విశ్వాసులను సూచిస్తున్నట్లు ప్రక. 3:12 లోని దేవాలయము యొక్క విశ్లేషణను అనుసరిస్తున్నట్లు, ఇదే పద్ధతి ఈ వచనానికి కూడా అనుసరించబడాలి. ప్రకటన యొక్క ఆ తరువాత వచ్చే అధ్యాయాలలో ఇది క్రొ.ని. దేవుని ప్రజలను సూచిస్తున్నది (చూ. 20:9; 21:2,10; 22:19).

యోహాను సాదృశ్యాలను పా.ని. నుండి తీసికొంటున్నాడు అయితే వాటిని క్రొ.ని. లోని దేవుని ప్రజలకు అన్వయింపచేశాడు. సంఘాలు విశ్వాసులైన యూదుల మరియు అన్యుల కలయిక. ప్రకటన గ్రంధములో జాతిపరమైన యూదుల వర్సెస్ అన్యులు అని లేదు. ఇక యూదులు మరియు గ్రీకులు అనే తేడా లేదు (చూ. 1 కొరింథీ. 12:13; గలతీ. 3:28; కొలస్సీ. 3:11).

**11:3 "నేను నా యిద్దరు సాక్షులకు అధికారము ఇచ్చెదను"** ఇది తండ్రి అయిన దేవుడు మాట్లాతున్నట్లు అనిపిస్తున్నది ఎందుకంటే యేసు ప్రక. 11:8 లో సూచించబడ్డాడు (పి[47] మరియు ℵ వదిలివేయబడిన సర్వనామముతో గ్రీకు చేతివ్రాతలో సమస్య ఉన్నప్పటి).

▣ **"ఇద్దరు సాక్షులు"** ఈ శక్తివంతమైన బోధకులను గుర్తించే విషయములో అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. జకర్యా 4:3,11,14 నుండి తీసికొనబడిన ఒక సాదృశ్యము (చూ. ప్రక. 11:4). ఇది వాస్తవానికి దావీదు వంశము నుండి రాబోతున్న జెరూబబేలును సూచించింది మరియు రెండు ఆత్మల నడిపింపు నాయకులైన (రెండు ఒలీవల వృక్షాలు) ప్రధాన యాజక వంశము యొక్క యెహోషువా తిరిగి రావడాన్ని సూచించింది, వారు బబులోను చెర నుండి తిరిగి రప్పించారు (అది., పునరుద్ధరించబడిన దేవుని ప్రజలు).
2. రెండు దీపపు స్థంబాలు నమ్మకముగా ఉన్న రెండు సంఘాలు, స్ముర్న, 2:8-11 మరియు ఫిలదెల్ఫియ, 3:7-13 లను తెలియజేస్తున్నవి.
3. ఇద్దరు సాక్షులు న్యాయస్థాన సాక్షులను తెలియజేయవచ్చు (చూ. సంఖ్యా. 35:30; ద్వితీ. 17:6; 19:15).
4. ఈ ఇద్దరు సాక్షులు యొక్క వివరణ ఏలీయాను (ప్రక. 11:6 నుండి ఆకాశము మూయబడుట, చూ. 1 రాజులు 17:1; 18:1; లూకా 4:25; యాకోబు 5:17 మరియు అగ్నిని కిందికి పిలుచుట, చూ. 1 రాజులు 18:24,38; 2 రాజులు 1:10,12) మరియు మోషే (ప్రక. 11:6 లోని నీళ్ళను రక్తముగా మార్చుట, చూ. నిర్గ. 7:17-19) తెలియజేస్తుంది. ఈ ఇద్దరు కొండమీద యేసు రూపాంతరములో కనిపించారు (చూ. మత్తయి 17:4).

5. నిబంధనల మధ్యకాల అంత్యసాహిత్య గ్రంధమైన I ఈనోకు 90:31 మరియు ఇద్దరు తొలి సంఘ ఫాదర్లు, టర్ట్యులియన్ మరియు హిపోలిటస్ వారిద్దరూ పా.ని.లో సహజ మరణము పొందని ఈనోకు (చూ. ఆ.కా. 5:21-24) మరియు ఏలియా (చూ. 2 రాజులు 2:11) అని నొక్కిచెప్పుతున్నారు.
6. ది ఎన్ జె బి ఫూట్ నోట్ ఇది పేతురు మరియు పౌలును సూచిస్తున్నారని ఉద్ఘాటిస్తున్నది, వీరిద్దరూ నీరో పరిపాలనలో రోమాలో హతసాక్షులైనారు (పే. 435).

నేనైతే వ్యక్తిగతంగా, వారు దేవుని ప్రజలందరికి సాంకేతికంగా సాక్షులుగా ఉన్నారని తలంచుచున్నాను ఎందుకంటే ఏడు ముద్రలు మరియు విష్కభం మరియు ఏడు బూరలు మరియు విష్కభాలు ఒకదానికొకటి సమాంతరముగా ఉన్నాయి. కాబట్టి, 144,000 (యూదా విశ్వాసులు) మరియు లెక్కింపలేని గుంపు (అన్యులైన విశ్వాసులు) ఇద్దరూ అలాగే ఇద్దరు సాక్షులు కూడా సంఘాన్ని సూచిస్తున్నారు.

▣ **"గోనెపట్ట ధరించుకొని"** ఇది బహుశా (దుఃఖానికి మరియు మారుమనస్సుకు గుర్తు (చూ. ఆ.కా. 37:34; 2 సమూ. 3:31) అక (2) ఒక ప్రవక్త సాధారణ దుస్తులు (చూ. 2 రాజులు 1:8; యెషయా 20:2; జకర్యా 13:4) కావచ్చు.

▣ **"వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ప్రవచింతురు"** నలుబది నెలల ముప్పది దినాలు పండ్రెండు వందల అరువది దినాలకు సమానము. అవిశ్వాసుల చేత హింసింపబడే కాలములో సువార్త ప్రకటింపబడుతుంది (చూ. మత్తయి 24:8-14, 21-220. ఈ సాంకేతిక సంఖ్య దాని. 7:25; 12:7 వచ్చింది మరియు తరచూ ప్రకటన గ్రంధములో ఉపయోగింపబడింది (చూ. 12:6; 13:5).

**11:4 "రెండు ఒలీవచెట్లును"** ఇది జెరూబబేలు, దావీదు వంశము యొక్క నిష్క్రమణ మరియు యెహోషువా, అహరోను వంశము యొక్క నిష్క్రమణ తిరగి వచ్చుటనుకు (చూ. జకర్యా 4:3,11,14) సూచకముగా ఉంది. ఇది అంత్యకాల సువార్త సాక్షము ఒక రాచరిక మెస్సయ ప్రదర్శించి మరియు యాజక మెస్సయను ఉద్ఘాటిస్తుంది (యేసు ఒక రాజు మరియు యాజకునిగా, చూ. కీర్త. 110; హెబ్రీ. 1:3). ఈ ఇద్దరు ఆత్మావేశిత బోధకులు తిరగబడిన లోకానికి (తిరుగబడిన ఇశ్రాయేలీయులు ఇప్పుడు తిరగబడుతున్న మానవులు, చూ. యెషయా 6:9-11; 43:8-13; యిర్మియా 5:21-29; యెహెజ్కేలు 12:2) దేవుని వెలుగును (చూ. జకర్యా 4) తెస్తారు.

**11:5 "ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించిన యెడల. . . ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించినయెడల"** ఈ రెండు కూడా మొదటి తరగతి షరత్తుల వాక్యాలు, ఇది అక్కడ వారికి హాని చేయువారు ఉన్నారని తెలియజేస్తున్నాయి, అయితే వారి పని పూర్తి అగు వరకు వారు దేవుని చేత కాపాడబడుతారు.

▣ **"వారి నోటనుండి అగ్ని బయలు వెడలి వారి శత్రువులను దహించివేయును"** వారి నోట అధికారము ఉండడాన్ని గమనించండి, ఇది వారు ప్రకటిస్తున్న సందేశములో శక్తి ఉందని తెలియజేస్తున్నది. ప్రకటన గ్రంధములో నోరు ఒక ఆయుధము, నాలుక ఒక ఖడ్గము (చూ. 9:17; 19:15; హెబ్రీ. 4:12).

**11:6** ఈ పా.ని. క్రియలు ఏలియా (చూ. 1 రాజులు 17:1) మరియు మోషే (చూ. నిర్గ. 7:17-19) లను గుర్తుచేస్తున్నాయి.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:7-10

**[7]వారు సాక్ష్యము చెప్పుట ముగింపగానే అగాధములోనుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధముచేసి జయించి వారిని చంపును. [8]వారి శవములు ఆ మహాపట్టణపు సంత వీధిలో పడియుండును; వానికి ఉపమాన రూపముగా సొదొమ అనియు ఐగుప్తు**

**అనియు పేరు; అచ్చట వారి ప్రభువు కూడ సిలువవేయబడెను. [9]మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును సంబంధించినవారు మూడు దినములన్నర వారి శవము లను చూచుచు వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు. [10]ఈ యిద్దరు ప్రవక్తలు భూనివాసులను బాధించినందున భూనివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్స హించుచు, ఒకనికొకడు కట్నములు పంపుకొందురు.**

**11:7 "అగాధములోనుండి వచ్చు క్రూరమృగము"** ఒకవేళ ఇది దానియేలు 7కు ఒక సూచన అయితే, అప్పుడు దానియేలు 7 లో చెప్పబడిన నాలుగు మృగములకంటే ఈ మృగము మిశ్రమమైనదిగా ఉంది, ఇది అంత్యకాలములోని కడపటి క్రీస్తు విరోధిగా ఉంది (చూ. 2 థెస్స. 2:3).

"అగాధము" దెయ్యాల నివాసస్థలముగా ఉంది (చూ. ప్రక. 9:1; 20:1). క్యూరమృగము అనే ఆలోచన ప్రక. 13 మరియు 17లలో పెంపొందింది.

▣ **"వారితో యుద్ధముచేసి జయించి వారిని చంపును"** ఇది దాని. 7:21 ను సూచిస్తున్నది. ఇది ప్రకటన గ్రంధము 13 లో మరింత విశదముగా వివరించబడింది. ఇక్కడ చెప్పన విధానము ఇద్దరు సాక్షులు ఒక పెద్ద ప్రజల సమూహ సంఖ్యకు సాంకేతికంగా ఉన్నట్లు తెలియజేస్తున్నది (చూ. ప్రక. 13:7, అది., దేవుని ప్రజలు). వారు హింస మరియు చావుల నుండి తప్పించ బడకపోవడాన్ని గమనించండి.

**11:8 "వారి శవములు ఆ మహాపట్టణపు సంత వీధిలో పడియుండును"** శావాలు అలా పడి ఉండే అమానుషం ఆలక్ష్యాన్ని తెలియజేసే విధానము (చూ. ప్రక. 11:9; ద్వితీ. 28:26; కీర్త. 79:2; యిర్మియా 7:33; 8:2; 16:4; 19:7; 34:20). ఏదిఏమైనా, కనిపిస్తున్న వారి శవాలను దేవుడు శక్తిగల పునరుత్థాన ప్రదర్శనలో తన బలాన్ని మరియు వారి సందేశాన్ని నిర్ధారించడం కొరకు ఉపయోగించుకొనును.

▣ **"ఆ మహాపట్టణపు"** ఇది బహుశా యెరూషలేము యొక్క వర్ణన కావచ్చు; ఏదైనా, అలంకారిక భాష భూసంబంధిత రాజ్యము మరియు పరలోక రాజ్యాల మధ్య ఉన్న ఆత్మసంబంధ పోరాటాన్ని తెలియజేస్తున్నది. దానికి నేనిచ్చే కారణాలు.

1. "మహాపట్టణము" అనే పదము బబులోను లేక రోముకు ఉపయోగింపబడింది (చూ. ప్రక. 16:19; 17:18; 18:10,16,18,19,21).
2. యెహె. 16:46-49 మరియు యెషయా 1:9-10 లలో యెరూషలేము సొదొమ అని పిలువబడినప్పటికి, అది ఎప్పడూ ఐగుప్తు అని పిలువబడలేదు; సొదొమ మరియు ఐగుప్తు పట్టణాలు పాపము మరియు బానిసత్వానికి సాదృశ్యాలుగా అనిపిస్తాయి.
3. "అచ్చట వారి ప్రభువు కూడ సిలువవేయబడెను" అనే వాక్యము యెరూషలేమును సూచిస్తున్నది అయితే ఇది ఈ లోకంలో ఉన్న దేవునికి విరోధమైన రాజ్యాలను గురించి మరొక విధంగా చెప్పడము.
4. ప్రక. 11:9 లోని "మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును సంబంధించినవారు" ఈ కింది వాటిని తెలియజేస్తున్నది
   ఎ. ప్రపంచము మొత్తము చేరుకొనే ఒక పట్టణము, దీనికి యెరూషలేము పట్టణము కంటె రోము సరిగ్గా సరిపోతుంది
   బి. "పట్టణము" తిరుబాటు చేసే మానవులకు ఒక సాదృశ్యముగా ఉపయోగింపబడింది (చూ. ఆ.కా. 4:17; 10:8-10)
5. ప్రక. 11:10 లోని "భూనివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్స హించుచు" అనేది ఈ ఇద్దరు సాక్షులను గురించిన సమాచారము కేవలము యూదులకు మాత్రమే కాక, లోకమంతా ఉన్న అవిశ్వాసుల కొరకు ఇవ్వబడింది.

ఇది ప్రత్యేకించి దానియేలు 2 మరియు కీర్తనలు 2 లలో ఉన్నలాగా భూసంబంధిత రాజ్యాలు మరియు మెస్సయ రాజ్యాల మధ్య జరుగుతున్నయుద్ధాలను వివరిస్తున్నది (చూ. ప్రక. 11:15).

**11:9 "మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును"** ప్రక. 10:11లోని నోట్స్ చూడుము.

▣ **"మూడు దినములన్నర"** ప్రక. 11:9 లోని కాలము ప్రక. 11:11 లోని కాలము కలిపి తరచూ ప్రకటనలో ఉపయోగింపబడే ఏడు సంఖ్యకు సమానము. ఈ సంఘటన దేవుని యొక్క సంపూర్ణ సమయము.

**11:10 "ఉత్స హించుచు, ఒకనికొకడు కట్నములు పంపుకొందురు"** కొందరు దీనిని వికటించిన పూరీము విదు వలె పరిగణించారు (చూ. ఎస్తేరు 9:19,22). ఇది దగ్గరగా యెహాను 16:20 ను సూచిస్తున్నది ("లోకం సంతోషించును"). ఈ అవిశ్వాస లోక సంతోషము ఇద్దరి సాక్షుల సందేశాల శక్తిని బయలుపరుచుతున్నది, కానీ అవిశ్వాసులు మారుమనస్సు పొందరు (చూ. ప్రక. 9:20-21; 16:9,11).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:11-13**

**[11]అయితే ఆ మూడుదినములన్నరయైన పిమ్మట దేవుని యొద్ద నుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను గనుక వారు పాదములు ఊని నిలిచిరి; వారిని చూచిన వారికి మిగుల భయము కలిగెను. [12]అప్పుడు ఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని, మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి; వారు పోవుచుండగా వారి శత్రువులు వారిని చూచిరి. [13]ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగినందున ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను. ఆ భూకంపము వలన ఏడువేలమంది చచ్చిరి. మిగిలినవారు భయాక్రాంతులై పరలోకపు దేవుని మహిమపరచిరి.**

**11:11 "మూడుదినములన్నర"** ఈ పదము దానియేలు నుండి తీసికొనబడింది, ఇది హింసల కాలానికి ఒక సాంకేతికము. ప్రక. 11:9 లోని పూర్తి నోట్స్ చూడుము.

▣ **"దేవునియొద్ద నుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను"** ఇది ఎండిన ఎముకల లోయను చెప్పుతున్న యెహెజ్కేలు 37ను సూచిస్తున్నది. ఇది "రూయాచ్" అనే పదము మీద ఉన్న హెబ్రీ భాషలోని పదవిన్యాసము, దీనికి శ్వాస, గాలి మరియు ఆత్మ అనే అర్థముంది (గ్రీకు పదము నెమా లాగా).

**ప్రత్యేక అంశము: బైబిలు లోని ఆత్మ (SPECIAL TOPIC: SPIRIT IN THE BIBLE)**

**11:12 "అప్పుడు ఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని"** కొంతమంది యోహాను ఆకాశమునకు పిలువబడినట్లు ప్రక. 4:1 లోని సంఘము యొక్క రహస్య పారవశ్యాన్ని చూస్తున్నట్లు, మరికొంతమంది ఈ వచనములో ఈ ఇద్దరు సాక్షలు పరలోకము లోనికి పిలువబడినట్లుగా ఇక్కడ దీనిని శ్రమల మధ్య సంఘము యొక్క రహస్య పారవశ్యముగా చూశారు. మళ్లీ ఇక్కడ మన పూర్వోహ మరియు మతసిద్ధాంతపరమైన హద్దులు సాంకేతిక, అస్పష్టమైన పాఠ్యభాగాలను విశ్లేషించడానికి నడిపిస్తున్నాయి!

▣ **"మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి"** ఇది ఒక దైవిక రవాణా వాహనము. దాని. 7:13లో మెస్సయ ఆకాశ మేఘరూరుఢై వెళ్ళాడు. యేసు మేఘాల మీద ఆరోహణుడైనాడు (చూ. అ.కా. 1:9). యేసు మళ్లీ తిరిగి ఆకాశ మేఘాల మీద తిరిగి రానున్నాడు (చూ. మత్తయి 24:30; 26:64; మార్కు 13:26; 1 థెస్స. 4:17; ప్రక. 1:7; 14:14).

**11:13 "ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగినందున ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను"** ప్రకటన గ్రంథములో భూకంపానికి ఏడు ఉదాహరణలు ఉన్నాయి (చూ. 6:12; 8:5; 11:13,19; 16:18). ఇది అవిశ్వాసుల మీద కొనసాగుతున్న, కొంచెముగానే ఉన్న దేవుని యొక్క తీర్పును తెలియజేస్తున్నది. ఇది బహుశా యెహె. 38:17-23కు సూచిస్తున్నట్లుంది.

▣ **"మిగిలినవారు భయాక్రాంతులై పరలోకపు దేవుని మహిమపరచిరి"** "మిగిలినవారు" ఎవ్వరూ అనే పదము మీద చాలా తర్కాలు ఉన్నాయి. బహుశా ఇది ఈ కింది వాటిని సూచించవచ్చు

1. యెరూషలేములో ఉండే అసలు నివాసులు (చూ. జకర్యా 12:10) లేక రోము
2. శ్రమల కాలములో ఎవరైతే రక్షింపబడ్డారో, అంటే ఎవరైతే నిజంగా మారుమనస్సు పొందారో
3. రోమా 11 అధ్యాయం లోని యూదా విశ్వాసులు
4. నెబుకద్నేజరు మరియు కైసరు లాంటి దేవుని క్రియలను ఆశ్చర్యపడినప్పటికి, నిజంగా మర్చబడని వారు

ప్రక. 9:21-21; 14:7-8 వచనాలను బట్టి, #4 సరిగ్గా దీనిని సరిపోతుంది.

ఏదిఏమైనా, ప్రక. 16:9 లోని, మహిమపర్చడము మారుమనస్సుకు సంబంధించినది. వీరు (యూదులు లేక అన్యులు) ఖచ్చితంగా మారు మనస్సు పొందే అవకాశముంది! ఇది దేవుని న్యాయతీర్పుకు చెప్పబడిన ఉద్దేశ్యముగా ఉంది (చూ. ప్రక. 9:20-21; 16:9,11)

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:14**

**[14]రెండవ శ్రమ గతించెను; ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది.**

**11:14** ఇది ఒక సంధికాలిక సమయము (చూ. ప్రక. 9:12; 12:12).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:15-16**

**[15]ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను; ఆయన యుగయుగముల వరకు ఏలు ననెను. [16]అంతట దేవునియెదుట సింహాసనాసీనులగు ఆ యిరువది నలుగురు పెద్దలు సాష్టాంగపడి దేవునికి నమస్కారముచేసి**

**11:15 "లోక రాజ్యము"** కె జె వి మరియు ఎన్ కె జె వి లలో "ఈ లోక రాజ్యాలు" అని ఉంది. బహువచనము ఏ పురాతన గ్రీకు చేతివ్రాత చుట్టలలో గానీ లేదు.

▣ **"అవినవి"** ఇది ఒక ఆరిస్ట్ మధ్య (ఆధారిత) ఇండికేటివ్. మానవ పరిపాలన ముగింపుకు మరియు మన దేవుని పరిపాలన ప్రారంభానికి ఇది ఒక వివరణగా ఉంది (చూ. 12:10). క్రొత్త యుగ ఆత్మ పరిపూర్ణముగా వచ్చింది. ఇది రెండవ రాకడ ప్రతి మూడు ఆవృత్తాలు: ముద్రలు (చూ. ప్రక. 6:12-17), బూరలు (చూ. ప్రక. 11:15-18), పాత్రలు (చూ. ప్రక. 19) న్యాయతీర్పు ముగింపులోను వచ్చింది. ప్రకటన గ్రంథము క్రమపద్ధతులలో, ఒకదాని తరువాత మరొకటి రాలేదు కానీ ఇది ఏడు ఆవృత్తాలలోని నాటిక ప్రదర్శన, ప్రతిది ఒకే కాలాన్ని ప్రదర్శిస్తున్నది కానీ ముద్రలు, బూరలు మరియు పాత్రలు వరుసుగా మరియు క్రమంగా తీవ్రతరం అవుతున్న న్యాయతీర్పు (1/4, 1/3, పూర్తిగా).

▣ **"మన ప్రభువు. . . ఆయన క్రీస్తు"** తండ్రి కుమారులు ఎంత సన్నిహితముగా ఒకరికొకరు జతచేయబడి ఉన్నారో గమనించండి (చూ. కీర్తనలు 2). అలాగే 1 కొరింథీ. 15:24-28 మరియు ఎఫెసీ. 5:5 ల ఉద్ఘాటన ఇప్పుడు నెరవేర్చబడడాన్ని కూడా గమనించండి. కొంతమంది

దీనిని జకర్యా 14:9 ని సూచిస్తున్నట్లుగా భావించారు, ఇది సమంజసమే ఎందుకంటే యోహాను యొక్క అభీష్టమైన అంత్యకాల ఊహాభావాలు దానియేలు, యెహెజ్కేలు, జకర్యా నుండి తీసికొనబడ్డాయి.

▣ **"ఆయన యుగయుగముల వరకు ఏలు నసెను"** ఇది మన దేవుని నిత్యపరిపాలనను సూచిస్తున్నది (చూ. నిర్గ. 15:18; కీర్త. 10:16; 29:10; యెషయా 9:6-7; దాని. 2:44; 4:34; 7:14,27; జకర్యా 14:9; లూకా 1:33; 1 థెస్స. 4:17; 2 పేతురు 1:11), క్రీస్తు యొక్క వెయ్యేళ్ళ పరిపాలనను కాదు (చూ. ప్రకటన 20). ఇది మత్తయి 6:10 లో నీ చిత్తము పరలోమందు జరుగుతున్నట్లు భూమి యందును నెరవేరుగాక అని యేసు చేసిన ప్రార్ధనకు నిజమైన నెరవేర్పు.

సువార్తలలో మరియు ప్రకటన గ్రంధములో దేవుని రాజ్యము ప్రధానమైన అంశము. ఇక్కడ దీని ప్రస్తుత వాస్తము (పూర్వ-వెయ్యేళ్ళు మరియు అమిల్లేనియల్) మరియు దాని భౌష్యత్తు పరిసమాప్తి (చారిత్రిక పూర్వమిల్లేనియల్ మరియు దాని నిర్వహణ) ల మధ్య ఉన్న ధారావాహిత మరియు ఒత్తిడి. అలాగే ఇదే ఒత్తిడి దాని భూసంబంధిత (వెయ్యేళ్ళ పరిపాలన) మరియు దాని నిత్య సంబంధితాల మధ్య కూడా నెలకొని ఉంది. కొంతమంది విశ్లేషకులు, పాఠశాలలు, మత శాఖలు ఒక ధారవాహితము పైనే మగ్గుచూపారు, కానీ మరొకదాన్ని వారి పూర్వోహాలు మరియు మత సిద్ధాంతాలకు తగినట్లు వదిలివేయడమో లేక మార్చుకోవడమో చేశారు. తూర్పు ప్రాంతీయ సాహిత్యాన్ని, ముఖ్యంగా దీని అంత్యకాల సాహిత్య ప్రక్రియల ధారావాహికత, అలంకారిత, ఒత్తిడిలను ప్రాశ్చాత్య వ్యక్తులు శ్లాఘించలేదు. మన దేవుడు మరియు ఆయన క్రీస్తు పరిపాలించారు, పరిపాలిస్తున్నారు, పరిపాలిస్తారు; వివరణలు లెక్కించతగినవి కావు! కొంతకాలము భూసంబంధిత మెస్సయ పరిపాలన ఉండచ్చు (చూ. 1 కొరింథీ. 15:23-28); దేశీయ ఇశ్రాయేలకు ఇందులో కొంత పాలిభాగము ఉండచ్చు (చూ. రోమీయులకు 11). ఏది ఏమైనప్పటికి, ప్రకటనలోని సంఖ్యలు మరియు గుర్తులు సార్వత్రిక సంఘాలను ఉద్దేశిస్తున్నాయి గానీ ఇశ్రాయేలీయులను కాదు (చూ. దాని. 2:34-35,44). నేను వ్యక్తిగతంగా, అంత్యకాల సంఘటనలలో ఇశ్రాయేలీయులు పాలిభాగస్తులయ్యే సాధ్యాసధ్యాలను అబ్రహాము సంతానమునకు (చూ. యెషయా 9:6-7; జకర్యా 12:10) దేవుని లక్షణాల ఆధారంగా (చూ. యెహె. 36:22-38) ఆయన చేసిన పా.ని. వాగ్ధానాల కారణాన్ని బట్టి దీనిని మీ హద్దులకే అప్పచెప్పుతున్నాను.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:17-18

**[17]వర్తమానభూతకాలములలో ఉండు దేవుడపైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. [18]జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయు వారిని నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని చెప్పిరి.**

**11:17-18** ఎన్ కె జె వి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి మరియు ఎన్ ఎ ఎస్ బి, ఎన్ జె బి గద్య రూపకాలలో ఈ స్తుతి ప్రార్ధన పద్య నిర్మాణంతో వ్రాయబడింది. ఈ బట్టబయలు స్తుతి ప్రార్ధనలు తరచూ రాబోవు దర్శనాలకు మంచి విశ్లేషకులై ఉన్నవి (కీర్తనలు మరియు దూతల విశ్లేషణలతో పాటు).

**11:17 "దేవుడపైన ప్రభువా, సర్వాధికారీ"** ఇది మూడు ప్రధాన పా.ని. దేవుని పేర్లను సూచిస్తున్నది.

1. యెహోవా, రక్షకునిగా నిబంధన దేవుడు (చూ. 3:14; కీర్త. 103)
2. ఎలోహిమ్, అనుగ్రహించువానిగా, స్థిరపరచువానిగా సృష్టికర్త అయిన దేవుడు (చూ. ఆ.కా. 1:1; కీర్తనలు 104)
3. ఎల్ షద్దాయి (చూ. 1:8), పితరులు పిలిచే పేరు, బలమైన లేక దయగల దేవుడు (చూ. నిర్గ. 6:3)

ప్రక. 1:8 లోని **ప్రత్యేక అంశము: దేవుని పేర్లు (SPECIAL TOPIC: NAMES FOR DEITY)** చూడుము

| | |
|---|---|
| **ఎన్ ఎ ఎస్ బి** | **"ఉన్నవాడు మరియు ఉండినవాడు"** |
| **ఎన్ కె జె వి** | **"ఉన్నవాడు, ఉండినవాడు, రాబోవు వాడు"** |
| **ఎన్ ఆర్ ఎస్ వి** | **"ఉన్నవారు మరియు ఉండిన వారు"** |
| **టి ఇ వి** | **"ఉన్నవాడు మరియు ఉండినవాడు"** |
| **ఎన్ జె బి** | **"ఉన్నవాడు, ఉండినవాడు"** |

దేవుని యొక్క సహజ వివరణల అంశాలలో భౌష్యత్తు అంశము లేకపోవడాన్ని గమనించండి (కొన్ని ఆరవ శతాబ్ద తరువాతి చిన్న గ్రీకు చేతివ్రాత చుట్టలలో తప్ప). దేవుడు పరిపాలించడానికి ఇప్పటికే ప్రారంభించి ఉండడము దీనికి కారణము. వరుసగా చెప్పబడిన చివరి మూడు అంశాలు ప్రకటన గ్రంధములో మళ్ళీ ముందు ముందు చెప్పబడబోవు. దేవుని రాజ్యము వచ్చింది (చూ. 11:15-16)! ముద్రల, బూరల, పాత్రల మధ్య ఉన్న సమాంతర సంబంధము యొక్క ఉపసంహార సిద్ధాంతము వాస్తవమనుటకు ఇది ఒక ఆధారాన్ని ఇస్తున్నది!

| | |
|---|---|
| **ఎన్ ఎ ఎస్ బి** | **"నీవు నీ మహాబలము చేబూని పరిపాలించుటకు ప్రారంభించి ఉన్నావు గనుక"** |
| **ఎన్ కె జె వి** | **"నీవు నీ మహాబలము తీసికొన్నావు మరియు పరిపాలించావు"** |
| **ఎన్ ఆర్ ఎస్ వి** | **"నీ గొప్ప నీ మహాబలము తీసికొని, పరిపాలించుటకు ప్రారంభించుట చేత"** |
| **టి ఇ వి** | **"ఎందుకంటే, నీవు నీ మహాబలమును తీసికొని పరిపాలించుటకు ప్రారంభించావు"** |
| **ఎన్ జె బి** | **"అహంకరించిన నీ మహాబలము మరియు ప్రారంభించిన నీ పాలన గనుక"** |

ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ ను అనుసరించిన ఒక పెర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. అధికారము ఎప్పటికీ ఆయనదే అయితే పరిపాలన ఇప్పుడు ప్రారంభమైంది (ఇంగ్రెసివ్ యారిస్ట్).

**11:18 "జనములు కోపగించినందున"** ఇది కీర్త. 2; 46:6; మరియు యెహెజ్కేలు 38-39లను సూచిస్తున్నది (మరియు వీలైతే సప్త్యూజింట్ లో ఎస్తేరుకు ఇవ్వబడిన అంత్యసాహిత్య పరిచయము కూడా). జనముల కోపాన్ని మూడు విధాలుగా చూడచ్చు.

1. పతనమైన లోక స్థితి దేవునిని, ఆయన ప్రణాళికలు, ఆయన పరిపాలను, ఆయన ప్రజలను అసహ్యించుకొంటుంది
2. యుద్ధము ద్వారా దేవునికి విరోధముగా అక్కడ అంత్యకాల తిరుగుబాటు ఉంటుంది (ఆర్మగెద్దోన్, చూ. ప్రకటన 20)

▣ **"సమయము వచ్చి ఉన్నది"** ప్రభువు దినము కొంతమందికి తీర్పు కాలము మరి కొంతమందికి బహుమతుల దినము. ఈ ద్విఅంశాలు మత్తయి 25:31-46 మరియు ప్రక. 20:11-15 లలో చూడగలము. మానవులందరు (దీనుల మరియు గొప్పవారు) అందరూ ఒక దినము దేవుని ఎదుట నిలుచుని, వారి జీవితాలకు లెక్క అప్పజెప్పుతారు (చూ. గలతీ. 6:7; 2 కొరింథీ. 5:10).

**ప్రత్యేక అంశము: ఆ దినము (SPECIAL TOPIC: THAT DAY)**

▣ **"మృతులు తీర్పు పొందుటకు. . .సమయము వచ్చి ఉన్నది"** దేవుని అంత్యకాల న్యాయతీర్పు మత్తయి 25 మరియు ప్రకటన 20 లలో తర్కించబడింది. ఈ వచనము ప్రకటన విశ్లేషణను ఏడు క్రియల (దృశ్యరంగాలు)లో నిర్ధారించుచున్నది, ఇక్కడ ప్రతి భాగ ముగింపులో అంత్యకాలము వచ్చింది (ప్రత్యేకించి ముద్రలు, బూరలు, పాత్రలలలో స్పష్టమైంది).

▣ **"నీ దాసులగు ప్రవక్తలకును"** ఇదే వచనము ప్రక. 10:7లో కూడా కనిపిస్తుంది. యోహాను తనను తాను ఒక ప్రవక్తగా, తన గ్రంధము ఒక ప్రవచనముగా చెప్పుకొన్నాడు, కాబట్టి, ఈ పదము తరచూ ప్రకటన గ్రంధములో ఉపయోగింపబడింది. ఇంకా దగ్గరగా చెప్పలంటే ఈ పదము "అపోస్తులుడు" అనే పేరుకు ప్రత్యామ్నాయమై పోయింది (చూ. 10:7; 11:10,18; 16:6; 18:20,24; 22:6,9). ప్రక. 16:6లోని ప్రత్యేక అంశము: క్రొ.ని. ప్రవచనాలు చూడుము.

▣ **"పరిశుద్ధులు"** "పరిశుద్ధులు" అనే పదము క్రీస్తులో విశ్వాసుల యొక్క స్థానాన్ని తెలియజేస్తున్నది, వారి పాపరాహిత్యాన్ని కాదు. ఇంకా ఇది క్రీస్తు సారూప్యములోనికి వారి అభివృద్ధిని కూడా వివరిస్తున్నది. ఒక్క ఫిలిప్పీ. 4:21లో తప్ప ఈ పదము ఎప్పుడూ బహువచనమే. ఈ సందర్భములో కూడా ఇది సామూహికమే. క్రైస్తవుడు అంటే సమాజములో, కుటుంబములో, శరీరములో భాగస్తుడుగా ఉండడమే. ప్రక. 5:8లోని **ప్రత్యేక అంశము: పరిశుద్ధులు (SPECIAL TOPIC: SAINTS)** చూడుము. ఈ హోదా ఖచ్చితంగా క్రొ.ని. దేవుని ప్రజలు, సంఘాన్ని ప్రతిబింబిస్తున్నది.

▣ **"గొప్పవారేమి కొద్దివారేమి"** ఈ వచనములో రెండు గుంపులు మాత్రమే చెప్పబడినట్లుంది, ప్రవక్తలు మరియు పరిశుద్ధులు. "చిన్న మరియు గొప్ప" అనే ఈ వచనము ప్రక. 19:5 లో ఉంది. యోహాను సువార్తలో ఇది ఒక ఇష్టమైన వ్యక్తీకరణ (చూ. ప్రక. 13:16; 19:5,18; 20:12; 19:5 వచనాలు కీర్త. 115:13 కు సూచకాలుగా ఉన్నాయి, ఇందులో చెప్పబడిన అన్ని గుంపుల కలిసి ఉన్నాయి).

▣ **"భూమిని నశింపజేయు వారిని నశింపజేయుటకును"** మానవ పతనాన్ని సూచిస్తున్న ఇది ఆదికాండము 3 మరియు రోమా 8:18-22 లను ప్రతిబింబిస్తున్నది. చెడు మానవులు దేవుని యొక్క భౌతిక సృష్టిని వాడుకొనుటకు, ఆక్రమించుకొనుటకు, దుర్వినియోగము చేయుటకు స్వార్ధాన్ని కలిగి ఉంటారు.

దేవునిని భూమిపైన తీర్పు తెచ్చునట్లుగా చేసింది చెడు మనుష్యులే అని విశ్లేషించబడింది (వరదలు, ఆదికాండము 6-9; ఐగుప్తు తెగులు, నిర్గమకాండము 7-12; నిబంధన శాపాలు, ద్వితీయోపదేశ కాండము 27-28; లేక అగ్నిచే భూమి నాశనము చేయబడడం, 2 పేతురు 3:10). ప్రకటన గ్రంధములో ముద్రలు ¼, బూరలు 1/3, పాత్రలు మొత్తం భూమిని నాశనం చేశాయి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 11:19**

**19మరియు పరలోకమందు దేవుని ఆలయము తెరవ బడగా దేవుని నిబంధనమందసము ఆయన ఆలయములో కనబడెను. అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును భూకంపమును గొప్ప వడగండ్లును పుట్టెను.**

**11:19 "పరలోకమందు దేవుని ఆలయము తెరవ బడగా"** ఈ దర్శనము పరలోకములో తలుపు తెరవబడటంతో ప్రారంభమైంది, గుర్తుంచుకోండి (చూ. ప్రక. 4:1; 15:5). ఇప్పుడు పవిత్రమైన దేవుని పరలోక దేవాలయ లోపలి భాగాన్ని నేరుగా చూడగలము (చూ. హెబ్రీ. 8:5; 9:23-28).

యేసు మరణించినప్పుడు దేవాలయములోని తెర పైనుండి క్రిందివరకు చినిగి పోవడము క్రీస్తు ద్వారా దేవుడు అందరికీ అందుబాటులో ఉన్నాడు అని తెలియజెప్పుతున్నది (చూ. మత్తయి 27:51; మార్కు 15:38; లూకా 23:45; హెబ్రీ. 9:8; 10:28లో కూడా ఉంది). ఇదే సాంకేతిక ఇక్కడ మళ్ళీ చెప్పబడింది. దేవుడు అందరికీ లభ్యమై ఉన్నాడు. పరలోక పరిశుద్ధ లోపలి భాగము పూర్తిగా తెరవబడి, కనిపిస్తున్నది.

▣ **"దేవుని నిబంధనమందసము"** దేవుని నిబంధన మందసము బబులోను వారి బహిష్కరణ సమయంలో కనిపించకుండా పోయింది (లేక ఐగుప్తు ఫరో షిషాక్, చూ. 1 రాజులు 14:25). ఇది ఇశ్రాయేలీయులు యోర్దాను దాటి వాగ్దానభూమిలో ప్రవేశించిన తరువాత దేవుని ప్రత్యక్షతకు ఇది చిహ్నంగా ఉంది. ఇది ఇంకా దేవుని రహస్యాలను సూచించే దేవుని నిబంధన వాగ్దానాలు (చూ. ప్రక. 10:7), మానవుల యెడల దేవుని విమోచన ప్రణాళికలు సూచిస్తున్నది (చూ. రోమా 16:25-26). పా.ని.లో కేవలము ప్రధాన యాజకుడు మాత్రమే ఈ పరిశుద్ధ మందసాన్ని ప్రాయశ్చిత్త దినమున సమీపించాలి (చూ. లేవీకాండము 16). ఇప్పుడు దేవుని ప్రజలందరూ ప్రత్యక్షంగా దేవుని సన్నిధికి రాగలరు.

▣ **"అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును భూకంపమును గొప్ప వడగండ్లును పుట్టెను"** ఇది ప్రక. 8:5 మరియు 16:18-21లో చెప్పబడినట్లే ఉంది, ఇది నిర్గ. 9:24 మరియు 19:16-19 వచనాలను ప్రతిబింబిస్తున్నది.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఈ విష్కంభం యొక్క ఉద్దేశ్యము ఏమిటి?
2. విశ్లేషకులు అనేక మంది ఎందుకు 10వ. అధ్యాయంలోని దూతను క్రీస్తు అని విశ్లేషించడానికి ప్రయత్నిస్తున్నారు?
3. ప్రక. 10:7 లో చెప్పబడిన దేవుని మర్మము ఏమిటి?
4. యోహానును తినమని ఆదేశించిన ఆ చిన్న పుస్తకము ఏది?
5. ఇద్దరు సాక్షులు ఎవ్వరు? వారి సందేశము ఏమిటి?
6. ప్రక. 11:9 దేవుని పట్టణాన్ని గురించి చెప్పుతున్నదా లేక దేవునికి విరోధమైన లోకరాజ్యాలను గురించి చెప్పుతున్నదా? ఎందుచేత?
7. ఈ విష్కంభంలో ఇవ్వబడిన పా.ని. సూచనలను పట్టిక చేయండి.

# ప్రకటన 12-14

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| స్త్రీ మరియు మహాఘుట సర్పము | స్త్రీ, శిశువు మరియు మహాఘుటసర్పము | స్త్రీ, శిశువు మరియు మహాఘుటసర్ప దర్శనము | స్త్రీ మరియు మహాఘుటసర్పము | స్త్రీ మరియు మహాఘుట సర్ప దర్శనము |
| 12:1-6 | 12:1-6 | 12:1-6 | 12:1-2 | 12:1-6 |
| | సాతాను పరలోకము నుండి పడద్రోయబడుల | | 12:3-6 | |
| 12:7-12 | 12:7-12 | 12:7-9 | 12:7-9 | 12:7-12 |
| | స్త్రీ హింసింపబడెను | 12:10-12 | 12:10-12 | |
| 12:13-17 | 12:13-17 | 12:13-17 | 12:13-17 | 12:13-17 |
| రెండు క్రూరమృగాలు | సముద్రము నుండి రెండు క్రూరమృగాలు | రెండు క్రూరమృగాలు | రెండు క్రూరమృగాలు | ఘుటసర్పము క్రూరమృగానికి తన బలాన్ని ఇచ్చుట |
| 12:18 | 12:18 | 12:18 | | 12:18-13:10 |
| 13:1-4 | 13:1-10 | 13:1-4 | 13:1-4 | |
| 13:5-8 | | 13:5-8 | 13:5-8 | |
| 13:9-10 | భూమి మీద నుండి క్రూరమృగము | 13:9-10 | 13:9-10 | క్రూరమృగానికి అబద్ధప్రవక్త బానిసవలె |
| 13:11-18 | 13:11-18 | 13:11-18 | 13:11-17 | 13:11-17 |
| | | | 13:18 | 13:18 |
| 144,000 మంది కీర్తన | గొర్రెపిల్ల మరియు 144,000 | ఒక విష్కభం | గొర్రెపిల్ల మరియు తన ప్రజలు | గొర్రెపిల్ల సహచరులు |
| 14:1-5 | 14:1-5 | 14:1-5 | 14:1-5 | 14:1-5 |
| ముగ్గురు దూతల సందేశము | ముగ్గురు దూతల ప్రకటన | | ముగ్గురు దూతలు | దూతలు తీర్పు కాలాన్ని తెలియజేయుట |
| 14:6-7 | 14:6-13 | 14:6-7 | 14:6-7 | 14:6-7 |
| 14:8 | | 14:8 | 14:8 | 14:8 |
| 14:9-12 | | 14:9-11 | 14:9-11 | 14:9-13 |
| | | 14:12 | 14:12 | |

| | | | | |
|---|---|---|---|---|
| 14:13<br>భూమి యొక్క<br>కోతకాలము<br>14:14-16<br>14:17-20 | భూమి మీద కోతను<br>కోసుకొనుట<br>14:14-16<br>ఆగ్రహ ద్రాక్షపళ్ళను<br>కోసుకొనుట<br>14:17-20 | 14:13<br>14:14-16<br>14:17-20 | 14:13<br>14:13బి<br>భూమి మీద కోతకాలము<br>14:14-16<br>14:17<br>14:18-20 | కోతకాలము మరియు<br>అన్యుల ద్రాక్షపళ్ళకోత<br>14:14-16<br>14:17-20 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మొదలుగున్నవి.

### ప్రకటన 12:1-17 వచనాలకు సంధర్భానుచిత అంతృష్టి

A. ప్రక. 12:1 లో మరొక విష్కభం ప్రారంభమయి అది ప్రక. 14:20 వరకు కొనసాగుతున్నది. ఇది మరొక ఏడుల శీర్షిక. ఈ సాహిత్య భాగము కింది ద్విపదాల మధ్య ఉన్న ఆత్మసంబంధ ఘర్షణలకు వివరణ ఇస్తున్నది
    1. రెండు రాజ్యాలు
    2. రెండు పట్టణాలు
    3. రెండు హత్యల సాక్షాలు మరియు వారి హంతకులు

B. 1-6 వచనాలు మంచి మరియు చెడుల మధ్య అంతిమ (విశ్వసంబంధ) యుద్ధాన్ని వివరిస్తున్నది. ఈ వివరణ పురాతన తూర్పు సమీప ప్రాంత సంస్కృల నుండి తీసికొనబడిన ఇతిహాసాల పదకోశాలలో ఉంది (చూ. గ్రాంట్ ఓస్బోర్న్, ది హెర్మెనాటికల్ స్పైరల్, 229 పే).

1. బబులోనీయుల సృష్టి వృత్తాంతము – టయామేట్ (జలములు అల్లాడుట), మూడవ వంతు ఆకాశ నక్షత్రాలను కిందకు విసరేసిన ఒక ఏడు తలల మహాఘటసర్పము, వర్సెస్ మర్దక్, బబులోను పట్టణము యొక్క ప్రధాన దేవుడు దానిని చంపి, దేవగణానికి నాయకుడుయ్యాడు.
2. ఐగుప్తీయుల ఇతిహాసము – సెట్ (టైఫోన్), ఒక ఎర్రటి వర్ణ మహాఘటసర్పము వర్సెస్ ఐసిస్ (హాతర్), హోరస్ కు జన్మనిచ్చుట. ఆ తరువాత ఆయన సెట్ ను చంపెను.
3. యుగారిటిక్ బాల్ పురాణము – యామ్ (జలములు) వర్సెస్ బా'ల్. బా'ల్ యామ్ ను చంపుతాడు.
4. పారసీకుల ఇతిహాసము – ఆజీ దబాక (దుష్ట మహాఘటసర్పము) వర్సెస్ అహురా మస్దా కుమారుడు (అత్యున్నత మంచి దేవుడు).
5. గ్రీకు ఇతిహాసము – పైతాన్ (సర్పము/మహాఘటసర్పము) వర్సెస్ గర్భవతియైన లెటో (ఆమె అపోల్లోకు జన్మ ఇచ్చింది, ఆయన పైతానను చంపెను).

C. ఈ అధ్యాయాన్ని ఎలా విశ్లేషించాలో తెలుసుకోవడం చాలా కష్టమై ఉంది. కొంతమంది దీనిని చారిత్రాత్మక పరంగా విశ్లేషించడానికి ప్రయత్నించారు కానీ నాకైతే ఇది ఈ యుగ దేవుని విరోధ రాజ్యలు మరియు మన క్రీస్తు యొక్క నూతన యుగ రాజ్యాల మధ్య పోరాటానికి చిహ్నముగా ఉందని అనిపిస్తున్నది (చూ. ప్రక. 11:18; కీర్తనలు 2). కాబట్టి, ఇది క్రీస్తు జన్మకు మరియు రాబోవు మెస్సయ రాజ్య ఉద్ఘాటనలకు ఒక చారిత్రాత్మక సూచనగా ఉంది. ఇది ఒక వ్యక్తి (మెస్సయ) మరియు ఒక గుంపు (దేవుని ప్రజలు) వర్సెస్ ఒక వ్యక్తి (సాతాను) మరియు ఒక గుంపు (సాతాను ప్రేరిత అవిశ్వాసులు) యొక్క ద్వైత్వవాదము. ఇదే ద్వైత్వవాదము యెషయా యొక్క సేవకుల కీర్తనలలో చూడగలము. సేవకుడు జాతీయ ఇశ్రాయేలీయులు (చూ. యెషయా 41-50), అయినా మెస్సయా కూడా (చూ. యెషయా 52:13-53:12).

D. పౌలు కొలస్సీయులకు 1-2 అధ్యాయాలలో క్రీస్తు యొక్క విశ్వవ్యాప్త రాజ్యాన్ని గురించి తర్కించాడు (అలాగే హెబ్రీ. 1:2-3 లను గమనింపుము)

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 12:1-6**

**1 అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద
చంద్రుడును శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును 2 ఆమె గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు
వేయుచుండెను. 3 అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహాఘటసర్పము; దానికి ఏడు తలలును పది
కొమ్ములును ఉండెను; దాని తలలమీద ఏడు కిరీటము లుండెను. 4 దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని
భూమిమీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట
నిలుచుండెను. 5 సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న యొక మగశిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని
యొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను. 6 ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను; అచ్చట వారు వెయ్యిన్ని
రెండువందల అరువది దినములు ఆమెను పోషింపవలెనని దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుంచెను.**

**12:1 "పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను"** ఇది ప్రకటన యొక్క "ఏడు గుర్తుల" కు ప్రారంభము. ఇది యోహాను యొక్క సువార్తలో (చూ. యోహాను 2:11,23; 3:2; 4:54; 6:2,14,30; 7:31; 9:16; 10:41; 11:47; 12:18,37; 20:30) తరచూ ఉపయోగింపబడిన ప్రత్యేక సిద్ధాంతపరమైన పదము (సెమియోన్). ఇప్పుడు ఈ పదము ప్రక. 12:1 మరియు 19:20 లకు మధ్యలో ఏడు సార్లు – ఆకాశములో మూడు గుర్తులు (చూ. ప్రక. 12:1,3; 15:1) మరియు భూమి మీద నాలుగు సార్లు గుర్తులు (చూ. 13:13,14; 16:14; 19:20) కనిపించాయి.

▣ **"పరలోకమందు"** దీనికి బహుశా "ఆకాశములో" అనే అర్ధము కావచ్చు, పరలోకములో కాదు. పా.ని. లోని ఆకాశాలు అనే పదము భూమికి పైన వాతావరణాన్ని (చూ. ఆ.కా. 1:1,8-9,17,20; కీర్త. 104:2-3) లేక దేవుని నివాసస్థలాన్ని సూచిస్తున్నది (చూ. కీర్త. 11:4; 103:19; యెషయా 66:1; 2 కొరింథీయులకు 12). ఈ గజిబిజిని బట్టి రబ్బీలలో ఆకాశాల సంఖ్య – మూడు లేక ఏడు అనే విషయంలో ఊహాగానలకు దారితీసింది.

## ప్రత్యేక అంశము: ఆకాశాలు మరియు మూడవ ఆకాశము (SPECIAL TOPIC: THE HEAVENS AND THE THIRD HEAVEN)

▣ **"ధరించుకొనిన ఒక స్త్రీ"** ఈ స్త్రీ అందంగా వర్ణించబడింది, ప్రక. 17:4 లోని గొప్ప వేశ్యకు వైరుధ్యంగా, బబులోను, రోము, అంత్యకాల క్రీస్తువిరోధి యొక్క లోక విధానము లాంటి దేవునికి విరోధ సాంమ్రాజ్యాన్ని సాంకేతిస్తున్నది. యోహాను ఊహాభావాల ఆధారాలను గురించి రెండు సిద్ధాంతాలు ఉన్నాయి:

1. ఒక స్త్రీ, ఒక సర్పము, ఒక పురుష సంతానము ఉన్న ఆదికాండము 3వ. అధ్యాయం
2. పా.ని. లో "జన్మించుటకు" మరొక బలమైన సూచకము (చూ. సప్ట్యూజింట్ లోని యెషయా 26:17-18 మరియు యెషయా 66:7-13)

ఇశ్రాయేలీయులు కాన్పునిస్తున్న ఒక స్త్రీ వలె చెప్పబడ్డారు (చూ. మీకా 4:10), కాబట్టి, ఈ స్త్రీ దేవుని యాధార్ధ ప్రజలను సూచిస్తున్నది (చూ. ప్రక. 12:1-6), అయితే ఆమె మహాఘటసర్పము యొక్క ఉగ్రత నుండి పారిపోతున్న క్రొ.ని. దేవుని ప్రజలగా ఉండబోతున్నది. ఇతర సిద్ధాంతాల కొరకు అలాన్ జాన్సన్ యొక్క *రెవలేషన్*, 117-119 పేజీలు చూడుము.

యాన్సర్స్ టు క్వచ్చన్స్ లో ఎఫ్ ఎఫ్ బ్రూస్ ఇలా అన్నాడు, "నేను అనుకొనే స్త్రీ ఎవరంటే ఆమె మెస్సయకు సంబంధించిన సమాజానికి చెందినదాని వలె లేక 'ఇశ్రాయేలీ దేవుడు' ప్రత్యేకించి శ్రేష్ఠతకు సమానమైన తల్లి సంఘము పాలస్తీన ప్రాంతీయ సంఘములో ప్రదర్శించబడినదాని వలె; . . .'శేషించిన ఆమె సంతానము" లోకంలోని మిగిలిన ప్రాంతాలలోని క్రైస్తవులు, ప్రక. 13:7 లోని దాడికి గురిపెట్టబడిన వారు" (పే. 140).

న్యూ *బైబిల్ కామెంటరీ* లో జార్జ్ ఆర్. బీస్లే-ముర్రే ఇలా అన్నాడు, "పురాతన ప్రపంచములోని మతస్థులైన ప్రజలు ఈ ప్రసనవేదన పడుతున్న స్త్రీ రాశిచక్ర పండ్రెండు నక్షత్రాలతో కిరీటము ఉన్న దేవతగా చూశారు; యూదులు ఆమెను ఒక సీయోను తల్లిగా అర్ధము చేసికొన్నారు (యెషయా 26:16; 27:1; 49:14-25; 54:1-8; 66:7-9), కానీ యోహానుకు ఆమె 'మెస్సయకు సంబంధించిన సమాజానికి తల్లి" గా ప్రదర్శించబడింది, వీరు పాత మరియు కొత్త నిబంధనల విశ్వసిస్తున్నదేవుని ప్రజలు" (పే. 1441).

▣ **"పండ్రెండు నక్షత్రాలు"** ఇక్కడ మళ్ళీ మన పూర్వోహాలు విశ్లేషణలను నడిపిస్తున్నాయి.

1. ఒకవేళ ఇది పా.ని. అయితే అప్పుడు ఇది పండ్రెండు యూదా గోత్రాలను సూచిస్తున్నది
2. ఒకవేళ ఇది నిబంధనల మధ్యకాల అంత్యకాల సాహిత్యమైతే ఇది రాశినక్షత్రఫలాల గుర్తులను సూచిస్తున్నది

3. ఒకవేళ ఇది క్రొ.ని. అయితే, అప్పుడు ఇది పండ్రెండు అపోస్తులులను సూచిస్తున్నది

పండ్రెడు అనేది బైబిలుపరంగా సాంకేతిక సంఖ్య యొక్క నిర్మాణము.

ఏదిఏమైనా, 12వ. అధ్యాయం యొక్క అర్థము యోహాను యొక్క ప్రతీకవాదాన్ని సరిగా గుర్తించడమును బట్టి నియంత్రించబడదు, కానీ ఇది సందర్భము యొక్క ప్రధాన సత్యము. ఈ సూత్రము నిర్వహించబడాలి. సందర్భ ప్రధాన సత్యమే గానీ మనము ఈ కిందివి చేయకూడదు.

1. వివరాలను బలవంతంగా పెట్టకూడదు
2. కొన్నిటిని ఉన్నవి ఉన్నట్లుగా తీసికోవడము, కొన్ని సాంకేతికాలుగా తీసికోవడము చేయకూడదు
3. మన చారిత్రాత్మకత లోనికి మన వ్యాఖ్యానాలను బలవంతంగా నెట్టకూడదు

**ప్రత్యేక అంశము: సంఖ్య పండ్రెండు (SPECIAL TOPIC: THE NUMBER TWELVE)**

**12:2** కాన్పు నొప్పులు ఈ కింది వాటికి సూచనలుగా ఉపయోగింపబడుతాయి

1. అనుకొన్నవే అయినా అకస్మాత్తుగా జరిగే సంఘటలు
2. అనుకొన్న సంఘటనలలో వచ్చే నొప్పి లేక సమస్యలు
3. అధిక సామర్థ్యంతో ఏదైనా కొత్తగా ప్రారంభమయ్యేవి

రాబోవు క్రొత్త యుగము హింసలు మరియు సమస్యలతో కలసి వస్తుందని యూదులు నమ్ముతారు (చూ. యెషయా 13:8; 21:3; 26:17; 66:7-13; మత్తయి 24:8; మార్కు 13:8; 1 థెస్స. 5:3). యోహాను ఈ అలోచనను సాతాను, తన అనుచరులు మరియు దేవుడు, తన అనుచరుల మధ్య జరిగే పోరాటాన్ని వివరించడానికి ఉపయోగించుకొంటున్నాడు (చూ. యెషయా 66:7-24).

లోక సంఘటనలు మరింత చెడ్డవిగా మారబోతున్నాయి, అయితే దేవుడు చరిత్రను తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడు (ఇది పూర్వవేయిసంవత్సర వాదులు మరియు వేయిసంవత్సరము లేవని వాదించేవారు యొక్క దృష్టి కోణము ఇది, అయితే వెయిసంవత్సారానంతర వాదం లోక చరిత్రను గురించి కొంత ఆశాజనకంగా ఉంది). ఆయన అనుచరులు శ్రమలు మధ్య కాపాడబడుతారు మరియు తాత్కాలిక ఓటమిల మధ్య, భౌతిక మరణమైనా సరే విజయం పొందుతారు (చూ. యోహాను 16:20-21). ప్రశ్న ఏమిటంటే, తన అనుచరులను ఆయన ఎలా కాపాడుతాడు"? వారి నుదుటి మీద దేవుడు వేసిన ముద్ర వారిని "దేవుని ఉగ్రత" నుండి కాపాడుతుంది కానీ అవిశ్వాసుల వలన వచ్చే హింసలు (శ్రమలు) నుండి కాదు. దేవుడు వారి కొరకు ఉన్నాడు, వారితో ఉన్నాడు, వారిని ప్రేమిస్తున్నాడు అయినా అనేక మంది చనిపోతారు!

**ప్రత్యేక అంశము: కొత్త యుగము యొక్క పురిటి నొప్పులు (SPECIAL TOPIC: BIRTH PAINS OF THE NEW AGE)**

**12:3 "ఇదిగో యెఱ్ఱని మహాఘటసర్పము; దానికి ఏడు తలలును పది కొమ్ములును ఉండెను; దాని తలలమీద ఏడు కిరీటము లుండెను"** ఇది దుష్టుడు మరియు గొప్ప బలానికి ఇచ్చిన వర్ణన (చూ. 13:1 మరియు 17:3). కొమ్ములు మరియు తలలు పరిపూర్ణ బలానికి గుర్తులు (చూ. దానియేలు 7), మకుటాలు అచ్చేదనమైన క్రీస్తు రాచరిక స్థలము మీదకి దాడి చేసే దుష్టుని ప్రదర్శిస్తున్నది.

"మహాఘటసర్పము" అనే పదము పా.ని. లోనికి తీసికొని వెళ్ళతున్నది

1. ఆదికాండము 3వ. అధ్యాయం లోని సర్పము
2. జలముల అలజడిలోని రెండు దుష్ట క్రూరమృగాలు
    a. రాహబు (చూ. కీర్త. 89:10; యెషయా 51:9-10)

b. మకరము (చూ. 74:13-14; 104:26; యోబు 3:8; 7:12; 41:1; యెషయా 27:1; ఆమోసు 9:3)

3. క్రొ.ని. లో దుష్టునికి అనేక పేర్లు ఇవ్వబడ్డాయి

a. "సాతాను," 32 సార్లు ఉపయోగింపబడింది

b. "దయ్యము," 32 సార్లు ఉపయోగింపబడింది

c. "శోధకుడు" (చూ. మత్తయి 4:3; 1 థెస్స. 3:5)

d. "దుష్టుడు," (చూ. మత్తయి 6:13; 13:19; 1 యోహాను 5:18)

e. "శత్రువు," (చూ. మత్తయి 13:39)

f. "దయ్యముల అధిపతి" (చూ. మత్తయి 9:34; 12:24)

g. "లోకాధికారి," (చూ. యోహాను 12:31; 14:30; 16:11)

h. "వాయుమండల అధిపతి," (చూ. ఎఫెసీ. 2:2)

i. "ఈ లోక దేవత," (చూ. 2 కొరింథీ. 4:4)

j. "బెలియాలు," (చూ. 2 కొరింథీ. 6:15)

k. "బెయల్జబూలు," (చూ. మార్కు 3:22; లూకా 11:15,18-19)

l. "మహాఘటసర్పము," (చూ. ప్రక. 12:3,4,7,9; 20:2)

m. "సర్పము," (చూ. ప్రక. 12:9,15; 20:2)

n. "అపవాది," (చూ. ప్రక. 12:10,15)

o. "విరోధి," (చూ. 1 పేతురు 5:8)

p. "గర్జించు సింహము," (చూ. 1 పేతురు 5:8)

**ప్రత్యేక అంశము: సాతాను (SPECIAL TOPIC: SATAN)**

**12:4 "దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమిమీద పడవేసెను"** "ఆకాశ నక్షత్రములు" అనే పదము తరచుగా పా.ని. ఉపయోగించుటచేత ఇది దేవుని పరిశుద్ధులను సూచిస్తున్నది (చూ. ఆ.కా. 15:5; యిర్మియా 33:22; దాని. 12:3), కొంతమంది ఇది పరిశుద్ధులను సూచిస్తున్నది అని అంటుండగా, సందర్భమును బట్టి ఇది దూతలను సూచిస్తున్నది (చూ. దాని. 8:10; 2 పేతురు 2:4; యూదా 1:6). అంత్యకాల సాహిత్యములో రాలుతున్న దూతలు (అది., రాలుతున్న నక్షత్రాలు) సహజ మూలాంశము (అది., I ఈనోకు).

యోబు 1-2 మరియు జకర్యా 3 లో సాతాను దేవుని యెదుట ఉన్న దేవదూతలతో ఉన్నట్లు వర్ణించబడింది. వాడు బహుశా ఒక "అభిషేకము నొందిన కెరూబు" కావచ్చు (చూ. యెహె. 28:12-18). ఏదేను తోట నుంచి ఉపయోగించిన ఈ వర్ణన తైరు రాజుకు సరిపోదు, అయితే గర్వము మరియు అహంకారము అనుకరణ సాతానుదే (ఈ సమీకరణ నాకు ఎక్కువుగా నచ్చింది ఎందుకంటే యెహెజ్కేలు 31 లో ఐగుప్తు రాజు మంచి చెడుల వృక్షమువలె వివరించబడ్డాడు. రాజులను గురించి చెప్పడానికి యెహెజ్కేలు ఎక్కువగా ఏదేను పదజాలాన్ని వాడాడు). పా.ని. లో సాతాను దేవుని విరోధి కాడు కానీ మానవునికి విరోధిగా ఉన్నాడు (చూ. 12:10). సాతాను చెడుగా సృష్టింపబడలేదు కానీ ప్రతి మంచికి మరియు పరిశుద్ధతకు ప్రధాన శత్రువుగా తయారయ్యాడు (చూ. ఎ. బి. డేవిడ్స్ సన్ యొక్క *యన్ ఓల్డ్ టెస్టమెంట్ థియాలజీ*, 300-306 పేజీలు). ఆయన పరలోకము నుండి వెళ్ళగొట్టబడ్డాడని అనేక సార్లు చెప్పబడింది (చూ. యెషయా 14:12; యెహె. 28:16; లూకా 10:18; యోహాను 12:31; మరియు ప్రక. 12:9,12). ఎప్పుడు అనేది ఇప్పుడున్న సమస్య. ఈ కింది వాటిలో ఎప్పుడు:

1. పా.ని. కాలమందు

a. మానవుని సృష్టించక మునుపే

b. యోబుకు తరువాత కొంతకాలమందు అయితే యెహెజ్కేలు 28 కి ముందే

c. ప్రవాస కాలము తరువాత కానీ జకర్యా తరువాత కాలములో

2. క్రొ.ని. కాలమందు

a. యేసు శోధింపబడిన తరువాత (చూ. మత్తయి 4)

b. సువార్త పని మీద డెబ్బదిమంది పంపిన కాలము నందు (చూ. లూకా 10:18)

c. తిరుగుబాటు ముగింపు సమయములో (చూ. ప్రక. 12:9).

ఒకవేళ మూడవ వంతు నక్షత్రాలు దేవుని మీద తిరుగుబాటు చేసి సాతానును అనుచరించాలని ఆశించిన దూతలు కావచ్చేనని కొందరు అనుకోవచ్చు. అదే అయితే, ఇది కేవలము పడిపోయిన దూతలకు క్రొ.ని. సంబంధించి దయ్యాలకొరకు ఉన్న లేకనాల ఆధారము (చూ. ప్రక. 12:9,12). మూడవ భాగము అనే ఈ సంఖ్య, బహుశా ఇది బూరల తీర్పులప్పుడు జరిగిన కొంత నాశనానికి సంబంధించి ఉండచ్చు (చూ. ప్రక. 8:7-12; 9:15,18) ఒక ప్రత్యేకమైన సంఖ్యను కాదు. లేక, బహుశా ఇది యుద్ధములో దూతల భాగములో సాతాను యొక్క ఓటమిని తెలయిజేయవచ్చు. ఇంకా ఇది నేరుగా బబులోనీయుల పురాతన ఇతిహాసాన్ని అయినా సూచించే అవకాశము కలదు. సందర్భానుచిత అంత్దృష్టి, బి చూడుము.

ఈ సందర్భములో ఈ అంశము ఆసక్తికరంగా ఉన్నా, బహుశా ఈ సందర్భములో వీటిని తర్కించుట గ్రంధకర్త యొక్క ఉద్దేశము కాకపోవచ్చు (1) దయ్యాల మూలస్థానము; (2) సాతాను పతనము; లేక (3) పరలోకములోని దూతగణాల తిరగుబాటు అని గుర్తించుకోవడము మనకు ఎంతో సహాయపడుతుంది. అంత్యకాల సాహిత్యాలలో దర్శనము యొక్క ప్రధాన సిద్ధాంతము కీలకము కానీ చెప్పబడిన అక్షరాక్షరార్థము మరియు ఊహాభావాల వివరాలు నాజకీయము, సాంకేతికము, ఘర్షణాయుతము. బైబిలు మీద మనకు ఉన్న ఆత్రుత మరియు గౌరవము మనలను వివరాత్మకంగా, ఆలోచనపరంగా, మతసిద్ధ సూత్రాలపరంగా ఉండడానికి ప్రోత్సహిస్తుంది. వివరాలను బలవంతముగా ఇందులోనికి నెట్టే విషయమై జాగ్రత్త పడండి; అంత్యకాల సాహిత్యము మామూలుగా ఊహాజనిత నిర్మాణములో ఉన్న వాస్తవ మతసిద్ధాంతముగా ఉంటుంది. ఇది నిజమే అయితే సాంకేతికంగా చెప్పబడుతుంది!

**ప్రత్యేక అంశము: పరలోక పోరాటము (SPECIAL TOPIC WAR IN HEAVEN)**

▣ **"ఆమె శిశువును మింగివేయవలెనని"** ఈ శిశువు వాగ్దన మెస్సయను సూచిస్తున్నది (చూ. ప్రక. 12:5). సాతాను ప్రతి స్థాయిలోను, విశ్వవ్యాప్త విమోచన ప్రణాళిక (షరతులు లేని నిబంధనలు) మరియు వ్యక్తిగత విమోచనే ప్రణాళిక (షరతులు ఉన్న నిబంధనలు, చూ. మత్తయి 13:19; 2 కొరింధీ. 4:4) రెంటిలోను అడ్డుపడాలని ఆశకలిగి ఉంది.

**12:5 "యొక మగశిశువును ఆమె కనగా"** ఇది బహుశా యెషయా 66:7-8 ని ఉదహరిస్తూ ఉండచ్చు. యోహాను ఎలా యేసు మానవజన్మ నుండి అంత్యకాల పరిపాలనకు కదిలిపోయాడో చూడండి. ఈ మధ్యలో జరిగినవన్ని యోహాను సువార్తలో ఉన్నాయి, ప్రకటన గ్రంధములో కాదు.

▣ **"సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న"** ఇది కీర్త. 2:9 లేక 110:5-6లకు ఉదహరిస్తుంది గనుక ఇది మెస్సయకు సంబంధించి ఉంది (అది., యెషయా 9:4 నోట్). ప్రక. 19:15 లో ఈ వచనము మెస్సయ కొరకు ఉపయోగించబడగా, ప్రక. 2:26-27 లో ఇది పరిశుద్ధుల కొరకు ఉపయోగింపబడింది. యెషయా లోని సేవక కీర్తనలలో ఉన్నట్లు (అది., జాతీయ ఇశ్రాయేలీయులు, చూ. యెషయా 42:1-

9, 19; 49:1-7; 50:4-11; 52:13-53:12) ఇక్కడ మెస్సయ (వ్యక్తి) మరియు విశ్వసించు సమాజానికి (సామూహిత) మధ్య అస్థిరస్థితి నెలకొని ఉంది. ఇప్పుడు దేశాలను దుష్టుడు పరిపాలిస్తున్నట్లు, ఒక కొత్త నాయకుడు వచ్చి, పూర్తి పరిపాలన చేయబోతాడు.

▣ **"ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను"** కొంతమంది దీనిని క్రీస్తు పరలోక ఆరోహణ వలె చూస్తున్నారు, అయితే దీనిని మనము బలంగా క్రీస్తు చారిత్రిక జీవితానికి ఉదాహరణగా చేసి నట్లైతే, చెప్ప ఉద్దేశించిన ఈ సాహిత్య భాగాన్ని మనము కోల్పోతాము. యోహాను, ప్రకటన గ్రంధములో యేసు యొక్క భూసంబంధిత జీవితము లేక మరణాన్ని గురించి వివరించలేదు. ఆయన మతసిద్ధాంతపరంగా మానవ రూపము నుండి ఉన్నత స్థితికి కదిలిపోయాడు. క్రీస్తును మహిపరడము, హెచ్చించడము మీదనే ప్రకటన గురి ఉంచింది (చూ. ప్రక. 1:4-20). ప్రకటనలో యోహాను సువార్త మారుమనస్సు మరియు దేవునికి మహిమ చెల్లించడము మీద ధ్యాస ఉంచింది. దీని అర్థము యేసు కీలక పాత్రను తక్కువచేయడము కాదు (చూ. ప్రక. 5:9,12; 7:14; 12:11), కానీ తండ్రి మరియు కుమారుల యొక్క ఇద్దరి రాజ్యమైన నిత్యరాజ్యాన్ని (చూ. 1 కొరింథీ. 15:25-28) తేవడములో ఆయన పాత్రపైన గురి ఉంచడమే!

**12:6 "ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను"** చాలా మంది దీనిని నిర్గమము మరియు అరణ్యసంచార కాలానికి ఉదాహరణగా చూస్తున్నారు, ఈ సందర్భమంతా ఇది కనిపిస్తుంది. అరణ్యసంచార కాలాన్ని రబ్బీలు యెహోవా మరియు ఇశ్రాయేలీయుల మధ్య జరిగిన ఒక వివాహ నిశ్చితార్థంగా చూశారు. ఈ కాలములో, దేవుడు వారి అవసరాలన్ని తీర్చి, వారితో చాలా సన్నిహితంగా ఉండినాడు.

▣ **"ఒక స్థలము సిద్ధపరచియుంచెను"** ఈ సహజ సందర్భము అరణ్యసంచార కాలాన్ని ప్రతిబింబిస్తున్నా, ఈ వచనము ఇతర చారిత్రాత్మక ఉదాహరణలను కూడా కలిగి ఉంది.

1. కెరీతు వాగు దగ్గర ఏలియా (చూ. 1 రాజులు 17:1-7)
2. ఏలియా పారిపోయిన సీనాయి ద్వీపకల్పము (చూ. 1 రాజులు 19:1-14)
3. డెబ్బదిమంది విశ్వాసులు (చూ. 1 రాజులు 19:18)
4. క్రీ. శ. 70 లో యెరూషలేము పడగొట్టినప్పుడు పారిపోయిన వారు (చూ. మత్తయి 24:15-20, మార్కు 13:12-18)

▣ **"వెయ్యిన్ని రెండువందల అరువది దినములు"** ఇది మరొక సారి ఇంకా నిర్ధారణకాకుండా అయితే కొంత ఉన్న శ్రమల కాలాన్ని సూచిస్తున్నట్లుంది. ఇదే కాలము మూడన్నర సంవత్సరాలకు సమానముగా కూడా వివిధ విధాలుగా ఉపయోగించబడింది.

1. "ఒక కాలము, కాలములు అర్థకాలము" (చూ. దాని. 7:25; 12:7; ప్రక. 12:14)
2. "2,300 సాయింతరాలు, ఉదయాలు" (చూ. దాని. 8:14)
3. "నలుబది రెండు మాసములు" (చూ. ప్రక. 11:2; 13:5); "1,260 దినములు" (చూ. ప్రక. 11:3; 12:6); "1,290 దినములు" (చూ. దాని. 12:11); మరియు 1,335 దినములు (చూ. దాని. 12:12).

హెబ్రీ సంఖ్యా శాస్త్రంలో ఏడు ఒక పరిపూర్ణ సంఖ్య (చూ. ఆ.కా. 1:1-2:3). ఏడు కంటె ఒకటి తక్కువ మానవ అసంపూర్ణత్వాన్ని మరియు 666 (చూ. ప్రక. 13:17-18) మానవ అంతిమ అసంపూర్ణత, క్రీస్తు విరోధి (చూ. 2 థెస్సలోనీకయులకు 2) గురించి మాట్లాతున్నాయి. ఇదే ధోరణిలో, మూప్పై ఒకటన్నర శ్రమల కాలము యొక్క కొంత అయినా ఇంకా నిర్ధారించని కాలానికి సాంకేతికంగా ఉంది.

**ప్రత్యేక అంశము: నలుబది రెండు నెలలు (SPECIAL TOPIC: FORTY-TWO MONTHS)**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 12:7-10ఎ**

[7]అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని
యుండగా [8]ఆ ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి గాని గెలువ లేకపోయిరి గనుక పరలోకమందు వారికిక స్థలము
లేకపోయెను. [9]కాగా సర్వలోకమును మోస పుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా
ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడ ద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. [10]మరియు ఒక
గొప్ప స్వరము పరలోక మందు ఈలాగు చెప్పుట వింటిని.

**12:7 "పరలోకమందు యుద్ధము జరిగెను"**

[ప్రత్యేక అంశము: పరలోకములోని యుద్ధము (SPECIAL TOPIC: WAR IN HEAVEN)]

▣ **"మిఖాయేలు"** బైబిలులో ఇద్దరు దూతలకు మాత్రమే పేరు ఉన్నది (అది., మిఖాయేలు, గాబ్రియేలు). ఈ దూత దాని. 10:13,21 మరియు 12:1 లో జాతీయ ఇశ్రాయేలీయుల యొక్క దూత వలె పేరెన్నిక కలిగింది. యూదా 1:9తో ఆయన ప్రధాన దూత అని పిలువబడ్డాడు. తన పేరుకు "దేవునిలాంటి వాడు" అని అర్థం. కొంతమంది ఇది క్రీస్తుకు మరొక పేరు అని చూశారు, కానీ ఇది మరీ విపరీతంగా ఉంది. దేవుడు దుష్టుని తిరుగుబాటుకు భయపడడు. బైబిలు పర్షియా జోరో ఆస్ట్రియనిజం లాగా ద్వంద్వ వాదము కాదు. దేవుడు దుష్టుని ఒక దూతను ఉపయోగించి ఓడిస్తాడు (నిజానికి ఇది క్రీస్తు యొక్క విమోచన కార్యము అయినప్పటికిని).

చట్టపరమైన సాదృశ్యములో, మిఖాయేలు సంరక్షిత న్యాయవాది కాగా సాతాను నిందారోప న్యాయవాది, యెహోవా న్యాయాధికారిగా ఉన్నారు! మిఖాయేలు ఈ కింది వాటి ద్వారా తన కేసును గెలుస్తాడు

1. క్రీస్తు యొక్క త్యాగపూరిత మరణము, పునరుత్థానము, పరలోక ఆరోహణము (చూ. ప్రక. 12:16)
2. సంఘము యొక్క విశ్వాస ప్రమాణము (ప్రక. 12:11బి)
3. సంఘము యొక్క ఓర్పుతో కూడిన నిలకడ (చూ. 12:11సి)

▣ **"ఆ ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి"** బైబిలు పరంగా ఎవరు సాతాను యొక్క దూతలో వివరించడము కష్టము. చాలా మంది వారిని దయ్యాలుగా చూస్తున్నారు (చూ. మత్తయి 25:41; ఎఫెసీ 6:10 సగం). అయితే టర్టారస్ నందు ఎప్పుడూ దూతలను గురించిన సాధింపు ప్రశ్న ఉంది (చూ. 2 పేతురు 2:4), మరియు ప్రక. 9:14 లో దూతలు చెప్పబడ్డాయి, వారు దుష్ట దూతలు అయినప్పటికి దేవుని చేత నడిపించబడుతాయి. దూతగణాలకు సంబంధించిన చాలా విషయాలు వివరింపబడలేదు (చూ. దానియేలు 10).

పా.ని. లోని పడిపోయిన దూతలు మరియు క్రొ.ని. లోని దయ్యాలకు మధ్యనున్న సంబంధానికి సంబంధించి ఇప్పటికి తర్కణ జరుగుతున్నది. బైబిలు ఈ విషయంలో మౌనం వహించింది. నిబంధనల మధ్యకాలములో వ్రాయబడిన అంత్యకాల సాహిత్యాలు (ప్రత్యేకించి I ఈనోకు) ఆ.కా. 6:1-4 నందలి సగం-దూత, సగం-మానవుని యొక్క సంతానమే క్రొ.ని.లోని దయ్యాలు, ఇవి తిరిగి నివసించడానికి మానవ శరీరాల కొరకు చూస్తున్నాయి అని నొక్కి చెప్పుతున్నాయి. ఇది కేవలము ఊహాగానమే, అయితే ఇది ఈ విషయమై కొంతమంది మొదటి శతాబ్ద యూదుల ఆలోచనను ఇది తెలియజేసింది.

ఆరిస్ట్ ఇన్ఫినేటివ్ ఈ సందర్భానికి సరిగా సరిపోయినట్లు లేదు. ఇది బహుశా సిమిటజిముగా ఉండి, "యుద్ధము చేయవలసింది" అని తర్జుమా చేయబడవలసింది (చూ. *ది ఎక్స్పోజిటార్స్ బైబిల్ కామెంటరీ*, వా. 12, అలాన్ జాన్సన్ యొక్క "రెవెలేషన్", పే. 519, #7 ఫుట్ నోట్. ఆయన ప్రకటన గ్రంథము యొక్క వ్యాఖ్యాతలలో నాకు ఇష్టమైన వారిలో ఒకరు).

**12:8** హింసింపబడుతున్న సంఘాలకు ఇవ్వబడిన ప్రోత్సాహక మాటల వరుసలో ఇది మొదటిది. ప్రక. 12:8,11,14 వచనాలు మొదటి శతాబ్దము మరియు ప్రతి శతాబ్దములో హింసలకు గురి అవుతున్న దేవుని ప్రజలకు మంచి ఆధరణను ఇస్తున్నాయి. సాతాను ఇప్పటికే రెండు సార్లు ఓడింపబడింది: ఒకసారి వాడు శిశువును చంప ప్రయత్నించినప్పుడు (చూ. ప్రక. 12:4) మరియు వారు దేవుని సింహాసనమును ముట్టడించుటకు ప్రయత్నించినప్పుడు (చూ. ప్రక. 12:7-9); అలాగే వారు భూమిమీద దేవుని ప్రజలను తుడిచిపెట్టాలని ప్రయత్నించునప్పుడు కూడా ఓడింపబడుతాడు.

▣ **"పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను"** సాతాను కొంతకాలము పరలోకములో ఉండినది అని ఇది తెలియజేస్తున్నది (చూ. యోబు 1-2; జకర్యా 3; మరియు 1 రాజులు 22:21). బహువచన సర్వనామమును గమనించండి, ఇది సాతానుతో చేరిన ఇతర దూతలను తెలియజేస్తున్నది.

**12:9 "అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను"** ఇక్కడ మరియు ప్రక. 20:2 లలో మాత్రమే (చూ. సొలొమోను యొక్క జ్ఞానము 2:24) సాతాను స్పష్టముగా ఆదికాండము 3 నందు ఉన్న సర్పముగా గుర్తింపబడింది మరియు గర్భితంగా 2 కొరింథీ. 11:3లో గుర్తింపబడింది. గ్రీకు పదము "దెయ్యము" నిందకునికి ఉపయోగింపబడగ, హెబ్రీ పదము "సాతాను" ప్రతివాది"కి ఉపయోగింపబడింది (చూ. 2 సామూ. 19:22; 1 రాజులు 11:14). ఈ రెండు కూడా దుష్టుడు సహోదరుల యొక్క నిందకుడు అని నొక్కిచెప్పుతున్నాయి (చూ. ప్రక. 12:10). పా.ని. లోని "సాతాను" అనే పదము సహజముగా ఉపయోగించే సంజ్ఞానామము కాదు కానీ ఇది మూడు ప్రత్యేక సంఘటాలలో ఉంది: (1) యోబు 1-2; (2) జకర్యా 3:1-3; మరియు (3) 1 దిన. 21:1. "పడద్రోయబడెను" యొక్క పూర్తి నోట్స్ కొరకు ప్రక. 12:4 మరియు 7 చూడుము.

[ప్రత్యేక అంశము: దుష్టుని స్వకీయము (SPECIAL TOPIC: PERSONAL EVIL)]

▣ **"సర్వలోకమును మోస పుచ్చుచు"** ఇది దుష్టుని యొక్క కార్యాన్ని వివరిస్తున్నది. సువార్త విశ్వజనీనము అయినట్లే (చూ. మత్తయి 28:18-20; లూకా 24:47; అ.కా. 1:8) సువార్తకు విరోధమైనది కూడా విశ్వవ్యాప్తమే! బైబిలులో సాతాను పరిచారకుడు నుండి శత్రువుగా ఎదిగిన దానిమీద నేను చదివిన మంచి పుస్తకము ఎ. బి డేవిడ్ సన్ యొక్క *ఎ థియెరీ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్*, 300-306. సాతాను యొక్క లక్ష్యము 2 కొరింథీ. 4:4; 1 పేతురు 5:8; ప్రక. 13:14; 19:20; 20:3,8,10; 2 యోహాను 7 లలో వివరించబడింది. సాతానును దేవుని సేవకుని వలె భావించడము కష్టము కానీ 2 సమూ 24:1 ని 1 దిన. 21:1తో పోల్చిచూడండి.

▣ **"అది భూమిమీద పడ ద్రోయబడెను"** ఈ సందర్భములో "పడద్రోయబడెను" అనే పదము అనేక సార్లు ఉపయోగింపబడింది: ప్రక. 12:9 లో రెండు సార్లు; ప్రక. 12:10లో; రెండు సార్లు ప్రక. 12:10 లో; రెండు సార్లు 12:13 లో ఉపయోగింపబడింది. ప్రక. 19:20; 20:3,10,14,15 లో కూడా ఉపయోగించబడింది. బహుశా ఇది యెషయా 14:12 లేక లూకా 10:18కి సూచకము కావచ్చు, యోహానుకు 12:31 కూడా.

సాతాను కార్యాలకు భూమి ఒక స్థావరంగా మారింది. ప్రక. 12:4 మరియు 7 లోని సాతాను పతనము మీద ఉన్న పూర్తి నోట్స్ చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 12:10బి-12**

**రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను. 11వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్య మునుబట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను**

**ప్రేమించిన వారు కారు. [12]అందుచేత పరలోకమా, పరలోకనివాసులారా, ఉత్సహించుడి; భూమీ, సముద్రమా, మీకు శ్రమ; అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహు క్రోధము గలవాడై మీయొద్దకు దిగివచ్చి ఉన్నాడని చెప్పెను.**

**12:10బి-12** ఇది పరలోకము నుండి గొప్ప స్వరముతో వచ్చిన సందేశము.

**12:10 "ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను"** ఇది ప్రక. 11:15-18 లోని సాహిత్యానికి సమానమై ఉంది. అంతము ఇప్పటికే వచ్చి ఉన్నది, దేవుడు విజయశీలుడై ఉన్నాడు! ఇది అతిధారుణంగా, చివరికి మరణాన్ని అనుభవిస్తున్న విశ్వాసుల సమూహాలను ఇది ఎంతో సహాయదాయకము.

▣ **"మన సహోదరులమీద నేరము మోపువాడైన"** ఇది ప్రక. 12:10 లోని స్వరము దూతది కాదని తెలియజేస్తున్నది అయితే ఇది ప్రక. 6:9-11 యొక్క విశ్వాసులది, బహుశా హతసాక్షులది కావచ్చు.

హెబ్రీ పదము సాతానుకు అర్ధము "అపవాది." యోబు 1:9-11 మరియు జకర్యా 3:1 లలో సాతానును ఈ పాత్రలలో చూడచ్చు.

**ప్రత్యేక అంశము: సాతాను (SPECIAL TOPIC: SATAN)**

▣ **"రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన"** సాతాను పరలోకము నుండి పడద్రోయబడినప్పటికి, వాడు ఇంకా దేవుని యెదుట విశ్వాసులను నిందిస్తున్నాడు. ఇది సాహిత్య ప్రక్రియ యొక్క అస్థిరస్థితి. వాడి బలము విరిగిపోయింది, అయినా వాడు చురుకుగా పనిచేస్తున్నాడు (ఏదిఏమైనా, దేవుని ద్వారా పరిమితి చేయబడి ఉన్నాడు, చూ. యోబు 1-2).

**12:11 "వారు గొఱ్ఱపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్య మునుబట్టియు వానిని జయించియున్నారు"** దేవుని యొక్క మెస్సయ ప్రత్యామ్నయ బలియాగము ద్వారా ఇప్పటికే విజయము గెలవబడి ఉంది (చూ. ప్రక. 1:5; 7:14; 1 పేతురు 1:18-19; 1 యోహాను 1:7). ఈ బలియాగము ఈ రెంటిని కలిగి ఉంది

1. క్రీస్తు యొక్క బలియాగ మరణము ద్వారా దేవుని కృప (చూ. మార్కు 10:45; 2 కొరింథీ. 5:21)
2. విశ్వాసుల యొక్క విశ్వాస స్పందన అవసరమై ఉంది (చూ. ప్రక. 6:9; మార్కు 1:15; యోహాను 1:12; 3:16; అ.కా. 3:16,19; 20:21) మరియు వారు ఆ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడము (అది., జీవనశైలి మరియు మాటచేత)

ఈ వచనము ఎక్కువగా ప్రక. 14:12లాగా ఉంది. ప్రక. 12:11 మరియు 17కు పోలికలు ఉన్నాయి. ప్రకటన 11 రక్షణను వివరిస్తున్నట్లుండగా, ప్రక. 12:17 క్రైస్తవ పరిపక్వత మరియు నిలకడను వివరిస్తున్నట్లుంది. క్రీస్తు విజయము కల్వరిలో వచ్చింది, యుగాంతములో కాదు, గమనించండి.

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"మరణము వరకు కూడా తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు"** |
| **ఎస్ కె జె వి** | **"మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"మరణమును ఎదుర్కొనవలసి వచ్చినా వారు ప్రాణాలను కాపాడుకొన లేదు"** |
| **టి ఇ వి** | **"వారి ప్రాణాలను సహితము సమర్పించి, మరణించడానికి సంసిద్ధులైనారు"** |
| **ఎస్ జె బి** | **"మరణాన్ని ఎదుర్కొనవలసి వచ్చినా వారి ప్రాణాలను వారు అంటిపెట్టుకొన లేదు"** |

మొదటి శతాబ్ధ విశ్వాసులు మరియు వారి కుటుంబాలు ఘోరమైన మారణాలను ఎదుర్కొనవలసి వచ్చింది (ప్రతి యుగములోని ఎదుర్కొంటున్నట్లు). వారు దేవుని చేత ముద్రింపబడి, కాపాడబడ్డారు, అయితే ఇంకా కూడా వారు అవిశ్వాసుల ద్వారా వచ్చే శ్రమలకు

పాత్రులవుతున్నారు. మరణ భయము కన్నా వారికి క్రీస్తు మీద ఉన్న విశ్వాసము బలంగా ఉంది (చూ. ప్రక. 2:10; మార్కు 8:35; 13:13; లూకా 14:26; యోహాను 12:25).

**12:12 "పరలోకమా, పరలోకనివాసులారా, ఉత్సహించుడి"** ఇది ఒక వర్తమాన మధ్య ఆజ్ఞార్థకము (చూ. ప్రక. 18:20). ఇది బహుశా కీర్త. 96:11 లేక యెషయా 49:13లకు సూచకము కావచ్చు. పరలోకము ఉత్సహించాలి ఎందుకంటే సాతాను త్రోసివేయబడింది కానీ భూమి మీదకు దుఃఖము వచ్చింది!

పా.ని. లో "పరలోకములు" అనే ఉపయోగింపబడిన బహువచనము (1) భూమి మీద ఉన్న వాతావరణము (చూ. ఆ.కా. 1) మరియు (2) దేవుడు నివసించే స్థలములను తెలియజేస్తున్నది. ఈ సందర్భానికి #2 సరిపోతుంది.

"నివాసము" (ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి, ఎన్ ఆర్ ఎస్ వి) లేక "అక్కడ నివసించుట" (టి ఇ వి, ఎన్ జె బి) అనే పదాలు "గుడారము" అనే నామవాచకము నుండి వచ్చినవి. ఇది దేవునితో శాశ్వత నివాసాన్ని తెలియజేస్తున్నది (చూ. ప్రక. 7:15; 12:12; 13:6; 21:3 మరియు క్రీస్తు మనతోకూడా ఉన్నాడు అని ఉన్న యోహాను 1:14).

▣ **"క్రోధము"** ప్రక. 7:14లోని పూర్తి నోట్స్ చూడుము.

**[ప్రత్యేక అంశము: శ్రమలు (SPEAL TOPIC: TRIBULATION)]**

▣ **"తనకు సమయము కొంచెమే అని తెలిసికొని"** బహుశా ఇది క్రీస్తు పరలోక ఆరోహణ (చూ. అ.కా. 1:9-11) మరియు యోహాను మరియు మొదటి శతాబ్ద క్రైస్తవులు త్వరగా వస్తుందని తలస్తున్న కాలానికి మధ్య ఉన్న సమయాన్ని సూచిస్తున్నట్లుంది. ఇప్పటికి దాదాపు 2,000 సంత్సరాలు అయింది; ప్రతి తరము ఏ క్షణములోనైనా ప్రభువు తిరిగి వస్తాడనే ఆశ కలిగి ఉంది. 2 థెస్సలొనీయులలో మరియు మత్తయి 24:45-51 లలో ఈ ఆలస్యాన్ని గురించిన హెచ్చరిక ఇవ్వబడింది. ఆలస్యము విశ్వాసాన్ని బలహీనపరచకుండున్నట్లు జాగ్రత్త పడింది (చూ. 2 పేతురు 3:3-4).

**[ప్రత్యేక అంశము: ఏ క్షణములోనైనా యేసు తిరిగి వస్తాడు వర్సెస్ అప్పుడే కాదు (క్రొ.ని. వైరుధ్యం) (SPECIAL TOPIC: THE ANY-MOVENT RETURN OF JESUS VERSUS THE NOT YET (NT PARADOX)]**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 12:13-17**

**13ఆ ఘటసర్పము తాను భూమిమీద పడద్రోయబడి యుండుట చూచి, ఆ మగశిశువును కనిన స్త్రీని హింసిం చెను; 14అందువలన ఆమె అరణ్యములో ఉన్న తన చోటికి ఎగురునట్లు గొప్ప పక్షిరాజు రెక్కలు రెండు ఆమెకు ఇయ్యబడెను. అచ్చట ఆ సర్పముఖమును చూడ కుండ ఆమె ఒకకాలము కాలములు అర్ధకాలము పోషింపబడును. 15కావున ఆ స్త్రీ, ప్రవాహమునకు కొట్టుకొని పోవలెనని ఆ సర్పము తన నోటినుండి నీళ్లు నదీప్రవాహముగా ఆమె వెనుక వెళ్లగ్రక్కెనుగాని 16భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి ఆ ఘటసర్పము, తన నోటనుండి గ్రక్కిన ప్రవాహమును మింగివేసెను. 17అందుచేత ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్న వారైన ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై బయలువెడలి సముద్రతీరమున నిలచెను.**

**12:13 "స్త్రీ"** మొదట "స్త్రీ" అనే పదము పా.ని. విశ్వాస సమాజాన్ని సూచించేది; ఇప్పుడు ఇది దేవుని క్రొ.ని. ప్రజలను సూచిస్తున్నది (చూ. ప్రక. 12:17; 13:7). *వోర్డ్ పిక్చర్స్ ఇన్ ది న్యూ టెస్టమెంట్*, వా. 6 లో ఎ. టి. రాబర్ట్ సన్ స్త్రీని "భూమి మీదున్న నిజమైన ఇశ్రాయేలు" అని పిలిచాడు (పే. 395).

**12:14 "గొప్ప పక్షిరాజు రెక్కలు రెండు ఆమెకు ఇయ్యబడెను"** ఈ పక్షిరాజు రెక్కలు దేవుని కాపుదలకు మరియు అనుగ్రహానికి చిహ్నాలు (చూ. నిర్గ. 19:4; ద్వితీ. 32:11; కీర్త. 36:7; 57:1; 63:7; 90:1,4; మరియు యెషయా 40:31). క్రొత్త నిర్గమానికి బహుశా ఇది మరొక ఉదాహరణ కావచ్చు.

▣ **"అందువలన ఆమె అరణ్యములో ఉన్న తన చోటికి ఎగురునట్లు"** అరణ్యము ఇశ్రాయేలీయుల చరిత్రలో అరణ్యసంచార కాలము నందు దేవుని కాపుదల స్థలముగా చూడవచ్చు (చూ. ప్రక. 12:6). బాధింపబడుతున్న సంఘానికి ఇది ఒక గొప్ప ప్రోత్సాహకరము.

▣ **"ఒకకాలము కాలములు అర్ధకాలము"** ఇది దాని. 7:25; 12:7కు ఒక సూచకమై ఉంది. ఈ వాక్యము మీద పూర్తి నోట్స్ కొరకు ప్రక. 11:2 మరియు 12:6 చూడుము.

**ప్రత్యేక అంశము: నలుబది రెండు నెలలు (SPECIAL TOPIC: FORTY TWO MONTHS)**

**12:15 "ఆ సర్పము తన నోటినుండి నీళ్లు"** దీనికి సరైన పా.ని. సమాన వాక్యము లేదు. ఇది బహుశా హోషేయా 5:10 లోని దేవుని ఉగ్రతకు సంబంధించిన సాదృశ్యము లేక కీర్త. 18:4; 124:4-5 లాంటి ఒత్తిడి మరియు విచార కాలముల యొక్క సాదృశ్యము కావచ్చు. అయితే 12వ. అధ్యాయం తన ఊహాభావాన్ని ఎక్కువగా పురాతన తూర్పు ప్రాంత సృష్టి ఇతిహాసాల నుండి తీసికొన్నది గనుక, ఇది బహుశా మంచికి మరియు చెడుకు, మరియు క్రమానికి మరియు చెల్లాచెదరుకి జరిగిన ఆదిమ పోరాటాన్ని సూచించవచ్చు.

ప్రకృతి కనానీయుల పట్టణమైన హజారు మరియు దాని సైన్యాధిపతి, సీసెరాకు విరోధంగా బారాకు మరియు దెబోరా కొరకు పోరాటములో: (1) వారి యుద్ధరథాలను వర్షము ఆపేసింది (చూ. న్యాయా. 5:4) మరియు (2) చివరికి నక్షత్రాలు (దూతగణాల శక్తుల వలె అలోచన) సయితము సీసెరాకు విరోధంగా యుద్ధము చేశాయి (చూ. న్యాయా. 5:20).

**12:17 ". . . ఉన్న వారైన ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై బయలువెడలి"** దుష్టుడు మెస్సయ సమాజాన్ని ఈ కింది వాటి ద్వారా నాశనము చేయాలని ప్రయత్నించాడు

1. మెస్సయను నాశము చేయుట చేత
2. తల్లి సంఘాన్ని నాశనము చేయుట చేత
3. మెస్సయ అనుచరులందరిని నాశనము చేయుట చేత

"యుద్ధము చేయుటకు" అనే పదము ఆత్మ, రాజకీయ, వాణిజ్య పరమైన శత్రువులకు సాదృశ్యాలు. ఇది దాని. 7:21 ని సూచిస్తున్నది (చూ. ప్రక. 11:7; 13:7). ఈ హింస క్రీస్తు ద్వారా సంఘాల విజయానికి సరైన ఋజువుగా ఉంది (చూ. ఫిలిప్పీ. 1:28).

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఏడవ బూర యొక్క అంశాన్ని వివరించండి.
2. ఈ మొదటి శతాబ్ధ క్రైస్తవులకు నిబంధన మందసము యొక్క దర్శనము ఎందుకు ప్రోత్సాహకరంగా ఉంది?
3. ప్రకటన 12 లోని స్త్రీ ఎవరు?
4. ఈ పరలోక యుద్ధము ఎప్పుడు జరుగుతుంది?
5. దయ్యాల దూతలు ఎలా దయ్యాల గుంపుకు సంబంధించి ఉన్నారు?
6. దానియేలు మరియు ప్రకటన గ్రంధాలలోని "ఒకకాలము కాలములు అర్ధకాలము" అనే వచనానికి అర్ధము ఏమిటి?
7. ఈ వాక్యభాగము మొదటి శతాబ్ధ, హింసింపబడుతున్న క్రైస్తవుకు ఎలా ప్రోత్సాహకరంగా ఉంది?

## ప్రకటన 13:1-18 వచనాలకు సందర్భానుచిత అంత్దృష్టి

A. ప్రక. 12:13-17 వచనాలకు మరికొంత ఉన్నతే 13వ. అధ్యాయం.

B. ఈ అధ్యాయానకి పా.ని. నేపధ్యము దానియేలు 7. దానియేలు యొక్క నాలుగు ప్రవచనాలైన తూర్పు ప్రాంత సాంమ్రాజ్యాలు అన్ని కలిసి ఈ అంతిమ, అంతర్జాతీయ, దేవుని విరోధ, అంత్యకాల రాజ్యము.

C. మొదటి శతాబ్ధములోని సార్వభౌమారాధన (ప్రత్యే. చిన్న ఆసియాలో) యొక్క చారిత్రాత్మక నెరవేర్పులో ఒకటైన కౄరమృగారాధన, అంత్యకాల పాపియైన మానవుడు (చూ. 2 థెస్సలోనీకయులకు 2) మరియు దానియేలు 7 లోని చిన్న కొమ్ము వలె ఉండబోతుంది (చూ. ప్రక. 13:8,11,20,25), ఇది నాల్గవ రాజ్యము నుండి రాబోతున్న రోమారాజ్యము.

D. కౄరమృగము రెండు విధాలుగా చెప్పబడుతున్నది
   1. ఇప్పుడు కొనసాగుతున్న అబద్ధ బోధలు/బోధకుడు(లు) (చూ. 1 యోహాను 2:18,22; 4:3; 2 యోహాను 7). ఇది బహువచనము మరియు ఏకవచనము గాను, వర్తమానము మరియు భౌష్యత్తుగాను ఉంది.
   2. ఒక యాదార్ధ వ్యక్తివలె, బహుశా చరిత్రంతటిలోని దుష్ట వ్యక్తులకు సూచనగా కాబోలు (అంతియోప, రోమా చక్రవర్తులు, హిట్లర్ మొ. అయితే ఒక అంత్యకాల ఆకృతిలో అంతిమ మానవీకరణ, చూ. 2 థెస్స. 2:1-10).

E. **ప్రత్యేక అంశము: మానవ ప్రభుత్వము (SPEICAL TOPIC: HUMAN GOVERNMENT)** చూడుము.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 12:17బి-13:6**

**[12:17బి]దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్న వారైన ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై బయలు వెడలి సముద్ర తీరమున నిలిచెను[13:1]మరియు పది కొమ్ములును ఏడు తలలును గల యొక క్రూరమృగము సముద్రములోనుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ములమీద పది కిరీటములును దాని తలలమీద దేవదూషణకరమైన పేళ్లును ఉండెను. [2]నేను చూచిన ఆ మృగము చిరుతపులిని పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదములవంటివి, దాని నోరు సింహపునోరువంటిది, దానికి ఆ ఘటసర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. [3]దాని తలలలో ఒకదానికి చావుదెబ్బ తగిలినట్టుండెను; అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు మృగము వెంట వెళ్ళుచు ఆశ్చర్యపడుచుండిరి. [4]ఆ మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘటసర్ప మునకు నమస్కారముచేసిరి. మరియు వారు ఈ మృగ ముతో సాటి యెవడు? దానితో యుద్ధము చేయగల వాడెవడు? అని చెప్పుకొనుచు ఆ మృగమునకు నమస్కా రముచేసిరి. [5]డంబపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్య బడెను. మరియు నలువదిరెండు నెలలు తన కార్యము జరుప నధికారము దానికి ఏర్పా టాయెను [6]గనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోకనివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను.**

**13:1 "బయలు వెడలి సముద్ర తీరమున నిలిచెను"** ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి మరియు ఎన్ జె బి ప్రక. 13 ను ఈ వచనముతో ప్రారంభించాయి (అది., ప్రక. 12:17బి), అయితే టి ఇ వి ప్రకటన 12 ను ఈ వచనంతో ముగించింది.

ప్రక. 12:18 మరియు 13:1 లలో "వచ్చుట" అనే క్రియాపదానికి సంబంధించి చేతివ్రాత తేడాలు ఉన్నాయి

1. "ఆయన లేచెను" ప్రకటన 12 – ఎమ్ ఎస్ ఎస్ పి[47], ℵ, ఎ, సి (ఎన్ ఎ ఎస్ బి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి, ఆర్ ఇ బి, ఎన్ ఇ టి, ఎన్ ఐ వి) కు సంబంధించిన క్యూరమృగము / మహాఘటసర్పమును సూచిస్తున్నది.
2. "నేను నిలబడి" యోహానును సూచిస్తున్నది, ఇది రాబోవు ప్రక. 13కు సంబంధించి ఉంది – ఎమ్ ఎస్ ఎస్ పి, 046, 051 (ఎన్ కె జె వి, ఎన్ జె బి)

యు బి ఎస్[4] #1 ఎన్నికకు "బి" రేటింగ్ (దాదాపు సరైనదే) ఇచ్చింది.

"సముద్రము" బహుశా దాని. 7:2-3ను సూచిస్తుండవచ్చు. ఇది కిందివాటికి గుర్తు

1. మానవులందరికి (చూ. యెషయా 17:12-13; 57:20; ప్రక. 17:15)
2. జలముల అస్తవ్యస్తత (చూ. ఆ.కా. 1; యెషయా 51:9-10)

▣ **"యొక క్రూరమృగము సముద్రములోనుండి పైకి వచ్చుట చూచితిని"** క్యూరమృగము (చూ. ప్రక. 13:14,15; 15:2; 16:13; 15:8) ప్రక. 11:7 అగాధమునుండి ఎలాంటి ఆర్భాటము లేకుండా పైకి వస్తున్నట్లు మొదట ప్రస్తావించబడింది (చూ. ప్రక. 17:8). చూడడానికి ఇది 1 యోహాను 2:18ఎ,22; 4:3; 2 యోహాను 1:7 యొక్క "క్రీస్తు విరోధి" ని సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది, అలాగే 2 థెస్స. 2:3 లోని "పాప పురుషుడు" గా కూడా తెలయజబడింది. ఈ క్యూరమృగము యొక్క ఇదే వివరణ ప్రక. 12:3 మరియు 17:3,8 లలో కూడా చెప్పబడింది.

"సముద్రములో నుండి పైకి వచ్చుట" అనే వచనము అనేక విధాలుగా వ్యాఖ్యానించబడింది.

1. ఉన్నది ఉన్నట్ల తీసికొంటే, ప్రక. 12:11 లోని మనుబోతు వలె మరియు నిబంధనల మధ్యకాల యూదా అంత్యకాల సాహిత్యాలోని మకరము కావచ్చు.
2. దానియేలు 7 నకు సూచకము, ఇక్కడ ప్రక. 13:3 లో వలె క్యూరమృగము సముద్రములో నుండి పైకి వచ్చింది మరియు ప్రక.

13:17లో భూమి నుండి పైకి వచ్చినట్లుంది, ఇది దానియేలు 7 నకు పర్యాయము, అయితే యోహాను చివరి కౄరమృగాలను రెండు అంత్యకాల దుష్ట రూపాలుగా వేరుచేసి చెప్పాడు: సముద్ర మృగము, ప్రక. 13:1 మరియు నేల మృగము, ప్రక. 13:11

3. మానవ పతనానికి ఒక చిహ్నము (చూ. ప్రత్యేకించి ప్రక. 17:15; ఇంకా దాని. 7:2-3; యెషయా 17:12-13; 57:20)

13వ. అధ్యాయము యొక్క రెండు కౄరమృగాలు సముద్రము నుండి మరియు భూమి నుండి పైకి వస్తున్నాయి అని చెప్పడానికి కారణము

1. ఎందుకంటే ఈ అధ్యాయము దానియేలు 7వ. అధ్యాయానికి చాలా దగ్గరగా ఉంది
2. ఎందుకంటే అవి రెండు ఒక్కటిగా భూమంతటిని ప్రదర్శిస్తున్నాయి
3. ఇంకా ఇది ఈ రెండు కౄరమృగాలతో కలిపి సాతాను త్రియేకత్వానికి వెక్కిరింతను కలుగుచేస్తున్నది.

**ప్రత్యేక అంశము: క్రీస్తు విరోధి (SPECIAL TOPIC: ANTICHRIST)**

▣ **"పది కొమ్ములును ఏడు తలలును. . . పది కిరీటములు"** ఇది సరిగ్గా మహాఘట సర్పము వలె లేదు (చూ. ప్రక. 12:3) కానీ చాలా వరకు అలాగే కనిపిస్తున్నది (చూ. ప్రక. 17:3,7-12). పది కొమ్ములు సంపూర్ణ బాలాన్ని, ఏడు తలలు సరిగ్గా దుష్టుని ప్రదర్శనను, పది కిరీటాలు రాచరికాన్ని అరోపిస్తున్నది. తరచూ దుష్టుడు మంచికి చట్టవిరోధి. అనేక క్రీస్తు వ్యంగ్యానుకరణలో ఇది మొదటిది.

▣ **"దేవదూషణకరమైన పేళ్లును"** గ్రీకు చేతివ్రాతల చుట్టలు బహువచనము (ఎమ్ ఎస్ ఎ) "పేర్లు" (ఎన్ ఆర్ ఎస్ వి, ఎన్ జె బి) మరియు ఏకవచన (ఎమ్ ఎస్ ఎస్ పి[47], א, సి, పి) "పేరు" (ఎన్ కె జె వి, టి ఇ వి) సమానముగా విభజించింది. యు బి ఎస్[4] ఏది అసలుదో నిర్ణయించలేదు. ఏది సత్యమైనా ఇది దాని. 7:8,11,20,25 లేక 11:36 ఒక సూచితమని తెలిసిందే. ఈ దేవదూషణ పేరులు (1) దైవత్వ ఆరోపణ లేక (2) దుష్టుని పేరులు (చూ. ప్రక. 17:3) సంబంధింపబడ్డాయి.

**13:2 "నేను చూచిన ఆ మృగము చిరుతపులి. . . ఎలుగుబంటి. . . సింహము పోలియుండెను"** అనేక మృగాల మిశ్రమము దాని. 7:4,5,6 కు మరొక సూచితము, అక్కడ అది ఒక వరుస రాజులను సూచించింది కానీ ఇక్కడ ప్రతీకవాదం లోకంలోని దేవుని విరోధులందరి విధానాలన్నీ ఒక నాయకునిలో మానవీకరించబడినట్లు మార్చబడింది (చూ. దాని. 7:24).

▣ **"ఆ ఘటసర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను"** ఇది సాతాను-ప్రేరిత శక్తిని గురించి మాట్లాడుతున్న 2 థెస్స. 2:9 కి సమానముగా ఉంది. ఘటసర్పము సాతాను కాదు, అయితే మహాశక్తి ఇవ్వబడిన మానవ ప్రదర్శన లేక వాని మానవావతారము (చూ. ప్రక. 13:4,12). ఇది క్రీస్తు యొక్క మరొక వ్యంగ్యానుకరణ (చూ. ప్రక. 5:6)

**13:3 "దాని తలలలో ఒకదానికి చావుదెబ్బ తగిలినట్టుండెను"** ఇది ఒక పరోక్షభూతకాల సకర్మక అసమాపక క్రియ. ఇది వాక్యప్రక్రియానుసారంగా ప్రక. 5:6లోని గొఱ్ఱెపిల్లకు సమాంతరముగా ఉంది. ఇది యేసు యొక్క మరణపునరుత్థానాల మరొక వ్యంగ్యానుకరణ.

▣ **"అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను"** సాతానుకు ఈ వ్యక్తికి తిరిగి లేపగల సామర్ధ్యముందా, లేక ఇది ఒక కుయుక్తా, మోసమా, వెక్కిరించడమా (చూ. ప్రక. 13:15)? సాతాను క్రీస్తును తిరిగి లేపడములో దేవుని బలాన్ని వ్యంగ్యానుకరణ చేస్తున్నది.

ఇది బహుశా "నీరో రెడివివస్" ఇతిహాసానికి ఒక చారిత్రాత్మక సూచన, ఇది నీరో మళ్ళీ తిరిగి బ్రతుకుతాడని, పెద్ద తూర్పు సైన్యముతో తిరిగి వస్తాడని (పార్తియన్స్), రోమా మీద దండెత్తుతానడని నొక్కిచెప్పుతున్నది (చూ. *సిబిలైన్ ఒరేకల్*, పుస్తకాలు III-V).

▣ **"భూజనులందరు మృగము వెంట వెళ్ళుచు ఆశ్చర్యపడుచుండిరి"** సాతాను అవిశ్వాస లోకాన్ని ఒప్పించి, తనను అనుసరించడానికి అద్భుతాను చేస్తున్నది (చూ. మత్తయి 24:24; మార్కు 13:22; 2 థెస్స. 2:9; ప్రక. 13:5; 17:8), ఇది క్రీస్తుకు మరొక వ్యంగ్యానుకరణము. లోకము ప్రక. 11:13 లోని ఇద్దరు సాక్షుల విషయంలో సంతృప్తి పడింది; మృగాన్ని ఆరాధించడంలో వారి చపలబుద్ధి కనబడుతున్నది.

**13:4 "వారు ఘటసర్ప మునకు నమస్కారముచేసిరి. . . వారు ఘటసర్ప మునకు నమస్కారముచేసిరి"** దుష్టుడు కేవలము రాజకీయ బలము మాత్రమే కాదు మతపరమైన ఆరాధనను కూడా కోరుకొంటాడు (చూ. ప్రక. 13:8) సాతానుకు ఆరాధతన అవసరం (చూ. ప్రక. 13:12; 14:9,11; 16:2; 19:20; మత్తయి 4:8-9). వాడికి దేవుని లాగా ఉండాలంటే ఇష్టం (చూ. యెషయా 14:12-15 సూచించవచ్చు). పూర్తిగా, ఇది ఆ.కా. 3:5 లోని మరియు మత్తయి 4:9; లూకా 4:5-7 లోని సర్పము యొక్క అబద్ధానికి సంబంధించినది.

▣ **"ఈ మృగ ముతో సాటి యెవడు"** ఈ వచనము యొక్క మూలానికి మూడు ప్రతిపాదనలు ఉన్నాయి. కొంతమంది దీనిని ఈ కిందివాటి వలె చూస్తున్నారు

1. నిర్గ. 15:11; కీర్త. 35:10; 113:4 లో యెహోవా పేరుకు ఒక వ్యంగ్యానుకరణ
2. యెషయా 40:18-22; 43:11; 44:6,8,9-20; 45:6 లోని యెహోవా పేరుకు వ్యంగ్యానుకరణము
3. యూదా అంత్యకాల సాహిత్యాలలోని మకరము మరియు నీటిమృగాలకు ఒక సూచితము (పా.ని. లో ఉన్న ఒక ఉదాహరణ యోబు 41, ప్రత్యేకించి ప్రక. 13:33-34)

**13:5** ప్రక. 13:5-7 మరియు ప్రక. 13:14-15 ల లోని అనేక సకర్మక క్రియలు సాతాను ద్వారా మరియు తుదకు దేవుని ద్వారా అనుమతి ఇవ్వబడింది అని తెలియజేస్తున్నది (చూ. యోబు). దేవుడు తన సొంత ఉద్దేశ్యాలకు సాతానును ఉపయోగించుకొంటున్నాడు! దుష్టుడు వాడి మాటలు మరియు క్రియల ద్వారా తన సొంత ఉద్దేశ్యాలను బయలుపరచుకొంటాడు.

▣ **"డంబపు మాటలను. . . పలుకు ఒక నోరు"** ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నది:

1. దాని. 7:8,11,20,25; 11:36 లోని "మృగము"
2. దాని. 8; 1 మెకా. 1:24 లోని అంతియోకయ IV ఎపిఫాయ
3. 2 థెస్స. 2:4 లోని "నాశన పాత్రుడగు పురుషుడు"
4. మత్తయి 24:15 యొక్క దిక్కుమాలిన స్థితి, ఇది క్రీ. శ. 70 లో రోమా సైన్యాధిపతి ఆ తరువాత తీతు చక్రవర్తి ఆధిపత్యములో జరిగిన దాడి, యెరూషలేము నాశనమును సూచిస్తున్నది.

చారిత్రకపరమైన గురిగలత ఈ చిహ్నాలు ఎలా మారిపోతాయో అని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. దానియేలు 8 లో ఇది నిబంధనల మధ్యకాలము లోని అంతియోకయ IV ఎపిఫాయను; మత్తయి 24 లో ఇది క్రీ. శ. 70 లోని యెరూషలేము నాశనాన్ని మరియు దానియేలు 7వ. అధ్యాయంలో (దాని. 11:36-39 ని కూడా చెప్పచ్చు) ఇది అంత్యకాలము లోని క్రీస్తు విరోధి యొక్క కార్యాలను సూచిస్తున్నది.

▣ **"నలువదిరెండు నెలలు తన కార్యము జరుపుటకు"** ఇది దాని. 7:25 కు సూటైన ఉదాహరణ. మొదట ఇది ప్రక. 11:2-3లో చెప్పబడింది. హింసాకాలాన్ని ఇది తెలియజేయుటకు ఇది ఒక సాదృశ్యము.

[ప్రత్యేక అంశము: నలుబది రెండు నెలలు (SPECIAL TOPIC: FORTY-TWO MONTHS)]

**13:6 "దేవుని దూషించుటకును. . . అది తన నోరు తెరచెను"** దేవుని నామము, దేవుని గుడారము, దేవుని ప్రజలకు విరోధముగా రెండు లేక మూడంత దేవదూషణ ఈ వచనములో ఉంది. ఈ గ్రీకు పదాన్ని ఎలా తర్జుమా చేస్తున్నారన్న దానిని బట్టి ఎన్నిసార్లు అనేది ఆధారపడుతుంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 13:7-10**

**[7]మరియు పరిశుద్ధులతో యుద్ధముచేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను. ప్రతి వంశముమీదను ప్రతి ప్రజమీదను ఆ యా భాషలు మాటలాడువారిమీదను ప్రతి జనముమీదను అధికారము దానికియ్యబడెను. [8]భూని వాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింప బడియున్న గొఱ్ఱపిల్ల యొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు. [9]ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక; [10]ఎవడైనను చెరపట్టవలెనని యున్నయెడల వాడు చెరలోనికి పోవును, ఎవడైనను ఖడ్గముచేత చంపినయెడల వాడు ఖడ్గముచేత చంపబడవలెను; ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనబడును.**

**13:7 "పరిశుద్ధులతో యుద్ధముచేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను"** ఇది ఒక యారిస్ట్ పాసివ్ ఇంటికేట్ మరియు ఒక యారిస్ట్ యాక్టివ్ ఇన్ఫెనేటివ్. కర్మణ్యర్థకం (పాసివ్ వాయిస్) యొక్క ప్రయోగము దేవుని ఇది జరగడానికి అనుమతించాడు అని తెలియజేస్తున్నది. దీని వెనుక ఏమి ఉందో మనకు తెలియదు కానీ దేవుడు చరిత్రను తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడని ప్రకటన గ్రంధము ద్వారా మనకు స్పష్టముగా తెలుస్తున్నది. తన పరిశుద్ధల మీద జరిగే ఈ యుద్ధము దాని. 7:21,25 లలో ఉంది. దేవుని ప్రజల యొక్క భౌతిక మరణాన్ని ఇది సూచిస్తున్నది. విరోధి జయించినట్లు కనిపిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి (కల్వరి లాగా), అయితే ప్రకటన మరియు దానియేలు గ్రంధాలు ఈ విజయము తాత్కాలికమే, ఎక్కువ కాలము ఉండదు అని బోధిస్తున్నాయి! దేవుని ప్రజలు దేవుని ఉగ్రత నుండి తప్పింపబడుతారు కానీ మృగము మరియు వాడి అనుచరుల ఉగ్రతల నుండి కాదు, గమనించండి. వాని నిజమైన ఉద్దేశ్యాలను, స్వభావాన్ని బయట పెట్టడానికి దేవుడు దుష్టుని స్పష్టమైన విజయాన్ని అనుమతిస్తాడు.

▣ **"పరిశుద్ధులు"** [ప్రత్యేక అంశము: పరిశుద్ధులు (SPECIAL TOPIC: SAINTS)] చూడుము.

▣ **"ప్రతి వంశముమీదను ప్రతి ప్రజమీదను ఆ యా భాషలు మాటలాడువారిమీదను ప్రతి జనముమీదను అధికారము దానికియ్యబడెను"** ఈ వచనము ఈ క్రింది వాటిని తెలియజేస్తున్నది

1. ఈ విశ్వవ్యాప్త సంఘటిత వచనాన్ని బట్టి ప్రకటన కేవలము రోమా సాంమ్రాజ్యము కంటే విస్తృతంగా విశ్లేషించవలసిన అవసరముంది
2. ఇది సాంమ్రాజ్య వ్యాప్త సంఘటనను సూచిస్తున్నది.

**13:8 "భూని వాసులందరును"** ప్రకటన గ్రంధములో అవిశ్వాసులను సూచిస్తూ పలుమార్లు వస్తున్న వచనము ఇది (చూ. ప్రక. 3:10; 6:10; 8:13; 11:10; 13:8,12,14; 17:8).

▣ **"జగదుత్పత్తి మొదలుకొని వధింప బడియున్న గొఱ్ఱపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు"** "జగదుత్పత్తి మొదలు"

అనే పదము ఈ కింది వాటితో పాటు తీసికోవాలా, లేదా అనేది వాక్యప్రక్రియానుసారంగా అస్పష్టంగా ఉంది

1. "మన పేరు వ్రాయబడింది" (చూ. ఆర్ ఎస్ వి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి, ఎన్ జె బి మరియు 17:8; ఎఫెసీ. 1:4)
2. "వధింప బడియున్న గొఱ్ఱపిల్ల" (చూ. కె జె వి, ఎన్ కె జె వి మరియు 1 పేతురు 1:19-20)
3. ఈ వాక్యభాగములోని పదాల క్రమము మరియు ప్రక. 17:8, సృష్టికి పూర్వము జీవగ్రంధములో వ్రాయబడిన విశ్వాసుల పేర్లను వివరిస్తున్నట్లు ఇది తెలియజేస్తున్నది!

"జగదుత్పత్తి" అనే వచనము క్రొ.ని. లో అనేక పర్యాయాలు ఉపయోగింపబడింది (చూ. మత్తయి 25:34; యోహాను 17:24; ఎఫెసీ. 1:4; 1 పేతురు 1:19-20). సరిగ్గా ఇలాంటి వచనమే మత్తయి 13:35; లూకా 11:50; హెబ్రీ. 4:3; 9:26 మరియు ప్రక. 17:8 లలో కూడా ఉంది. ఈ వచనాల కలయిక లోకము సృష్టింపక పూర్వము దేవుని విమోచన ప్రణాళిక కార్యాన్ని చూపుతున్నది. విశ్వాసులు క్రీస్తులో దాచబడి ఉన్నారు (చూ. ప్రక. 7:4; 11:1; 13:8). దుష్టుడు దేవుని సర్వశక్తి ద్వారా అదుపుచేయబడుతాడు (ఈ అధ్యాయం లోని పాసివ్ క్రియల సంఖ్య మరియు పరిమితమైన సమయము). ఇప్పటికి ఇది చెడుగా కనిపించిన, విశాల దృక్పధముతో చూడుము!

**ప్రత్యేక అంశము: జగదుత్పత్తి (THE FOUNDATION OF THE EARTH)**

▣ **"జీవ గ్రంధము"** మానవ గమ్యానికి సంబంధించి రెండు సాదృశ్య గ్రంధాలు చెప్పబడి ఉన్నాయని మనము దాని. 7:10 మరియు ప్రకటన 20:11-15 నుండి గ్రహించాము:

1. జీవ గ్రంధము, ఇందులో దేవుని వ్యక్తిగతంగా ఎరిగినవారి (పా.ని.) మరియు క్రీస్తును అంగీకరించిన (క్రొ.ని.) వారి పేర్లు వ్రాయబడి ఉంటాయి (చూ. నిర్గ. 32:32-33; కీర్త. 69:28; దాని. 12:1; యెషయా 4:3; 34:16; లూకా 10:20; ఫిలిప్పీ. 4:3; హెబ్రీ. 12:23; ప్రక. 13:8; 17:8; 20:15; 21:27).
2. మానవ క్రియల గ్రంధము, ఇందులో మానవుల కార్యాలు, మంచివి మరియు చెడ్డవి రెండూ ఉంటాయి (చూ. కీర్త. 56:8; 139:16; యెషయా 65:6; మలాకీ 3:16)

ఇవన్ని స్పష్టంగా సాదృశ్యాలే అయితే అవి తనవారెవరో మరియు తనను తృణీకరించివారిని తెలిసిపెట్టుకోవడానికి దేవుని సామర్థాన్ని సరిగ్గా వివరిస్తున్నాయి (చూ. గలతీ. 6:7).

**ప్రత్యేక అంశము: దేవుని రెండు గ్రంధాలు (SPECIAL TOPIC: THE TWO BOOKS OF GOD)**

▣ **"వధింపబడి ఉన్న"** ప్రక. 5:12లోని నోట్ చూడుము.

**13:9 "ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక"** ఏడు సంఘాలకు వ్రాసిన ఉత్తరాలలో ఇది పలుమార్లు వస్తున్న వచనము (చూ. ప్రక. 2:7,17; 3:6,13,22). ఇది, ప్రక. 13:9-10 లోని ఇతర వచనాల వలె, ఇది ఒక మొదటి తరగతి కండిషనల్ వాక్యము, గ్రంధకర్త సాహిత్య ఉద్దేశ్యము కొరకు ఇది సత్యముగా ఊహించబడింది. నిజానికి సంఘాలకు సంబంధించిన ఈ వచనాలు తరువాత రాబోతున్న వచనము (10వ. వచనము) కూడా దేవుని ప్రజలను గురించి చెప్పుతున్నదని తెలియజేస్తున్నవి.

**13:10** ఈ వచనము యిర్మియా 15:2 లేక 43:11 వచనాలను ఉదహరిస్తున్నది. ఇవి దేవుని న్యాయతీర్పును గురించి మట్లాతున్నాయి. "చంపుట" అనే క్రయాపదానికి సంబంధించి గ్రీకులో వివిధ రకాల చేతివ్రాత తేడాలు ఉన్నాయి. దీనిని బట్టే ఇంగ్లీషులో వివిధ రకాల తర్జుమాలు చేయబడ్డాయి.

1. కె జె వి మరియు ఎన్ కె జె వి ఈ రెండు పదాలను దేవుని ప్రజలను హింసించేవారికి సంబంధింపచేశాయి.
2. ఆర్ ఎస్ వి మరియు ఎన్ ఆర్ ఎస్ వి లు మొదటి సంగతిని హింసనొందే క్రైస్తవులకు రెండవ సంగతిని క్రీస్తు విరోధి హంసకులకు సంబంధింపచేసింది.
3. రెండూ కూడా హింసనొందే క్రైస్తవులను సూచిస్తున్నాయి అనేది మరొక వీలున్న విశ్లేషణ (టి ఇ వి మరియు ఎస్ జె బి).

తర్జుమాలలో ఇంత తేడా ఉన్నందున ఇది ఖచ్చింతంగా లేదనే వాస్తవాన్ని తెలియజేస్తున్నది. దేవుడు చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడనే ఆధ్యాత్మిక స్పష్టమైన సత్యాన్ని కలిగి ఉంది. ప్రశ్న ఏమిటంటే, ఈ వచనము ఎవరిని ఉద్దేశిస్తున్నది.

1. విశ్వాసములో స్థిరంగా ఉంచడానికి ప్రోత్సాహకంగా క్రైస్తవులకు (చూ. మత్తయి 26:52; ఫిలిప్పీ. 1:28)
2. ఒకరోజు వారి ఎన్నికలకు కార్యాలకు దేవుని ముందు లెక్క అప్పజెప్పవలసి ఉంటుందని బాధించే వారికి చెప్పడానికి

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"ఇక్కడ పరిశుద్ధుల నిలకడ మరియు విశ్వసము ఉంది"** |
| **ఎన్ కె జె వి** | **"ఇక్కడ పరిశుద్ధుల ఓర్పు మరియు విశ్వాసము ఉంది"** |
| **ఎన్ ఆర్ ఎస్ వి** | **"ఇక్కడ పరిశుద్ధుల నిలకడగా ఉండడానికి ఇచ్చిన పిలుపు మరియు విశ్వాసము ఉంది"** |
| **టి ఇ వి** | **"ఇది దేవుని ప్రజల పక్షముగా నిలకడ మరియు విశ్వాసము కొరకు ఇచ్చిన పిలుపుగా ఉంది"** |
| **ఎస్ జె బి** | **"అందువలననే పరిశుద్ధులు నిలకడగా మరియు విశ్వాసము కలిగి ఉండాలి"** |

ప్రక. 13:9 మరియు ప్రక. 13:10 ముగింపు ఈ వచనము దేవుని ప్రజలను సూచిస్తుండాలి అని తెలియజేస్తున్నది (చూ. మత్తయి 26:52). ఈ వచనము నిజమైన విశ్వాసులను గురించి కూడా తెలియజేస్తున్నది (చూ. ప్రక. 14:12; 12:11,17). అంతము వరకు పట్టుదలగా ఉండమని వారు ప్రోత్సహింపబడుతున్నారు (చూ. ప్రక. 2:3,7,11,17,26; 3:5,12,21; 21:7). నిజమైన రక్షణకు పట్టుదలగా కొనసాగడము ఒక ఋజువు (చూ. 1 యోహాను 2:19). ప్రక. 2:2 లోని నోట్ చూడుము.

**ప్రత్యేక అంశము: ఓర్పు (SPECIAL TOPIC: PERSEVERANCE)**

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 13:11-18

**11మరియు భూమిలోనుండి మరియొక క్రూరమృగము పైకివచ్చుట చూచితిని. గొఱ్ఱపిల్ల కొమ్ముంవంటి రెండు కొమ్ములు దానికుండెను; అది ఘటసర్పమువలె మాటలాడు చుండెను; 12అది ఆ మొదటి క్రూరమృగమునకున్న అధి కారపు చేష్టలన్నియు దానియెదుట చేయుచున్నది; మరియు చావుదెబ్బతగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది. 13అది ఆకాశమునుండి భూమికి మనుష్యులయెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది. 14కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనలవలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. 15మరియు ఆ మృగముయొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును, ఆ మృగముయొక్క ప్రతిమకు ప్రాణ మిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను. 16కాగా కొద్దివారుగాని గొప్పవారుగాని, ధనికులుగాని దరిద్రులుగాని, స్వతంత్రులుగాని దాసులుగాని, అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును, 17ఆ ముద్ర, అనగా ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయు చున్నది. 18బుద్ధిగలవాడు మృగముయొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము; అది యొక మనుష్యుని సంఖ్యయే; ఆ సంఖ్య ఆరువందల అరువది యారు; ఇందులో జ్ఞానము కలదు.**

**13:11 "మరియు భూమిలోనుండి మరియొక క్రూరమృగము పైకివచ్చుట చూచితిని"** ఇది దాని. 7:17కు ఒక సూచకముగా ఉంది.

1. ఈ రెండు కౄరమృగాలను చాలామంది ప్రక. 11:13-14 లోని దేవుని ఇద్దరి సాక్షులకు వ్యంగ్యానుకరణగా భావిస్తున్నారు
2. మరి కొంతమంది ఘటసర్పము మరియు రెండు కౄరమృగాలు కలిపి త్రియేత్వానికి వ్యంగ్యానుకరణ అని భావిస్తున్నారు.

సముద్రము నుండి వచ్చిన కౄరమృగము ఆది జలకల్లోల యొక్క మకరము (చూ. యోబు 41:1-34) నకు ఉదాహరణ కాగా, భూమి నుండి వచ్చిన కౄరమృగము మనుబోతుకు సూచిస్తున్నది (ఇది ఏవిధంగాను డైనాసోరును సూచించుట లేదు, కానీ పురాతన తూర్పు ఇతిహాసాలను సూచిస్తున్నది).

ఈ కౄరమృగాలు దేవుని సృష్టిక్రమములోని దుష్టుని (అల్లకల్లోలము) మరియు తిరుగుబాటుదారునికి చిహ్నాలు (చూ. కీర్త. 74:12-14; యోబు 3:8; యెషయా 51:9-11; ఆమోసు 9:3). కొన్నిసార్లు మకరము రాహాబు అని కూడా పిలువబడింది ("వక్రబుద్ధిగలవాడు," అది., సర్పము, చూ. యెషయా 51:9). మిగిలిన స్థలాలలో రాహాబు ఐగుప్తుకు పెట్టబడిన పేరుగా ఉంది (నైలునది, అది, సుడులుగల నది, చూ. కీర్త. 87:4; యెషయా 30:7 మరియు యెహెజ్కేలు 32, ప్రత్యేకించి 13:2-3 కూడా కావచ్చు).

▣ **"గొఱ్ఱెపిల్ల కొమ్మువంటి రెండు కొమ్ములు దానికుండెను; అది ఘటసర్పమువలె మాటలాడు చుండెను"** గొఱ్ఱెపిల్ల స్పష్టముగా క్రీస్తుకు ఒక వ్యంగ్యానుకరణగా ఉంది (చూ. ప్రక. 5:6). ఆయన స్వరము మరియు/లేక సందేశము వాని నిజ స్వరూపమును బయటపెట్టుతున్నది. ప్రకటనలో ఆతరువాత వచ్చిన రెండవ కౄరమృగము ఎప్పుడూ అబద్ధ ప్రవక్త వలె సూచిస్తుంది (చూ. ప్రక. 16:13; 19:20; 20:10). ఆయన తనకు తాను మహిమతెచ్చుకోవాలని ఆశించలేదు కానీ లోకమంతా కౄరమృగాన్ని ఆరాధించాలని బలవంతపెట్టుతున్నాడు (చూ. ప్రక. 13:12). ఇది క్రీస్తును పెంపొందిస్తున్న పరిశుద్ధాత్మ కార్యానికి వ్యంగ్యానుకరణగా ఉంది. కాబట్టి మనకు అపరిశుద్ధాత్మల త్రియేకత్వము ఉంది:

1. సాతాను తండ్రి అయిన దేవునికి వ్యంగ్యానుకరణము
2. సముద్ర కౄరమృగము దేవు అయిన కుమారునికి వ్యంగ్యానుకరణము
3. భూమి నుండి వచ్చిన కౄరమృగము పరిశుద్ధాత్మకు వ్యంగ్యానుకరణము

**13:13 "గొప్ప సూచనలు చేయుచున్నది"** ఇది ఒక వర్తమాన క్రియామానము, వాడు సూచక క్రియలను కొనసాగిస్తూనే ఉన్నాడనే అర్థానిస్తున్నది. అంత్యకాల అబద్ధబోధకులు సూచక క్రియలను కొనసాగిస్తూ, వీలైతే సత్యదూరమైన దానిని ఎన్నుకోవడానికి నడిపిస్తారు (చూ. మత్తయి 24:24; మార్కు 13:22; 2 థెస్స. 2:9-11; డిడాచే 16:3,4). సూచక క్రియలు అనగానే దేవుని చిహ్నాలు అని అనుకోకూడదు (చూ. నిర్గ. 7:8-13). క్రీస్తు సువార్తకు ఇది మరొక వ్యంగ్యానుకరణము.

[ప్రత్యేక అంశము: చిహ్నము (పా.ని.) (SPECIAL TOPIC: SIGN (OT)](#)

▣ **"అది ఆకాశమునుండి భూమికి మనుష్యులయెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది"** ఇది 1 రాజులు 18:38 లోని ఏలీయాకు సమానముగా ఉంది, ఇది ప్రక. 11:5లో ఉన్న ఇద్దరు సాక్ష్యాలు చెప్పబడడానికి ఆధారము కావచ్చు. బహుశా ఇది యెహె. 38:22 లేక 39:6 లో దేవుని తీర్పు వలె కురిసిన అగ్నిని సూచిస్తున్నది. ఇది బహుశా మరొక వ్యంగ్యానుకరణము కావచ్చు

1. ఇద్దరు సాక్ష్యులకు
2. దేవుని పా.ని. కార్యాలకు
3. అ.కా. 2వ. అధ్యాయంలోని పెంతుకోస్తుకు

[ప్రత్యేక అంశము: అగ్ని (SPECIAL TOPIC: FIRE)]

**13:14 "కత్తి దెబ్బ తినియు బ్రదికిన"** "దెబ్బ" అనే పదము (ప్లెజ్, చూ. ప్రక. 13:3,12,14) సహజముగా ప్రకటన లోని "తెగులు" గా తర్జుమా చేయబడింది (చూ. 9:18,20; 11:6; 15:1,6,8; 16:9,21; 18:4,8; 21:9; 22:18). ఎన్ ఆర్ ఎస్ వి ఫూట్ నోట్స్ లలో ఇలా ఉంది

1. ప్రక. 13:3 "దాని చావు తెగులు"
2. ప్రక. 13:12 "ఎవరికైతే చావు తెగులు తగిలి ఉండెనో"
3. ప్రక. 13:14 "కత్తి దెబ్బ తినియు"

ఈ తర్జుమాలకు గల సిద్ధాంతపరమైన ఉద్దేశ్యము అంత్యకాల క్రీస్తు విరోధి ఒక వ్యక్తి కాదు కానీ ఒక లోక తీరు అని చెప్పడము. ఈ పదము సాదృశ్యపరంగా "దురదృష్ట దెబ్బ" లేక ఒక తెగులు అని ఉపయోగించవచ్చు (చూ. బి ఎ జి డి, 674 పే), కానీ దీని మూలార్థము ఒక దెబ్బ లేక ఒక గాయము.

దానితో కలిసి వచ్చిన "తిరిగి బ్రతికెను" అనే వచనము ఈ వచనాలలోని మృగానిక సంబంధించి "తెగులు" అనేది సరిపోయే తర్జుమా కాదు. ప్రజలను తిరుగుబాటుకు నడిపిస్తున్న అంత్యకాల, దేవుని విరోధి క్రీస్తు విరోధి అనేవి పా.ని.లో యెహెజ్కేలు 38:39; జకర్యా 14; దానియేలు 7:21-27; 11:36-39 మరియు నిబంధనల మధ్యకాల సాహిత్యాలు, సిబిలిన్న ఒరాకల్స్, III పుస్తకము; VI ఎజ్రాస్ 5.4,6 మరియు బారక్ ఎక్స్ ఎల్, మరియు క్రొ.ని.లో 2 థెస్స. 2:3,8-9 లలో ప్రవచింపబడ్డాయి.

**13:15 "ఆ మృగముయొక్క ప్రతిమ మాటలాడునట్లును. . .ఇవ్వబడెను"** ఎక్కడో ఒక చోట భూమినుండి వచ్చిన ఈ మృగము అబద్ధప్రవక్త అని చెప్పబడింది (చూ. ప్రక. 16:13; 19:20; 20:10). బహుశా ఇది కదలడానికి ఇవ్వబడిన ప్రాణాధారానికి (అది., హెబ్రీ పదము *రూయా* = ఊపిరి) ఒక సాదృశ్యము కావచ్చు (చూ. యెహె. 37).

**13:16 "అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును"** ప్రక. 7:3లో పరిశుద్ధులు ముద్రవేయబడినట్లు, ఇక్కడ తనను తాను ముద్రించుకొనుటను బట్టి దేవుని కార్యాన్ని మిమిక్రీ చేస్తున్నది. గ్రీకు పదము జంతు ముద్ర లేక ప్రభుత్వ దాఖాలాలపై వేసే ముద్రను తెలియజేస్తున్నది. ముద్ర వేయబడిన స్థలాన్ని బట్టి కొంతమంది ఈ కింది విధంగా భావిస్తున్నారు

1. యూదులు కట్టుకొనే ఒక విధమైన తాయితు విపరీతత్వం (చూ. ద్వితీ. 6:8)
2. యజమానుల పేరుతో బానిసలు కట్టుకొనే మొదటి శతాబ్ద రోమా సంస్కృతికి సంబంధించినది
3. సైనికలు తమ సైనికాధికారి గౌరవార్ధముగా వేసికొనే పచ్చబొట్టు

**13:17** మృగ గుర్తు ఆహారము మరియు బహుశా ఉద్యోగాలు పొందడానికి కూడా ఉపయోగపడుతుంది. దేవుని ప్రజలు ఈ ఆర్థికపరమైన లేమిడికి గురికారు.

**13:17-18 "వాని పేరుగల సంఖ్య"** పూరాతన బాషలు వారి అక్షరమాలలోని సంఖ్యను వాడుతారు, ఇంకా వారి సంఖ్యకు పేరుబడి ఉండేవారు. యేసు పేరుకు హెబ్రీ అక్షర సంఖ్య మొత్తాన్ని బట్టి 888 వస్తుంది (చూ. *సిబిలిన్ ఒరాకల్స్*, 1.324), అలాగే సాతాను మానవావతారమైన మృగము యొక్క పేరు సంఖ్యల మొత్తానికి 666 వస్తుంది. ఆరు అనేది సంపూర్ణ సంఖ్య 7 కంటె ఒకటి తక్కువ (చూ. ఆ.కా. 1:1-2:3, సృష్టి యొక్క ఏడు రోజులు); మూడు సార్లు తిరిగి తిరిగి చెప్పడము వలన ఇది హెబ్రీ సూపర్లేటివ్ గా రూపొందింది (చూ. యెషయా 6:3; యిర్మియా 7:4).

మానవుని సంఖ్య ఆరు అయినందున రూపమెత్తిన ప్రతి మానవడు అపరిశుద్ధ త్రియేకత్వము – మహాఘట సర్పము (సాతాను), సముద్ర మృగము (క్రీస్తు విరోధి) మరియు భూమి మీది మృగము (అబద్ధప్రవక్త). మొదటి మృగము దేవుని విరోధ రాజకీయ విధానానికి

మానవావతారము, రెండవ మృగము దేవుని విరోధ మతవిధానానికి మానవావతారము అని నాకు తోచుచున్నది. మనము 17వ. అధ్యాయం యొక్క గొప్ప వ్యభిచారము వైపుకు వెళ్ళుతున్నాము, ఇది దానియేలు 7 లోని దేవుని విరోధ లోక విధానము యొక్క సంగ్రహము. ఇది మొదటి శతాబ్ధ పురాతన బబులోను అయినా లేక అంత్యకాల మిశ్రమ లోక రాజ్యమైనా, మానవ చరిత్ర "ఈ యుగ దేవత" (చూ. 2 కొరింథీ. 4:4), మరియు వాని సన్నిహితుడు మరియు సృష్టికర్త అయిన దేవుడు మరియు తన మెస్సయాల (చూ. కీర్తన 2) మధ్య జరిగే తుది పోరాట దిశగా సాగుతున్నది.

**13:18 "ఆ సంఖ్య ఆరువందల అరువది యారు"** ఈ సంఖ్య ఎవరని సూచిస్తున్నదనే దాని మీద ఏకాభిప్రాయము లేదు. లెక్కలేనన్ని ఊహాభావాలు ఉన్నాయి కానీ వేటికి ముగింపు లేదు. నా ఉద్దేశ్యములో ఉన్న మంచి సిద్ధాంతాలు మూడు ఇచ్చాను.

1. 666 మరియు 612 లకు మధ్య చేతివ్రాతల తేడా ఉన్నందున, నీరో కైసరుకు ఇది ఉపయోగింపబడి ఉండే అవకాశముంది. గ్రీకు అక్షరాలు హెబ్రీ భాషలోనికి తర్జుమా చేసినప్పుడు వాటి మొత్తము 666 సమానము కాగా, గ్రీకు అక్షరాలు లాటిన్ లోనికి అనువదించినప్పుడు వాటి మొత్తము 616కు సమానముగా ఉన్నాయి.
2. మూడు సార్లు చెప్పడాన్ని బట్టి ఇది హెబ్రీ సూపర్లేటివ్ కాగా, 666 బహుశా అతి దుర్మార్గ వ్యక్తికి ఉద్దేశింపబడ గలదు.
3. సందర్భము త్రియేకత్వానికి వ్యంగ్యానుకరణము కనుక ముగ్గురు దైవిక వ్యక్తులు 777 ను ప్రతిబింబించవచ్చు, అలాగే ముగ్గురు వ్యతిరేక వ్యక్తులు 666 ను ప్రతిబింబించవచ్చు.

## ప్రకటన 14:1-20 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఇది బహుశా ప్రక. 12 మరియు 13 లలో రెచ్చిపోయిన దుష్టుని మానవావతారానికి ప్రకటన 14 అధ్యాయం ఒక సమాధానము కావచ్చు. దీనిని చదువుతున్న పాఠకులు ఘోరమైన అంత్యకాల శ్రమలలో పరిశుద్ధులకు ఏమి అవుతుందని ఆశ్చర్యపడుతుంటాని నాకు బాగా తెలుసు.

B. కొంతమంది ప్రక. 14:6-20లోని "ఏడు" సాహిత్య నిర్మాణాన్ని మరొక విధంగా చేశారు. ఇక్కడ వరుసగా ఏడు దూతలు ఉన్నాయి కానీ ఈ నిర్మాణము సిద్ధాంతపరంగా ఏమంత ముఖ్యమైంది కాదు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:1-5

**[1]మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱపిల్ల సీయోను పర్వతముమీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి. [2]మరియు విస్తారమైన జలముల ధ్వనితోను గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకములోనుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణలు వాయించుచున్న వైణికుల నాదమును పోలినది. [3]వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు; భూలోకములోనుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు. [4]వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱ పిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు. [5]వీరి నోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు.**

**14:1 "గొఱ్ఱెపిల్ల"** ఇది మెస్సయకు సూచనగా ఉంది (చూ. ప్రక. 5:6,8,12-13; 13:8; యెషయా 53:7; యోహాను 1:29,36; 1 పేతురు 1:18-19).

1. "సీయోను పర్వతముమీద నిలువబడియుండెను" ఈ వచనము దేనిని గురించినదో అనే దానమీద లెక్కలేనన్ని సిద్ధాంతాలు ఉన్నాయి.
2. ఇది మోరేబు పర్వతము మరియు యెరూషలేము లోని దేవాలయ ప్రాంతానికి పెట్టబడిన పేరు అని కొందరు (చూ. యెషయా 24:23; యావేలు 2:32)
3. ఇది పరలోక యెరూషలేముకు పెట్టబడిన పేరు అని (చూ. హెబ్రీ. 11:10,16; 12:22-23; 13:14; గలతీ. 4:26)
4. ఇది గుర్తించబడని ఎజ్రాస్ గ్రంధము II 2:42-47; 13:35,39-40 లో ఉన్న అంత్యకాలపు గుర్తు అని
5. అంత్యకాలములో దేవుని ప్రజలు గుమికూడుటను గురించి మాట్లాడిన పా.ని. వాక్యభాగము ఇది అని (చూ. కీర్త. 48; యెషయా 24:23; యావేలు 2:32; మీకా 4:1,7; ఒబద్యా 12, 21 వచనాలు)
6. ఈ భాగములోని అనేక వాక్యాల నేపధ్యమైన కీర్తన 2, ముఖ్యముగా ప్రక. 14:6.

విశ్లేషకులు ఈ దర్శనాలలో ప్రతిదాన్ని ఈ కింది వాటిలో దేనికో ఒక దానికి సంబంధింపచేశారు, గుర్తించుకోండి

1. పా.ని. వాక్యభాగాలకు లేక పాలస్తీనాలోని ప్రాంతాలకు
2. నిబంధనల మధ్యకాల అంత్య సాహిత్యాలకు
3. మొదటి శతాబ్ద గ్రీకు-రోమా చరిత్ర

నాకైతే 6వ. అధ్యాయంతో ప్రారంభమవుతున్న ఈ పా.ని. విషయాల దర్శనాలు క్రొ.ని. దేవుని ప్రజల, పరిశుద్ధులు, సంఘాలకు సంబంధించి ఉన్నాయి. ప్రత్యేకించి ఈ విషయంలో ఇది పరలోక ఆలయానికి ఒక సూచకముగా ఉంది (చూ. హెబ్రీ. 8:2; 9:11,24).

▣ **"ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న"** ఇది ఎన్ని పేర్లను సూచిస్తున్నది, ఒకటా రెండా? బహుశా ఇది యెషయా 9:6 లోని తండ్రి మరియు కుమారుని సూచించవచ్చు. వీరు ముద్రవేయబడి దేవునికి సంబంధించిన వారు (చూ. ప్రకటన 7). ప్రక. 7:2 లోని నోట్ చూడుము.

**14:2 "యొక శబ్దము పరలోకములోనుండి రాగా వింటిని"** ఈ వివరణాత్మక వచనాలు యెహె. 43:2 లోని దేవుని స్వరము, ప్రక. 1:15 లోని యేసు స్వరము, ప్రక. 19:6 లోని పరలోక సమూహాల స్వరాలను చెప్పడానికి ఉపయోగింపబడింది. సహజముగా ఇది పరలోకము నుండి మాట్లాడే ఒకని స్వరాన్ని తెలియజేయడానికి ఉపయోగింపబడింది (చూ. ప్రక. 4:5; 11:19; 16:8).

**14:3 "వారు సింహాసనము ఎదుట . . . ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు"** ఇది ప్రక. 5:9 కి ఒక సూచకము. "వారు" అనే పదము ఈ కింది వాటిని సూచిస్తున్నది

1. ప్రక. 5:9 లో కీర్తన పాడిన దూత గణాలు
2. ప్రక. 14:3 మరియు 15:2 ముగింపు భాగములో నూట నలుబది నాలుగు వేల మంది పాడిన కీర్తన
3. క్రొత్త కీర్తన యెషయా 42:10 మరియు కీర్త. 33:3; 40:3; 96:1; 98:1; 144:9; 149:1 లకు ఉదాహరణగా ఉంది

వాగ్దానము చేయబడిన కొత్తయుగ ఆత్మ ఆసన్నమై ఉంది!

▣ **"పెద్దలు"** ప్రక. 4:4 లోని నోట్స్ చూడుము.

▣ **"భూలోకములోనుండి కొనబడిన"** దగ్గర బంధువును విడిపించడానికి కుటుంబ సభ్యునికి చెల్లించే పా.ని. భావము ఇది (*గోయెల్,* అది., రూతు మరియు బోయజు). క్రీస్తు ఎవరి కొరకు చనిపోయాడో వారి కొరకు ఉపయోగించబడంది (చూ. ప్రక. 5:9; 7:14).

**ప్రత్యేక అంశము: విమోచన/ క్రయధనము (SPECIAL TOPIC: RANSOM/REDEEM)**

**14:4 "వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును"** ఈ వచనము మీద అనేక తర్కణలు ఉన్నాయి ఎందుకంటే చూడడానికి ఇది 7వ. అధ్యాయం లోని 144,000 మందిలో నుండి ఎన్నుకోబడిన మగబ్రహ్మచారులను తెలియజేస్తున్నట్లుంది. ఏదిఏమైనా, ఈ వచనాలు సాంకేతిక చిహ్నాలు లేక కనీసం పా.ని. పదాలలో వివరించబడి ఉండాలని నేననుకొంటున్నాను, వీటిని సాహిత్యపరంగా తీసికో ఉద్దేశింపబడినవి కావు. "స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారు" అనే పదము అనేక విధాలుగా అర్థము చేసికోగలము.

1. ఇది ఉన్నది ఉన్నట్లు తీసికొంటే బ్రహ్మచారులను సూచిస్తున్నది
2. ఇది మృగముతో ఆధ్యాత్మిక వ్యభిచారము లేక గొప్ప వేశ్యను సూచిస్తున్నది (చూ. ప్రక. 14:8; 17:2; 18:9)
3. ఇది ఏడు సంఘాలకు చేయబడిన కొన్ని ప్రత్యేక వాఖ్యలను సూచిస్తున్నది (చూ. ప్రక. 2:14,20,22; 3:4)
4. ఇది ఆరాధన లేక యుద్ధము కొరకు పా.ని. శుద్ధీకరణ సాంప్రదాయాన్ని సూచిస్తున్నది (చూ. నిర్గ. 19:14-15; ద్వితీ. 23:9-10; 1 సమూ. 21:4-5; 2 సమూ. 11:6-13
5. ఇది మరింత దగ్గరగా దేవుని ప్రజల కొరకు ఇవ్వబడిన పా.ని. పేరు "సీయోను కన్య కుమార్తె" (చూ. 2 రాజులు 19:21; యిర్మీయా 18:13; విలా. 2:13; ఆమోసు 5:2; 2 కొరింథీ. 11:2; ఎఫెసీ. 5:27).

వివాహ సభ్యుల మధ్య ఉన్న లైంగిక సంపర్కము ఆధ్యాత్మిక కార్యక్రమానికి వ్యతిరేకమైనది కాదని నొక్కి చెప్పబడింది. లైంగికము (వివాహము) దేవుని ఆలోచన, భూమిని నింపడానికి ఆయన విధానము, ఆయన ఆజ్ఞ (చూ. ఆ.కా. 1:28; 9:1). బ్రహ్మచారిగా ఉండడము ఖచ్చితంగా సువార్త సేవకు ఒక ఆధ్యాత్మకి వరం (చూ. 1 కొరింథీయులకు 7), అయితే ఇది పరిశుద్ధ స్థితి కాదు. గ్రీకు సన్యాసం బైబిలు పరమైన విధానము కాదు (అలాగే వివాహానికి ముందు లేక వివాహానికి తరువాత జరిపే లైంగికము కూడా బైబిలుపరమైంది కాదు)!

**ప్రత్యేక అంశము: బ్రహ్మచర్యం మరియు వివాహము (SPECIAL TOPIC: CELIBACY AND MARRIAGE)**

▣ **"గొఱ్ఱపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు"** ఇది శిష్యరికము మరియు సేవను గురించి మట్లాడుతున్నది (చూ. యోహాను 7:17; 10:4).

▣ **"ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు"** ఈ పదము పా.ని. లో సమస్త ఫలమంతటి మీద దేవుని యాజమాన్యమును చూపడానికి ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 23:19; 34:76). క్రొ.ని. లో ఇది సంఘాన్ని (చూ. హెబ్రీ. 12:23; యాకోబు 1:18), పునరుత్థానములో ప్రథము ఫలాలైన యేసు ప్రజలు (చూ. 1 కొరింథీ. 15:20,23; ప్రక. 1:5) సూచిస్తున్నది.

**14:5 "వీరి నోట ఏ అబద్ధమును కనబడలేదు"** ఈ సాదృశ్యానికి రావడానికి అనేక మూలాలు ఉన్నాయి:

1. ఇది ప్రక. 21:27 మరియు 22:15 సమాన వచనాలకు సంబంధించి ఉంది
2. "కైసరు ప్రభువు" అని చెప్పమనే హింసకుల బలవంతానికి ఎన్నడు లోబడని క్రైస్తవులు ఉండే చక్రవర్తి ఆరాధనను ఇది సూచిస్తున్నది
3. పా.ని. లోని భ్రష్టతకు ఇది చిహ్నముగా ఉంది (చూ. కీర్త. 32:2; జఫన్యా 3:13)
4. రోమా. 1:25; 1 యోహాను 2:22 లో వలె ఇది అవిశ్వాసులకు సూచితముగా ఉండచ్చు.

▣ **"మీరు అనింద్యులు"** ఉన్నది ఉన్నట్లు చూస్తే ఇది "లోపము లేని" (చూ. ఫిలప్పీ. 3:6). నిజానికి ఇది బలికి అర్పించే జంతువులను సూచిస్తుంది కానీ పోను పోను సాదృశ్యంగా ఇది మానవుల కొరకు ఉపయోగింపబడింది (చూ. నోవహు, ఆ.కా. 6:9,17 మరియు యోబు, యోబు 1:1). హెబ్రీ 9:14 మరియు 1 పేతురు 1:19 లలో ఇది యేసుకు అన్వయింపబడింది. ఇది మరొక విధంగా క్రీస్తులాంటి జీవితాన్ని సూచిస్తున్నది. క్రీస్తులాంటి జీవితం జీవించడము తన ప్రజల యెడల దేవుని చిత్తమై ఉంది (చూ. లేవీ. 19:2; ద్వితీ. 18:13; మత్తయి 5:48; 1 పేతురు 1:16).

**[ప్రత్యేక అంశము: నిందారాహిత్యము, దోషరాహిత్యము, నిర్దోషత్వము, నిర్భయత (SPECIAL TOPIC: BLAMELESS, INNOCENT, GUILTLESS, WITHOUT REPOROACH)]**

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:6-7**

**6అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును ప్రతి వంశ మునకును ఆ యా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసికొని ఆకాశ మధ్యమమున ఎగురుచుండెను. 7అతడు మీరు దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన తీర్పుతీర్చు గడియ వచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప శబ్దముతో చెప్పెను.**

**14:6 "మరియొక దూతను చూచితిని"** ప్రక. 8:13లో ఒక పక్షిరాజు ఆకాశమధ్యన ఎగురుచుండెను, ఇది స్పష్టముగా కనిపించుట మరియు భూమి అంతటికి ప్రకటించుటను తెలియజేస్తున్నది

▣ **"భూనివాసులకు. . . ప్రకటించునట్లు నిత్యసువార్త"** ఈ వచనము "నిత్య సువార్త", ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. ఇక్కడ ప్రస్తావించడ్డ "సువార్త" భూమి మీద నివసించే వారికి మరియు ఈ పదము తరచూ ప్రకటనలో అవిశ్వాసులకు ఉపయోగింపబడింది. కొంతమంది దీనిని మత్తయి 28:18-20 యొక్క, లేక మరింత ముఖ్యంగా మత్తయి 24:14 మరియు మార్కు 13:10 నెరవేర్పుగా చూశారు. ఈ సువార్తలోని అంశము దాదాపు బాప్తిస్మమిచ్చుయోహాను సందేశము (చూ. లూకా 3:3-14) లేక మత్తయి 4:10 లో దుష్టునితో యేసు చెప్పిన మాట లాంటిదే. ఈ సువార్తలో తీర్పు యొక్క సందేశము ముఖ్యమైన అంశము. 6-7 వచనాలు ముఖ్యమైనవి, ఎందుకంటే అవి మనకు పతనమైన మానవుని విమోచన కొరకే దేవుడు తీర్పును పంపాడు అని తెలియజేస్తున్నాయి (చూ. ప్రక. 9:20-21; 16:9,11).

ప్రక. 14:12 లో నిజమైన విశ్వాసులు(1) దేవుని ఆజ్ఞలను అనుసరించేవారిగా (అది., వర్తమాన అసమాపక క్రియ) మరియు (2) యేసులో విశ్వాసాన్ని ఉంచుకొంటారు (అది., అదే వర్తమాన అసమాపక క్రియ) చెప్పబడ్డారు.

**[ప్రత్యేక అంశము: సువార్త (SPECIAL TOPIC: GOSPEL)]**

▣ **"ప్రతి జనమునకును ప్రతి వంశ మునకును ఆ యా భాషలు మాటలాడువారికిని"** ప్రక. 10:11 లోని నోట్ చూడుము.

**14:7 "దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి"** ఇది ఒక యారిస్ట్ పాసివ్ (ఆధారిత) ప్రార్ధనార్ధకము మరియు ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్ధనార్ధకము. ప్రక. 14:7 లో మూడు యారిస్ట్ ప్రార్ధనార్ధకాలు ఉన్నాయి. మానవుడు దేవునికి నిర్ణయాత్మక విశ్వాస కార్యాలతో స్పందించాలని ఆదేశింపబడ్డాడు (చూ. యోహాను 1:12; రోమా 10:9-13). ప్రక. 11:13 లో పతనమైన మానవుడు దేవునికి మహిమ చెల్లించినట్లు కనిపించింది కానీ అది 13వ. అధ్యాయంలో క్రూరమృగము చేసిన సూచిక క్రియలను బట్టి త్వరలో తీసివేయబడింది (మత్తయి 13; మార్కు 4; లూకా 8 లలో చెప్పబడిన భూమిలో విత్తనాల ఉపమానము ఇలాంటిదే).

**ప్రత్యేక అంశము: మహిమ (*కబోద్*, పా.ని.) (SPECIAL TOPIC: GLORY (*KABOD*, OT)**

**ప్రత్యేక అంశము: మహిమ (*డోక్సా*, క్రొ.ని) (SPECIAL TOPIC: GLORY (*DOXA*, NT)**

▣ **"తీర్పుతీర్పు గడియ వచ్చెను గనుక"** యోహాను సువార్తలో "గడియ" అనే పదము ప్రాముఖ్యత కలిగి ఉంది (చూ. యోహాను 2:4; 4:21,23; 5:25,28; 7:30; 8:20; 12:23,27; 13:1; 16:21,32; 17:1). ఇది ప్రస్తుతము జరుగుతున్న సంఘటనకు దేవుని కాలాన్ని గురించి మాట్లాడుతున్నది (ప్రభువు దినము, చూ. ప్రక. 14:15 మరియు 9:15).

**ప్రత్యేక అంశము: గడియ (SPECIAL TOPIC: THE HOUR**

**ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని తీర్పు (SPECIAL TOPIC: JUDGMENT IN THE NT)**

▣ **"వానికే నమస్కారము చేయుడి"** ఇది నిర్ణయాత్మక ఆదేశము గల మరొక యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము.

**ప్రత్యేక అంశము: ఆరాధన (SPECIAL TOPIC: WORSHIP)**

▣ **"ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే"** ఇది అ.కా. 14:15 లో చెప్పబడిన వాక్యము లాంటిదే, ఆ.కా. 14:19; నిర్గ. 20:11 లేక కీర్త. 146:6 లను ఇది సూచిస్తున్నది. యోబు 38:41 లో దేవుడు సృష్టికర్తగా వివరించబడ్డాడు, "జలధారలు" అనేదే ఇక్కడ చెప్పబడిన అసహజ వచనము, దీనిని కొంతమంది ఇలా చూస్తున్నారు

1. ఇంతకు మునుపు దూతల తెగులుకు సంబంధించినది (చూ. ప్రక. 8:10)
2. త్రాగుటకు వీలుకాని సముద్ర జలాలకు భిన్నము

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:8**

**8 వేరొక దూత, అనగా రెండవ దూత అతని వెంబడి వచ్చిమోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యమును సమస్త జనములకు త్రాగించిన యీ మహా బబులోను కూలిపోయెను కూలిపోయెను అని చెప్పెను.**

**14:8 "మహా బబులోను కూలిపోయెను కూలిపోయెను"** క్రియాపదము రెండవసారి చెప్పడమే కాక, , ఈ యారిస్ట్ యాక్టివ్ స్వార్థకము నొక్కిపలకడానకి మొదట గ్రీకు వాక్యము వచ్చింది. అంశాలు వివిధ స్థలాలలో విస్తరించబడడము వలన వ్యాఖ్యానించడానికి ప్రకటన గ్రంథము కష్టము (మృగము క్లుప్తమాగా ప్రక. 11:7 లో ప్రస్తావించబడింది, 13వ. అధ్యాయం వరకు పూర్తిగా చెప్పబడలేదు). బబులోనీయుల పతనము యొక్క పూర్తి వివరణ ప్రక. 16:19 మరియు 17:1-8:24 లలోచెప్పబడింది. ఇది రోము కొరకు చెప్పబడింది (చూ. 1 పేతురు 5:13; II బారక్ 11:1; 67:7; సిబిలిన్ ఒరాకల్స్ 5:143, 159, 424), అయతే చివరికి దేవునికి వేరుగా నిర్వహింపబడుతున్న, పనిచేస్తున్న మానవుల సమాజాలుకు ఉపయోగింపబడింది. పతనము యొక్క ప్రత్యక్ష ఫలితమే మానవ స్వావలంభనము (చూ. ఆదికాండము 3) మరియు ఇది మొదట బాబేలు గోపురములో వ్యక్తము చేయబడింది (చూ. ఆదికాండము 10-11). లోక సాంమ్రాజ్యాలు దేవునికి విరోధముగా మారాయి, అంత్యకాలములోని క్రీస్తువిరోధి అంతిమ లోకరాజ్యమై ఉంది (చూ. దాని. 2:7-8). ఇది బహుశా యెషయా 21:9; యిర్మీయా 51:8 లకు సూచితముగా ఉంది.

**ప్రత్యేక అంశము: మానవ ప్రభుత్వము (SPECIAL TOPIC: HUMAN GOVERNMENT)**

▣ **"వచ్చిమోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యమును సమస్త జనములకు త్రాగించిన"** ఇది యిర్మీయా 51:7-8 కి ఒక సూచితముగా ఉంది (చూ. ప్రక. 17:2,4; 18:3). "మహోద్రేకము" అనే పదము గ్రీకు పదము "తుమోస్". ఈ పదము ఉద్రేకము బయటికి తన్నుకొని రావడమునకు సంబంధించినది (ప్రక. 7:14లో పూర్తి నోట్స్ చూడుము, చూ. 17:2,3;18:3). బబులోను మద్యమును త్రాగేవారు యెహోవా యొక్క మద్యమును త్రాగబోతారు (చూ. ప్రక. 14:9)!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:9-12**

**9మరియు వేరొక దూత, అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారముచేసి, తన నొసటియందేమి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల 10ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్నిగంధకములచేత వాడు బాధింపబడును. 11వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు లేచును; ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారముచేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల వాడును రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు. 12దేవుని ఆజ్ఞలను యేసునుగూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును.**

**14:9 "యెవడైనను"** ఇది రెండు క్రియాపదాలు "నమస్కారము" మరియు "వేయించుకోవడము" కలిగి ఉన్న మొదటి తరగతి కండిషనల్ వాక్యము. కొంతమంది, చాలామంది ఈ విగ్రహారాధన క్రియలను కట్టుబడి ఉంటారు. ఇది ప్రక. 14:7 మరియు 12 వచనాలలోని దేవుని మెస్సయను అంగీకరించడానికి సరిగ్గా వ్యతిరేకమై ఉంది (చూ. ప్రక. 14:10).

**14:10 "దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును"** మావులను రెండు ఎన్నికలు మాత్రమే కలవు, దేవుడు లేక దుష్టుడు. గ్రీకు పదము ఉగ్రత *ఒర్జే*, "వ్యకతిరేకించుటకు నిర్ణయించుకొనిన" అనే దానిని సూచిస్తున్నది. పూర్తి నోట్స్ కొరకు ప్రక. 7:14 చూడుము. యెషయా 51:17 లేక యిర్మీయా 25:15-16 లకు సూచనగా ఉంది (చూ. ప్రక. 16:19; 19:15). విశ్వాసులు బబులోను ఉగ్రతను ఎదుర్కొనవలసి ఉంది (చూ. ప్రక. 14:8), అయితే అవిశ్వాసులు దేవుని ఉగ్రతను ఎదుర్కొనవలసి ఉంది (చూ. ప్రక. 14:10).

ఈ పదాల వింత మిశ్రమము (ఉన్నది ఉన్నట్లు, "కలిపిన కలవని" పదాలను మరింత మత్తు ఇవ్వడానికి దేవుని ఉగ్రత ఇతర అంశాలతో కలిసి వస్తుంది, అయితే కలపక పోవడము నీరు పారపోసేసిన వలె ఉంది. "గిన్నె" అనే పదము తరచూ పా.ని. లో దేవుని న్యాయతీర్పుకు ఉపయోగింపబడింది (చూ. యెషయా 51:17,22; యిర్మీయా 25:15-17,27-29; కీర్త. 75:8). మానవులందరి తరపున యేసు దేవుని ఉగ్రత పాత్రను త్రాగాడు (చూ. మార్కు 14:36). అవిశ్వాస ప్రపంచము ఆయనకు విశ్వాసముగా స్పందించరు కనుక వారి పాత్రను వారే త్రాగవలసి ఉంటుంది!

**ప్రత్యేక అంశము: మద్యమము మరియు మద్యపానము పట్ల బైబిలు వైఖిరి (SPECIAL TOPIC: BIBLICAL ATTITUDES TOWARD ALCOHOL AND ALCOHOLISM)**

▣ **"అగ్నిగంధకములచేత వాడు బాధింపబడును"** ఇది సొదెమ గమొర్రాలపై దేవుని తీర్పును సూచిస్తున్నది (చూ. ఆ.కా. 19:24,29; లూకా 17:29; లేక అందరికి వస్తున్న తీర్పును సూచిస్తున్నది, చూ. కీర్త. 11:6; యెషయా 34:8-11; యెహె. 38:22). బాధింపబడుట రెండు కౄరమృగాల (చూ. 19:20), దుష్టుని (చూ. 20:10) మరియు మారుమనస్సు పొందని మానవాళి (చూ. 20:15; 21:8) యొక్క దురదృష్టము.

అగ్ని పా.ని.లో దేవుని పరిశుద్ధతకు సాదృశ్యము (చూ. సంఖ్యా 9:15-16, మొ.). ఇది శుభ్రత (చూ. లేవీ. 8:17,32; 9:11,24; 13:32,55,57, మొ.) మరియు తీర్పు (చూ. లేవీ. 10:1-2; సంఖ్యా. 11:1-3, మొ.) కు సాదృశ్యాలుగా ఉపయోగింపబడ్డాయి. తీర్పుతో కలిసి ఉన్న ఆ వివరణ తీర్పు స్థలాన్ని తెలియజేస్తున్నది. యేసు హిన్నోము కుమారుల లోయ (గెహెన) అయిన యెరూషలేము దక్షిణ చెత్త గుంటను నిత్య శిక్షకు చిహ్నముగా ఉపయోగించాడు (చూ. ప్రక. 20:10, 14-15).

[ప్రత్యేక అంశము: అగ్ని (SPEICAL TOPIC: FIRE)]

**14:11 "వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు లేచును"** నేను సర్వముక్తివాదాన్ని విశ్వసిస్తే బాగుండును అని కోరుకొంటున్నాను లేక కనీసము సువార్తను అంగీకరించడానికి రెండవ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుకొంటున్నాను, అయితే లేఖనాల ప్రకారము మానవులు వారు జీవించి ఉండగానే (చూ. హెబ్రీ. 9:27) దేవుని పిలుపుకు విశ్వాసముతో స్పందించాలని ఉంది (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21); ఒకవేళ వారు స్పందించ నిరాకరిస్తే, ఫలితాలు అంతిమము మరియు నిత్యము (చూ. మార్కు 9:47-48; మత్తయి 25:46; యోహాను 5:29; అ.కా. 24:15; 2 థెస్స. 1:6-9). దుష్టుల శాశ్వత శిక్ష పరిశుద్ధుల తాత్కాలిక శ్రమలతో పోల్చబడ్డాయి. ఇది "రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు" అనే వాక్యాన్ని బట్టి బలపరచబడింది, అయితే ప్రక. 14:13 లో పరిశుద్ధులకు విశ్రాంతి ఉంటుంది అని ఉంది.

తర్కించడానికి ఇది ఏమంత సులభమైన అంశము కాదు. దేవుని ప్రేమ మరియు విమోచన పట్ల ఆయనకు ఉన్న హృదయాలు తాను ఇవ్వబోయే నిత్య శిక్షకు వ్యతిరేకముగా ఉంది. ప్రకటన గ్రంథములో దేవుని తీర్పులన్ని విమోచన కొరకు ఇవ్వబడ్డాయి, ద్వితీయోపదేశ కాండము 27-29 లో దేవుడు ఇచ్చిన ఐగుప్పు తెగులు వలె ఇది ఉంది. అయినా దేవుని అంతిమ నిరాకరణ శాశ్వతము. అది క్రమశిక్షణ కొరకు కాదు, అది శిక్ష! దీనిని భావోద్వేగాలతో అర్థము చేసికోవడము ఎంతో కష్టము. ఇది సువార్త పరిచర్య వైపుగా మనలను పురిగొల్పుతున్నది!

ఈ అంశాన్ని ముగించడానికి ముందు, ఈ సమయములో నాకు కలిగిన ఒక ఆలోచనను మీతో పంచుకొంటాను. మానవులకు నరకము ఎంత చెడ్డదిగా ఉందో, దేవునికి అది మరింత చెడ్డదిగా ఉంది. మానవులను దేవుడు తనతో సహవాసము కొరకు తన పోలికచొప్పున సృష్టించుకొన్నాడు. దేవుని సృష్టి మొత్తము ఆయన మానవాళిని కలిసికొని, వారిని ఎరుగుట కొరకు ఉంచబడిన స్థలము. దేవుడు ఆదాము కుమారులను మరియు కుమార్తెలందరిని ప్రేమిస్తున్నాడు (చూ. యెహె. 18:32; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9). తన సొంత కుమారుని సయితము వారి స్థానములో మరణించడానికి పంప సిద్ధపడ్డాడు, అంతగా వారిని ప్రేమించాడు (చూ. యోహాను 3:16; 2 కొరింథీ. 5:21). పాపులు నమ్మకము, విశ్వాసము, పశ్చాత్తాపము, విధేయత, పరిచర్య, ఆరాధన, ఓర్పులతో స్పందించాలని ఆయన కోరుకొన్నాడు. దేవుడు ఎవరిని నరకానికి పంపడు అయితే అవిశ్వాసులు వారంతట వారే తమ్మును నరకానికి పంపుకొంటారు (చూ. యోహాను 3:17-21). నరకము, తెరవబడి, రక్తము కారుతున్న దేవుని హృదయములోని గాయము, ఇది ఎన్నటికి మానదు! దేవునికి ఎన్నడైనా "ఒక మంచి రోజు" ఉండినది అని నేననుకోలేను. అయ్యో, త్యాగపూరిత ప్రేమకు కావాలనే చేసిన తిరుగుబాటు వలన కలిగిన బాధ!

**14:12** ఈ గ్రంథములో స్థిరమైన ఓర్పు కలిగి ఉండుట ప్రధానమైన సూత్రము (చూ. ప్రక. 1:9; 2:7,11,17,19,26; 3:5,10,12,21; 13:10; 21:7). హింస మధ్య సయితము దేవుని ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రదర్శించాలి. ప్రక. 2:2 లోని పూర్తి నోట్స్ చూడుము.

[ప్రత్యేక అంశము: ఓర్పు (Special Topic: Perseverance)]

▣ **"పరిశుద్ధులు"** [ప్రత్యేక అంశము: పరిశుద్ధులు (Special Topic: Saints)] చూడుము

▣ **"దేవుని ఆజ్ఞలను యేసునుగూర్చిన విశ్వాసమును గైకొనుచున్న"** విశ్వాసులను గురించిన ఇదే వివరణ ప్రక. 12:17లో కూడా ఉంది. ఉద్ఘాటన యేసుతో ఉన్న వ్యక్తిగత సంబంధాలపై ఇవ్వబడింది, ఇది ఒక విధేయతాపూర్వకమైన జీవనశైలిని అనుసరిస్తుంది, గమనించండి (చూ. ప్రక. 12:17; లూకా 6:46).

పరిపక్వతగల క్రైస్తవత్వము ఈ కింది వాటిని కలిగి ఉంటుంది

1. ఆహ్వానించడానికి ఒక వ్యక్తి (క్రీస్తుతో ఒక వ్యక్తిగత సంబంధము)
2. విశ్వసించడానికి ఆ వ్యక్తిని గురించిన సత్యాలు (క్రొ.ని. యొక్క సిద్ధాంతపరమైన సత్యాలు)
3. ఆ వ్యక్తిలాగా జీవించడానికి ఒక జీవితము (అనుదినము క్రీస్తువలె)

ఒక పరిపక్వత, ఆరోగ్యకరమైన, పెంపొందే విశ్వాసానికి ఈ మూడూ అవసరము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:13**

**13అంతట ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు.**

**14:13 "ధన్యత"** ప్రకటన గ్రంధములో ఉన్న ఏడు ధన్యతలలో ఇది రెండవ ధన్యత (చూ. ప్రక. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14).

**ప్రత్యేక అంశము: ధన్యత (పా.ని.) (Special Topic: Blessing (OT)**

▣ **"ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని"** ఇది హతసాక్షులను సూచిస్తున్నది (144,000 కి జరిగిన దాని వలె), అయితే ఈ మరణము ఏ సమయములో జరిగిన అనేదాని మీద స్పష్టత లేదు. కొంతమంది విశ్లేషకులు దీనిని యోహాను రోజులకు సంబంధింపజేస్తున్నారు, మరికొందరు అంత్యకాలమునకు సంబంధించినట్లుగా చూస్తున్నారు. కాలము అస్పష్టమైనా, దేవుని పరిశుద్ధుల మరణము ఆయన దృష్టికి ఎంతో విలువైనది అనేది ముఖ్యమై ఉంది (చూ. కీర్త. 116:15).

ఈ గుంపు క్రైస్తవ హతసాక్షుల సమూహము అయినప్పటికి, దీనిని విశ్వాసుల సహజ భావమైన "సాక్షులు" అని విశ్లేషించడము సరైనది. విశ్వాసులందరూ మొదటి శతాబ్దములో చంపబడలేదు, అంత్యకాల శ్రమలలో అందరూ చంపబడబోరు, అయితే విశ్వాసులందరూ క్రీస్తులో చివరివరకు విశ్వాసముతో ఉండాలి. ఈ సాదృశ్యము చేరికతో కూడినది, మినహాయింపుతో కూడినది కాదు.

▣ **"వారి క్రియలు వారి వెంట పోవునని"** రక్షణలో ఆత్మద్వారా చురుకైన పరిచర్య కొరకు బహూకరింపబడిన విశ్వాసులుకు మరియు క్రీస్తు శరీరము కొరకు మధ్య క్రైస్తవత్వానికి వైరుధ్యము ఇది (చూ. 1 కొరింథీ. 12:7,11). దేవుడు పిలిచాడు, సిద్ధపరచాడు, అసంపూర్ణ విశ్వాసుల ద్వారా నిత్యఫలాలు ఫలింపజేశాడు. ఇది ఆయన బహుమానము, తన ఆత్మ బలాన్ని చేకూర్చుతుంది కానీ పరిశుద్ధులు వారి విశ్వాస్యత, లభ్యత, ఓర్పులకు బహుమతి పొందుతారు (ప్రక. 2:10 లోని ప్రత్యేక అంశము చూడుము). విశ్వాసులు వారు చేసే క్రియలను (స్వనీతి) బట్టి రక్షింపబడరు, కానీ వారి మంచి కార్యాలను పరంగా వారు రక్షింపబడుతారు (చూ. ఎఫెసీ. 2:8-9,10). ప్రతి విశ్వాసి యెడల క్రీస్తు లాంటి పరిచర్య దేవుని చిత్తమై ఉంది (చూ. రోమా. 8:29; గలతీ. 4:19; ఎఫెసీ. 1:4)!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:14-16**

**[14]మరియు నేను చూడగా, ఇదిగో తెల్లని మేఘము కనపడెను. మనుష్యకుమారుని పోలిన యొకడు ఆ మేఘముమీద ఆసీనుడైయుండెను ఆయన శిరస్సుమీద సువర్ణకిరీటమును, చేతిలో వాడిగల కొడవలియు ఉండెను. [15]అప్పుడు మరియొక దూత దేవాలయములోనుండి వెడలివచ్చి భూమి పైరుపండి యున్నది, కోతకాలము వచ్చినది, నీ కొడవలిపెట్టి కోయుమని గొప్ప స్వరముతో ఆ మేఘముమీద ఆసీనుడైయున [16]మేఘముమీద ఆసీనుడై యున్నవాడు తన కొడవలి భూమిమీద వేయగా భూమి పైరు కోయబడెను.**

**14:14-16** ప్రక. 14-16 మరియు 17-19 లలో రెండు వేర్వేరు పంటకోతకాలాలు (చూ. VI ఎజ్రా 13:10-11) చెప్పబడ్డాయి. మొదటిది ధ్యాన్యపు కోతకాలము రెండవది ద్రాక్షాపండ్ల కోతకాలము. ఇదే తేడాతో చూస్తే (యావేలు 3:13లో రెండు కోతకాలాలు ఒక తీర్పు వలె పరిగణింపబడ్డాయి), మొదటిది నీతిమంతుల కోతకాలము (చూ. మత్తయి 9:37-38; 13:30,38; మార్కు 4:26-29; లూకా 10:2; యోహాను 4:35-38) కాగా యెషయా 63:2-6; యిర్మీయా 51:33; విలా. 1:15; యావేలు 3:13 మరియు ప్రక. 19:15లలో ప్రస్తావించబడిన ద్రాక్షా కోతకాలాల రెండవ కోతకాలము దుష్టుల కోతకాలముగా సూచింపబడుతున్నది.

**14:14 "తెల్లని మేఘము కనపడెను. మనుష్యకుమారుని పోలిన యొకడు ఆ మేఘముమీద ఆసీనుడైయుండెను ఆయన శిరస్సుమీద సువర్ణకిరీటమును"** 6 మరియు 10 అధ్యాయాలలో గురించిన సమస్యలే ఈ వచనానికి కూడా ఉన్నాయి. ఇది మెస్సయ దైవత్వానికి వివరణా (చూ. దాని. 7:13) లేక తన తరుపున ఉన్న వేరొక సేవాదూతకి వివరణా? నేనైతే ఇది వేరొక బలమైన దూతకు ఇచ్చిన వివరణ, ఎందుకంటే

1. ఇది దూతల వరుసలో ఉంది (చూ. ప్రక. 14:15,17,18)
2. అంత్యకాలములో దూతలు అన్ని ఒకటిగా ఉండి మనుష్యులను వేరు వేరు చేస్తాయి అయి మత్తయి 13:39, 41-42, 49:50 వచనాలలో ఉంది (కొంతమంది ధన్యతలకు, కొంతమంది తీర్పుకు)
3. దూత వానికి ఆజ్ఞాపిస్తుంది (చూ. ప్రక. 14:15)

**14:15** ఇది యావేలు 3:13కు సూచనగా ఉంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 14:17-20**

**[17]ఇంకొక దూత పరలోకమునందున్న ఆలయములోనుండి వెడలివచ్చెను; ఇతని యొద్దను వాడిగల కొడవలి యుండెను. [18]మరియొకదూత బలిపీఠమునుండి వెడలి వచ్చెను. ఇతడు అగ్నిమీద అధికారము నొందినవాడు; ఇతడు వాడియైన కొడవలిగలవానిని గొప్ప స్వరముతో పిలిచి భూమిమీద ఉన్న ద్రాక్షపండ్లు పరిపక్వమైనవి; వాడియైన నీ కొడవలిపెట్టి దాని గెలలు కోయుమని చెప్పెను. [19]కాగా ఆ దూత తన కొడవలి భూమిమీద వేసి భూమిమీదనున్న ద్రాక్షపండ్లను కోసి, దేవుని కోపమను ద్రాక్షల పెద్ద తొట్టిలో వేసెను [20]ఆ ద్రాక్షలతొట్టి పట్టణమునకు వెలుపట త్రొక్కబడెను; నూరు కోసుల దూరము గుఱ్ఱముల కళ్ళెము మట్టుకు ద్రాక్షల తొట్టిలోనుండి రక్తము ప్రవహించెను.**

**14:17 "ఇంకొక దూత పరలోకమునందున్న ఆలయములోనుండి వెడలివచ్చెను"** ఇది పరలోకములోని ఆత్మసంబంధ ఆలయాన్ని సూచిస్తున్నది (చూ. హెబ్రీ. 8:2; 9:11,23-24).

**14:18 "ఇతడు అగ్నిమీద అధికారము నొందినవాడు"** దూతలకు గాలి మీద (చూ. ప్రక. 7:1), అగ్ని మీద (చూ. ప్రక. 14:18), జలముల మీద (చూ. ప్రక. 16:5) అధికారము ఇవ్వబడింది. ప్రకృతి ప్రపంచము మీద దూతగణాల ప్రమేయము అనే రబ్బీ యూదా అంశాన్ని ఇది ప్రతిబింబిస్తున్నది. క్రొ.ని. దీనిని ఉద్ఘాటించి చెప్పకపోయినా, ఇది సరైనది కాదు అని అర్థము కాదు (చూ. హెబ్రీ. 1:7,14).

**14:20 "పట్టణమునకు వెలుపట"** కొంతమంది దీనిని పట్టణము వెలుపల సిలువ వేయబడిన క్రీస్తును సూచింస్తుందని భావించారు (చూ. హెబ్రీ. 13:12). మరికొంతమంది అపవిత్రులను కాంప్ బయటకు తీసికొని వెళ్లి పవిత్రపరచే పా.ని. శుద్ధీకరణ పద్ధతిని (చూ. లేవీ. 8:17;9:11) సూచిస్తున్నట్లుగా పరిగణించారు. ఏది ఏమైనా, ఇది బహుశా యెరూషలేము పట్టణము చుట్టూ దేవుని విరోధులను సమకూర్చే అంత్యకాలాన్ని సూచిస్తుండవచ్చు (చూ. కీర్త. 2:2,6; దాని. 11:45; యోవేలు 3:12-14; జకర్యా 14:1-4; మరియు నిబంధనల మధ్యకాల సాహిత్యాల గ్రంధము I ఈనోకు 53:1). ఇక్కడ మళ్ళీ ఏది అక్షరాక్షరమో, ఏది సాదృశ్యమో అనే పెద్ద విశ్లేషణాత్మక సమస్య!

▣ **"నూరు కోసుల దూరము గుఱ్ఱముల కళ్ళెము మట్టుకు ద్రాక్షల తొట్టిలోనుండి రక్తము ప్రవహించెను"** ఇది ఘోర యుద్ధము యొక్క ఫలితము. ఇది రాబోవు అధ్యాయాలలో వివరించబడింది లేక కేవలము ద్రాక్ష పండ్ల రంగును గురించిన సాదృశ్యమో. ప్రశ్న ఏమిటంటే ఇది వాస్తవమా లేక సాదృశ్యమా. ఇది ఈ కాలములో జరుగుతున్న యుద్ధాన్ని వివరిస్తున్నదా లేక సాదృశ్యముగా మంచి చెడుల మధ్య జరిగే విశ్వవ్యాప్త యుద్ధ సాదృశ్యమా? సాహిత్య ప్రక్రియ తరువాత దాని వైపు మగ్గు చూపగా, మత్తయి 24; మార్కు 13, లూకా 21 లోని యేసు మాటలు తరువాత దాని వైపు మగ్గు చూపుతున్నాయి.

సరిగ్గా దూరము ఎంతో తెలియదు. కొంతమంది (1) 165 మైళ్ళు; (2) 184 మైళ్ళు; లేక (3) 200 మైళ్ళు అని చెప్పుతున్నారు. 6,600 ఫర్లాంగులు అనేది చెప్పబడిన సరైన పదము. ఇది అసహజ సాంకేతిక సంఖ్య. కొంతమంది ఇది దాను నుండి బెర్షబాకు మధ్య దూరమును సూచిస్తున్నదని భావిస్తున్నారు, అంటే తీర్పు సాంకేతికంగా మొత్తము పరిశుద్ధ దేశానికంతటికి అన్వర్తిస్తుంది అని అర్థము.

"ద్రాక్షల తోట్టి" తీర్పుకు చెప్పబడిన ఒక పా.ని. సాదృశ్యము (చూ. యెషయా 63:3; విలా. 1:15). ఇది ఇలా ఎందుకంటే, ఎర్ర ద్రాక్ష రసము మరియు రక్తానికి మధ్య పోలిక ఉంది. ఇంకా ఇది ప్రక. 19:15లో కూడా ప్రస్తావించబడింది.

▣ **"దేవుని ఉగ్రత"** పూర్తి నోట్స్ కొరకు ప్రక. 7:14 చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన <u>మార్గదర్శిక</u> వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 7 మరియు 14 అధ్యాయాల లోని 144,000 మధ్య సంబంధము ఏమిటి?
2. సీయోను పర్వతము దేనిని సూచిస్తున్నది?
3. ప్రక. 14:4 లోని అర్హతలను బట్టి ఇది ఒక ఎన్నుకోబడిన బ్రహ్మచారుల సమూహమా లేక దేవుని ప్రజలందని సూచిస్తున్నదా?
4. ప్రక. 14:6 మరియు 7 యొక్క ప్రాముఖ్యలు ఏమిటి?
5. బబులోని ఎవరు లేక ఏమటి?

6. నరకము నిత్యమైనదా?
7. ప్రక. 14:14-16 లోని మేఘారూరుడైని వ్యక్తి ఎవరు? ఎందుకు?

# ప్రకటన 15-16

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| చివరి తెగులుతో దూత | పాత్రల తీర్పుకు విష్కంభం | దేవుని ఉగ్రత యొక్క ఏడు పాత్రలు | చివరి తెగులుతో దూత | మోషే మరియు గొఱ్ఱెపిల్ల యొక్క కీర్తన |
| 15:1 | 15:1-16:1 | 15:1 | 15:1 | 15:1-4 |
| 15:2-4 | | 15:2-4 | 15:2-4 | ఏడు పాత్రల తెగులు |
| 15:5-8 | | 15:5-16:1 | 15:5-8 | 15:5-8 |
| దేవుని ఉగ్రత పాత్రలు | | | దేవుని ఉగ్రత పాత్రలు | |
| 16:1 | మొదటి పాత్ర: రాచపుండు | | 16:1 | 16:1 |
| 16:2 | 16:2 | 16:2 | 16:2 | 16:2 |
| | రెండవ పాత్ర: సముద్రము రక్తముగా మారుట | | | |
| 16:3 | 16:3 | 16:3 | 16:3 | 16:3 |
| | మూడవ పాత్ర: నీళ్ళు రక్తముగా మారుట | | | |
| 16:4-7 | 16:4-7 | 16:4-7 | 16:4-7 | 16:4-7 |
| | నాల్గవ పాత్ర: మనుష్యులు దహించబడుట | | | |
| 16:8-9 | 16:8-9 | 16:8-9 | 16:8-9 | 16:8-9 |
| | ఐదవ పాత్ర: అంధకారము మరియు బాధ | | | |
| 16:10-11 | 16:10-11 | 16:10-11 | 16:10-11 | 16:10-11 |
| | ఆరవ పాత్ర: యూఫ్రటీస్ నది ఎండిపోవుట | | | |
| 16:12-16 | 16:12-16 | 16:12-16 | 16:12-16 | 16:12-16 |
| | ఏడవ పాత్ర: భూమి పూర్తిగా కంపించుట | | 16:15 | |
| | | | 16:16 | |
| 16:17-21 | 16:17-21 | 16:17-21 | 16:17-21 | 16:17-21 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మొదలుగున్నవి.

## ప్రకటన 15:1-16:21 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

A. ప్రక. 15 పరిచయము చేయబడి ప్రక. 16 లో వివరించబడ్డ ఏడు పాత్రలు విమోచించే ఉద్దేశ్యముతో పంపబడ్డ మూడు వృత్తాల దైవసంబంధిత తెగులలలో మూడవది (చూ. ప్రక. 9:20-21;14:6-7; 16:9,11). రాను రాను ప్రతి వృత్తాంతము మరింత తీవ్రంగా మారింది: ¼, 1/3, మరియు పూర్తి నాశనము (దుష్టునికి తీర్పు మరియు పారద్రోలుట). ఇది బహుశా ద్వితీయోపదేశ కాండము 27-28 లోని "శపించుట మరియు ఆశీర్వదించుట" ను ఆధారము చేసికొని ఉండచ్చు.

B. ఈ వృత్తాంతాలకు వాస్తవానికి సంబంధము ఉంది. ఏడవ ముద్ర ఏడు బూరలుగా ఉన్నాయి. మొదటి నాలుగు బూరలు సరిగ్గా మొదటి నాలుగు పాత్రలకు సమానముగా ఉన్నాయి.

C. ఏడవ పాత్ర బబులోను పతనము, ఇది దేవునికి వేరుగా మానవుడు నిర్మించుకొని, నిర్వహిస్తున్న సమాజ పతనమునకు గుర్తుగా ఉంది. యోహాను కాలములో ఇది రోము. దానియేలు 2 లో గెలిచిన ప్రతి లోక సాంమ్రాజ్యము ప్రపంచము మొత్తము పతనమైయ్యే వరకు మరింత ఎక్కువగా దేవునికి విరుద్ధముగా మారాయి, ఈ దేవునికి విరుద్ధ రాజ్యము అయిన రోములోనే మెస్సయ జన్మించాడు (దానియేలు 8 లోని పరిచయ భాగాన్ని www.freebiblecommentary.org లో చూడుము.

D. 15 మరియు 16 అధ్యాయాలు ఇశ్రాయేలీయు నిర్గమ అనుభవాల ఊహాభావాల నుండి తీసికొనబడ్డాయి (ప్రక. 12-14 లో ఉన్న లాగున). దుష్టుని నుండి ఈ అంత్యకాల విడుదల నిర్గమము ముగింపులో కనబడుతుంది (అది.,విమోచన).

E. క్రూరమృగము మరియు బబులోను వేశ్య (తిరగబడిన మానవ సమాజము) హార్ మిగిద్దోనులో ఓడించబడగా (ప్రక. 16:12-16) సాతాను చిట్టచివరగా గోగు మరియు మాగోగు (తిరుగబడిన మానవులు) తో పాటు ఓడింపబడెను (చూ. ప్రక. 20:7-10). ప్రక. 19 లోని క్రీస్తు రెండవ రాకడ ఏడవ ముద్ర, ఏడవ బూర మరియు ఏడవ పాత్ర తీర్పుల కొనసాగింపు. ప్రక. 6:9-11 లోని హతసాక్షుల ప్రశ్నకు ఇది సమాధానము.

F. ఈ అంత్యకాల పోరాటాలను విశ్లేషించడములో ఉన్న ఇబ్బందులు ఏవనగా:

1. వారు వ్యక్తము చేసిన సాహిత్య రకము, అంత్యకాల సాహిత్యము/ప్రవచన సాహిత్యము
2. అవి క్రమం క్రమంగా స్థాయిలలో, వృత్తాంతాలలో, లేక నాటకీయ క్రియలలో నిర్వహించబడ్డాయి.
3. గుంపులు మరియు చిహ్నాలకు మధ్యన ధారావాహితము ఉంది.
4. మొదటి శతాబ్ద నెరవేర్పుల నుండి అంత్యకాల నెరవేర్పులను వేరుచేయడం కష్టము.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 15:1-3ఎ**

**[1]మరియు ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన పరలోకమందు చూచితిని. అదేమనగా, ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న యేడుగురు దూతలు. ఇవే కడవరి తెగుళ్లు; వీటితో దేవుని కోపము సమాప్తమాయెను.**
**[2]మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు దేవుని వీణలుగలవారై, ఆ స్ఫటికపు సముద్రమునొద్ద నిలిచియుండుట చూచితిని. [14ఎ]దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు.**

**15:1 "పరలోకమందు"** పరలోకములో యోహాను చూసిన వరుస చిహ్నాలలో ఇది మూడవది.

**ప్రత్యేక అంశము: పరలోకము (Special Topic: Heaven)**

**ప్రత్యేక అంశము: ఆకాశములు మరియు మూడవ ఆకాశము (Special Topic: The Heavens and the Third Heaven)**

▣ **"ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన"** ఈ వచనము ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది మరియు ప్రక. 15:3 లోని పా.ని. ఉదాహరణను సూచిస్తున్నది, అనేక స్థలాలలోని ఒక దాని నుండి ఇది వచ్చింది (అది., ద్వితీ. 32:3-4; కీర్త. 111:2; 139:14; లేక హోషియా 14:9). 3-4 వచనాలు పా.ని. లోని సూచకాలను వీలగు అనేక స్థలాల నుండి తీసికొనబడి ఒక పెద్ద వాక్య మిశ్రమముగా చేయబడ్డాయి.

▣ **"దేవుని ఉగ్రత"** ప్రక. 7:14 లోని పూర్తి నోట్స్ చూడుము.

**ప్రత్యేక అంశము: శ్రమలు (Special Topic: Tribulation)**

▣ **"సమాప్తమాయెను"** ముగించుటకు లేక నెరవేర్చుటకు *టెలేయో* అనే యారిస్ట్ పాసివ్ ఇండికేటివ్ ఇది. పాత్రలు త్రోసిపుచ్చిన అవిశ్వాసుల మీద పూర్తి మరియు చివరి తీర్పుగా ఉన్నాయి! ఇంక మారుమనస్సు మరియు విశ్వాసానికి చోటు లేదు, కేవలము ఇక తీర్పు మరియు విడిచిపెట్టడమే! సిద్ధాంతపరంగా, క్రమంగా జరిగిన ముద్రలు, బూరలు, పాత్రలు ఒక విధంగా మానవులు మారుమనస్సు మీద దేవుని ఆశగా ఉన్నాయి, అయితే చివరికి, ఆయన దుష్టునికి పూర్తి తీర్పు, తీసివేయడము, విడిచిపెట్టడము నిర్ధుష్టమైంది! కేవలము నరకమే ఒక్కటే మిగిలింది.

[ప్రత్యేక అంశము: ముగింపు లేక పూర్తిచేయబడడం  (Special Topic: End or Full)]

**15:2 "స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని"** ఇది మొదటి సారిగా ప్రక. 4:6 చెప్పబడింది. ప్రక. 21:1 లో దీని ఉపయోగాన్ని బట్టి, బహుశా ఇది దేవుని పరిశుద్ధత కొరకు ఒక సాదృశ్యముగా కనిపిస్తున్నది, కాబట్టి పాపియైన మానవుడ్ని దేవుని చేరనీకుండ అడ్డుకొంటుంది (అది., బహుశా పరలోక జలాలకు ఒక సాదృశ్యము కావచ్చు). ఒకరోజుకు ఈ అడ్డులు తొలిగి పోతాయి. ఈ సూచన నిర్గ. 4:10 నుండి గానీ లేక యెహె. 1:22; 10:1 నుండి గానీ తీసికొనిబడి ఉండచ్చు. ప్రక. 4:6 లోని పూర్తి నోట్స్ చూడుము.

▣ **"అగ్నితో కలిసియున్న"** ఇది ప్రక. 4:6 లో చెప్పబడని కొత్త సంగతి. దీని మీద అనేక సిద్ధాంతాలు కలవు

1. ఇది మానవ చరిత్ర మీద ఉంచబడిన ప్రతిబింబిస్తున్న సూర్యుని ఏర్పాటు
2. ఇది దేవుని తీర్పును తెలియజేయుటకు చెప్పబడిన అగ్ని
3. ఇది హతసాక్షుల రక్తము
4. ఇది ఎర్ర సముద్ర విజయము మరియు 15 మరియు 16 అధ్యాయాలలో పా.ని. లో నిర్గమకాండము యొక్క తెగుల నేపధ్యము వలన ఇది మోషే కీర్తనకు సంబంధించి ఉంది (చూ. నిర్గ. 7:12; 15)

**ఎస్ ఎ ఎస్ బి** **"ఎవరైతే జయించి ఉన్నారో"**
**ఎస్ కె జె వి** **"ఎవరికైతే విజయం కలిగిందో"**
**ఎస్ ఆర్ ఎస్ వి** **"జయించిన వారు"**
**టి ఇ వి** **"ఎవరైతే విజయాన్ని పొందారో"**
**ఎస్ జె బి** **"ఎవరైతే ఎదురు పోరాడారో"**

మొదట్లో ఇది హతసాక్షులను సూచించింది, అయితే ప్రక. 12:11 దీనిని ఎవరైతే మృగాన్ని ఆరాధించకుండా, సహజ మరణాన్ని పొందారో వారికి అన్వయింపబడుతుందని చూపుతున్నది (చూ. ప్రక. 20:4).

**ఎస్ ఎ ఎస్ బి** **"మృగము నుండి మరియు వాని ప్రతిమ నుండి మరియు వాని పేరుకు గల సంఖ్య నుండియు"**
**ఎస్ కె జె వి** **"మృగము మీద, వాని ప్రతిమ మీద మరియు వాని ముద్ర మీద"**
**ఎస్ ఆర్ ఎస్ వి** **"మృగము మరియు దాని ప్రతిమ మరియు దాని పేరుకు కల సంఖ్య"**
**టి ఇ వి** **"మృగము మరియు దాని ప్రతిమ మీద మరియు ఎవని పేరు అయితే దాని పేరు సంఖ్య మీద ఉందో అది"**
**ఎస్ జె బి** **"మృగము మరియు మానవుడు, మరియు దాని ప్రతిమకు విరోధముగా మరియు దాని పేరుకు కలిగిన సంఖ్య"**

క్రూరమృగము మొదట ప్రక. 11:7లో చెప్పబడింది. 13వ. అధ్యాయం నుండి అక్కడ రెండు క్రూరమృగాలు ఉన్నాయి: ఒక సాతాను మానవావతరణ (అది., క్రీస్తుకు వ్యంగ్యానుకరణము) మరొకటి అబద్ధ ప్రవక్త (అది., పరిశుద్ధాత్మకు వ్యంగ్యానుకరణము). ప్రక. 13:18 నుండి వాని సంఖ్య 666 అని తెలిసికొన్నాము, ఇది ఒక వ్యక్తి యొక్క సంఖ్య కాదు, ఇది దేవునికి విరోధముగా ఉన్న పతనమైన మరియు అసమర్థమైన మానవ సమాజము (అది., ప్రభుత్వము) వలె ఉంది.

▣ **"ఆ స్ఫటికపు సముద్రమునొద్ద నిలిచియుండుట"** కొన్ని తర్జుమాలలో ఇది "మీద" (ఎన్ ఎస్ బి, ఎన్ కె జె వి) అని, మరికొన్ని తర్జుమాలలో "ప్రక్కన" (ఎన్ ఆర్ ఎస్ వి) లేక "దగ్గర" (టి ఇ వి, ఎన్ జె బి) అని ఉంది. గ్రీకు ప్రిపోజిషన్స్ యొక్క ప్రధాన అర్ధము "మీద" అని. ఈ సాదృశ్యము దేవునికి దగ్గరగా ఉన్న జయించినవారిని గురించి మాట్లాడుతున్నది. ప్రకటన గ్రంధములోని "సముద్రము" పరిశుద్ధ

దేవుని నుండి మరియు పాపియైన సృష్టిని వేరుగా ఉంచడానికి గుర్తుగా చెప్పబడింది. ప్రక. 21:1లో ఈ సముద్రము సంపూర్ణ సహవాసము మళ్ళీ నిర్మించబడినప్పుడు పూర్తిగా తొలగించబడింది (అది., ఏదేను తోట సహవాసము మళ్ళీ పునర్నిర్మించబడింది.

"స్పటిక సముద్రము" యొక్క అర్థము మీద ఇవ్వబడిన విశ్లేషణల కొరకు ప్రక. 4:6 చూడుము.

▣ **"దేవుని వీణలుగలవారై"** ప్రక. 5:8 మరియు 14:2 లలో దూతలు వీణెలు కలిగి ఉన్నారని చెప్పబడింది. ఈ సందర్భములో ఇది 14వ. అధ్యాయంలోని 144,000 మందికి పర్యాయంగా విశ్వాసులకు సూచించబడింది. పరలోకంలో దేవుని యెదుట దూతలు సంగీత వాయిద్యములతో ఆరాధించినట్లు, ఇప్పుడు విజయశీలులైన విశ్వాసులు ఆరాధిస్తున్నారు!

▣ **"దేవుని దాసుడు"** ఇది మోషే, యెహోషువా, దావీదు వంటి వారికి ఇవ్వబడిన పా.ని. గౌరవార్థక బిరుదు. "క్రీస్తు దాసుడు" అని పౌలు పిలువబడుటకు ఇదే మూలము కావచ్చు.

**ప్రత్యేక అంశము: నా దాసుడు (My Servant)**

| **ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 15:3బి-4**<br>**3వారు ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి; యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి; 4ప్రభువా, నీవు మాత్రము పవిత్రుడవు, నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు? నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారముచేసెదరని చెప్పుచు** |
|---|

▣ **"నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి"** ఇది కీర్త. 40:5; 92:5; 111:2; 139:14 మరియు హోషియా 14:9 లకు ఒక మిశ్రమ సూచకమై ఉంది.

▣ **"ప్రభువా, దేవా, సర్వాధికారీ"** ఇది దేవుని కొరకు ఎక్కువగా పా.ని. లో ఉపయోగించిన మూడు బిరుదులకు ఒక సూచనగా ఉంది (చూ. ప్రక. 1:8; 4:8; 11:7; 16:7).

1. "ప్రభువు" రక్షకుడు, విమోచకుడు, నిబంధన దేవుడు అయిన యెహోవాను సూచిస్తున్నది.
2. "దేవుడు" సృష్టికర్త, అనుగ్రహించువాడు, భూమి మీదున్న సర్వ ప్రాణులను ఆధరించువాడు అయిన ఎలోహిమ్ ను సూచిస్తున్నది.
3. "సర్వాధికారీ" అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల యొక్క దేవుని పితృక్రమానుగత పేరు అయిన ఏల్ షద్దాయి ను సూచిస్తున్నది (చూ. నిర్గ. 6:3).

**ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు, సి మరియు డి (SPECIAL TOPIC: NAMES FOR DEITY, C. AND D) చూడుము.**

**ప్రత్యేక అంశము: షద్దాయి (Special Topic: Shaddai)**

▣ **"నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి"** పరిశుద్ధుల యొక్క శ్రమల మధ్యలో ఈ విధంగా నొక్కిచెప్పడము ఎంతో ప్రాముఖ్యము (చూ. 16:7). ఇది బహుశా హోషియా 14:9 కి ఒక సూచితము కావచ్చు.

**ప్రత్యేక అంశము: నీతి (Special Topic: Righteousness)**

[ప్రత్యేక అంశము: యోహాను రచనలలోని సత్యము (పదము)  (Special Topic: True (the term) in John's Writings)]

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ ఆర్ ఎస్ వి, టి ఇ బి, ఎస్ జె బి "నీవు జనముల రాజువు"**

**ఎస్ కె జె వి "పరిశుద్ధుల రాజా"**

ఆధునిక ఇంగ్లీషులో ఈ వచనానికి వివిధ రకాలైన మూడు తర్జుమాలు ఉన్నాయి.

1. "యుగయుగములకు రాజు" (ఎ ఎస్ వి, ఎన్ ఐ వి, ఆర్ ఇ బి) ఇది పురాతన గ్రీకు ఎమ్ ఎస్ ఎస్ పి[47], א[*,2], మరియు సి లలో కనిపిస్తుంది (చూ. 1 తిమోతి 1:17; I ఈనోకు 9:4)
2. "జనముల రాజు" (ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి, ఎన్ జె బి) ఇది ఎమ్ ఎస్ ఎస్ א[a], ఎ, పి, మరియు ఎక్కువ పుంలింగాలు (చూ. ప్రక. 15:4; యిర్మీయా 10:7)
3. "పరిశుద్ధుల రాజా" (ఎన్ కె జె వి) ఎమ్ ఎస్ ఎస్ 296, 2049 (మెట్జెర్, *టెక్స్చుయల్ కామెంటరీ*, పే. 753) ఇది ఆతరువాత వచ్చిన లాటిన్ పాఠ్యభాగము యొక్క అపార్థము నుండి వచ్చింది

#2వ. ఎన్నిక బహుశా అసలు వచనము కావచ్చు.  యు బి ఎస్[4] దీనికి "బి" రేటింగ్  (దాదాపు సరైనదే) ఇచ్చింది.

[ప్రత్యేక అంశము: పాఠ్య విమర్శ  (Special Topic: Textual Criticism)]

**15:4 "నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు"** ఈయన సృష్టి యొక్క మహనీయమైన పరిశుద్ధుడు (చూ. ప్రక. 14:7; యిర్మీయా 10:7-10).  అయినప్పటికి ఆయనకు భయపడి, ఆయన నామమును మహిపరిచే వారి నందరికి రక్షణను ఇవ్వజూపుతున్నాడు.

[ప్రత్యేక అంశము: యెహోవా యొక్క "నామము" (పా.ని.)  (Special Topic: "The Name" of YHWH (OT)]

▣ **"జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారముచేసెదరని చెప్పుచు"** పా.ని. ప్రవచనముల ప్రకారము ఒక రోజు సర్వజనులందరూ యెరూషలేమునకు చేరుకొంటారు (చూ. 22:27; 66:4; 86:9; యెషయా 2:2-4; 19:19-24; 27:13; 56:7; 66:19-24; మలాకీ 1:11). విశ్వవ్యాప్త రక్షణను చెప్పడానికి యోహాను పా.ని. ప్రవచనాలను మరియు ఊహాభావాలను ఉపయోగించుకొన్నాడు.  పా.ని. యొక్క యెరూషలేము విశ్వసించే యూదుల మరియు అన్యులకు పరలోక యెరూషలేముగా మారింది.  ఈ గ్రంధము పా.ని. చేసినట్లు, యూదులు వర్సెస్ అన్యులు మీద గురి ఉంచలేదు కానీ విశ్వాసులు వర్సెస్ అవిశ్వాసుల మీద ఉంచింది (యెషయా 45:23ను ఫిలిప్పీ. 2:9-11 తో పోల్చి చూడండి).  విశ్లేషణకు ప్రారంభములో ఇవ్వబడిన కీలకమైన పరచయమును చూడండి.

[ప్రత్యేక అంశము: ఆరాధన  (Special Topic: Worship)]

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 15:5-8**

**5అటుతరువాత నేను చూడగా, సాక్ష్యపు గుడార సంబంధమైన ఆలయము పరలోకమందు తెరవబడెను.  6ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న ఆ యేడుగురు దూతలు, నిర్మలమును ప్రకాశమానమునైన రాతిని ధరించు కొని, రొమ్ములమీద బంగారు దట్టీలు కట్టుకొనినవారై ఆ ఆలయములోనుండి వెలుపలికి వచ్చిరి.  7అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి, యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతల కిచ్చెను.  8అంతట దేవుని మహిమనుండియు**

**ఆయన శక్తినుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున ఆ యేడుగురు దూతలయొద్ద ఉన్న యేడు తెగుళ్లు సమాప్తియగువరకు ఆలయమందు ఎవడును ప్రవేశింపజాలక పోయెను.**

**15:5 "సాక్ష్యపు గుడార సంబంధమైన ఆలయము పరలోకమందు తెరవబడెను"** ప్రక. 4:1 నందు పరలోకములో యోహాను కొరకు ఒక తలుపు తెరవబడెను; ప్రక. 11:19 విశ్వాసులు వీక్షించడానికి దేవాలయములో నిబంధన మందసము కనిపించింది. ఇప్పుడు మొత్తము పరలోక సాక్ష్యపు గుడారము కనిపిస్తున్నది (చూ. నిర్గ. 25:9,40; 38:21; సంఖ్యా. 10:11; 17:7; అ.కా. 7:44). ఈ పా.ని. సూచన హెబ్రీ. 8:5 మరియు 9:23 లలో మరింత అభివృద్ధి చెందింది. ఈ సాహిత్య భాగము పా.ని. నేపథ్యమువలె నిర్గమము మరియు అరణ్యసంచార కాలన్ని ఉపయోగించుకొన్నది. ఇది బానిసత్వము (పాపమునకు బానిస) నుండి రెండవ మరియు అంతిమ నిర్గమానికి సూచనగా ఉంది.

**15:6 "నిర్మలమును ప్రకాశమానమునైన రాతిని ధరించు కొని"** ఈ ఏడుగురు దూతలు పరలోక ఆలయము యొక్క లోపలిభాగము నుండి వచ్చారు, వారు దేవుని సన్నధినుండి వచ్చినవారు గనుక ఇది వారి అధికారాన్ని తెలయజేస్తున్నది. రబ్బీల యూదాతత్వములో దేవుని సింహాసము చుట్టు ఏడు బలమైన దూతలు ఉన్నారు, వారు "సన్నిధి దూతలు" అని పిలువబడ్డారు అని ఉంది.

వారి దుస్తులు (1) "సన్నపునార" (*లినోన్* లేక *లినొన్* [పి[47]]) ఇవి నిర్గ. 28:4 లో యాజకులు ధరించారు (యు బి ఎస్[4] "బి" రేటింగ్) లేక (2) ఎ ఎస్ వి దీనిని "విలువైన రాయి" (*లితోన్*) వలె తర్జుమా చేసింది, ఇది గ్రీకు ప్రాచీనకాల మంద వ్రాతలు ఎ మరియు సి లను అనుసరించింది, ఏదోను వనములోని దూతలు ధరించికొన్నలాగ ఉన్న యెహె. 28:13 ను సూచించవచ్చు లాగా చెప్పబడింది.

ఒకవేళ పాఠ్యవిమర్శల యొక్క రెండు ప్రధాన పూర్వోహలు (అనుబంధము చూడుము): (1) చదవడానికి కష్టమైనది బహుశా అసలులో ఉన్నట్లు చదివిదే బహుశా అర్థము కాకపోవచ్చు మరియు (2) తేడాలను బాగా వివరించగల చదివే విధానము బహుశా అసలు అయినప్పుడు, "రాయి" అని చదవడమే మంచి ఎన్నిక.

▣ **"రొమ్ములమీద బంగారు దట్టీలు కట్టుకొనినవారై"** దాని. 10:5 లోని దూత లేక ప్రక. 1:18లోని స్వయాన క్రీస్తు ధరించుకొనిన దానికి ఇది సమానముగా ఉంది. ఇవి దేవుని లేక క్రీస్తును ప్రదర్శిస్తున్న బలమైన దూతలు అనేది స్పష్టముగా తెలుస్తున్నది.

**15:7 "దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను"** ఈ లోతులేని పాత్రలు ప్రక. 5:8లో చెప్పబడ్డాయి. అక్కడ అవి పరిశుద్ధుల ప్రార్థనలతో నింపబడి ఉన్నాయి. ప్రకటన గ్రంథమంతటిలో తన శ్రమల నొందే పిల్లల ప్రార్థనలకు మరియు అవిశ్వాసుల మీద దేవుని ఉగ్రతకు సంబంధముంది (ప్రక. 7:14 లోని నోట్ చూడండి).

▣ **"యుగయుగములు జీవించు"** యెహోవా అనే పదము యొక్క మూలము మీద ఆధారపడి ఉన్న ప్రమాణము ఇది (చూ. నిర్గ. 3:14). యెహోవా ఒకడే సజీవుడు; ఆయన నుండే మిగిలినవన్నీ జీవాన్ని పొందాయి.

**ప్రత్యేక అంశము: దేవుని పేర్లు, డి, (Special Topic: Names For Deity, D.)**

**ప్రత్యేక అంశము: నిరంతరము (గ్రీకు భాషీయము) (SPECIAL TOPIC: FOREVER (Greek idiom)**

**ప్రత్యేక అంశము: నిరంతరము ('ఓలమ్) (SPECIAL TOPIC: FOREVER ('*olam*)**

**15:8 "దేవుని మహిమనుండియు ఆయన శక్తినుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున"** ఇది దేవుని సన్నిధిని గురించిన పా.ని. యొక్క సహజ వివరణ (చూ. నిర్గ. 19:18; 40:34; 1 రాజులు 8:10-11; 2 దిన. 5:13-14; యెషయా 6:4). నిర్గమములో దేవుని సన్నధినికి మారుగా నిలచిన షెకీనా మహిమామేఘాన్ని ఇది సూచిస్తున్నది. అయితే ఈ పాత్రలతో ఉన్న సందర్భానుచిత సంబంధాన్ని బట్టి ఇది దేవుని పిల్లలు దేవునికి చేసే ప్రార్థనలను ప్రదర్శించే అధికమైన పొగను సూచిస్తున్నది.

[**ప్రత్యేక అంశము: మహిమ (కబోద్, పా.ని.) (SPECIAL TOPIC: GLORY (*Kabod*, OT)**]

▣ **"ఆ యేడుగురు దూతలయొద్ద ఉన్న యేడు తెగుళ్లు సమాప్తియగువరకు ఆలయమందు ఎవడును ప్రవేశింపజాలక పోయెను"** ఒకసారి దేవునికి కోపము వస్తే అది ఆగదు అనే అర్థాన్ని ఇది కలిగి ఉన్నట్లుంది. ఈ కోపాన్ని ప్రక. 16:9 మరియు 11 లతో సరిపెట్టి చూడలేము, అంటే దీని అర్ధము ఇప్పటికి విమోచనే గురిగా ఉంది, పాత్రలలో సయితము పతనమైన మానవుడు, దేవుని స్వరూపములో చేయబడిన మానవుడు, మారుమనస్సు పొంది, దేవుని వైపు తిరుగుతాడనే ఆశ ఇంకా ఉంది!

## ప్రకటన 16

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:1**

**1మరియు మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని.**

**16:1 "ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని"** ఇది స్వయాన దేవుని స్వరముగా ఉంటుందని ప్రక. 15:8 చెపుతూవుంది. ఈ చివరి దూతల సమూహాలు దేవుని భూమిని నాశనము చేయుటకు పూర్తి అధికారము కలిగి ఉన్నారు. పా.ని. లోని మరణదూత మరియు నాశనదూత దేవుని పరిచారకులే గాని, సాతాను పరిచారకులు కారు.

▣ **"మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడని"** అవిశ్వాస జనాంగము మీద దేవుని తీర్పుకు ఇది ఒక పా.ని. చిహ్నము (చూ. కీర్త. 79:6; యిర్మీయా 10:25; యెహె. 22:31; జఫన్యా 3:8). ఈ సందర్భములో ఈ పదము అవిశ్వాసుల మీద దేవుని కోపాన్ని తెలియజేయడానికి ఉపయోగింపబడింది (ప్రక. 7:14 లోని నోట్స్ చూడుము, చూ. ప్రక. 16:1,2,3,4,8,10,12,17) ఎందుకంటే

1. వారి దేవదూషణ (చూ. ప్రక. 16:9)
2. విశ్వాసులను శ్రమపెట్టేవారు (చూ. ప్రక. 16:6)
3. మారు మనస్సు పొందనొల్లని వారి కఠిన హృదయాలు (చూ. 9:20-21; 16:9-12)

"దేవుని ఉగ్రత" కొరకు ప్రక. 7:14 లో ఇవ్వబడిన పూర్తి నోట్స్ చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:2**

**2అంతట మొదటి దూత వెలుపలికి వచ్చి తన పాత్రను భూమిమీద కుమ్మరింపగా ఆ క్రూరమృగముయొక్క ముద్రగలవారికిని దాని ప్రతిమకు నమస్కారముచేయువారికిని బాధకరమైన చెడ్డ పుండు పుట్టెను.**

**16:2** "ఈ మొదటి పాత్ర దాదాపు ఐగుప్తు యొక్క తెగులువలె ఉంది (చూ. నిర్గ. 9:10-11). కొంతమంది దీనిని మోషే యొక్క నిబంధన పునరుద్ధరణ లోని శాపము మరియు ఆశీర్వాదములు ఉన్న ద్వితీ. 28:35 కు సంబంధించినదిగా చూశారు. ఐగుప్తు తెగులు వలె ఈ తెగులు అవిశ్వాసులకు ప్రభావితమైనాయి అని గుర్తించుకోవాలి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:3**

**[3]రెండవ దూత తన పాత్రను సముద్రములో కుమ్మరింపగా సముద్రము పీనుగ రక్తము వంటిదాయెను. అందు వలన సముద్రములో ఉన్న జీవజంతువులన్నియు చచ్చెను.**

**16:3-4** రెండవ మరియు మూడవ పాత్రలు రెండవ మరియు మూడవ బూరలకు సమానముగా ఉన్నాయి (చూ. ప్రక. 8:8-11) అలాగే ఇవి నిర్గ. 7:17-21; కీర్త. 78:44 లోని నిర్గమము యొక్క తెగులును ప్రతిబింబిస్తున్నాయి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:4-7**

**[4]మూడవ దూత తన పాత్రను నదులలోను జలధారలలోను కుమ్మరింపగా అవి రక్తమాయెను. [5]అప్పుడు వర్తమాన భూతకాలములలో ఉండు పవిత్రుడా, పరిశుద్ధుల రక్తమును ప్రవక్తల రక్తముమ వారు కార్చినందుకు తీర్పుతీర్చి వారికి రక్తము త్రాగనిచ్చితివి; [6]దీనికి వారు పాత్రులే. నీవు ఈలాగు తీర్పుతీర్చితివి గనుక నీవు న్యాయవంతుడవని జలముల దేవదూత చెప్పగా వింటిని. [7]అందుకు అవును ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవని బలిపీఠము చెప్పుట వింటిని.**

**16:5 "జలముల దేవదూత"** ఇది బహుశా I ఈనోకు 66:2 లోని నిబంధనల మధ్యకాల యూదా అంత్యకాలసాహిత్య పదజాలమును ప్రతిబింబిస్తున్నది. ప్రకటన గ్రంధములో గాలికి ప్రతినిధిగా ఉన్న దూత (ప్రక. 7:1) మరియు అగ్నికి ప్రతినిధి అయిన దూత (ప్రక. 14:8) ఉన్నందున జలములకు ప్రతినిధి అయిన దూతను చూడడము అజహజమేమి కాదు. నిబంధనల మధ్యకాల అంత్యకాల సాహిత్యాలల దూతల మధ్యర్తత్వము, క్రియలు సర్వసహజమని మళ్ళీ చూస్తున్నాము. ప్రకటన గ్రంధాన్ని మనము మన అంత్యకాల ఆధునిక ప్రాశ్చాత్య మతపరమైన సిద్ధాంత పద్ధతుల ద్వారా కాకుండా దాన్ని సొంత సాహిత్య ప్రక్రియ, దాని కాలపు వెలుగులో విశ్లేషించుకోవాలి.

▣ **"నీవు న్యాయవంతుడవని"** ఇది ద్వితీ. 32 లోని మోషే కీర్తనను (ప్రత్యేకించి ప్రక. 16:5) లేక కీర్త. 119:137 ను కూడా సూచిస్తున్నది.

▣ **"వర్తమాన భూతకాలములలో ఉండు"** ప్రక. 1:4,8; 4:8 లలో భౌష్యత్తు అంశము <u>లేకపోవడాన్ని</u> గమనించండి, ఎంకంటే ఇంక భౌష్యత్తు కాలము <u>లేదు</u> (ప్రక. 11:17 లోని పూర్తి నోట్స్ చూడుము). ఇదే ముగింపు! ఇది ఉద్దేశ్యపూర్వకమైంది; ప్రక. 1:4 లోని మూడింతలుగా చెప్పబడిన హోదాను గమనించండి. ఇక సమయము లేదు! అంతము (అది., పరౌసియా) కేవలము ప్రకటన 19 లో మాత్రమే కాకుండా, ప్రకటన గ్రంధములో అనేక సార్లు చెప్పబడింది. ముద్రలు, బూరలు, పాత్రలుల లోని ప్రతిది రెండవ రాకడ మరియు ఉచ్చమావస్థలతోనే ముగింపబడ్డాయి. ఇందుచేతనే నేను ప్రకటన గ్రంధము విశ్లేషణ కొరకు పునరావృత్తి సిద్ధాంతము సరైనదని భావిస్తున్నది.

**16:6 "పరిశుద్ధులు"** <u>ప్రత్యేక అంశము: పరిశుద్ధులు (SPECIAL TOPIC: SAINTS)</u> చూడుము.

▣ **"ప్రవక్తలు"** పా.ని. ప్రవనాల కొరకు ఈ కిందివి చూడుము:

**ప్రత్యేక అంశము: ప్రవచనాలు (పా.ని.) (SPECIAL TOPIC: PROPHECY (OT)**

**ప్రత్యేక అంశము: ప్రవచనాలు (క్రొ.ని) (SPECIAL TOPIC: PROPHECY (NT)**

**16:7 "బలిపీఠము చెప్పుట వింటిని"** ప్రక. 9:13లో బలిపీఠము యొక్క కొమ్ములు ఇప్పటికే మాట్లాడి ఉన్నాయి. ఇది (1) బలపీఠము క్రింద ఉన్న ఆత్మలు (చూ. ప్రక. 6:9; 14:18) లేక (2) దేవుని పిల్లల యొక్క ప్రార్థనలును సూచించునట్లు కనిపిస్తున్నది (చూ. ప్రక. 8:3-5). ఇది బహుశా చిత్రీకరణ ఉద్ఘాటన మాత్రమే కావచ్చు.

▣ **"ప్రభువా, దేవా, సర్వాధికారీ"** ప్రక. 1:8 మరియు 15:3బి లోని నోట్స్ చూడుము

▣ **"నీ తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవని"** ఇది బహుశా కీర్త. 19:9; 119:137 లకు సూచితముగా ఉంది. క్రైస్తవుల పట్ల జరుగుతున్న ఘోర హింసల మధ్య ఇది ఒక సహాయక జ్ఞాపకము (చూ. ప్రక. 15:4 మరియు 19:2). ఒక రోజుకు దేవుడు అన్ని సరి చేస్తాడు!

| ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:8-9 |
|---|
| **[8]నాలుగవ దూత తన పాత్రను సూర్యుని మీద కుమ్మరింపగా మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను. [9]కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి, యీ తెగుళ్ల మీద అధికారముగల దేవుని నామమును దూషించిరి గాని, ఆయనను మహిమ పరచునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు.** |

**16:8** ఈ నాల్గవ పాత్ర ప్రక. 6:12 లోని ఆరవ ముద్రకు సమానముగా ఉంది, అలాగే ప్రక. 8:12 లోని నాల్గవ బూరకు సమానముగా ఉంది.

▣ **"మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను"** కీర్త. 19:1-6లో వలె సూర్యుడు మానవీకరణ చేయబడ్డాడు. దేవుడు ఆకాశ మండలాలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు (చూ. ఆ.కా. 1:14-19). అవి దేవుళ్ళు కారు. అవి కేవలము వార్తావహులుగా (ప్రకృతి బయలుపాటు) మరియు ఋతువుల కాలనికి గుర్తులుగా ఉన్నాయి అంతే (ఆరాధనకు).

**ప్రత్యేక అంశము: అగ్ని (SPECIAL TOPIC: FIRE)**

**16:9 "ఆయనను మహిమ పరచునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు"** ముద్రలు మరియు బూరలలోని దేవుని ఉగ్రత యొక్క ఉద్దేశ్యము విమోచన (చూ. ప్రక. 9:20-21; 14:6-7, 16:9,11), ఎంత కఠినముగా, తిరుగుబాటుచేస్తున్నా, మానవాళి మారుమనస్సు పొందడానికి ఇష్టపడడు. పాత్రలలో మారుమనస్సు పొందడానికి సమయము అయిపోయింది; మిగిలి ఉన్నది కేవలము తీర్పు మాత్రమే.

**ప్రత్యేక అంశము: మారుమనస్సు (క్రొ.ని) (Special Topic: Repentance (NT)**

| ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:10-11 |
|---|
| **[10]అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా, దాని రాజ్యము చీకటి కమ్మెను; మనుష్యులు తమకు కలిగిన వేదననుబట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి. [11]తమకు కలిగిన వేదనలను బట్టియు పుండ్లను** |

**బట్టియు పరలోకమందున్న దేవుని దూషించిరి గాని తమ క్రియలను మాని మారు మనస్సు పొందినవారు కారు.**

**16:10 "అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా"** ప్రక. 11:7 లో సాతాను సింహాసనము క్రూరమృగానికి ఇవ్వబడింది. వాని బలము ప్రక. 13:2 సగంలో చెప్పబడింది. బహుశా ఇది తన అంత్యకాలంలో ముఖ్యపట్టణం, ఒక ప్రభుత్వ ప్రపంచాన్ని సూచిస్తున్నట్లుంది.

▣ **"దాని రాజ్యము"** సాతాను దేవునిని వ్యంగ్యానుకరణ చేస్తున్నది. దేవునికి రాజ్యముంది కాబట్టి సాతాను కూడా ఒక రాజ్యాన్ని కలిగింది. మిగిలిన ఈ అధ్యాయాలన్నిటిలో క్రీస్తులోని దేవుని పరిచర్య దుష్టుని త్రియేకత్వము ద్వారా వ్యంగ్యానుకరణము చేయబడింది. క్రూరమృగము ద్వారా సాతాను రాజ్యము విశ్వవ్యాప్తమై ఉంది (చూ. ప్రక. 13:14-17).

▣ **"చీకటి కమ్మెను"** ఐగుప్తు తెగులకు ఇది మరొక ఉదాహరణ (చూ. నిర్గ. 10:21-23). దేవుడు వెలుగును తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు (చూ. ప్రక. 8:12; 9:2; ఆ.కా. 1:5,14-18).

**16:11 "పరలోకమందున్న దేవుని దూషించిరి"** ఈ అవిశ్వాసులు వారి బాధ ఎందుకు వచ్చిందో, దానికి కారణమేమిలో గుర్తించారు, అయితే మారుమనస్సు పొంది క్రీస్తు వైపుకు తిరగలేదు! ఐగుప్తు మీదికి పంపబడిన తెగులు ఐగుప్తు అబద్ధ దేవతలను బయటపెట్టి, ఐగుప్తీయులు ఇశ్రాయేలీ దేవుణ్ని నమ్మేందుకు కారణమైనాయి. ద్వితీయోపదేశ కాండము 27-28 లోని "శాపము" అవిశ్వాస యూదులను విశ్వాసము మరియు విధేయతకు పునర్నించడానికి పంపబడ్డాయి. న్యాయతీర్పుకు విమోచనే ఉద్దేశ్యమై ఉంటుంది (చివరి దానికి తప్ప)!

"పరలోక దేవుడు" అనే బిరుదు ముందు ప్రక. 11:13లో ఉపయోగింపబడింది. ఇది బబులోను మరియు పారసీకుల దేవుళ్ళకు దానియేలు ఉపయోగించిన బిరుదును ప్రతిబింబింపచేస్తున్నది (చూ. దాని. 2:18, www.freebiblecommentary.org నందు దానియేలు గ్రంథము మీద నేను ఇచ్చిన వ్యాఖ్యానము చూడండి.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:12-16**

**[12]ఆరవ దూత తన పాత్రను యూఫ్రటీసు అను మహానది మీద కుమ్మరింపగా తూర్పునుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు యెండి పోయెను. [13]మరియు ఆ ఘటసర్పము నోట నుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ ప్రవక్త నోటనుండియు కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు బయలువెడలగా చూచితిని. [14]అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే; అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్లి [15]హెబ్రీభాషలో హార్ మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను. [16]ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడు కొనువాడు ధన్యుడు.**

**16:12 "ఆరవ దూత తన పాత్రను యూఫ్రటీసు అను మహానది మీద కుమ్మరింపగా"** ఈ నది మానవులన హింసించుటకు దయ్యాపు గణ సైన్యాలు దాన్ని హద్దులను దాటుతున్నప్పుడు ఈ నది ప్రక. 9:13-19 లో చెప్పబడింది. యూఫ్రటీస్ వాగ్దానదేశము యొక్క ఉత్తర సరిహద్దులో మరియు రోమా సాంమ్రాజ్య ఆవలి హద్దులలో పుట్టుతున్నది. ఈ సాదృశ్యపరమైన దయ్యాల సైన్యానికి పార్థియను కల్వరి చారిత్రిక ఆధారముకాగల అవకాశముంది.

▣ **"దాని నీళ్లు యెండి పోయెను"** తరచూ పా.ని. నీళ్ళు ఎండిపోవడమనేది దేవుని కార్యమైనట్లు కనిపిస్తుంది, ఈ కింది వాటిని చూడుము

1. ఎర్రసముద్రము (చూ. నిర్గ. 14:21)
2. యొర్దాను నది (యెహో. 3:17)
3. ప్రవచనా సాహిత్యములో అనేక ఉదాహరణలు (చూ. 11:15-16; 44:27; యిర్మియా 51:36; జకర్యా 10:11)

ఈ భౌతిక క్రియలు దేవుడు అంత్యకాల ఘర్షణలను చరమావస్థ యొక్క చిహ్నాలుగా ఉంచాడు. ఇది సిద్ధాంతపరంగా 2 థెస్స. 2:6-7 కు "ఏది / ఎవరు అడ్డగిస్తున్నారు" సమానమై ఉంది.

[ప్రత్యేక అంశము: నీళ్ళు (Special Topic: Waters)]

▣ **"తూర్పునుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు"** ప్రక. 16:12లోని "తూర్పు రాజులు" లా ప్రక. 16:14 లో ఉన్న రాజులకు ఎలా సంబంధించి ఉన్నారో అనేదాని మీద అనేక తర్కణలు ఉన్నాయి:

1. వారందరూ ఒక్కటే
2. వారు ఒకరికొకరు శత్రువులు (నీరో రెడివివస్ పురాణము మరియు పార్థియన్ సైన్యము)
3. తూర్పు రాజులు దేవుని యొక్క సైన్యానికి సూచనగా ఉన్నారు

ఆదే అయితే, బబులోను నుండి తన ప్రజలకు దేవుని పిలుపును ఇది సూచిస్తున్నది (చూ. యెషయా 41:2,25; 45:1-3; 46:11). సందర్భాన్ని బట్టి క్రూరమృగము మీద దాడి చేయడానికి ఈ తూర్పు రాజులు దేవుని పనిముట్లు వలె ఉండే అవకాశము కూడా కలదు (అది., రోము మీద పార్థియన్స్ చేసిన దాడి యొక్క చారిత్రిక ఉదాహరణగా ఉంది). ఏదిఏమైనా, ప్రక. 16:14 మరియు 19, 20 అధ్యాయాలు ఇక్కడ దేవునికి విరోధముగా ఏకమైన ఒకేఒక మానవ సైన్యము ఉందని తెలుపుతూ ఉన్నాయి (చూ. కీర్త. 2; యిర్మియా 25:15-26).

**16:13 "ఘటసర్పము. . . క్రూరమృగము. . . అబద్ధ ప్రవక్త"** రెండవ క్యూరమృగము (చూ. ప్రక. 13:11) "అబద్ధప్రవక్త" అని పిలువబడడము మొదటిసారి. అయితే ఇది మొదలు ప్రతిసారి దీని పేరును బట్టి ఆయన సూచించబడుతాడు (చూ. ప్రక. 16:13; 19:20; 21:10).

ఈ మూడు సాతానుని త్రియేకత్వముగా సూచించబడ్డారు, ఇవి రెండు స్థాయిలలో ఓడింపబడ్డాయి: మెగిదో లోయలో రెండు క్యూరమృగాలు (చూ. ప్రక. 16:12-16) మరియు సాతాను క్రీస్తు యొక్క భూపరిపాలన ముగింపులో (చూ. ప్రక. 20:7-10).

▣ **"కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు"** క్రొ.ని. సువార్తలలో ఉపయోగింపబడిన "అపవిత్రత" దయ్యాలను సూచిస్తున్నది. అవి ఎందుకు కప్పలుగా చెప్పబడ్డాయో చాలా వివాదాస్పదమైంది:

1. ఐగుప్తీయుల తెగులుకు ఇది మరొక సూచకము (చూ. నిర్గ. 8:6)
2. జరోస్ట్రియనిజములో కప్పలు అంతిమ దుష్టునికి చిహ్నాముగా చెప్పబడింది
3. అవి అపవిత్రమైన జంతువులుగా సూచించబడ్డాయి (చూ. లేవీ. 11:10,31)

[ప్రత్యేక అంశము: దయ్యాల సమూహాలు (అపవిత్రాత్మలు) (SPECIAL TOPIC: THE DEMONIC (UNCLEAN SPIRITS)]

**16:14 "అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే"** ఈ సూచనలు మరియు గుర్తులు అవిశ్వాసులందరిని దోవతప్పించాయి కానీ దేవుని పిల్లలను ఏమీ చేయలేకపోయాయి (చూ. ప్రక. 13:13; మత్తయి 24:24; మార్కు 13:22; 2 థెస్స. 2:9-11). ఈ చివరి సాహిత్య భాగము (పాత్రలు) దేవుని పిల్లలకు ఏమి అవుతుంది మరియు భూమిని స్వతంత్రించుకొన్న వారికి ఏమవుతుంది అని పోల్చి చెప్పుతున్నది.

క్రీస్తు భూమి మీదకి సమాధానము తెచ్చుటకు సత్యము, నీతి, కనికరము ఉన్న పదాలు మాట్లాడాడు కానీ దయ్యపు ఆత్మలుగల కప్ప అబద్దము మాట్లాడి, యుద్దము కొరకు జనాలను సమకూర్చింది.

▣ **"యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్లి"** ఇది కీర్త. 2:2 నకు సూచకముగా ఉండి, ప్రకటనలోని చివరి అధ్యాయాలకు ఊహాభావాన్ని నిర్మిస్తున్నది.

▣ **"దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట. . . పోగుచేయవలెనని"** అంత్యకాల యుద్దము యొక్క వివరణ ప్రక. 6:2-8; 11:7-17; 16:14; 19:19 మరియు 20:8 వచనాలలో కనిపిస్తుంది. అనేక కోణాలలో ఇవన్ని కూడా ఒక్క యుద్ధాన్నిసూచించే అవకాశము కలదు (అది., సమాతంరత్వము).

**16:15** ఈ బ్రాకెట్టులోని వచనము క్రీస్తు మాటలను కలిగి ఉంది, ఇవి దేవుని ప్రజలను ప్రోత్సహించుటకు మరియు హెచ్చరించుటకు నడుమవేయు చున్నది. ఇది విశ్వాసులకు ఉన్న ఏడు ధన్యతలలో మూడవది (చూ. ప్రక. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14).

▣ **"నేను దొంగవలె వచ్చుచున్నాను"** ఈ యేసు పదాలు (చూ. మత్తయి 24:43-44; లూకా 12:39-40) ప్రక. 3:3 లో ఇంతకు మునుపు ఉపయోగించబడ్డాయి మరియు 1 థెస్స. 5:2 మరియు 2 పేతురు 3:10 లలో సూచించబడ్డాయి. ఇది ఏ సమయానైనా, అకస్మాత్తుగా పరవశములో తీర్పుకు కొరకు క్రీస్తు రాకడను (రెండవ రాకడ) సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది.

**ప్రత్యేక అంశము: రెండవ రాకడ (SPECIAL TOPIC: THE SECOND COMING)**

▣ **"మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడు కొనువాడు ధన్యుడు"** నమ్మకమైన విశ్వాసులకు ఇవ్వబడిన ఏడు ధన్యతలలో ఇది మూడవది (చూ. ప్రక. 1:3;14:13; 16:15; 19:9; 20:6; 22:7,14). ఇది దాదాపు చూడడానికి మార్కు 13:33-37; లూకా 12:37 ఉన్న అంత్యాకాల హెచ్చరిక యొక్క క్లుప్త సంగ్రములా ఉంది. ఒకవేళ ఈ హింసాకాలము కంటె ముందు సంఘు రహస్య పారవశ్య సిద్ధాంతము నొక్కి చెప్పబడితే, ఈ వచనానికి ఈ వచనానికి ప్రాధాన్యత ఉండదు. అప్పుడు యేసు ఎవరితో మాట్లాడుతున్నట్లు? www.freebiblecommentary.org ఆన్ లైన్ నందు మత్తయి 24:37-42 చూడుము.

▣ **"తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో"** ఇది ప్రక. 3:18 వచనానికి ఒక సూచితము కావచ్చు. పా.ని. లో దిసమొల ఒక తీర్పుకు చిహ్నముగా ఉపయోగింపబడింది (చూ. యెహె. 23:29; హోషేయా 2:3; ఆమోసు 2:16; మీకా 1:8). ఏది ఏమైనా ఇది క్రైస్తవులు ఎవరైతే వారి కార్యాలను బట్టి, యేసు రెండవ రాకడ పట్ల విశ్వసభరితమైన జీవనశైలిని కలిగి లేకున్నారో వారిని సూచిస్తున్నదే కానీ రక్షణను పోగొట్టుకొనడాన్ని కాదు. యేసు ఒక న్యాయాధిపతి, విజయశీలుడుగా వస్తున్నాడు, ఈ విధానమే సరిగ్గా యూదులు మెస్సయ రాకడ పట్ల ఎదురుచూసింది, ఇది ప్రక. 19:11-16 లో వివరించబడింది.

**ప్రత్యేక అంశము: అవమానం (Special Topic: Shame)**

**16:16 "వారిని పోగుచేసెను"** ప్రక. 20:8 లో ఇది మళ్ళీ చెప్పబడింది.

| | |
|---|---|
| **ఎన్ ఎ ఎస్ బి** | **"హెబ్రీభాషలో ఇది హార్ మెగిద్దోను అని పిలువబడింది"** |
| **ఎస్ కె జె వి, ఎన్ జె బి** | **"హెబ్రీ భాషలో, హార్ మెగిద్దోను"** |

**ఎస్ ఆర్ ఎస్ వి** "హెబ్రీ భాషలో ఇది హార్ మెగిద్దోను అని పిలువబడింది"

**టి ఇ వి** "హెబ్రీ భాషలో ఇది హార్ మిగిద్దోను"

చాలా గ్రీకు చేతివ్రాతల ప్రతులలో ఇద పదము వివిధ విధాలుగా చెప్పబడింది. ఈ పేరును వివరించుటలో అనేక సిద్ధాంతాలు ఉన్నాయి (ఇది హెబ్రీ లేక గ్రీకు సాహిత్యాలో ఎక్కడా కనిపించలేదు).

1. ఇది "మెగిద్దోను పర్వతాన్ని" సూచిస్తున్నది, ఇది మనేసా కొండజాతి ప్రాంతములో ఒక పర్వతము మీ కట్టబడిని, ఉత్తర పట్టణము
2. ఇది "మెగిద్దోను పట్టణాన్ని" సూచిస్తున్నది, అయితే సమస్య ఏమిటంటే, ఇది ఈ పట్టణము యొక్క సరైన అక్షరగుణింతము కాదు.
3. ఇది యెషయా 14:13 లో ఉన్న "సభాపర్వతము" కు చేయబడిని తర్జుమా, ఇది సాతాను దాడి చేసిన దేవుని అంతిమ దేవుని పర్వతము.
4. ఇది వాగ్దానదేశానంతటిని సూచిస్తున్నది (చూ. యెహె. 38:8,20,21; 39:2,4,17 లో చెప్పబడిన "ఇశ్రాయేలు పర్వతము").
5. ఇది "ఫలాల పర్వతము" ను సూచిస్తున్నది, యెరూషలేముకు ఇది చిహ్నముగా ఉంది, అంత్యకాలములో మంచికి మరియు చెడుకు మధ్య జరగుతున్న ఈ యుద్ధాలన్నిటికి ఇదే ప్రదేశము (చూ. యావేలు ప్రవచనము)
6. "మెగిద్దో" అనే పదానికి మూల అర్థము "కత్తిరించుటకు లేక దాడిచేయుటకు", ఇది యిర్మీయా 51:25 లోని "నాశన పర్వతము" నకు సూచనగా ఉంది, ఇది రోము యొక్క నాశనానికి చిహ్నముగా ఉంది.

యోహాను బాగా ప్రసిద్ధిగాంచిన పట్టణాన్ని ఎన్నుకొన్నాడు, దీని అక్షరగుణంలో కొంత మార్పు ఉంది (మెట్జర్ యొక్క *టెక్శ్యుల్ కామెంటరీ*, పే. 755 చూడుము). ఇది ప్రక. 7:5-8 లో వారి సాంకేతిక స్వభావాన్ని చూపడానికి పండ్రెండు జాతులు ఎలా సరికాని విధంగా వ్రాయబడిందో దానికి సమానంగా ఉంది. ఈ సాంకేతిక పరమైన విశ్లేషణ "హెబ్రీభాషలో" అనే పదప్రయోగములో ముందు ముందు కనిపిస్తుంది, ఇది ప్రక. 9:11లో ఉన్నట్లు సాంకేతకత్వాన్ని తెలియజేస్తుంది. యెజ్రెయేలీ లోయ లేక ఎజ్డ్రాయెనోను మైదానములో అనేక పా.ని. యుద్ధాలు జరిగినవి అనేది వాస్తవము (చూ. న్యాయా. 5:19-21; 2 రాజులు 9:27; 23:29-30; 2 దిన. 35:22; జకర్యా 12:11). ఈ మెసపొటేమియుల బలాల యొక్క దాడుల మార్గము చెడుకు ఒక సాంస్కృతిక చిహ్నంగా మారింది (చూ. యెషయా 14:31; యిర్మీయా 1:13-14; 4:6; 10:22; 46:20-24; 47:2-7; 50:3,9,41; 51:48; యెహె. 38:6,15; 39:2).

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 16:17-21

**17ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద కుమ్మరింపగా సమాప్తమైనదని చెప్పుచున్నయొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న సింహాసనము నుండి వచ్చెను. 18అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును పుట్టెను, పెద్ద భూకంపమును కలిగెను. మనుష్యులు భూమిమీద పుట్టినది మొదలుకొని అట్టి మహాభూకంపము కలుగలేదు, అది అంత గొ 19ప్రసిద్ధమైన మహాపట్టణము మూడు భాగములాయెను, అన్యజనుల పట్టణములు కూలిపోయెను, తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి. 20ప్రతి ద్వీపము పారిపోయెను, పర్వతములు కనబడక పోయెను. 21అయిదేసి మణుగుల బరువుగల పెద్దవడగండ్లు ఆకాశము నుండి మనుష్యులమీద పడెను; ఆ వడగండ్ల దెబ్బ మిక్కిలి గొప్పదైనందున మనుష్యులు ఆ దెబ్బనుబట్టి దేవుని దూషించిరి.**

**16:17 "ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద కుమ్మరింపగా"** ఇది బహుశా ఎఫెసీ. 2:2 లోవలె సాతాను రాజ్యాన్ని సూచిస్తుండవచ్చు. భూమి పైనున్న వాయువు బహుశా మొదటి శతాబ్ద ప్రాంపంచికము దుష్టుని మండలముగా పరిగణించి ఉండచ్చు. దుష్టునితో యుద్ధము పూర్తి అయింది (చూ. ప్రక. 16:17సి-21).

**16:18** ఈ ఊహాభావము ప్రకటన గ్రంధములో అనేక సార్లు ఉపయోగింపబడింది (చూ. ప్రక. 4:5; 8:5; 11:19; 16:18).

**16:19 "మహాపట్టణము"** ప్రక. 11:8 బట్టి కొంతమంది దీనిని యెరూషలేముకు సూచకముగా చూశారు. ఏది ఏమైనా, ప్రక. 11:8 కూడా రోముకు చిహ్నముగా ఉందని నేననుకొంటున్నాను (చూ. ప్రక. 11:8; 16:19; 17:18; 18:10,18-19,21). రోము బబులోను యొక్క గొప్ప వేశ్యగా వివరించబడింది (చూ. ప్రక. 14:8) ఇది దేవరహిత సమాజానికి ఒక పురాతన స్థానముగా ఉండేది. యోహాను రోజులలో రోము సంఘాలను హించిస్తున్న చక్రవర్తి మతవిధాన కేంద్రముగా ఉండేది. అంత్యకాల సమయములోని క్రీస్తువిరోధికి బహుశా వేరొక ప్రాంపంచిక పట్టణము ఉండేది. యోహాను ఇంకా ప్రక. 17-18 అధ్యాయాలలోని పతనమైన మానవుని, దేవుని విరోధ ప్రభుత్వము యొక్క స్థాన నాశనాన్ని వివరిస్తున్నాడు.

▣ **"మూడు భాగములాయెను"** ఇది యెహెజ్కేలు 5 లోని దర్శనము యొక్క సూచన అయ్యే అవకాశముంది, ఇక్కడ ఇది ఘోరపరాజయాన్ని తెలియజేసి ఉంది.

▣ **"అన్యజనుల పట్టణములు కూలిపోయెను"** ఇది మన దేవునితో మరియు ఆయన క్రీస్తుతో పతనమైన మానవ ప్రభుత్వాల అసమర్ధమైన అనుబంధాన్ని తెలయిజేస్తున్నది (చూ. కీర్తన 2). ప్రక. 10:11 లోని నోట్ చూడుము.

▣ **"మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి"** "దేవుడు జ్ఞాపకము చేసికొనెను" అనే పదము తరచూ దేవుని యొక్క తీర్పుకు చిహ్నముగా ఉంది (చూ. ప్రక. 18:5; 19:15). ఈ పాత్రను యొక్క తీర్పు ప్రక. 14:10లో చెప్పబడింది.

▣ **"తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను"** మధ్యపానము దేవుని న్యాయతీర్పు కొరకు పా.ని. సాదృశ్యముగా ఉంది (చూ. కీర్త. 60:3; 75:8; యెషయా 51:17,22; యిర్మీయా 25:15-16, 27:28).
"ఉగ్రత" అనేది *ఓర్జ్* పదము. ప్రక. 7:14 లోని పూర్తి నోట్స్ చూడుము.

**ప్రత్యేక అంశము: ద్రాక్షరసము మరియు మధ్యపానీయము (Special Topic: Wine and Strong Drink)**

**ప్రత్యేక అంశము: శ్రమ (Speical Topic: Tribulation)**

**16:20 "ప్రతి ద్వీపము పారిపోయెను"** ఇది ఆరవ ముద్ర లాగే ఉంది (చూ. ప్రక. 6:14).

▣ **"పర్వతములు కనబడక పోయెను"** ఇవి అంత్యకాల సంఘటన జలప్రళయము కొరకు పా.ని. సాంకేతిక పదబంధాలు (చూ. కీర్త. 97:5; మీకా 1:4; నెహెమ్యా 1:5).

**16:21 "పెద్దవడగండ్లు"** వడగండ్లు ఎప్పుడూ దేవుని న్యాయతీర్పుకు గుర్తులు (చూ. యెహో. 10:11; యెషయా 28:2). ఐగుప్తీయుల తెగులు ఇది మరొక సూచకము కాగల వీలుంది (చూ. నిర్గ. 9:23-24). యెహె. 38:22 లో వడగండ్లు అంత్యకాల దేవుని విరోధులకు ఉపయోగింపబడ్డాయి. వండగండ్ల బరువులు వేర్వేరుగా ఉంటాయి.

▣ **"అయిదేసి మణుగుల బరువుగల"** ఉన్నది ఉన్నట్లు తీసికొంటే, ఇది "ఒక తలాంతు బరువు". పురాతన తూర్పు ప్రాంతాలలో "తలాంతుల" బరువు 45 నుండి 138 పౌండ్ల వరకు ఉండేది. వాటి సరైన బరువు తెలియదు, అయితే ఇవి చెప్పబడిన బరువులు చూస్తే, అవి నాశనము మరియు చంపేంత బరువు కలిగి ఉన్నట్లున్నాయి.

**ప్రత్యేక అంశము: ఎ ఎన్ ఇ బరువులు మరియు తూకాలు (Special Topic: ANE Weights and Volumes)**

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. "సముద్ర స్పటికము" దేనికి సూచనగా ఉంది?
2. దేవుడు యోహానుకు పరలోక ఆలయ దర్శనాన్ని ఎందుకు ఇచ్చాడు?
3. ముద్రలు, బూరలు, పాత్రలు మరియు ఐగుప్తు తెగుల మధ్య ఉన్న పోలికలను పట్టిక చేయండి.
4. ప్రక. 16:12 లోని తూర్పు రాజులు ప్రక. 16:14 లోని భూదిగంతముల రాజులుకు ఎలా సంబంధించి ఉన్నారు?
5. ఆర్ మెగిద్దోను ఏమిటి లేక ఎక్కడ ఉంది? (ప్రక. 16:16)
6. "మహా పట్టణము" దేనిని సూచిస్తున్నది? (ప్రక. 16:19)

# ప్రకటన 17-18

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| మహావేశ్య మరియు క్రూరమృగము | ధూమ్రరక్తవర్ణపు స్త్రీ మరియు ధూమ్రరక్త వర్ణపు మృగము | బబులోను పతనము | ప్రసిద్ధికెక్కిన వ్యభిచారి | మహా వేశ్య |
| 17:1-6ఎ | 17:1-6 | 17:1-6ఎ | 17:1-2 | 17:1-7 |
| | స్త్రీ మరియు క్రూరమృగము యొక్క అర్థము | | 17:3-6ఎ | |
| 17:6బి-14 | | 17:6బి-8 | 17:6బి-8 | |
| | 17:7-18 | | | క్రూరమృగము మరియు వేశ్య యొక్క ప్రతీకవాదం |
| | | | | 17:8 |
| | | 17:9-14 | 17:9-11 | 17:9-11 |
| | | | 17:12-14 | 17:12-14 |
| 17:15-18 | | 17:15-18 | 17:15-17 | 17:15-18 |
| | | | 17:18 | |
| బబులోను పతనము | మహాబబులోను పతనము | పతనమైన పట్టణము మీద విశాదగీతిక | బబులోను పతనము | బబులోను పతనాన్ని దేవదరూత ప్రకటించుట |
| 18:1-3 | 18:1-3 | 18:1-3 | 18:1-3 | 18:1-3 |
| | | | | దేవుని ప్రజలు పారిపోవుటకు పిలుపు |
| 18:4-8 | బబులోను పతానికి ప్రపంచము దుఖఃపడుల | 18:4-8 | 18:4-8 | 18:4-8 |
| 18:9-10 | 18:9-20 | 18:9-10 | 18:9-10 | 18:9-13 |
| | | | | 18:14 |
| | | | | 18:15-17ఎ |
| | | | 18:17బి-19 | 18:17బి-20 |
| | బబులోను పతనము యొక్క అంతిమత్వం | | 18:20 | |
| 18:21-19-4 | 18:21-24 | 18:21-24 | 18:21-24 | 18:21-24 |
| | | | 18:24-19:4 | |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలుగున్నవి.

## ప్రకటన 17:1-18:24 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ రెండ అధ్యాయాలు బబులోను నాశనము యొక్క వివరాలను విశదీకరిస్తున్నది, ఇది మునుపు ప్రక. 14:8 మరియు 16:19, అలాగే 18:2,21 లలో ప్రస్తావించబడి ఉంది. వీటిలో ప్రతి ఒక్కటి వేర్వేరు సాహిత్య విభాగాలలో కనిపిస్తుంది (12-14), మరియు (17-19). ఇది సమాతరత్వానికి లేక పునరావృత్తానికి మరొక ఉదాహరణ కావచ్చు.

B. ఈ రెండు అధ్యాయాలకు పా.ని. నేపథ్యము దేవతారహిత పూరాతన పట్టణాల పతనముపట్ల ప్రశంచుటకు వ్రాసిన అంతిమక్రియల విశాదగీతికలలో కనుగొనగలము:
    1. బబులోను (చూ. యెషయా 13,14,21 మరియు యిర్మియా 50:51)
    2. తైరు (చూ. యెషయా 23 మరియు యెహెజ్కేలు 26-28)
    3. నెనెవే (చూ. నెహూము)
    4. యెరూషలేము దుర్మార్గత (చూ. యెషయా 1:1-26; యెహె. 16:51-52)

C. దేవునికి విరోధమైన ఈ పతన ప్రాపంచిక విధానము కీర్తన 2, దానియేలు 2; 7; 9:24-27; మత్తయి 24: మార్కు 13; లూకా 21 మరియు 1 యోహాను 2:15-20 లలో ప్రదర్శించబడింది.

D. ప్రకటన యోహాను కాలములోని దేవుని విరోధ ప్రాపంచిక సాంమ్రాజ్యము, రోము పతనాన్ని వివరించడానికి పా.ని. అంతిమయాత్ర విషాదగీతికలను ఉపయోగించుకొంది. ఏదిఏమైనా, ఇదే స్వాతంత్రిక, గర్వముతోకూడిన, నాస్తికత్వ, దేవుని విరోధిక ప్రాపంచిక విధానాలు ప్రతి యుగములోను ఉన్నాయి (చూ. 1 యోహాను 2:18). ఇంకా ఇది అంతిమంగా తనకు తానే ఒక అంత్యకాల పరిపాలకుడు మరియు లోక సాంమ్రాజ్యమును ప్రదర్శిస్తున్నది (చూ. 2 థెస్సలొనీకయులకు 2). యోహాను యొక్క చివరి తరము యొక్క పాఠకులకు సహాయపడిన వివరాలు అంతిమ క్రీస్తు విరోధి చివరి రోజులలో మళ్లీ కనిపిస్తాడు అని గుర్తించింది. ప్రతియుగ తరము ప్రకటనను తమ సొంతరోజులకు అన్వయించుకోవడానికి ప్రయత్నించడమే సమస్యగా మారింది!

ఈ గ్రంధానికి మొదటి శతాబ్ధ, ప్రతి శతాబ్ధ మరియు చివరి శతాబ్ధ భక్తిశ్రద్ధలు ఉన్నాయి. వివరాల కొరకు బలవంత పెట్టుకోవడం ఏమంత మంచిది కాదు. వాటికి అర్ధాలున్నాయి (మొదటి శతాబ్ధ శ్రోతలకు), వాటికి మళ్ళీ అర్ధాలు వస్తాయి (చివరి శతాబ్ధ తరాలకు). అయితే విశ్వాసుల తరాల ఎక్కువ భాగానికి అవి అంతుచిక్కని మర్మాలు. ఏడు సాహిత్య భాగాల ప్రధాన సత్యాలను చెప్పుకోవడము మంచి. ఇవి అద్యంతకాలము పొంతనగలిగి ఉంటాయి! ఒకవేళ శ్రమపడిన విశ్వాస చివరి తరాలకు వివరాలు మరీ అక్షరాక్షరంగా మారితే వాటిని చెప్పడానికి విశ్లేషకుడు అవసరం కాబోడు!

E. విలియం హాండ్రిక్సన్, *మోర్ దాన్ కాంకెరర్స్* నందు ప్రకటన గ్రంధములోని ఏడు భాగాల సమాంతరత్వాలను ఉద్ఘాటించాడు (సి, పే. 10 చూడుము). అలా చేయడములో ఆయన విశ్వాసుల విరోధుల పతనాన్ని సమానమును నొక్కి చెప్పాడు (సాతాను; రెండు క్యూరమృగాలు; మరియు బబులోను, దేవునివిరోధి, క్రీస్తు విరోధి లోక విధానము). వాటి నాశనము వేరుగా నిర్వర్తించినప్పటికి (సాతాను, ప్రక. 20:7-10; రెండు క్యూరమృగాలు, ప్రక. 19:17-21; మరియు బబులోను, ప్రక. 18:1-19:4), అవి నిజానికి ముద్రలు, బూరలు మరియు పాత్రలు లాగా సమకాలీనాలు.

అన్ని విధాలుగా ఇది స్పష్టంగా ప్రక. 17-19 మరియు 20:22 లకు ముద్రలు (ప్రక. 4-7), బూరలు (ప్రక. 8-11), మరియు పాత్రలు (ప్రక. 15:16) విస్తరించిన ఒక ఆకర్షణీయమైన విశ్లేషన నిర్మాణ సమాంతరత్వాలు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 17:1-7**

**[1]ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురుదేవదూతలలో ఒకడువచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తార జలములమీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచె దను; [2]భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి. [3]అప్పుడతడు ఆత్మవశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవ దూషణ నామములతో నిండుకొని, యేడు తలలును పది కొమ్ములునుగల ఎఱ్ఱని మృగముమీద కూర్చుండిన యొక స్త్రీని చూచితిని [4]ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్రకార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తనచేత పట్టుకొనియుండెను. [5]దాని నొసట దాని పేరు ఈలాగు వ్రాయబడియుండెను మర్మము, వేశ్యలకును భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను. [6]మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసుయొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లియుండుట చూచితిని. నేను దాని చూచి బహుగా ఆశ్చర్యపడగా [7]ఆ దూత నాతో ఇట్లనెను నీవేల ఆశ్చర్యపడితివి? యీ స్త్రీనిగూర్చిన మర్మమును, ఏడు తలలును పది కొమ్ములును గలిగి దాని మోయుచున్న క్రూరమృగమునుగూర్చిన మర్మమును నేను నీకు తెలిపెదను.**

**17:1 "యేడుగురుదేవదూతలలో ఒకడు"** ఇదే విధంగా వేరొక దూత ప్రక. 21:9లో చెప్పబడింది. ప్రక. 17 మరియు 18ల మధ్య క్రమానుసారమైన సంబంధము మరియు ప్రక. 16 లోని పాత్రలు పోయబడుట

1. బహుశా ముందు తేదీ వేయబడిన పాత్రలు పోయబడుట కావచ్చు
2. పాత్రల యొక్క నాశన ఫలితాల మరికొంత ఇవ్వబడిన వివరణ కావచ్చు

▣ **"మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచెదను"** ఈ ఆత్మసంబంధ మరులుగొలిపే ఆమె ప్రక. 17:5లో "మహా బబులోను, వేశ్యల తల్లి," అని మరియు ప్రక. 18:10 లో "మహాపట్టణము, బబులోను" అని వివరించబడింది. మునుపటి అధ్యాయాల ప్రకారము ఈ హోదాలు ఈ కింద సంగ్రహముగా ఇవ్వబడిన పతన లోక విధానాన్ని సూచిస్తున్నది:

1. దానియేలు యొక్క బబులోను
2. దానియేలు యొక్క బైబిలు నిబంధనల మధ్య అంతియోకయ IV
3. దైవత్వాన్ని అరోపిస్తున్న యోహాను యొక్క రోమీయులు చక్రవర్తి

17వ. అధ్యాయంలోని విలాస ప్రలోభ శక్తి మరియు స్వార్థాలు 18వ. అధ్యాయం యొక్క వాణిజ్య బలానికి సరిపోతున్నది. పా.ని. మూడు పట్టణాలు వేశ్యలుగా పిలువబడ్డాయి.

1. యెషయా 23:15-16 లోని తైరు (ఫొనింషియా)
2. నెహూము 3:4 లోని నెనెవే (అసీరియ)
3. యెషయా 1:21; యెహె. 16:31,35; 23 లోని యెరూషలేము (ఫలాలు లేని యూదా).

▣ **"విస్తార జలములమీద కూర్చున్న"** దీని పా.ని. నేపధ్యము యిర్మియా 51:11-14, ఇది ఎఫ్రాటీసు మీద ఉన్న పురాతన బబులోను పట్టణాన్ని సూచిస్తున్నది (నెనెవే టిగ్రీస్ నది మీద ఉన్నట్లు). దీనిని విస్తారమైన మానవకల్పిత నీటిపారుదల మరియు వాణిస్యసరఫరా కాలువలు ఉన్నాయి. ఏది ఏమైనా, ప్రక. 17:15 వెలుగులో ఈ వచనము ఇది ఒక విశ్వవ్యాప్తిక రాజ్యముగా విశ్లేషించబడింది (చూ. దాని. 7:2,3).

**17:2**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"భూరాజులు ఎవరితోనైతే లైంగిక కార్యక్రమాలు చేశారో"** |
| **ఎస్ కె జె వి, ఎస్ ఆర్, ఎస్ వి** | **"ఎవరితో అయితే భూరాజులు వ్యభిచించారో"** |
| **టి ఇ వి** | **"భూరాజులు లైంగిక వ్యభిచారము నడిపారు"** |
| **ఎస్ జె బి** | **"ఎవరితే అయితే భూరాజులదరూ వారిలో వారు వ్యభిచరించారో"** |

ఈ వ్యభారాచానికి రెండు ప్రాథమిక కోణాలు ఉన్నాయి:

1. వాణిజ్యపరమైన సంబంధాలు (చూ. తైరు, యెషయా 23:13-18; మరియు నెనెవే, నహూము 3:4)
2. రాజకీయ సంబంధాలు, ఇవి పారవశ్య ఉత్సవాలలో అన్యుల యొక్క దేవుళ్ళ ఒప్పందాలు ఉంటాయి (చూ. యెషయా 1:21 మరియు యిర్మియా 3 లో యెరూషలేము కూడా వేశ్యగా పిలువబడింది)
3. రోమా చక్రవర్తిని దేవుడుగా ఆరాధించడము

▣ **"భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి"** ఇది యిర్మియా 51:7కు ఒక సూచితముగా ఉంది. ఇంకా ఇది ప్రక. 14:8లో కూడా పరిచయము చేయబడింది. "భూనివాసులు" అనే పదము ప్రకటన గ్రంధములో దేవుని నుండి వేరుగా పతనమైన మానవులు, అజ్ఞానలను తెలియజేస్తున్నది (చూ. ప్రక. 3:10; 6:10; 8:13; 11:10; 13:8,14; 17:8).

"మద్యపానము" తీర్పుకు చెప్పబడిన ఒక పా.ని. సాదృశ్యము (చూ. కీర్త. 75:6-8).

**17:3 "అప్పుడతడు ఆత్మవశుడనైన నన్ను. . . కొనిపోగా"** ఈ వచనము యోహాను దర్శనాలను పరిచయము చేయడానికి ఉపయోగించబడింది (చూ. ప్రక. 1:10; 4:2; 17:3; 21:10). చాలామంది వ్యాఖ్యానకులు ప్రకటన గ్రంధ నిర్మాణము మీద వారి అవగాహనను

ఈ దర్శనాల మీద ఆధారితం చేసికొన్నారు. గుర్తించుకోండి, అంత్యకాల సాహిత్యము ఉన్నతముగా ఉన్న సాహిత్యనిర్మాణము. విశ్లేషణలో నిర్మాణము ప్రాముఖ్యముగా మారింది.

▣ **"అరణ్యములోనికి"** ఇది బహుశా

1. ఒక సురక్షిత ప్రదేశానికి సాదృశ్యము కావచ్చు (చూ. ప్రక. 12:6,14, ఇక్కడ ఇది ఇశ్రాయేలీయుల అరణ్యసంచార కాలానికి ఒక ఉదాహరణగా ఇవ్వబడింది)
2. దుష్టుడు మరియు దయ్యాలసమూహాలు నివసించే స్థలము (అది., లేవీ. 16:8; 17:7)
3. యెషయా 21:1-10 లో ఉన్న పురాతన బబులోను పట్టణముకు ఒక సాదృశ్యము, ఇక్కడ ఇది తీర్పుకు సాదృశ్యముగా చెప్పబడింది.

యోహాను ఊహాభావము చాలా ధారావాహికము. ప్రక. 17:1 లో స్త్రీ అనేక జలముల మీద కూర్చుని ఉంది (యూఫ్రటీస్ నది), ప్రక. 17:3 ఆమె అరణ్యములో ఎర్రని మృగము మీద కూర్చుని ఉంది.

▣ **"ఎఱ్ఱని మృగముమీద కూర్చుండిన యొక స్త్రీని చూచితిని"** "ఎర్రని" అనే పదము ఈ కింది వాటిని సూచించవచ్చు

1. హత్య, చూ. ప్రక. 17:6-7
2. విలాసము, చూ. ప్రక. 18:12-16
3. సాతాను ఒక ఎర్ర మహాఘటసర్పము వలె, చూ. ప్రక. 12:3

ప్రక. 13:1-10లో క్రూరమృగము వివరముగా వర్ణించబడింది. ఇది అంత్యకాల క్రీస్తువిరోధిని సూచిస్తున్నది (చూ. దాని. 7:9-14; 9:24-27; 11:36-45; 2 థెస్సలోనీయులకు 2; 1 యోహాను 2:18).

▣ **"దేవ దూషణ నామములతో నిండుకొని"** ఇది ప్రక. 13:1,5-6 వచనాలకు సమానముగా ఉంది. ఈ నామములు చారిత్రాత్మకంగా రోమా చక్రవర్తుల స్వీయదైవీకరణకు సంబంధించి ఉన్నాయి. వారు తమంతట వారికి వారే "దైవము", "రక్షకుడు," "ప్రభువు." అనే పేర్లు పెట్టుకొన్నారు. క్రూరమృగము యొక్క అంతిమ గమ్యము ప్రపంచ అధికారము కాదు, కానీ సాతాను ప్రతినిధి లేక సాతాను మానవావతారము (చూ. దాని. 7:8,20; 8:11,25; 9:11,25; 9:36,37) వలె మత ఆరాధనగా ఉంది (బహుశా యెషయా 14:13-14 మరియు యెహె. 28:16-17లో ప్రదర్శించబడింది).

▣ **"యేడు తలలును పది కొమ్ములునుగల"** ఈ వర్ణన ఎర్ర మహాఘటసర్పము (చూ. ప్రక. 12:3) మరియు సముద్ర క్రూరమృగము (చూ. ప్రక. 13:1) లకు సమానముగా ఉంది. ఈ పోలిక ఈ దేవుని విరోధ వ్యక్తుల ఏకత్వములోని వైవిధ్యాలను చూపుటకు ఉద్దేశింపబడింది.

సంఖ్యాపరమైన ప్రతీకవాదంలో (1) ఏడు తలలు "సంపూర్ణ" జ్ఞానము లేక ఆఖరి అంత్యకాల ప్రపంచ నాయకునికి సంబంధించి ఉండగా (2) పది కొమ్ములు పరిపూర్ణ అధికారం లేక ప్రాపంచిక అధికారంకు సంబంధించి ఉంది (చూ. ప్రక. 17:7,9,12,16).

**17:4 "ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని"** ఈ రంగులు రాచరికాన్ని(ధూమవర్ణము) మరియు అవినీతి (రక్తవర్ణము) లేక నేరుగా విలాసము, సంపద మరియు ఐశ్వర్యాలకు ఒక సాదృశ్యముగా ఉన్నాయి (చూ. ప్రక. 18:12,16).

▣ **"బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడినదై"** ఇది భూసంబంధిత మరియు ఆత్మసంబంధిత అధికారము మరియు హోదాలకు ఒక చిహ్నముగా ఉంది (తైరు రాజు యొక్క గర్వము కొరకు ఒక ఏదోను పరమైన సాదృశ్యముగా యెహెజ్కేలు చేత ప్రయోగింపబడింది, చూ. యెహె. 28:13).

▣ **"సువర్ణ పాత్ర"** ఇది బబులోను పట్టణానికి ఒక సాదృశ్యముగా ఉంది (చూ. యిర్మీయా 51:7).

**17:5 "దాని నొసట దాని పేరు ఈలాగు వ్రాయబడియుండెను"** సెనాకా యొక్క కాంట్రవర్సీస్ 1:2 మరియు జెవెనాల్ యొక్క సాటైర్స్ 6:122-123, రోమా వేశ్యలు వారి పేరుగానీ లేక వారి యజమాని పేరుగాని ఉన్న దట్టీని వారి నొదుట మీద వేసికొనేవారని వ్రాసాయి. ఇది బహుశా యోహాను కాలములో లేక ప్రకటన గ్రంధము యొక్క సందర్భానికి ఇవ్వబడిన ఒక చారిత్రాత్మక ఉదాహరణ; ఇది బహుశా ఇంకా అవిశ్వాసుల నొసటన వేయబడిన ముద్రలకు ఒక ఉదాహరణగా కూడా ఉండచ్చు (చూ. ప్రక. 13:16-17; 14:9,11; 15:2; 16:2; 19:20; 20:4), ఇది దేవుడు విశ్వాసులకు వేసిన ముద్రలకు వ్యంగ్యానుకరణగా ఉంది (చూ. ప్రక. 7:2; 9:4).

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"ఒక మర్మము, 'మహా బబులోను' "** |
| **ఎస్ ఎ జె వి** | **"మర్మము, మహా బబులోను"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"రహస్యము: 'మహా బబులోను' "** |
| **టి ఇ వి** | **"ఒక రహస్య అర్థము: 'మహాబబులోను' "** |
| **ఎస్ జె బి** | **"ఒక పేరు, ఒక అతిరహస్య పేరు: 'మహా బబులోను"** |

"మర్మము" అనే ఈ పదము పేరులోని భాగమా లేక పేరు యొక్క సాంకేతిక స్వరూపాన్ని సూచిస్తున్నదా అనే దాని మీద కొంత అసమ్మతి ఉంది (చూ. ప్రక. 17:7). మొదటి నాగరకతకు బబులోను జన్మస్థలము, నిమ్రోడ్ (బాబేలు)తో ప్రారంభమైంది, ఇది ఆదికాండము 11 లో దేవునితో తిరుగుబాటు కొరకు ప్రారంభించబడి, చెదరగొట్ట బడింది. ఈ వాక్యమును బట్టి మరియు వాస్తవాన్ని బట్టి బబులోను దేవుని ప్రజలను (యూదా) పరదేశులుగా తీసికొని, చెడుకు ఒక పేరుగా మారి, ప్రపంచ సామ్రాజ్యాధిపత్యాన్ని వహించింది. యోహాను కాలములో ఈ శక్తి రోమాకు ఉండినది (చూ. 1 పేతురు 5:13).

**17:6 "**ఈ వచనము విశ్వాసుల యొక్క శ్రమలు మరియు హతసాక్ష్యులను గురించి మాట్లాడుతున్నది (చూ. ప్రక. 11:7; 13:7; దాని. 7:21).

▣ **"నేను దాని చూచి బహుగా ఆశ్చర్యపడగా"** దీనిని కె జె బి "గొప్ప ఆశ్చర్యముతో" అని తర్జుమా చేసింది అయితే ఎన్ కె జె వి "నేను గొప్ప దిగ్భ్రాంతితో ఆశ్చర్యపడ్డాను" అని తర్జుమా చేసింది. యోహాను ఆమెను ప్రశంశించ లేదు కానీ ఆమె కార్యాలకు ఆయన తీవ్రంగా ఆశ్చర్యపడ్డాడు. ఆమె హింసించుటకు మరియు దేవుని ప్రజలను చంపడానికి అనుమతిపొందినది (చూ. ప్రక. 13:5,7,15; 11:7).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 17:8-14**

**8 నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని యిప్పుడు లేదు; అయితే అది అగాధ జలములోనుండి పైకి వచ్చుటకును నాశనమునకు పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగముండెను గాని యిప్పుడు లేదు అయితే ముందుకు వచ్చునన్న సంగతి తెలిసికొని అశ్చర్యపడుదురు. 9 ఇందులో జ్ఞానముగల మనస్సు కనబడును. ఆ యేడు తలలు ఆ స్త్రీ కూర్చున్న యేడు కొండలు; 10 మరియు ఏడుగురు రాజులు కలరు; అయిదుగురు**

**కూలిపోయిరి, ఒకడున్నాడు, కడమవాడు ఇంకను రాలేదు, వచ్చినప్పుడు అతడు కొంచెము కాలముండవలెను. [11]ఉండినదియు ఇప్పుడు లేనిదియునైన యీ క్రూరమృగము ఆ యేడుగురితో పాటు ఒకడునైయుండి, తానే యెనిమిదవ రాజగుచు నాశనమునకు పోవును. [12]నీవు చూచిన ఆ పది కొమ్ములు పదిమంది రాజులు. వారిదివరకు రాజ్యమును పొందలేదు గాని యొకగడియ క్రూరమృగముతోకూడ రాజులవలె అధికారము పొందుదురు. [13]వీరు ఏకాభిప్రాయముగలవారై తమ బలమును అధికారమును ఆ మృగమునకు అప్పగింతురు. [14]వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను, తనతోకూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచ బడినవారై, నమ్మకమైనవారై యున్నందునను, ఆయన ఆ రాజులను జయించును.**

**17:8 "[8]నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని యిప్పుడు లేదు; అయితే. . . పోవుటకును సిద్ధముగా ఉన్నది"** ఈ వివరణా క్రమాలు తప్పిపోవడముతో విశ్లేషకుల మధ్యలో తొట్రిల్లపాటు బయలుదేరింది.

1. కొంతమంది దీనిని ఒక చారిత్రాత్మక భావముగా ప్రత్యేకించి ప్రసిద్ధుడైన నీరో చక్రవర్తి తిరుగురాకడకు సంబంధించినదిగా చూశారు.
2. మరికొంతమంది దానియేలు 2కు సంబంధించిన విశ్వసాంమ్రాజ్యాభివృద్ధి, అంత్యకాల లోకవిధానము యొక్క దేవునివిరోధి చరమావస్త వలె చూశారు.
3. కొంతమంది ప్రక. 13:3,12,14 ఉన్నట్లు మృగము యొక్క అంత్యకాల కార్యముగా చూశారారు, ఇది క్రీస్తు పరిచర్యకు సంబంధించి వ్యంగ్యానుకరణమగా ఉంది.
4. ఇది ప్రతియుగములో ఉండబోయే క్రీస్తువిరోధి అనే 1 యోహాను యొక్క అంశానికి సంబంధించినదిగా చూశారు, ఇది చివరి దినమున క్రీస్తువిరోధి చరమావస్తగా ఉంది (చూ. 1 యోహాను 2:18,22; 4:3; 2 యోహాను 7).

ఇది కూడా యెహోవా పేరుకు ఒక వ్యంగ్యానుకరణముగా ఉంది (చూ. ప్రక. 1:4,8).

▣ **"అగాధస్థలము"** ఇది అల్ఫా ప్రైవేటివ్ తో కలిసి "లోతు" పదానికి ఉన్న ఒక గ్రీకు పదము. మొదటి ఇది ప్రక. 9:1 మరియు 11:7లో చెప్పబడింది. ఇది దుష్టుని మరియు దయ్యాలకు సాదృశ్య నివాసముగా చెప్పబడింది. ప్రక. 9:1 లోని నోట్ చూడుము.

▣ **"జీవగ్రంథము"** ప్రక. 5:1 మరియు 13:8 లోని నోట్స్ చూడుము.

▣ **"జగదుత్పత్తి మొదలుకొని"** ప్రక. 3:5 మరియు 13:8 లోని నోట్స్ చూడుము.

**17:9**

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"ఇది జ్ఞానము కలిగిన మనసు"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"జ్ఞానముగల మనస్సుకు ఇది పిలుపు"** |
| **టి ఇ వి** | **"జ్ఞానము మరియు అవగాహనకు ఇది పిలుపు"** |
| **ఎస్ జె బి** | **"ఇది యుక్తిచమత్కారాలకు పిలుపు"** |

ఈ వచనము మృగము యొక్క పేరుసంఖ్యతో వ్యవహరిస్తున్న 13:18 కు సమానముగా ఉంది. ఈ చిన్నిపేధకం ప్రతి ఒక్కరిని వారి వారి సొంత సిద్ధాంతాలను ఉంచడానికి కారణమైంది! ఏదిఏమైనా, వాస్తవం ఏమిటంటే, ఇన్ని బహుళత్వ విశ్లేషణలు మనకు మనలో అనేకమంది జ్ఞానుల లేరనే విషయాన్ని తెలియజేస్తున్నది! (చూ. 1 కొరింథీ. 1:26-31). నాకైతే, యోహాను తన రచనలలో మర్మాలను,

సాంకేతికాలను, అగోచరాలను నొక్కి చెప్పడానికి ఉపయోగించుకొన్న మరొక విధానమని అనిపిస్తున్నది (చూ. ఫ్రాంక్ స్టాగ్, *న్యూ టెస్టమెంట్ థియోలజీ*, 317 పే).

▣ **"ఆ యేడు తలలు ఆ స్త్రీ కూర్చున్న యేడు కొండలు"** ఇది రోముకు సూచితముగా ఉంది. రోము, యెరూషలేము వలె, ఏడు కొండలమీద కట్టబడింది. అనేక పురాతన రచనలలో రోము పట్టణాన్ని వర్ణించడానికి ఈ పదము కనిపిస్తుంది. కాబట్టి, విశ్లేషకులకు దీనిని రోమా సాంమ్రాజ్యవెలుగో విశ్లేషిండము కనీస కర్తవ్యమైంది, స్పష్టంగా 17 మరియు 18 అధ్యాయాలు వాస్తవానికి ప్రతియుగములో ఉన్నను, అంత్యకాలమో ఉంచుతున్న దేవునివిరోధికి ఉదాహణగా ఉన్నప్పటికి ఇలా కర్తవ్యమైంది.

**17:10-11** కొంతమంది విశ్లేషకులు దీనిని రోమా వరుస చక్రవర్తుల వలె చూశారు: అగస్టసు, తిమేరియసు, కలిగులా, క్లౌదియసు మరియు నీరోలను "పతనమైన ఐదుగురు" లాగా. వెస్పేసియను "ఇప్పుడు" ఉన్నవాని వలె మరియు తీతు "కొంతకాలము తరువాత రాబోవు వానివలె" (చూ. ఎఫ్. ఎఫ్. బ్రూస్, *యాంసర్స్ టు క్వచ్చెన్స్*, పే. 141). ఈ విశ్లేషణ బహుశా నిర్ధేతకమై ఉండచ్చు:క్రీ. శ. 68-69 లో సింహాసనము కొరకు పోటీ పడిన సంబంధిత ముగ్గురు చిన్న చక్రవర్తులు (గాల్బా, ఒతో, మరియు విటేలియస్) విడిచిపెట్టబడినారు. ఏది ఏమైనా, ఈ సమస్యలున్నా, ఇది ప్రక. 17:10 మరియు 11 మీద గురి ఉంచినట్లుంది, ఇది నీరో చక్రవర్తి మళ్ళీ ప్రాణంపోసుకొంటాడని, రోమా మీద దాడి చేయడానికి తన పార్థియన్ సైన్యసమూహాలతో తిరగి వస్తాడనిసే ఇతిహాసము మీద ఉద్ఘాటించింది (ఇది ప్రక. 17:16ను వివరిస్తుండవచ్చు, చూ. ది సిబీలియన్ ఒరాకల్స్, 5:361-368).

మిగిలిన మరికొందరు దీనిని దొమీతీయుల హింస యొక్క నెరవేర్పు అయిన ప్రవచనముగా చూశారు. ఈ విశ్లేషణకు కొన్ని ప్రధాన అడ్డంకులు ఉన్నాయి:

1. వస్పేసియను యొక్క పాలనలో ఇది వ్రాయడానికి దీనికి బయలుపాటు ఉంటాలి, యోహాను దీనిని దమీతియను పరిపాలనలో వ్రాశాడనడానికి పురాతన సంఘ పరంపరలలో తేడా ఉంది
2. గ్రంధమంతా సాంకేతిక సంఖ్యలు ఉపయోగింపబడడము

ఈ చారిత్రాత్మకంగా ఈ అక్షరాక్షరం ఎందుకు చేయబడింది? ఈ దర్శనాల సాంకేతిక లక్షణాలను చూపడానికి ఇది యోహాను ఉద్దేశపూర్వకంగానే చేసినది కావచ్చు, ఇవి పూర్తిగా చారిత్రాత్మక కాలానికి కట్టుబడి లేవు.

మరొక సాధ్యమైన విశ్లేషణ ఏమిటంటే, ఇది దేవుని ప్రజలకు విరోధముగా ఉండిన పా.ని. వరుస రాజ్యాలను సూచించడము: ఐగుప్తు, అసీరియ, బబులోను, గ్రీసు ("పతనమైన ఐదు"), రోము ("ఉన్న ఒకటి"), అంత్యకాల దేవునివిరోధ రాజ్యము ("ఇంకా రానిది). ఈ విశ్లేషణ దాని. 1-8 నుండి వచ్చిన దేవునివిరోధ సాంమ్రాజ్యాల వరుస విధానాలకు మొత్తము మీద సరిపోతున్నది (చూ. జార్జి నాడ్, *రెవెలేషన్*, 227-231 పేజీలు).

మిగిలున్న మరొక విశ్లేషణ సంఖ్యలన్నిటి యొక్క సంఖ్యాపరమైన లక్షణాలు మరియు ప్రకటన యొక్క వివరాలు, ఇది నేరుగా ఈ అధ్యాయాన్ని దేవునికి మరియు దుష్టునికి మధ్య జరిగిన తుది పోరాటము వైపుగా త్రిప్పుతుంది (చూ. అలాన్ జాన్సన్ యొక్క *రెవెలేషన్*, 153, 157-161 పేజీలు).

ఒక విశ్లేషకునిగా నాకున్న మానసిన ఘర్షణలకు ఇది ఒక మంచి ఉదాహరణ. నేను నమ్మకముంచిన దైవికమైన పండితుల నుండి అనేక వ్యాఖ్యానాలు ఇవ్వబడ్డాయి. మొదటి సిద్ధాంతము నాకు ఇష్టమైన ఎఫ్. ఎఫ్. బ్రూస్ ఇచ్చింది. తరువాత రెండు రెవెలేషన్స్ మీద వ్యాఖ్యనకులైన నాకు ఇష్టమైన జార్జి లాడ్ మరియు అలాన్ జాన్సన్ ఇచ్చినవి. ఆ వ్యాఖ్యతలు ఒకతో మరొకరు విబేధించుకొంటారు! ప్రధానమైన దేమిటంటే, పార్యభాగము మొదటి శతాబ్ద రోము (ఎఫ్. ఎప్. బ్రూస్), పా.ని. (జార్జి లాడ్), లేక అంత్యకాల ఊహాభావము (అలాన్ జాన్సన్) ఏదైనాకావచ్చు. ఈ పరిస్థితికి జాన్సన్ దృక్పధమే అన్నిటికంటె సరైనది అని నా వ్యక్తిగత అధ్యయనమై ఉంది.

**17:12 "నీవు చూచిన ఆ పది కొమ్ములు పదిమంది రాజులు"** ఇది దాని. 7:7,23-24లకు సూచితముగా ఉంది. అంత్యాకాల క్రీస్తువిరోధికి దానియేలు 7 వివరణగా ఉంది. కొంతమంది దీనిని చారిత్రాత్మకంగా రోము యొక్క పది మంది సామంత రాజులుకు సంబంధించినట్లుగా చూడగా, మరికొంతమంది ప్రకటన 9 లోని దయ్యాల సమూహాలకు సంబంధించినదిగా చూశారు. చాలా మందికి గ్రంధములోని సంఖ్యల సాంకేతికపరమైన లక్షణాలను బట్టి ప్రక. 17:12 నేరుగా అంత్యకాల లోక నాయకులను అయినట్లు చూశారు, అయితే ప్రత్యేకించి ఎవరు అనేది చెప్పలేదు.

ప్రకటన గ్రంధానికి సంబంధించి చాలామంది విస్తృత, అక్షరాక్షర విశ్లేషణలను ప్రక. 17:10-12 లోని వివరానలు ఆధారమచేసికొని చేశారు. ఈ ప్రవచనాలు చాలా స్పష్టముగా ఉన్నాయి, ఇవి అంత్యకాలములో ఉన్నవి ఉన్నట్లుగా నెరవేర్చబడుతాయనే ఉద్దేశముతో చెప్పబడ్డాయి. ఏది ఏమైనా, సాహిత్ర ప్రక్రియ లక్షణాలు, ఈ సంఖ్యలు మరియు వాటి వివరాల(కనీసము శ్రమలు అనుభవించిన చివరి తరము కాని మనకైనా) సాంకేతిక విశ్లేషణలను గురిపెట్టుతున్నాయి.

**17:13** ఈ వచనము దుష్టుని ఐక్యతను చూపుతుండగా, ప్రక. 17:15-16 దుష్టుని అనైక్యతను తెలియజేయుచున్నది. దుష్టుడు ప్రక. 16:12 వలె చివరికి వానికి వాడే విరోధముగా మారుతాడు.

**17:14 "వీరు గొఱ్ఱపిల్లతో యుద్ధము చేతురు"** గొఱ్ఱెపిల్ల తన ప్రజలతో గుర్తింపబడింది (చూ. మత్తయి 25:35-40; అ.కా. 9:4).

▣ **"గొఱ్ఱపిల్ల . . .తనతోకూడా ఉండినవారు. . . జయింతురు"** క్రీస్తు విజయానికి మరియు ఆయన ప్రజల విజయానికి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని గమనించండి.

▣ **"గొఱ్ఱపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను"** ఇదే పేరు ప్రక. 19:16 లో కూడా చెప్పబడింది, ఇది తిరిగిరానున్న మెస్సయ యొక్క లక్షణాలవలె చెప్పబడింది. దీని మూలము (1) ద్వితీ. 10:17; కీర్త. 136:2-3 లేని యెహోవా వర్ణన లేక (2) దాని. 2:37,47 లోని నెబుక్నెజరు కొరకు బబులోనవారు ఉపయోగించిన పేరు అయి ఉండచ్చు. అరామయ భాషలో ఈ వచనము యొక్క సంఖ్య మొత్తము 777, ఇది ఈ పాఠ్యభాగములో చెప్పబడలేదు.

▣ **"పిలువబడినవారై, యేర్పరచ బడినవారై, నమ్మకమైనవారై యున్నందునను"** ఈ పదాలలో కనిసిస్తున్న "పిలువబడిన" మరియు "ఏర్పరచబడిన" అనేవి ముందుగా నిర్ణయింపబడిన అనే ఊహాభావాన్ని గమనించండి అయితే అవి "విశ్వసనీయమైన" అనే ఓర్పుతో జతచేయబడడాన్ని కూడా గమనించండి. మనము పిలుపు మరియు విశ్వాసము ద్వారా ఆయన వారము (ప్రారంభము మరియు కొనసాగుట). ప్రక. 2:2లో ఓర్పు మీద వ్రాయబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 17:15-18**

**15మరియు ఆ దూత నాతో ఈలాగు చెప్పెనుఆ వేశ్య కూర్చున్నచోట నీవు చూచిన జలములు ప్రజలను, జనసమూహములను, జన ములను, ఆ యా భాషలు మాటలాడువారిని సూచించును. 16నీవు ఆ పది కొమ్ములుగల ఆ మృగమును చూచితివే, వారు ఆ వేశ్యను ద్వేషించి, దానిని దిక్కు లేనిదానిగాను దిగంబరిగాను చేసి, దాని మాంసము భక్షించి అగ్నిచేత దానిని బొత్తిగా కాల్చివేతురు. 17దేవుని మాటలు నెరవేరువరకు వారు ఏకాభిప్రాయముగలవారై తమ రాజ్యమును ఆ మృగమునకు అప్పగించుటవలన తన సంకల్పము కొనసాగించునట్లు దేవుడు వారికి బుద్ధి పుట్టించెను. 18మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహాపట్టణమే.**

**17:15** ఈ వచనము అంత్యకాల దేవునివిరోధ నాయకుడు మరియు వాని సాంమ్రాజ్య విశ్వవ్యాప్త పరిపాలనను తెలయజేస్తున్నది. ప్రక. 10:11లోని నోట్ చూడుము.

**17:16** ఇది యెహె. 16:39-40; 23:25:25-27; 28:18 లకు సూచితముగా ఉంది. ఇది ప్రక. 16:12లో ఉన్నలాగున దుష్ట శక్తుల మధ్య ఉన్న అంతర్గత కలహాలను సూచిస్తున్నట్లుగా ఉంది. ఈ విధంగా చేయబడడము దేవుని ప్రణాళిక (చూ. ప్రక. 17:17).

**17:17 "హృదయాలు"** ప్రక. 2:23 లోని ప్రత్యేక అంశము చూడుము.

**17:18** ఈ మహా పట్టణాలు ప్రక. 11:8 మరియు 16:19 లలో యెరూషలేము (వితరణవాదులు) లేక రోము (భూతకాలవాదులు) ఉదహరిస్తున్నట్లుగా చెప్పబడింది. సాహిత్యభాగము యొక్క సందర్భము ఒక పట్టణాన్ని సూచిస్తూ ఉన్న దేవునివిరోధి యొక్క శక్తి నిర్మాణము వలె ప్రతిపాదిస్తున్నేది. ఏ పట్టణము అనేది ముఖ్యము కాదు; పూర్తిగా దేవునికి విరోధముగా ఉన్న ప్రస్తుత ప్రభుత్వ విధానము, వారి వారి అవసరాలను తీర్చుకోవడానికి వారి సొంత ప్రయత్నాలు చేయడమే ఇక్కడ ముఖ్యమైన అంశము (నాస్తిక మానవతావాదం).

## ప్రకటన 18

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 18:1-3**

**1అటుతరువాత మహాధికారముగల వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతని మహిమచేత భూమి ప్రకాశించెను. 2అతడు గొప్ప స్వరముతో అర్భటించి యిట్లనెనుమహాబబులోను కూలిపోయెను కూలిపోయెను. అది దయ్యములకు నివాసస్థలమును, ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును, అపవిత్రమును అసహ్యమునైన ప్రతి పక్షికి ఉనికి పట్టును ఆయెను. 3ఏలయనగా సమస్తమైన జనములు మోహోద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును త్రాగి పడిపోయిరి, భూరాజులు దానితో వ్యభిచరించిరి, భూలోకమందలి వర్తకులు దాని సుఖభోగములవలన ధనవంతులైరి.**

**18:1 "మహాధికారముగల వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతని మహిమచేత భూమి ప్రకాశించెను"** ఇది ప్రచండ అధికారము కలిగిన దూత. "అధికారము" (ఎక్సోషియా) ఈ గ్రంథములో వేరొక దూతకు దేవుని ఉపయోగించలేదు. యోహాను 5:27, యేసుకు ఇవ్వబడిన దేవుని అధికారముగా ఉపయోగింపబడింది. ప్రక. 22:16 లో యేసు తనకు ప్రతినిధిగా తన తరుపున మాట్లాడడానికి ఒక దూతను పంపినాడు.

**18:2 "మహాబబులోను కూలిపోయెను కూలిపోయెను"** ప్రకటన గ్రంధాన్ని వ్యాఖ్యానించడము చాలా కష్టము అని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. దర్శనములో ఏదో ఒక చిన్న సమాచారము తెచ్చి, ఇంకో స్థలములో అది మరి కొంత వివరించబడి, మరో దర్శనములో ఇది పూర్తిగా పెంపొంది ఉంటుంది (ఉదా. చూ. ప్రక. 11:8; 14:8; మరియు 16:19-20 లేక ఇది ఏడు సాహిత్య భాగాల మధ్య ఉన్న పునరావృత్తమైన అంశానికి ఇది మరొక ఉదాహరణ కావచ్చు). ఇది యెషయా 21:9 మరియు/లేక 51:8 ని సూచించవచ్చు.

▣ **"అది దయ్యములకు నివాసస్థలమును, ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును, అపవిత్రమును అసహ్యమునైన ప్రతి పక్షికి ఉనికి పట్టును ఆయెను"** ఇది పురాతన పట్టణ శిథిలాలకు ఒక సూచికము:

1. బబులోను (చూ. 13:21-22; 14:23; యిర్మీయా 50:39; 51:37)
2. ఏదోము (చూ. యెషయా 34:10-15)
3. నినెవె (చూ. జఫన్యా 2:14)

పా.ని. లో పాడైపోయిన పట్టణాలలో పశుపక్ష్యాదులు తిరుగుతూ ఉంటాయని చెప్పబడింది. ఇది నాశనము మరియు దుష్టాత్మల నివాసానికి ఒక గుర్తు (చూ. ఎన్ ఇ బి). ఈ పక్షులలో చాలా పక్షులు దయ్యాలను సూచిస్తున్నాయి.

యోహాను రచనలు చాలా ధారావాహికంగా ఉంటాయి. ఈ వచనము పట్టణాన్ని దయ్యాల సమూహాలతో నిండి ఉన్న నిర్మానుష్య ప్రదేశము వలె చెప్పుతుండగా, ప్రక. 19:3 దీనిని ఒక కాలిపోయిన మరియు పొగలతో నిండి ఉన్న ప్రదేశముగా చెప్పుతున్నది.

**18:3 "సమస్తమైన జనములు మోహోద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును త్రాగి పడిపోయిరి"** ఈ వచనము బబులోను నాశనము యొక్క పా.ని. ప్రవచనానికి ఒక ఉదాహరణగా ఉంది (చూ. యిర్మీయా 51:7). యిర్మీయా మద్యపానము (అది., "ఒక సువర్ణపాత్ర") సంపద మీద ఉన్న వ్యామోహమునకు గుర్తు అని ప్రత్యేకించి చెప్పాడు.

▣ **"మోహోద్రేకము"** ఇది నిజానికి "కోపము" అనే పదము (తుమోస్). ప్రక. 7:14 లోని నోట్ చూడుము.

▣ **"భూలోకమందలి వర్తకులు దాని సుఖభోగములవలన ధనవంతులైరి"** ఇది అంత్యకాల, దేవునికి విరోధ లోక విధానము యొక్క స్వార్థపరత్వము మరియు ఐహికత్వముతో నిండిన పతన మానవునితో ఉన్న పెద్ద సమస్యకు ఒక సాదృశ్యము. మహావేశ్య పతనమైనప్పుడు విలపించిన మానవ సమూహాలు మూడు ఉన్నాయి:

1. వర్తకులు (చూ. ప్రక. 18:3,11-16)
2. భూరాజులు (చూ. ప్రక. 18:3,9-10)
3. నౌకాయాన వర్తకులు (చూ. ప్రక. 18:3,17-19)

ఈ ముగ్గురు ప్రపంచవ్యాప్తకంగా ఉన్న ఆర్థిక విధానాన్ని సూచిస్తున్నారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 18:4-8**

**[4]మరియు ఇంకొక స్వరము పరలోకములోనుండి ఈలాగు చెప్పగా వింటిని నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారుకాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచిరండి. [5]దాని పాపములు ఆకాశమునంటుచున్నవి, దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసికొనియున్నాడు. [6]అది యిచ్చినప్రకారము దానికి ఇయ్యుడి; దాని క్రియల చొప్పున దానికి రెట్టింపు చేయుడి; అది కలిపిన పాత్రలో దానికొరకు రెండంతలు కలిపి పెట్టుడి. [7]అది నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని తన మనస్సులో అనుకొనెను గనుక, అది తన్నుతాను ఎంతగా గొప్పచేసికొని సుఖ భోగములను అనుభ [8]అందుచేత ఒక్క దినముననే దాని తెగుళ్లు, అనగా మరణమును దుఃఖమును కరవును వచ్చును; దానికి తీర్పుతీర్చుచున్న దేవుడైన ప్రభువు బలిష్ఠుడు గనుక అది అగ్నిచేత బొత్తిగా కాల్చివేబడును.**

**18:4 "నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారుకాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచిరండి"** ఇది యెషయా 48:20; 52:11; యిర్మీయా 50:8,28; 51:6,9,45 లేక జకర్యా 2:6-7 ల ఒక పా.ని. ఉదాహరణగా ఉన్నాయి. ఇది ఈ పతన ప్రాపంచిక విధానములో చిక్కుకోకుండా దేవుని ప్రజలు జాగ్రత్త యొక్క అత్యవసరతను మాట్లాడుతున్న ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్థనార్థకము.

**18:5 "దాని పాపములు ఆకాశమునంటుచున్నవి"** ఇది ఆ.కా. 18:20-21 లేక యిర్మీయా 51:9 లను సూచిస్తున్నది. దేవుని ఓరిమి మారుమనసు పొందడానికి బదులు మరింత పాపము చేయడానికి సాకుగా ఉపయోగింపబడుతున్నది (చూ. ప్రక. 2:21; రోమా 2:4).

▣ **"దేవుడు జ్ఞాపకము చేసికొనియున్నాడు"** దేవుడు దుష్టుల కార్యాలను జ్ఞాపకము చేసికొన్నప్పుడు న్యాయతీర్పుకు దారి తీస్తుంది అని బైబిలులో తరచుగా కనిపిస్తుంది (చూ. ప్రక. 16:19; కీర్త. 79:8; యెషయా 64:9; యిర్మీయా 14:10; 17:1-4; 44:21-23; హోషేయా 7:2; 8:13; 9:9; ఆమోసు 8:7).

**18:6 "అది యిచ్చినప్రకారము దానికి ఇయ్యుడి"** మనము ఏమి విత్తుతామో దానినే కోసుకొంటాము అనే సత్యానికి ఇది ఒక ఉదాహరణగా ఉంది (చూ. గలతీ. 6:7; పూర్తి లిస్టు కొరకు www.freebiblecommentary.org చూడుము). బైబిలు నందు ఈ సత్యము అనేక రూపాలలో చెప్పబడింది (చూ. కీర్త. 137:8; యిర్మీయా 50:15,29; మత్తయి 7:2; ప్రక. 13:10).

▣ **"దాని క్రియల చొప్పున దానికి రెట్టింపు చేయుడి"** ఇది యిర్మీయా 16:18 మరియు 17:18కి ఉదాహరణగా ఉంది అయితే ఈ సత్యము అనేక సందర్భాలలో చెప్పబడింది (నిర్గ. 22:4-9; కీర్త. 75:7-8; యెషయా 40:2). ఈ భాషీయము పూర్తి, సంపూర్ణ న్యాయతీర్పును చెప్పుతున్నది, రాబోవు వచనములో కూడా ఇదే చెప్పబడింది. ఈ వచనము హింసిపబడుతున్న క్రైస్తవులకు చాలా ధైర్యాన్ని కలిగించబోతుంది.

▣ **"అది కలిపిన పాత్రలో దానికొరకు రెండంతలు కలిపి పెట్టుడి"** "పాత్ర" దేవుని తీర్పుకు ఒక పా.ని. సాదృశ్యము (చూ. కీర్త. 11:6; 60:3; 75:6-8; యెషయా 51:17,22; యిర్మీయా 25:15-16,27-28).

**18:7 "అది నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని తన మనస్సులో అనుకొనెను"** ఇది ప్రత్యేకించి జఫన్యా 2:15 మరియు యెషయా 47:7-8లకు సంబంధించి ఉంది. స్వయంసంమృద్ధి మరియు గర్వానికి ఇది సూచనగా ఉంది, సాతాను (యెషయా 14 మరియు యెహెజ్కేలు 28 లను కూడా సూచించవచ్చు), మానవ పతనానికి (చూ. ఆదికాండము 3) మరియు ఈ అంత్యకాల లోక విధానాల పతనానికి ఇదే కారణము కావచ్చు. సమస్య గర్విష్టుల స్వతంత్ర్యముతో ఏర్పడింది!

"హృదయము" కొరకు ప్రక. 2:23 లోని ప్రత్యేక అంశము చూడుము.

**18:8 "అందుచేత ఒక్క దినముననే దాని తెగుళ్లు. . .వచ్చును"** ఇది యెషయా 47:9 కి ప్రత్యేక సూచికముగా ఉంది. ఈ దుఖఃము యొక్క భావమైన ఒక్క దినము ప్రక. 18:17-19లో మళ్ళీ చెప్పబడింది, దీనికి జొమానైన్ పదము "గడియ" ఉపయోగింపబడి ఉంది. ఇది హింసిపబడుతున్న క్రైస్తవులకు గొప్ప ప్రోత్సాహకము.

▣ **"అది అగ్నిచేత బొత్తిగా కాల్చివేబడును"** ఇది బహుశా లేవీ. 21:9 కి ఉదాహరణ కావచ్చు. ప్రక. 16:8 లోని **ప్రత్యేక అంశము: అగ్ని (SPECIAL TOPIC: FIRE)** చూడుము.

▣ **"దానికి తీర్పుతీర్చుచున్న దేవుడైన ప్రభువు బలిష్ఠుడు"** ఇది యిర్మియా 50:34కు ఉదాహరణగా ఉంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 18:9-10**

**9దానితో వ్యభిచారముచేసి సుఖభోగములను అనుభవించిన భూరాజులు దాని బాధ చూచి భయా క్రాంతులై దూరమున నిలువబడి దాని దహనధూమమును చూచునప్పుడు 10దాని విషయమై రొమ్ము కొట్టుకొనుచు ఏడ్చుచు--అయ్యో, అయ్యో, బబులోను మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియలోనే నీకు తీర్పువచ్చెను గదా అని చెప్పుకొందురు.**

**18:9-10 "భూరాజులు"** వీరు ప్రక. 17:12,16 లో చెప్పబడిన రాజులకు భిన్నముగా ఉన్నారు, వీరు మహావేశ్య నాశనము మరియు పతనములో పాలుపొంచుకొన్నావారు. ఈ రాజులు స్పష్టముగా వ్యాపార దేశాలు, వీరు దేవునివిరోధ విధానములో వాణిజ్య వ్యాపారాలలో లాభాలను పొందినవారు. ఇది బలమైన వాణిజ్య పట్టణము తైరు మరియు యెహెజ్కేలు 26:28 లోని దాని గర్విష్ఠ రాజులకు సూచనగా ఉంది. 18వ. అధ్యాయం యొక్క జ్ఞాపిక పతన లోక విధానముతో కలసి ఉన్న వాణిజ్య మత్తు శక్తితో వ్యవహరిస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 18:11-20**

**11లోకములోని వర్తకులును, ఆ పట్టణమును చూచి యేడ్చుచు, తమ సరకులను, అనగా బంగారు వెండి రత్నములు ముత్యములు సన్నపు నార బట్టలు ఊదా రంగుబట్టలు పట్టుబట్టలు రక్తవర్ణపుబట్టలు మొదలైన సరకులను, 12ప్రతివిధమైన దబ్బమ్రానును ప్రతి విధమైన దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల కఱ్ఱ యిత్తడి యినుము చలువరాళ్లు మొదలైనవాటితో చేయబడిన ప్రతివిధమైన వస్తువులను, 13దాల్చినిచెక్క ఓమము ధూపద్రవ్యములు అత్తరు సాంబ్రాణి ద్రాక్షారసము నూనె మెత్తనిపిండి గోదుమలు పశువులు గొఱ్ఱలు మొదలగు వాటిని, గుఱ్ఱములను రథములను దాసులను మనుష్యుల ప్రాణములను ఇకమీదట ఎవడును కొనడు; 14నీ ప్రాణమునకు ఇష్టమైన ఫలములు నిన్ను విడిచిపోయెను, రుచ్య మైనవన్నియు దివ్యమైనవన్నియు నీకు దొరకకుండ నశించి పోయినవి, అవి యికమీదట కనబడనే కనబడవని చెప్పు కొనుచు, దానిగూర్చి దుఃఖపడుదురు. 15ఆ పట్టణముచేత ధనవంతులైన యీ సరకుల వర్తకులు ఏడ్చుచు దుఃఖపడుచు 16అయ్యో, అయ్యో, సన్నపు నారబట్టలను ధూమ్రరక్త వర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడిన మహాపట్టణమా, యింత ఐశ్వర్యము 17ప్రతి నావికుడును, ఎక్కడికైనను సబురుచేయు ప్రతివాడును, ఓడవారును, సముద్రముమీద పనిచేసి జీవనముచేయు వారందరును దూరముగా నిలిచి దాని దహన ధూమమును చూచి 18ఈ మహాపట్టణముతో సమానమైనదేది అని చెప్పుకొనుచు కేకలువేసి 19తమ తలలమీద దుమ్ముపోసి కొని యేడ్చుచు దుఃఖించుచు అయ్యో, అయ్యో, ఆ మహాపట్టణము; అందులో సముద్రముమీద ఓడలుగల వారందరు, దానియందలి అధిక వ్యయముచేత ధనవంతులైరి; అది ఒక్క గడియలో పాడైపోయెనే అని చెప్పు కొనుచు కేకలు వేయుచుండిరి. 20పరలోకమా, పరిశుద్ధు లారా, అపొస్తలులారా, ప్రవక్తలారా, దానిగూర్చి ఆనం దించుడి, ఏలయనగా దానిచేత మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు తీర్చియున్నాడు.**

**18:11-19 "లోకములోని వర్తకులును, ఆ పట్టణమును చూచి యేడ్చుచు"** ఇది యెహెజ్కేలు 27: కింది వచనలాకు సమానముగా ఉంది:

1. ప్రక. 18:11 – యెహె. 27:31,36

2. ప్రక. 18:12-13 – యెహె. 27:12,13,22
3. ప్రక. 18:15 – యెహె. 27:31,36
4. ప్రక. 18:17 – యెహె. 27:26-30
5. ప్రక. 18:18 – యెహె. 27:32
6. ప్రక. 18:19 – యెహె. 27:30-34

ఇది అంతర్జాతీయ వర్తకాన్ని తెలుపుతున్నది:

1. స్పెయిను నుండి వెండి
2. ఐగుప్తు నుండి మేలిరకపు లినెను
3. చైనా నుండి పట్టు
4. ఉత్తర ఆఫ్రికా నుండి దూదినిమ్మకాయ కొయ్య
5. ఆఫ్రియా నుండి ఏనుకు దంతాలు
6. స్పెయిను లేక నల్ల సముద్రము నుండి ఇనుము
7. భారతదేశము నుండి లవంగ పట్ట
8. అంతర్జాతీయ బానిస వ్యాపారము

**18:13**

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి,**

**ఎస్ ఆర్ ఎస్ వి, ఎస్ జె బి** **"రథాలు"**

**టి ఇ వి** **"శకటాలు"**

ఇది ప్రైవేటు, నాలుగు చక్రాల, విలావంతమైన రథాలను సూచిస్తున్నది, యుద్ధ రథాలను కాదు.

**18:14 "రుచ్య మైనవన్నియు దివ్యమైనవన్నియు"** ఇది గ్రీకు పదాలలోని *లిపారా* (విలాసము) మరియు *లాంప్ర* (ప్రకాశమానమైన) పదవిన్యాసము.

**18:17** ఇది యెహెజ్కేలు 26-28 అధ్యాయాలకు (తైరు పట్టణము) కు ఉదాహరణ, ఇక్కడ ఈ విలాసాలను రవాణాచేసే వారు తమ బ్రతుకు తెరువును పోగొట్టుకొన్నందుకు విలపించారు.

**18:19 "తమ తలలమీద దుమ్ముపోసి కొని"** ప్రక. 1:7 లోని **ప్రత్యేక అంశము: దుఃఖ ఆచారాలు (SPECIAL TOPIC: GRIEVING RITES)** చూడుము.

**18:20 "దానిగూర్చి ఆనం దించుడి"** ఇది యిర్మియా 51:48 వచనానికి సూచితముగా ఉంది, కొంతమంది దీనిని ద్వితీ. 32:43 వచనానికి (సప్త్యూజింట్ నందు) సూచితముగా బబులోను పతనము మీద దుఃఖిస్తున్న ఆర్థిక భాగస్వాముల వలె, ఉన్నదని భావిస్తున్న, విశ్వాసులు ఆనందిస్తున్నారు!

▣ **"దానిచేత మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు తీర్చియున్నాడు"** ఈ గ్రంథమంతా, దేవుని తీర్పులు తన పిల్లల ప్రార్థలకు జతచేయబడి ఉన్నాయి (చూ. ప్రక. 6:10).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 18:21-24**

**21తరువాత బలిష్ఠుడైన యొక దూత గొప్ప తిరుగటి రాతివంటి రాయి యెత్తి సముద్రములో పడవేసి ఈలాగు మహాపట్టణమైన బబులోను వేగముగా పడద్రోయబడి ఇక ఎన్నటికిని కనబడకపోవును. 22నీ వర్తకులు భూమిమీద గొప్ప ప్రభువులై యుండిరి; జనములన్నియు నీ మాయమంత్రములచేత మోసపోయిరి; కావున వైణికుల యొక్కయు, గాయకులయొక్కయు, పిల్లనగ్రోవి ఊదు వారియొక్కయు బూరలు ఊదువారియొక్కయు శబ్దము ఇక ఎన్నడును నీలో వినబడదు. మరి ఏ శిల్పమైన చేయు శిల్పి యెవడును నీలో ఎంతమాత్రమును కనబడడు, తిరుగటి ధ్వని యిక ఎన్నడును నీలో వినబడదు, 23దీపపు వెలుగు నీలో ఇకను ప్రకాశింపనే ప్రకాశింపదు, పెండ్లి కుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును నీలో ఇక ఎన్నడును వినబడవు అని చెప్పెను.**
**24మరియు ప్రవక్తల యొక్కయు, పరిశుద్ధులయొక్కయు, భూమిమీద వధింప బడినవారందరి యొక్కయు రక్తము ఆ పట్టణములో కనబడెననెను.**

**18:21 "తరువాత బలిష్ఠుడైన యొక దూత గొప్ప తిరుగటి రాతివంటి రాయి యెత్తి సముద్రములో పడవేసి"** ఇది యిర్మీయా 51:63-64 నకు సూచితముగా ఉంది. బబులోను మరెన్నటికి మళ్ళీ లేవదు అని చూపడానికి వాడిన బలమైన పదము ఇది. నిజానికి, ప్రక. 18:21-33లో, ఆరు రెంటింపు వ్యతిరేక పదాలు ఉన్నాయి, "ఖచ్చితంగా కాదు," "ఏ పరిస్థితులలోను జరగదు," మరియు "ఎప్పటికి, కాదు, ఎప్పటికి కాదు."

▣ **"ఇక ఎన్నటికిని కనబడకపోవును"** ఇది ఒక పూర్తి, శాశ్వత నాశనాన్ని తెలియజేస్తున్నది (చూ. యెహె. 26:21).

**18:22-23** పురాతన తూర్పు ప్రాంతాలలో ప్రతిదినము వినబడే శబ్దాలు ఇవి. ఈ దేవరహిత సమాజానికి దేవుని తీర్పు ముగింపు పలుకుతుంది (చూ. యెషయా 24:8; యిర్మీయా 7:34; 25:10; యెహె. 26:13).

**18:23 "జనములన్నియు నీ మాయమంత్రములచేత మోసపోయిరి"** ఇది నెహూము 3:4నకు సూచితము. ప్రక. 18:23-24 వచనాలలో మహాపట్టణము పతనానికి మూడు కారణాలు చెప్పింది.

1. గర్వము మరియు సంపద (చూ. 23:8)
2. విగ్రహారాధన మరియు సోది (చూ. లేవీ. 19:26,33; ద్వితీ. 18:9-12)
3. దేవుని ప్రజలను హించించడము (చూ. ప్రక. 16:6, 17:6).

**18:24** ఇది యిర్మీయా 51:49 వచనానికి సూచితముగా ఉంది.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ప్రక. 17 మరియు 18 వచనాలు సాహిత్య భాగాలా? ఒకవేళ అయితే, ఎందుకు?
2. బబులోను పతనము పడిపోయినప్పుడు, దీనిని విశ్లేషించడము ఎందకంత కష్టమైంది?
3. యోహాను కాలములో బబులోను, మహావేశ్య ఎవరిని సూచించింది? మనకాలములో ఎవరిని? అంత్యకాలములో ఎవరిని?
4. ప్రక. 14:8; 17:2; 18:3 లో ఈ లోక విధానానికి సంబంధించి జారత్వము మరియు మద్యము దేనిని సూచిస్తున్నది?
5. ప్రక. 17:10-11 కొరకు నీ సొంత విశ్లేషణను వివరింపుము?
6. యోహాను సూచనలు ఎక్కువగా పా.ని. లోని ఏ గ్రంధము నుండి తీసికొనబడినవి?

# ప్రకటన 19

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎన్ కె జె వి | ఎన్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎన్ జె బి |
|---|---|---|---|---|
| (18:21-19:4) | బబులోను మీద పరలోక ఆనందించుట | పరలోకములో స్తుతులు | (18:24-19-4) | పరలోకములో విజయగీతాలు |
| గొఱ్ఱెపిల్ల యొక్క పెండ్లి విందు | 19:1-10 | 19:1-4 | గొఱ్ఱెపిల్ల వివాహ విందు | 19:1-4 |
| 19:5-8 | 19:5-8 | 19:5-8 | 19:5-8 | 19:5-10 |
| 19:9-10 | | 19:9-10 | 19:9 | |
| | | | 19:10ఎ-బి | |
| | | | 19:10సి | |
| తెల్లటి గుర్రము మీద రౌతు | తెల్లటి గుర్రము మీద క్రీస్తు | క్రీస్తు మరియు తన పరలోక సైనము యొక్క విజయము | తెల్లటి గుర్రము మీద రౌతు | మొదటి అంత్యకాల యుద్ధము |
| 19:11-16 | 19:11-16 | 19:11-16 | 19:11-16 | 19:11-16 |
| | క్రూరమృగము మరియు వాని సైన్యము ఓడింపబడుట | | | |
| 19:17-21 | 19:17-21 | 19:17-21 | 19:17-18 | 19:17-18 |
| | | | 19:19-21 | 19:19-21 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మొదలుగున్నవి.

## ప్రకటన 19:1-21 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ భాగములో యొక్క ప్రకటన గ్రంధములో అధ్యాయ విభజన సరైన విధంగా జరగలేదు (అధ్యాయ విభజనలు, పేరాగ్రాఫ్ విభజనలు, వచన విభజనలు, పెద్ద అక్షరాలు మరియు పాఠ్య సాంకేతిక గుర్తులు అసలు ఆత్మావేశిత గ్రీకు పాఠ్యములోని భాగాలు కావు). ప్రక. 17:1-18:24 లో వివరించిన మహా వేశ్య యొక్క నాశనము గురించి ప్రక. 19:1-10 స్పష్టంగా ముగింపు వాక్కులే. పా.ని. ప్రజలు అష్షూరు మరియు బబులోను పతనము విషయమై ఆనందిస్తుండినట్లు, ఇప్పుడు పరిశుద్ధ దూతలు బబులోను, వేశ్య పతనము పట్ల అనందిస్తున్నారు (అది., దేవునికి వేరుగా ఉన్న మానవ ప్రభుత్వము), ప్రక. 18:20లో విశ్వాసుల కూడా ఆనందించారు.

B. ప్రక. 19:1-10 లోని వరుస స్తుతులు 18:20 లోని స్తుతులకు సమాధానాలు. 20:22 అధ్యాయాల వలె 17-19 అధ్యాయాలు సాహిత్య భాగ నిర్మాణాలు.

C. ఈ అధ్యాయాన్ని సహజంగానే క్రీస్తు రెండవ రాకడను గురించి తెలియజేస్తున్నదని అర్థము చేసికొనవచ్చు (చూ. ప్రక. 19:11-16). అయితే ఈ అధ్యాయం తీర్పు యొక్క మరొక వృత్తాన్ని కలిగి ఉన్నట్లు కనిపిస్తున్నది. క్రీస్తు రాకడ యూదా పదజాలములో ఈ అధ్యాయములో చెప్పబడింది. ఇది 1 థెస్స. 4:14-18 యొక్క పౌలు విధాన వివరణ మొత్తంగా దీనికి భిన్నంగా ఉంది. క్రొ.ని. రెండవ రాకడను వివిధ విధాలుగా వివరించింది, అయితే దీనికి సంబంధించి, ఈ విధంగానే చెప్పింది. చాలా మంది క్రైస్తవులు అంత్యకాలము యేసు ఆలీవు కొండ నుండి వెళ్ళిన విధంగా మరియు పౌలు ఈ కింది వివరణల ప్రకారము ఉంటుందని అనుకొంటున్నారు (చూ. మత్తయి 24; మార్కు 13; లూకా 21).
   1. పారవశ్యము, 1 థెస్స. 4:13-18
   2. "మానవ పాపము" (చూ. థెస్సలోనీకయులకు 2)

D. శ్రమలలో హింసింపబడుతున్న వారికి యేసు ఒక యోధుడుగా, కాపాడేవానిగా, న్యాయాధిపతిగా ఆధరించే ఒక దృష్టికోణం.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:1-5ఎ**

**1అటుతరువాత బహు జనుల శబ్దమువంటి గొప్పస్వరము పరలోకమందు ఈలాగు చెప్పగా వింటిని ప్రభువును స్తుతించుడి, రక్షణ మహిమ ప్రభావములు మన దేవునికే చెల్లును; 2ఆయన తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవి; తన వ్యభిచారముతో భూలోక మును చెరిపిన గొప్ప వేశ్యకు ఆయన తీర్పు తీర్చి తన దాసుల రక్తమునుబట్టి దానికి ప్రతిదండన చేసెను; మరి రెండవసారి వారుప్రభువును స్తుతించుడి అనిరి. 3ఆ పట్టణపు పొగ యుగయుగములు పైకి లేచుచున్నది. 4అప్పుడు ఆ యిరువది నలుగురు పెద్దలును నాలుగు జీవు లును సాగిలపడిఆమేన్, ప్రభువును స్తుతించుడి అని చెప్పుచు సింహాసనాసీనుడగు దేవునికి నమస్కారము చేసిరి. 5మరియు మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయనను స్తుతించుడి అని చెప్పుచున్న యొక స్వరము సింహాసనమునొద్దనుండి వచ్చెను.**

**19:1 "బహు జనుల శబ్దమువంటి గొప్పస్వరము పరలోకమందు ఈలాగు చెప్పగా వింటిని"** ఇది యిర్మియా 51:48 వచనాన్ని సూచిస్తున్నది. 17-18 అధ్యాయాలు (బబులోని నాశనము) ఎక్కువగా వాటి ఊహాభావాలను యిర్మియా 11:15 (ఏడవ బూర తరువాత రెండవ రాకడ) నుండి మరియు 19:6 నుండి తీసికొన్నాయి. ఈ జనులు ఎవరై ఉంటారనే అనేదాని మీద ఎక్కువ తర్కణ ఉంది, అయితే బహుశా వీరు విశ్వాసులైన దూతసమూహ సైన్యాలు కానీ లేక విమోచించబడ్డిన మానవులు కానీ లేక ఇద్దరూ కానీ కావచ్చు.

▣ **"హల్లెలూయ"** ఈ హెబ్రీ పదానికి "యెహోవాను స్తుతించుడి" (బిడిబి 237 II మరియు 219) అనే అర్థము ఉంది. క్రొ.ని. లో ఈ పదము ఇక్కడ మాత్రమే ఉంది. ఈ సందర్భములో ఇది నాలుగు సార్లు వచ్చింది: ప్రక. 19:1,3,4, మరియు 6. దీనికి పా.ని. నేపధ్యము పస్కా మరియు గుడార విందుల అర్చనాక్రమును కొరకు ఉంచబడిన స్తుతి కీర్తనలు (చూ. కీర్త. 104:35; 105:45; 106:48; 111:1; 112:1; 113:1; 116:19; 117:2; 125:1,21; 146:1,10; 147:1, 148:1; 149:1,9; 150:1,6). ఇదే వచనము ప్రక. 19:5బి లో కూడా ఉంది.

▣ **"రక్షణ"** ఇది మానవులందరి యెడల దేవుని కోరికను సూచిస్తున్నది (చూ. ప్రక. 9:20-21; 14:6-7; 16:9,11; 21:7; 22:17; యెహె. 18:23,30-32; యోహాను 3:16; 4:42; 1 తిమోతి 2:4; 4:10; 2 పేతురు 3:9; 1 యోహాను 4:14). ఇది పా.ని. భావమైన భౌతిక విడుదల అయినట్లు కనిపిస్తుంది కానీ ఇది బహుశా నిత్యత్వము, విశ్వసించువారి కొరకు ఉంచబడిన వ్యక్తిగత విశ్వసంబంధిత రక్షణ మరియు భౌతిక సృష్టి అంతటిని సంబంధించి ఉండచ్చు (చూ. అ.కా. 3:21; రోమా 8:18-25; కొలస్సీ. 1:19).

**ప్రత్యేక అంశము: రక్షణ (పా.ని. పదము) (Special Topic: Salvation (OT term)**

**ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్యవిమోచన ప్రణాళిక (Special Topic: YHWH's Eternal Redemptive Plan)**

▣ **"మహిమ ప్రభావములు"** గ్రంధమంతా పరలోక గానాలు దేవుని స్తుతి గీతాలుగా ప్రజ్వలిల్లుతున్నాయి. తరచూ ఈ స్తుతిగీతాలు ఆ తరువాత రాబోతున్న సందర్భాన్ని విశ్లేషించడానికి ఆధారాలుగా ఉన్నాయి.

**ప్రత్యేక అంశము: మహిమ (డోక్సా, క్రొ.ని.) (Special Topic: Glory (*doxa*, NT)**

**19:2 "ఆయన తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవి"** ఇది క్రీర్త. 19:9; 119:138 మరియు 142 వచనాలను సూచించవచ్చు. దేవుని తీర్పు సరైనది, నిష్పక్షపాతమైనవి (మూడు తీర్పు వృత్తాలలో కనిపిస్తుంది). హింసలను అనుభవిస్తున్న క్రైస్తవ సమూహాలను ఇది చాలా ప్రోత్సాహకరంగా ఉండబోతుంది (చూ. ప్రక. 19:11; 15:3,4; 16:7).

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలోని సత్యము (పదము) Special Topic: True (the term) in John's Writings)**

**ప్రత్యేక అంశము: నీతి (Special Topic: Righteousness)**

▣ **"గొప్ప వేశ్య"** ఈ పతనమైన, దేవునివిరోధ లోక విధానము అనేక రకాల పేర్లతో ఉంది:

1. మహా పట్టణము
2. బబులోను
3. వేశ్య (చూ. ప్రక. 14:8; 16:19-21; 17:1-18:24)

1-4 వచనాలు ప్రక. 17 మరియు 18 సందర్భాన్ని కొనసాగిస్తున్నాయి.

▣ **"వ్యభిచారముతో భూలోక మును చెరిపిన"** ఇది బహిత్యవాన్ని, విగ్రహారాధనను లేక అన్య లైంగిక ఫలసాఫల్య ఆరాధన లేక చక్రవర్తి ఆరాధలను సూచిస్తున్నది (చూ. ప్రక. 2:14,20,21; 9:21; 14:8; 17:2,4; 18:3).

**ప్రత్యేక అంశము: నాశనము, పడిపోవుట, మోసము (ఫ్తెయిరో) (SPECIAL TOPIC: DESTROY, RUIN, CURRUPT (*PHTHEIRO*)**

▣ **"తన దాసుల రక్తమునుబట్టి దానికి ప్రతిదండన చేసెను"** ఇది బహుశా ద్వితీ. 32:43 లేక 2 రాజులు 9:7 లకు సూచన కావచ్చు (చూ. రోమా 12:19). దేవుడు తన పరిశుద్ధుల ప్రార్థన తరుపున పనిచేస్తాడు (చూ. ప్రక. 6:9-11; మత్తయి 7:7-8; 21:22; యోహాను 21:22; 14:13-14; 15:7,16; 16:23-24,26; యాకోబు 4:2; 1 యోహాను 3:22; 5:14-16).

దేవుని-విరోధ లోక విధానము ఎప్పుడూ దేవుని ప్రజలను హింసపట్టే మరియు చంపే దానిలో ఉంటుంది. దుష్టుడు తన అసలు స్వరూపాన్ని బయటపెట్టేందుకు అనుమతిస్తాడు (చూ. ప్రక. 13:5,7,15).

**19:3 "ఆ పట్టణపు పొగ యుగయుగములు పైకి లేచుచున్నది"** ఇది యెషయా 34:10 ని సూచిస్తున్నది, అంతర్జాతీయ తీర్పును తెలుపుతున్నది. ఈ సాహిత్య ప్రక్రియ (అంత్యకాలసాహిత్యము) సత్యాన్ని తెలియజేయడానికి చిహ్నాలను ఉపయోగిస్తున్నదని గుర్తుంచుకోండి. సత్యము ఇక్కడ రెండు వీలగు రెండు నాభులలో ఒకటిగా కనిపిస్తున్నది:

1. నిత్య దండన (చూ. ప్రక. 6:10; మత్తయి 3:12; 25:41; లూకా 3:17; మార్కు 9:43,48)
2. పూర్తి నాశనము (చూ. యెషయా 34:8-10). ఇదే సత్యము ప్రక. 14:11 లో కూడా కనిపిస్తుంది.

**19:4 "యిరువది నలుగురు పెద్దలును"** ప్రక. 4:4 లోని నోట్స్ చూడుము.

▣ **"ఆమెన్"** ఈ పదము ప్రక. 1:6,7; 3:14; 5:14 మరియు 7:12; 19:4; 22:20; మరియు 22:21 లలో ఉపయోగింపబడింది. ఇది హెబ్రీ పా.ని. పదము "విశ్వాసము" (ఎమెత్, చూ. హబ. 2:4). దీని అసలు సహజార్థము "స్థిరముగా ఉండడ ము" లేక "ఖచ్చితంగా ఉండడము" గా ఉండేది. పా.ని. లో దేవుని విశ్వసనీయతకు అన్వర్తింపబడుతూ వచ్చింది. ఏదిఏమైనా, క్రొ.ని. లో దీని ఉపయోగము ప్రాథమిక ప్రార్థనాక్రమములో "నేను ఒప్పుకొంటున్నాను" లేక "నేను చెప్పుతున్నాను" అనే భావముతో ఉపయోగింపబడింది. **ప్రత్యేక అంశము: ఆమెన్ (SPECIAL TOPIC: AMEN)** చూడుము.

**ప్రత్యేక అంశము: పా.ని. లోని విశ్వాసము, నమ్మకము, విశ్వసనీయత (SPECIAL TOPIC: Believe, Trust, Faith, and Faithfulness in the Old Testament)**

**19:5 "యొక స్వరము సింహాసనమునొద్దనుండి వచ్చెను"** "మన దేవుడు" అనే పదాన్ని బట్టి (ప్రక. 19:5బి) ఇది ఒక దూత అని, దేవుడు కాదని తెలుస్తున్నది. దేవుడు ఎన్నడూ దేవుణ్ని "మన దేవుడు" అని పిలువలేదు (మిఖాయేలు మాగిల్, ఎన్ టి ట్రాన్సిలైన్, పే. 10:11).

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:5బి-6ఎ**

**5బి మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయనను స్తుతించుడి.**
**6 అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు**

▣ **"మన. . .ఆయనను స్తుతించుడి"** ఇది కీర్త. 115:13; 134:1; 135:1 వచనాలను సూచిస్తున్నది. ఈ పదము వర్తమాన యాక్టివ్ ప్రార్థనార్థకములో ఉంది, కానీ ఇది ప్రక. 19:1,3,4 మరియు 6 వచనాలలో ఉన్న "హల్లెలూయ" కు భిన్నముగా ఉంది. ఇది మతసిద్ధాంతపరంగా అసహజమైన పదము, "మన దేవుడు" అని దూత ఉపయోగించింది, అయితే ప్రక. 19:10 దూతలు తమను తాము పరిశుద్ధుల పరిచర్యలతో చేర్చుకోవడము కాక, యేసును గురించి పరిశుద్ధుల సాక్ష్యాలతో కూడా తమను చేర్చుకొన్నారు.

▣ **"దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు"** ఇది కీర్తణ 115:13 ను సూచిస్తున్నది (ముందు ప్రక. 11:18 లో ఉపయోగించబడింది).

**19:6** ఈ వివరణాత్మక వచనాలు ఈ కింది వాటికి ఉపయోగింపబడ్డాయి

1. యెహె. 43:3లో దేవునికి
2. దాని. 10:6 లో ఒక అధికారముగల దేవదూతకు
3. ప్రక. 1:15 లో క్రీస్తు కొరకు
4. ప్రక. 14:2 లో విమోచింపబడ్డ సమాజానికి
5. ఈ సందర్భములో ఒక గాయక దూతసమూహాల అయినట్లు కనిపిస్తున్నది

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:6బి-8**

**6బిసర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు. 7ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధ పరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని. 8మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతిక్రియలు.**

▣ **"సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు"** వివిధ రూపాలలో ప్రక. 1:8, 4:8; 11:7; 15:3; 16:7; 14; 19:15; మరియు 21:22 వచనాలలు కనిపిస్తున్న ఈ మూడుగా ఉన్న దేవుని పేర్లు (యెహోవా, ఎలోహీమ్, మరియు ఎల్ షద్దాయి) పా.ని. నుండి వచ్చాయి.

"మన" అనే నామవాచకము చాలా అరుదైన పదము ఎందుకంటే ఇది దేవదూత ద్వారా పలకబడింది. ఈ మూడుగానున్న పేరుతో ఈ పదము మరెక్కడా కనిపించలేదు. అయినా, దీని చేరికకు ఉన్న పాఠ్యభాగ ఆధారము చాలా బలమై ఉంది.

1. "మన ప్రభువైన దేవుడు" లోని అసలు ఎమ్ ఎస్ యొక్క $\aleph^2$ ఆది సవరణ (యు ఎస్ బి[4] దీనిని పాఠ్యములో ఉంచింది కానీ "సి" రేటింగ్ ఇచ్చింది)
2. అసలు ఎమ్ ఎస్ యొక్క $\aleph^*$ లోని "దేవుడు, మన ప్రభువు"
3. ఆ తరువాత వచ్చిన చిన్న గ్రీకు పాఠ్యభాగాలలోని, "మన దేవుడు" (ఎమ్ ఎస్ ఎస్ 051, 209)
4. "ప్రభువైన దేవుడు" (ఎమ్ ఎస్ ఎ)
5. "ప్రభువు" (పెషిట మరియు కోప్టిక్ భాషాంతరాలు)

ప్రత్యేక అంశము: దేవుని పేర్లు, సి. మరియు డి. (Special Topic: Names for Deity, C. and D.

[ప్రత్యేక అంశము: షద్దాయి  (Special Topic: *Shaddai*)](#)

▣ **"ఏలుచున్నాడు"** ఈ యారిస్ట్ కాలక్రియాపదము మీద చాలా తర్కణ ఉంది (చూ. ప్రక. 11:17).  కొంతమంది దేవుడు పాలించుటకు ప్రారంభించాడు అన్నట్లు చూశారు (ఒక ఇంగ్రెసివ్ లేక ఇన్సెప్టివ్ ఆర్టిస్ట్, చూ. కీర్త. 93:1; 97:1, ఎన్ జె బి).  అయినా దేవుడు ఎప్పుడూ పాలిస్తున్నాడు (ఒక కాంస్టెంటివ్ లేక నోమిక్ యార్టిస్ట్, చూ. 99:1).  కొంతమంది దీనిని దేవుడు ఇప్పుడు పరలోకములో చేస్తున్నట్లు ఇప్పుడు భూమిని పరిపాలిస్తున్నట్లు పరిగణించారు (ఒక కల్మినేటివ్ లేక ఎఫెక్టివ్ యారిస్ట్, చూ. మత్తయి 6:10).  వివిధ తీర్పుల క్రమాలు (ముద్రలు, బూరలు, పాత్రలు) తరువాత అంత్యకాలము మరియు దేవుని రాజ్యము యొక్క వ్యాప్తకము ప్రకటన గ్రంధమందు అనేక సార్లు కనిపిస్తుంది.  ఇది ప్రక. 11:15 లాగే ఉన్నట్లుంది.  ఇది యెషయా 24:23; 52:7 లేక మీకా 4:7 లను కూడా సూచిస్తున్నట్లుంది.  [ప్రత్యేక అంశము: దేవుని రాజ్యములో పరిపాలన](#) చూడుము [(SPECIAL TOPIC: Reigning in the Kingdom of God)](#)

**19:7** ప్రక. 19:7 లోని మొదటి రెండు క్రియలు సంశయార్ధకాలుగా ఉన్నాయి

1. సంతోషపడెదము – వర్తమాన సకర్మక క్రియ
2. ఉత్సహించెదము – వర్తమాన సకర్మక క్రియ

మూడవ క్రియకు అనేక తేడాలు ఉన్నాయి.

1. డోసోమెన్ (ఇర్రెగ్యులర్ యారిస్ట్ యాక్టివ్ సబ్జంక్టివ్) – ఎమ్ ఎస్ పి
2. డోసోమెన్ (భౌష్యత్తు), "మేము మహిమపరచెదము" – ఎమ్ ఎస్ ఎస్ $\aleph^2$, ఎ
3. డోమెన్ (యారిస్ట్ యాక్టివ్ సబ్జంక్టివ్) – ఎమ్ ఎస్ $\aleph^*$

1 మరియు 3 వరుస సంఖ్యలు "మహిమ పరచెదము గాక" అని రెండు క్రయాపదాలుగా తర్జుమా చేయబడి ఉండచ్చు.  2వ. వరుస సంఖ్య "మేము మహిమ చెల్లించెదము" (ఆర్ ఎస్ వి) గా తర్జుమా చేయబడి ఉండచ్చు.  యు బి ఎస్[4] #1 కి "సి" రేటింగ్; యు బి ఎస్[3] దీనికి "డి" రేటింగ్ ఇచ్చింది.  ఏది అసలు పదమో కమిటీ నిర్ణయించుకోలేక పోయింది.

[ప్రత్యేక అంశము: పాఠ్యసంబంధిత విమర్శ (Special Topic: Textual Criticism)](#)

▣ **"ఆయనను మహిమ పరచెదము"** ఇది బహుశా నమ్మడానికి, విశ్వసించడానికి లేక క్రీస్తులో నమ్మకముంచడానికి సాదృశ్యము ఉన్న వచనము కావచ్చు.  ప్రక. 11:13లో బహుశా ఇది దేవుని న్యాయతీర్పు కార్యాలను బట్టి కొంతమంది మారుమనస్సు పొంది విశ్వాసులుగా మారారు అనే అర్థాన్ని ఇవ్వవచ్చు.  ప్రక. 14:7 లో ఈ పదము దేవుని ప్రజల కొరకు ఉపయోగింపబడి, ప్రక. 16:9 లో దేవుని ఆరాధించడానికి నిరాకరించి బాధింపబడిన అవిశ్వాసులకు ఉపయోగింపబడింది.

[ప్రత్యేక అంశము: మహిమ (కబోద్, పా.ని.)  (Special Topic: Glory (*kabod*, OT)](#)

[ప్రత్యేక అంశము: మహిమ (డోక్స, క్రొ.ని)  (Special Topic: Glory (*doxa*, NT)](#)

▣ **"గొఱ్ఱపిల్ల వివాహోత్సవము"** "గొఱ్ఱపిల్ల" అనే పదానికి పా.ని. యొక్క బలియర్పణ అనే సహజార్ధము ఉంది (చూ. లేవీ. 1-7).  ఈ వచనము సామూహిక విందుతో ఉన్న త్యాగభరిత అంశముతో జతకలపబడి ఉంది (శాంతి సమర్పణ).  ఈ వివాహ విందుకు మత్తయి 8:11; 26:29; లూకా 14:15; 22:16 లలోని వివాహవిందు సూచన కలిగి ఉంది.  ఇది యూదుల వివాహాల యొక్క సంస్కృతి అయిన నిశ్చిత్తార్థము, ఎదురు చూసే కాలము, ఏడు దినాల వివాహవిందుల మీద గురి ఉంచి ఉంది.  కొన్ని వాక్యభాగాల లోపే ఈ సాదృశ్యము దేవుని

ప్రజలు ఒక వధువుగా కాకుండా, అతిధులుగా మారిపోవడము గమనిస్తే చాలా ఆశ్చర్యముగా ఉంది (చూ. ప్రక. 19:9 మరియు మత్తయి 22:1-14). ఈ సాదృశ్యము మళ్ళీకూడా ప్రక. 21:2,9 లో దేవుని ప్రజలు "క్రొత్త యెరూషలేము" గా మారుతున్నది. దేవుడు మరియు తన సంఘముల మధ్య ఉన్న వివాహబంధ సాదృశ్యము పా.ని. లో యెషయా 54:4-8; 62:5; యిర్మీయా 31:32; యెహెజ్కేలు 16; మరియు హోషియా 2:14-19 లలో కనిపిస్తుంది. ఈ సాదృశ్యము క్రొ.ని. లో 2 కొరింథీ. 11:2; ఎఫెసీ 5:21-31; ప్రక. 19:9; 21:2,9; 22:17 కనిపిస్తున్నది. ఇంకా యేసు ఒక పెళ్ళికుమారుని వలె వర్ణించబడ్డాడు (చూ. మత్తయి 9:15; మార్కు 2:19-20; లూకా 5:34-35; యోహాను 3:29). మత్తయి లోని అనేక ఉపమానాలు ఇదే సూత్రాన్ని కొనసాగిస్తున్నాయి (చూ. మత్తయి 22:1-14; 25:1-13). బైబిలు సంబంధిత ఒడంబడికకు వివాహము ఒక మంచి మానవిత ఉదాహరణ.

▣ **"ఆయన భార్య తన్నుతాను సిద్ధ పరచుకొనియున్నది"** ఇది ఒక యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్. కొంతమంది దీనిని ఒక పుణ్యకరమైన మానవ కార్యముగా విశ్లేషించారు. ప్రక. 19:8 యొక్క యారిస్ట్ పాసివ్ ఈ వ్యాఖ్యానము సరైనది కాదని తెలియజేస్తున్నది. ఈ సందర్భము ప్రక. 19:9 లోని ఒక సంపూర్ణ పాసివ్ అసమాపక క్రియగా ఉన్న దేవుని ప్రారంభ కార్యము (చూ. యోహాను 6:44,65) కొరకు ఆయన ఆహ్వానమునకు మరియు మానవుడు ఇవ్వవలసిన విశ్వాస సమాధానాలకు (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21) మధ్య వైరుధ్యము కలుగజేస్తున్నది. ఈ వైరుధ్యము గల సంబంధము ఫిలిప్పీ 2:12-13లో కూడా చూడగలము. అయితే దీనికి బలము చేకూర్చే వాస్తవము ప్రక. 19:8 లో ఉంది. ఇక్కడ దేవుడు వస్త్రములు ధరించుకొనుటకు అనుమతినిచ్చాడు, అయితే ఈ వస్త్రాలు దేవుని ప్రజల యొక్క మంచి కార్యాలను (నీతికార్యాలు) సూచిస్తున్నాయి (చూ. ప్రక. 14:13; ఎఫెసీ. 2:10; 1 తిమోతి 5:25).

వోర్డ్ పిక్చర్స్ ఇన్ ది న్యూ టెస్టమెంట్ లో ఎ. టి. రాబర్ట్ సన్ ప్రక. 19:7 మీద ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యానము వ్రాసాడు. "అంత్యాకాల గ్రంథములో స్త్రీకి మూడు సాదృశ్యాలు ఉన్నాయి (12 వ. అధ్యాయములో తల్లి, 13 మరియు 19 లో వేశ్య, మరియు చివరిలో ఇక్కడ క్రీస్తు యొక్క వధువు). మొదటి మరియు మూడు సంఘాన్ని ఆమె జీవితములోని మూడు కోణాలలో చూపుతున్నది, రెండవది దానికున్న గొప్ప విరోధి మరియు శత్రువును (స్వీటె) చూపుతున్నది" (449 పే).

**19:8 "పరిశుద్ధుల నీతిక్రియలు"** "నీతి క్రియలు" (*డికాయియమో*) అనే పదము క్రొ.ని. లో అనేక విధాల ఉపయోగింపబడింది.

1. ఇది దేవుని యొక్క న్యాయక్రియలను సూచిస్తున్నది (చూ. ప్రక. 15:4)
2. ఇది మానవలందరి కొరకు చనిపోయిన యేసు క్రియను సూచిస్తున్నది (చూ. రోమా 5:16,18)
3. ఇది విశ్వాసుల యొక్క న్యాయ జీవితాలను సూచిస్తున్నది (చూ. ప్రక. 19:8)
4. ఇది ఒక కట్టడ, ఒక ఆజ్ఞ, ఒక ఉత్తరువు, ఎక్కువగా మోషే ధర్మశాస్త్రాన్ని సూచిస్తున్నది (చూ. లూకా 1:6; రోమా 1:32; 2:26; 8:4; హెబ్రీ. 9:1,10).

ఈ గ్రీకు కుటుంబ పదాలు (*డికాయియో, డికాయియోసిస్, డికాయియోస్*) సంబంధించిన ప్రధాన సిద్ధాంతపరమైన అంశము ఏమిటంటే ఎలా పతనమైన మానవుడు మంచివానిగా, నీతిమంతునుగా, తగినవానిగా, న్యాయవంతునిగా ఆరోపించుకోగలడు అనేదే. ఈ ఆత్మకు సంబంధించిన పరిస్థితి మానవ ప్రయత్నాన్ని బట్టి నెరవేరదు అనే గట్టిగా చెప్పాలి (చూ. రోమా 3:21-30; ఎఫెసీ. 2:8-9), కానీ ఇది దేవుని ఎన్నిక ద్వారా (తండ్రి), దైవిక క్రియ ద్వారా (కుమారుడు) మరియు దైవ పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా వీలవుతుంది (చూ. యోహాను 6:44,65). మానవుడు కేవలము పూర్తిగావించబడిన ఫలితాన్ని మాత్రము అందుకోగలడు (చూ. రోమా 5; 2 కొరింథీ. 5:21).

సరిగా జీవించడము, క్రీస్తులాంటి జీవితాన్ని జీవించడమే మంచి యొక్క గురి (చూ. రోమా 9:29; గలతీ. 4:19; ఎఫెసీ. 1:4; 2:10). దేవునితో ఉన్న సంబంధానికి ఋజువు నీతికరమైన జీవితము (చూ. ప్రక. 14:13), అంతేగానీ అది ఆ సంబంధానికి ఆధారము కాదు (చూ. గలతీ. 3:1-3)!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:9-10**

**[9]మరియు అతడు నాతో ఈలాగు చెప్పెనుగొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడిన వారు ధన్యులని వ్రాయుము; మరియు ఈ మాటలు దేవుని యథార్థ మైన మాటలని నాతో చెప్పెను. [10]అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడువద్దు సుమీ. నేను నీతోను, యేసునుగూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను; దేవునికు నమస్కారము చేయుము. యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచన సారమని నాతో చెప్పెను.**

**19:9 "ధన్యులు"** ప్రకటన గ్రంధములో విమోచింపబడ్డవారికి ఉన్న ఏడు ధన్యతలలో ఇది నాల్గవది (చూ. ప్రక. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14).

▣ **"పిలువబడిన వారు"** ఇది ఒక పర్ఫెక్ట్ పాసివ్ పార్టిసిపుల్, ఇది రక్షణ కొరకు దేవుని పిలుపును ఉద్ఘాటించి చెప్పుతున్నది (చూ. ప్రక. 17:14; యోహాను 6:44,65).

▣ **"ఈ మాటలు దేవుని యథార్థ మైన మాటలని"** ఈ వచనము దూత యొక్క సందేశములోని విశ్వసనీయతను ఉద్ఘాటిస్తున్నది (చూ. ప్రక. 21:5; 22:6).

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలోని సత్యము (పదము) (Special Topic: True (the term) in John's Writings)**

**19:10 "అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా"** యోహాను దేవదూతను ఆరాధించుట మీద చాలా తర్కంణ చోటుచేసికొంది (చూ. ప్రక. 22:8). బహుశా యోహాను ఈ పదాన్ని కావాలనే దూత ఆరాధనకు విరోధంగా దీనిని జతచేసి ఉండచ్చు (చూ. ప్రక. 22:9; కొలస్సీ. 2:18). ఈ బలమైన దూతను వలన యోహాను భయపడి ఉండచ్చు మరియు ఈ దూత ఈ కిందివి అయినట్లు భావించి ఉండచ్చు

1. ఒక దైవిక మూర్తిమంతము (చూ. ఆ.కా. 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16; నిర్గ. 32,4; 13:21; 14:19; న్యాయ. 2:1; 6:22-23; 13:3-22; జకర్యా 3:1-2; లూకా 24:5)
2. లేక ఒక ఆత్మ యొక్క శారీరక మూర్తిమంతము (చూ. ప్రక. 22:8-9).

**ప్రత్యేక అంశము: ఆరాధన (Special Topic: Worship)**

▣ **"నేను నీతోను, యేసునుగూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను"** ప్రక. 1:1 లో యోహాను ఇదే పదముతో తనను తాను పిలుచుకొన్నాడు. దేవదూత తనను తాను కేవలము ఒక దేవుని యొక్క సేవకుని (చూ. ద్వితీ. 33:2; కీర్త. 103:21; దాని. 17:10) వలె మాత్రమే కాక విమోచింపబడ్డ మానవాళిగా కూడా పరిగణించుకొన్నాడు (చూ. హెబ్రీ. 1:14). ఈ దూత ఇంకా తనను తాను యేసు యొక్క సాక్షిగా కూడా గుర్తించుకొంది, సహజముగా ఇలా దూతలకంటె ఎక్కువుగా పరిశుద్ధుల చెప్పబడుతారు (చూ. ప్రక. 12:17).

▣ **"యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచన సారము"** ఇది చాలా అరుదైన వచనము మరియు చాలా విస్తృతముగా విశ్లేషింపబడింది. ఇది ఈ క్రింది వాటిలో దేనినైనా సూచించవచ్చు

1. యేసు ప్రవచన గురి వలె

2. యేసు క్రొత్తయుగములో పరిశుద్ధాత్మను తెచ్చిన గుర్తు వలె ప్రవచనము తిగిగి వచ్చిందనే వాస్తవము (చూ. ప్రక. 1:2; 6:9; 12:17 మరియు ఈ వచనము లాంటి ప్రయోగముగా ఉన్న ఒకే వచనము 14:12)
3. యేసు ప్రవచము యొక్క ఊపిరి ( 2 తిమోతి 3:16 లోని "దేవుని ఊపిరి" ఇలాంటిదే)

ఈ సందర్భము యేసు యందు నమ్మిక ఉంచువారు పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడుతారు అని తెలయిజెప్పుతున్నది. ఈ కిందివి జరగక పోతే ఎవడునూ యేసు నొద్దకు రాలేడు

1. ఆత్మ నింపుదల (చూ. యోహాను 6:44,65)
2. సువార్తను అర్థము చేసికోనేలా సహాయపడడము
3. క్రీస్తుయందు నమ్మిక ఉంచడానికి ప్రోత్సాహము
4. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందకపోతే
5. క్రీస్తు తనలో నిర్మించబడకపోతే (చూ. యోహాను 16:8-11)

పరిశుద్ధాత్మ పరిచర్య క్రీస్తును అధికము చేస్తుంది!

**ప్రత్యేక అంశము: యేసు మరియు పరిశుద్ధాత్మ (Special Topic: Jesus and the Spirit)**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:11-16**

**[11]మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు. ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు [12]ఆయన నేత్రములు అగ్నిజ్వాల వంటివి, ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకే గాని మరి ఎవనికిని తెలియదు; [13]రక్త ములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. [14]పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయనను వెంబడించుచుండిరి. [15]జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలు చున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును. [16]రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను వ్రాయబడియున్నది.**

**19:11 "మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని"** ఇది పర్ఫెక్టు పాసివ్ పెర్బల్ రూపకము, బహుశా యెహె. 1:1 కి సంబంధించి ఉండచ్చు. ప్రకటన గ్రందములో అనేక సార్లు యోహానుకు ముందుకు (కొద్ది కొద్దిగా) నడిపించడానికి సత్యాన్ని బయలుపరచుటక పరలోకము తెరవబడింది (చూ. ప్రక. 4:1,11:19; 15:5). ప్రక. 3:7 లోని నోట్స్ చూడుము.

▣ **"ఒక తెల్లటి గుఱ్ఱము"** మునుపు పేరాగ్రాఫ్ లో ఉన్న పెండ్లి కుమారుడు ఇంకా ఒక సమస్తాన్ని జయించిన యోధుడుగా బయలుపరచబడు చున్నాడు. ఇది యూదులు మొదటి రాకడలో యేసును ఎదురుచూసినట్లు ఇప్పుడు క బలమైన సైన్యాధిపతిగా ఉన్నట్లు తెలయిజేస్తున్నది. ఇది పౌలు 1 థెస్స. 4:13-18 లో రెండువ రాకడ (పరౌసియా) ను గురించి చెప్పినదాని కంటె కొంత భిన్నముగా ఉంది. హింసింపబడుతున్న క్రైస్తవ సమాజానికి ఇది చాలా ధైర్యపరచు సాదృశ్యమై ఉంది. విశ్లేషకులు తప్పనిసరిగా గుర్తించుకోతగినవి

1. ఇది రెండవ రాకడను గురించి పూర్తి మరియు ముగించబడిన తర్కణ కాదు

2. ఇది సాంకేతిక మరియు అంత్యకాల భాషలో చెప్పబడింది
3. ఇది సత్యము; మన దేవుడు, క్రీస్తులో, వ్యక్తిగతంగా మళ్ళీ వచ్చి తన సొంతవారిని స్వీకరించి (చూ. యోహాను 14:2-3) మరియు వారి వారి క్రియల చొప్పున మానవులందరికి తీర్పు ఇస్తాడు (చూ. గలతీ. 6:7)

▣ **"దానిమీద కూర్చుండియున్నవాడు"** ప్రక. 6:2 లో తెల్లటి గుఱ్ఱము ఉన్నప్పటికిని, ఇది అది కాదు.

▣ **"నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు"** హెబ్రీ భాషలో "నమ్మకము మరియు సత్యము" ఒక ప్రామాణికత్వాన్ని తెలియజెప్పుతున్నది (చూ. ప్రక. 3:14 అలాగే ప్రక. 1:5; 3:7).

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలోని "సత్యము" (అంశము) (Special Topic: "Truth"(the concept) in John's Writings)**

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలోని "సత్యము" (పదము) (Special Topic: "Truth"(the term) in John's Writings)**

▣ **"ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు"** ఇది యెషయా 11:3-5 ను సూచిస్తున్నది (చూ. యెషయా 9:7; 16:5; 32:1; కీర్త. 96:13), ఇది క్రొత్త యుగ నీతిని, క్రొత్తయుగ ఆత్మను వివరిస్తున్నది.

**ప్రత్యేక అంశము: నీతి (SPECIAL TOPIC: Righteousness)**

**19:12 "ఆయన నేత్రములు అగ్నిజ్వాల వంటివి"** ఇది యేసుకు ప్రక. 1:14 మరియు 2:18 ల నుండి తీసికొనబడిన వర్ణన. దీనికి దాని. 10:6 లోని పా.ని. దూతగణాల నేపధ్యము ఉంది.

▣ **"ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను"** ఇది రాచరిక కిరీటాలను సూచిస్తున్నది. యేసు ఈ కింది వారికంటె ఎక్కువ కిరీటాలు ఉన్నాయి

1. ప్రక. 6:2 లోని తెల్లటి గుర్రము మీదున్న రౌతు
2. సాతాను (ఎర్ర మహాఘటసర్పము, ప్రక. 12:3)
3. ప్రక. 13:1 లోని మృగము

▣ **"వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకే గాని మరి ఎవనికిని తెలియదు"** ఇది బహుశా ప్రక. 2:17 కు సూచనగా ఉంది అయితే దాని అర్థము ఇప్పటికీ స్పష్టముగా తెలియదు. కొంతమంది దీనిని వారి మీద అధికారము ఉంచుకోవడానికి దేవుని పేర్లు తెలిసికోవడము అనేది ఒక పురాతన నమ్మకముగా చూస్తున్నారు. మిగిలిన కొందరు క్రీస్తు స్వభావాన్ని పూర్తిగా ఎవ్వరూ తెలిసికొనలేరనే సత్యానికి ఋజువుగా ఉందని అంటారు. పేరు తెలియలేదు గనుక, ఈ కింది యేసు యొక్క పేరులను ఇది సూచించలేదు:

1. ప్రక. 19:11 లోని "నమ్మకము మరియు సత్యము"
2. ప్రక. 19:13 లోని "దేవుని వాక్యము"
3. ప్రక. 19:16 లోని రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువు

**19:13 "రక్త ములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను"** ఇది యెషయా 63:3 లోని యెహోవా న్యాయతీర్పు యొక్క పద్యాన్ని సూచిస్తున్నది, ఇది ప్రక. 19:15 ను కూడా సూచిస్తున్నది. "ముండబడిన" (ఎమ్ ఎస్ ఎ, యు బి ఎస్[4] దీనికి బి రేటింగ్ ఇచ్చింది)

లేక "చెల్లబడిన" ( యెషయా 63:2 నుండి ఎమ్ ఎస్ ఎస్ א*) అనే పదము పరోక్షభూతకాలములో ఉంది; ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నదంటే విశ్లేషకులకు ఏకాభిప్రాయము లేదు

1. ఆయన శత్రువుల యొక్క రక్తము, ఇది ఈ పేరాగ్రాఫ్ యొక్క గురిగా ఉండి, ఆ.కా. 49:10-11 మీది ఒక తర్గమ్ లోనికి ప్రతిబింబిస్తున్నది (అయినా, సందర్భాన్నిబట్టి, యుద్ధము జరగలేదు)
2. తన సొంత విమోచన, త్యాగపూరిత రక్తము, ఇందులో పరిశుద్ధుల తన సొంత వస్త్రాలను కడుగుకొని తెల్లగా చేసికొంటారు (ప్రక. 7:14)
3. ఇంకా ఇది తనకు ఎంతో విలువైన తన సాక్షుల రక్తము అయ్యే అవకాశము కూడా ఉంది. ఈ సందర్భానికి ఇదే సరైనదిగా ఉంది.

ఈ సందర్భానికి #1 సరిగ్గా సరిపోతున్నట్లుంది.

▣ **"మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది"** ఇది *లాగోస్* అనే పదము, ఇది ప్రకటన గ్రంధాన్ని అపోస్తులుడైన యోహానుకు జత కలుపుతున్నది, బైబిలు గ్రంధకర్తలలో ఆయన మాత్రమే యేసుకు పేరుగా దీనిని ఉపయోగించాడు (చూ. యోహాను 1:1,14; 1 యోహాను 1:1).

సువార్త అటు వ్యక్తిగాను (దేవుని జీవవాక్యము, యేసు) ఇటు సందేశము గాను (వ్రాయబడిన దేవుని వాక్యము, బైబిలు) రెండుగాను ఉంది. ఇదే ద్వంద కోణము "విశ్వాసము" అనే పదము యొక్క బైబిలుపరమైన ప్రయోగానికి ఉంది, ఇది యేసును ఆహ్వానించడానికి వ్యక్తిగతమైన కోణము మరియు సిద్ధాంతపరమైన వాస్తవాలను విశ్వసించడానికి ఒక ఆలోచనపరమైన కార్యముగాను ఉంది ("విశ్వాసము," చూ. యూదా 1:3,20).

**ప్రత్యేక అంశము: *లోగోస్* యొక్క హెబ్రీ మరియు గ్రీకు నేపధ్యము (SPECIAL TOPIC: Hebrew and Greek Background of *Logos*)**

**19:14 "పరలోకమందున్న సేనలు"** ఇది రెండు విధాలుగా విశ్లేషింపబడింది.

1. ప్రక. 17:14 ను బట్టి మరియు ప్రక. 19:8 లోని పరిశుద్ధల వివరణను బట్టి, ఈ వెనువెంటనే ఉన్న సందర్భము, ఇది పరిశుద్ధులను సూచిస్తున్నదని చాలామంది అభిప్రాయపడ్డారు.
2. పా.ని. వాక్యాలు ద్వితీ. 33:2; కీర్త. 68:17; మరియు జకర్యా 14:4 అలాగే క్రొ.ని. వాక్యాలు మత్తయి 13:41; 16:27; మార్కు 8:38; 13:27; లూకా 9:26; 1 థెస్స. 3:13; 2 థెస్స. 1:7లను బట్టి అనేక మంది ఇది ఖచ్చితంగా దూతలను సూచిస్తున్నదని విశ్వాసించారు.

ఇదే గజిబిజి అనేక వాక్యభాగాలకు ఉంది.

**19:15 "ఆయన నోటనుండి"** ఇది యెషయా 11:4 మరియు ప్రక. 1:16 మరియు 2:16 లను సూచిస్తున్నది. ఇదే న్యాయతీర్పు యొక్క సాదృశ్యము యూదాతత్వ అంత్యకాల సాహిత్యములో కూడా కనుగొనగలము (చూ. IV ఎస్డ్రాస్ 12:6; సొలోమోను యొక్క కీర్తనలు 17:10,45,49; మరియు I ఈనోకు గ్రంధము 62:6).

▣ **"వాడిగల ఖడ్గము"** ఇది సువార్త శక్తికి లేక చెప్పబడిన దేవుని వాక్యానికి ఒక సాదృశ్యముగా ఉంది (చూ. ఆ.కా. 1; యెషయా 55:11; యోహాను 1:1; 2 థెస్స. 7:8), ఇది అక్షరాక్షర వివరణ కాదు.

యెహె. 38:39 లో అంత్యకాల తిరుగుబాటు చేసే మానవ సేనల నాశన వర్ణన చిత్రింపబడింది. ఈ నాశనము వీటి ద్వారా కలుగుతుంది (1) ఖడ్గము (చూ. యెహె. 38:21; మరియు ప్రక. 19:15,21) లేక (2) ఆకాశము నుండి అగ్ని (చూ. యెహె. 38:22; 39:6; మరియు ప్రక. 20:9). యెహెజ్కేలు 38-39 లను ప్రతిబింబిస్తున్న ప్రకటన 19 మరియు ప్రకటన 20 ల మధ్య ఈ సమాంతరాలు (అది., జనుల సేనలను

వివిధ రకాలుగా నాశనము చేయుట) పునరావృత్తిని తెలుపుతున్నాయి. 19వ. అధ్యాయములోని క్రీస్తు రెండవ రాకడ ప్రక. 20:1-10 లో వివిధ తీరులుగా పునరావృతమైంది. ముద్రలు, బూరలు మరియు పాత్రలు మధ్య ఇప్పటికే పునర్వీమర్శలను చూశాము.

▣ **"జనములు"** ఈ సైన్యాల పా.ని. మూలము యెహెజ్కేలు 38 లో చెప్పబడిన దైవభీతి లేని రాజ్యాలు, ఇవి పురాతన తూర్పుప్రాంతాలన్నిటిలో ఉన్నాయి (చూ. ప్రక. 19:2,5,6,13). యోహాను యెహెజ్కేలు 38-39 లోని అంత్యకాల యుద్ధాన్ని (కీర్తన 2 కూడా కావచ్చు) మంచికి చెడుకు మధ్య జరిగిన అంత్యకాల సంబంధిత పోరాటాల గురించిన ఊహాభావాలకు ఆధారముగా తీసికొన్నాడు! యేసు పెద్ద ఖడ్గాన్ని కలిగి ఉన్నాడు! ప్రక. 2:26 మరియు 10:11 వచనాలలోని నోట్స్ చూడుము.

▣ **"ఆయన యినుపదండముతో వారిని ఏలును"** ఇది తెల్లటి గుర్రము మీద స్వారిచేస్తున్న వానిని గురించిన మూడు వివరణలలో ఇది రెండవది. ఈ తీర్పు యొక్క వర్ణన కీర్త. 2:9 మరియు 110:5-6 నుండి తీసికొనబడింది (చూ. ప్రక. 2:27; 12:5).

▣ **"ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును"** ఈ మూడువ తీర్పును గురించిన వివరణ యెషయా 63:2-3; యిర్మయా 51:33; విలా. 1:15; యావేలు 3:13 లకు ఒక సూచితముగా ఉంది (చూ. ప్రక. 14:19-20). త్రొక్కబడిన ద్రాక్షల రంగు పురాతన రక్తము, మరణము మరియు యుద్ధాలను తలపిస్తున్నది!

"దేవుని ఉగ్రత" కొరకు ప్రక. 7:14 లోని నోట్స్ చూడుము.

**19:16 "నామము ఆయన. . . తొడమీదను వ్రాయబడియున్నది"** "ఆయన తొడ" అనే పదము మీద చాలా తర్కణ ఉంది:

1. కీర్త. 45:3 పా.ని. ఉదాహరణ
2. ఈ స్థలములోనే సహజముగా ఖడ్గము వ్రేలాడుతుంది
3. ఈ స్థలములోనే గుర్రమీద కూర్చుని ఉన్నప్పుడు తన వస్త్రము స్పష్టముగా కనిపిస్తుంది
4. తన శరీరములో బలమైన కండ ఉన్న ప్రదేశము, ఇది తన బలానికి ఒక సాంకేతికము

▣ **"రాజులకు రాజు, మరియు ప్రభువులకు ప్రభువు"** ఇది రెండు పేర్లను సూచిస్తున్నదా లేక ఒక్క పేరును సూచిస్తున్నదా? ప్రకటన 17:14 ఇది ఒక పేరును సూచిస్తున్నట్లు తెలుపుతున్నది (చూ. 1 తిమోతి 6:15). దీనికి రెండు వీలగు పా.ని. నేపథ్యాలు ఉన్నాయి:

1. యెహోవా యొక్క వర్ణన (చూ. ద్వితీ. 10:17 మరియు ఈనోకు 9:4)
2. బబులోను వారు మరియు తరువాత యెహోవాకు మార్చబడిన పారసీక దేవత పేరు (చూ. దాని. 2:37)

ఈ వచనము అరామియాలో అక్షరాలు కూడితే 777 రావడము ఆసక్తికరమైన విషయము, ఇది క్రూరమృగానికి వచ్చిన మొత్తము 666 కు భిన్నముగా ఉంది. అత్యున్నత సంపూర్ణత వర్సెస్ అత్యున్నత అసంపూర్ణత.

## ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:17-18

**[17]మరియు ఒక దూత సూర్యబింబములో నిలిచి యుండుట చూచితిని. [18]అతడు గొప్ప శబ్దముతో ఆర్భటించి రండి, రాజుల మాంసమును సహస్రాధిపతుల మాంసమును బలిష్ఠుల మాంసమును గుఱ్ఱముల మాంసమును వాటిమీద కూర్చుండువారి మాంసమును, స్వతంత్రులదేమి దాసులదేమి కొద్దివారిదేమి గొప్పవారిదేమి, అందరియొక్క మాంసము తినుటకై దేవుని గొప్ప విందుకు కూడిరండని ఆకాశ మధ్యమందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచెను.**

**19:17 "సమస్త పక్షులు"** ఈ భయానక పేరాగ్రఫ్ పా.ని. లోని రెండు వాక్యభాగాలను సూచిస్తున్నది, ఇవి యుద్ధవాతావరణమును కలిగి ఉన్నాయి. ఈ సందర్భము ప్రక. 16:12-16 చెప్పబడిన ఆర్ మెగ్దాన్ అని పిలిచే యుద్ధము. 1 సమూ. 17:46 లో వలె ఈ మాంసాహార పక్షులు యుద్ధభూమికి రాబడ్డాయి (చూ. మత్తయి 24:28; లూకా 17:37) మరియు యెహె. 39:17-20, ఇది గాగ్ మరియు మగాగ్ అంత్య యుద్ధాలు. యోహాను తరచుగా పా.ని. లోని ఊహాభావాలను క్రొత్త విధానాలలో ఉపయోగిస్తాడు. 20వ. అధ్యాయంలో గాగ్ మరియు మగాగ్ యుద్ధాలు యుగాంతరము తరువాత సాతానుతో వ్యవహరించగా, 19 అధ్యాయంలోని యుద్ధము యుగముకు ముందే వచ్చి, క్యారమృగము మరియు తన అబద్ధప్రవక్తులతో వ్యవహరించింది.

▣ **"దేవుని గొప్ప విందుకు కూడి రండని"** "రండి" అని తర్జుమా చేయబడిన విశేషణము, ఒక యారిస్ట్ యాక్టివ్ ప్రార్ధనార్ధక బహువచనముగా ఉపయోగించబడింది. ఇది రెండవ పదము "కూడి" అనే దానికి సరిజోడు అవుతున్నది, ఇది యారిస్ట్ పాసివ్ ప్రార్ధనార్ధక బహువచనములో ఉంది. ఇది ప్రక. 19:7 మరియు 9 లో చెప్పబడిన గొఱ్ఱెపిల్ల వివాహ విందుకు వ్యతిరేకంగా ఉంది. గొఱ్ఱెపిల్ల తప్పిపోయిన జనులను వచ్చి రక్షణపొంది, ఆయన వివాహవిందులో పాల్గొనమని ఆహ్వానిస్తున్నది. అయితే దేవదూత, అంత్యకాల మహాయుద్ధములో మృతుల కళేబరాల విందుకు రండని మాంసాహార పక్షులను ఆహ్వానిస్తున్నది (చూ. యిర్మీయా 12:9; యెహె. 39:17). దేవుని ఉగ్రత నెరవేరుతుంది, మరియు ఇది తన శత్రువుల మాంసముతో ఏర్పాటుచేయబడిన ఒక విందు వలె సూచించబడింది (చూ. యెషయా 34:6; యిర్మీయా 12:12; 46:10; జఫన్యా 1:7).

**19:18** ఇది ప్రక. 6:15 వైపుకు తిరిగి వెళ్ళుతున్నది, ఇది కూడా అంత్యకాల వాతావరణమే, ఇక్కడ ఇదే మానవ సహజ వర్గాలు కూడా ప్రస్తావించబడ్డాయి. సమాధిచేయబడని అనే భయానక దృశ్యము ప్రత్యేకించి పురాతన తూర్పుప్రాంత ప్రజలకు గగుర్పాటు కలిగిస్తున్నది.

విజయశీలుడైన యేసు తిరిగి రాకడ ప్రతి తీర్పు వృత్తాల ముగింపులో: ముద్రలు, ప్రక. 6:12-17; బూరలు, ప్రక. 11:15-18; మరియు పాత్రలు, ప్రక. 19:1-21 కనిపిస్తుంది.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 19:19-21

**[19]మరియు ఆ గుఱ్ఱముమీద కూర్చున్నవానితోను ఆయన సేనతోను యుద్ధముచేయుటకై ఆ క్రూరమృగమును భూరాజులును వారి సేనలును కూడియుండగా చూచితిని. [20]అప్పుడా మృగమును, దాని యెదుట సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనిన వారిని ఆ మృగపు ప్రతిమకు నమస్కరించినవారిని మోసపరచిన ఆ అబద్ధప్రవక్తయు, పట్టబడి వారిద్దరు గంధకముతో నుండు అగ్నిగుండములో ప్రాణముతోనే వేయబడిరి. [21]కడమ వారు గుఱ్ఱముమీద కూర్చున్న వాని నోటనుండి వచ్చిన ఖడ్గముచేత వధింపబడిరి; వారి మాంసమును పక్షులన్నియు కడుపార తినెను.**

**19:19** అసలు యుద్ధము ప్రారంభమైంది. ఇది కీర్తనలు 2 ను సూచిస్తున్నది. ఇది ప్రత్యేకించి, అక్షరాక్షర అంత్యకాల యుద్ధాన్ని సూచిస్తున్నదా లేక మంచికి మరియు చెడుకు మధ్య జరుగుతున్న పోరాటానికి సాంకేతికమా? ప్రకటన యొక్క సాహిత్యప్రక్రియ సాంకేతికత్వాన్ని తెలుపుతున్నది; మత్తయి 24; మార్కు 13; లూకా 21: మరియు 2 థెస్సలోనీకయులకు 2 వాక్యాలు మాటకుమాటగా ఉన్నాయి. ఈ గజిబిజిసే ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించడానికి దైవజనుల మధ్య ఎక్కువ భిన్నాభిప్రాయాలకు కారణమైంది. పిడివాదము ఖచ్చితంగా సరైంది కాదు!

**19:20 "యెదుట సూచక క్రియలు చేసి. . . అబద్ధప్రవక్తయు"** ఇది రెండవ మృగము (చూ. ప్రకటన 13:11-18; 16:13). ఇది ప్రక. 13:12-13 నకు తిరిగి వెళ్ళుతున్నది, అక్కడ సముద్ర మృగముతో ఉన్న అబద్ధ ప్రవక్త యొక్క సంబంధము ఇక్కడ క్రీస్తుతో పరిశుద్ధాత్మకు ఉన్న సంబంధముతో వ్యంగ్యానుకరణము చేయబడింది.

▣ **"దాని ముద్రను వేయించుకొనిన"** (చూ. ప్రక. 13:16-17).

▣ **"వారిద్దరు గంధకముతో నుండు అగ్నిగుండములో ప్రాణముతోనే వేయబడిరి"** "అగ్నిగుండము" అనే వచనము ప్రకటన గ్రంధము యొక్క ప్రత్యేకతగా ఉంది, అయతే ఇది *గెహినా* అనే పదానికి పర్యాయపదంగా ఉంది (**ప్రత్యేక అంశము: మృతులు ఎక్కడ ఉంచబడ్డారు (Special Topic: Where Are the Dead?)** చూడండి), దీనిని యేసు తరచూ నరకానికి ఉపయోగించాడు. ప్రత్యేకంగా దీని పా.ని. సూచికము యెషయా 30:23-33 మరియు దాని. 7:11. అగ్ని లేక కాల్చడము అనే తీర్పుకు జతచేయబడిన ప్రవచన వాక్యభాగాలు అనేకములున్నాయి. ఈ నిత్యాగ్ని అనే సిద్ధాంతము అంత్యకాలసాహిత్య యూదాతత్వము నుండి అభివృద్ధి చెందింది (చూ. ఈనోకు 27:1సగం; 56:3సగం; 90:26; IV ఎజ్రా 7:36; అపోక్ యొక్క బరూక్ 59:10; 85:13 [పట్టిక జార్జి ఇ. లాడ్, *రెవెలేషన్స్*, పే. 258 నుండి తీసికొనబడింది]). ఈ వచనము ప్రక. 20:10,14; 21:8 లో ఉపయోగించబడింది. ఇది సాతాను మరియు తన అనుచరుల కొరకు ఉంచబడిన స్థలము అయితే దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసిన మానవులు కూడా వారి అంతిమ నివాస స్థలముగా చేసికొన్నారు. ఇది సాతాను యొక్క చివరి నివాస స్థలము. ఇది దేవుని మీద తిరుగుబాటు చేస్తే వస్తే చివరి ఫలితము మరియు ఇది శాశ్వతమైన ఆగాధ నిర్మాణము (చూ. మత్తయి 25:46; ప్రక. 9:11; 11:7; 17:8; 20:1,3).

**19:21** ఎవరైతే మృగము యొక్క ముద్దర వేయించుకోన్నారో (చూ. ప్రక. 13:16; 14:9,11), ఎవరైతే విశ్వాసులను హింసించారో, వారు ఇప్పుడు క్రీస్తు వాక్యము చేత చంపబడుతున్నారు (సముద్ర మృగము కూడా, చూ. 2 థెస్స. 2:8).

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ప్రక. 19:1-8 లోని దేవుని స్తుతిస్తున్న వివిధ గుంపులను పట్టిక చేయండి మరియు వారి స్తుతికి కారణాలు వ్రాయండి.
2. గొఱ్ఱెపిల్ల వివాహవిందు అనే భావము ఎక్కడ నుండి తీసికొన బడింది మరియు దాని అంతస్సూచనలు ఏమిటి.
3. ప్రక. 19:10 దేవదూతలను గురించి ఏమి తెలుపుతున్నది?
4. ప్రక. 19:17-21 వచనాలు క్రీస్తుకు అన్వయిస్తున్నట్లు వాటి ప్రాముఖ్యతను వివరించండి.
5. ప్రక. 19:17-21 లో ఏ యుద్ధము వివరించబడింది? అంత్యకాలములో ఎన్ని యుద్ధాలు జరుగుతాయి?

# ప్రకటన 20

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎన్ కె జె వి | ఎన్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎన్ జె బి |
|---|---|---|---|---|
| వెయ్యి సంవత్సరాలు | సాతాను వెయ్యి సంవత్సరములు బంధింపబడుట | సాతాను వెయ్యి సంవత్సరము బంధీ మరియు హతసాక్షల పాలన | వెయ్యి సంత్సరములు | వెయ్యి సంవత్సరముల పరిపాలన |
| 20:1-3 | 20:1-3 | 20:1-3 | 20:1-3 | 20:1-3 |
| | పరిశుద్ధుల క్రీస్తుతో పాటు వెయ్యి సంవత్సరములు పరిపాలింతురు | | | |
| 20:4-6 | 20:4-6 | 20:4-6 | 20:4-6 | 20:4-6 |
| సాతాను ఓటమి | సాతాను సమూహాల తిరుగుబాటు అణచివేత | సాతాను ఓడింపబడుట మరియు చివరి పోరాటం | సాతాను ఓటమి | |
| 20:7-10 | 20:7-10 | 20:7-10 | 20:7-10 | 20:7-10 |
| తెల్లటి గొప్ప సింహాసనము వద్ద తీర్పు | తెల్లటి మహా సింహాసన తీర్పు | అంతిమ తీర్పు | అంతిమ తీర్పు | అంతిమ తీర్పు |
| 20:11-15 | 20:11-15 | 20:11-15 | 20:11-15 | 20:11-12<br>20:13-15 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మొదలుగున్నవి.

**ప్రకటన 20:1-15 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి**

A. సిద్ధాంతపరంగా 20వ. అధ్యాయం ప్రక. 19 వ. అధ్యాయానికి (రెండవ రాకడ) మరియు ప్రక. 21-22 అధ్యాయాలకు (నిత్యరాజ్యము) సంబంధించి ఉంది. రెండవ రాకడ క్రీస్తు వెయ్యి సంవత్సరాల పరిపాలనకు ముందే ఉంటుందా అనేది విశ్లేషణాత్మక ప్రశ్న, ఒకవేళ ఉంటే, కొంతమంది ముందు-వెయ్యి సంవత్సరవాదం అనివార్యము అని అంటున్నారు (ఒకవేళ ఇది ఒక చారిత్రిక వృత్తాంతము వలె విశ్లేషించినట్లైతే). అయితే ఒకవేళ ప్రక. 20:22 ఒకక్రొత్త భాగమై ప్రక. 17-19 లను పునశ్చరణ అయితే (చూ. డబ్ల్యూ. హెండ్రిక్సన్, *మోర్ దాన్ కాంకర్స్*)? ఈ మార్పు ముద్రలు, బూరలు మరియు పాత్రల మధ్య ఉన్న పునశ్చరణలకు సమానము, అప్పుడు కొంతమంది ఆదర్శవాదం లేక వెయ్యిసంవత్సరాల రహిత వాదం సరిగ్గా సరిపోతున్నట్లు రూపొందిస్తున్నారు.

B. ప్రకటన 20 అధ్యాయం, బైబిలులోని ఏ ఇతర భాగాలలో బయలుపరచబడని అనేక సిద్ధాంతపరమైన అంశాలను పరిచయము చేసింది:

1. రెండు స్థాయిలలోని పునరుత్థానము
2. హతసాక్షల కొద్దికాల పరిపాలన
3. భూమి మీద మెస్సయ యొక్క 1000 సంత్సరాల పరిపాలన
4. ప్రభావితము లేని మెస్సయ పరిపాలన (క్రీస్తు 1,000 పరిపాలన తరువాత సాతాను దుష్ప్రేరణ వలన మానవాళి మళ్ళీ తిరుగబాటు చేసింది)
5. గొప్ప తెల్ల సింహాన తీర్పు తరువాత అవిశ్వాసులతో మరొక యుద్ధము

C. వ్యాఖ్యానించడానికి ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఎందుకంటే

1. ప్రక. 20 యొక్క సిద్ధాంతపరమైన భేదాలు
2. ప్రధానమైన అంశాలలో చోటుచేసికొన్న గజిబిజి
    a. సాతాను యొక్క బంధీ, ప్రక. 20:2
    b. ప్రక. 20:4 లోని అనేక గుంపులు
    c. మొదటి పునరుత్థానములో ఎవరు పాల్గొన్నారు, ప్రక. 20:5
    d. క్రీస్తుతో పాటు పరిపాలనలో ఎవరు, ఎక్కడ, ఎలాగు, ప్రక. 20:6ఇ. ప్రక. 20:8 లోని "జనులు" ఎక్కడి నుండి వచ్చారు
    e. "ప్రియమైన పట్టణము" యొక్క అర్ధము, ఉన్న చోటు, ప్రక. 20:9
    f. ప్రక. 20:11-15 లోని తెల్లటి సింహాసన తీర్పులో ఎవరు పాల్గొన్నారు మరియు ఇది మత్తయి 25:31 సగంకు ఎలా సంబంధించి ఉంది
3. ఇక్కడ, ఒకే వెయ్యేండ్ల పరిపాలనలో సయితము, దైవిక, విశ్వాసులైన వ్యాఖ్యాతల మధ్య చాలా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఏ ఒక్కరి వెయ్యేండ్ల సిద్ధాంతమైనను క్రొ.ని. లో తరచూ సూచిస్తున్న వాస్తవిక భౌతికపరమైన, అసలు రెండవ రాకడను ప్రభావితము చేయకూడదు.
4. నాకు నమ్మకమైన ప్రజలచేత ఇవ్వబడిన కొన్ని ఉదాహరణలు
    a. జార్జి ఇ. నాడ్, *రెవెలేషన్* లో తన వ్యాఖ్యానంలో ఇలా అన్నాడు "ఈ వెయ్యేండ్లపాలన సిద్ధాంతము మీద అమెరికా సువార్తపరిచర్య అనధికార అవధారణ పెట్టింది. . .ఒకటి మాత్రం స్పష్టము; ఆయన (యేసు) రాబోవు

యుగము నందు నిత్యక్రమానికి ముందు ఐహిక భూలోక రాజ్యమును గురించి బోధించడానికి ఆసక్తి చూపలేదు."

b. ఎ. టి. రాబర్టు సన్, *వోర్డ్ పిక్చర్స్ ఇన్ ది న్యూ టెస్టమెంట్* నందు ఇలా చెప్పాడు "ఈ అద్భుతమైన గ్రందము గొప్ప శ్రమల కాలములో పరిశుద్ధులకు ఓదార్పును ఇవ్వడానికి వ్రాయబడింది కానీ వారి మధ్య కలహాలను రేపడానికి కాదు" (457-458 పేజీలు).

c. రే సమ్మర్స్ *వొర్త ఈస్ ది లాంబ్* నందు ఇలా చెప్పాడు, "ఈ అధ్యాయాన్ని, దీని సమస్యలను గుర్తించడానికి, పిడివాద వ్యాఖ్యలను అధికమించడానికి, మిగిలిన నిజాయితగల విశ్లేషణలను గౌరవించడానికి మిక్కిలి విధేయించిన ఆత్మతో సమీకరించవలసి ఉంది. ఈ అధ్యాయం కొన్ని దశాబ్దాలుగా క్రైస్తవులకు చేదు తర్కణ పరిస్థితులను కలుగజేసింది (పే. 202).

d. రాబర్టు హెచ్. మౌన్స్, తన గ్రంధము *ది బుక్ ఆఫ్ రెవెలేషన్, న్యూ ఇంటర్నేషనల్ కాంమెంటరీ సెరీస్*, మీద ఇచ్చిన విశ్లషణలో ఇలా అన్నాడు, "20 వ. అధ్యాయం యొక్క మొదటి పది వచనాలకు అనేక మంది గ్రంధకర్త ద్వారా ఇవ్వబడిన అంశాలను గురించి విమర్శించునప్పుడు, ప్రకటన గ్రంధములో దీనిని అతి ప్రాముఖ్యమైనదిగా పరిగణించాలి. ఈ అంశాలలో అనేక మంది విశ్లేషకుల ధోరణి వెయ్యేండ్ల పరిపాలన మీద ఒక ప్రత్యేక దృక్పధం కోసం అపోస్తులలుగా మారుతారు. ఈ ముఖ్యమైన వాక్యభాగము యొక్క ప్రాముఖ్యతను నిరాకరించకుండా, క్రీస్తు రెండవ రాకడ వలె ఉన్న ప్రధాన సారాంశాలకు మించి విస్తరించి చెప్పకుండ, అంతిమ తీర్పు మరియు దుష్టత్వాన్నంత తీసివేయుట, మరియు నిత్యత్వ శోభాయమానముగా ఉంచాలి. వేయ్యేండ్లపాలన వాక్యభాగాన్ని (ప్రక. 20:1-10) క్షుణంగా చదివినట్లైతే, ఇది బహుశా హతసాక్షులు యొక్క తిరిగి పునరుత్థానమునకు మాత్రమే పరిమితమైనట్లు, మరియు భూమి మీద వారి క్రీస్తుతోపాటు చేసే భూపరిపాలన ప్రత్యేకించి లేదు లేక ఇది తప్పనిసరిగా రెండవ సంఘటనను అనుచరిస్తుందని కూడా లేదు" (పే. 351).

D. వేయ్యేండ్ల పరిపాలన ఈ కింది లాంటి వలె లేదు

1. మెస్సయకు సంబంధించిన యుగము, లేక
2. దేవుని రాజ్యము (#1 మరియు #2 కూడా నిత్యము, చూ. దాని. 7:14,27; యెషయా 9:7; లూకా 1:33; 2 పేతురు 1:11; ప్రక. 11:15; 22:5)

E. క్రీస్తుతో పరమానందము యొక్క ఈ 1,000 సంవత్సరాల అంశము, చరిత్రలోని 6,000 సంవత్సరాల నుండి వచ్చింది మరియు ఆ తరువాత ఆదికాండము 1 లోని సబ్బాతు విశ్రాంతి భాగ్యమునుండి వచ్చింది. ఈ (చారిత్రాత్మక పూర్వ-వెయ్యేండ్లపాలనావాదం) కొన్ని మునుపటి క్రైస్తవ రచనలలో భాగామై ఉండినది (చూ. బర్నబాస్ పత్రిక 15 మరియు II ఈనోకు 33) చూడుము.

F. ఈ అధ్యాయం స్పష్టంగా ఆత్మప్రేరిత బయలుపాటు మరియు దీనికి దైవిక ఉద్దేశము ఉంది. మరి ఆ ఉద్దేశ్యమేమిటి: (1) అంత్యకాల సంఘటనలకు ఒక సంగ్రహము లేక (2) ప్రతి యుగములోని ఉన్న ఆధ్యాత్మిక పోరాటాలకు ఒక ఆత్మసంబంధ దృష్టిలను ఇచ్చుట?

విశ్లేషకులు వారి సొంత విషయాలను కాకుండా యోహాను యొక్క అభిప్రాయాలను చెప్పడములో జాగ్రత్త వహించాలి. ఆతృత, ఏకాభిప్రాయమానం లేక సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడము లేక బోధకుడిగా ఉండడము వంటివి లెక్కలేనన్ని వాఖ్యానాలకు మరియు చెడు ప్రవర్తనకు దారి తీస్తాయి. యోహాను అభిప్రాయం/ఉద్దేశ్యము తను ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియ మరియు తన పా.ని. ఎన్నికలో చెప్పబడింది, క్రొ.ని. ఊహాభావాలలో కాదు! అంత్యాకాల సాహిత్యము అక్షరాక్షరముగా తీసికోవడము సంరక్షకవాదానికి గుర్తు కాదు, కానీ తప్పుత్రోవకు నడిపించే ఆత్రుత మాత్రమే! ఎందువలన ఆధునిక విశ్లేషకులు కొన్ని యోహాను యొక్క చిహ్నాలను ఉన్నవి ఉన్నట్లు తీసికొంటున్నారు, మరి కొన్నిటిని కేవలము సాదృశ్యాలుగా తీసికొంటున్నారు? అవన్నీ

కూడా సాదృశ్యాలే (అంటే అవి అబద్ధాలు అని కాదు)! ప్రాధమికంగా యోహాను యొక్క అంత్యాకాల ప్రదర్శన పా.ని. నిర్మాణము. కావాలనే ఆయన యేసు మరియు పౌలు యొక్క అంత్యకాల బోధలను విస్మరించినట్లు కనిపిస్తున్నది. బైబిలుపరమైన గ్రంధకర్తలు, పా.ని అయినా క్రొ.ని. అయినా ఇద్దరు కూడా, క్రమముగల అంత్యకాలాన్ని బయలుపరచలేదు. వారు సత్యాన్ని అయితే చెప్పారు అయితే తాత్వికంగా, క్రమబద్ధంగా, వరుసక్రమ విధానములో కాదు! దర్శనాల యొక్క కేంద్రీయ వాస్తవాల గురించ మాట్లాడుకొందాము గానీ వివరాలను గురించిన పిడివాదాలను గురించి కాదు.

G. ఈ అధ్యాయం ఈ గ్రంధము యొక్క మొత్తము మీద ఉన్న నిర్మాణలో దీని స్థానానికి ఒక సిద్ధాంతపరమైన బలాన్ని ఇవ్వడానికి వ్రాయబడింది! ఇది గ్రంధకర్త యొక్క ప్రధాన ఉద్ఘాటన కాదు! వెయ్యేండ్లపాలన దేవుని యొక్క నిత్యపాలనకు ముందున్న ఒక సూచిక. కేవలము ఒక్క ప్రకటన గ్రంధము మాత్రమే ఈ తాత్కాలిక మెస్సయ యొక్క పాలనను ప్రస్తావించింది. సాంకేతిక భాష ద్వారా సత్యాన్ని తెలపడానికి ఇది సాహిత్య ప్రక్రియలో కనిపిస్తున్నది. వ్యక్తిగతంగా, నన్ను ఆశ్చర్యపరచేది (పా.ని. పాఠ్యాల వెలుగులో) వెయ్యేండ్ల పాలన కాదు కానీ

   1. రెండు స్థాయిల తీర్పు
   2. భూవాతావరణములో పరిశుద్ధులు మరియు సాధారణ మానవులు అందరికీ కలసి ఒక్కటిగా జరగబోయే పునరుత్థానం
   3. చాలాకాలము మెస్సయ యొక్క పరిపాలన జరిగినప్పటికీ తిరుగుబాటుదారులు ఉండడము

   సాతాను లేకపోయినప్పటికీ, క్రీస్తు స్వయంగా చేసే పరిపాలన కూడా మానవులను నీతిమంతులుగా తీర్చిదిద్దడంతో ప్రభావము చూపలేక పోయిందా? లేక మానవులలో విస్తరించబడ్డ పోకిరితనాన్ని స్పష్టంగా చెప్పడానికి ఇది ఒక సాదృశ్య విధానమా?

H. అన్నిటికి దేవుడు ప్రక. 22:18-19 యొక్క వెలుగులో మనకు సహాయపడుతాడు! మనమందరము మన పాపస్వభావము, మనమున్న యుగము, మన అనుభవాలు మరియు మన బోధల ద్వారా ప్రభావితులై ఉన్నాము!

## సహాయపడు గ్రంధకర్తలు

A. అలాన్ జాన్సన్, "రెవెలేషన్," *ది ఎక్సుపోజిటార్స్ బైబిల్ కామెంటరీ*, వా. 12
B. జార్జి లాడ్, *రెవెలేషన్ ఆఫ్ జాన్*
C. లియోన్ మోరీస్, "ది రెవెలేషన్ ఆఫ్ సెయింట్. జాన్," *టిండేల్ న్యూ టెస్టమెంట్ కామెంటరీస్*, వా. 20
D. రాబర్ట్ మౌన్స్, "ది బుక్ ఆఫ్ రెవెలేషన్," *ది న్యూ ఇంటర్నేషనల్ కామెంటరీ*
E. రే సమ్మర్స్, *వొర్దీ ఈస్ ది లాంబ్*
F. క్రెయిగ్ బ్లైసింగ్ మరియు డారెల్ బాక్, *ప్రొగ్రెసివ్ డిస్పెన్సషనిలిజమ్*
G. డి. బ్రెంట్ సాండీ, ప్లోషేర్స్ *అండ్ ప్రూనింగ్ హుక్స్*

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 20:1-3**

**1మరియు పెద్దసంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపుచెవిగల యొక దేవదూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. 2అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి, 3ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్ర వేసెను; అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచి పెట్టబడవలెను.**

**20:1 "మరియు పెద్దసంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపుచెవిగల యొక దేవదూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని"** ఇది ప్రక. 9:1-2,11 లో అగాధపు తాళపుచెవిలు పట్టుకొని ఉండిన దూత లాంటిదే. సాతాను ఒక పేరులేని దేవదూత ద్వారా బంధీ కావడము ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

▣ **"ఆగాధము యొక్క తాళపుచెవులు"** ప్రకటన గ్రంథములతో మనము రెండు తాళపుచెవిలు చూశాము. ప్రక. 1:18లో యేసు మరణము మరియు పాతాళలోకపు తాళపుచెవులు కలిగి ఉండడము మరియు ప్రక. 9:1 లో పేరులేని దూత అగాధము యొక్క తాళపుచెవులు కలిగి ఉండడము. "తాళపుచెవి" అనే పదము సాదృశ్యముగా "దానిపై అధికారము" అనే దానిని సూచిస్తున్నది.

"అగాధము" అనే పదము "లోతు" అనే గ్రీకు పదమై ఉండి, ఆల్ఫా ప్రైవేటితో (అడుగులేని గుంత) ఉంది. ఇది ప్రక. 9:1 లో చెప్పబడింది. ఇది దయ్యపు సమూహ ఆత్మలకు చెరశాలగా ఉన్నట్లుంది. ఏది ఏమైనా, పౌలు రోమా 10:7లో చెప్పినదాన్ని బట్టి ఇది సరైన విశ్లేషణ కాకపోవచ్చు. ఇది బహుశా దుష్టాత్మలకన్నిటికి నిర్బంధ స్థలమువలె చెప్పబడిన "టార్టరస్"కు సమాంతర పదము కావచ్చు (చూ. లూకా 8:31); యూదా 1:6; 2 పేతురు 2:4). 2 మరియు 3 శతాబ్ధపు యూదాతత్వము దీనిని పాతాళములోని అవినీతిపరులు ఉండే స్థలభాగాముగా అర్ధము చేసికొన్నారు.

**20:2 "అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును"** ప్రక. 12:9లో చెప్పబడిన ఈ మూడుపదాల పేర్లు కలిగిన దుష్టుడు బంధింపబడి, ఆ తరువాత అగ్నిలోనికి విసరివేయబడు (చూ. ప్రక. 20:10) వాడని సరిగ్గా నిర్వచింపబడింది. ఇది ప్రారంభాన్ని (చూ. ఆదికాండము 3) ను ముగింపుతో (ప్రకటన 20:22) తో జతచేస్తున్నది.

"ఆదిసర్పము" అనే పదము (**ప్రత్యేక అంశము: ఎర్రని మహాఘటసర్పము** చూడుము **(Special Topic: A Great Red Dragon)** బహుశా

1. "సర్పము" కు సమాంతరము. పా.ని. లో హెబ్రీ పదము టనిన్ (**ప్రత్యేక అంశము: సర్పము (SPECIAL TOPIC: The Serpent)** చూడుము.
    a. భూసర్పము (చూ. నిర్గ. 7:9,10,12; ద్వితీ. 32:33; మరియు కీర్త. 91:13 కూడా కావచ్చు)
    b. సముద్ర సర్పము (చూ. ఆ.కా. 1:21; కీర్త. 148:7)
2. పురాణసంబంధిత సముద్ర మృగము, మకరమునకు సమానము (చూ. యోబు 7:12; కీర్త. 74:13-14; యెషయా 27:1), ఇది దేవుని సృజించిన ప్రాణులలో ఒకటిగా వివరించబడింది (చూ. యోబు 41; కీర్త. 104:24-26), లేక దుష్టునికి ఒక గుర్తు వలె ఉంది (రాహాబు వలె, చూ. యెషయా 51:9)
3. ఇశ్రాయేలీయుల శత్రువుల నాయకులకు ఒక సాదృశ్యముగా ఉపయోగింపబడింది
    a. ఐగుప్తు (చూ. కీర్త. 87:4; రాహాబు; యెహె. 29:3)
    b. బబులోను (చూ. యిర్మీయా 51:34)
4. మెసొపొటేమియా ఇతిహాసాలలో అల్లకల్లోన మృగముగా ఉపయోగింపబడింది (చూ. ప్రకటనకు పరిచయము 12 #బి మరియు ప్రత్యేకించి ప్రక. 12:3 నందు)

ది కింగ్ జేమ్స్ వర్షన్ టనిన్ మరియు టనిమ్ (జంబుకాలు లేక నక్కలు, చూ. యోబు 30:29; కీర్త. 44:19; యెషయా 13:22; 34:13; 35:7; 43:20; యిర్మీయా 9:11; 10:22; 49:33; 51:37; యెహె. 29:3 మరియు మీకా 1:8) రెంటిని "మృగాలు" గా తర్జుమా చేసింది, అయితే అవి సరైన పదాలు కావు. నక్కలు టాన్ యొక్క బహువచనము.

▣ **"వెయ్యి సంవత్సరములు వానిని బంధించి"** మానవవులు ఎప్పుడూ ఆదాము హవ్వల ఎన్నికల నుండి వచ్చిన సామూహిక నాశనము న్యాయమైనది కాదని భావిస్తుంటారు. ఇలా సాతానును మరియు శోధనను తీసివేయడాన్ని బట్టి సిద్ధాంతపరంగా మళ్ళీ ఏదేను లాంటి పరిస్థితి వచ్చింది. మానవాళి సాతాను శోధనల నుండి తప్పించబడుటే కాక, పొడిగించబడిన కాలములో వారు మహిమాన్వితుడైన మెస్సయ యొక్క సన్నిధిలో ఆనందిస్తారు. అయితే విచాకరమైన విషయమేమిటంటే, క్రీస్తులో దేవుని పరిపాలనపై మానవాళి మళ్లీ తిరగబడింది (చూ. ప్రక. 20:7-9)!

రెండు యూదాయుగాలలో పా.ని. అంశము మంచి చెడుల మధ్యనున్న పోరాటాన్ని వర్ణించింది (హద్దులున్న ద్వంద్వవాదము). యూదులు ఈ విశ్వజనీన పోరాటము అంత్యకాల యుద్ధములో పరిష్కరించబడునట్లు చిత్రించుకొంది (చూ. కీర్తన 2). యోహాను ఈ ఊహాభావాన్ని తన కాలములోని మరియు ప్రతి దినము హింసింపబడుతున్న క్రైస్తవులకు సహాయపడడానికి ఉపయోగించాడు. ఇలాంటి స్పష్టమైన ప్రతీకవాదం ఉన్న ఈ గ్రందములో బయలుపాటు చాలా విడిగా మరియు 1000 సంవత్సార పరిపాలన వలె మళ్ళీ చెప్పబడకుండ ఉంటే ఈ సాహిత్యాన్ని ఎవరైనా ఎందుకు వ్యాఖ్యానించాలనుకొంటారు? సమాధానము వ్యాఖ్యాత యొక్క పూర్వోహాలలలో ఉంది, వ్యాఖ్యానములో కాదు. బైబిలును విశ్వసిస్తున్నామా అనేది <u>కాదు</u>; అంత్యకాల సాహిత్యాన్ని సక్రమంగా, ఏకరీతిగా విశ్లేషిస్తున్నామా అనేది ముఖ్యము. అంత్యకాలాన్ని గురించిన మరింత సమాచారము కొరకు ఉన్న ఆశ వారిని (1) ఈ గ్రంధాన్ని రెండవ రాకడను కాలానుక్రమంగా ప్రదర్శించాలని మరియు (2) వివరాలను వారి సొంత చరిత్ర, సంస్కృతి మరియు విశ్లేషణ ధోరణి, సిద్ధాంతపరమైన పరిధిల లోనికి తిప్పడానికి నడిపిస్తుంది. ఒకవేళ దీనిని అక్షరాక్షరంగా తీసికొంటే, కేవలము క్రైస్తవులు ఎవరైతే ఈ కాలములో నివసించి, మరణించి ఉన్నారో వారు మాత్రమే క్రీస్తుతో కూడా పాలిస్తారు (చూ. ప్రక. 20:4-5).

**20:3 "అగాధములో పడవేసి. . . అగాధమును మూసి దానికి ముద్ర వేసెను"** పేరు తెలియని దూత సాతానును బంధించుటకు సంబంధించి ఇక్కడ ఐదు క్రియాపదాలు ఉన్నాయి:

1. "వానిని పట్టుకొని"
2. "వానిని బంధించి"
3. "పడవేసి"
4. "దానిని మూసి"
5. "దానికి ముద్రవేసి"

ఇవన్నీ యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్స్. ఇది పూర్తిగా సాతాను ప్రభావాన్ని తీసివేసినట్లు తెలుసుతున్నది. ఇది బహుశా యెషయా 24:22 ను సూచిస్తుండవచ్చు.

▣ **"ఇక జనములను మోసపరచకుండునట్లు"** దుష్టుడు మరియు వాని ప్రతినిధుల యొక్క ఉద్దేశ్యము ఎప్పటికి మోసగించడమే (చూ. ప్రక. 12:9; 13:11-14; 16:14; 19:19; 20:8). వాని సమయము చాలా తక్కువ అని వానికి తెలుసుకాబట్టి (చూ. ప్రక. 12:12), దేవుని ప్రియమైన సృష్టిని, స్త్రీ పురుషులను, వీలైనంతమందిని దేవుని నుండి దూరం చేసి, తిరుగబడేట్టు, అవిశ్వాసులుగా చేయాలనుకొన్నాడు. ఇంకా వాడు మత్తయి 4:9 మరియు 13:4లో యేసు శోధనలో చూసినట్లు మ్రొక్కడాన్ని కూడా కోరుకొన్నాడు.

ఒక యుక్తమైన ప్రశ్న ఏమిటంటే, ఈ "జనములు" ఎవరిని సూచిస్తున్నారు? ప్రక. 17:2; 18:3 మరియు 19:18:21 లలో అవిశ్వాస జనులు నాశనము చేయబడ్డారు. కొంతమంది వీరు వారే కానీ వారిలో మిగిలి ఉన్న వారు, వారు ఓడించిన సైన్యము కాదు అని అంటున్నారు. కొంతమంది వీరు వేరే వారు, వీరు దేవుని-విరోది, క్రీస్తు-విరోధి కుట్రలో పాలుపంచుకొనని వారు అంటున్నారు. "జనములు"

యొక్క ప్రతీకవాదం చాలా సమస్యపూరితమై ఉంది (ప్రక. 2:26 మరియు 10:11 లోని నోట్స్ చూడుము) ఎందుకంటే, వారు సాతాను మరియు అవిశ్వాసులందరూ నాశనము చేయబడిన తరువాత కూడా మళ్ళీ ప్రక. 22:2 లో కనిపిస్తున్నారు.

ప్రక. 19:11-21 (అది., ప్రక. 17-19) మళ్ళీ ప్రక. 21:1-10 (అది., ప్రక. 20:22) లో పునశ్చరణ అయిన అవకాశముంది. "జనములు" సహజంగా దుష్ట, దైవభీతి లేని ప్రజలను సూచిస్తుంది (ప్రక. 2:26 మరియు 10:11 లోని నోట్స్ మరియు దేవ్ మాత్యూసన్ యొక్క శీర్షిక "ఏ రి ఎక్జామినేషన్ ఆఫ్ ది మిలేనియమ్ ఇన్ రెవె. 20:1-6: కంజమ్మేషన్ అండ్ రికాపిట్యులేషన్," జె ఇ టి ఎస్, వా. 44:#2,జూన్ 2001, 237-251 చూడుము). ప్రక. 12:26-29 లో కనిపిస్తున్న సాతాను లూకా 10:17-20 (సాతాను పరలోకము నుండి త్రోసివేయడింది); మత్తయి 12:26-29 (సాతాను యొక్క రాజ్యము యేసు దయ్యములను వదలగొట్టుట ద్వారా ఓడించుట); కొలస్సీ 2:10,15 (పాలకులను మరియు అధికారులను నిరాయుధులను చేయుట) లలో కనిపిస్తున్న సాతానుకు సాదృశ్య నమూనా కావచ్చు. ప్రకటగన 20:1-10 వచనాలు తన మొదటి రాకలోని క్రీస్తు విజయాన్ని మరియు తన రెండవ రాకడ (వెయ్యేండ్లపాలన లేదనే వాదం) వరకు ఫలితాలను నిబద్ధమై ఉంచుటను సూచిస్తున్నది.

ఒకవేళ ఈ పునశ్చరణ వాస్తవమైతే, అప్పుడు యోహాను ఎంతగా యెహె. 38-39 (ఇంకా కీర్తనలు 2) యొక్క ఒక అంత్యాకాల యుద్ధ అంశానికి ప్రభావితుడైయ్యాడనే విషయాన్ని తెలియజేస్తుంది. యోహాను ఈ పా.ని. ప్రతిఘటనను చిన్నఆసియాలోని దైవభీతిలేని జనములతో తీసికొన్నాడు. మరియు దేవుని ప్రజలకు మరియు సాతానుకు ప్రభావితమై అవిశ్వాస ప్రజలకు మధ్య జరిగిన యుద్ధముగా విశ్వజనీనము చేశాడు.

▣ **"అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచి పెట్టబడవలెను"** సాతాను ఎందుకు కొద్దికాలము విడిచి "పెట్టబడవలెను" (*డేయి*) అనే దాని మీద చాలా తర్కణలు ఉన్నాయి. కొంతమంది తిరుగుబాటు చేసిన మావవులకు ఇది ఆయన చూపిన న్యాయము వలె చూడగా మరి కొంతమంది ప్రక. 9:20-21; 14:6-7; 16:9,11 లలో చెప్పినట్లు విమోచన పొందడానికి వారికి మరొక అవకాశము అని పరిగణించారు.

ఇంకా ఇది I ఈనోకు 10:4-6,11-13 నుండి వచ్చిన యూదా ఊహాభావాలును ఉపయోగించి సాతాను బంధీ ఒక చివరి ఓటమికి చిహ్నంగా పరిగణించే అవకాశము లేకపోలేదు, ఇక్కడ ఈనోకు గ్రంధములో అజాజేలు (లేవీ. 16:8,10,26 లో ఉన్న ఎడారి దెయ్యము) ప్రజలను తప్పుదారి పట్టనివ్వకుండా ఒక దూతద్వారా బంధింపబడుతుంది. ఖైదీచేయబడడము యెషయా 24:21-22; 2 పేతురు 2:4; మరియు యూదా 1:6 లలో చెప్పబడిన తీర్పు దినము వచ్చు వరకు దుష్ట దూతలను పట్టిపెట్టి ఉంచడానికి ఒక విధానము.

ఇంకా చెప్పాలంటే, వాని విడుదల, దేవుడు, మెస్సయ, పరిశుద్ధాత్మ మరియు వారి అనుచరులు వర్సెస్ సాతాను, సముద్ర మృగము, భూమి మృగము మరియు వారి అనుచరులకు అంత్యకాలములో ఒక్కసారిగా అందరితో జరిగే చివరి పోరాటానికి మీట నొక్కడము కూడా. సృష్టి చెడు నుండి శుభ్రము చేయబడుతుంది. చరిత్ర ఒక యుద్ధభూమిగా మారింది, చరిత్ర ఒక ముగింపు పోరాట దృశ్యముగా ఉండబోతోంది. పా.ని. ముగింపు సారాంశము కీర్తనలు 2 మరియు యెహెజ్కేలు 38-39. ఇదే అంత్యకాల తీర్పు ప్రక. 19:19-21 లలో చూడచ్చు. ఇదే వాస్తవమైతే ప్రక. 17-19 మరియు 20 దీనిని సమాంతరాలు మరియు క్రీస్తు యొక్క మొదటి రాకడ నుండి తన రెండవ రాకడ వరకు ఉన్న ఒకే కాలాన్ని కప్పిపుచ్చుతున్నాయి.

**ఎస్ ఏ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 20:4-6**

**4అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్ల యందు గాని చేతులయందు గాని దాని ముద్రయేయించుకొనని వారిని యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తము శిరశ్ఛేదనను చేయబడిన వారి ఆత్మలను చూచితిని. వారు బ్రతికిన వారై వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడా రాజ్యము చేసిరి. 5ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు**

కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము. [6]ఈ మొదటి పునరుత్థాన ములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారి మీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

**20:4 "అంతట సింహాసనములను చూచితిని"** ఇది దాని. 7:9 ని సూచిస్తున్నది. ప్రకటన గ్రంధములో అనేక సింహాసనాలు చెప్పబడ్డాయి:

1. దేవుని సింహాసనము (ప్రక. 5:1,11,17; 6:16; 7:10,15; 19:4; 21:5)
2. సాతాను సింహాసనము (చూ. ప్రక. 2:13)
3. మృగము యొక్క సింహానము (చూ. ప్రక. 13:2; 16:10)

ఇది అధికారము మరియు బలానికి సాదృశ్యముగా ఉన్నది.

▣ **"వాటిమీద ఆసీనులై"** ఇది దాని. 7:22 వచనాన్ని సూచిస్తున్నది. ప్రశ్న ఏమిటంటే, "వారు" అనేది ఎవరిని సూచిస్తున్నది? దానియేలులో ఇది దూతగణాన్ని లేక పరిశుద్ధులను సూచిస్తున్నది. ఈ వచనములో ఎన్ని గుంపులు చెప్పబడ్డాయి అనే దాని మీద విశ్లేషకులలో అనేక తర్కణలు ఉన్నాయి.

1. కొంతమంది మూడు గుంపులని అంటున్నారు (సింహాసనాల మీద ఉన్నవారు, హతసాక్షులైన క్రైస్తవులు, కౄరమృగాన్ని ఆరాధింపని ఇతర క్రైస్తవులు)
2. కొంతమంది రెండు గుంపులున్నట్లు చూస్తున్నారు
3. మరికొంతమంది ఒక గుంపు ఉన్నట్లు భావిస్తున్నారు.

ఒకవేళ ఒకే గుంపు ఉన్నట్లైతే, ఇది హతసాక్షులైన క్రైస్తవులను సూచిస్తున్నది. ఏది ఏమైనా, ఈ తాత్కాలిక హతసాక్షుల పరిపాలనకు సమానమైన ఇతర వాక్యభాగాలు లేవు. పరిశుద్ధలందరూ పరిపాలిస్తారు అని బైబిలు వాగ్దానము చేస్తున్నది (చూ. ప్రక. 3:21; 5:10; 22:5; మత్తయి 19:28; లూకా 22:29-30; 2 తిమోతి 2:12). ప్రత్యేక అంశము: దేవుని రాజ్యములో పరిపాలించుట (Special Topic: Reigning In the Kingdom of God) చూడుము.

ఇతరులు వారి రెండు గుంపుల కోణానికి ప్రక. 20:4, "కౄరమృగాన్ని ఆరాధించడానికి నిరాకరించినవా" అనే తరువాత భాగాన్ని ఆధారము చేసికొన్నారు. వారు దీనిని విశ్వాసులందరూ ఎవరైతే సహజముగా మరణించి, కౄరమృగాన్ని ఆరాధించడానికి నిరాకరించరో ఆ రెండవ గుంపు క్రైస్తవులగా చూశారు. ప్రక. 19 లోని రెండవ రాకడ మరియు ప్రక. 20:11 లోని తెల్లటి మహా సంహాసన తీర్పుల వెలుగులో ఇది ఒక మంచి విశ్లేషణము. ఒకవేళ ఈ విశ్లేషణ నిజమైతే, 11వ. వచనములోని తెల్లటి మహా సింహాసన తీర్పు చివరి తీర్పును సూచించి, మత్తయి 25:31 లోని దానికి సమానముగా ఉండదు.

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"వారికి తీర్పు ఇవ్వబడెను"** |
| **ఎస్ కె జె వి** | **"వారికి తీర్పు అప్పజెప్పబడెను"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"తీర్పు చేయుటకు వారికి అధికారము ఇవ్వబడెను"** |
| **టి ఇ వి** | **"తీర్పు చెప్పుటకు వారికి బలము ఇవ్వబడిను"** |
| **ఎస్ జె బి** | **"తీర్పు చెప్పుటకు వారికి సమాలోచిన శక్తి ఇవ్వబడెను"** |

ఈ గ్రీకు పదము వీటిలో దేనినైనా సూచించగలదు

1. క్రీస్తుతో వారి పరిపాలన (చూ. ప్రక. 2:26-27; 1 కొరింథీ. 6:2)

2. వారికి న్యాయము జరుగునట్లు (చూ. ప్రక. 6:9-11; దాని. 7:22).

▣ **"శిరశ్ఛేదనను చేయబడిన వారి ఆత్మలను"** కొంతమంది దీనిని శరీరము విడిచిన ఆత్మలుగా విశ్లేషించారు (చూ. ప్రక. 6:9). "శిరశ్ఛేదనం" అనే పదము రోమాగణతంత్ర సాంమ్రాజ్యములో మరణశిక్షవిధించడానికి ఉపయోగించే రెండంచుల రంపాన్ని సూచిస్తున్నది (చూ. రోమా. 13:4 మరియు జోసెఫెస్, *యాంటిక్విటీస్ ఆఫ్ ది జ్యూస్*, 14:9-4). ఇది క్రైస్తవ హతసాక్షులను సూచిస్తున్నది.

▣ **"క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక"** ఈ వచనము ఈ కింది వాటిని సూచించవచ్చు

1. ఒకవేళ ఈ వచనము హతసాక్షులను సూచించినట్లైతే, అప్పుడు ఈ వచనము ఈ కాలములో మరణించిన ఇతరులను సూచిస్తున్నది (చూ. ప్రక. 13:15)
2. ఒకవేళ ఇది క్రీస్తు యొక్క రెండురాకడలకు మధ్యనున్న కాలమైతే, అప్పుడు ఇది విశ్వాసులందరిని సూచిస్తున్నది.
3. ఒకవేళ ఇది కేవలము అంత్యకాల సమయమైతే, అప్పుడు ఇది కేవలము ఆ తరాన్ని మాత్రమే సూచిస్తున్నది.

▣ **"ముద్రయేయించుకొనని"** ప్రక. 13:16-10 లోని నోట్స్ చూడుము. ఈ ముద్ర "ఎవరైతే క్యూరమృగాన్ని లేక వాని ప్రతిమకు నమస్కరించరో" అనే దానికి సమానముగా ఉంది.

▣ **"వారు బ్రతికిన వారై"** ఈ పదము (*జియో*) తరచూ భౌతిక పునరుత్థానాన్ని సూచిస్తుంది (చూ. మత్తయి 9:18; యోహాను 4:25; అ.కా. 1:3, 9-11; రోమా 14:9; ప్రక. 1:18; 2:8; 13:14). విశ్లేషకులు ప్రక. 20:4 లోని మొదటి దాన్ని ఆత్మ పునరుత్థానముగాను, ప్రక. 20:5 లోని రెండవదాన్ని భౌతిక పునరుత్థానముగా విశ్లేషించరు. క్రీస్తుతో పాటు పాలించబోయే వారికి పునరుత్థాన శరీరాలు ఉంటాయా లేక నశించిపోయిన శరీరాలు ఉంటాయా? ఒకవేళ వారికి పునరుత్థాన శరీరాలు ఉంటే, మరి "జనముల" విషయమేమిటి?

▣ **"వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడా రాజ్యము చేసిరి"** యేసుపాలన అనే అంశము ప్రక. 12:5; 19:5 లలో చెప్పబడింది మరియు ఇది కీర్త. 2:8-9 ని సూచిస్తున్నట్లుంది; క్రీస్తుతో పరిశుద్ధుల పాలన అనే అంశము మత్తయి 19:28; లూకా 22:28-30; 2 తిమోతి 2:12; ప్రక. 3:21; 5:10; 20:4,6 మరియు 22:5 లలో చెప్పబడింది. ఈ పరిపాలను వెయ్యేండ్లదా లేక నిత్యపరిపానా (చూ. దాని. 7:14,18,27 మరియు ప్రక. 22:5)? ఈ పరిపాలన పాలస్తీన సందర్భ భూపరిపాలనా (చూ. ప్రక. 5:10) లేక విశ్వవ్యాప్త సందర్భమా? ఈ వాఖ్యాన చివరన ఇవ్వబడిన వివిధ వెయ్యేండ్లపాలన కోణాల చార్టు చూడుము.

ఒకవేళ 1,000 సంవత్సరాలు సంఘయుగానికి చిహ్నమైతే (పరోషియా మానవరూపము), అప్పుడు ఈ 1,000 సంవత్సారాలు (10x10x10 – సంపూర్ణతకు హెబ్రీయుల సూపర్లేటివ్ చెప్పడానికి ఇవ్వబడిన సంఖ్యారూపము) నిత్యత్వాన్ని సూచిస్తున్నది.

ఏదిఏమైనా ఈ దృశ్యవివరణ ప్రక. 20:5-6 కు సరిగ్గా సరిపోదు. కొంతమంది విశ్లేషణ సమీకరణలు కొన్ని పాఠ్యాలకు సమాధానాలు సరిగ్గా సరిపోతాయి, మరి కొన్నింటికి సరిపోవు అని చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ. ఇలాంటి వివిధ విశ్లేషణ పథకాలు, వివిధరకాల విశ్లేషకులు వివిధ పాఠ్యభాగాలను తీవ్రీకరించడము వలన, ఇంకా కొన్ని "ముఖ్యమైన" పాఠ్యభాగాలను ద్వారా మొత్తము క్రొ.ని. చదవడము వలన ఏర్పడ్డాయి. ఇక్కడ ద్రవ్యత ఉంది, అస్పష్టత ఉంది, నిగూఢత ఉంది. సమస్యను మినహాయింపువాదం మరియు పిడివాదంతో మరింత సమస్యాత్మకము చేయకుందుము గాక!

[ప్రత్యేక అంశము: దేవుని రాజ్యములో పరిపాలించుట (Special Topic: Reigning In the Kingdom of God)]

**20:5** ఎస్ ఆర్ ఎస్ వి మరియు టి ఇ వి తర్జుమాలు ప్రక. 20:5 ను బ్రాకెట్లులో ఉంచాయి. ఈ మొదటి పునరుత్థానములో ఎవరైతే ఉండబోతారో అనేదే ప్రక. 20:11సగం లోని సాధారణ తీర్పు ఎవరు ముందు ఉండబోతారో అనే విషయాన్ని నిర్ణయిస్తుంది. "మరణించిన మిగిలిన" వారికి ఉన్న ఎన్నికలు ఇవి

1. తప్పిపోయిన వారు (చూ. ప్రక. 20:6; దాని. 12:2)
2. మునుపు కాలములోని క్రైస్తవులు (చూ. ప్రక. 20:6; 2 తిమోతి 2:12)
3. ఈ కాలములోని క్రైస్తవులు, అయితే ఎవరైతే సహజ మరణాన్ని పొందారో వారు (చూ. ప్రక. 20:4సి)

▣ **"మొదటి పునరుత్థానము"** క్రొ.ని. మొత్తమంతా మరణించిన వారి పునరుత్థానాల మీద ఉద్ఘాటన ఉంది (చూ. యోహాను 5:28-29; లూకా 14:14; అ.కా. 24:15; 1 కొరింథీ. 15:52; ఫిలిప్పీ. 3:3; 1 థెస్స. 4:16; 2 థెస్స. 1:7-10). ఏది ఏమైనా, విశ్వాసులకు రెండు పునరుత్థానాలుని చెప్పే సమానవాక్య భాగాలు బైబిలులో లేవు, ఒక్క దానియేలు 12:2 (తప్పిపోయి రక్షింపబడిరి)లో మాత్రమే ఇది ద్వంద్వ పునరుత్థానము ఒక సాదృశ్యముగా ఉపయోగించబడింది, జార్జి లాడ్ యోహాను 5:29 మరియు 1 కొరింథీ. 15:24-25 లను దీనికి సమాంతర పదాలుగా పరిగణించి నప్పటికికి సరైన పర్యాయపద వాక్యాలు లేవు. సిద్ధాతపరమైన అన్ని విధానాలు, వెయ్యేండ్ల పాలనను అక్షరాక్షరంగా పరిణించి సిద్ధాంతవిధానమైనప్పటికి, ఈ రెండుగా చీలిన పునరుత్థాన విషయంలో పెద్ద విశ్లేషణాత్మక సమస్యలు కలిగి ఉన్నారు. పారవశ్యము పొందిన క్రైస్తవులందరూ (చూ. 1 థెస్స. 4:13-18; ప్రక. 4:11 లేక 11:12) ఈ వెయ్యేండ్లపాలనలో పాలుపంచుకొంటారు; అయితే పా.ని. విశ్వాసులు ఈ వెయ్యేండ్ల పాలనలో పాలుపంచుకొంటారా? ఇందులో పా.ని. హతసాక్షులు ఉంటారా, లేక కేవలము ఎవరైతే అంత్యకాలములో హింసింపబడి ఉంటారో వారేనా?

▣ **"వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై"** ఇది నిర్గ. 19:5-6 ను సూచిస్తున్నది. పా.ని.లో అన్యుల కొరకు బయలుపాటు మరియు విమోచనకు పరికారులుగా ఉండిన ఇశ్రాయేలీకులకు మాత్రమే ఉపయోగించిన ఈ పదజాలము, క్రొ.ని. లో విస్తరిరంపబడి అన్ని సంఘాలకు ఉపయోగింపబడింది (చూ. 1 పేతురు 2:5,9 మరియు ప్రక. 1:6; 5:10). ఫిలదెల్ఫియా సంఘానికి వ్రాసిన ఉత్తరంలో దేవాలయమునకు సంబంధించిన పరిశుద్ధులకు సాదృశ్యముగా ఈ పదము ఉపయోగింపబడింది (చూ. ప్రక. 3:12). సాదృశ్యము దేవునితో ఈ లోక సన్నిహిత సంబంధము తరుపున ఇది దేవుని దేవుని సేవకులకు మార్చబడింది.

**20:6** ఈ వచనము ఉన్న విశ్లేషణ సమస్యలకు తోడైంది. ఎందుకని ఏ విశ్వాసి అయినా నరకానికి సాదృశ్యమైన రెండవ మరణానికి గురి కావాలి (చూ. ప్రక. 20:6)? కేవలము హతసాక్షులు మాత్రమే దేవుని యాజకులుగా ఉంటారా, పరిశుద్ధులందరూ కాదా (చూ. ప్రక. 1:6; 5:10; 2 పేతురు 2,5,9)? కేవలము మొదటి శతాబ్ద హతసాక్షలు మాత్రమే పరిపాలనలో పాల్గొంటారా లేక పా.ని. హతసాక్షులకు కూడా ఇందులో పాలిభాగముందా, ప్రతియుగములోని హతసాక్షులుకు ఇందులో చేరిక ఉందా లేక విశ్వాసములోనే కొనసాగుతున్న క్రైస్తవులందరికీ చేరిక ఉందా?

అయ్యో, ఎన్ని ప్రశ్నలో!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 20:7-10**

**[7]వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. [8]భూమి నలు దిశలయందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. [9]వారు భూమియందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడివేయగా**

**పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను. [10]వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు.**

**20:7 "సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును"** ఈ సందర్భానికి యెహెజ్కేలు 36-39 అధ్యాయాల వెనుకున్న నేపధ్యాలు. యెహెజ్కేలులో అంత్యాకాల పరిస్థితులలో దేవుని ప్రజలు క్షేమంగా విశ్రాంతి తీసికొంటుంటారు (యూదా లేక యెరూషలేము లేక వాగ్ధాన దేశము), అయినా వారు దుష్ట జనాలనుండి దాడులను ఎదుర్కొంటుంటారు (గాగు మరియు మెగాగు). రబ్బీపరమైన యూదాతత్వములో పోనుపోను ఈ ఇద్దరు విరోధులు మెస్సయ్య మరియు దేవుని ప్రజల విరోధులందరిగా వివరించబడ్డారు. నిజానికి గాగు, మగాగు నుండి వచ్చిన ఒక వ్యక్తి, అయితే ఈ అధ్యాయంలో ఈ పదాలు జంట శత్రవులుగా మానవీకరణ చేయబడింది. యోహాను ఎప్పుడూ పా.ని. సాదృశ్యాలను తీసికొని తన మొదటి శతాబ్ధ పాఠకుల సరిపోయేట్లు సరిచేస్తాడు.

[ప్రత్యేక అంశము: సాతాను (Special Topic: Satan)]

**20:8 "మోసపరచి. . . వాడు బయలుదేరును"** క్రీస్తు 1,000 వెయ్యేండ్లపాలన తరువాత కూడా మానవాళి తిరుగుబాటు వైపుకు నడిపంపబడడం చాలా ఆశ్చర్యకరమైన విషయము! ఈ జనులు "అవిశ్వాసులా" లేక "మొదట విశ్వసులుగా ఉండినవారా?" క్రీస్తు సన్నిధి మరియు పరిపాలన మానవసమాజములో శాశ్వత మార్పును తీసికొని రాలేకపోయిందా?

▣ **"గాగు మాగాగు"** అవిశ్వాస జనులు ఇంకా తిరుగబడుతూనే ఉన్నారనుటకు ఇది ఒక సాదృశ్యము. ఇశ్రాయేలీయులు వాగ్ధానదేశములో స్థిరపడిన తరువాత (చూ. యెహెజ్కేలు 37), దేవుని యొక్క కార్యాలను బట్టి (చూ. యెహెజ్కేలు 36), వారికి మళ్ళీ వారి మీద దాడి చేస్తున్న జనులను బట్టి వారికి సమస్యలు వచ్చినాయి ("మాగాగు దేశములోని మాగు, రోష్, మాషేచ్ మరియు టుబాల్ యొక్క రాజు," యెహె. 38:2). ఇవి దండెత్తు సైన్యముల నాయకుల పేర్లు లేక ప్రాంతాల పేర్లు కావచ్చు; యెహె. 38:5-6,13 ఇది అంతర్జాతీయ సైన్యముగా చెప్పుతున్నది. యెహెజ్కేలు 38-39 అధ్యాయాలలో అంత్యకాల వాతావరణము ఉంది (చూ. యెహె. 38:8,10,14,16,18; 39:11). ఈ అధ్యాయాలు యోహానుకు పా.ని. అంత్యకాల సాదృశ్యాలకు ఎక్కువ ఆధారాలుగా ఉన్నాయి. మంచి జరగడానికి ముందు (క్రొత్త యెరూషలేము) విషయాలు మరింత చెడ్డవిగా ఉంటాయి (కొత్త యుగము యొక్క పురిటి నొప్పులు).

యోహాను పా.ని. పాఠ్యభాగాలను తీసికొని వాటిని మొదటి యుగ గ్రీకు-రోమా సంస్కృతి వెలుగులోనికి తీసికొని రావడానికి వాటిని ఎలా మలచాడో గమనించండి. గాగు, మాగాగు మరియు బబులోను మెసొపొటేమియా లేక టర్కీ నుండి వచ్చిన శత్రువులు కారు, వారు రోము నుండి వచ్చారు.

▣ **"[8]భూమి నలు దిశలయందుండు జనములను"** ఇది స్పష్టముగా అంతర్జాతీయ మోసము మరియు తిరుగుబాటుగా ఉంది (చూ. ప్రక. 7:1). "నాలుగు" సంఖ్య ప్రపంచము మొత్తాన్ని చెప్పడానికి ఒక ముఖ్యమైన చిహ్నాము.

▣ "**సముద్రపు ఇసుకవలె ఉన్న"** ఈ వచనము మొదట అబ్రహాము సంతానానికి ఉపయోగింపబడింది (చూ. ఆ.కా. 15:5; 22:17; 32:12 మరియు హెబ్రీ. 11:12). దేవుని ప్రజలకు వాడబడిన పదాలను దుష్టుడు వ్యంగ్యానుకరణముగా ఉపయోగించాడనుటకు ఇది మరొక ఉదాహరణ. ఏది ఏమైనా, ప్రక. 20:9 యొక్క మొదటి వచనాన్ని బట్టి, ఒక పెద్ద సైన్యాన్ని చెప్పడానికి ఇది కేవలము ఒక నిర్వచనముగా మాత్రమే ఉంది.

**20:9** ఈ వచనము మెగ్ ద్దోనులే ఒక అంత్యకాల సైన్యము యెరూషలేము లోని పాలస్తీనా వైపు కదులుతున్నట్టున్న వాస్తవ యుద్ధాన్ని సూచిస్తున్నదా? పా.ని. లో ఈ అంశానికి ఎన్నో సూచనలు ఉన్నాయి (చూ. కీర్తనలు 2; యెహెజ్కేలు 38-39; దాని. 24-27; జకర్యా 13:14). ఏదిఏమైనా, యెరూషలేము మెగ్ ద్దోయకు ఎన్నో మైళ్ళ దూరంలో ఉంది.

ప్రకటన గ్రంధంలో "పట్టణము" సహజంగా

1. దేవుని నుండి వేరుగా చేసికొని, నడపబడుతున్న మానవ సమాజము, బబులోను వలె మానవీకరణ
2. యోహాను కాలములో చారిత్రాత్మకండా రోమును సూచించింది (చూ. ప్రక. 14:8; 16:19; 17:18; 18:2,10,16,18,19,21)
3. ఏదిఏమైనా, ప్రక. 11:8 మరియు ఇక్కడ యెరూషలేము పట్టణము సూచించబడే అవకాముంది.

సహజముగా కొ.ని. గ్రంధకర్తలు, ముఖ్యంగా యోహాను, పా.ని. ఊహాభావావలను తీసికొని, మానవులందరికి సంబంధింపచేయుట్లు, విశ్వజనీనము చేస్తారు. ప్రకటన గ్రంధములోని అంశము యూదులు వర్సెస్ అన్యులు కాదు, విశ్వాసులు వర్సెస్ అవిశ్వాసులు. అప్పుడు ఇది ప్రక. 6:15-16; 11:18; 16:12,14,16; 19:19లో వలె ఇదే అంత్యకాల యుద్ధమై ఉంది (ప్రతీకవాదం).

▣ **"పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను"** ఇది యెహె. 38:22 మరియు 39:6 లకు సూచనగా ఉంది. విజయము దేవునిదే!

**ప్రత్యేక అంశము: అగ్ని (Special Topic: Fire)**

**20:10 "వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను"** ప్రక. 19:20 నందు క్రూరమృగము మరియు అబద్ధ ప్రవక్త విసిరివేయబడిన స్థలము ఇదే. ప్రక. 20:14 నందు మరణము మరియు నరకము ఉన్న స్థలమిదే మరియు ప్రక. 20:15 నందు ఉన్న క్రీస్తు యందు నమ్మిక ఉంచని వారందరినీ త్రోసివేసే స్థలమిదే. ఇది *గెహనా* (నరకము)నకు పర్యాయపదము. దేవునితో మరియు తన క్రీస్తుతో శాశ్వత యెడబాటును ఇది తెలియజేస్తున్నది (చూ. మార్కు 9:43,48).

**ప్రత్యేక అంశము: దయ్యము (Special Topic: Devil)**

▣ **"వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు"** ఇది ప్రక. 14:10-11 మరియు 19:5కు చాలా దగ్గరగా ఉంది. శాశ్వత యెడబాటు అనే భావము మత్తయి 25:46 ను సూచిస్తున్నది, ఇక్కడ ఇదే పదము (*అయినియోన్*), పరలోకమునకు ఉపయోగింపబడి, నరకానికి కూడా ఉపయోగించబడింది.

చాలావరకు దేవుని తీర్పులు విమోచనా ఉద్దేశ్యాలను కలిగి ఉన్నాయి; పా.ని. మరియు క్రొ.ని. లలో ఇది వాస్తవము. నరకానికి తెలియబడిన విమోచనా ఉద్దేశ్యమేమీ లేదు. ఇది దేవుని వాగ్దానమైన న్యాయము మరియు నీతి పునర్నిర్మాణాన్ని నెరవేర్చుతున్నది. నరకము దేవుని మంచి సృష్టినుండి దుష్టుని వేరు చేయడానికి ఉంది. మానవాళికి నరకము ఎంత ఘోరంగా ఉందో దేవునికి మరింత అసహ్యముగా ఉంది. తన అత్యున్నత సృష్టి అయిన మానవాళికి ఎన్నుకొనే అవకాశమిచ్చాడు (మానవునిలో దేవుని స్వరూపానికి ఒక కోణము), ఎక్కువ శాతం మానవులు స్వార్థాన్ని మరియు పాపమును ఎన్నకొంటారని దేవుని తెలుసు. నరకము ఎప్పటికి మానిపోని, రక్తము కారుతున్న, తెరవబడి ఉన్న ఒక గాయము. నరకము నిత్య ప్రేమ మరియు దేవుని తీర్పుకు భిన్నముగా ఉన్న విచారకరమైన మర్మము.

[ప్రత్యేక అంశము: నిరంతరము (Special Topic: Greek idiom)]

| |
|---|
| **ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 20:11-15** |
| **11మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను; వాటికి నిలువ చోటు కనబడక పోయెను. 12మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి. 13సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను; మరణమును పాతాళలోకమును వాటి వశముననున్న మృతుల నప్పగించెను; వారిలో ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పుపొందెను. 14మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము. 15ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను.** |

**20:11 "మరియు ధవళమైన మహా సింహాసనమును. . . చూచితిని"** ఇది దాని. 7:9 కి ఒక సూచనగా ఉంది. దవళ మహాసింహాసనము మత్తయి 25:31-46 కు సమానముగా ఉంది కానీ, ఒకవేళ ఇదే ఉన్న ఒకానొక ముగింపు తీర్పు అయితే, ఇది మత్తయి 25 కు సమాంతరము కాదు ఎందుకంటే, అక్కడ గొఱ్ఱెలు (రక్షింపబడినవారు) మరియు మేకలు (తప్పిపోయినవారు) అన్ని కలిసి చెప్పబడ్డాయి.

[ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని తీర్పు (Special Topic: Judgment in the NT)]

▣ **"దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని"** ఇది దాని. 7:9 ని సూచిస్తున్నది. క్రొ.ని. లో దేవుడు క్రీస్తును న్యాయధిపతిగా చేశాడు (చూ.యోహాను 5:22,27; 9:39; అ.కా. 10:42; 17:31; 2 కొరింథీ. 5:10; 2 తిమోతి 4:1 మరియు 1 పేతురు 4:5). అయినా కొన్ని వాక్యభాగాలలో క్రీస్తు తాను న్యాయతీర్పుకు రాబోను అని చెప్పాడు (చూ. యోహాను 3:17-21; 12:47-48). యేసు తీర్పు తీర్చడానికి రాడు కానీ రక్షించడానికి వస్తాడు, అయితే వాస్తవమేమిటంటే, ఆయనను తృణీకరించినవారు వారి మీదకి వారే తీర్పును తెచ్చుకొంటారు. కాబట్టి, సింహాసము మీద కూర్చున్నది ఎవరు? యేసునా? మత్తయి 25:31-46 మరియు ప్రత్యేకించి యోహాను 5:22 మరియు 2 కొరింథీ. 5:10 వచనాలను బట్టి ఇదే వీలైయ్యే అవకాశముంది, అయితే ఎక్కవసార్లు క్రొ.ని. ప్రత్యేకించి ప్రకటన గ్రంథము తండ్రి అయిన దేవుడు సింహాసము మీద కూర్చుని ఉంటాడని తెలుపబడింది (చూ. రోమా. 14:10; ప్రక. 5:1,7,13; 6:16; 7:10,15; 19:4 మరియు 21:5).

▣ **"భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను"** కొంతమంది దీనిని ఆదాముహవ్వలు తిరుగబడి, పతనమైనప్పుడు భౌతిక సృష్టికి ఇవ్వబడిన శాపము తీసివేయబడిన దానివలె చూశారు (చూ. అ.కా. 3:17-19 మరియు రోమా 8:19-22). మరికొందరు 2 పేతురు 3:10,12 లో చెప్పబడిన ప్రస్తుత భౌతిక సృష్టి క్రమాన్ని పూర్తిగా నాశనము చేయబడులకు ఒక సాదృశ్యముగా చూశారు (చూ. అ.కా. 3:21; రోమా 8:21).

ఇది పా.ని. పరిభాషా ప్రాముఖ్యత:

1. తన సృష్టికి దేవుడు వచ్చుట, చూ. కీర్త. 114:3-6; యెషయా 13:10; 24:19-20,23; యావేలు 2:10,30-31; 3:15; జకర్యా 14:6).
2. దేవుని ఇంకేమాత్రము నిత్య సాక్ష్యులు అవసరము లేదు, చూ. సంఖ్యా. 35:30; ద్వితీ. 17:6; 19:15. ఆయన పరిపాలిస్తాడు!

ఈ సందర్భములో ఆకాశము దేవుని సింహాసనాన్ని సూచించడము లేదు, కానీ ఆ.కా. 1:1 లో ఉన్నవలె, భూమిమీదున్న వాతావరణాన్ని సూచిస్తున్నది.

**20:12 "మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని"** ఈ గొప్ప గుంపు సరిగ్గా ఎవరితో చేరిక కలిగి ఉందో తెలియదు, ఎక్కువ విశ్లేషణ వివరాలు ప్రకటన గ్రంధములోని దర్శనాలలో ఉన్నట్లు ఇది ఒకని పూర్వోహనుబట్టి ఆధారపడి ఉంటుంది.

"పెద్దలేమి మరియు చిన్నలేమి" అనే పదము (1) విశ్వాసులు (చూ. కీర్త. 115:13; ప్రక. 11:18; 19:5) లేక (2) అవిశ్వాసులు (చూ. ప్రక. 13:16; 19:18) లను సూచించగలదు. ఈ సందర్భములో ఇది మత్తయి 25:31-46 లోని "గొఱ్ఱెలు మరియు మేకలు" లేక ఫిలిప్పీ. 2:10-11 లోని "పరలోకములో ఉన్నవారు, భూమిమీద ఉన్నవారు, భూమి కింద ఉన్నవారు" లకు సమాంతర వాక్యముగా ఉంది.

▣ **"గ్రంథము విప్పబడెను"** ఇది దాని. 7:10 ని సూచిస్తున్నది. రెండు గ్రంధాలు చెప్పబడ్డాయి: క్రియల గ్రంధము లేక జ్ఞాపకాల గ్రంధము మరియు జీవగ్రంధము (చూ. ప్రక. 3:5; మరియము 13:8). జీవగ్రందము నిర్గ. 32:32-33; కీర్త. 69:28; యెషయా 4:3; దాని. 12:1; లూకా 10:20; ఫిలిప్పీ. 4:3; హెబ్రీ. 12:23; ప్రక. 3:5; 13:8; 17:8; 20:15; 21:27లలో చెప్పబడింది. క్రియల లేక జ్ఞాపక గ్రంధము కీర్త. 56:8; 139:16; యెషయా 65:6; మలాకీ 3:16 మరియు ప్రక. 20:12-13 లలో చెప్పబడింది. దేవుని జ్ఞాపకానికి ఇవ్వబడిన సాదృశ్యాలు ఇవి. దేవుడు తన సృష్టితో న్యాయముగా వ్యవహరిస్తాడు; మానవులు వారి కార్యాలకు, ఉద్దేశ్యాలకు బాధ్యత వహించి, దేవునికి లెక్క అప్పజెప్పవలసి ఉంది (చూ. గలతీ. 6:7). ఒక్క తీర్పు మాత్రమే ఉంది.

**[ప్రత్యేక అంశము: దేవుని రెండు గ్రంధాలు (Special Topic: The Two Books of God)]**

▣ **"ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి"** తీర్పు మానవాళి ఎన్నుకొన్న జీవనశైలిని బట్టి ఉంటుంది (చూ. మత్తయి 25:31-46). మనము ఏమి విత్తుతామో అదే కోస్తాము (చూ. గలతీ. 6:7). మానవులందరూ వారి వారి క్రియల చొప్పున తీర్పునొందుతారు అనే సిద్ధాంతపరమైన సత్యము యిర్మీయా 17:10; మత్తయి 16:27; 2 కొరింథీ. 5:10; ప్రక. 2:23; 20:13 లలో చూడగలము. పూర్తి పట్టిక సూచనలకు ప్రక. 2:23లో ఇచ్చిన నోట్స్ చూడండి.

**20:13 "[13]సముద్రము. . .మృతులు. . పాతాళలోకమును వాటి వశముననున్న అప్పగించెను"** ఇది మృతులు వేర్వేరు మూడు స్థలాలలో ఉంచబడ్డారు అని తెలియపరుట లేదు; సమాంతర సాదృశ్యము ప్రకారము మరణించిన వారందరూ దేవుని యెదుట నిలువ వలసి ఉంది (చూ. ఫిలిప్పీ. 2:10-11)

**20:14 "మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను"** ఇవి మునుపు చెప్పబడిన ప్రక. 6:8ని సూచిస్తున్నది. మరణము మానవాళి యొక్క ప్రధాన శత్రువు (చూ. హెబ్రీ. 2:14-15), అది ఓడించబడి, తీసివేయబడింది (చూ. 1 కొరింథీ. 15:26,54-55? 2 తిమోతి 1:10; ప్రక. 1:18; 21:4).

**[ప్రత్యేక అంశము: నరకము (Special Topic: Hades)]**

▣ **"రెండవ మరణము"** బైబిలు మరణము యొక్క మూడు దశలను గురించి చెప్పుతున్నది:

1. ఆత్మీయ మరణము, చూ. ఆదికాండము 3; యెషయా 59:2; రోమా 5:12-21; 7:10-11; ఎఫెసీ. 2:1,5; కొలస్సీ. 2:13; యాకోబు 1:15
2. భౌతిక మరణము, చూ. ఆదికాండము 5
3. నిత్యమరణము, ఇది ప్రక. 2:11; 20:6,14; 21:8 లలో "రెండవ మరణము" అని పిలువబడుతున్నది, ఇది నరకాన్ని సూచిస్తున్నది.

**20:15 "ఎవని పేరైనను"** ఇది మొదటి తరగతి కండిషనల్ వాక్యము, అంటే జీవగ్రంథములో వ్రాయబడని వారు కూడా ఉండబోతారు అని ఊహించబడుతున్నది ( క్రీస్తు యందు నమ్మిక ఉంచనివారికి ఒక సాదృశ్యము).

▣ **"జీవగ్రంథము"** ప్రక. 13:8 మరియు 20:12 లోని నోట్స్ చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఈ అధ్యాయము యొక్క విశ్లేషణ మీద ఎందకుని అనేక దైవిక, బైబిలు విశ్వాస వాఖ్యానకులు సమ్మతించుకొనుట లేదు?
2. ఒకవేళ ఈ గ్రంథము సాంకేతిక భాషలో (అంత్యకాల సాహిత్య ప్రక్రియ) వ్రాయబడి ఉంటే, ఎందుకని అనేక మంది దీనిని అక్షరాక్షరంగా మరియు చారిత్రాత్మకంగా తీసికొంటున్నారు?
3. సాతాను ఎందుకని కొద్దికాలము మాత్రమే బంధింపబడింది? ప్రక. 20:3 మరియు 8 లోని జనులు ఎక్కడ నుండి వచ్చారు?
4. ప్రక. 20:4 లో ఎన్ని గుంపుల చేరిక ఉంది మరియు ఇది ఎందుకంత ప్రాముఖ్యమై ఉంది?
5. ఈ అధ్యాయంలో రెండు దశల పునరుత్థానము ఉండుట ఎందుకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.
6. పునరుత్థానులైన పరిశుద్ధులు ఎలా భౌతిక జనులతో కలిసి జీవించగలరు?
7. ప్రక. 20:11-15 దవళ మహా సింహాసన తీర్పులో ఎవరు పాల్గొనబోతున్నారు?

# ప్రకటన 21-22

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రఫ్ల విభజనలు

| యు బి ఎస్[4] | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| కొత్త ఆకాశము మరియు కొత్త భూమి | సమస్తమను కొత్తవాయెను | కొత్త యెరూషలేము యొక్క దర్శనము (21:1-22:5) | కొత్త ఆకాశము మరియు కొత్త భూమి | పరలోక యెరూషలేము |
| 21:1-4 | 21:1-8 | 21:1-4 | 21:1-4 | 21:1-4 |
| 21:5-8 | | 21:5-8 | 21:5-8 | 21:5-8 |
| కొత్త యెరూషలేము | కొత్త యెరూషలేము | పట్టణము యొక్క కొలత | కొత్త యెరూషలేము | మెస్సయ యెరూషలేము |
| 21:9-14 | 21:9-14 | 21:9-14 | 21:9-14 | 21:9-14 |
| 21:15-21 | క్రొత్త యెరూషేము యొక్క ఔన్నత్యము | 21:15-21 | | 21:15-22:2 |
| | | నది మరియు జీవవృక్షము | | |
| 21:22-22:5 | 21:22 | 21:22-22:5 | 21:22-22:3ఎ | |
| | జీవనది | | | |
| | 22:1-5 | | | |
| | | | 22:3బి-5 | 22:3-5 |
| క్రీస్తు రాకడ | సమయము ఆసన్నమైంది | ఉపసంహారం | యేసు రాకడ | |
| 22:6-7 | 22:6-11 | 22:6 | 22:6 | 22:6-7 |
| | | 22:7 | 22:7 | |
| 22:8-11 | యేసు సంఘాలకు వక్కాణించుట | 22:8-9 | 22:8-11 | 22:8-9 |
| | | 22:10-11 | | 22:10-15 |
| 22:12-13 | 22:12-17 | 22:12-13 | 22:12-13 | |
| 22:14-15 | | 22:14-15 | 22:14-15 | ఉపసంహారం |
| 22:16-17 | | 22:16-17 | 22:16 | 22:16 |
| | | | 22:17ఎ | 22:17 |
| | | | 22:17సి | |
| | ఒక హెచ్చరిక | | ముగింపు | |
| 22:18-19 | 22:18-19 | 22:18-19 | 22:18-19 | 22:18-19 |
| | నేను త్వరగా వస్తున్నాను | | | |
| 22:20 | 22:20-21 | 22:20 | 22:20 | 22:20 |
| | | 22:20బి | 22:20బి | 22:20బి |
| 22:21 | | 22:21 | 22:21 | 22:21 |

## చదివే చక్రం మూడు ("మంచి బైబిలు పఠనానికి మార్గదర్శిని" నుండి)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంత్దృష్టి

A. ప్రకటన 20-22 అధ్యాయాలు ఏడవి సాహిత్య భాగాన్ని నిర్మిస్తున్నాయి. ప్రకటన 21:22 మానవుని చరిత్రలో దేవుని కార్యాలను ముగించి నిత్యరాజ్యాన్ని ప్రారంభిస్తున్నాయి (చూ. దాని. 7:13-14,27; 1 కొరింథీ. 15:27-28). ప్రకటన 22:6-21 వచనాలు ఈ గ్రంథము మొత్తానికి ముగింపు.

B. ఈ రెండు అధ్యాయాలలో దాదాపు అన్ని అంశాలు వీటిని సూచిస్తున్నాయి: (1) ఆదికాండము 1-3; (2) కీర్తనలు 110; లేక (3) నిబంధనల మధ్యకాల యూదా అంత్యాకాల సాహిత్యము.

C. ఈ చివరి భాగములో అజహాసమైన అంశాల మీద ఎక్కువ తర్కణలు ఉన్నాయి
   1. “జనముల” ప్రస్తావన – ప్రక. 21:14; 22:2
   2. “భూరాజుల ప్రస్తావన – ప్రక. 21:24,26
   3. “పట్టణము వెలుపల అశుభ్రత” ప్రస్తావన – ప్రక. 21:27; 22:15

   ఈ అంశాలను పొందుపరచడానికి అనేక వీలగు కారణాలు ఉన్నట్లు కనిపిస్తున్నది.
   1. యోహాను పా.ని. ప్రవచనాలను సూచిస్తున్నాడు. సువార్తలలోని ఉపమానాలవలె, విశ్లేషకులు అక్షరాక్షర వివరాలను విశ్లేషించడానికి ఉద్దేశింపబడలేదు, కానీ ప్రధాన ఉద్ఘాటనలకు గుర్తించడానికి ఉద్దేశింపబడ్డారు.
   2. యోహాను యొక్క ఉద్దేశము రక్షింపబడిన మరియు తప్పిపోయిన వారి మధ్య తుది తేడాలను చూపడమై ఉంది.
   3. ఈ భాగములో “జనులు” అనే ఉపయోగము ఒక సాధారణ జాతుల భావము “దేవుని ప్రజలు” వలె చెప్పబడింది. ఇది ప్రక. 5:9; 7:9; 21:14 మరయు 22:5 వచనాలలో ఉంది.

4. ఈ అంశాలను బట్టి కొంతమంది రక్షింపబడ్డ యూదులు పట్టణములో ఉన్నారని, రక్షింపబడ్డ అన్యు పట్టణపు వెలుపుల ఉన్నారని భావిస్తున్నారు. అయితే, గలతీ. 3:29 మరియు ఎఫెసీ. 2:11-3:13, దీనిని సాధ్యమైయ్యే సిద్ధాంతపరమైన ఎన్నికగా తీసికొనకూడుదు.
5. నేనైతే ప్రక. 17-19 మరియు 20-22 మధ్య పునశ్చరణము ఉందని భావిస్తున్నాను. ఈ భాగమంతా వచ్చిన సిద్ధాంతాలే మళ్ళీ ఉస్తున్నాయని ఇది తెలియజేస్తున్నది.

D. ఈ రెండు అధ్యాయలలో ఇంకొక "ఏడు" వరుస ఉంది. ఇక ఉండబోనివి ఇవి

1. సముద్రము – ప్రక. 21:2
2. మరణము – ప్రక. 21:4
3. దుఃఖము – ప్రక. 21:4
4. ఏడ్పు – ప్రక. 21:4
5. బాధ – ప్రక. 21:4
6. రాత్రి – ప్రక. 21:25
7. శాపము – ప్రక. 22:3

E. తీర్పు క్రీస్తు రెండవ రాకడతో సంబంధము కలిగి ఉంది, ఇది మూడు దర్శనాలు (ముద్రలు, బూరలు, పాత్రలు) నాటకీయ శైలిలో వర్ణించబడినట్లు, బహుశా పరలోకము మూడు పా.ని. సాదృశ్యాలుగా నాటకీయ శైలిలో వర్ణించబడింది.

1. గుడారమందిరము, ప్రక. 21:1-8
2. కొత్త యెరూషలేము, ప్రక. 21:9-26
3. ఏదేను వనము, ప్రక. 22:1-5

ఇది బహుశా పూర్వరంగములో (ప్రక. 1:1-8) వాస్తమై ఉండచ్చు, ఇది ఈ కింది వాటిని ఉద్ఘాటిస్తున్నది

1. క్రీస్తు యొక్క రాకడ శీఘ్రుత
2. దేవుని వాక్యాల విశ్వసనీయత
3. దేవుని ప్రజలకు అవసరమైన పరిశుద్ధత

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 21:1-4**

**1అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు. 2మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. 3అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపుర ముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. 4ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.**

**21:1 "అంతట నేను. . .చూచితిని"** కొంత సమయము గడిచింది, ఎంత సమయము అనేది 20వ. అధ్యాయంలోని "వెయ్యిసంవత్సరములు" మీద నీ విశ్లేషణ మీద ఆధారపడి ఉంటుంది.

▣ **"క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని"** "కొత్త", *కయినో* అనే గ్రీకు పదము కాలక్రమాన్ని కాకుండా, నాణ్యతను తెలియజెప్పుతున్నది (చూ. ప్రక. 2:17; 3:12; 5:9; 14:3; 21:1,2,5). ఇది ఒక పా.ని. ఇతివృతం, భూమి యొక్క పునఃసృష్టి (చూ. యెషయా 11:6-9; 65:17; 66:22; అలాగే రోమా 8:18-25; 2 పేతురు 3:10; 12 ను కూడా చూడుము). విశ్వాసులందరూ ఈ కొత్త రాజ్యములోని పౌరులే (చూ. ఫిలిప్పీ. 3:20; ఎఫెసీ. 2:19; హెబ్రీ. 12:23). వారు ఈ నూతన సృష్టిలో పాలుపంచుకొంటారు (చూ. 2 కొరింథీ. 5:17; గలతీ. 6:15; ఎఫెసీ. 4:24). దీనికి సమానమైన సిద్ధాంత విషయము హెబ్రీ. 11:10,16; 12:22; 13:14 లోని "మానవ చేతులతో నిర్మించబడని దేవుని పట్టణము".

కొత్త సృష్టి ప్రారంభ సృష్టిలా ఉండబోతుంది. పరలోకము బహుశా పునరుద్ధరించబడిన ఏదేను వనమువలె ఉంటుంది. దేవుడు, మానవుడు, జంతుపక్ష్యాదులు, ప్రకృతి సృష్టియంతా సహవాసము కలిగి, మళ్ళీ ఆనందిస్తాయి! ఏదేను వనములో దేవుడు, మానవాళి,జంతుపక్ష్యాదుల మధ్య సంపూర్ణ సహవాసములతో బైబిలు ప్రారంభమైంది (చూ. ఆదికాండము 1-2). ఒక వనము వాతావరణములో దేవుడు మరియు మానవాళి ఉన్నట్లు బైబిలు ముగింపబడింది (చూ. ప్రకటన 21-22), మరియు ప్రవచనాల అతర్భావంలో జంతువులు పక్షులు కూడా (చూ. యెషయా 11:6-8; 65:25). విశ్వాసులు పరలోకానికి వెళ్ళరు; కొత్త యెరూషలేము పరలోకము నుండి కిందికి వస్తుంది (చూ. ప్రక. 21:2), అది పునఃసృష్టి మరియు శుభ్రపరచబడిన భూమి మీదికి వస్తుంది. దేవుడు మరియు మానవుడు మళ్ళీ ఒకటి అవుతారు (చూ. ఆ.కా. 3:15; యెషయా 7:14; 8:8,10; ప్రక. 21:3).

▣ **"మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను"** అక్కడ పునరుద్ధరించబడిన సృష్టి ఉండబోతుంది (చూ. అ.కా. 3:21; రోమా 8:21; కొలస్సీ. 1:20), దానికి ఇంక పాప ప్రభావము ఉండబోదు (చూ. II బారుక్ 37:6; 2 పేతురు 3:10-12; ప్రక. 20:11).

▣ **"సముద్రమును ఇకను లేదు"** ఈ వచనము మీద అనేక విశ్లేషణలు ఉన్నాయి (ప్రక. 4:6లోని నోట్స్ చూడుము):

1. ఎందుకంటే ప్రక. 4:6లో పాపియైన మానవుని దేవుని పరిశుద్ధనుండి ఇది వేరుపరస్తున్నట్లు చెప్పబడింది, కాబట్టి కొంతమంది ఇప్పుడు దేవునికి మానవాళికి మధ్య సంపూర్ణ సహవాస పునరుద్ధరణ కలిగింది అని చెపుతారు.
2. ప్రక. 20:13లో సముద్రము మరణించిన వారిని ఉంచబడే స్థలంగా చెప్పబడింది కనుక, ఇప్పుడు మరణించిన వారికి నిత్యస్థలాల రెంటిలో ఏదో ఒకటి ఇవ్వబడింది కనుక ఇప్పుడు దాని అవసరత లేదు.
3. ప్రక. 13:1 లోని మొదటి కౄరమృగము సముద్రములో నుండి వచ్చింది కనుక, యెషయా 57:20 నందు సముద్రము దుష్టులుకు ఒక సాదృశ్యముగా చెప్పబడింది కనుక, బహుశా అప్పుడు ఇక దుష్టులు లేరిని తెలియజేయడానికి అయి ఉండచ్చు.
4. జలములు ప్రజలకు సూచినగా తీసికోబడిన యెషయా 17:12-13 ను సూచితంగా తీసికోబడిన ప్రక. 17:15 ను బట్టి, కీర్తనలు 2 వలె, ఇది దుష్టజనులను సూచిస్తున్నదని అనేక మంది ఉద్ఘాటిస్తున్నారు. నాకు #1 బాగా నచ్చింది.

**21:2 "మరియు నేను నూతనమైన యెరూషలేము. . .చూచితిని"** యెషయా 52:1 ని బట్టి పాలస్తీనాలోని యెరూషలేము "పరిశుద్ధ పట్టణము" అని పిలువబడుతుంది (చూ. యెషయా 48:2; 64:10; దాని. 9:24; నెహె. 11:1). ఈ కొత్త యెరూషలేము మొదట ప్రక. 3:12 లో చెప్పబడింది, ఇది హెబ్రీ. 11:10; 12:22 మరియు 13:14 లను సూచిస్తున్నది. యోహాను ఎలా పా.ని. ప్రవచననాలను, పదాలను, పేరులను, వాగ్దానాలను తీసికొని, కొత్త దేవుని ప్రజలకు ఎలా అన్వర్తిస్తున్నాడో ఇది తెలియజేస్తున్నది. ఈ పట్టణము కొంతమంది వెయ్యేండ్లపాలనవాదులు తలస్తున్నట్లు పాలస్తీనాలోని పాత నిబంధన యెరూషలేము కాదు, ఇది కొత్త నిబంధన పరలోక యెరూషలేము.

▣ **"పరలోకమందున్న. . .దిగి వచ్చుట"** ఇక్కడ రెండు అవరోహణలు లేవు, ఒకటి ప్రక. 21:2 నందు, రెండోది 21:10 నందు. అంత్యకాల భాష చాలా ధారావాహికంగా ఉంటుంది, కాలక్రమాలు, సతర్కణాలు లేక ఉన్న మాట ఉన్నట్లు అనే విధంగా దీనిని నిర్మించుకోకూడదు.

▣ **"తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి"** ఇది యెషయా 61:10 ని సూచిస్తున్నది (చూ. ప్రక. 19:7). ఈ చివరి అధ్యాయాలలో దేవుని ప్రజలను గురించి చెప్పడానికి అనేక సాదృశ్యాలు ఉపయోగింపబడ్డాయి:

1. ఒక పెండ్లికుమారె (చూ. ప్రక. 19:7; 21:2)
2. ఒక వివాహ అధితి (చూ. ప్రక. 19:9)
3. ఒక పట్టణము (చూ. ప్రక. 21:22; 22:2).

పా.ని. సాదృశ్యమైన (ప్రత్యేకించి హోషియా 1-3) యెహోవా ఒక భర్త మరియు ఇశ్రాయేలీయులు ఒక పెండ్లికుమార్తె యొక్క నేపథ్యము సంఘము క్రీస్తు యొక్క పెండ్లికుమార్తె అనే ఊహాభావానికి ఆధారమైంది (చూ. ఎఫెసీ. 5:21-31).

**21:3 "ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది"** ఈ గ్రీకు పదము పా.ని. లోని మానవులతో దేవుడు మూడు విధాలుగా ఉన్నాడు అనే వాగ్దానాలను తిరిగి మళ్ళీ చెపుతున్నది:

1. ఇది గుడారమందిరానికి ఒక సాదృశ్యము, యెహోవా సన్నిధికి ఒక చిహ్నము
2. "ఆయన వారి మధ్యలో నివసించును" అనే యెష. 7:14 లోని "ఇమ్మానుయేలు" అనే అర్థము (చూ. యోహాను 1:14)
3. "వారు ఆయన ప్రజలుగా ఉందురు" ఒక నిబంధన పదజాలము; ఇప్పుడు విశ్వసించు ప్రజలందరూ (చూ. యోహాను 10:16) ఆయన ఎన్నుకొన్న ప్రజలు (చూ. లేవీ. 26:11-12; యెహె. 37:23,27).

**21:4 "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును"** ఇది యెషయా 25:8 ని సూచిస్తున్నది (చూ. మత్తయి 5:4; 7:17). క్రొత్త యుగము ఆనందించడానికి, సమాధానముగా ఉండడానికి, ఆరోగ్యకరంగా ఉండడానికి, స్తుతించడానికి సమయముగా ఉంటుంది!

▣ **"మరణము ఇక ఉండదు"** చివరి శత్రువు (చూ. ప్రక. 20:14) నాశనము చేయకాబోతున్నాడు (చూ. 1 కొరింథీ. 15:26). క్రీస్తు పునరుత్థాన శరీరము వలె విశ్వాసులు కూడా కొత్త శరీరాలను పొందబోతున్నారు (చూ. 1 కొరింథీ. 15:50-57; 2 కొరింథీ. 3:18; 1 థెస్స. 4:15-16; 1 యోహాను 3:2).

▣ **"దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు"** ఇది యెషయా 65:19కు సూచనగా ఉండి, యెషయా 35:10ని కూడా ప్రతిబింబిస్తున్నది.

▣ **"మొదటి సంగతులు గతించి పోయెనని"** పతనము వలన మొదటి సృష్టిక్రమము ప్రభావితమైంది (చూ. ఆ.కా. 3; 6:5,1-12,13), అయితే కొత్త క్రమము పాపము చేత ప్రభావితము కాబోదు (చూ. హెబ్రీ. 12:27-28).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 21:5-8**

**5అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను; మరియు--ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పెను. 6మరియు ఆయన నాతో ఇట్లనెను సమాప్తమైనవి; నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని**

**జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును. [7]జయించువాడు వీటిని స్వతంత్రించు కొనును; నేనతనికి దేవుడనై యుందును అతడు నాకు కుమారుడై యుండును. [8]పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.**

**21:5 "అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు. . . చెప్పెను"** ప్రకటన గ్రంధములో దేవుడు అనేక సార్లు మట్లాడాడు (చూ. ప్రక. 1:8 మరియు 16:1,17 కూడా ఉండచ్చు). సింహాసనము మీద యెహోవానా లేక మెస్సయానా కూర్చొని ఉన్నది అనేది ఉద్దేశపూర్వకంగానే అస్పష్టముగా ఉన్నట్లుంది (చూ. ప్రక. 22:3). ప్రక. 20:11 లో పూర్తి నోట్స్ చూడుము. మొదటి సృష్టి దేవుని (అది., తండ్రి కుమారుని ద్వారా) మాట (చూ. ఆ.కా. 1:3,6,9,14,20,24; కీర్త. 33:6,9) ద్వారా కలగబడినట్లు, కొత్త సృష్టికూడా తన మాటవలనే కలుగుతుంది.

▣ **"సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని"** ఇది యెషయా 60:66 లోని వాగ్దానము. ఇది కొత్తయుగ ఆత్మ, కొత్తయుగ మెస్సయ, కొత్తయుగ నీతిలను సూచిసూచిస్తున్నది. దీనిని యేసు తన మొదటి రాకడప్పుడు ప్రారంభించి, తన రెండవ రాకడ యందు సంపూర్తి చేయుబోతాడు. ఇది దేవుని మాట తప్పనిసరిగా సత్యమవుతుంది అనడానికి ఇది ఒక సాదృశ్యము (చూ. ప్రక. 1:19; 14:13; 17:17; 19:9).

▣ **"ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి"** ఈ వచనము ఈ కిందివాటిని వివరించడానికి ఉపయోగింపబడింది

1. యేసు, చూ. ప్రక. 1:5; 3:7,14; 19:11
2. యేసు అనుచరులు, చూ. ప్రక. 17:14
3. దేవుని వాక్యము, చూ. ప్రక. 19:9; 21:5; 22:6
4. తరచూ దేవుడు "నీతిమంతుడు మరియు సత్యవంతుడు" అని చెప్పబడ్డాడు (చూ. ప్రక. 15:3; 16:7; 19:2). హెబ్రీయుల ఈ గ్రీకు పదము భావము వెనుక విశ్వసనీయత భావగర్భితమై ఉన్నట్లు అనుకొంటారు.

**21:6 "సమాప్తమైనవి"** ఇది ఒక పెర్ఫెక్టు యాక్టివ్ ఇండికేటివ్. ఇది దేవుని వాగ్ధానాలు, అవిశ్వాసుల యెడల ఉగ్రత మరియు విశ్వసుల విడుదల రెండింటిని గురించిన నిశ్చయానికి సంబంధించి ఉండచ్చు (చూ. ప్రక. 6:11; 10:7; 16:17), లేక దేవుని వాగ్ధానాల వ్యాపకతకు సంబంధించి ఉండచ్చు (చూ. ప్రక. 1:1,3; 3:11; 10:6; 12:12; 22:7,10).

▣ **"నేనే అల్ఫాయు ఓమెగయు"** ఇది యెష. 44:6 మరియు ప్రక. 1:8 లలో దేవుని కొరకు ఉపయోగింపబడింది; ఏదిఏమైనా, ఇది పదము ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని ఉంది, ఇది తండ్రికి ఒక పేరుగా ఉపయోగింపబడినప్పటికీ, ఇది ప్రక. 1:17 మరియు 22:13 లలో మెస్సయ కొరకు కూడా ఉపయోగింపబడింది. క్రో.ని. గ్రంధకర్తలు తండ్రి పేరులను కుమారుని కొరకు అన్వర్తింపజేస్తారు అనుటకు ఇది ఒక ఉదాహరణ.

దేవుని యొక్క నిత్య, ప్రత్యేక ఉనికిని తెలియజెప్పే అనేక సంఘటిత రకాల వచనాలు ఉన్నాయి:

1. "మొదటి మరియు కడపటి," చూ. యెషయా 41:4; 44:6; 48:12; ప్రక. 1:17; 2:8; 22:13
2. "ఆది మరియు అంతము," చూ. ప్రక. 21:6; 22:13; మరియు కె జె వి 1:8
3. "ఉన్నవాడు మరియు ఉండినవాడు మరియు రాబోవు వాడు," చూ. ప్రక. 1:4,8; 4:8

ఇవన్ని దేవుని నిబంధన పేరు, యెహోవాకు సంబంధించినవి, ఇది హెబ్రీ క్రియ "ఉన్నవాడు" అనే రూపకము (చూ. నిర్గ. 3:14; యెషయా 43:10,13; 46:41; కీర్త. 90:2; 93:2).

**ప్రత్యేక అంశము: దేవుని పేర్లు,** డి. **(Special Topic: Names for Deity)**

▣ **"దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును"** దీని పా.ని. సూచితము యెషయా 55. ఇది ప్రతిఒక్కరికి ఆహ్వానము మరియు ఇది పూర్తిగా ఉచితము (చూ. రోమా. 3:24; 6:23; ఎఫెసీ. 2:8)! క్షమాపణ ఇవ్వడానికి దేవుని దగ్గర నుండి ఎంత అద్భుతమైన ఆహ్వానము. దేవుని హృదయము మరియు ఆలోచన యందు మానవాళి యొక్క విమోచనే ఎప్పుటికీ ఉన్న కేంద్ర స్థానము (చూ. ప్రక. 9:20-21; 14:6-7; 16:9,11; 22:17).

పా.ని. లోని నీటిబుగ్గలు తరచూ ఆత్మసంబంధ అవసరాల యొక్క దేవుని అనుగ్రహాలతో చేరిక కలిగి ఉంది (చూ. కీర్త. 36:9; యెషయా 12:3; 44:3; 49:10; యిర్మీయా 2:13; 17:13; అలాగే యోహాను 4:10).

**21:7 "జయించువాడు"** ఇది ప్రెజంట్ యాక్టవ్ పార్టిసిపుల్, ఇది తీవ్రమైన హింసాకాలములో ఉండవలసిన ఓర్పు సిద్ధాంతాన్న కొనసాగిస్తున్నది. ఈ వచనము ఏడు సంఘాల యొక్క ఉత్తరాలన్నిటిలో ఉంది (చూ. ప్రక. 2:7,11,17,26; 3:3,5,12,21), ఇది ప్రకటన ముగింపులో ఇది ప్రారంభ అధ్యాలకు జత కలుపుతున్నది.

**ప్రత్యేక అంశము: ఓర్పు (Special Topic: Perseverance)**

▣ **"వీటిని స్వతంత్రించు కొనును"** ప్రక. 21:7లోని స్వాస్థ్యము యొక్క బహుమానము (చూ. 1 పేతురు 1:4,5; రోమా 8:17) మరియు ప్రక. 21:8 లోని హెచ్చరికలు, హింసయుగములో తీవ్రముగా మతభ్రష్టత్వానికి విరోధము వదిపేడము. వరస మతభ్రష్టత్వము (చూ. ప్రక. 21:8) కొంతవరకు 1 కొరింథీ. 6:9-10 లో ఉన్నదానివలె ఉంది.

**ప్రత్యేక అంశము: విశ్వసుల స్వాస్థ్యము (Special Topic: Believers' Inheritance)**

▣ **"నేనతనికి దేవుడనై యుందును అతడు నాకు కుమారుడై యుండును"** ఇది నిబంధనల వచనాలు (చూ. ప్రక. 21:3), పా.ని.లో ఇవి సర్వసాధారణముగా కనిపిస్తాయి (చూ. నిర్గ. 6:7; 29:45,46; లేవీ. 26:11-12; 2 సమూ. 7:14; కీర్త. 89:26-27; యిర్మీయా 7:23; 11:4; 30:22; 33:38; యెహెజ్కేలు 11:20; 14:11; 34:30; 36:28; హోషేయా 2:23; జకర్యా 8:8; 13:9) ఇంకా క్రొ.ని. లో కూడా ఉపయోగింపబడ్డాయి (చూ. 2 కొరింథీ. 6:16,18).

ఈ నిబంధన అంశము బహుశా బైబిలు యొక్క ప్రత్యేక వృత్తాంతము కావచ్చు. మానవుడు దేవుని నుండి దూరం చేయబడ్డాడు (చూ. యెషయా 53:6; రోమా 3:9-18,23). మానవుడు దేవునిని కనుగొనలేడు. దేవుడే మనకు అందుబాటులోనికి వచ్చాడు; దేవుడు మనలను వెంబడించాడు! మళ్ళీ ఒకటి అవ్వాలనే ఆయన ప్రతిపాదన నిబంధనలలో ఒకటి. ఆయన ప్రారంభించాడు (చూ. యిర్మీయా 31:3; యోహాను 6:44,65); ఆయనే ప్రతిపాదించాడు, అయితే మానవుడు ప్రత్యేక విధానాలలో స్పందిచాలి. ఈ విధానాలు విభిన్న అంశాలలో ఉన్నాయి (ఆదాము/హవ్వ, నిషేదింపబడిన వృక్షము; నోవహు, ఒక ఓడ; అబ్రహాము, ఒక దేశము, ఒక కుమారుడు; మోషే, ఒక నిబంధన గుర్తు), అయతే స్వీకరణ, దేవుని విశ్వస్యతమీద విశ్వాసము యొక్క రూపాలు ఒక్కటిగానే ఉన్నాయి (చూ. రోమా 4). పాత నిబంధనకు అవసరాలు ఉన్నట్లే, క్రొత్తదానికి కూడా (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21). మానవాళి ప్రారంభముగాను మరియు కొనసాగుటలోను విశ్వాసము, పశ్చాత్తాపము, విధేయత, పరిచర్య, ఆరాధన మరియు ఓర్పునిలకడలలోను తప్పక సందించాలి.

ప్రత్యేక అంశము: దేవుని కుమారుడు (Special Topic: The Son of God)

ప్రత్యేక అంశము: నిబంధన (Special Topic: Covenant)

**21:8** తీర్పు జరిగిన తరవాత, దుష్టులు తొలిగించబడిన తరువాత (రెండవ రాకడలో యేసు విజయము ద్వారా, చూ. ప్రక. 19:5-21 మరియు ధవళ సింహాసనము, చూ. 20:11-15) ఇలాంటి వరుస పాపములు కనుగొనబడడం చాలా అసహజంగా ఉంది. కొంతమంది విశ్వాసులు ఈ పాపములను చేయలేదని చెప్పుట లేదు కానీ వారి జీవితాలు ఈ పాపములతో సూచించబడలేదు (చూ. 1 యోహాను 3:6,7). ఇది బహుశా రక్షింపబడిన వారికి మరియు పోగొట్టుగొన్న వారికి మధ్య తేడాని చూపడానికి ఒక సాహిత్య కిటుకు లేక అంత్యకాల నాటకము యొక్క కోణము కావచ్చు (నొక్కిచెప్పడానికి మరొకసారి చెప్పబడింది). "ప్రకటనకు పరిచయము", ప్రారంభవాక్యము, సి. చూడుము.

▣ **"అగ్ని గంధకములతో మండు గుండము. . . ఇది రెండవ మరణము"** చూడడానికి అగ్ని గుండము రెండవ మరణము లేక మన భావము నరకమునకు పర్యాయపదంగా ఉంది, దీనిని యేసు *గెహెన* అని పిలిచాడు (గ్రీకు పదము, ప్రకటన గ్రంధములో కనిపించలేదు). ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు? (Special Topic: Where Are the Dead?) చూడుము.

## ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 21:9-14

**9అంతట ఆ కడపటి యేడు తెగుళ్లతో నిండిన యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడు వచ్చి ఇటు
రమ్ము, పెండ్లికుమార్తెను, అనగా గొఱ్ఱపిల్లయొక్క భార్యను నీకు చూపెదనని నాతో చెప్పి, 10ఆత్మవశుడనైయున్న నన్ను యెత్తయిన
గొప్ప పర్వతము మీదికి కొనిపోయి, యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోక మందున్న దేవుని
యొద్దనుండి దిగివచ్చుట నాకు చూపెను. 11దాని యందలి వెలుగు ధగధగ మెరయు సూర్యకాంతమువంటి అమూల్య రత్నమును
పోలియున్నది. 12ఆ పట్టణమునకు ఎత్తయిన గొప్ప ప్రాకారమును పండ్రెండు గుమ్మములును ఉండెను; ఆ గుమ్మములయొద్ద
పన్నిద్దరు దేవదూతలుండిరి, ఇశ్రా యేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నవి.
13తూర్పువైపున మూడు గుమ్మములు, ఉత్తరపువైపున మూడు గుమ్మములు, దక్షిణపు వైపున మూడు గుమ్మములు,
పశ్చిమపువైపున మూడు గుమ్మము లున్నవి. 14ఆ పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులుగలది, ఆ పునాదులపైనగొఱ్ఱ
పిల్లయొక్క పన్నిద్దరు అపొస్తలుల పండ్రెండు పేర్లు కనబడుచున్నవి.**

**21:9 "యేడుగురు దేవదూతలలో ఒకడు"** ప్రక. 15:1,6-8; 16:1; మరియు 17:1 లలోని ఏడు పాత్రలను పోసిన దూత యొక్క సరైన వివవణ ఇది. రబ్బీ యుదాతత్వములో దేవుని ఎదుట సేవచేసే ఏడు దూతలు ఉంటాయి. ఇక్కడ ఒక్కొక దూత ఒక్కొక్క రకమైన తెగులు ఉంచబడింది.

**21:10 "10ఆత్మవశుడనైయున్న నన్ను. . . కొనిపోయి"** వివిధ దర్శనాలను తెలియజేయడానికి ఇద ఒక సాహిత్యపరమైన మెణుకువ (చూ. ప్రక. 1:10; 4:2; 17:3; 21:10).

ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని ఆత్మ (నెమోమా) (Special Topic: Spirit (*pneuma*) in the NT)

▣ **"యెత్తయిన గొప్ప పర్వతము మీదికి"** చాలామంది ఇది మైదానములో ఉండిన గొప్ప వేశ్యకు సరైన వ్యతిరేకము అని విశ్వసించారు. ఏదిఏమైనా, యోహాను అనేక పా.ని. వాక్యాలను సూచించాడు కనుక ఇక్కడ ఆయన దేవుడు నివసించు అద్భుతమైన ఉత్తర పర్వతాన్ని సూచిస్తున్నాడు (చూ. యెహె. 40:2; యెషయా 2:2; 14:13; మీకా 4:1; I ఈనోకు 18:8; 25:3). ఇది ఇంకా మత్తయి 4:8లో యేసును సాతాను శోధించన పర్వతము కాగల అవకాశము కూడా ఉంది.

▣ **"యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకము. . . దిగివచ్చుట నాకు చూపెను"** ఇది పరలోక యెరూషలేము, దేవుని ప్రత్యక్షతకు సాదృశ్యము (చూ. ప్రక. 21:2). పాపభరిత, భూసంబంద యెరూషలేమును గురించి ప్రక. 11:1-13లో తర్కించినాము. దావీదు ముఖ్యపట్టణము దేవుని ప్రజలందరూ నివసించునట్లు అంత్యకాలములో అంతర్జాతీయమైంది (చూ. యోహాను 14:2-3).

**[ప్రత్యేక అంశము: ఎందుకని క్రొ.ని. నిబంధన వాగ్దానాల నుండి పా.ని. వాగ్దానాలు భిన్నముగా ఉన్నాయి?](#) [(Special Topic: Why Do OT Covenant Promises Seem So Different from NT Covenant Promises?)](#)**

**21:11 "దాని యందలి వెలుగు ధగధగ మెరయు సూర్యకాంతమువంటి అమూల్య రత్నమును పోలియున్నది"** పట్టణము (చూ. ప్రక. 21:11-27) చాలా అందంగా, భౌతికంగా, మరియు నీతి పదాలతో చెప్పబడింది. ప్రకటన గ్రంధమంతా ఉన్నట్లు, ఈ అధ్యాయం కూడా చిహ్నాలతో ఉంది. మానవుల యొక్క పాపస్వభావ, పరిమిత మనస్సులు నేరుగా దేవుని సన్నిధిన ఉండు ఈ అంతులేని ఆనందం మరియు మహిమలను జీర్ణించుకోలేవు (చూ.1 కొరింథీ. 2:9). అక్షరాక్షర ఆభరణాలు మరియు అద్భుతమైన పురాతన పట్టణము బహుశా మంచి సాదృశ్యాలు, కానీ అవి అంతులేని వాస్తవాలు కావు! పరలోకము నిజానికి ఒక వ్యక్తి (యేసు), మరియు ఒక స్థలము (త్రియేక దేవునితో సహవాసము కొరకు).

**21:12 "పండ్రెండు గుమ్మములును ఉండెను; ఆ గుమ్మములయొద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి"** ఇది యెహె. 48:31-34 నకు సూచనగా ఉంది. "పండ్రెండు" సంఖ్య ఈ అధ్యాయంలో జ్ఞాపకంగా మళ్ళీ మళ్ళీ వస్తున్నది, అలాగే 22వ. అధ్యాయంలో మొదటి కొన్ని వచనాలలో ఉంది. ఇది ఒక సంస్థను చెప్పడానికి బైబిలు సంఖ్యపరమైన చిహ్నము (పండ్రెండు మాసాలు, పండ్రెండు జాతులు, లేక పండ్రెండు అపోస్తులులు) లేక దేవుని ప్రజలకు గుర్తు. **[ప్రత్యేక అంశము: పండ్రెండు సంఖ్య](#) [(Special Topic: the Number Twelve)](#)**.

▣ **"ఇశ్రా యేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నవి"** ప్రక. 7:5-8 లోని పండ్రెండు గోత్రములు వాటి సంఖ్యాపరమైన లక్షణాలను తెలపడానికి కొద్దిగా మార్చి వ్రాయబడ్డాయి. ఇక్కడ, ప్రక. 21:12 లో గుమ్మములవలె చెప్పబడిన పా.ని. దేవుని ప్రజలు, ప్రక. 21:14 లోని పునాదిరాళ్లు వలె చెప్పబడిన క్రొ.ని. దేవుని ప్రజలతో కలిసిపోయారు. ఎప్పుడుగానీ దేవునికి కేవలము ఒకే ప్రజలు ఉంటారు, అయితే ఈ రహస్యం సువార్త వచ్చు వరకు దీనిని స్పష్టంగా బయలుపరచడము లేదు (చూ. ఎఫెసీ. 2:11-3:13).

**21:14 "ఆ పట్టణమునకు ఎత్తయిన గొప్ప ప్రాకారమును పండ్రెండు గుమ్మములును ఉండెను; ఆ గుమ్మములయొద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి, ఇశ్రా యేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నవి"** ఈ సాదృశ్యాలన్ని యెహెజ్కేలు యొక్క అంత్యకాల దేవాలయమును సూచిస్తున్నాయి (చూ. యెహెజ్కేలు 40:48).

చాలామంది విశ్లేషకులు ఈ వచనము గ్రంధకర్త అపోస్తులుడైన యోహాను కాదని తెలుపుతున్నదని నొక్కిచెప్పుతున్నారు. ఏది ఏమైనా, పౌలు కూడా ఇదే వచనాన్ని ఎఫెసీ. 2:20 లో ప్రయోగించాడు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 21:15-21**

**15ఆ పట్టణమును దాని గుమ్మములను ప్రాకారమును కొలుచుటకై నాతో మాటలాడు వాని యొద్ద బంగారు కొలకఱ్ఱ యుండెను.**
**16ఆ పట్టణము చచ్చవుకమైనది, దాని పొడుగు దాని వెడల్పుతో సమానము. అతడు ఆ కొలకఱ్ఱతో పట్టణమును కొలువగా దాని కొలత**
**యేడు వందల యేబది కోసులైనది; దాని పొడుగును ఎత్తును వెడల్పును సమముగా ఉన్నది. 17మరియు అతడు ప్రాకారమును**
**కొలువగా అది మనుష్యుని కొలత చొప్పున నూట నలుబదినాలుగు మూరలైనది; ఆ కొలత దూతకొలతయే.**
**18ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను; పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమానమైన శుద్ధసువర్ణముగా**
**ఉన్నది. 19ఆ పట్టణపు ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరింపబడియుండెను. మొదటి పునాది**
**సూర్యకాంతపురాయి, రెండవది నీలము, మూడవది యమునారాయి, నాలుగవది పచ్చ, 20అయిదవది వైడూర్యము, ఆరవది కెంపు,**
**ఏడవది సువర్ణరత్నము, ఎనిమిదవది గోమేధికము, తొమ్మిదవది పుష్యరాగము, పదియవది సువర్ణల శునీయము, పదకొండవది**
**పద్మరాగము, 21దాని పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు; ఒక్కొక గుమ్మము ఒక్కొక ముత్యముతో కట్టబడియున్నది.**
**పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది.**

**21:15 "ఆ పట్టణమును దాని గుమ్మములను ప్రాకారమును కొలుచుటకై నాతో మాటలాడు వాని యొద్ద బంగారు కొలకఱ్ఱ యుండెను"** మునుపు కొలుచుట దేవుని కాపుదల మరియు జాగురతను తెల్పడానికి ఉపయోగింపబడింది (చూ. ప్రక. 11:1-2; యిర్మియా 31:38-40; జకర్యా 2:1-5). యెహెజ్కేలు 40 యొక్క అంత్యకాల ప్రవచనములో కూడా కొలుచుట ఉంది.

**21:16 "ఆ పట్టణము చచ్చవుకమైనది"** ఇది అతిపరిశుద్ధులకు సూచనగా ఉంది (చూ. 1 రాజులు 6:19-20), ఇది ఒక సరైన ఘనచతురస్రము కూడా.

ఇక్కడ దేవాలయము లేకపోవడానికి (చూ. ప్రక. 21:22) స్వయాన దేవుడే ఒక దేవాలయముగా ఉండబోతున్నాడు. యెహెజ్కేలు 40-48 వలె పా.ని. ప్రవచనాలు సాంకేతికంగా ఉన్నాయని చెప్పడానికి బహుశా ఇది యోహాను యొక్క విధానము కావచ్చు, లేక ఇది మరో విధంగా నెరవేర్చబడి ఉండచ్చు.

▣ **"యేడు వందల యేబది కోసులైనది"** నిజానికి ఒది "పండ్రెండు వందల స్టేడియా – నూట నలుబది ఘన అడుగులు". ఇది పండ్రెండుతో గుణింపుతో సమానము; అవి పట్టణాన్ని ఉన్నది ఉన్నట్లు సూచించుట లేదు, అయితే దేవుడు శాశ్వత అనందము మరియు తనకు తన ప్రజలకు మధ్య సహవాసము కొరకు ఒక ప్రత్యేక వాతావరణాన్ని అందించాడిని ఈ సంపూర్ణ కొలతలను సూచిస్తున్నాడు (చూ. యోహాను 14:2-3), సంపూర్ణ చతరస్రాకారము పా.ని. లోని "అతిపరిశుద్ధులు" కు సమానము.

**21:18-20 "ప్రాకారము యొక్క ప్రధానపదార్థాలు"** ఈ వరుస రాళ్ళను బహుశా ఇవని అనుకోవచ్చు

1. ప్రధానయాజకుని అంగీ మీద ఉన్న రాళ్ళు (చూ. నిర్గ. 28:17-20), ఏదిఏమైనా, క్రమము మరియు పేర్లు పేరు. ఇదేమి అసహజము కాదు ఎందుకంటే పురాతన రాళ్ళ పేర్లు దేశానికి దేశానికి మరియు యుగానికి యుగానికి మారుతాయి.
2. యెషయా 54:11-17 లోని ఆభరణాలు గల పట్టణము
3. యెహె. 28:12-13 లోని తైరు రాజు యొక్క వైభవము (లేక సాతాను) తన రాచరికి అభరణాల వలన తెలుస్తుంది.
4. రాశి చక్రం, అయితే తల్లక్రిందులుగా చెప్పబడింది (ఫిలియో మరియు జోసెఫస్)

**21:21 "దాని పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు"** ఇది సాంకేతిక చిహ్నము. ఇది మళ్ళీ రబ్బీ సంస్కృతి తల్మాడ్, "ది స్యాన్హిడ్రిన్" 100ఎ కి వెనుకకు తీసికెళ్ళుతున్నది, ఇక్కడ అంత్యకాల పట్టణపు ద్వారాలు 45 అడుగుల పొడవుగల ఒకే ఒక రాయితో కట్టబడింది అని ఉంది.

[ప్రత్యేక అంశము: లేఖనాలలోని సాంకేతిక సంఖ్యలు (Special Topic: Symbolic Numers in Scripture)](). #6

▣ **"పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది"** ఇది సాంకేతిక చిహ్నము. దేవుని పట్టణము కేవలము మానవ ఐశ్వర్యము కాదు, అయితే ఈ వచనము అంచనావేయలేని విలువ మరియు దేవుని ప్రత్యక్షత యొక్క స్వచ్ఛతకు సూచిక చిహ్నము అంతే.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 21:22-27**

**[22]దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధి కారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు. [23]ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము. [24]జనములు దాని వెలుగునందు సంచరింతురు; భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు. [25]అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు. [26]జనములు తమ మహిమను ఘనతను దానిలోనికి తీసికొని వచ్చెదరు. [27]గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయ బడినవారే దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధమైన దేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైనదానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు.**

**21:22 "సర్వాధి కారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు"** ప్రకటనలో పరలోక దేవాలయము వర్ణింపబడిన వాక్యభాగాలన్నిటితో పోల్చి చూస్తే ఇది చాలా అరుదై అసాధారణముగా ఉంది (చూ. ప్రక. 3:12; 7:15; 11:1,2,9,19; 14:15,17; 15:5,6,8; 16:1,17). ఇదే పరలోక యెరూషలేము అనే భావము హీబ్రీ గ్రంథములో కూడా ఉంది (చూ. ప్రక. 8:2-5; 9:11,23-24).

▣ **"సర్వాధి కారియైన దేవుడగు ప్రభువును"** ఇక్కడ మరొకసారి పా.ని. లోని ఎక్కువగా ప్రయోగించే దేవుని పేర్లు (యెహోవా, ఎలోహిమ్ మరియు ఏల్ షద్దాయ్) కలిపి (చూ. ప్రక. 1:8; 4:8; 11:17; 15:3; 16:7) సింహాసనము పైన కూర్చుని ఉన్నవాని ఔన్నత్యాన్ని తెలియజేయడానికి ఉపయోగింపబడ్డాయి. ప్రకటన 5 లో చెప్పబడిన గొఱ్ఱెపిల్లతో ఆయనకున్న దగ్గర సంబంధాన్ని గమనించండి. వారిద్దరు కలిసి పాలిస్తారు మరియు అక్కడ ఒకేఒక సింహాసనము ఉంది (చూ. ప్రక. 22:1,3).

ప్రత్యేక అంశము: దేవుని పేర్లు సి. మరియు డి. (Special Topic: Names for Deity)

ప్రత్యేక అంశము: షద్దాయి (Special Topic: *Shaddai*)

**21:23 "ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది"** తండ్రి మరియు కుమారుల మహిమే అవసరమైనంత వెలుగుగా ఉన్నారు (చూ. కీర్త. 36:9; యెషయా 24:23; 60:23; 60:19-20; జకర్యా 14:6-7 మరియు ఇంకా ప్రక. 22:5). ఇది బహుశా నక్షత్ర ఆరాధనను గట్టిగా తీసివేయడానికి ఒక విధానము కావచ్చు.

**21:24 "జనములు దాని వెలుగునందు సంచరింతురు; భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు"** "జనములు" ఇంకా ప్రకటనయొక్క ధవళ సింహాసన తీర్పు భాగము తరువాత కూడా చెప్పబడ్డారో అర్థము చేసికోవడం చాలా కష్టంగా ఉంది. ఇది పా.ని యొక్క కీర్త. 72:10-11; యెషయా 49:23; 60:3,15,16 సూచలను కావచ్చు. ఇది అక్షరాక్షరం కాదు, సాహిత్యం! ఇది ప్రజలందరిని, అన్ని తెగల మరియు అన్ని జాతుల కలయికతో ఉన్న దేవుని ప్రజలందరిని ప్రదర్శిస్తున్నది.

**21:25 "అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు"** ఇది యెషయా 60:11 లేక జకర్యా 14:6-7 లను సూచిస్తున్నది. బైబిలులో చెప్పబడిన చీకటి తరచూ చెడుకు సాదృశ్యముగా ఉపయోగింపబడింది (చూ. మత్తయి 6:23; 8:12; 22:13; 25:30). ముఖ్యముగా యోహానుకు సిద్ధాంతపరమైన వ్యత్యాసాన్ని తెలియజేయడానికి వెలుగు మరియు చీకటిలు ముఖ్యమైన సాదృశ్య చిహ్నాలుగా ఉన్నాయి (చూ. యోహాను 1:4-5, 7-9; 3:19-21; 8:12; 11:9-10; 12:35-36,46; 1 యోహాను 1:5-7; 2:8-11). గుమ్మములు ఎప్పటికీ మూయబడవు అనేది తెరవబడి ఉండడానికి, లభ్యతకు, దాడులు లేని నిర్భయతకు చిహ్నముగా ఉంది.

**21:27 "నిషిద్ధమైన దేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైనదానిని జరిగించు వాడైనను"** ఇది యెషయా 52:1; యెహె. 44:9; జకర్యా 14:21 లను సూచిస్తున్నది, దేవుని ప్రజలు మరియు దుష్టుల మధ్య ఉన్న అంతిమ తేడాను తెలియజేయడానికి ఇది ఒక సాహిత్యపరమైన సాంకేతికత కావచ్చు (చూ. ప్రక. 21:24). కొత్త యుగము వెలుగులోని, తెరువబడిన పట్టణము, పూర్తి నీతితో నింపబడిన ఒక పట్టణముగా సూచించబడింది. అక్కడ దుష్టుడు ఉండడు!

▣ **"గొఱ్ఱపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయ బడినవారే"** సాదృశ్యపదమైన "జీవగ్రంధము" ప్రక. 20:12-15 లలో కూడా కనుగొనగలము, ఇక్కడ రెండు గ్రంధాలు చెప్పబడ్డాయి:

1. జీవగ్రంధము, ఇందులో దేవుని ప్రజల పేర్లు ఉంటాయి (చూ. నిర్గ. 32:32; కీర్త. 69:28; యెషయా 4:3; దాని. 12:1; లూకా 10:20; ఫిలిప్పీ. 4:3; హెబ్రీ. 12:23; ప్రక. 13:8; 17:8; 20:15; 21:27)
2. క్రియల గ్రంధము లేక జ్ఞాపిక గ్రంధము, ఇందులో దుష్టుల మరియు నీతిమంతుల, ఇద్దరి క్రియలు నమోదుచేయబడి ఉంటాయి (చూ. కీర్త. 56:8; 139:16; యెషయా 65:6; మలాకీ 3:16)

ఇవి దేవుని సంపూర్ణ జ్ఞాపక శక్తికి సాదృశ్యాలుగా ఉపయోగింపబడ్డాయి.

[ప్రత్యేక అంశము: దేవుని రెండు గ్రంధాలు (Special Topic: The Two Books of God)]

## ప్రకటన 22

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:1-5

**1 మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు గొఱ్ఱపిల్ల యొక్కయు సింహా సనమునొద్దనుండి 2 ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియో గించును. 3 ఇకమీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు, దేవునియొక్కయు గొఱ్ఱపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును. 4 ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయు చుందురు; ఆయన నామము వారి నొసళ్లయందుండును.**

**[5]రాత్రి యికనెన్నడు ఉండదు; దీపకాంతియైనను సూర్య కాంతియైనను వారికక్కరలేదు; దేవుడైన ప్రభువే వారిమీద ప్రకాశించును. వారు యుగయుగములు రాజ్యము చేయుదురు.**

**22:1 "మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది. . . నాకు చూపెను"** ఇక్కడ అధ్యాయ విభజన లేదు. దేవుని సన్నిధి నుండి ప్రవహించే నది అనే భావము పా.ని. సూచిస్తున్నది (చూ. కీర్త. 46:4; యెహె. 47:1-12; యావేలు 3:18; జకర్యా 14:8). తన ప్రజల ఆత్మీయ అవసరాలకు దేవుని విస్తార అనుగ్రహాన్ని సూచించడానికి నీరు సహజంగా ఉపయోగించే సాదృశ్యము (చూ. యెషయా 12:3; 44:3; 49:10; యిర్మియా 2:13; 17:13; యోహాను 4:10-15; ప్రక. 7:17; 21:6). యోహాను జీవము (జియో)ను పునరుత్థాన జీవితాన్ని సూచించడానికి మాత్రమే ఉపయోగించాడు.

▣ **"స్ఫటికమువలె మెరయునట్టి"** ఇది దేవుని పరలోక పట్టణము యొక్క స్వచ్ఛతను గురించి మాట్లాడుతున్నది (చూ. ప్రక. 4:6).

▣ **"దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహా సనమునొద్దనుండి. . .ప్రవహించుట"** ఇక్కడ ఒక సింహాసనము మాత్రమే ఉంది (చూ. ప్రక. 21:22). ఇది పురాతన తూర్పు రాచరిక అస్థాన ఊహాభావము నుండి వచ్చిన సగుణవాద భాష. దేవుడు నిత్యాత్మ; ఆయన భౌతిక సింహసనము మీద కుర్చోనడు. ఇది ఆయన సారభౌమత్వ పరిపాలను ఒక సాదృశ్యముగా చెప్పబడింది.

**22:2 "ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను"** ఇదే వృక్షము ప్రక. 2:7 లో కూడా చెప్పబడింది. ఈ దర్శనము మొత్తము యెహె. 47:1-12 ల నుండి తీసికొనబడింది (ఇక్కడ, ప్ర. 22:12). ఆ.కా. 2:9; 3:22 లోని జీవవృక్షానికి యూదా అంత్యకాల సాహిత్యములో అనే సూచనలు ఉన్నాయి (చూ. ఈనోకు 25:2 సంగం; IV ఎజ్రాస్ 7:53; 8:52; II ఈనోకు 8:3). దీనిని ఆదామును దేవుని నుండి వేరుచేసింది (సహవాసము, జ్ఞానము, నిత్యజీవము), ఇప్పుడు దేవుడు దీనిని మానవాళికి ఉచితముగా అనుగ్రహిస్తున్నాడు (చూ. ఫిలిప్పీ. 2:6).

▣ **"పండ్రెండు కాపులు కాయును"** [ప్రత్యేక అంశము: పండ్రెండు సంఖ్య (Special Topic: The Number Tweleve)] చూడుము

▣ **"ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియో గించును"** ఇదీ మరీ అసాధరణమై ఉంది, ఎందుకంటే స్వస్థపరడానికి అక్కడ ఇంకేమి మిగులలేదు! అయినా, ఇది కేవలము యెహె. 47:12 నుండి తీసికొనబడిన ఉదాహరణ; బహుశా అందరూ ("ప్రజలందరూ") రక్షింపబడాలనే దేవుని ఆశను ప్రస్తుతము ఉన్న సిద్ధాంతపరమైన వృత్తాంతము కావచ్చు (చూ. యెషయా 2:3-4; 45:22-25; 60:3; 66:19-19; జకర్యా 2:11; 8:20-23).

[ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్యవిమోచన ప్రణాళిక (Special Topic: YHWH's Eternal Redemptive Plan)]

**22:3 "ఇకమీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు"** ఇది ఆ.కా. 3:17 మరియు జకర్యా 14:11 లను సూచిస్తున్నది. క్రీస్తు మరణం ద్వారా (చూ. రోమా 8:18,25; గలతీ. 3:13; ఎఫెసీ. 2:13,16) క్రొత్త యుగము వచ్చింది, పా.ని. శాపము తీసివేయబడింది (చూ. ఎఫెసీ. 2:15-16; కొలస్సీ. 2:14). ప్రకటనలో చెప్పబడిన ప్రక. 4:6లోని స్ఫటిక సముద్రము దేవుని యొక్క మహనీయమైన పరిశుద్ధతకు చిహ్నముగా ఉంది. పతనమైన మానవాళి దేవుని సమీకరించలేదు, అయితే ఇప్పుడు సముద్రము తీసివేయబడింది (చూ. ప్రక. 21:1).

ఈ పదము హెబ్రీ చరమ్ ను ప్రదర్శించే అవకాశముంది, దీని అర్థము నాశనము లేక పూర్తిగా నాశనము చేయబడుట (చూ.

జకర్యా 14:11). ఒకవేళ ఇది పా.ని. సూచన అయితే, అప్పుడు ఈ వచనము యెరూషలేము యొక్క భద్రతను సూచిస్తున్నట్లు మరియు ఇది 1 పేతురు 1:4-5 లోని వాగ్ధానానికి సమానముగా ఉంది.

▣ ఈ వచనానము యొక్క అసహజ వ్యాకరనాత్మక లక్షణాన్ని గమనించండి. ఇది ఒక సింహాసనము, అయితే దానిమీద ఇద్దరు ఉన్నారు (అది., దేవుడు మరియు గొఱ్ఱపిల్ల). అయితే, సేవకులు "ఆయనను" (ఏకవచనము) సేవిస్తున్నారు. ఇది ఏదదేవతారధన మరియు మానవజన్మ ఎత్తుటకు చేరిక కలిగి ఉంది. ఒక దేవుడు, అయితే దైవత్వమున్న ఒక మెస్సయ కూడా (మరియు ఒక వ్యక్తిగత పరిశుద్ధాత్మ).

[ప్రత్యేక అంశము: ఏకదేవతారధన (Special Topic: Monotheism)]

[ప్రత్యేక అంశము: త్రియేకత్వము (Special Topic: The Trinity)]

[ప్రత్యేక అంశము: పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమంతము (Special Topic: The personhood of the Spirit)]

**22:4 "ఆయన ముఖదర్శనము చేయు చుందురు"** పా.ని.లో దేవునిని చూడడము అంటే మరణించడమే. మోషే దేవునిని ముఖమును చూడడానికి అనుమతింపబడలేదు (చూ. నిర్గ. 33:20). ఎవరైతే పరిశుద్ధులుగా ఉంటారో వారికి దేవుని చూడడము మరియు నివసించండమనే బహుమతి ఇవ్వబడుతుంది (చూ. కీర్త. 11:7; 16:11; 17:15; 140:13; మత్తయి 5:8). ఏదోనులో ఉద్దేశింపబడిన అసలు సన్నిహిత సంబంధము పూర్తిగా పునర్నించబడింది (చూ. కీర్త. 42:1-2)!

▣ **"ఆయన నామము వారి నొసళ్లయందుండును"** సాతాను తన అనుచరులకు ముద్రించిన దానివలె (చూ. ప్రక. 13:1-17; 14:4), దేవుడు తన అనుచరులకు వేశాడు (చూ. ప్రక. 3:12; 7:3; 14:1). ఇది యాజమాన్యతకు మరియు భద్రతకు చిహ్నము, ప్రక. 7:2 లోని నోట్స్ చూడుము.

**22:5 "రాత్రి యికనెన్నడు ఉండదు"** (చూ. ప్రక. 21:23-25; యెషయా 60:19-20; జకర్యా 14:7)

▣ **"వారు యుగయుగములు రాజ్యము చేయుదురు"** వేయ్యేండ్ల రాజ్యములో క్రీస్తుతో పాటు ఎవరు పరిపాలిస్తారు? ప్రక. 20:4-5 అంత్యకాల శ్రమకాలములో ఎవరైతే జీవించి ఉంటారో వారు అని ప్రతిపాదిస్తున్నది, అయితే ప్రక. 2:26 మరియు 5:10 భూమిమీద క్రీస్తుపాటు పరిశుద్ధులందరూ పరిపాలిస్తారిని తెలియజేస్తున్నాయి. బైబిలులో నిత్యపరిపాలన (చూ. ప్రక. 2:44; 7:14,18; యెషయా 9:7; లూకా 1:33; 2 పేతురు 1:11; ప్రక. 11:15)కు మరియు వెయ్యేండ్లపాలనకు మధ్య స్పష్టమైన తేడా చెప్పబడలేదు. ఇక అంత్యకాల వాక్యభాగాల నుండి ప్రధాన మత సిద్ధాంతాలను తీసికొని రావడము నిగూఢార్థాలుగా తెలియజెప్పడము సరైనది కాదు. ఈ వచనము నిత్యపరిపాలను తెలియజేస్తున్నది.

దేవుని ప్రజలు ఒక దుష్టుని దండయాత్రలను అనుభవించండము, దేవునిచే వాడు పూర్తిగా నాశనము చేయబడడము అనే ఈ ఊహాభావము యెహెజ్కేలు 37:39 నుండి తీసికొనబడింది. యోహాను దీనిని పూర్తిగా సాహిత్యపంరగా విశ్లేషించి చెప్పాలని ఎన్నడూ ఉద్దేశించలేదు! ఒక గ్రంధకర్త్వ ఉద్దేశాన్ని అంత్యకాల ఊహాభావానికి త్రిప్పి, చారిత్రాత్మక సాహిత్యము లోనికి తీసికొని వెళ్ళడము సరైనది పని కాదు! బైబిలు పట్ల మనకున్న ప్రేమ మరియు భౌష్యత్తును గురించిన మన ఆతృత ఆధునిక ప్రాశ్చాత్య సంఘాలను ప్రవచన మరియు అంత్యకాల సాహిత్యాలను వింతైన మరియు విపరీతమైన విశ్లేషణ విధానాలకు కారణమైనాయి!

[ప్రత్యేక అంశము: దేవుని రాజ్యములో పరిపాలన (Special Topic: Reigning in the Kindom of God)]

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:6**

**[6]మరియు ఆ దూత యీలాగు నాతో చెప్పెను ఈ మాటలు నమ్మకములును సత్యములునై యున్నవి; ప్రవక్తల ఆత్మలకు దేవుడగు ప్రభువు, త్వరలో సంభవింప వలసినవాటిని తన దాసులకు చూపుటకై తన దూతను పంపెను.**

**22:6 "నాతో చెప్పెను"** ఇది తీర్పు యొక్క ఏడు పాత్రలను కలిగి ఉండిన దూతను సూచిస్తున్నది (చూ. ప్రక. 21:9; 22:1,8,9,10).

▣ **"ఈ మాటలు నమ్మకములును సత్యములునై యున్నవి"** ఈ వచనము ఈ కింది వాటిని తెలపడానికి ప్రయోగింపబడింది

1. యేసు (చూ. ప్రక. 1:5; 3:7,14; 19:11)
2. యేసు అనుచరులు (చూ. ప్రక. 17:14)
3. దేవుని వాక్యము (చూ. ప్రక. 19:9; 21:5; 22:6)

తరచూ దేవుడు ఒక "నీతిమంతుడు మరియు సత్యమంతుడు" గా చెప్పబడ్డాడు (చూ. ప్రక. 15:3; 16:7; 19:2). దీని వెనుక ఉన్న హెబ్రీ పదము పూర్తి విశ్వసనీయుడు అనే గూఢార్ధాన్ని కలిగి ఉంది.

▣ **"ప్రవక్తల ఆత్మలకు దేవుడగు ప్రభువు"** ఇది బహుశా

1. ప్రక. 19:10నకు ఒక సూచన
2. పా.ని. యొక్క ప్రేరణకు ఒక సూచన (చూ. 2 తిమోతి 3:16; 2 పేతురు 1:20-21)
3. క్రొ.ని. ప్రేరణకు ఒక సూచన (చూ. 2 పేతురు 3:15-16)
4. యోహాను కాలములోని సువార్త బోధకులకు ఒక సూచన
5. యోహాను గ్రంధానికి (దర్శనాలు) ఒక సూచన

ఆది గ్రీకు పాఠ్యభాగాలకు పెద్ద అక్షరాలు లేవు. అందుచేత ప్రతిసారి తర్జుమాదారులకు లేక విశ్లేషకులకు "ఆత్మ" ను నిర్ణయించడానికి, ఇది పరిశుద్ధాత్మా లేక మానవ ఆత్మ అని చెప్పడానికి చాలా సమస్యగా ఉండేది. ఈ పాఠ్యభాగము మానవ ఆత్మను సూచిస్తున్నది (చూ. 1 కొరింథీ. 14:32; హెబ్రీ. 12:9).

▣ **"తన దూతను పంపెను"** ఇది ప్రక. 1:1ని సూచిస్తున్నది. ఈ ముగింపు వచనాలు వాటి సంగ్రహాలలో 1వ. అధ్యాయానికి దగ్గరగా ఉన్నాయి. ప్రకటన 1వ. అధ్యాయంలో ఉపయోగించిన సాంప్రదాయక వ్యక్తిగత ఉత్తర ప్రక్రియే ప్రకటన 22వ. అధ్యాయానికి కూడా మళ్ళీ ఉపయోగింపబడింది.

▣ **"త్వరలో సంభవింప వలసినవాటిని"** ప్రభువు రాకడ యొక్క శీఘ్రతను తెలియజేసే ఎన్నో వరస సూచనలు ఉన్నాయి (చూ. ప్రక. 1:1,3; 3:11; ప్రక. 22:6 [రెండుసార్లు], ప్రక. 22:7, 10, 12, మరియు 20). రెండువేల సంవత్సరాలంత కాలము జరిగిపోయిన తరువాత విశ్వాసులకు దీనిని అర్ధము చేసికోవడం కొంత కష్టమే (ఆలస్యము 2 థెస్సలోనీయకయులకు వ్రాసిన పత్రిక లో చెప్పబడింది), అయితే ప్రతి యుగ క్రైస్తవులు వారి వారి కాలములో ప్రభువ వస్తాడనే నిరీక్షణతో ఎదురుచూడవలెను. క్రొ.ని. లో ఉన్న ఏ గడియైనా మరియు ముందుగా కొన్ని జరగవలసి ఉన్నవి అనే వాటిమధ్య కొంత ఉద్రిక్తత నెలకొని ఉంది. విశ్వాసులు తమ విశ్వాసములో నిలకడగా, చురుకుగా ఉండాలి.

ఈ అంశము మీద నేను మత్తయి మీద ఇచ్చిన వాఖ్యాన క్లుప్త భాగాన్ని ఇచ్చాను.

"సిద్ధాంతపరమైన వైరుధ్య ఉద్రిక్తతలు వీటి మధ్య ఉన్నాయి

1. ఏ గడియలోనైనా రావచ్చు (చూ. మత్తయి 24:27,44) మరియు వాస్తవానికి చరిత్రాలో కొన్ని సంఘటనలు జరగవలసి ఉంది
2. రాబోవు రాజ్యము (చూ. మత్తయి 24:27,44) మరియు రాజ్యము వచ్చే ఉన్నది
3. రెండవ రాకడ రాకముందు కొన్ని సంఘటనలు జరగవలసి ఉందని క్రొ.ని. చెప్పుతున్నది
4. సువార్త లోకానికంతటికి బోధింపబడాలి (చూ. మత్తయి 24:14; మార్కు 13:19)
5. గొప్ప మతభ్రష్టత (చూ. మత్తయి 24:10-13,21; 1 తిమోతి 4:1; 2 తిమోతి 3:1 సగం.; 2 థెస్స. 2:3)
6. "పాపమనుష్యుడు" యొక్క బయలుపాటు (చూ. దాని. 7:23-26; 9:24-27; 2 థెస్స. 2:3)
7. ఆటంపరచినవాని తొలగింపు (చూ. 2 థెస్స. 2:6-7)
8. యూదాతత్వ పునశ్చరణ (చూ. జకర్యా 12:10; రోమా 11)"

ఎవరైతే గ్రంథము యొక్క ఏడు సాహిత్య భాగాలలో చెప్పుతగిన ప్రతీకవాదం ఉందని నమ్ముతున్నారో వారు కూడా వాటిలోప్రతి ఒక్కటి విభిన్న కోణాలలో క్రీస్తు మొదటి మరియు రెండవ రాకడల మధ్య కాలాన్ని కూడా ప్రదర్శిస్తున్నవని గట్టిగా చెప్పుతున్నారు (ఉదా. విలియం హాండ్రిక్సన్, *మోర్ దాన్ కాంకెరర్స్*). ఒకవేళ ఇది వాస్తవమైతే, అప్పుడు ఏ పాఠ్యభాగాలైతే క్రీస్తు యొక్క రాకడ శీఘ్రతను సూచిస్తున్నాయో (చూ. ప్రక. 1:3; 3:11; 22:7,10,12,20) ఈ ప్రవచనాల యొక్క ప్రారంభాన్ని క్రీస్తు మరణము మరియు పునరుత్థానము తరవాత ఉంటాయని సూచిస్తున్నాయి. అంత్యకాల బంతి తిరగతూ ఉంది!

> **ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:7**
>
> **[7]ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను, ఈ గ్రంథములోని ప్రవచనవాక్యములను గైకొను వాడు ధన్యుడు.**

**22:7 "నేను త్వరగా వచ్చుచున్నాను"** దూత యేసును సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది (చూ. ప్రక. 22:12-15). ప్రక. 22:16లో ప్రత్యేకింది యేసు దీనిని చెప్పాడు.. ప్రక. 22:17 మరియు ప్రక. 22:18-19లలో సరిగ్గా దీనిని ఎవరు చెపారో తెలియదు, అయితే ప్రక. 22:20 యేసు మరొకసారి మరియు ప్రక. 22:21 లో యోహాను ఒకసారి దీని చెప్పారు.

[ప్రత్యేక అంశము: త్వరలో తిరిగి వచ్చుట (Special Topic: Soon Return)]

▣ **"వాడు ధన్యుడు"** ఈ గ్రంథమంతటిలో విశ్వాసులకు ఇవ్వబడిన ఏడు ధన్యతలలో ఇది మరొక ధన్యత (చూ. ప్రక. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14).

▣ **"ప్రవచనము"** ఈ గ్రంథము ప్రవచన గ్రంథము, ప్రవచన సాహిత్య వెలుగులోనే విశ్లేషించవలసి ఉంటుంది (చూ. ప్రక. 22:9-10,18-19; 1:3; 10:11). ఈ గ్రంథము చారిత్రాత్మక వృత్తాంతము కాదు! ప్రవచనము ఎప్పుడాగానీ ఒక షరతుతో కూడినదై ఉంటుంది. క్రొ.ని. అంత్యకాల వాక్యభాగాలు అంత్యకాలన్ని సమకాలీన సంఘటనలు మరియు విశ్వస ప్రతిస్పందనగా చూసే పా.ని. ప్రవచన దృష్టికోణాలను ప్రతిబింబిస్తున్నాయి. చాలా మంది పండితులు అంత్యకాల సాహిత్య ప్రక్రియలు యూదాతత్వ ప్రవచనావాదంలో నుండి పెంపొందాయాని విశ్వసిస్తున్నారు.

[ప్రత్యేక అంశము: ప్రవచనము (పా.ని.) (Special Topic: Prophecy (OT))]

[ప్రత్యేక అంశము: ప్రవచనము (క్రొ.ని.) (Special Topic: Prophecy (NT))]

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:8-9**

**[8]యోహానను నేను ఈ సంగతులను వినినవాడను చూచినవాడను; నేను విని చూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూతపాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా, [9]అతడు వద్దుసుమీ, నేను నీతోను, ప్రవక్తలైన నీ సహోదరులతోను, ఈ గ్రంథ మందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసుడను; దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను.**

**22:8** ఇది చాలా అసాధారణ వచనము. సరిగ్గా ఇదే సమస్య యెహానుకు ప్రక. 19:10లో వచ్చింది. ఈ దూత ఒక దైవము అని ఆయన భావించినట్లు కనిపిస్తుంది.

**22:9 "ఈ గ్రంథ మందున్న వాక్యములను గైకొనువారు"** క్రైస్తవత్వము మారుమన్సు, విశ్వాసములో ప్రారంభ నిర్ణయము మరియు కొనసాగించే పశ్చాత్తాపము, విశ్వాసము, విధేయత, ఓర్పులు కలిగి ఉంటుంది! ప్రకటన గ్రంధము శ్రమలు అనుభవిస్తున్న క్రైస్తవులను ఓర్పుకలిగి ఉండమని చెప్పడానికి వ్రాయబడింది. ఈ రోజుల్లోని మన సంస్కృతి కొరకు ఉన్న శోధన భౌతిక శ్రమలు కావు, కానీ "పుచ్చిపోయిన", ఉదాసీనత, కార్యాచరణ నాస్తికత్వం, భౌతికవాదం, అన్ని లాభాలు కావలిగానీ బాధ్యతలు వద్దు అనుకొనే ఇరుకు క్రైస్తవత్వం!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:10-11**

**[10]మరియు అతడు నాతో ఈలాగు చెప్పెనుఈ గ్రంథమందున్న ప్రవచనవాక్యములకు ముద్రవేయవలదు; కాలము సమీపమైయున్నది; [11]అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగానే యుండ నిమ్ము, నీతి మంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము. పరి శుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే ఉండనిమ్ము.**

**22:10 "ముద్రవేయవలదు"** ఇది సరిగ్గా యెషయా 8:16; దాని. 8:26 మరియు 12:4,9 వచనాలకు వ్యతిరేకంగా ఉంది. ప్రవచనాల నెరవర్పుకు సమయము ఆసన్నమైంది. ఇప్పుడు అవిశ్వాసులకు దేవుని హెచ్చరిలు మరియు విశ్వాసులకు ప్రోత్సాహాలు! స్థిర నిర్ణయాలు తీసికొనే సమయం ఇది! రాజ్యము వచ్చింది.

[ప్రత్యేక అంశము: ముద్ర (Special Topic: Seal)]

▣ **"కాలము సమీపమై ఉన్నది"** [ప్రత్యేక అంశము: త్వరగా తిరిగి వచ్చుట (Special Topic: Soon Return)] చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:12-13**

**[12]ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది. [13]నేనే అల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను.**

**22:11** ఇది దాని. 12:10 ని సూచిస్తున్నది.

**22:12 "వానివాని క్రియచొప్పున ప్రతివాని కిచ్చుటకు"** బైబిలు అంతటా పలుమార్లు కనిపిస్తున్న సిద్ధాంతము ఇది (చూ. యోబు 34:11,25; కీర్త. 28:4; 62:12; సామె. 12:14; 24:12; ప్రసంగి 12:14; యిర్మియా 17:10; 32:19; యెహె. 33:20; మత్తయి 16:27; 25:31-46; రోమా

2:6; 14:12; 1 కొరింథీ. 3:8; 2 కొరింథీ. 5:10; గలతీ. 6:7-10; 2 తిమోతి 4:14; 1 పేతురు 1:17; ప్రక. 2:23; 20:12). ఎవరైతే పతనమైన లోక ప్రవృత్తుల మధ్య ఆయనను ప్రేమిస్తారో, ఆయన కొరకు జీవిస్తారో వారికి దేవుడు తగిన బహుమతి ఇస్తాడు (చూ. 2:23; 20:12-13). జీవితాలు ఆధ్యాత్మిక వాస్తవాలను మరియు అంతర్గిత విశ్వాసము యొక్క పటుత్వాన్ని బయలుపరస్తుంది (చూ. మత్తయి 7). మానవులు వారికిచ్చిన జీవితబహుమానాన్ని జాగ్రత్త కాపాడి, దేవునికి లెక్క అప్పజెప్పవలసినవారై ఉన్నారు!

ఇది "నీతి క్రియలను" తెలియజేయడానికి కాదు. మానవాళి దేవుని కృపను బట్టి యేసు క్రీస్తు మరణపునరుత్థానము మరియు పరిశుద్ధాత్మ యొక్క నింపుదలల ద్వారా విమోచింపబడ్డాడు! ఏదిఏమైనా, దేవునిని కలిసాను అనడానికి క్రీస్తుస్వరూపము లోనికి మారిన మరియు మారుతున్న జీవితము కలిగి ఉండడమే ఋజువు! ఒకని ప్రాధాన్యతలు మరియు ఆధారాల కేటాయింపులు వాని హృదయాన్ని బయలుపర్చుతాయి!

**22:13** ఈ వచనము ప్రక. 1:8 మరియు 21:6 లలోని యెహోవాకు పా.ని. పేర్లుకు ఒక సూచితముగా ఉంది, అయితే ఇక్కడ ఇది క్రీస్తును సూచిస్తున్నది. పా.ని. పేర్లను యేసుకు బద్వాడా చేయడాన్ని బట్టి ఒక విధంగా క్రొ.ని. గ్రంథకర్తలు తన దైవత్వాన్ని నొక్కిచెప్పారు. 13వ. వచనానికి అలాంటి పా.ని. పేర్లు లేక వచనాలు ఉన్నాయి, ఇవి వాస్తవానికి నిత్యదేవుణ్ని వివరిస్తున్నాయి (చూ. యెషయా 41:4; 44:6; 48:12), అయతే ఇప్పుడు ఇవి యేసు కొరకు ఉపయోగించబడ్డాయి (చూ. ప్రక. 1:17; 2:8).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:14-15**

**[14]జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు. [15]కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంత కులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు.**

**22:14 "ధన్యత"** ఇది ప్రకటన గ్రంథములో విశ్వాసులకు ఇవ్వబడిన ఏడు ధన్యతలలో చివరి ధన్యత (చూ. ప్రక. 1:3; 14:13; 16:15; 19:9; 20:6; 22:7,14).

▣ **"తమ వస్త్రములను ఉదుకుకొనువారు"** క్రీస్తు యొక్క బలియర్పన యందు నమ్మిక కొరకు ఉపయోగింపబడిన సాదృశ్యము ఇది (చూ. ప్రక. 7:14). ఆయన అంగీకరింపబడ్డాడు కనుక విశ్వసులు అంగీకరింపబడ్డారు (చూ. ఎఫెసీ. 1:6). ఆయన మరణించాడు కనుక విశ్వాసులు బ్రతుకుతున్నారు. ఆయన జీవించి యున్నాడు కనుక విశ్వాసులకు పునరుత్థానము కలిగి ఉన్నారు!

ఈ వచనము గ్రీకు చేతివ్రాతలో వేరుగా ఉంది.

1. ఎమ్ ఎస్ ఎస్ א (నాల్గవ శతాబ్దము) మరియె ఎ (ఐదవ శతాబ్దము), అలాగే వల్గేట్ లో "వారి అంగీకు ఉదుకుకొనుట" అని ఉంది, దీనికి యు బి ఎస్[4] "ఎ" రేటింగ్ ఇచ్చింది, "అంటే "సరైనదే" అని.
2. 046, పదవ శతాబ్దము యొక్క ఒక ఎమ్ ఎస్ అనధికార వ్రాత చుట్ట, పంద్రెవ శతాబ్దము యొక్క ఎమ్ ఎస్ ఎస్ (1 మరియు 94) చిన్న గ్రంధచుట్ట, పెషిట (సిరియా) పదకోశములో "ఆజ్ఞలను పాటించుట" అని ఉంది.

▣ **"జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు"** ఇవి రెండు క్రీస్తు ద్వారా నిత్యరక్షణ కొరకు చెప్పబడిన సాదృశ్వాలు. ఒకటి మళ్ళీ తిరిగి ఆ.కా. 2:9; 3:22 (చూ. ప్రక. 2:7; 22:2,14,19) వెళ్ళుతున్నది మరొకటి ప్రక. 21:,9-22:5కు వెళ్ళుతున్నది.

**22:15 "వెలుపట నుందురు"** ఇది అగ్నిగుండానికి సాదృశ్యము అయితే తప్ప దీనిని విశ్లేషించడము చాలా కష్టము (చూ. ప్రక. 21:8).

▣ **"కుక్కలు"** ఇది మరొక వింతైన సూచకము ఎందుకంటే గ్రంధములో ఈ సమయానికి దుష్టజనులు ఎవ్వరూ లేదు. ద్వితీ. 23:18లో ఈ పదము కనానీయుల ఫలసాఫల్య ఆచారాలలోని పురుష వ్యభిచారులను సూచించింది. పా.ని. మరియు క్రొ.ని. ఇతర భాగాలలో ఇది దుష్టజనులను సూచించింది (చూ. కీర్త. 22:16,20; మత్తయి 7:6; మరియు ఫిలిప్పీ. 3:2). ఈ సందర్భములో రాబర్టు హెచ్. మౌన్స్ న్యూ ఇంటర్నేషనల్ శీర్షికలలో ప్రకటన మీద ఇచ్చిన వ్యాఖ్యానాన్ని ఇస్తున్నాను:

> "ఈ వచనము నిత్యత్వములో దుష్టజనులందరూ పరలోక పట్టణము వెలుపట నివసిస్తుంటారు అని చెప్పడానికి ఈ వచనము ఉద్దేశింపబడలేదు. ఇది కేవలము ప్రస్తుత కాల ఊహాభావాలలో భౌష్యత్తును వివరిస్తున్నది. విశ్వాసులు ధన్యత మరియు దుష్టుల దౌర్భాగ్యముల మధ్య వ్యత్యాసము ఉంది" (పే. 394).

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:16**

**[16]సంఘములకోసము ఈ సంగతులనుగూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపి యున్నాను. నేను దావీదు వేరుచిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను.**

**22:16 "సంఘములకోసము ఈ సంగతులనుగూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపి యున్నాను"** "మీకు" అనే పదము బహువచనముగా ఉండాన్ని గమనించండి, ప్రకటన 2-3 లోని ప్రత్యేకమైన ఏడు సంఘాలుకు ఇది సాదృశ్యముగా ఉంది. గ్రంధము ప్రారంభము మరియు ముగింపులు ఉత్తరము యొక్క ప్రక్రియలలో ఉండగా, మధ్యలోని దర్శనాలు ప్రవచన (ముగింపు ప్రస్తుతకాల దర్పణములో నుండి చూడబడింది) మరియు అంత్యకాలసాహిత్యము (ఊహించిన ఊహాభావాలు) మిశ్రమాలతో ఉన్నాయి.

▣ **"నా దూత"** మామూలుగా పంపువాడు తండ్రియైన దేవుడు (చూ. ప్రక. 22:6; "తన దూత"). ఇక్కడ వీనిని యేసు పంపుతున్నాడు ("నా దూత"). ఈ వచనము ప్రక. 1:1లో కూడా ఉంది కానీ, సర్వనామమునకు వచ్చిన పూర్వాపర సహాయకము గజిబిజి చేసింది.

▣ **"సంఘాలు"** [ప్రత్యేక అంశము: సంఘము (ఎక్లేసియా) (Special Topic: Church (*Ekklesia*)] చూడుము.

▣ **"నేను దావీదు వేరుచిగురును సంతానమును"** పా.ని.లో దావీదు వంశ మెస్సయకు అనేక సూచనలు ఉన్నాయి (చూ. 2 సమూ. 7:12-16 మరియు యెషయా 11:1,10) మరియు క్రొ.ని.లో కూడా ఉన్నాయి (చూ. మత్తయి 1:1; 9:17; 15:22; 21:9; రోమా 1:3; 2 తిమోతి 2:8; ప్రక. 5:5). యేసు పా.ని.లోని అన్ని ప్రవచనాలకు నెరవేర్పుగా ఉన్నాడు.

[ప్రత్యేక అంశము: నజరేయుడైన యేసు (Special Topic: Jesus the Nazarene)]

[ప్రత్యేక అంశము: ప్రత్యేకంగా రాబోతున్న వానికి పా.ని. లోని పేర్లు (Special Topic: OT Titles for the Special Coming One)]

▣ **"ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను"** ఇది మెస్సయకు ఇవ్వబడిన పేరు (చూ. సంఖ్యా. 24:17 లేక మత్తయి 2:2 లేక 2 పేతురు 1:19). బహుశా ఇది యెషయా 14:12 ఒక పదవిన్యాసము కావచ్చు, ఇక్కడ ఈ పదము సాతానును సూచిస్తున్నది. ప్రకటనలో దుష్టుడు తరచూ త్రియేక దేవునికి వ్యంగ్యానుకరణగా ఉన్నాడు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:17**

**[17]ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పు చున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పి గొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.**

**22:17 "ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పు చున్నారు"** ఈ వాక్యభాగము మీద అనేక విశ్లేషణలు ఉన్నప్పటికి, ఈ సందర్భాన్ని బట్టి ఇది క్రీస్తులో దేవుడు అనుగ్రహిస్తున్న అవసారన్ని తెలుసుకొని, దానికి స్పందిచబోతున్న ప్రతి ఒక్కరిని ఇస్తున్న సువార్త ఆహ్వానముగా కనిపిస్తున్నది. ఇదే ప్రకటన గ్రంథము యొక్క కనసాగుతున్న గురిగా ఉంది, కేవలము రక్షింపబడిన వారిని ప్రోత్సహించడమే కాదు కానీ తన కుమారునిలో దేవుడు ఇస్తున్న ఉచిత అనుగ్రహానికి ప్రతిస్పందింపజేయుటకు మరియు ప్రోత్సహించుటకు ఇది గురి కలిగి ఉంది. "రమ్ము" అని రెండుసార్లు పిలువడము (పోగొట్టుకొన్న వారిని సూచిస్తున్నాయి, క్రీస్తు రెండవ రాకడను కాదు); "రానిమ్ము" అని పలుమార్లు పలకడము; ఉచితంగానే అనే అద్భుతమైన సువార్త (చూ. యెషయా 55) ప్రతి ఒక్కరికి మరియు ప్రతిస్పంధించు వానికి ఒక ప్రోత్సాహకరముగా ఉంది! నాసైతే యోహాను కాలములో నివసించిన (ప్రతియుగములోని) వారికి ఒక గతస్మృతిగా ఉందనుకొంటున్నాను. ఇది బహుశా ప్రకటన 19-22 లోని అసహజ విషయాలను వివరిస్తున్నట్లుంది (తీర్పుదినము తరువాత రక్షణను పోగొట్లుకొన్న వారు కనిపించుట). యోహాను కాలానికి చాలా గతస్మరణలు ఉన్నాయి, ఇవి ప్రకటన యొక్క ఏడు సాహిత్య భాగాలలోని సమానతత్వము ద్వారా వివరించబడుతున్నాయి. ఆయన ఎఫెసీని మనసులో ఉంచుకొని "ప్రియమైన పిల్లలు" అని వ్రాసాడు (చూ. I, II, మరియు 3 యోహాను).

[ప్రత్యేక అంశము: త్రియేకత్వము (Special Topic: The Trinity)]

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:**18-19

**[18]ఈ గ్రంథమందున్న ప్రవచనవాక్యములను విను ప్రతి వానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును; [19]ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల. దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధపట్టణములోను వానికి పాలులేకుండ చేయును.**

**22:18-19** ఈ వచనాలు స్పష్టంగా ఈ సందేశము యొక్క మొదటి శ్రోతలు అలాగే ఈ గ్రంథము యొక్క భౌష్యత్తు పాఠకులు/శ్రోతలకు సంబంధించి ఉంది. దేవుని వాక్యాన్ని క్రమంగా సవరించాలని ప్రేరేపించు వారిని తీవ్రంగా హెచ్చరిస్తూ సంబోధించడము పా.ని. యొక్క సాహిత్య ఆచారము (చూ. ద్వితీ. 4:2; 12:32). దీనిని ఉన్నది ఉన్నట్లు తీసికోకూడదు కానీ, దేవుని వాక్యాన్ని సవరించడములోని తీవ్రత యొక్క బలమైన ప్రాచ్యదేశ సంబంధిత అతిశయోక్తి. ఇది విశ్వాసులైన విశ్లేషకులను లేక ఎవరైతే దేవుని చిత్తము కొరకు నిరంతము ప్రార్థిస్తున్నారో వారిన గాని సూచించుట లేదు కానీ ఇరేనియస్ తన గ్రంథము *కాంట్రా-హెరేసీస్*, 30:12 ప్రకారము ఇది ఎవరైతే అబద్ధ బోధకులు దేవుని లేఖన వాక్యాలకు కలిపి, మార్చి లేక తీసేసే వారిని సూచిస్తున్నది. ఇదే ఈ వాక్యాభాగము చెప్పాలనుకొన్న విషయము. లేఖనభాగాలు అన్ని స్పష్టముగా చెపుతున్న దానికి విరోధంగా ఒక వాక్యాధారాన్ని బట్టి సిద్ధాంతాలను నిర్మిచకూడదనే వాస్తవాన్ని గుర్తుంచుకోండి.

▣ **"యెడల. . .యెడల"** ఇవి రెండు మూడవ తరగతి కండిషనల్ వాక్యాలు, సంభావిత క్రియను తెలియజేస్తున్నాయి.

| |
|---|
| **ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:**20<br>[20]**ఈ సంగతులనుగూర్చి సాక్ష్యమిచ్చువాడు అవును, త్వరగా వచ్చుచున్నానని చెప్పుచున్నాడు. ఆమేన్; ప్రభువైన యేసూ, రమ్ము.** |

**22:20 "త్వరగా వచ్చుచున్నానని"** అంతము యొక్క శీఘ్రత, తీర్పుకొరకు దేవుని రాకడ యూదాతత్వ మరియు క్రైస్తవ అంత్యకాల సాహిత్యాల యొక్క లక్షణాలు. ఆదే ప్రక్రియ మత్తయి 13:34-36; 24:43; 25:1-13; లూకా 12:29; 1 థెస్స. 5:2,4; 2 పేతురు 3:10 లలో చూడగలము. 2000 సంవత్సరాల ఆలస్యపు వెలుగులో దీనిని అస్తిత్వములో అర్థము చేసికోవాలి గానీ, లౌకిక వైఖిరిలో కాదు. ఆయన వస్తున్నాడు! సిద్ధముగా జీవించు.

**ప్రత్యేక అంశము: త్వరాగా తిరిగి వచ్చుట (Special Topic: Soon Return)**

▣ **"ప్రభువైన యేసూ, రమ్ము"** "రమ్ము" అనే పదము అరమియాలో *మారనాథ* (చూ. 1 కొరింథీ. 16:22). దీనిని అనేక విధాల విశ్లేషించే అవకాశము ఉంది:

1. ఒకవేళ ఇది *మారథాన* అయితే అప్పుడు ఇది "మా ప్రభువు రమ్ము"
2. *మారన థ* అయితే అప్పుడు ఇది "మా ప్రభువా, రమ్ము!"

# 1 ఈ సందర్భానికి బాగా సరిపోతుంది. మనము *డిదాచే* 10:6 నుండి ఇది యోహాను కాలములో ప్రభురాత్రి భోజన ముగింపు ప్రార్థనా ప్రకరణ అని తెలిసికొన్నాము.

**ప్రత్యేక అంశము: *మారనాత* (Special Topic: *Maranatha*)**

**ప్రత్యేక అంశము: యేసు క్రీస్తు ఒక ప్రభువు వలె (Special Topic: Christ Jesus As Lord)**

| |
|---|
| **ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: ప్రకటన 22:**21<br>[21]**ప్రభువైన యేసు కృప పరిశుద్ధులకు తోడై యుండును గాక. ఆమేన్.** |

**22:21** తన ప్రజలతో "ప్రభువైన యేసు క్రీస్తు కృప" ఉంటుంది అనేది ప్రస్తుత తరములో హింసింపబడుతున్న క్రైస్తవులకు ఇవ్వబడిన ముగింపు సత్యము మరియు ప్రతి తరములోని క్రైస్తవులకు ఇవ్వబడిన నిరీక్షణ!

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. విశ్వాసులు పరలోకానికి వెళ్ళుతారా లేక పరలోకమే శుభ్రపరచబడిన భూమి మీదికి వస్తుందా?
2. ప్రక. 21:3 "ఇమ్మానుయేలు" అనే పదానికి ఎలా సంబంధించి ఉంది?
3. క్రొత్త యెరూషలేములో ఇందుకిని దేవాలయము ఉండదు (చూ. ప్రక. 21:22)?
4. ప్రక. 21:24లో చెప్పబడిన ప్రజలు ఎవరు?
5. ఈ ప్రవచన వాక్యాలను విశ్వాసులు ఎలా "పాటిస్తారు/లక్ష్యపెట్టుతారు"?
6. ఒకవేళ ఇది పరలోకమైతే, ప్రక. 22:15లోని పట్టణము వెలుపుల ఉంటున్న దుష్టజనులు ఎవరు?
7. ఎందుకని ప్రక. 22:17 ప్రాముఖ్యమై ఉంది?
8. ప్రక. 22:18-19 ఉన్నది ఉన్నట్లు తీసికోవాలా? ప్రకటన గ్రంథాన్ని ఒక విశ్వాసి తప్పుగా విశ్లేసించిన, అతని/ఆమె వారి రక్షణను పోగొట్టుకొంటారా?
9. ప్రక. 22వ. అధ్యాయంలో "నేను త్వరగా వస్తున్నాను" అని మూడు సార్లు ఉంది (చూ. ప్రక. 22:7,12,20). అయితే ఆయన 2,000 సంవత్సరాలు అయినా ఇంకా ఎందుకు రాలేదు?

# గ్రీకు వ్యాకరణ పదాలకు సంక్షిప్త నిర్వచనాలు

తరుచుగా హెలినిస్టిక్ గ్రీకుగా పిలువబడే కొయినా గ్రీకు, మధ్యదర సముద్ర ప్రాంతములో మాట్లాడబడిన ఒక మామూలు భాష. ఇది అలెగ్జాండర్ ది గ్రేట్ (క్రీ.పూ. 336-323) గెలుపుతో ప్రారంభమై దాదాపు ఎనిమిది వందల సంవత్సరాలు (క్రీ.పూ. 300 – క్రీ.శ. 500) కొనసాగింది. ఇది కేవలము గ్రీకు భాష యొక్క సంగ్రహింపు, శ్రేష్టత మాత్రమే కాకుండా, అనేక విధాలుగా ఇది గ్రీకు క్రొత్త రూపకము. మధ్యదర, ప్రాచీన తీర్పు సమీప ప్రాంతాలలో ఇది రెండవ అధికారిక భాషగా ఉండినది.

దీనిని ఉపయోగించిన వారిని బట్టి క్రొత్తనిబంధనలో కొన్నివిధాలుగా గ్రీకు శ్రేష్టమైనది. లూకా, హెబ్రీయులకు వ్రాసిన గ్రంధకర్త మాత్రము గ్రీకును ఉపయోగించలేదు. బహుశా వారు వారి ప్రాధమిక భాష అయిన అరామికను ఉపయోగించారు. అందుచేతనే వారి రచనలు అరామిక జాతీయ పదాలతో, నిర్మాణాలతో ప్రభావితము చేయబడ్డాయి. దానితో పాటు కొయినే గ్రీకులో వ్రాయబడిన సెప్ట్యూయజింట్ (పా.ని. యొక్క గ్రీకు తర్జుమా) వారిచేత వ్రాయబడి ఉదహరించబడింది. అయితే సెప్ట్యూయజింట్ కూడా యూదా పండితుల ద్వారా వ్రాయబడింది, వీను మాతృభాష గ్రీకు కాదు.

ఇది క్రొత్తనింబంధను మనము వ్యాకరణ నిర్మాణాల ఒత్తిడిలోనికి సెట్ట కూడదని మనకు గుర్తుచేస్తున్నది. ఇది అసమానమైదే కాని వీటితో (1) సెప్ట్యూయజింట్; (2) జోసెఫస్ లాంటి యూదా గ్రంధాలు; (3) ఐగుప్తులో బయటపడ్డ పాపైరి లాంటి వాటితో సముదాయత లేదు. అలాంటప్పుడు ఎలా మనము క్రొత్తనిబంధన వ్యాకరణ పరిశీలతను చేయగలము?

కొయితే గ్రీకు, క్రొత్తనిబంధన గ్రీకుల వ్యాకణ లక్షణాలు ద్రవ్యము. అనేక విధాల ఇది వ్యాకరణను తేలికచేసే సమయము. సందర్భమే మనకున్న గొప్ప మార్గదర్శి. సందర్భాన్ని బట్టి మత్రమే పదాలకు ఎక్కువుగా అర్థాలుంటాయి కాబట్టి వ్యాకరణాన్ని (1) ఒక గ్రంధకర్తకు ఉన్న ప్రత్యకమైన శైలి; (2) ఒక నిర్ధేశితమైన సమయముపు వెలుగుల్లో మాత్రమే మనము అర్థముచేసికొన గలము. గ్రీకు పదాలకు, నిర్మాణాలకు ముగింపునిచ్చే వివరణలు లేవు.

ప్రాధమికంగా కొయినే గ్రీకు భాష సంభాషించుకొనే భాష. తరచూ ఏ రకముగా, ఏ విధముగా మట్లాడారు అన్నదే విశ్లేషణకు కీలకము. ప్రధాన ముఖ్య వాక్యాలలో ప్రధాన్యతను సంతరించుకొటూ క్రియ ముందు వస్తుంది. గ్రీకు క్రియను పరిశీలించుటకు మూడు విధాలన సమాచారాన్ని గమనించాలి: (1) ప్రాధమికంగా విశేషించి చెప్పిన కాలమానాలు, ప్రయోగాలు (వాయిస్), భావము (యాధృచ్ఛికము లేక పదరినిర్మాణము); (2) ఆ ప్రత్యేక క్రియ యొక్క ప్రాధమిక అర్థము (నిఘంటు చేయడము); (3) సందర్భాన్ని కొనసాగించన విధానము (శబ్ద ప్రయోగాల లక్షణము).

## I. కాలమానాలు (టెన్స్)

A. కాలమానాలు లేక ఆకారాలు పూర్తిఅయిన లేక పూర్తికాని క్రియల సంబంధాన్ని బట్టి ఉంటాయి. ఇది మమూలుగా "పెర్ఫెక్టివ్" మరియు "ఇంపెర్ఫెక్టివ్" లుగా పిలువబడుతాయి.

1. ఫెరఫెక్ట్ టెన్స్ లు క్రియ యొక ఖచ్ఛితత్వపై గురి ఉంచుతాయి. ఏది జరిగిందో దానిని తప్ప మరే సమాచారాన్ని ఇవ్వవు! దానిక ప్రారంభము, కానసాగింపు లేక పరిసమాప్తిని గురించి తెలుపదు.
2. ఇంపెర్ఫెక్ట్ టెన్స్ లు ఒక క్రియ యొక్క కొనసాగింపు పైన గురి ఉంచుతాయి. ఇది దీర్ఘకాలిక, ఆవధిక, ప్రగతిశీలక మొll విధాన క్రియలుగా వివరణలను ఇవ్వగలదు.

B. గ్రంధకర్త ఒక పని ఎలా కొనసాగుతుందని చూసే దాన్ని బట్టి కాలమానాలను తరగతులుగా విభజించగలము.

1. ఇది జరిగింది = యోరిస్ట్ (అనిశ్చిత కాలము)

2. ఇది జరిగింది కాని ఫలితాలు కట్టుబడి ఉన్నాయి = పెర్ఫెక్ట్ (పూర్ణము)
3. ఇది గతములో జరిగింది అయితే ఫలితాలు కట్టుబడి ఉన్నాయి, ఇప్పుడు కాదు = ప్లూపెర్ఫెక్ట్
4. ఇది జరుగుతూంది = ప్రెసెంట్ (వర్తమాన)
5. ఇది జరుగతూ ఉండినది = ఇంపెర్ఫెక్ట్
6. ఇది జరుగుతుంది = ఫ్యూచర్ (భొష్యత్తు)

ఈ కాలమానాలు ఎలా వాఖ్యానించడానికి సహాయపడుతాయి అని చెప్పడానికి మంచి ఉదాహరణ "రక్షణ." ఇది అనేక విభిన్న కాలమానాలలో దీని కొనసాగింపు, ఉచ్చస్థానము తెలియజేయబడింది:

1. యారిస్ట్ – "రక్షింపబడెను" (చూ. రోమా 8:24)
2. పెర్ఫెక్ట్ – "రక్షంచబడెను కాని ఇంకా ఫలితాలు రావసి ఉంది" (చూ. ఎఫెసీ. 2:5,8)
3. ప్రెజెంట్ – "రక్షణ క్రింద ఉండటము" (చూ. 1 కొరింథీ. 1:18; 15:2)
4. ఫ్యూచర్ – "రక్షింపబడును" (చూ. రోమా 5:9, 10; 10:9)

C. క్రియ కాలమానాల పైన గురి ఉంచేటప్పుడు, అసలు గ్రంధకర్త ఎందుకు ఒక దానికి తెలియజేసేటప్పుడు అదే క్రియను ఎందుకు ఎన్నుకొన్నాడో కారణము కొరకు వెతకాలి. "మడతలు లేని" కాలమానమే స్థిరమైన ఆరిస్ట్. ఇది క్రమముగా ఉండి "చెప్పలేని", "గుర్తించలేని" లేక "చూపించని" క్రియారూపకము. ఇది అనేక విస్తృతమైన విధాలుగా ప్రయోగింపబడి, సందర్భము తెలియజేయబడుతుంది. ధీన వలన ఏదో జరిగిందని తెలుస్తుంది. గతకాల స్థితి మాత్రమే ఇండికేటివ్ మూడ్ లో ఉంటుంది. మరేదైనా వాడితే; ఇంకేదైనా మరింత ప్రత్యేకమైన దానికి విశేషించవలసి ఉంటుంది. అయితే దేనిని

1. పెర్ఫెక్ట్ టెన్స్. ఇది ఇంకా ఫలితాలని చూపని పూర్తయిన పనిని గురించి మాట్లాడుతుంది. చాలా విధాలుగా ఇది ఆరిస్ట్, ప్రెజెంట్ టెన్స్ కలబోత. మామూలుగా గురి ఇంకా ఇవ్వని ఫలితాల మీద లేక పూర్తి అయిన పని మీద (ఉదా: ఎఫెసీ. 2:5 & 8, "మీరు రక్షింపబడి ఉన్నారు, రక్షింపబడుతూ ఉన్నారు").
2. ప్లూపెర్ఫెక్ట్ టెన్స్. నిలకడైన ఫలితాలు విరమించ బడుట తప్ప ఇది పెర్ఫెక్ట్ లాంటిదే. ఉదా: యోహాను 18:16 "పేతురు తలుపుకు అవతల నిలబడి ఉండెను."
3. ప్రెజెంట్ టెన్స్. ఇది ఒక పూర్తికాని లేక సంపూర్ధము కాని పనిని గూర్చి మాట్లాడుతుంది. సహజముగా పని కొనసాగింపు పైననే గురి ఉంచుతుంది. ఉదా: 1 యోహాను 3:6 & 9, "ఆయనలో స్థిరమైన ప్రతి ఒక్కరు ఇక పాపాన్ని కొనసాగింప కూడదు" "దేవునిలో జన్మించిన ప్రతి ఒక్కరు పాపము చేస్తూ ఉండకుడి"
4. ఇంపెర్ఫెక్ట్ టెన్స్. ఈ టెన్స్ లో ప్రెజెంట్ టన్స్ తో సంబంధము పెర్ఫెక్ట్ టెన్స్ మరియు ప్లూపెర్ఫెక్ట్ టెన్స్ మధ్య ఉన్న సంబంధముతో సమానమైనది. ఇంపెర్ఫెక్ట్ జరుగతూ ఉండిన పని యొక్క అసంపూర్తిని గురించి మాట్లాడుతుంది అయితే ఇప్పుడు అది విరమించబడింది లేక గతములో పని ప్రారంభించబడింది. ఉదా: మత్తయి 3:5, "తరువాత యెరూషలేము వారందరూ ఆయనతో పాటు వెళ్ళుచుండిరి" లేక "తరువాత యెరూషలేము వారందరూ ఆయనతో వెళ్ళుటకు ప్రారంబించిరి".
5. ఫ్యూచర్ టెన్స్. భొష్యత్తులో జరగబోయే పనిమీద గురి ఉంచే క్రియను గురించి ఇది మాట్లాడు చున్నది. ఇది జరగబోయే అసలు పని కన్నా జరగబోయే పని యొక్క సమర్ధత మీద గురి ఉంచుతుంది. మామూలుగా ఇది పని యొక్క ఖచ్చితత్వాన్ని గురించి మాట్లాడుతుంది. ఉదా: మత్తయి 5:4-9, "ధన్యులు. . .వారు. . . "

II. వాయిస్ (ప్రయోగాలు)

A. క్రియకు, సబ్జక్టు (కర్త) కు మధ్య ఉన్న సంబంధాన్ని వాయిస్ వివరిస్తుంది.

B. యాక్టివ్ వాయిస్ (కర్తరి ప్రయోగం) కర్త క్రియను కొనసాగించిన విధానము మమూలుగానా, అనుకొన్నట్లా అనే విషయాలను తెలుపుతుంది.

C. పాసివ్ వాయిస్ (కర్మణ్యర్థకం) అంటే కర్త బయట ఏజెంటు ఉత్పత్తిచేసిన క్రియ యొక్క పనిని పొందుచుండడము. బయటి ఏజెంటు చేస్తున్న పని గ్రీకు క్రొ.ని.లో ఈ క్రింది ప్రిపోజిషన్స్ వాడి సూచించబడింది:

1. అబ్లేటివ్ కేస్ తో హ్యూపో ద్వారా ఒక వ్యక్తిగత ప్రత్యక్ష ఏజెంటు (చూ. మత్తయి 1:22; అ.కా. 22:30).
2. అబ్లేటివ్ కేస్ తో డియా ద్వారా ఒక వ్యక్తిగత మధ్యస్థ ఏజెంటు (చూ. మత్తయి 1:22)
3. ఇన్స్ట్రుమెంటల్ కేస్ తో సహజంగా ఎన్ ద్వారా ఒక వ్యక్తికాని ఏజెంటు
4. కొన్నిసార్లు వ్యక్తిగతంగా కాని లేక వ్యక్తిలేకుండా కాని ఇన్స్ట్రుమెంటల్ కేస్ ద్వారా మాత్రమే.

D. మిడిల్ వాయిస్ అనగా కర్త క్రియ యొక్క పనిని చేస్తాడు మరియు క్రియ పనిలో ప్రత్యక్షముగా పాల్గొంటాడు. దీనిని మామూలుగా వాయిస్ యొక్క అధికమైన వ్యక్తిగత శ్రద్ధ అంటారు. ఈ నిర్మాణము కర్త యొక్క వాక్యాన్ని ఏదో విధముగా విశ్లేషించుచున్నది. ఈ నిర్మాణము ఇంగ్లీషులో మనకు కనిపించదు. దీనికి విస్తృతమైన అర్థాలు, గ్రీకు తర్జుమాలు కలవు. ఈ రూపకానికి కొన్ని ఉదాహరణలు:

1. రెఫ్లెక్సివ్ (ప్రతిబింబించు) – కర్త తనకు తానే చేసికొన్న ప్రత్యక్ష పని (ఉదాహరణ: మత్తయి 27:5 "తనకు తాను ఉరివేసికొన్నాడు."
2. ఇంటెన్సివ్ (అవధారణార్థక) – కర్త తనకు తానే చేసికొనిన పని. ఉదాహరణ: 2 కొరింథీ. 11:14 "సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు".
3. రెసిప్రొకాల్ (పరస్పర) – ఇది రెండు కర్తల మధ్య వ్యవహరిస్తుంది. ఉదాహరణ: మత్తయి 26:4 "యేకమై ఆలోచన చేసిరి"

## III. మూడ్ (లేక "మోడ్") (భావము)

A. కొయినే గ్రీకులో మూడు మూడ్ లు ఉన్నాయి. అవి క్రియను వాస్తవ సంబంధానికి సూచిస్తాయి, కనీసము గ్రంధకర్త ఆలోచనలోనైనా అవి వాస్తవాన్ని సూచిస్తాయి. మూడ్ లు మూడు తరగతులుగా విభజించబడ్డాయి: వాస్తవాన్ని సూచించేవి (ఇండికేటివ్) మరియు సామర్ధ్యాన్ని సూచించేవి (సబ్జంక్టివ్, ఇంపరేటివ్ మరియు ఆప్టాటివ్).

B. ఇండికేటివ్ మూడ్ అనేది జరిగిపోయిన లేక జరుగుతున్న పనిని వ్యక్తపరచడానికి ఉన్న మామూలు మూడ్, కనీసము గ్రంధకర్త మనస్సులోనైనా. ఒక ఖచ్చితమైన కాలాన్ని వ్యక్తపరచడానికి ఇది ఒక్కటే గ్రీకు మూడ్ గా ఉండేది. కనీసము ఇక్కడ కూడా ఈ విషయము రెండవదిగా ఉంది.

C. సబ్జక్టివ్ మూడ్ అనేది భౌష్యత్తులో పని జరిగే అవకాశాన్ని వ్యక్తపరుస్తుంది. ఏదో ఇంకా జరిగి ఉండలేదు, అయితే జరిగే అవకాశాలున్నాయి. దీనికి ఫ్యూచర్ ఇండికేటివ్ తో పోలికలు ఉన్నాయి. తేడా ఏమిటంటే, సబ్జక్టివ్ కొంత సందేహాన్ని వ్యక్తపరుస్తుంది. ఇది ఇంగ్లీషులో మామూలుగా "కుడ్," (గలను అనే మాటకు భూతకాలము) "ఉడ్", "మే" లేక "మైట్" గా వ్యక్తపరచబడుతుంది.

D. ఆప్టేటివ్ మూడ్ అనేది సిద్ధాతపరంగా వీలైయ్యే ఆశను వ్యక్తము చేస్తుంది. సబ్జక్టివ్ నుండి వాస్తవము నుండి మరొక అడుగు ముందుకు వెళ్ళునట్లుగా ఇది పరిశీలిస్తుంది. క్రొన్ని పరిస్థితులలో ఉన్న అవకాశాలను అప్టేటివ్ తెలుపుతుంది. క్రొ.ని.లో ఈ అప్టేటివ్ అరుదుగా ఉంది. దీనికి పౌలు ఎక్కువగా వాడే ప్రముఖ్యమైన పదము "అట్లనరాదు" (కె జె వి, "దేవుడు నిషిదించనది") పదిహేను సార్లు ఉపయోగించబడింది (చూ. రోమా 3:4,6,31; 6:2, 15; 7:7, 13; 9:14; 11:1, 11; 1 కొరింథీ.

6:15; గలతీ. 2:17; 3:21; 6:14). లూకాలో కూడా మరికొన్న ఉదాహరణలు ఉన్నాయి 1:38, 20: 16; అ.కా. 8:20, 1 థెస్స. 3:11.

E. ఇంపరేటివ్ మూడ్ అనేది వీలుకాగల ఆజ్ఞను విశేసించింది, అయితే ఈ విశేషించడము వక్త యొక్క ఆలోచనను బట్టి ఉండినది. ఇది ఇచ్ఛ అవకాశము మీద మాత్రమే నొక్కిచెప్పింది. మరొకని ఎన్నికను బట్టి నియంత్రించబడుతుంది. ప్రార్థలలో, మూడవ వ్యక్తి అభ్యర్థనలలో ఇంపరేటివ్ ప్రత్యేకముగా ఉపయోగింపబడింది. క్రొ.ని.లో ఈ ఉత్తరువులు ప్రెజెంట్, యారిస్ట్ కాలమానాలలో మాత్రమే కనుగొనబడ్డాయి.

F. కొన్ని వ్యాకరణ తరగతులకు సంబంధించిన పార్టిసిపుల్స్ మరొక రకమైన మూడ్. గ్రీకు క్రొ.ని. లో అవి సహజముగా ఉంటాయి, అవి సాధారణముగా వెర్బల్ అడ్జెక్టివ్స్ గా నిర్వచింపబడ్డాయి. అవి వాటికి సంబంధించిన ప్రధాన క్రియతో కలియికగా తర్జుమా చేయబడ్డాయి. పార్టిసిపుల్స్ ను తర్జుమా చేయడానికి విస్తృతమైన అవకాశాలున్నాయి. ఎక్కువ ఇంగ్లీషు తర్జుమాలను సంప్రదించడము చాలా మంచిది. బేకర్ చే ముద్రించబడిన ది *బైబిల్* ఇన్ ట్వెంటీ సిక్స్ ట్రాన్స్లేషన్స్ ఇక్కడ చాలా సహాయదాయకము.

G. యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ అనేది ఒక సంఘటనను నమోదు చేయడానికి ఒక సామాన్య లేక "గుర్తించని" విధానము. అసలు గ్రంధకర్త చెప్పాలనుకొనే ఏదైనా ఇతర టెన్స్, వాయిస్ లేక మూడ్ లకు కొన్ని ప్రత్యేకమైన వ్యాఖ్యాన ప్రాముఖ్యతలు ఉండేవి.

IV. గ్రీకు భాష పట్ల అవగాహన లేని వ్యక్తికి క్రింద ఇవ్వబడిన అధ్యాయన పరికరాలు చాలినంత సమాచారాన్ని ఇవ్వగలవు:

A. ప్రిబెర్గ, బర్బరా మరియు తిమోతి. *అనలిటికల్ గ్రీక్ న్యూ టెస్టమెంట్.* గ్రాండ్ రాపిడ్స్: బేకర్, 1988.

B. మార్షల్, ఆఫ్రెడ్. *ఇంటర్లి నియర్ గ్రీక్-ఇంగ్లీష్ న్యూటెస్టమెంట్.* గ్రాండ్ రాపిడ్స్: జోన్డెర్వాన్, 1976.

C. మౌన్స్, విలియమ్ డి. ది *అనలిటికల్ లెక్సికాన్ టు ది గ్రీక్ న్యూ టెస్టమెంట్.* గ్రాండ్ రాపిడ్స్: జోన్డెర్వాన్, 1993.

D. సుమ్మెర్స్, రే. *ఎస్సెన్షియల్ ఆప్ న్యూ టెస్టమెంట్ గ్రీక్.* నష్విలే: బ్రాడ్మాన్, 1950.

E. చికాగో II. లోని మూడీ బైబిల్ ఇన్స్టిట్యూట్ వారి ద్వారా విద్యాపరమైన అధికారముగల కొయినే గ్రీకు కరెస్పాండెంటు కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

V. నామవాచకాలు

A. క్రమబద్ధముగా, నామవాచాకాలు వాటి కేస్ (సంగతి)ని బట్టి విభజింపబడ్డాయి. కేస్ అనేది ఒక నామవాచకము యొక్క విభక్తి రూపకముగా ఉండేది. ఇది క్రియ మరియు మిగిలిన వాక్యభాగాలతో తన సంబంధాన్ని చూపేది కొయినే గ్రీకులో చాలా కేస్ వ్యవహారాలు ప్రిపోజిషన్ల (విభక్త్యర్థకమైన అవ్యయము) ద్వారా సూచించేది. కేస్ రూపకాలు అనేక విభిన్న సంబంధాలను గుర్తించగలిగి ఉన్నందున, ప్రిపోజిషన్లు ఈ అవకాశ ధర్మాలకు స్పష్టమైన ఎడబాటును ఇవ్వడానికి అభివృద్ధి చెందాయి.

B. గ్రీకు కేస్ ఈ క్రింది విధముగా ఎనిమిది విధాలుగా వర్గీకరించబడ్డాయి.

1. నామినేటివ్ (ప్రథమా విభక్తి) కేస్ పేరు పెట్టుటకు, వాక్యము లేక ప్రకరణము యొక్క కర్తగా ఉండేది. ఇది ఇంకా కలిపే క్రియలు "టుబి" లేక "బికమ్"లతో నిర్దేశ నామవాచకాలు మరియు విశేషణముల కొరకు వాడబడేది.

2. జెనిటివ్ (షష్ఠీవిభక్తి) కేస్ అనేది దీనికి ఏదైతే సంబంధించిన పదము ఉందో దాని లక్షణాన్ని లేక నాణ్యతను వివరించడానికి ఉపయోగింపబడింది "ఎలాంటి రకము" అనే ప్రశ్నకు ఇది సమాధానమిచ్చింది. ఇంగ్లీషు ప్రిపోజిషన్ "ఆఫ్" అనే పదము ద్వారా ఇది తెలుపబడింది.

3. అబ్లేటివ్ కేస్ (పంచమీ విభక్తి) అనేది షష్ఠీవిభక్తి లాగే విభక్తి రూపకమును ఉపయోగించింది, అయితే ఇది తేడాను వివరించుటకు ఉపయోగించబడింది. ఇది సహజముగా ఒక సమయము, స్థలము, ఆధారము, ఆరంభము లేక స్థాయిల తేడాలను తెలియపరిచింది. ఇది తరచుగా ఇంగ్లీషు ప్రిపోజిషన్ "ఫ్రంమ్" (నుండి) ద్వారా వ్యక్తపరచబడింది.
4. డేటివ్ కేస్ (చతుర్థీ విభక్తి) అనేది వ్యక్తిగత ఆసక్తిని వివరించడానికి ప్రయోగించబడింది. ఇది అనుకూల లేక వ్యతిరేక అర్థాలను ఇవ్వచ్చు. తరచుగా ఇది అస్పష్టమైన ఆబ్జెక్ట్ గా ఉండేది. ఇది మామూలుగా ఇంగ్లీషు ప్రిపోజిషన్ "టు" (కు) ద్వారా తెలియపరచ బడింది.
5. లొకేటివ్ కేస్ (సప్తమీ విభక్తి) అనేది చతుర్థీ విభక్తి లాగానే విభక్తి రూపకము, అయితే ఇది స్థలము, కాలము లేక తర్క హద్దుల స్థితి లేక ప్రదేశమును వివరించింది. ఇది మమూలుగా ఇంగ్లీషు ప్రిపోజిసన్ "ఇన్, ఆన్, అట్, అమాంగ్, డూరింగ్, బై, అపాన్, బిసైడ్" ద్వారా తెలుపబడింది.
6. ఇన్స్ట్రుమెంటల్ కేస్ అనేది పంచమీ, సప్తమీ విభక్తులలాగే విభక్తి రూపకము. ఇది సాధకాన్ని లేక సహకారిని తెలియపరిచింది. తరచుగా ఇది ఇంగ్లీషు ప్రిపోజిషన్ "బై" లేక "విత్" ద్వారా తెలియపరచ బడింది.
7. అక్యుసేటివ్ కేస్ (ద్వితీయావిభక్తి) అనేది ఒక పని యొక్క ముగింపును వివరించాడినికి ప్రయోగింపబడింది. ఇది హద్దులను తెలియపరిచింది. దీని ముఖ్య వాడకము ప్రత్యక్ష ఆబ్జక్ట్. "ఎంత దూరము?" లేక "ఎంత వరకు" అనే ప్రశ్నలకు ఇది సమాధానము ఇచ్చింది.
8. వొకేటివ్ కేస్ (సంబోధన విభక్తి) అనేది ప్రత్యక్షముగా సంబోధించడానికి ప్రయోగింపబడింది.

VI. కంజెక్షన్స్ మరియు కనెక్టార్స్ (చేరికలు మరియు సంయోజకాలు)

A. గ్రీకు భాష చాలా సరియైనది ఎందుకంటే దీనికి ఎన్నో కనెక్టార్స్ ఉన్నాయి. అవి ఆలోచనలను కలుపుతాయి (ప్రకరణములు, వాక్యాలు, పేరాగ్రాఫ్లు). అవి చాలా తరుచుగా ఉంటాయి. అవి లేకపోతే స్పష్టత ప్రాముఖ్యతను కోల్పోతుంది. నిజానికి చెప్పాలంటే ఈ కంజెక్షన్స్, కనెక్టార్స్ గ్రంధకర్త యొక్క తలంపులకు దిశలను చూపుతాయి. తాను ఏమి చెప్పాలను ప్రయత్రింస్తున్నాడో నిర్ణయించుటకు ఇది కీలకపాత్రను వహిస్తాయి.

B. ఇక్కడ కొన్న కంజెక్షన్స్ మరియు కనెక్టార్స్, వాటి అర్థాలు జాబితా చేయబడ్డాయి (ఈ సమాచారము ముఖ్యముగా హెచ్. ఇ. డానా మరియు జూలియస్ కె. మాన్టీ యొక్క *ఎ మాన్యుల్ గ్రామర్ ఆఫ్ ది గ్రీక్ న్యూ టెస్టమెంట్* నుండి సేకరించబడింది).

1. కాల కనెక్టార్స్
   a. *ఎపియీ, ఎపియిడే, హోపోటే, హోస్, హోటే, హోటెన్* (సబ్జె.) – "ఎప్పుడు"
   b. *హియోస్* – "నప్పుడు"
   c. *హోటన్, ఇపాన్* (సబ్జ్.) – "ఎప్పుడైతే"
   d. *హియోస్, యక్రి, మెఖ్రి* (సబ్జ్) – "అప్పటివరకు"
   e. *ప్రైవ్* (ఇన్ఫినే.) – "ముందు"
   f. *హోస్* – "గనుక", "ఎప్పుడైతే", "లాగా"
2. లాజికల్ (సత్కర) కనెక్టార్స్
   a. ఉద్దేశము
      (1) *హైనా* (సబ్జ్), *హోపోస్* (సబ్జ్.), *హోస్* – "ఇందువల్ల," "అది"

(2) *హోస్టే* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) – “ఆ”

(3) *ప్రోజ్* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) లేక *ఈస్* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) – “అది”

b. ఫలితము (వ్యాకరణ ఉద్దేశము మరియు ఫలితాలకు మధ్య దగ్గర సంబంధముంది)

(1) *హోస్టే* (ఇంన్ఫినేటివ్, ఇది ఎక్కువగా ఉంటుంది) – “ఇందును బట్టి”, “ఇట్లా”

(2) *హైవా* (సబ్జ్.) – “కాబట్టి”

(3) *యర* – “కావున”

c. హేతుకమైన లేక కారణమైన

(1) *గర్* (కారణము / ఫలితము లేక కారణము / ముగింపు) – “కొరకు,” “కారణము”

(2) డెయోటి, హోటియో – “కారణము”

(3) *ఎపీయి, ఎపేయిడె, హోసె* – “కాబట్టి”

(4) *డియా* (ద్వితీయావిభక్తి తో) మరియు (విశేషమైన ఇన్ఫి.) – “కారణము”

d. ఉహాత్మకమైనది

(1) *యరా, వోయినన్, హోస్టే* – “అందును గురించి”

(2) *డియో* (ఎక్కువ బలమైన ఊహ చేరిక (కంన్జెక్షన్) – “దేని విషయము,” “ఎందువల్ల,” “అందును గురించి”

(3) ఒయిన్ – “అందువలన,” “కాబట్టి,” “అంతట,” “గనక”

(4) *టొయినొయిన్* – “అదే విధంగా”

e. విరోధి లేక భేదము

(1) *యాల* (బలమైన విరోధి) – “అయితే,” “తప్ప”

(2) *డె* – “అయితే,” “అయినప్పటికిన్ని,” “అయినా” “అదీగాక”

(3) *కెయి* – “అయితే”

(4) *మెంటోయి, ఒయిన్* – ”అయినప్పటికిన్ని “

(5) *ప్లేన్* – “అయినప్పటికిని” (ఎక్కువగా లూకాలో)

(6) ఒయిన్ – “అయినప్పటికిని”

f. పోలిక

(1) *హోస్, కేథోస్* (పోల్చే ప్రకరణల ప్రారంభము)

(2) *కేటా* (ద్వంద పదాలలో, *కేథో, కేథోటి, కేథోస్పర్, కేథపెర్*)

(3) *హోసోస్* (హీబ్రూ భాషలో)

(4) *ఈ* – “మరియు,” “ఇప్పుడు”

g. కొనసాగుట లేక వరుస

(1) *డె* – “మరియు,” “ఇప్పుడు”

(2) *కెయి* – “మరియు”

(3) *టెయి* – “మరియు”

(4) *హైనా , ఒయున్* – “అది”

(5) *ఒయున్* – “మరి” (యోహానులో)

3. అవధారణార్థక (ఎంఫాటిక్) వాడకాలు

   a. *అలా* ‘ “ఖచ్చితము,” “ఔను,” “నిజానికి”

   b. *ఎరా* – “రూఢిగా,” “ఖచ్చితంగా,” “నిజంగా”

   c. *గర్* – “అయితే నిజంగా,” “ఖచ్చింతగా,” “రూఢిగా”

   d. *డె* – “రూఢిగా”

   e. *ఈన్* – “కూడా”

   f. *కెయి* – “కూడా,” “రూఢిగా,” “నిజంగా”

   g. *మెంటోయి* – “రూఢిగా”

   h. *ఒయున్* – “నిజంగా,” “ఎలాగైనా”

VII. ఒడంబడికగల (కండిషనల్) వాక్యాలు

A. ఒడంబడికగల వాక్యము ఒకటి లేక అంతకు మించి ఒడంబడిక ప్రకరణలు కలిగి ఉంటాయి. ఈ వ్యాకరణ నిర్మాణాలు వ్యాఖ్యానానికి దోహదపడుతాయి ఎందుకంటే ఇది కండిషన్స్, కారణములను లేక హేతువులను ఇస్తాయి, ఎందుకు ముఖ్య క్రియ చర్యను చేయలేదు లేక చేసింది తెలుపుతుంది. ఇక్కడ నాలుగు రకాల కండిషనల్ వాక్యాలు ఉన్నాయి. అవి గ్రంథకర్త దృష్టిలో లేక ఉద్దేశములో ఎందుకు నిజమని ఊహిస్తున్నడో దగ్గరనుండి కేవలము ఏదైతే ఒక ఆశగా ఉందో దాని వైపుకు నడిపిస్తుంది.

B. మొదటి తరగతి కండిషనల్ వాక్యము పనిని తెలుపుతుంది లేక గ్రంథకర్త దృష్టి లేక ఉద్దేశాలకు నిజమని ఊహించబడిన దానికి, అది “అయినట్టితే”అనే పదముతో వ్యక్తము చేసినప్పటికి తెలియపరుస్తుంది. చాలా సందర్భాలలో ఇది “గనుక” గా తర్జుమా చేయబడింది (చూ. మత్తయి 4:3; రోమా 8:31). అయినప్పటికన్ని, ఇది అన్ని మొదటి తరగతులు వాస్తవానికి సత్యాలని సూచించుటలేదు. సహజముగా అవి ఒక వివాదములో ఒక విషయాన్ని చెప్పడానికి లేక ఒక వంచనను ఎత్తి చూపడానికి వాడబడింది (చూ. మత్తయి 12:27).

C. రెండవ తరగతి కండిషనల్ వాక్యము సహజముగా “సత్యానికి విరుద్ధము”గా పిలువబడుతుంది. ఇది ఒక విసయాన్ని చెప్పడానికి వాస్తవానికి దూరమైన అబద్ధానిని ఇది చెప్పుతుంది. ఉదాహరణలు:

   1. “ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగి యుండును” (లూకా 7:39)

   2. “అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్లయిన నన్నును నమ్ముదురు’’ (యోహాను 5:46)

   3. “నేను మనుష్యలను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యలను సంతోషపెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును” (గలతీ 1:10)

D. మూడవ తరగతి భౌష్యత్తులో జరగబోయే పని యొక్క అవకాశతను గురించి మాట్లాడుతుంది. ఆ పని యొక్క జాడలను ఇది ఊహిస్తుంది. సంభావ్యతను ఇది సహజముగా సూచిస్తుంది. ముఖ్య క్రియ యొక్క సంభావ్యత దాని “నట్లైతే” అనే ప్రకరణము పైన ఆధారపడి ఉంటుంది. 1 యోహాను నుండి ఉదాహరణలు: 1:6-10; 2:4,6,9,15,20,21,24,29; 3:21; 4:20; 5:14,16.

E. నాల్గవ తరగత వీలుకు చాలా దూరము తీసివేయబడింది. క్రొ.ని.లో ఇది చాలా అరుదు. నిజానికి చెప్పాలంటే,నిర్వచనానికి సరిపడే రెండు భాగాల పూర్తి నాల్గవ తరగత కండిషనల్ వాక్యము లేదు. ఒక పాక్షిక నాల్గవ తరగతి ప్రారంభ ప్రకరణకు ఉదాహరణ 1 పేతురు 3:14. ఒక పాక్షిక నాల్గవ తరగతి ముగింపు ప్రకరణకు ఉదాహరణ అ.కా. 8:31.

## VIII. నిషేదాలు

A. మి పార్టికల్ తో కలసి ప్రెజెంట్ ఇంపరేటివ్ తరచుగా (ప్రత్యేకంగా కాదు) ఒక ఇప్పటికే సాగుతున్న పనిని నిలిపే విశేషణాన్ని కలిగి ఉంటుంది. కొన్ని ఉదాహరణలు: “భూమి మీద మీ సంపదను కూర్చుకొనవద్దు. . .” (మత్తయి 6:19); “మీ జీవితాన్ని గురించి చింతపడ వద్దు . . .” (మత్తయి 6:25); “దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి”. . .(ఎఫెసీ. 4:30); ‘‘మద్యముతో మత్తులైయుండకుడి. . .” (5:18).

B. మి పార్టికల్ తో కలసి యారిస్ట్ సబ్జంక్షన్ “ఒక పనిని ఏమాత్రము ప్రారంభించకు లేక మొదలు పెట్టకు” అనే విశేషించి చెప్పడాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణలు: దాని చేయడానికి ఏ మాత్రము మొదలు పెట్టకుడి. . .” మత్తియి 5:17; “చింతించుటకు ప్రారంభించకుడి . . .(మత్తయి 6:31); “మీరెప్పుడు సిగ్గు పడకుడి”. . .” (11 తిమోతి 1:8).

C. సబ్జంక్టివ్ మూడ్ తో కలిసి డబుల్ నెగటివ్ చాలా వ్యతిరేకంగా కదనడము. “ఎప్పటికి, ఏనాటికి” లేక “ఏ పరిస్థితులలోను”. కొన్ని ఉదాహరణలు: “వాడెన్నడును మరణము పొందడని” (యోహాను 8:51); “నేనెన్నటికిని మాంసము తినను. . .’’ (1 కొరింథీ. 8:13).

## IX. ఉపపదములు (ది ఆర్టికల్)

A. కయినే గ్రీకు భాషలో డెఫినేట్ ఆర్టికల్ ‘‘ది’’ ఇంగ్లీషులోని సమాన ఉపయోగము ఉండినది. ధీని ముఖ్యమైన పని ‘‘చూపించడము’’. ఒక పదము, పేరు లేక పదబంధము వైపు ఆకర్షించుకోవడము. క్రొ.ని.లో దీని వాడకములో ఒక గ్రంధకర్తకు మరొక గ్రంధకర్తకు తేడా ఉంది. డెఫినేట్ ఆర్టికల్ ఇలా కూడా పనిచేస్తుంది:

1. ఒక ప్రత్యక్ష నిరూపణాత్మక సర్వనామము మాదిరిగా ఒక వ్యతాసము ఉపాయముగా
2. మునుపు పరిచయము చేసిన విషయము లేక వ్యక్తిని సూచించుటకు ఒక గుర్తుగా
3. క్రియను కలుపుతూ ఒక వాక్యములో కర్తను గుర్తించే ఒక మార్గముగా. ఉదాహరణలు: ‘‘దేవుడు ఆత్మయై ఉన్నాడు’’ (యోహాను 4:24); దేవుడు వెలుగై ఉన్నాడు’’ (1 యోహాను 1:5); ‘‘దేవుడు ప్రేమై ఉన్నాడు’’ (4:8,16).

B. కోయినే గ్రీకు భాషలో ఇంగ్లీషులో ఉన్నట్లు ‘‘ఎ’’ లేక ‘‘యాన్’’ అనే ఇడెఫినేట్ ఆర్టికల్స్ లేవు. డెఫినేట్ ఆర్టికల్ లేక పోతే అర్థమేమిటంటే

1. పాత్రలు లేక దేని నాణ్యత మీద గాని ఒక గురి ఉంచుట
2. ఏదేని వర్గము మీద దృష్టి ఉంచుట

C. క్రొ.ని. గ్రంధకర్తలు ఆర్టికల్ ను ప్రయోగించుటలో చాలా తేడాలు ఉన్నాయి.

## X. గ్రీకు క్రొత్త నిబంధనలో అవధారణను (ఎంఫసిస్) ప్రదర్శించే విధానాలు

A. క్రొ.ని.లో అవధారణలను ప్రదర్శించే సాంకేతికతలో గ్రంధకర్తకు గ్రంధకర్తకు మధ్య చాలా తేడాలున్నాయి. బాగా స్థిరముగా, సహజముగా వ్రాసిన గ్రంధకర్తలు లూకా, హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రంధకర్త.

B. ఇంతకు మునుపు మనము యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ స్థిరమైనదని మరియు విశేషించుటకొరకు అప్రసిద్ధమైనదని, అయితే ఏ ఇతర కాలమానము, వాయిస్ లేక మూడ్ లు వ్యాఖ్యన ప్రాముఖ్యత ఉందని చెప్పుకొన్నాము. ఇది యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ ప్రాముఖ్య వ్యాకరణ ధోరణిలో తరచుగా ఉపయోగింపబడలేదని సూచించుట లేదు. (ఉదాహరణ: రోమా 6:10 [రెండు సార్లు]).

C. కొయినే గ్రీకు భాషలోని పదముల క్రమము

1. కొయినే గ్రీకు స్వరస్థాయిని మార్చే భాష. ఇది ఇంగ్లీషు భాషలాగా పదక్రమాల మీద ఆధారపడి ఉండలేదు. కాబట్టి, గ్రంధకర్త మామూలు క్రమాన్నే ఈ క్రింద వాటిలాగా మార్చి చూపించాలి

    a. పాఠకునికి గ్రంధకర్త ఏమైతే విశేషించి చెప్పాలనుకొన్నాడో

    b. పాఠకునికి గ్రంధకర్త ఏమైతే ఆశ్చర్యపరచాలను కొన్నాడో

    c. గ్రంధకర్త దేని గురించి లోతుగా అనుభూతి చెందాడో

2. గ్రీకులో మామూలు పద క్రమము ఇంకా స్థిరపడని అంశము. ఏదిఏమైనా, మమూలు పద క్రమము ఇలా ఉండాలని ఆలోచన:

    a. క్రియలను కలపడానికి

        (1) క్రియ

        (2) కర్త

        (3) కాంప్లెమెంట్ (కర్మ)

    b. సకర్మకక్రియలు (ట్రాన్సిటివ్ వెర్బ్)

        (1) క్రియ

        (2) కర్త

        (3) కర్మ

        (4) పరోక్ష కర్మ

        (5) విభక్త వచనాలు

    c. నామవాచక వచనాలు

        (1) నామవాచకము

        (2) విశేషకం (మోడిఫైయర్)

        (3) విభక్తుల వచనాలు

3. పద క్రమము చాలా ముఖ్య వివరమైన అంశము. ఉదాహరణలు:

    a. ''తమతో పాలివారమగుటకు (సూచనగా ) నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి" "సహవాసమునకు కుడిచేచి" అనే వచనము విడిపోయి మరియు కలుపుట యొక్క ప్రముఖ్యతను చూపుతున్నది (గలతీ. 2:9).

    b. ''క్రీస్తుతో'' మొదట ఉంచబడినది. ఆయన మరణము క్రేద్రీయము (గలతీ 2:20).

c. ‘‘ఇది కొంచెము కొంచెముగా నానా విధములుగా’’ (హీబ్రూ 1:1) మొదట ఉంచబడింది. ఈ విధముగా దేవుడు తన్ను తాను బయలుపరచుకొన్నాడు. ఇక్కడ వ్యత్యాసముగా అన్నది ముఖ్యము, బయలు పరచుకోవడము కాదు.

D. సహజముగా కొన్ని అవధారణ స్థాయిలు క్రింది వాటి ద్వారా చూపబడుతాయి

1. ఇప్పటికే క్రియ యొక్క స్వరస్థాయిలో ఉన్న పునరుక్తి అవుతున్న సర్వనామము ఇది. ఉదాహరణ: నేను, నేనే మీతో ఉంటాను. . .’’ మత్తయి 28:20)

2. అనుకొన్న సముచ్చయము (కంజెక్షన్) లేక పోవడము, లేక పదాలు, వచనాలు, ప్రకరణాలు లేక వాక్యాల మధ్య ఉన్న వేరొక చేర్చే చిహ్నాము. దీనిని ఒక అసిన్డెటోన్ (కట్టబడని) అని పిలుస్తారు. ఈ చేర్చే ఒక పదము ఉండాలని ముండే అనుకొంటాము, కాబట్టి ఇది కనిపించకపోతే మనకు తెలుస్తుంది. ఉదాహరణలు:

   a. ధన్యులు, మత్తయి 5:3 సగము (జాబితా విశేషించి చెప్పబడింది)

   b. యోహాను 14:1 (క్రొత్త విసయము)

   c. రోమా 9:1 (క్రొత్త భాగము)

   d. 2 కొరింథీ. 12:20 (జాబితా విశేషణము)

3. పదాలు పునరుక్తి లేక ఇవ్వబడిన సందర్భములో ఉన్న వచనాలు. ఉదాహరణ: ‘‘తన కృపామహిమకు’’ (ఎఫెసీ. 1:6, 12 & 14). ఈ వచనాలు త్రిత్వములోని ఒక్కరి పనిని చూపించడానికి ప్రయోగింపబడింది.

4. మాటల మధ్యలో ఉండే ఒక జాతీయ పదము లేక పదము (శబ్దము)

   a. తేలికగా చెప్పేమాటలు – నిషేదించబడిన పదాలకు బదులు వాడేవి, మరణానికి బదులు ‘‘నిద్ర’’ లాంటివి (యోహాను 11:11-14) లేక పురుష జననాంగాలకు బదులు ‘‘కాళ్ళు’’ (రూతు 3:7-8; 1 సమూ. 24:3).

   b. వాగ్జాలము (డొంక తిరుగుడు మాట) – దేవుని పేరుకు బదులు వాడే పదము, ‘‘పరలోక రాజ్యము’’ (మత్తయి 3:21) లేక ‘‘ఆకాశమునుండి ఒక శబ్దము’’ (త్తయి 3:17).

   c. భాషా రూపకాలు

      (1) సాధ్యముకాని ఉన్నది ఎక్కువ చేసి చెప్పడము (మత్తయి 3:9; 5:29-30; 19:24)

      (2) వాఖ్యల పైన సాత్వికత (మత్తయి 3:5; అ.కా. 2:36)

      (3) మనుష్యావతారము(1 కొరింథీ. 15:55)

      (4) వక్రోక్తి లేక నిందాస్తుతి (గలతీ. 5:12)

      (5) పద్య భాగము (ఫిలిప్పీ. 2:6-11)

      (6) పదాల మధ్యన శబ్ద విన్యాసము

         (a) ‘‘సంఘము’’

            (i) ‘‘సంఘము’’ (ఎఫెసీ. 3:21)

            (ii) ‘‘పిలుచుట’’ (ఎఫెసీ. 4:1,4)

            (iii)‘‘పిలిచెను’’ (ఎఫెసీ. 4:1,4)

         (b) ‘‘స్వాతంత్ర్యము’’

            (i) స్త్రీ స్వాతంత్ర్యము’’ (గలతీ. 4:31)

            (ii) స్వాతంత్ర్యము (గలతీ. 5:1)

            (iii)స్వేచ్ఛ (గలతీ. 5:1)

d. జాతీయమైన భాష – సహజముగా సాంప్రదాయక మరియు విశేషమైన భాష అయిన భాష:

(1) ''ఆహారము'' నకు ఉపమానము (యోహాను 4:31-34)

(2) 'దేవాలయము''నకు ఉపమానము (యోహాను 2:19; మత్తయి 26:61)

(3) కనికరమునకు హీబ్రూ జాతీయము, ''అసహ్యము'' (ఆ.కా. 29:31; ద్వితీ. 21:15; లూకా 14:36; యోహాను 12:25; రోమా 9:13)

(4) ''అందరు'' వర్సస్ ''చాలా మంది'' యెషయా 53:6 (''అందరూ'') తో 53:11 & 12 (''చాలా మంది'')తో పోల్చుము. ఇవి రోమా 5:18 మరియు 19 కు సమాంతర పదాలు.

5. ఒక పదానికి బదులు పూర్తి భాషాయుక్తమైన ప్రకరణలను ప్రయోగించడము. ఉదాహరణలు: ''ప్రభువైన యేసుక్రీస్తు.''

6. *ఆటోస్* ప్రత్యేక ప్రయోగము

a. ఇది ఆర్టికల్ (ఆరోపణ స్థానములో ఉన్నప్పుడు) తో ఉన్నప్పుడు ఇది ''ఒకటే'' అని తర్జుమా చేయబడింది.

b. ఇది ఆర్టికల్ (రూఢిచేయ స్థానము) తో లేనప్పుడు ఇది ఒక ఇంటెన్సివ్ ఫ్లెకక్సివ్ సర్వనామముగా తర్జుమా చేయబడింది – ''తనకు తానే,'' ''అమెకు ఆమే,'' లేక ''దానికి అదే.''

E. గ్రీకు బైబిలు చదవని విద్యార్థి అవధారణలను (ఎంఫసిస్) అనేక విధాలుగా గుర్తించగలడు:

1. విభజించే పదకోశము మరియు వరుసుల మధ్యలో వ్రాసిన గ్రీకు/ఇంగ్లీషు పాఠ్యమును ఉపయోగించుట

2. ముఖ్యముగా విభిన్న తర్జుమాల సిద్ధాంతాల నుండి ఇంగ్లీషు తర్జుమాలను పోల్చిచూడడము. ఉదాహరణ:ఒక ''డైనమిక్ ఈక్వలెంటు'' (విలియమ్స్, ఎన్ ఐ వి, ఎన్ ఇ బి, ఆర్ ఇ బి, జె బి, ఎన్ జె బి, టి ఇ వి)తో ''పదానికి పదము'' (కెజెవి, ఎన్ కే జె వి, ఎ ఎస్ వి, ఎన్ ఎ ఎస్ బి, ఆర్ ఎస్ వి, ఎన్ ఆర్ ఎస్ వి) పోల్చిచూడడము. ఇక్కడ మనకు మంచి సహాయము చేసేది బెకర్ ముద్రించిన *ది బైబిల్ ఇన్ ట్వెంటీ సిక్స్ ట్రాన్స్లేషన్స్*.

3. జోసెఫ్ బ్రియాంట్ రోథర్ హామ్ (క్రెజెల్, 1994) యొక్క *ది ఎంఫసైజ్డ్ బైబిల్* వాడుట

4. మాటకు మాటగా చేయబడిన తర్జుమాలను వాడుట

a. 1901 లోని *ది అమెరికన్ స్టాడర్డ్ వెర్షన్*

b. రాబర్ట్ ఎంగ్ (గార్డియన్ ప్రెస్, 1976) వ్రాసిన *ఎంగ్స్ లిటరల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్*

వ్యాకణ అధ్యయనము చాలా విసుకుతో కూడుకొన్నది అయినా సరియైన వ్యాఖ్యానానికి ఇది అవసరము. ఈ సంగ్రహ నిర్వచనాలు, వ్యాఖ్యలు, ఉదాహరణలు ఒక గ్రీకు రాని పాఠకులను ఈ పర్వాలలో ఇవ్వబడిన వ్యకణ నోట్స్ ను ఉపయోగించులకు ప్రోత్సాహకరంగా ఇవ్వబడ్డాయి. ఖచ్చితంగా ఈ ఉదాహరణలు చాలా కుదింపబడ్డాయి. పిడివాదాలుగా వీటిని వాడకూడదు, అయితే క్రొత్తనిబంధన వాక్యవిన్యాసాలను మరింత ఎక్కువగా అర్థముచేసికొనుటకు వీటిని మైలురాళ్ళుగా చేసికోవచ్చు. అలాగే ఈ నిర్వచనాలు క్రొత్తనిబంధన మీద వ్రాయబడిన ఇతర సహాయిక సాంకేతిక వ్యాఖ్యానాల అర్థము చేసికోడానికి ఉపయోగపడుతాయని ఆశిద్దాము.

మన వ్యాఖ్యానాలను బైబిలు పాఠ్యాంశాల సమాచారాలతో మనము పరిశీలించగలము. ఈ అంశాలకు వ్యాకరణము చాలా ప్రాముఖ్యము; ఇతర అంశాలు చారిత్రాత్మక నిర్మాణాలు, సాహిత్య సందర్భాలు, సమాంతర పదాల ప్రయోగము, సమాన పాఠ్యభాగాలు కలిగి ఉంటాయి.

# ప్రత్యేక అంశము: పాఠ్య విమర్శ

ఈ వాఖ్యనములో ఉన్న పాఠ్యభాగాల నోట్స్ వివరించడానికి వీలుగా ఈ అంశము వ్యవహరిస్తుంది. క్రింద ఇవ్వబడిన బైటిరేఖలు ఇలా ఉపయోగపడుతాయి

I. మన ఇంగ్లీషు బైబిలు యొక్క పాఠ్యాంశాల ఆధారాలు
   A. పాత నిబంధన
   B. క్రొత్త నిబంధన

II. "పాఠ్య విమర్శ" గా కూడా పిలువబడే "క్రింది విమర్శ" యొక్క సమస్యలు, సిద్ధాంతాల క్లుప్త వివరణ

III. మరికొంత ఎక్కువగా చదవడానికి సూచించిన ఆధారాలు

---

I. మన ఇంగ్లీషు బైబిలు యొక్క పాఠ్యాంశాల ఆధారాలు

A. పాతనిబంధన

1. మాసోరెటిక్ పాఠ్యము (ఎమ్ టి - MT) – క్రీ. శ. 100 లో రబ్బీ అక్విబాతో నిర్మించబడిన హీబ్రూ అనుగుణ్య పాఠ్యము. హల్లులు విషయాలు, ఉచ్చారణలు, ప్రక్కన ఇవ్వబడిన నోట్స్, గురుతు క్రమాలు, ఉపకరణములు క్రీ.శ. ఆరవ శతాబ్దములో ప్రారంభించబడి క్రీ.శ తొమ్మిదవ శతాబ్దములో ముగించ బడినాయి. ఇది మాసోరిటిస్ అనే యూదా కుటుంభ పండితుల ద్వారా జరిగింది. వారు ప్రయోగించిన పాఠ్య నిర్మాణాలు మిసనా, తల్ మడ్, తర్గమ్స్, పెషిట్ట, వల్గేట్ లాంటివే.

2. సెప్ట్యూయజింట్ (ఎల్ ఎక్స్ ఎక్స్ - LXX) – సెప్ట్యూయజింటు 2వ. ప్టోలెమి రాజు (క్రీ.పూ. 285-246) ఆద్వర్యములో అలెగ్జండ్రియా లైబ్రరీ కోసము 70 మంది యూదా పండితులు ద్వారా 70 దినముల కాలములో ఇది పొందుపరచ బడిందని వంశ పరంపరాలు (సాంప్రదాయాలు) తెలుపుతున్నాయి. అలెగ్జాండ్రియలో నివాసముండిన ఒక యూదా నాయకుడు తర్జుమా చేయమని అడిగట్లు ఊహాగానాలున్నాయి. ఈ సాంప్రదాయము "లెటర్ ఆఫ్ అరిస్టియాస్" నుండి వచ్చింది. ఎల్ ఎక్స్ ఎక్స్ తరచుగా రబ్బీ అక్విబా (ఎమ్ టీ) నోట్స్ నుండి వచ్చిన విభిన్న హీబ్రూ పాఠ్యాంశాల మీద క్రమంగా ఆధారపడి ఉండినది.

3. మృత సముద్ర వ్రాత చుట్టలు (డెడ్ సీ స్క్రోల్స్ – డి ఎస్ ఎస్ - DSS) – ఇది క్రీ.పూ. ముందు రోమా పరిపాలనా కాలము (క్రీ.పూ. 200 నుండి క్రీ.పూ. 70) లో "ఎస్సెనెస్" అనే తిరుగుబాటు దారుల గుంపు ద్వారా వ్రాయబడింది. మృతసముద్ర ప్రాంతమేలో అనేక చోట్ల హీబ్రూ చేతివ్రాతల ద్వారా ఎమ్ టి మరియు ఎల్ ఎక్స్ ఎక్స్ రెండిటి వెనుక ఒక విభిన్న హీబ్రూ పాఠ్యాలు గల కుటుంబుము ఉందని చూపాయి.

4. ఎలా ఈ పాఠ్యాంశాల పోలికలు వ్యాఖ్యాతలకు పాత నిబంధనను అర్థము చేసికొనేందుకు సహాయపడతాయో తెలియజేడానకి కొన్ని ప్రత్యేక ఉదాహరణలు

   a. తర్జుమాదారులకు, పండితులకు ఎమ్ టిని అర్థము చసికొనడానికి ఎల్ ఎక్స్ ఎక్స్ సహాయపడ్డాయి

      (1) యెషయా 52:14 యొక్క ఎల్ ఎక్స్ ఎక్స్, "అతని పట్ల చాలమంది యేలాగు విస్మయమొందిరో"

      (2) యెషయా 52:14 యొక్క ఎమ్ టి ''నీ మీద చాలా మంది విస్మయమొందినట్లు''

      (3) యెషయా 52:15లో ఎస్ ఎక్స్ ఎక్స్ సర్వనామము యొక్క తేడా దృవపరచబడింది

         (a) ఎస్ ఎక్స్ ఎక్స్, ''కాబట్టి చాలా దేశాలు అతని పట్ల ఆశ్చర్యపడ్డాయి''

(b) ఎమ్ టి, ''కబట్టి అతను చాలా దేశాలను చిలికిందాడు''

b. ఎమ్ టిని అర్థము చేసికొనుటకు తర్జుమాదారులకు, పండితులకు డి ఎస్ ఎస్ సహాయపడింది

(1) యెషయా 21:6 యొక్క డి ఎస్ ఎస్, ''నేను నిలుచున్న కావలి బురుజు నుండి కావలికాయువాడు అరచెను. . .''

(2) యెషయా 21:8 యొక్క ఎమ్ టి, ''మరియు నేను ఒక సింహము అరచితిని! నా ప్రభువా, దినమంత నేను ఎప్పుడూ కావలి బురుజు మీద నిలుచుని. . .''

c. ఎల్ ఎక్స్ ఎక్స్ & డి ఎస్ ఎస్ రెండుకూడా యెషయా 53:11 ను స్పష్టపరుచుకొనేందుకు సహాయపడ్డాయి

(1) ఎల్ ఎక్స్ ఎక్స్ & డి ఎస్ ఎస్, ''అతడు తన మనస్సుకు కలిగిన వేదన తరువాత అతను వెలుగు చూచును, అతను తృప్తినొందును"

(2) ఎమ్ టి, అతను చూచును. . .తన మనస్సు వేదన, అతను తృప్తినొందును"

B. క్రొత్త నిబంధన

1. గ్రీకు క్రొత్త నిబంధన యొక్క దాదాపు 5,300 వ్రాతలన్ని లేక భాగాలు ఇప్పడు ఉన్నాయి. వాటిలో దాదాపు 85 పేపైరిలో, 268 అన్ని పెద్ద అక్షరాల (అన్షియల్స్)లో వ్రాయబడ్డాయి. తరువాత దాదాపు క్రీ.శ తొమ్మిదవ శతాబ్ధములో, ఒక నిలపకుండా వ్రాసే పద్ధతి (సూక్ష్మవిధానము) అబివృద్ధి చెందింది. దాదాపు 2,700 గ్రీకు చేతి వ్రాతలు వ్రాత రూపములో ఉన్నాయి. ఇంకా మనకు దాదాపు 2,100 లేఖన పాఠ్యముల జాబితా కాపీలు ఉన్నాయి. వాటిని మనము పాఠాంతరములు అని పిలిచే అరాధనలలో ఉపయోగించేవారు.

2. పేపైరస్ ల మీద వ్రాసిన క్రొత్త నిబంధన భాగాల గ్రీకు చేతివ్రాతలు దాదాపు 85 మ్యూజియంలో బద్రపరచబడి ఉన్నాయి. వాటిలో కొన్ని క్రీ.శ. రెండవ శతాబ్ధము లోనివి, అయితే వాటిలో చాలా క్రీ.శ. మూడవ మరియు నాల్గవ శతాబ్ధముల నాటివి. ఈ ఎమ్ ఎస్ ఎస్ లో ఏది కాని క్రొత్తనిబంధన అంతా కలిగి లేదు. ఇవి క్రొత్త నిబంధన యొక్క చాలా పాత కాపీలు కాబట్టి వాటిలో కొన్ని తేడాలు మాత్రమే ఉంటాయి అని అనుకొనకూడదు. వాటిలో కొన్ని ప్రాంతీయ వినియోగము కొరకు త్వర త్వరగా ఎత్తి వ్రాసుకొన్నవి. వ్రాసుకొనేటప్పుడు అంత జాగ్రత్త తీసికొనలేదు. కాబట్టి చాలా తేడాలు ఉన్నాయి.

3. హీబ్రూ అక్షరము א (ఎలెఫ్) లేక (01), ఇది కోడెక్స్ సినాయిటికస్ అని పిలువబడుతుంది. ఇది టిచ్చెన్డోర్ఫ్ చేత సెంట్. సీనాయి పర్వతము పైన ఉన్న కాథారిన్ మోనెస్టరీ దగ్గర కనుగొనబడింది. ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్ధము లోనిది. ఇందులో పా.ని. ఎల్ ఎక్స్ ఎక్స్ మరియు గ్రీకు క్రొ.ని. రెండూ ఉన్నాయి. ఇతి ''అలెగ్జాండ్రియన్ పాఠ్యము'' లాంటి రకము.

4. ''ఎ - A'' లేక (02) అని పిలువబడే కోడెక్స్ అలెగ్జాండ్రినస్ ఐగుప్తు లోని అలెగ్జాండ్రియాలో కనుగొనబడింది. ఇది ఐదవ శతాబ్ధపు గ్రీకు చేతివ్రాత.

5. ''బి - B'' లేక (03)గా పిలువబడే కోడెక్స్ వాటికానస్ రోమాలోని వాటికన్స్ లైబ్రరీలో కనుగొనబడ్డాయి. ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్ధము నాటివి. ఇందులో పాతనిబంధన యొక్క ఎల్ ఎక్స్ ఎక్స్ మరియు గ్రీకు క్రొత్త నిబంధన రెండు ఉన్నాయి. ఇది ''అలెగ్జాండ్రియన్ పాఠ్యాంశము'' లాంటిది.

6. ''సి - C'' లేక (04)గా పిలువబడే కోడెక్స్ ఎఫ్రాయిమి, కొంత పాడైఉన్న ఐదవ శతాబ్ద గ్రీకు చేతివ్రాతలు.

7. ''డి - D'' లేక (05)గా పిలువబడే కోడెక్స్ బెజె, ఐదు లేక ఆరవ శతాబ్ధపు గ్రీకు చేతివ్రాతలు. ''ది వెస్ట్రన్ టిక్స్'' గా పిలువబడే దానికి ఇది ముఖ్య ప్రతినిధి. దీనికి చాలా చేర్పులు ఉన్నాయి. కింగ్ జేమ్స్ తర్జుమాకి ఇది ప్రధానమైన గ్రీకు సాక్ష్యము.

8. క్రొ.ని. ఎమ్ ఎస్ ఎస్ మూడు, లేక బహుశా నాలుగు కుటుంబాలుగా విభజింపబడి, కొన్ని కొన్ని పాత్రలను పంచుకొన్నారు.
    a. ఐగుప్తు నుండి అలెగ్జాండ్రియన్ పాఠ్యము
        (1) $P^{75}$, $P^{66}$ (దాదాపు క్రీ.శ. 200), సువార్తలను నమోదు పరచాయి
        (2) $P^{46}$ (దాదాపు క్రీ.శ. 225), పౌలు ఉత్తరాలను నమోదు పరచాయి
        (3) $P^{72}$ (దాదాపు క్రీ.శ. 225-250) పేతురు, యూదాలను నమోదు పరిచాయి
        (4) వాటికానస్ గా పిలువబడే కోడెక్స్ బి (B) (దాదాపు క్రీ.శ. 325) పా.ని. మరియు క్రొ.ని. మొత్తాన్ని నమోదు చేశాయి.
        (5) టెక్ట్ టైపు నుండి ఒరిజన్ సూచించబడింది
        (6) ఈ టెక్ట్ టైపును తెలియజేసే ఇతర ఎమ్ ఎస్ ఎస్ లు א, C, L, W, 33
    b. ఉత్తర ఆఫ్రికా నుండి ప్రాశ్చాత్య పాఠ్యము
        (1) ఉత్తర ఆఫ్రికా సంఘ తండ్రుల సూచనలు, టెట్యూలియన్, సిప్రియన్, పాత లాటిన్ తర్జుమా
        (2) ఇరేనయిస్ నుండి సూచనలు
        (3) టాటియన్, పాత సిరియక్ తర్జుమా నుండి సూచనలు
        (4) కోడెక్స్ ఢి (D) ''బెజె'' ఈ టెక్ట్ టైప్ ను అనుసరించింది
    c. కానస్టంటినోపల్ నుండి తూర్పు బైజాన్టైన్ పాఠ్యము
        (1) ఈ పాఠ్య రకము 5,300 ఎమ్ ఎస్ ఎస్ ను 80% పైగా ప్రతిబింబించింది.
        (2) అంతియోక యొక్క సిరియ సంఘ తండ్రులు, కపదోకియా వాళ్ళు, క్రిసోస్లోమ్, థెరోడొరెట్ ల యొక్క సూచనలు
        (3) సువార్తలలో మాత్రమే ఉన్న కోడెక్స్ ఎ (A)
        (4) క్రొ.ని. అంతటి కొరకు కోడెక్సై ఇ (E) (ఎనిమిదవ శతాబ్దము)
    d. పాలస్తీనా నుండి ''ససారియన్'' నాల్గవది కాగలుగుటకు అవకాశమున్నది
        (1) ఇది ప్రాథమికంగా మార్కులో మాత్రమే కనిపించింది
        (2) దీనికి $P^{45}$ మరియు డబ్ల్యూ (W) కొన్ని సాక్ష్యాలు

II. ''క్రింది విమర్శ'' లేక ''పాఠ్య విమర్శ'' యొక్క సమస్యలకు సిద్ధాంతాలకు క్లుప్తమైన వివరణ
  A. తేడాలు ఎలా ఏర్పడ్డాయి
    1. అశ్రద్ధ లేక అనుకోకుండ (ఎక్కువ ఏర్పడ్డాయి)
        a. ఎత్తి వ్రాసేటప్పుడు రెండు ఒకే పదాల వేర్వేరు ప్రదేశాలలో ఉన్నప్పుడు ఒక పదానికి బదులు మరొక పదాన్ని ఎన్నుకొని మధ్యలో ఉన్న వాటిని వదిలేయడము (హోమోయోటెల్యూటన్)
            (1) రెండు అక్షరాలు ఉన్న పదము లేక వచనము కంటినుండి జారి పోవడము (హాప్లోగ్రాఫీ)
            (2) గ్రీకు పాఠ్యములోని ఒక వరుసను లేక వచనాన్ని మళ్ళీ వ్రాయడానికి మరిచిపోవడము (డిట్టోగ్రాఫీ)
        b. ఒకరు చెప్పేటప్పుడు సరిగా వినబడక ఒక దానికి బదులు మరొకటి వ్రాయడము (ఇటాసిజమ్). గ్రీకు ఒకే విధముగా పలికే పదాలకే ఇలా తరచుగా జరుగుతాయి.

c. సపూర్వ గ్రీకు పాఠ్యాలకు అధ్యాయాలు లేక వాక్య విభజనలు, కొద్దిగానో లేక అసలే లేని గుర్తులు, పదాల మధ్యన విభజనలు కాని ఉండేవి కావు. విభిన్న అక్షరాలను విభిన్న స్థలాలకె విభజించే అవకాశము ఉంది.

2. మనఃపూర్వకముగా (కావాలని చేసిన)

    a. ఎత్తి వ్రాసిన పాఠ్యము వ్యాకరన పరంగా కొంత మెరుగ్గా ఉండాలని చేసిన మార్పులు
    b. మరొక బైబిలు పరమైన పాఠ్యలతో దృఢపర్చుకోడానికి పాఠ్యభాగములో చేసిన మార్పులు (సమాంతరాల యొక్క సఖ్యత)
    c. రెండు లేక అంతకు మించిన విభిన్న పదాలను కలిపి ఒక పెద్ద పాఠ్యాంశము మార్చడానికి చేసిన మార్పులు (కాన్ఫ్లేషన్)
    d. పాఠ్యభాగములో కనుగొనబడిన సమస్యలను సవరించడానికి చేసిన మార్పులు (చూ 1 కొరింథీ. 11:27 మరియు 1 యోహాను 5:7-8)
    e. చారిత్రకు తగిన విధముగా కొంత జతచేసిన సమాచారము లేక ఒక విలేఖి పాఠ్యభాగానికి అంచులో వ్రాసిన వ్యాఖ్యానాన్ని మరొకరు విలేఖి పాఠ్యభాగములోనికి మార్చి వ్రాయుట (చూ. యోహాను 5:4)

B. పాఠ్య విమర్శ యొక్క ప్రధాన విధి (తేడాలు వచ్చినప్పుడు అసలు పాఠకమును నిర్ణయించుకొనుటకు కొన్ని సతర్క (న్యాయ) మర్గదర్శకాలు)

1. చాలా ఘాటు లేక అసహజమైన పాఠ్యము ఉంటే అదే అసలు పాఠ్యము కావచ్చు
2. చాలా కురచగా ఉన్నది అసలు పాఠ్యము కావచ్చు
3. పాత పాఠ్యము ఎక్కువ భారము ఇవ్వగలదు ఎందుకంటే అసలు దానికి చారిత్రిక సామీప్యత, మిగిలిన అన్ని కూడా సరిసమానముగా ఉంటాయి గనుక
4. భూగోళికంగా వేరై ఉన్న ఎమ్ ఎస్ ఎస్ సహజముగా అసలు పాఠ్యభాగమై ఉంటుంది
5. మత సిద్ధాంత పరంగా బలహీన పాఠ్యాలు, ప్రాముఖ్యముగా 1 యోహాను 5:7-8 లోని త్రిత్వము లాంటి పెద్ద మత సిద్ధాంత తర్కణలకు సంబంధించినవి మార్పుచేయడానికి ఎంచుకోబడ్డాయి.
6. ఇతర తేడాల మూలాలను ఏ పాఠ్యమైతే బాగా వివరించగలిగిందో అది
7. ఈ ఇబ్బంది పెట్టే తేడాలను సరిచేయడానికి సహాయ పడిన రెండు ఉదాహరణలు

    a. జె. హరోల్డ గ్రీన్లీ యొక్క పుస్తకము, *ఇంట్రొడక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్చ్యల్ క్రిటిసిజమ్.* 68 పే: ''ఏ క్రైస్తవ మత సిద్ధాంతము సందేహాస్పదమైన పాఠ్యాన్ని పట్టుకొని ఉండదు; క్రొ.ని. విద్యార్థి తన పాఠ్యాము ఎక్కువ మూర్ఖముగా ఉండకుండా లేక దైవావేశముచే వ్రాయబడిన దానికంటే సిద్ధాంతపరంగా ఎక్కువ బలంగా ఉండకుండా జాగ్రత్త పడాలి.''
    b. గ్రెగ్ గారిసన్ యొక్క *ది బిర్మింగామ్* వార్తలతో బైబిలు లోని ప్రతి పదము దైవావేశితము అంటే నమ్మను అని ఆయన (క్రిస్వెల్) అంటూ ''కనీసము వేలకొలది తర్జుమాదారులచే ఆధునికి సమాజానికి ఇవ్వబడిన ప్రతి పదము అయినా'' అని క్రిస్వెల్ చెప్పాడు. ఆయన అన్నాడు:

        ''పాఠ్య విమర్శలను ఎంతగానో నమ్మేవాడిని నేను. కాబట్టి, మార్కు 16 వ. అధ్యాయము చివరి సగము మతభ్రష్టత: ఇది దైవావేశితము కాదు, ఇది కేవలము పక్వమై ఉంది. . .నీవు ఆనాటి చేతివ్రాత చుట్టలను పోల్చినట్లైతే, మార్కు గ్రంధములో ఇవ్వబడిన ఆలాంటి ముగింపులు లేవు, ఎవరో దీనిని కలిపారు. . .''

ఎస్ బి సి యొక్క కాండాల నిర్ఘోషితులు కూడా యోహాను 5లో ఉన్న యేసు బెతెస్థ కొలెను ఉన్న సంఘటన ''క్రొత్తగా కల్పించి చేర్చినది'' అని ఆరోపించారు. యూదా ఆత్మహత్య (చూ. మత్తయి 27 మరియు అ.కా. 1) లకు కూడా రెండు వైవిద్యమైన తర్కణలను చేశాడు: ''ఆత్మహత్యను చూసే విధానములో తేడా ఉందని, ఒకవేళ ఇది బైబిలులో ఉన్నటైతే దాని గురించి వివరణ ఉండేది. యూదా ఆత్మహత్యను గురించి రెండు సంఘటనలు ఉన్నాయి'' అని క్రిస్వెల్ అంటూ '' పాఠ్య విమర్శ తనకు తానే అద్భుతమైన శాస్త్రము. ఇది ఒకనాటితో తీరేది కాదు, ఇది అధిక ప్రసంగి. ఇది గతి శాస్త్రీయము, కేంద్రీయము. . .'' అని జతచేశాడు.

III. చేతివ్రాత చుట్టల సమస్యలు (పాఠ్య విమర్శ). ఇంకా ఎక్కువగా చదువుకోవడానికి సూచించిన ఆధారాలు

A. ఆర్. హెచ్. హారిసన్ యొక్క *బిబ్లికల్ క్రిటిసిజమ్: హిస్టారికల్ లిటరరీ అండ్ టెక్స్యుల్*

B. బ్రూస్ ఎమ్. మెట్జగర్ యొక్క *ది టెక్స్ట్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్: ఇట్స్ ట్రాన్స్మిషన్, కరెప్షన్ అండ్ రెస్టొరేషన్*

C. జె. హెచ్. గ్రీన్లీ యొక్క *ఇంట్రొడక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్యుల్ క్రిటిసిజమ్*

# అపూర్వపదముల నిఘంటు

**దత్తు స్వీకారము.** ప్రారంభ దినాలలో యేసుకు, దైవత్వానికి ఉన్నసంబంధాన్ని ఇలా చెప్పేవారు. ప్రాముఖ్యముగా యేసు అందరిలాగానే ఒక సామాన్యుడని, అయితే బాప్తిస్మము ద్వారా (చూ. మత్తయి 3:17; మార్కు 1:11) లేక తన పునరుత్థానములో (చూ. రోమా 1:4) దేవుడు ప్రత్యేకముగా తనను దత్తత తీపుకొన్నాడని నొక్కిచెప్పుతంది. యేసు జీవించిన అద్భుత జీవితాన్ని బట్టి ఒక సమయములో (బాప్తిస్మము, పునరుత్థానము) తండ్రి తన "కుమారుడు" గా దత్తత తీసికొన్నాడు (చూ. రోమా 1:4; ఫిలిప్పీ. 2:9). ఇది ప్రారంభ సంఘాల మరియు 8వ శతాబ్దము లోని కొందరి భావము. దేవుడు మానవడు అయ్యేదానికి (చూ. మనుష్యావతారము) బదులు ఇప్పుడు అది తల్లక్రిందులై మానవుడే దేవుడయ్యాడు!

యేసు, కుమారుడైన దేవుడు, సృష్టికన్నా ముందే ఉన్న దైవము, ఒక పొగడబడ్డ లేక శ్రేష్టమైన జీవితానికి ఎలా బహూకరించబడ్డాడో మాటల్లో చెప్పడము కష్టము. ఆయన దేవుడై ఉంటే ఆయన కేంటి ఉత్తమ జీవిత బహుమానము? నిత్యనివాసి మహిమ ఆయన పొంది ఉంటే దానికి మించిన ప్రశంసలు ఎలా ఇవ్వగలము? గ్రహించడానికి ఇది మనకు కష్టమైనా, తండ్రి చిత్తాన్ని పరిపూర్ణముగా నెరవేర్చడానికి ఆయన యేసును ప్రత్యేక విధానములో ఏదో విధంగా ప్రతిష్ఠించాడు.

**అలెగ్జాండ్రియస్ స్కూలు.** ఈ బైబిలు వ్యాఖ్యన విధానము క్రీ.శ. రెండవ శతాబ్దములో ఐగుప్తు లోని అలెగ్జాండ్రియాలో పెంపొందింది. ఇది వ్యాఖ్యానము చేయడానికి ప్రాముఖ్యముగా ప్లాటో అనుచరుడైన ఫిలో సూత్రాలను వాడుకొంది. దీనిని తరచుగా దృష్టాంత పద్ధతి అని పిలిచేవారు. సంఘాలలో ఇది సంస్కరణ జరిగే వరకు అధికారకంగా ఉండేది. ఓరిజన్ మరియు అగస్టిన్ దీని ప్రతిపాదకులుగా ఉండేవారు. మోయిస్ సిల్వా యొక్క *హాజ్ ది చర్చ్ మిస్ రెడ్ ది బైబిల్?* (అకాడమిక్, 1987) చూడుము.

**అలెగ్జాండ్రినస్.** ఐగుప్తులోని అలెగ్జాండ్రియా నుండి వచ్చిన ఐదవ శతాబ్దపు గ్రీకు చేతివ్రాత చుట్టలలో పాతనిబంధన, ఎపోక్రిఫా, క్రొత్తనిబంధనలోని చాలా భాగము ఇమిడి ఉంది. ఈ పూర్తి గ్రీకు క్రొత్తనిబంధన (మత్తయిలో కొన్ని భాగాలు, యోహాను, 2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక తప్ప) మనకు ఉన్న వాటిలో ఒక పెద్ద సాక్ష్యము. "ఎ" హోదా ఇవ్వబడిన ఈ చేతి వ్రాత మరియు "బి" (వాటికనస్) హోదా ఇవ్వబడిన చేతివ్రాతతో ఏకీభవిస్తున్నది. చాలా మంది పండితులు అనేక విషయాలను బట్టి ఇది అసలు చేతివ్రాతేనని ఒప్పుకొంటున్నారు.

**అల్లేగోరి.** ఇది ఒక రకమైన బైబిలు వ్యాఖ్యానము, ఇది ప్రధమంగా అలెగ్జాండ్రియా యూదాతత్వము నుండి అభివృద్ధి చెందింది. ఇది అలెగ్జాండ్రియాలోని ఫిలియో ద్వారా ప్రసిద్ధిచెందింది. దీని ప్రధాన ధ్యేయం ఏమిటంటే, బైబిలు యొక్క చారిత్రాత్మక/లేక సాహిత్య సందర్భాలను విడిచిపెట్టి, ఒకని ఆచారిక లేక మేధస్సు విధానములో లేఖనాలను సంబంధింపచేయాలనే ఆశ. ప్రతి లేఖన పాఠ్యభాగములో ఉన్న కనిపించని లేక ఆధ్యాత్మిక అర్థాలను వెతుకుతుంది. ఇది మత్తయి 13లో యేసు, గలతీ. 4లో పౌలు సత్యాన్ని చెప్పడానికి దృష్టాంతాలను ఉపయోగించారని ఒప్పుకొంటుంది. ఇది వర్గీకరణ విధానాన్నే తప్ప ఖచ్చితమైన దృష్టాంత విధానాలను ప్రయోగించలేదు.

**అనాలిటికల్ లెక్సికాన్.** క్రొత్తనిబంధనలోని ప్రతి గ్రీకు పదాలను ఒకడు గుర్తించడానికి ఉపయోగపడే ఒక రకమైన పరికరము ఇది. గ్రీకు అక్షర క్రమములో ప్రాధమిక నిర్వచనాలు, పదాలు ఉన్న ఒక కుకావ్యము. లోపల ఇవ్వబడిన తర్జుమా కలయికతో ఇది గ్రీకు రాని పాఠక విశ్వాసులకు క్రొత్తనిబంధనలోని గ్రీకు వ్యాకరణ, క్రమబద్ధ నిర్మాణాలను విశ్లేషించుకొనడానికి వీలు కలిగిస్తుంది.

**అనాలజీ ఆఫ్ స్క్రిప్చర్. (లేఖనాల సాదృశ్యము).** బైబిలు మొత్తము దైవావేశితముచే వ్రాయబడింది అని చెప్పడానికి ఉపయోగించే పదము ఇది కనుక ఇది ఒకదానితో మరొకటి విభేదించుకోదు, ఇది ప్రశంశనీయమైనది. ఈ పూర్వభావిత ఉద్ఘాటన బైబిలును వ్యాఖ్యానించడానికి సమాంతర వాక్యభాగాలను ఉపయోగించడానికి ఆధారమైంది.

**ఆంబిగ్యుటి (అస్పష్టత).** రచించినప్పుడు ఏవైనా రెండు, మూడు పదాలకు ఒకే అర్థము వచ్చి ఏది ఖచ్చితమైనదో తెలియనప్పుడు లేక ఒకే సందర్భములో ఒకటి, రెండు విషయాలు సూచింపడినప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. యోహాను ఉద్దేశ్యపూర్వకంగానే ఇలాంటి అస్పష్ట పదాలను వాడినట్లుంది (ద్వంద్వార్థాలు).

**ఆన్థ్రోపోమోర్ఫిక్ (మానవ పరిణామ శాస్త్రము).** "మానవులతో ముడిబడి ఉన్న లక్షణాలు" అని అర్థానిచ్చే ఈ పదము దేవుని గురించి మన మతపరమైన బాషను వివరించడానికి ఉపయోగపడుతుంది. మావవాళి కొరకు ఈ పదము గ్రీకు బాషనుండి వచ్చింది. అంటే దేవుడు మానవుడైనట్లు ఆయన గురించి మనకు మాట్లాడగలము. మానవులకు సంబంధించి ఉన్న భౌతిక, సాంఘిక, మానసిన పదజాలాలతో దేవుడు వివరించబడ్డాడు (చూ. ఆ.కా. 3:8; 1 రాజులు 22:19-23). ఇది కేవలము ఒక ఊహాభావము మాత్రమే. అయినా, మనము ఉపయోగించడానికి మానవ శ్రేణి లేక పదాలు తప్ప మనకు మరొకటి లేదు. కాబట్టి, దేవుని గురించిన మన జ్ఞానము సత్యమైనదైనా, అది పరిమితమే.

**ఆంటియోకయస్ స్కూల్.** (అంతియొకయ పాఠశాల) క్రీ.శ. మూడవ శతాబ్దములో ఈ బైబిలు వ్యాఖ్యాన పద్ధతి సిరియాలోని అంతియోకయలో అభివృద్ధి చెందింది. ఐగుప్తులోని అలెగ్జాండ్రియా వర్గీకరన పద్ధతికి ప్రతిచర్యగా ఇది వచ్చింది. బైబిలు యొక్క చారిత్రిక అర్థాల పైన గురి ఉండడమే దీని ప్రధాన ఆశయం. ఇది బైబిలును ఒక మామూలు, మానవ సాహిత్యములో వ్యాఖ్యానించింది. ఈ పాఠశాల క్రీస్తుకు రెండు స్వభావాలు (నెస్టోరియానిజమ్) ఉన్నాయా లేక ఒక స్వభావము (పూర్తి దేవుడు పూర్తి మానవుడు) కలిగి ఉండినాడా అన్న సంశయ అంశములో నిమగ్నమైపోయింది. ఆ తరువాత ఇది రోమన్ కాథలిక్ సంఘము ద్వారా మత విరోధిగా ముద్రవేయబడి, పర్షియాలో పునర్నిర్మాణము చేయబడింది కానీ ఇది గుర్తింపుకు రాలేదు. దీని ప్రధాన గూఢార్థ వ్యాఖ్యాన సిద్ధాంతాలు ఆ తరువాత సాంప్రదాయ ప్రోటెస్టంట్ సంస్కర్తల సిద్ధాంతాలుగా మారాయి (లూథర్ మరియు కాల్విన్).

**ఆంటిథెటికల్ (విరుద్ధమైన).** హీబ్రూ పద్యబాగములోని వరుసల యొక్క సంబంధాలను గుర్తించడానికి ఉపయోగించే మూడు పదాలలో ఇది ఒకటి. వ్యతిరేకార్థాలు కలిగిన పద్య వరుసలకు ఇది సంబంధించినది (చూ. సామె. 10:1, 15:1).

**అపోకలిప్టిక్ లిటరేచర్ (కాండ సంబంధిత సాహిత్యము).** ఇది ప్రధానముగా, ఇంకా ఏకైక యూదాతత్వ సాహిత్యము. పరదేశీయ శక్తులు యూదులపై దాడి చేసి, ఆక్రమించే సమయములో ఉపయోగించిన అర్థముకాని వ్రాత. ఒక వ్యక్తిగత, విమోచించే దేవుడు ప్రపంచ సంఘటనలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడని, ఆయనకు ఇశ్రాయేలీయుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులు ఉన్నాయని ఇది భావిస్తున్నది. ఈ సాహిత్యము దేవుని ప్రత్యేకమైన కార్యాన్ని బట్టి ఎదులేని విజయము వాగ్దానము చేస్తున్నది.

ఇది ఎక్కువ సాంకేతిక మరియు చపలచిత్తమైన అనేక అర్థము కాని పదాలను కలిగి ఉంది. ఇది తరచూ సత్యాన్ని రంగులు, సంఖ్యలు, దర్శనాలు, కలలు, దేవదూతల మధ్యవర్తిత్వం, రహస్య సాంకేతిక పదాలు ద్వారా తెలియపరిచింది. తరచూ మంచి, చెడుల మద్య ద్వందవాదమును తెలియజేసింది.

ఈ సాహిత్యానికి కొన్ని ఉదాహరణలు: (1) పా.ని.లో, యెహెజ్కేలు (36-48 అధ్యాయాలు), దానియేలు (7-12 అధ్యాయాలు), జకర్యా; (2) క్రొ.ని.లో, మత్తయి 24; మార్కు 13; 2 థెస్సలోనీకయులకు 2వ. అధ్యాయము, ప్రకటన గ్రంధము.

**అపోలిస్ట్ (అపోలొజెటిక్) (అపరాధాలకు క్షమాపణ చెప్పేవాడు).** ఇది గ్రీకు మూలము "న్యాయ ప్రతివాదము" నుండి వచ్చింది. మతసిద్ధాంతాలలో ఇది ఒక ప్రత్యేకమైన క్రమశిక్షణ. ఇది క్రైస్తవ విశ్వాసానికి ఋజువు, యుక్తిసిద్ధమైన వాదప్రతివాదాలను వెతుకుతుంది.

**ఎ ప్రియోరి. (కారణమును బట్టి కార్యమును ఊహించడము).** ఇది ప్రధానముగా "ప్రిసపోజిషన్" (ముందుగానే ఊహించడము)నకు పర్యాయపదము. ఇది ముందుగానే సత్యమని ఊహించి అంగీకరించబడిన నిర్వచనాలు, సిద్ధాంతాలు లేక స్థాయిలకు కారణాలను కలుపుకొంటుంది. పరీక్షించకనే లేక పరిశీలించకనే అమోదింపబడుతుంది.

**అరియానిజమ్ (క్రైస్తవులలోని ఒక మతతత్వము).**అరియస్. మూడవ మరియు నాల్గవ శతాబ్ధ ప్రారంభములో ఐగుప్తులోని అలెగ్జాండ్రియాలోని సంఘము యొక్క ప్రెస్బైటర్ (ఫాదర్). యేసు సృష్టికి ముందే ఉన్నాడు గాని దైవము కాదు (తండ్రిలాంటి తత్వము గల వాడు కాదు). అని చెప్పాడు. బహుశా అలా చెప్పడానికి సామెతలు 8:22-31 వచనాలను అనుసరించ ఉండే అవకాశము కలదు. ఆయన అలెగ్జాండ్రియా యొక్క బిషప్పు చేత సవాలు చేయబడ్డాడు. ఈ బిషప్పు ప్రారంభించిన (క్రీ.శ. 318)లో తర్కము చాలా సంవత్సరాలు నిలిచిపోయింది. అరియనిజమ్ తూర్పు సంఘాలలో ఒక అధికారిక తెగగా మారిపోయింది. క్రీ.శ. 325లో నికియా కౌన్సిల్ అరియస్ ను ఖండించి కుమారునికి పూర్తి సమానత్వము, పూర్తి దైవత్వము అపాదించింది.

**అరిస్టాటిల్.** పురాతన గ్రీసులో ఉండిన తత్వవేత్తలలో ఈయన ఒకడు. ఆయన ప్లాటో యొక్క శిష్యుడు, అలెగ్జాండర్ చక్రవర్తి యొక్క గురువు. ఆయన ప్రభావము, ఈ రోజు కూడా అనేక ప్రాంతాల ఆధునిక అధ్యాయనములలోకి వ్యాపించింది. దీనికి కారణము ఆయన పరిశీలన, వర్గీకరణల ద్వారా జ్ఞానాన్ని అభ్యసించడమే. శాస్త్రీయ పద్ధతులలో ఇది ఒక సిద్ధాంతము.

**ఆటోగ్రాఫ్స్ (స్వహస్తాక్షరము).** బైబిలు యొక్క అసలు ప్రతులకు ఈ పేరు ఇవ్వబడింది. ఈ అసలు, చేతివ్రాతలు అన్నీ పోయినాయి. కేవలము వాటి చూసివ్రాతలు, వాటి చూసివ్రాతలు మాత్రమే మిగిలాయి. అనేక హీబ్రూ మరియు గ్రీకు చేతివ్రాతల పాఠ్యాంశాలు మరియు పురాతన భాషాంతరాల తేడాలకు ఇదే అధారము.

**బెజయే.** క్రీ.శ. ఆరవ శతాబ్ధము యొక్క గ్రీకు మరియు లాటన్ చేతివ్రాత ఇది. దీనికి "డి" హోదా ఇవ్వబడింది. ఇందులో సువార్తలు, అపోస్తుల కార్యాలు, కొన్ని మామూలు పత్రికలు ఉన్నాయి. ఇది లేఖరుల పలురకాల కూర్పులు కలిగి ఉన్నట్లు చిత్రీకరించబడింది. ఇది కంగ్ జేమ్స్ వర్షన్ కు ముందు ఉండిన ప్రధాన గ్రీకు చేతివ్రాత పరంపరైన "టెక్టస్ రెసెప్టస్" నిర్మాణానికి ఆధారమైంది.

**బయాస్ (పక్షము).** ఒక అంశము లేక కోణము వైపుగా ఉన్న ఒక బలమైన నిర్ధారణ లేక ఇష్టమును వివరించడానికి ఉపయోగించే పదము ఇది. ఒక ప్రత్యేక అంశాన్ని లేక దృష్టికోణాన్ని గురించి ఉన్న మనస్తత్వాన్ని నిస్పక్షపాతముగా ఉండలేక పోవడము. ఇది ఒక దురభిమానము కలిగిన స్థితి.

**బిబ్లికల్ అథారిటి (బైబిలుపరమైన అధికారము).** ఈ పదము ఎంతో ఒక ప్రత్యేక విధానములో వాడబడింది. అసలు గ్రంధకర్త తన కాలములో ఏమి చెప్పాలనుకొన్నాడు, ఆ సత్యాన్ని మన కాలములో ఎలా అన్వర్తించుకొంటున్నాము అనే విషయాన్ని అర్థము చేసికొనేట్లు ఈ పదము నిర్వచింపబడింది. మనకున్న ఒకేఒక అధికారిక మార్గదర్శి బైబిలు ఒక్కటే అని చూడడముగా బైబ్లికల్ అథారిటీ

నిర్వచించబడింది.  అయినా ప్రస్తుత, అక్రమ వ్యాఖ్యాన పరిస్థితులలో ఈ అంశాన్ని చారిత్రక-వ్యాకరణ సిద్ధాంత పద్ధతిలో వ్యాఖ్యానించబడినట్లు దీనిని నేను బైబిలుకే పరిమితము చేస్తున్నాను.

**కెనోస్ (సూత్రము).** వ్రాతలు ఏవైతే ప్రత్యేకించి దైవావేశితము అని విశ్వసిస్తామో దానిని వివరించడానికి ఈ పదము వాడబడింది.  ఇది పాత మరియు క్రొత్తనిబందన, రెండింటి లేఖనాలకు వాడబడింది.

**క్రైస్టోసెంట్రిక్.** యేసు కేంద్రీయతను వివరించడానికి ఈ పదము ఉపయోగపడింది.  యేసు బైబిలంతటికి ప్రభువు అనే విధానములో నేను ఈ పదము వాడాను.  పాతనిబంధన అతని వైపు చూపింది, ఆయనే దాన్ని గమ్యము యొక్క నెరవేర్పు (చూ. మత్తయి 5:17-48).

**కామెంటరీ (వ్యాఖ్యానము).** ఇది ప్రత్యేకించబడ్డ ఒక రకమైన పరిశోధన పుస్తకము.  ఇది ఒక బైబిలు పుస్తకము యొక్కసాధారణ సాహిత్య నేపధ్యాన్ని ఇస్తుంది.  ఆ తరువాత పుస్తకములోని ప్రతి భాగము యొక్క అర్ధాన్ని వివరించడానికి ప్రయత్నిస్తుంది.  ఈ పుస్తకము సహాయపడుతుంది కానీ ఒకడు తన సొంత ప్రాధమిక అధ్యయనము చేసిన తరువాతే దీనిని వాడుకోవాలి.  వ్యాఖ్యాతల వ్యాఖ్యానాలను విమర్శించకుండా ఎప్పటికి స్వీకరించకూడదు.  వివిధ రకాల మత సిద్ధాంతాల దృష్టిల నుండి చాలా వ్యాఖ్యానాలను పోల్చిచూడము మామూలుగా సహాయపడగలదు.

**కాన్కర్డెన్స్ (అక్షర క్రమంగా ఉండే సూచి).** బైబిలు అధ్యయనానికి ఇది ఒక రకమైన పరిశోధక పనిముట్టు. ఇది పాత మరియు క్రొత్తనిబంధనలో వచ్చిన ప్రతి పదాన్ని పట్టిక చేసింది.  ఇది అనేక రకాలుగా ఉపయోగపడుతుంది: (1) ఏదైన ఒక ప్రత్యేక ఇంగ్లీషు పదము వెనుక ఉన్న హీబ్రూ లేక గ్రీకు పదాలను నిర్ణయించడానికి, (2) ఒకే రకమైన గ్రీకు లేక హీబ్రూ పదము ఉపయోగించినప్పుడు వాక్యభాగాన్ని పోల్చుకోవడానికి; (3) విభిన్న గ్రీకు లేక హీబ్రూ పదాలకు ఒకే ఇంగ్లీషు పదము వాడినట్లు చూపడానికి; (4) కొన్ని పుస్తకాలలో లేక గ్రంధకర్తలు విరివిగా వాడిన పదాలను చూపడానికి; (5) బైబిలులో ఒక వాక్యభాగాన్ని ఒకనికి సహాయపడడానికి (చూ. వాల్టర్ క్లార్క్ వ్రాసిన *హౌ టు యూజ్ న్యూ టెస్టమెంట్ గ్రీక్ స్టడీ ఎయిడ్స్*, 54-55 పేజీలు).

**డెడ్ సీ స్క్రోల్స్ (మృతసముద్ర చుట్టలు)** 1947లో మృతసముద్ర సమీపములో కనుగొనబడిన హీబ్రూ మరియు అరామిక్ లో వ్రాయబడిన పురాతన పాఠ్యాంశాల వరుసశ్రేణిలను ఇది సూచిస్తున్నది.  మొదటి శతాబ్దపు యూదాతత్వ మతపరమైన లైబ్రరీకి సంబంధించినవి. 60వ. సంవత్స సమయాలలో రోమీయుల ఆక్రమణ, జెలెట్ యుద్ధాల ఒత్తిడి ఉన్నపుడు ఈ చుట్టలను సీలు వేసిన మట్టి కుండలలో పెట్టి గహలలో లేక గుంతలలో పెట్టేటట్లు చేసింది.  అవి పాలస్తీన మొదటి శతాబ్ద చరిత్రలను మనము అర్ధము చేసికొనుటకు దోహదపడ్డాయి. అలాగే అవి క్రీ.పూ. యుగ పూర్వ మందుండిన మోషే పాఠ్యాంశాన్ని స్పష్టంగా నిర్ధారించుకొనుటకు సహాయపడ్డాయి. అవి "డి యస్ యస్" అని క్లుప్త హోదాను పొందాయి.

**డిడక్టివ్.** ఇది తర్కము లేక యుక్తి పద్దతి.  దీని వలన సాధారణ సిద్ధాంతాల నుండి కారణముల ద్వారా ప్రత్యేక అన్వర్తింపులకు దాటవచ్చు. దీనికి వ్యతిరేకము అనుమేయ తర్కము.  ఇది గుర్తించిన ప్రత్యేకతలను ఒక సాధారణ ముగింపు (సూత్రాలు) నకు తీసికొని వెళ్ళుతుంది. శాస్త్రీయ పద్దతిని ఇది ప్రతిబింబిస్తున్నది.

**డయలెక్టికల్ (భాషాసంబంధమైన).** ఇది ఒక తార్కిక పద్ధతి.  ఇక్కడ రెండు వ్యతిరేక పదాలు వాడడము వలన ఉద్రిక్తత నెలకొంటుంది. అందువలన ఆలోచించి రెండింటికి మధ్యస్త సమాధానాన్ని అలోచించవలసి వస్తుంది.  చాలా బైబిలు సిద్ధాంతాలు ఇలాంటి వ్యతిరేక

పదాలను కలిగి ఉన్నాయి, ఎన్నుకొనబడడము - సర్వ స్వతంత్ర్యము; భద్రత – నిలకడ; విశ్వాసము – కార్యము; నిర్ణయము – శిష్యరికము; క్రైస్తవ స్వేచ్ఛ – క్రైస్తవ బాధ్యత.

**డయాస్పోర (వలసపోయిన జాతిని గురించిన అధ్యయనము).** ఇది పాలస్తీన యూదులు వాడే సాంకేతిక పదము. ఇది వాగ్దాన భూమి నుండి దూరముగా, బయట నివసిస్తున్న ఇతర యూదులను గురించి చెప్పేటప్పుడు ఈ పదాన్ని వాడుతారు.

**డైనామిక్ ఈక్వలెంట్.** ఇది బైబిలు తర్జుమా యొక్క సూత్రము. బైబిలు తర్జుమా "పదముకు పదము" నుండి ఒక అవిభవిక్తత సమాచారముగా చూడాలి. ఇక్కడ ప్రతి హీబ్రూ లేక గ్రీకు పదానికి ఒక ఇంగ్లీషు పదము ఇవ్వబడింది. ఇలా "పదబంధము" చేసి అసలు పదాలకు లేక వాక్యాలకు ప్రాముఖ్యతనివ్వకుండా ఆలోచనను తర్జుమా చేయబడింది. ఈ రెండు సూత్రాల మధ్యలో "ది డైనామిక్ ఈక్వలెంట్" తీసికొనబడింది. ఇక్కడ అసలు పాఠ్యభాగాన్ని ప్రాముఖ్యముగా తీసికొని, దానిని ఆధునిక వ్యాకరణ మరియు జాతీయ రూపాలలో తర్జుమా చేయబడుతుంది. ఈ విభిన్న తర్జుమాల సూత్రాలను గురించిన ఒక మంచి తర్కము ఫీ మరియు స్టువర్ట్ వ్రాసిన "*హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్,* 35 పేజీలో కనుగొనగలము. అలాగే రాబర్టు బ్రచ్చర్స్ యొక్క టి ఇ వి పరిచయ భాగములో కూడా ఇది ఉంది.

ఎక్లెక్టిక్ (విమర్శచేసే). పాఠ్యాంశాల విమర్శకు సంబంధించి ఈ పదాన్ని వాడబడింది. అసలు వ్రాత ప్రతులను గ్రహించడానికి గ్రీకు చేతివ్రాతలలో చదవడానికి అంశాలను ఎన్నుకొనే ప్రక్రియను ఇది సూచిస్తున్నది. అసలు దానిని పొందడానికి ఒక తరగతికి సంబంధించిన గ్రీకు చేతివ్రాతల దృష్టిని ఇది నిరాకరిస్తుంది.

**ఇసెజెసిస్.** ఇది వ్యాఖ్యానానికి వ్యతిరేక పదము. ఒకవేళ అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యానికి వ్యాఖ్యానము "తప్పుదారి" అయితే ఈ పదము ఒక విభిన్న అలోచనను లేక అభిప్రాయాన్ని "లోనికి నడిపించడము" అని ఈ పదము సూచిస్తుంది.

**ఇటిమోలజీ (శబ్దలక్షణము).** ఒక పదము యొక్క అసలు అర్థాన్ని గ్రహించుటకు పదాల అధ్యయాన్ని ఇది సూచిస్తుంది. పద మూలక అర్థము నుండి ప్రత్యేక ఉపయోగాలను సుళువుగా గుర్తించవచ్చు. వ్యాఖ్యానములో ఒక పదము యొక్క ప్రతిపదార్థాలు పైన తప్ప ఇటిమోలజీ ప్రధాన గురి కాదు,

**ఇక్సెజెసిస్ (వ్యాఖ్యానము).** ఒక విశేషమైన వాక్యాన్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో ఇది ఒక సాంకేతిక పదము. అసలు గ్రంథకర్త యొక్క ఉద్ధేశ్యాన్ని చారిత్రిక, సాహిత్య, ప్రతిపదార్థాల వెలుగులో అర్థముచేసికొనడానికి "నడిపించుట" (పాఠ్యభాగము) అనే అర్థాన్ని ఇది ఇస్తున్నది.

**జన్రే (సాహిత్య రకాలు).** ఇది విభిన్న రకాల సాహిత్యాలను తెలిపే ఒక ఫ్రెంచి పదము. ఈ పదము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఒకే లక్షణాలు ఉన్న సాహిత్య రూపకాల భాగాలను వర్గాకరించడము: చారిత్రిక వృత్తాంతము, పద్యాలు, సామెతలు, కాండ సంబంధితము మరియు ధర్మశాస్త్ర ఏర్పాటు.

**నోస్టిజమ్ (జ్ఞాన సంబంధమైన). మత భ్రష్టతకు సంబంధించిన మన జ్ఞానములోని ఎక్కువ భాగము** రెండవ శతాబ్దములోని ఈ నోస్టిక్ వ్రాతల ద్వారా వచ్చింది. అయినా, ఈ ఆలోచనలు మొదటి శతాబ్దములోనే ప్రారంభమైనాయి (అంతకంటే ముందే).

కొంతమంది చెప్పిన ప్రకారము రెండవ శతాబ్దములోని వాలంటియన్ మరియు సెరింథియన్ యోగవాద సిద్ధాంతాలు: (1) కాయము మరియు ఆత్మ పరస్పర-నిత్యాలు (ఒక తర్కభేద ద్వంద్వవాదము). కాయము చెడ్డది, ఆత్మ మంచిది. ఆత్మ అయిన దేవుడు చెడ్డదైన కాయమును ఒక తీరుకు ప్రత్యక్షముగా పాల్గొని తీసికొని రాలేడు; (2) దేవునికి, కాయానికి మధ్య ప్రసరణలు

(ఈయన్స్ లేక దైవదూత స్థాయిలు) ఉన్నాయి. పాతనిబంధన యొక్క యెహోవా కడవరి మరియు అన్నిటి తరువాత ఉన్న దేవుడు. ఈయనే విశ్వాన్ని (కాస్మోస్) నిర్మించాడు; (3) యెహోవా వలె యేసు కూడా ఒక ప్రసరణ, అయితే ప్రమాణ స్థాయిలో అధికుడు, సత్య దేవునికి సమీపస్తుడు. కొందరు ఆయనను అత్యంత హెచ్చు స్థాయిలో ఉంచారు గాని ఆయన దేవుని కంటే తక్కువ వాడు, ఖచ్చితంగా మానవ అవతారము కాదు (చూ. యోహాను 1:14). కాయము చెడ్డది కనుక, కాయాన్ని ధరించి యేసు దైవత్వంలో ఉండలేడు. మానవునిలాగా ఆయన కనిపించాడు అయితే నిజానికి ఆయన ఒక ఆత్మ (చూ. I యోహాను 1:1-3; 4:1-6); (4) యేసు నందు విశ్వాసము ఉంచడము ప్లస్ ప్రత్యేక జ్ఞానము ద్వారా రక్షణ పొందవచ్చు. ఈ జ్ఞానము ప్రత్యేకించ బడిన కొంత మందికి మాత్రమే తెలియబడింది. పరలోకపు మండలాల ద్వారా వెళ్ళడానికి ఈ జ్ఞానము (పాస్ వోర్డ్స్) అవసరము. దేవుని చేరుకోవడానికి యూదాతత్వశాస్త్రము కూడా అవసరము.

యోగవాద అబద్ధ బోధకులు రెండు వ్యతిరేక నైతిక పద్ధతు ఉన్నాయని వాదించారు: (1) కొంతమంది అభిప్రాయము ప్రకారము జీవన శైలికి, రక్షణకు సంబంధమే లేదు. రక్షణ మరియు ఆధ్యాత్మికత రెండు కూడా దేవదూతల గణము (యీయన్స్) మరియు రహస్య జ్ఞానము (పాస్ వోర్డ్స్)తో చుట్టబడి ఉంటాయని వారి ఉద్దేశ్యము; లేక (2) మరి కొంతమంది ఉద్దేశ్యములో రక్షణ పొందటానికి జీవన శైలి కీలకము. నిజమైన ఆత్మస్వరూపమునకు సన్యాసిక జీవన శైలే ఒక ఋజువు అని ఉద్ఘాటించారు.

**హెర్మెనెటిక్స్ (అధికార పత్రార అర్థాన్ని వివరించే).** వ్యాఖ్యానము నడిపించే సూత్రాలకు ఇది ఒక సాంకేతిక పదము. ఇది ఉంచబడిని విశేషమైన మార్గదర్శకాలు మరియు ఒక కళ/తలాంతు రెండూ అయి ఉంది. బైబిలుపరంగా, లేక పరిశుద్ధత పరంగా, హెర్మెనెటిక్స్ సహజంగా రెండు వర్గాలుగా విభజింపబడింది: సాధారణ సిద్ధాంతాలు మరియు ప్రత్యేక సిద్ధాంతాలు. బైబిలులో ఉన్న విభిన్న రకాల సాహిత్యాలకు ఇది సంబంధించి ఉన్నాయి. ప్రతి విభిన్న రకము (సాహిత్యరకము)కు దాని సొంత మార్గదర్శకాలు కలిగి ఉంది అయితే వ్యాఖ్యానానికి కొన్ని సాధారణ ఊహలను, పద్ధతులను కూడా అందిస్తుంది.

**హైయర్ క్రిటిసిజమ్ (ఉన్నత విమర్శ).** బైబిలు పరమైన వ్యాఖ్యానానికి ఇది ఒక పద్ధతి. ఇది ఒక ప్రత్యేకమైన బైబిలు పుస్తకము యొక్క చారిత్రిక వాతావరణము మరియు నిర్మాణము మీద గురి ఉంచుతుంది.

**ఇడియమ్ (జాతీయము).** ఈ పదము విభిన్న ఆచారాలలో ఉన్న వచనాలకు ఉపయోగించబడింది. వ్యక్తిగత పదాల సాధారణ అర్థాలతో సంబంధము లేకుడా ఇవి ఒక ప్రత్యేక అర్థానిస్తాయి. కొన్ని ఆధునిక ఉదాహరణలు: "అది భయంకరమైన మంచిది" లేక "నన్ను చంపేయి". బైబిలులో కూడా ఇలాంటి వచనాలు ఉన్నాయి.

**ఇల్యూమినేషన్ (వెలుగు).** దేవుడు మానవులతో మాట్లాడాడు అని చెప్పడానికి ఈ పేరు ఇవ్వబడింది. సహజముగా ఈ భావాన్ని మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము –మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్థము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**ఇండక్టివ్ (అనుమేయమైన).** ఇది ఒక తర్కము లేక ఆలోచన పద్ధతి. విభాగాలన్నిటి నుండి ఒక ముగింపు భావానికి రావడాన్ని ఇది సూచిస్తుంది. ఇది ఆధునిక శాస్త్రములో అశాస్త్రీయ విధానము. ప్రధానముగా ఇది అరిస్టాటిల్ ను అనుసరిస్తుంది.

**ఇంటర్ లైనర్.** ఇది ఒక రకమైన పరిశోధక ఉపకరణము. దీని ద్వారా బైబిలు పరమైన బాషను చదివి, అర్ధము చేసికొనలేని వారు, వాటి అర్థాలను, నిర్మాణాలను ఆలోచింప గలరు. అసలు బైబిలు బాష క్రిందనే పదానికి పదము స్థాయిలో ఇంగ్రీషు తర్జుమా ఉంచుతుంది. ఈ ఉపకరణము, "విభజింపబడిని పదకోశము" కలిగి ఉంటుంది. ఇది హీబ్రూ, గ్రీకు బాషలకు నిర్మాణాలు మరియు ప్రధాన నిర్వచనాలను ఇస్తుంది.

**ఇన్స్పిరేషన్ (దైవావేశితము).** దేవుడు తన ప్రకటనను ఖండతముగా, స్పష్టముగా మానవుల కొరకు బైబిలు గ్రంధకర్తలను నడిపించి నమోదు చేయడానికి ఆయన మాట్లాడిన విధానమిది. పూర్తి భావము మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము –మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్ధము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**లీగలిజమ్ (శాస్త్రీయత).** నిబంధనలు లేక ఆచారాలను అధికంగా చిత్రీకరించి ఉద్ఘాటించే ప్రవర్తన ఇది. దేవుని చేత అంగీకారము పొందే ఉద్దేశ్యముతో మానవ నియమాల ప్రదర్శలపై ఆధారపడుటను ఇది సూచిస్తుంది. సంబంధాలను తగ్గించి, ప్రదర్శనలను పైకెత్తుతుంది. పరిశుద్ధ దేవునికి మరియు పాపులైన మానవులకు ఒడంబడిక సంబంధాలలో రెండూ విధానాలు ముఖ్యమే.

**లిటరల్ (మాటకు మాటగా ఉండే).** పాఠ్యభాగాల-కేంద్రీయత మరియు అంతియోక నుండి వచ్చిన అదికారపత్రాల అర్థాన్ని వివరించి చెప్పే చారిత్రాత్మక పద్ధతికి ఇది మరొక పేరు. అంటే వ్యాఖ్యానము ఉపమానాల భాషతో ఉన్నప్పటికి, మానవ భాషలో సర్వసాధారణముగా, అందరికి తెలిసిన అర్థాలతో ఉండాలని దీని అర్థము.

**లిటరరీ జన్రే (సాహిత్య రకాలు).** పద్యకావ్యము లేక చారిత్రిక వృత్తాంతము లాంటి మానవ సంభాషణలో ఉన్న వివిధ రూపకాలను ఇది సూచిస్తున్నది. ప్రతి సాహిత్య రకానికి అధికార పత్రాలను వివరించుటలో వారి వారి సొంత పద్ధతులు ఉంటాయి. దానితో పాటు ప్రతి వ్రాయబడిన సాహిత్యానికి సాధారణ సూత్రాలు కూడా ఇవి కలిగి ఉంటాయి.

లిటరరీ యూనిట్ (సాహిత్య భాగము). బైబిలు పుస్తకములో ప్రధాన ఆలోచన విభాగాలను ఇది సూచిస్తుంది. ఈ ఆలోచన భావాలను వాక్యాలుగా, పేరాగ్రాఫ్లుగా లేక అధ్యాయాలుగా చేసికొనవచ్చు. ఇది ముఖ్య అంశముతో కలిసిన ఒక స్వయం-సమృద్ధి బాగము.

**లోయర్ క్రిటిసిజమ్ (దిగువ విమర్శ).** "పాఠ్యాంశ విమర్శ" చూడుము.

**మాన్యుస్క్రిప్ట్ (చేతవాత).** ఈ పదము గ్రీకు క్రొత్తనిబంధన యొక్క విభిన్న కాపీలకు సంబంధించినది. సహజముగా అవి విభిన్న రకాలుగా ఈ క్రింది వాటిని బట్టి విభజింపబడ్డాయి (1) ఏ పదార్థము మీద అవి వ్రాయబడ్డాయి (పత్రాలు, చర్మము), లేక (2) వ్రాసిన నిర్మాణ పద్ధతి (అన్ని పెద్ద అక్షరాలు లేక కలిపివ్రాత). ఇది "ఎమ్ ఎస్" (ఏకవచనము) లేక ఎమ్ ఎస్ ఎస్ (బహువచనము) లతో పొట్టి (అబ్రివేషన్) చేయబడింది.

**మాసోరెటిక్ టెక్స్ట్.** ఇది తొమ్మిదవ శతాబ్దములోని పాతనిబంధన హీబ్రూ చేతివ్రాతలను సూచించుచున్నది. దీనిని యూదా పండితులు తరతరాలుగా వ్రాశారు. ఇందులో అచ్చుల పాయింట్లు, ఇతర పాఠ్య నోట్స్ ఉన్నాయి. మన ఇంగ్లీషు పాతనిబంధనకు ప్రధాన పాఠ్యాన్ని

ఇది రూపొందించింది. హీబ్రూ ఎమ్ ఎస్ ఎస్ చేత దీని అంశము చారిత్రాత్మకంగా, ముఖ్యముగా మృతసముద్రము నుండి బయటపడిన యెషయా రూఢిచేయబడింది. ఇది "ఎమ్ టి" గా అబ్రివేట్ (పొట్టి) చేయబడింది.

**మెటోనిమి (ఉత్ప్రేక్ష).** ఇది ఒక అలంకారము. ఒక దానిలో కలిసి ఉన్న పదార్థము లేక విషయమును బట్టి దానికి పేరు పెట్టడము. ఉదహరణగా "పాత్ర మరుగుతూ ఉన్నది" నిజానికి దీని అర్థము "పాత్రలోని నీరు మరుగతూ ఉన్నది" అని.

**మురటోరియస్ ఫ్రాగ్మెన్ట్స్.** ఇది క్రొత్తనిబంధన యొక్క నియమానుగుణ పుస్తకముల జాబితా. క్రీ.శ. 200 సంవత్సరాలకు ముందు ఇది రోములో వ్రాయబడింది. ప్రొటెస్టంట్ల క్రొ.ని.లో ఉన్నట్లే ఇది ఇరవై ఏడు పుస్తకాలను ఇచ్చింది. ఇది నాల్గవ శతాబ్దములోని ప్రధాన సంఘ కౌన్సిల్ కంటే ముందు రోమా సామ్రాజ్యములోని విభిన్న ప్రాంతాలలో ఉండిన విభిన్న సంఘాలు "క్రియాశీకము"గా దీనిని సమకూర్చుకొని ఉండినట్లు స్పష్టముగా ఇది తెలియజేస్తున్నది.

**నాచురల్ రెవెలేషన్ (సహజ బయలుపాటు).** మానవుని దేవుని స్వయం-రహస్యబయలుపాటు వర్గాలలో ఇది ఒకటి. ఇందులో సహజ క్రమము (రోమా 1:19-20) మరియు నీతి మనస్సాక్షి (రోమా 2:14-15) కలిసి ఉంది. ఇది కీర్త. 19:1-6 మరియు రోమా 1-2 లను మాట్లాడింది. ఇది బైబిలులోని దేవుని ప్రత్యేక స్వయం-రహస్య ప్రకటన అయిన ప్రత్యేక బయలుపాటు మరియు నజరేయుడైన యేసులో ఉన్న ఉన్నత్తానికి విభిన్నమైనది.

ఈ మత సిద్ధాంత వర్గము క్రైస్తవ శాస్త్రవేతల "పాతభూమి" సత్యాగ్రహము చేత తిరిగి ఉద్ఘాటించబడింది (ఉ.దా., హ్యూగ్ రోస్ వ్రాతలు). వారు ఈ వర్గాన్ని సత్యమంతా దేవుని సత్యమే అని ఉద్ఘాటించడానికి ఉపయోగిస్తారు. దేవుని గురించి జ్ఞానానికి ప్రకృతి ఒక తెరిచిన తలుపు. ఇది ప్రత్యేక బయలుపాటుకు (బైబిలు) భిన్నమైనది. ప్రకృతి క్రమాన్ని ఆధునికి శాస్త్రము పరిశోధన చేయడానికి స్వేచ్ఛ కలిగించింది. నా అభిప్రాయములో ఆధునిక శాస్త్రీయ ప్రాశ్చాత్య ప్రపంచానికి సాక్ష్యమివ్వడానికి ఇది ఒక అద్భుత అవకాశము.

**నెస్టోరియానిజమ్.** ఐదవ శతాబ్దములో నెస్టోరియస్ కాన్స్టంటినోపోల్ కు చక్రవర్తిగా ఉండేవాడు. ఆయన సిరియాలోని అంతికయొపయలో శిక్షణ పొంది, యేసుకు రెండు స్వభావములు ఉన్నాయని, ఒకటి పూర్తి మానవుడు మరొకటి పూర్తి దైవమని ఉద్ఘాటించాడు. ఈ దృక్పధము అలెగ్జాండ్రియ దృక్పధమైన సాంప్రదాయ స్వభావ కోణము నుండి వేరుచేసింది. నెస్టోరియస్ యొక్క ముఖ్య పట్టింపు మరియకు ఇచ్చిన పేరు "దేవుని తల్లి" అన్న దాని గురించి. నెస్టోరియస్ అలెగ్జాండ్రియ వాడైన సిరిల్ చేత వ్యతిరేకించబడ్డాడు. అంతియొకయ చారిత్రిక-వ్యాకరణ-పాఠ్యాంశాల బైబిలు వ్యాఖ్యానముకు ముఖ్యపట్టణము కాగా, అలెగ్జాండ్రియ నాలుగింతల (రూపకముగా ఉండే) వ్యాఖ్యాన పాఠశాలకు ముఖ్య పట్టణము. నెటోరియస్ టేకుగా ఆఫీసు నుండి తొలగించబడి, బహిష్కరించబడ్డాడు.

**ఒరిజన్ ఆథర్ (అసలు గ్రంధకర్త).** ఇది లేఖనముల మొదటి గ్రంధకర్త/రచయితను సూచిస్తున్నది.

**పెపైరి (పత్రము).** ఐగుప్తు నుండి తీసికొని రాబడిన వ్రాయడానిక ఒక రకమైన మూల వస్తువు. ఇది నది రెల్లుల నుండి తయారు చేయబడింది. మన గ్రీకు క్రొత్తనిబంధన పురాతన కాపీలు దీన మీదనే వ్రాయబడినది.

**పారలల్ పాసేజస్ (సమాంతర వ్యాక్యభాగాలు)** బైబిలు మొత్తము దేవుని చేత ఇవ్వబడిందని చెప్పడానకి అవి అంశము యొక్క భాగాలు, కాబట్టి బైబిలు తనకు తానే మంచి వ్యాఖ్యానకుడు, అందులోని సత్య విబేధాలను కూడా అదే సరిచేసికొంటుంది. ఒకడు అస్పష్టమైన

లేక విశదముకాని వ్యాక్యభాగాలను వ్యాఖ్యానించడానికి ఇదే సహాయపడుతుంది. అదేవిధంగా అది ఇవ్వబడిన అంశానికి సంబంధించిన స్పష్టమైన వాక్యభాగాన్ని, అలాగే ఇవ్వబడిన అంశానికి లేఖనాల దృష్టిని కూడా ఇస్తుంది.

**పేరాఫ్రేజ్ (అభిప్రాయ వివరణము).** బైబిలు తర్జుమా యొక్క సిద్ధాంతానికి ఇవ్వబడిన పేరు ఇది. బైబిలు తర్జుమా "పదముకు పదము" నుండి ఒక అవిభవిక్తత సమాచారముగా చూడాలి. ఇక్కడ ప్రతి హీబ్రూ లేక గ్రీకు పదానికి ఒక ఇంగ్లీషు పదము ఇవ్వబడింది. ఇలా "అభిప్రాయ వివరణము" చేసి అసలు పదాలకు లేక వాక్యాలకు ప్రాముఖ్యతనివ్వకుండా ఆలోచనను తర్జుమా చేయబడింది. ఈ రెండు సూత్రాల మధ్యలో "ది డైనామిక్ ఈక్వలెంట్" తీసికొనబడింది. ఇక్కడ అసలు పాఠ్యభాగాన్ని ప్రాముఖ్యముగా తీసికొని, దానిని ఆధునిక వ్యాకరణ మరియు జాతీయ రూపాలలో తర్జుమా చేయబడుతుంది. ఈ విభిన్న తర్జుమాల సూత్రాలను గురించిన ఒక మంచి తర్కము ఫీ మరియు స్టువర్ట్ వ్రాసిన "*హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్,* 35 పేజీలో కనుగొనగలము.

**పేరాగ్రాఫ్.** గద్యభాగములో ఇది ఒక ప్రధాన వ్యాఖ్యాన సాహిత్య భాగము. ఇది ఒక మధ్యస్థమైన ఆలోచన, దాని కొనసాగింపు ఉంటుంది. మనము ఈ ప్రధాన ఉద్ఘాటనలో నిలిచి ఉంటే, చిన్న వాటికి ప్రాముఖ్యతను ఇవ్వము లేక అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యాని పోగొట్టుకొనము.

**పారాచియాలిజమ్ (సంకుచిత్వము).** ఇది ఒక ప్రాంతీయ మతసిద్ధాంత/ఆచార నిర్మాణానిక కట్టుబడిన పక్షపాత ధోరణికి సంబంధించినది. బైబిలుపరమైన సత్యాన్ని లేక దాని అన్వయింపునకు అవసరమైన సహజ ఆచారాలను ఇది గుర్తించలేదు.

**పేరడాక్స్ (అసంబంధితము).** చూడాడానికి సత్యాలు ఒకదానితో ఒకటి పరస్పరము విభేదించుకొంటున్నట్లు కనిపించినా, అవి ఒకదానితో ఒకటి ఒత్తిడిగా ఉన్నా, రెండూ కూడా సత్యాలే అయిఉన్నవాటిని ఇది సూచిస్తుంది. చాలా బైబిలు సత్యాలు వైరుధ్య జతులుగా (లేక తార్కికముగా) ప్రదర్శించబడ్డాయి. బైబిలు సత్యాలు వేరు వేరుగా ఉన్న నక్షత్రాలు కావు, ఒక్కటిగా సమకూడి రూపొందించబడి ఉన్న నక్షత్రమండలము.

**ప్లాటో.** ఆయన పురాతన గ్రీసు పండితులలో ఒకడు. ఆయన వేదాంతము, అలెగ్జాండ్రియ, ఐగుప్తు, ఆ తరువాత అగస్టిన్ ప్రాంతాల వేదాంత పండితుల ద్వారా ఆది సంఘాలు ఎక్కువగా ప్రభావితము కాబడ్డాయి. భూమి మీద ఉన్నదంగా భ్రాంతి మూలకమని, ఆత్మసంబంధ ఆదిమూలమని నిర్ణయించాడు. మత వేదాంతులు ఆ తరువాత ప్లాటో యొక్క "నిర్మాణాలు/భావాలు"ను ఆధ్యాత్మిక పరిధిలోకి సమపరిచారు.

**ప్రీసపోజిషస్ (ముందుగా యెంచడము).** ఒక విషయముపై మనకున్న ముందు ఉహను ఇది సూచిస్తున్నది. తరచుగా మనము లేఖనాలు తెలియజేయక మునుపే మనము విషయాల పట్ల అభిప్రాయాలను లేక తీర్పులను రూపొందించుకొంటు ఉంటాము. ఈ ముందుగా యెంచడమనేది కూడా ఒక పక్షపాతధోరణి, ఒక కారణము బట్టి కార్యాన్ని ఊహించడము, ఒక ఊహ లేక ఒక పూర్వార్థము.

**ప్రూఫ్-టెస్టింగ్.** లేఖనాన్ని వాఖ్యానించడానికి దీని తరువాత ఉన్నసందర్భాన్ని సంబంధాన్ని లేక నిడివిగా ఉన్న సాహిత్య భాగము యొక్క సందర్భాన్ని పటించుకొనకుండా, ఒక వాక్యాన్ని సూచించే ప్రక్రియ ఇది. ఇలా చేయుటవలన అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యాన్నిలోని వాక్యాలు తప్పిపోతాయి, బైబిలు అధికారాన్ని కాకుండా వ్యక్తిగత అభిప్రాయాలను ఋజువు చేసికొనే ప్రయత్నమే అవుతుంది.

**రాబినికల్ జూడియానిజమ్ (రబ్బీలయూదాతత్వము).** యూదా ప్రజలు ఈ స్థాయి జీవన శైలిని బబిలోను బహిష్కరణలో ప్రారంభించారు (క్రీ. పూ. 586-538). యాజకుల, దేవాలయ ప్రభావము తొలగించినప్పుడు, ప్రాంతీయ సమాజమందిరాలపై యూదుల జీవితాలు గురి

పెట్టాయి. ఈ యూదా ఆచార, సహవాస, ఆరాధన, బైబిలు అధ్యయనాల ప్రాంతీయ కేంద్రాలు జాతీయ మత జీవితాలపై గురి ఉంచాయి. యేసు కాలములో ఈ "లేఖకుల మతము" ఆ యాజకులకు సమానముగా ఉండేది. క్రీ.శ. 70 సంవత్సరములో యెరూషలేము పడగొట్టబడినప్పుడు, లేఖకుల ఆకృతి పరిసయ్యులచే నియంత్రించబడింది, యూదుల మత జీవిత దశలు ఆధీనపరుచుకొన బడ్డాయి. వంశపారంపర (ఒరల్ ట్రెడిషన్) ఆచారాలు (తల్మాడ్) వివరించినట్లు తోరా యొక్క క్రియాత్మక, న్యాయసంబంధిత వ్యాఖ్యాలచే సూచించబడ్డాయి.

**రెవలేషన్ (ప్రకటన).** దేవుడు తన ప్రకటనను ఖండతముగా, స్పష్టముగా మానవుల కొరకు బైబిలు గ్రంధకర్తలను నడిపించి నమోదు చేయడానికి ఆయన మాట్లాడిన విధానమిది. పూర్తి భావము మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము –మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్థము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**సెమాంటిక్ ఫీల్డ్ (అర్థసంబంధి).** ఒక పదానికి సంబంధించిన మొత్తము అర్థాలను ఇది సూచిస్తున్నది. ఇది ముఖ్యముగా విభిన్న సందర్భాలలో ఒక పదానికి ఉన్న విభిన్న సహజార్థాలు.

**సప్త్యుయజింట్ (బైబిలు యొక్క ప్రాచీన భాషాంతరము).** హీబ్రూ పాతనిబంధనకు చేసిన గ్రీకు తర్జుమాకు ఇవ్వబడిన పేరు ఇది. వంశపారంపర్యము ప్రకారము ఇది ఐగుప్తులో ఉన్న అలెగ్జాండ్రిక లైబ్రరీ కొరకు ఇది డెబ్బది రోజులలో డెబ్బది యూదా పండితులుచే వ్రాయబడింది. చెప్పబడిన కాలము దాదాపు క్రీ.పూ. 250. (నిజానికి ఇది వ్రాసి పూర్తి చేయడానికి ఒక వంద సంత్సరములు పడుతుంది). ఈ తర్జుమా ప్రాముఖ్యమైనది ఎందుకంటే (1) మాసోరెటిక్ హీబ్రూ పాఠ్యాని పోల్చుకొనుటకు ఇది పురాతన పఠ్యాన్ని ఇచింది; (2) క్రీ.పూ. మూడు, రెండు శతాబ్దములోని యూదుల వ్యాఖ్యాన స్థితిని చూపుతుంది; (3) క్రీస్తును నిరాకరించడానికి ముందు ఉండిన యూదుల మెసియానిక్ అవగాహనను ఇస్తున్నది. దీని అబ్రియేషన్ (పొట్టి పదము) "ఎల్ ఎక్స్ ఎక్స్."

**సినాయిటికస్.** ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్దములోని గ్రీకు చేతివ్రాత. ఇది జర్మనీ పరిశోదకుడు టిచెన్ డోర్ఫ్ చే కనుగొనబడింది. సీనాయి పర్వత సాంప్రదాయ స్థలములోని జబెల్ మూసా పైన ఉన్న కాథిరిన్ మోనస్టరీలో ఇది దొరికింది. హీబ్రూ భాష మొదటి అక్షరము అని పిలువబడే "*అలేఫ్*" (א) అనే హోదా దీనికి ఇవ్వబడింది. ఇందులో పాత మరియు క్రొత్తనిబంధల మొత్తము ఉంది. ఇది మనకున్న అతి ప్రాచీన ఎమ్ ఎస్ ఎస్ ప్రతి.

**స్పిరిట్యులైజింగ్.** ఇది ఒక వాక్యభాగ చారిత్రిక మరియు సాహిత్య సందర్భాలను తీసివేసే ఆలోచనతో ఉండే రూపకముతో ఉండే పర్యాయపదము ఇది. వేరొక ప్రాతిపదిక ఆధారముతో వ్యాఖ్యానిస్తుంది.

**సినోనిమస్ (పర్యాయపదము).** ఖండితమైన లేక దాదాపు అలాంటి అర్థామే ఉన్న పదాలను ఇది సూచిస్తున్నది (ఏ రెండు పదాలకు వాస్తవానికి పూర్తి సమాంతర అర్థము ఉండక పోయినప్పటికి). అర్థము పోకుండా మరీ దగ్గర సంబంధము కలిగిన పదాలను ఒక వాక్యములో ఒకదాని స్థానములో మరొక వాడచ్చు. హీబ్రూ పద్య సమాంతరాలలో ఉన్న మూడింటిలో ఏదైనా వాడచ్చు. ఈ విధానములో ఇది పద్యాభాగములో ఒకే అర్థాన్నిచ్చే రెండు వరుసలను సూచిస్తున్నది (చూ. కీర్త. 103:3).

**సిన్టాక్స్ (వాక్య పదక్రమము).** వాక్యము యొక్క నిర్మాణమును సూచించే గ్రీకు పదము ఇది. ఒక పూర్తి ఆలోచనను ఇవ్వడానికి పదములోని భాగాలను సమకూర్చే విధానానికి ఇది సంబంధించి ఉంది.

**సింథెటికల్ (సంధిగా ఉంటున్న).** హీబ్రూ పద్యభాగములో ఉన్న రకాలకు సంబంధించిన మూడు పదాలలో ఇది ఒక పదము. ఈ పదము పద్యభాగ వరుసలలో పమీకరణ భావముతో ఒకదానిపై మరొకదానిని నిర్మించే దాన్ని గురించి ఈ పదము మాట్లాడుచున్నది. ఇది కొన్ని సార్లు "క్లైమేట్" అని పిలువబడుచున్నది (చూ. కీర్త. 19:7-9).

**సిస్టమేటిక్ థియోలజీ.** ఇది వ్యాఖ్యానములో ఒక స్థాయి. బైబిలు సత్యాలను ఒక ఏకీకృత మరియు తర్కాను గుణములో సంబంధ పరచుటకు ఇది ప్రయత్నిస్తుంది. ఇది కేవలము చారిత్రకము కంటే ఎక్కువ తర్కముగా క్రైస్తవ మతసిద్ధాంతాలను వర్గీకరణ చేస్తుంది (దేవుడు, మానవుడు, పాపము, రక్షణ మొll).

**తల్మాడ్.** యూదా పరంపర సాంప్రదాయాల సాంకేతికాలకు ఉన్న పేరు ఇది. దీనిని మోషేకు దేవుడు సీనాయి పర్వతము మీద నోటి మాటల ద్వారా ఇచ్చాడని యూదులు నమ్ముతారు. వాస్తవానికి ఇది సంత్సరాలుగా యూదా బోధకుల ద్వారా వచ్చిన సమూహ వివేకము అన్నట్లు కనిపిస్తున్నది. తల్మాడులో రెండు విభిన్న భాషాంతరాలు ఉన్నాయి: బబులోను వారిది మరియు పూర్తిగాని పాలస్తీనా వారిదైన. చిన్నది.

**టెక్స్యువల్ క్రిటిసిజమ్ (పాఠ్యాంశ విమర్శ).** బైబిలు యొక్క చేతివ్రాత ప్రతులను అధ్యయనము ఇది. పాఠ్యాంశ విమర్శ అవసరము ఎందుకంటే అపలు ప్రతులు లేవు, ఉన్న కాపీలు ఒకదానికొకటి భిన్నముగా ఉన్నాయి. దీని వలన తేడాలను వివరించి, పాత మరియు క్రొత్తనిబంధనల సొంత చేతివ్రాతల అసలు పదాల (ఎంత వీలైతే అంత దగ్గరకు)కు చేరుకొనే ప్రయత్నము చేయడము. దీనిని తరచూ "దిగువ విమర్శ" అంటారు.

**టెక్టస్ రెసెప్టస్.** క్రీ.శ. 1633లో గ్రీకు క్రొ.ని. ఎలిజెవిర్ యొక్క ముద్రణలో ఈ హోదా అభివృద్ధి చెందింది. ముఖ్యముగా ఇది ఒక గ్రీకు పా.ని. రూపకము. ఇధి గ్రీకు చేతివ్రాతలు మరియు ఎరాస్మస్ యొక్క లాటిన్ భాషాంతరాల (1510-1535), స్టీఫెనస్ (1546-1559), ఎల్జివిర్ (1624-1678) నుండి అభివృద్ధి చెందింది. ఎ. టి. రాబర్టుసన్ *యాన్ ఇంట్రొడక్షన్ టు ది టెక్స్యువల్ క్రిటిసిజమ్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్*, పే. 27, లో ఇలా అన్నాడు "బైజాన్టిన్ పాఠ్యము క్రియాశీలకముగా టెక్టస్ రెసెప్టస్". బైజాన్టిన్ పాఠ్యము ఆది గ్రీకు చేతివ్రాతల మూడు కటుంబాలలో తక్కువ విలువ కలిగింది (ప్రాశ్చాత్య, అలెగ్జాండ్రియన్, బైజాన్టిన్). ఇందులో శతాబ్దాలుగా ఎత్తి వ్రాసిన కాపీ పాఠ్యాల లెక్కకు మించిన తప్పులున్నాయి. అయినా, ఎ. టి. రాబర్ట్ సన్ కూడా "టెక్టస్ రెసెప్టస్ మన కొరకు అవసరమైనంత ఖచ్చిత పాఠ్యాన్ని ఉంచింది" (21 పే) అన్నాడు. ఈ గ్రీకు చేతివ్రాత పరంపర (ప్రత్యేకించి 1522 ఎరాస్మస్ మూడవ ముద్రణ) క్రీ.శ. 1611 కింగ్ జేమ్స్ కి ఆధారము చేకూర్చింది.

**తోరా.** "బోధ" కు ఇది హీబ్రూ పదము. మోషే రచనలకు ఇది అధికారిక పేరుగా మారింది (ఆదికాండము నుండి ద్వితీయోపదేశ కాండము వరకు). యూదులకు ఇది హీబ్రూ సిద్ధాంత అత్యున్నత అధికారిక విభాగము.

**టిపోలాజికల్ (జాతి శాస్త్రీయము).** ఇది ఒక ప్రత్యేక రకమైన వ్యాఖ్యానము. సహజముగా ఇది పాతనిబంధన వాక్యభాగాలలో క్రొత్తనిబంధన సత్యాన్ని తార్కిక గుర్తు ద్వారా కనుగొనుటలో చొరవ చేసికొంటుంది. ఈ అధికార పత్రాల అర్థము వివరించే వర్గము అలెగ్జాండ్రియా పద్ధతిలో అతి పెద్ద మూలకము. ఈ రకమైన వ్యాఖ్యానాకికున్న నిందను బట్టి, క్రొత్తనిబంధనలో నమోదు చేయబడిన కొన్ని ప్రత్యేకించబడిన ఉదాహరణలు వాడకాన్ని తగ్గించాలి.

**వాటికానస్.** క్రీ.శ. నాల్గవ శతాబ్ద గ్రీకు చేతివ్రాత ఇది. ఇది వాటికన్ లైబ్రరీలో కనుగొనబడింది. మొదట ఇందులో పాతనిబంధన అంతా, అపోక్రిఫా (అప్రసిద్ధ కాండము పేరు), క్రొత్తనిబంధన ఉన్నాయి. అయినా కొన్ని భాగాలు కనిపించలేదు (ఆదికాండము, కీర్తనలు, హెబ్రీయులు, గురు సంబంధితము, ఫిలేమోను, ప్రకటన). అసలు పదాల స్వంత చేతివ్రాతలను నిర్ణయించడానికి ఇది ఎంతో సహాయపడే చేతివ్రాత. ఇది పెద్ద అక్షరము "బి" హోదా ఇవ్వబడింది.

**వల్గేట్.** బైబిలు జెరోమ్ యొక్క లాటన్ తర్జుమాకు ఇది పేరు. రోమన్ కాథలిక్ సంఘానికి ఇది ప్రధాన లేక "సహజ" తర్జుమా. ఇది క్రీ.శ. 380లలో చేయబడింది.

**విజ్డమ్ లిటరేచర్ (జ్ఞాన సాహిత్యము).** పురాతన తూర్పు ప్రాంతము (మరియు ఆధునిక ప్రపంచము)లో ఈ రకమైన సాహిత్యము సాధారణము. పద్యకావ్యము, సామెతలు లేక వ్యాసాల ద్వారా ఒక క్రొత్త తరానికి నడిపింపు మీద హెచ్చరించడము దీని ప్రాముఖ్యత. ఇది సామూహిక సమాజము కంటే ఎక్కువ ఒక వ్యక్తిగతముగా ఉపయోగపడుతుంది. చారిత్రిక సూచనలకు ఇది ఉపయోగించదు కాదు కాని, ఇది జీవిత అనుభవాలు, గమనించే విషయాలును ఉపయోగిస్తుంది. బైబిలులో యోబు నుండి పరమగీతాలు వరకు యెహోవా యొక్క ప్రత్యక్షత, ఆరాధన ఊహించబడింది, కానీ, ఈ మత ప్రాపంచక దృష్టి అన్ని వేళలా, అందరి మానవ అనుభవాలకు పరిష్కారము కాదు.

సాహిత్య రకముగా ఇది సాధారణ సత్యాలను ఇచ్చింది. అయినా ఈ సాహిత్యము ప్రతి విధమైన పరిస్థితులలో వాడలేము. ఇది సాధారణ వ్యాఖ్యలు, ప్రతి వ్యక్తిగత పరిస్థితులకు దీనిని ఎల్లప్పుడూ అన్వర్తించలేము. ఈ సాధువులు జీవితము యొక్క కఠినమైన ప్రశ్నలు అడగ గలిగారు. తరచూ వారు సాంప్రదాయ మత కోణాలను సవాలు చేశారు (యోబు మరియు ప్రసంగి). జీవితము యొక్క శోకాల గురించి సుళువైన సమాధానాలకు సమన్వయ మరియు ఉద్రిక్త అవి రూపొందించాయి.

**వోరల్డ్ పిక్సర్ అండ్ వోరల్డ్ దృష్టి (ప్రాపంచిక దృశ్యము మరియు ప్రాపంచిక దృష్టి).** ఇవి సహవాస పదాలు. ఈ రెండు సృష్టికి సంబంధించిన శాస్త్రీయ భావాలు. "ప్రాపంచిక దృశ్యము" అనే పదము "ఎలా" అనే దాన్నిసూచిస్తే, "ప్రాపంచిక దృష్టి" అనే పదము "ఎవరు" అనే దానికి సంబంధించింది. ఈ పదాలు ప్రాముఖ్యముగా సృష్టి యొక్క ఎవరు, ఎలా కాదు అనే అంశాలతో వ్యవహరించే ఆ.కా. 1-2వ వ్యాఖ్యానమునకు సరిపోతాయి.

**యెహ్వే.** పాతనిబంధనలో దేవునికి ఉన్న ఒడంబడిక నామము. ఇది నిర్గ. 3:14లో చెప్పబడింది. ఇది హీబ్రూ పదము "ఉన్నవాడు" అనేదానికి కారణార్థక రూపము. ఒకవేళ ఈ పేరును వ్యర్థముగా ఉపయోగిస్తారేమోనని, దీనిని చెప్పడానికి బయపడ్డారు; కాబట్టి దీనికి ప్రత్యామ్నాయముగా అదోనై, "ప్రభువు" అని పిలిచేవారు. ఇంగ్లీషు లోనికి ఈ ఒడంబడిక పేరు ఇలా తర్జుమా చేయబడింది.

# బాబ్ యొక్క సిద్ధాంతపరమైన వాఙ్మూలము

నేను విశ్వాసము లేక మతమునకు సంబంధించి చెప్పిన మాటలను గురించి ప్రత్యేకించి పట్టించుకోను. బైబిలునే దృఢపరచుకోవడానికి నేను ఇష్టపడుతాను. విశ్వాసము యొక్క వాఙ్మూలము వలన, ఎవరైతే నన్ను ఎరుగరో వారు నా సిద్ధాంత దృష్టిని అంచనా వేయడానికి ఒక మార్గమవవుతుంది. ఎన్నో మతపరమైన తప్పులు, మోసాలు ఉన్న ఈ మన రోజులలో, క్రింద సంక్షిప్తమైన నా దైవిక జ్ఞాన శాస్త్రాన్ని ఇచ్చాను.

1. బైబిలు, పాత క్రొత్త నిబంధనలు రెండూ కూడా, దైవావేశితాలు, భ్రమ కాని, ప్రామాణికమైన దేవుని నిత్య వాక్యము. ఇది అమానుషమైన నాయకత్వము క్రింద మనుష్యుల ద్వారా నమోదు చేయబడిన దేవుని స్వ-బయలుపాటు చూడుము. దేవుని స్పష్టమైన సత్యాన్ని, ఆయన ఉద్దేశాలను గురించి మనకున్న ఒకే ఒక ఆధారము ఇది **(ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH's Eternal Redemtive Plan)** చూడుము. విశ్వాసానికి, తన సంఘ అనుభవాలకు కూడా ఆధారము ఇది ఒక్కటే.
2. ఒకే ఒక నిత్యుడు, సృష్టికర్త, విమోచకుడైన దేవుడు ఉన్నాడు **(ప్రత్యేక అంశము: ఏకదేవతారాధన (SPECIAL TOPIC: MONOTHEISM)** చూడుము. ఆయనే దృశ్యమైన వాటికి కాని, అదృశ్యమైన వాటికి కాని సృష్టికర్త. ఆయన యదార్ధవంతుడు, న్యాయవంతుడు అయినప్పటికి ఆయన తనను తాను ప్రేమ, శ్రద్ధలు కలిగిన వానికిగా బయలుపరచుకొన్నాడు. మూడు విభిన్న వ్యక్తులుగా తనను తాను బయలుపరచుకొన్నాడు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు: నిజానికి వీరు వ్వేర్వేరు అయినప్పటికి, భావము ఒక్కటే **(ప్రత్యేక అంశము: త్రియేకత్వము (SPECIAL TOPIC: TRINITY)** చూడుము.
3. దేవుడు తన ప్రపంచాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నాడు. ఆయన తన సృష్టి కొరకు మార్చబడని నిత్యత్వ మరియు మానవ స్వేచ్ఛ కేంద్రీయమైన వ్యక్తిగత ప్రణాళికలను కలిగి ఉన్నాడు. ఏదైనా దేవుని యొక్క తెలివి, అనుమతి లేకుండా జరగదు, అయినా ఆయన దైవదూతల, మానవుల వ్యక్తిగత ఎన్నికలను అంగీకరిస్తున్నాడు. యేసు తండ్రి యొక్క ఎన్నిక మనిషి, ఆయనలో అందరూ సంభావనీయముగా ఎన్నుకొబడుతారు. సంఘటనలను గురించిన దేవుని భవిష్యద్జానము మానవులను ముందే వ్రాసిన లేఖనములను బట్టి నిర్ణయింపబడరు. మనమందరమూ మన ఆలోచనలకు, కార్యాలకు బాధ్యత వహించాలి **(ప్రత్యేక అంశము: ముందుగా ఎన్నుకొనుట (కాల్వినిజమ్) వర్సెస్ మానవ స్వేచ్ఛాప్రవృత్తి (SPECIAL TOPIC: Predestination (Calvisnism) Vs. Human Free Will (Arminianism)** చూడుము.
4. మానవాళి దేవుని స్వరూపములో, పాపరహితముగా సృష్టింపబడినప్పటికి, దేవుని మీద తిరుగబడటానికి ఇష్టపడ్డారు. మానవాతీత ఏజెంటు ద్వారా శోధింపబడినప్పటికి **(ప్రత్యేక అంశము: దుష్టుని స్వకీయము (SPECIAL TOPIC: PERSONAL EVIL)** చూడుము, ఆదాము, హవ్వ వారి ఇచ్ఛపూర్వక స్వార్థపరత్వానికి బాధ్యత వహించవలసి వచ్చింది. వారు చేసిన తిరుగబాటు, మానవులకు, సృష్టికి ప్రభావితమైంది. ఆదాములో మన సహవాస పరిస్థితి, మన వ్యక్తిగత స్వసంకల్ప తిరుగుబాటు, రెంటిని బట్టి దేవుని యొక్క కనికరము, కృప మనకందరికి అవసరమై ఉంది.
5. పతనమైన మానవాళికి దేవుడు క్షమాపణ, పునరుద్ధరణ అనే విధానాలను అనుగ్రహించాడు. యేసు క్రీస్తు, దేవుని ఏకైక కుమారుడు, మానవుడైనాడు, పాపము లేని జీవితము జీవించాడు, ఆయన ప్రత్యమ్నాయ మరణము ద్వారా, మానవాళి పాపాలకు ప్రాయశ్చిత్తము చెల్లించాడు. పునరుద్ధరణకు, దేవునితో సహవాసానికి ఆయన ఒక్కడే మార్గము. ఆయన పూర్తిగావించిన పనిలో విశ్వాసము కలిగి ఉండటము తప్ప వేరొక రక్షణ విధానము లేదు.
6. మనలో ప్రతిఒక్కరు యేసులో దేవుడనుగ్రహించిన క్షమాఫణ, పునరుద్ధారణలను అందుకోవాలి. యేసు ద్వారా దేవుడిచ్చిన వాగ్దానాలను ఇచ్ఛపూర్వకంగా నమ్మడము, మనఃపూర్తిగా తెలిసిన పాపాలనుండి తిరగడము అనే విధానముల వలన వీటిని మనము పూర్తిగావించగలము **(ప్రత్యేక అంశము: "అంగీకరించుట," విశ్వసించుట," ఒప్పుకొనుట/చెప్పుట," మరియు**

**"పిలువబడుట" అనగా నేమి? (SPECIAL TOPIC: What Does It Mean to "Receive," Believe," "Confess/Profess," and "Call Upon"?**) చూడుము.

7. క్రీస్తులో మనకున్న నమ్మకము, పాపము నుండి పశ్చాత్తాపముల **(ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము** చూడుము **[క్రొ.ని.] (SPECIAL TOPIC: REPENTANCE**) ఆధారముగా మనమందరము పూర్తిగా క్షమించబడి, పునరుద్ధరించబడుతాము**(ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని "విశ్వాసము". (SPECIAL TOPIC: "Believe" in the NT**) చూడుము. అయినా, మారుతున్న, మారిన జీవితాలలో ఈ క్రొత్త సంబంధ ఋజువులు కనిపిస్తాయి. మానవాళి పట్ల దేవునికి ఉన్న గురి ఒకనాటికి పరలోకము కాదు కాని ఇప్పటికి క్రీస్తు సారూప్యము. ఎవరైతే విమోచించబడ్డారో, అప్పుడప్పుడు పాపము చేసినప్పటికి, వారి జీవితమంతా విశ్వాసము, పశ్చాత్తాపములో కొనసాగాలి.
8. పరిశుద్ధాత్మ ''మరొక యేసు.'' **(ప్రత్యేక అంశము: యేసు మరియు ఆత్మ (SPECIAL TOPIC: Jesus and Sprit**) చూడుము తప్పిపోయిన వారిని క్రీస్తులోనికి నడిపించుటకు, రక్షింపబడిన వారిని క్రీస్తు సారూప్యతలోనికి పెంపొందించడానికి ఆయన ప్రత్యక్ష్యమయ్యాడు. రక్షణలో ఆత్మ బహుమానాలు ఇవ్వబడుతాయి. వారు తన శరీరములో విభాగింపబడిన యేసు యొక్క జీవము మరియు పరిచర్య, సంఘము. బహుమానాలు ప్రాముఖ్యముగా యేసు యొక్క ప్రవర్తనలు, ప్రోత్సాహకాలు. ఇవి ఆత్మ యొక్క ఫలాల ద్వారా ప్రోత్సహింపబడవలసి ఉంది. బైబిలు కాలములో ఆయన పని చేసినట్లే, ఈ రోజుల్లో మన జీవితాలలో కూడా పరిశుద్ధాత్మ పనిచేస్తున్నాడు.
9. పునరుత్థానుడైన యేసు క్రీస్తును, తండ్రి అన్నిటి మీద న్యాయాధిపతిగా చేశాడు. మానవాళి కంతటికి తీర్పు తీర్చడానికి ఆయన తిరిగి భూమి మీదకి వస్తాడు. ఆయన తిరిగి వచ్చినప్పడు ఎవరైతే యేసును నమ్మి ఉంటారో, ఎవరిపేర్లైతే గొర్రెపిల్ల యొక్క గ్రంధములో వ్రాయబడి ఉంటాయో వారు నిత్య మహిమాన్విత శరీరాలను పొందుతారు. వారు ఆయనతో నిత్యము ఉంటారు. అయినా, ఎవరైతే దేవుని యొక్క సత్యానికి స్పంధించకుండా త్రోసిపుచ్చి ఉంటారో వారు త్రియేక దేవుని సహవాస సంతోషాల నుండి నిత్యము వేరుపరచబడుతారు. దెయ్యము, దాని దూతలతో పాటు వారును నాశనము చేయబడుతారు.

మొత్తము లేక పరిపూర్ణము ఇదే ఖచ్చితము అని కాదు కాని ఇది నా హృదయములోని మత సిద్ధాంత వాసనను మీకు ఇస్తుందని నా నిరీక్షణ. నాకు ఈ వాఖ్యాలము నచ్చింది:

''అవసరతలో – ఐక్యత, పరిచర్యలో – స్వాతంత్ర్యము, అన్నిటిలో – ప్రేమ''

# ప్రకటన గ్రంధము

*ఈ గుప్తదాయకమైన ప్రకటన గ్రంధము*

*ఇది నన్ను కొంత భయభ్రాంతులకు గురిచేసింది.*

*అయితే, అటుపిమ్మట మళ్ళీ ఇది నా ఆతృతను పైకిలేపి*

*నా ఊహాభావలను ప్రేరేపించింది.*

*అయితే అక్కడున్న సందేశాన్ని ననెలా చూడాలో*

*నేను జాగ్రత్తగా నేర్చుకొన్నాను,*

*నేను పిడివాదిని కాకుండా మరియు*

*జాగ్రత్తతో విశ్లేషించాలనుకొన్నాను.*

*ఇది భాష చిహ్న సంబంధితమని నాకు తెలుసు*

*కాబట్టి నా విశ్లేషణలో*

*ఆటవికంగా మరియు విచ్చలివిడిగా కాకుండా*

*మరియు అర్థసందిగ్ధతను విడనాడాలనుకొన్నాను.*

*సాహిత్య ప్రక్రియ ముఖ్యమైనది*

*కేవలము నా సమాధానాలు మాత్రమే*

*తగినవని కావని నేను గుర్తుంచుకోవాలి.*

*క్రీస్తు తిరుగు రాకడ కొరకు చూడు,*

ఆయన సత్యము, జీవము, మార్గము

అని ఇతరులకు చూపు

అని నాతో ఆయన చెప్పాలను కొన్నవి

నేను వినగలనని ఆశిస్తున్నాను

అప్పుడే భూమిమీద అనుదినము నేను పోరాడుచున్న

నా పాత్రను గుర్తుచేసికోగలను

దేవుడు గెలుస్తాడు,

ఆయన సర్వాధికారిగా పరిపాలిస్తాడు

ఆయన ఆధీనపరచుకొంటాడు

పాట్ బెర్జిరాన్ 7/21/1999

# రెండవ రాకడ యొక్క దృష్టికోణాలు

## పరిచయం

A. ఈ అంశము తీవ్రమైన వాగ్వివాదాలకు కారణమైంది

B. ఎలా అనేది తెలియద, ఎప్పుడు అనేది తెలియదు, అయితే సంఘటన ఖచ్చితం

C. నీవు నమ్మేది నీకు ఎక్కడ నుండి వస్తుంది?

D. రెండవ రాకడ యొక్క ఉద్దేశ్యము ఏమిటి?

E. బైబిలు ఒక క్రమమైన అంత్యకాలాన్ని బోధిస్తున్నదా?

F. రెండవ రాకడయందు మనము ఎందుకింత ఆసక్తి గలిగి ఉన్నాము?

G. యేసు యొక్క భౌతిక తరిగి రాకడను గురించిన సిద్ధాంతాలన్ని యధార్థమైన దృష్టికోణాలేనా?

## ఆది సంఘాల వెయ్యేళ్ళపాలన (చారిత్రాత్మక పూర్వవెయ్యేళ్ళపాలన)

| | | | | |
|---|---|---|---|---|
| | | మానవావతారము | ఆరోహణము | న్యాయతీర్పు |
| సృష్టి | 6000 సంవత్సరాలు ↓ | ✝ ↑ ↓ | 1000 సంవత్సరాలు | h |
| | 6 దినముల సృష్టి కార్యము | కల్వరి | 2వ. రాకడ | 7వ. దినము యొక్క సృష్టి |

**పూర్వోహాలు**

1. భూమి చరిత్ర 7 దినముల సృష్టికి సాదృశ్యము చేయబడింది (బర్నబా, ఇరేయయికస్, మెథొడియస్ ఉత్తరాలు)
2. ఒక దినము వెయ్యసంవత్సరాలను తెలియజేస్తున్నది (2 పేతురు. 3:8; కీర్త. 90:4)

**వాగ్వివాదాలు**

1. పాపియాస్ ఇరేనికస్, జస్టిన్ మార్టైర్, టర్టూలియన్ హిపోలిటస్, మెథోడియస్
2. జార్జి లాడ్ (చారిత్రాత్మక పూర్వ వెయ్యేండ్లపాలన)

**బలాలు**

1. పెరౌసియాకు ముందు కొన్ని సంఘటనలు జరగవలసి ఉన్నవి
   a. అన్ని జాతులకు సువార్త (మత్తయి 24:14)
   b. ఇశ్రాయేలీయుల మార్పు (రోమా 11:25సగం)
   c. గొప్ప అపోస్తలత్వము (మత్తయి 24:10; 2 థెస్స. 2:3)
   d. గొప్ప హింస (మత్తయి 24:21)
   e. మానవపాపములు బయలుపాటు – క్రీస్తువిరోధి (2 థెస్స. 2:3)
   దృశ్యమైన, విశ్వవ్యాప్తక పరమానందం మరియు రాకడ

## వెయ్యేండ్లపాలన లేదనేవాదం (నిశ్చయము లేక వెయ్యేండపాలన ప్రారంభం)

| | | | | |
|---|---|---|---|---|
| | | మానవావతారము | ఆరోహణము | న్యాయతీర్పు |
| సృష్టి | ↓ | ✝ ↑ | ↓ h | |
| | | | కల్వరి | 2వ. రాకడ |

**పూర్వోహాలు**

1. సంఘము ఆత్మసంబంధ

**వాగ్వివాదాలు**

1. కొంతమంది ఆదిసంఘ ఫాదర్లు

**బలాలు**

1. కల్వరిలోని గెలుపు, వెయ్యేండ్లపాలన

ఇశ్రాయేలీయులు (గలతీ. 3:9,29; 6:16; రోమా 2:5,9, 28-29; ప్రక. 1:6; 1 పేతురు 3:6)

2. ఒక ఒడంబడిక (పాత మరియు కొత్త, రోమా 4 – విశ్వాసము ద్వారా విమోచనకు పౌలు ఉదాహరణ అబ్రహాము
3. క్రీస్తు రాజ్యము ఐహికమైంది కాదు (యోహాను 18:36)
4. ఒక రెండవరాకడ, ఒక పునరుత్థానము, ఒక తీర్పు, నిత్యరాజ్యము

2. అగస్టైన్
3. జ్వింగ్లీ
4. కాల్విన్ (ప్రెస్బిటేరియనిజం)
5. రే సమ్మర్స్ (బాప్టిస్ట్)
6. జే ఆడమ్స్ (సంస్కరణ)
7. అనేక క్రీస్తు సంఘాలు

కాదు

2. సాతాను ఇప్పుడు బంధింపబడి ఉన్నాడు
3. దేవుని విమోచన ప్రణాళిక యొక్క ఐక్యత

**<u>వెయ్యేండ్లపాలన తరువాత</u> (ఇప్పుడు వెయ్యేండ్లపాలన)**

మానవావతారము ఆరోహణము న్యాయతీర్పు

సృష్టి ↓ ✝ ↑ ↓ *h*

కల్వరి 2వ. రాకడ

(వెయ్యేండ్లపాలన [1000 సంవత్సరములు])

**పూర్వోహాలు**

1. దేవుని రాజ్యములో మానవుని కార్యాలు తీసికొనిరాబడుతాయి (2 పేతురు 3:12; మత్తయి 6:10)
2. పరిస్థితులు క్రమంగా మరింత మెరుగుపడుతున్నాయి

**వాగ్విదాలు**

1. జోనథాన్ ఎడ్వర్డ్స్
2. ఎ. హెచ్. స్ట్రాంగ్
3. డబ్ల్యూ. టి. కార్నర్
4. అనేక 19వ. శతాబ్ద పండితులు

**బలాలు**

1. రెండవరాకడలను తీవ్రముగా పరిగణించుట
2. దేవుని ప్రణాళికలో మానవునికి భాగముంది
3. సమకాలీన సంస్కృతిని గురించి ఆశాపూర్ణత

**<u>వెయ్యేండ్లపాలన ముందు నిర్వహణ</u>** రహస్య/పారవశ్యము

దానియేలు యొక్క 69వ. వారము | ఆరోహణము (2 కొరింథీ. 5-10) | విశ్వాసులు తీర్పు[2] (మత్తయి 25) | అన్యుల తీర్పు[3] (ప్రక. 20:7-10) | సాతాను కొంతకాలము

↓

అనేక ఒడంబడికలు (ఆదాము నుండి మోషే వరకు) ↓ ✝ ↑ (సంఘ యుగము) ↑ *h*[2] ↓ *h*[3] వెయ్యేండ్ల పాలన ↓ *h*

మానవవావతారము కల్వరి రహస్యము 70వ. వారం దృశ్యము

దానియేలు యొక్క రాకడ[1] పోకడ అంత్యతీర్పు

(ప్రక. 20:11-15)

[1] ఈ రహస్య రాకడకు మూడు దృష్టి కోణాలు ఉన్నాయి

1) ముందు-హింసకుడు

2) మధ్య-హింసకులు

3) తరువాతి-హింసకుడు

[2]విశ్వాసులు న్యాయతీర్పు (1 కొరింథీ. 5:10)

[3]అన్యుల తీర్పు (మత్తయి 25)

**పూర్వోహలు**

1. బైబిలు ఏడు వివిధ నిర్వహణలుగా విభజింపబడింది
2. ఇశ్రాయేలీయులకు పా.ని. ప్రతి ప్రవచనము అక్షరాక్షర నెరవేర్పు
3. సంఘము మరియు ఇశ్రాయేలీయుల పూర్తిగా వేర్వేరు. యూదులు యేసును మెస్సయగా తృణీకరించినప్పుడు సంఘము దేవుని యొక్క బి ప్రణాళిక
4. శ్రమలకు ముందు సంఘము రహస్య పారవశ్యము పొందుతుంది. 5వ. అధ్యాయం తరువాత ప్రకటన యూదాతత్వము.
5. పా.ని. వెలుగులో క్రొ.ని. వ్యాఖ్యానించబడింది

**వాగ్వివాదకులు**

1. జాన్ దర్బే (ప్లిమౌత్ బ్రదరన్)
2. క్లియరన్స్ లర్కిన్
3. డి. ఎల్. మూడీ
4. సి. ఎల్. స్కోఫీల్డ్ (రెవెరన్స్ బైబిలు)
5. డల్లాస్ సెమినరీ (పెంతుకోస్తు, రైరీ, వాల్వూడ్
6. డబ్ల్యూ. ఎ. క్రిస్వెల్ (సధరన్ బాప్టిస్ట్)
7. హాల్ లిండ్సే
8. టిమ్ లాహేయి
9. బైబిలు సంఘాలు (డల్లాస్ సెమినరీ)

**బలాలు**

1. బైబిలు ప్రవచనాన్ని తీవ్రంగా తీసికొనడం (ప్రత్యేకించి దానియేలు)
2. ఏ సమయంలోనైనా రాకడ (మత్తయి 24:40-42)

**<u>బాబ్ యొక్క ప్రాయోగిక అభిప్రాయం</u>** (చారిత్రాత్మక పూర్వవెయ్యేండ్ల పాలన/శ్రమల కాలము తరువాత/వెయ్యేండ్ల పాలన రాహిత్యము)

రెండవ

ఆరోహణము రాకడ తీర్పు (2 కొరింథీ. 5:10; మత్తయి 25; ప్రక. 20)

సృష్టి ✝ ↑ ↓ *h* సాధారణ పునరుత్థానము

ఏదోనువనము కల్వరి పరలోకము

ఒక

ఒక క్రొత్త

ఏదేను

వనము వలె

(ఆ.కా. 1-2) ← చివరి దినములు → (యెషయా 11:6-9; ప్రక. 21-22)

పతనము ↑ పారవశ్యము (1 థెస్స. 4:17)

(మానవావతారము)

**పూర్వోహలు**

1. ఒక ప్రణాళిక (ఆ.కా. 3:15)
2. దేవుని ప్రజల యొక్క ఐక్యత (రోమా. 2:28-29; 4; గలతీ. 3:29; 6:16
3. దానియేలు, యెహెజ్కేలు, ప్రకటన యొక్క అపోస్తలత్వ తత్వము (సాహిత్య ప్రక్రియ)
4. పా.ని. ఒక రాకడను చూసింది (రెండు యుగాలు), ఒక దృశ్యమైన రాకడ
5. ఒక దృశ్యమైన రాకడ (మత్తయి 24:27)

**మాండలికపరమైన ఉద్రిక్తత**

1. పాతనిబంధన ఒడంబడిక ప్రవచన నమూనాలు మరియు క్రొత్తనిబంధన అపోస్తులిక నమూనాలు మధ్య
2. బైబిలు యొక్క ఏకదేవారాధన (అందరికీ ఒకే దేవుడు) మరియు ఇశ్రాయేలీయును ఎన్నుకొనుటకు మధ్య
3. బైబిలుపరమైన ఒడంబడికలు మరియు వాగ్దానాలు షరతుల అంశాలు (ఒకవేళ. . .అప్పుడు) మరియు పతనమైన మానవుని విమోచన కొరకు దేవుని యొక్క

షరతులేని విశ్వాసనీయతకు మధ్య

4. తూర్పుసమీప ప్రాంత సాహిత్య ప్రక్రియ మరియు ఆధునిక ప్రాశ్చాత్య సాహిత్య నమూనాలకు మధ్య
5. ఇప్పుడున్న దేవుని రాజ్యము మరియు ఇంకా రాలేదు అనేదాని మధ్య
6. త్వరలో క్రీస్తు రాకడ అనే నమ్మకము మరియు కొన్ని సంఘటనలు ముందుగా చోటు చేసికొనాలి అనేవాటి మధ్య

ఒక పారవశ్యము (1 థెస్స. 4:13-18)

ఒక పునరుత్థానము

ఒక తీర్పు (మత్తయి 25; ప్రక. 20)

నిత్యరాజ్యము

**ముగింపు**

1. జాన్ కాల్విన్ ప్రకటన గ్రంథమును గురించి "దీని అర్ధమేమిటో దేవునికే తెలుసు" అని అన్నాడు.
2. రెండవ రాకడ మీద నిరూపించబడ్డ లేక ప్రధాన అభిప్రాయాలు లేవు
3. ప్రతి విశ్వాసుల తరము వారి వారి సొంత చారిత్రిక మరియు సంస్కృతులకు బైబిలును అన్వర్తించుకోవాలి
4. క్రొ.ని. ఒక క్రమబద్ధమైన అంత్యాకాల వృత్తాంతము లేదు, అయితే మనము "సిద్ధాంగా" మరియు "చురుకుగా" ఉండాలనే సత్యము బయలుపరచబడింది.
5. కేవలము ఈ అంశము మీద పూర్వాచార పరాయణుల మాత్రమే పోట్లాడుతారు
6. ఇది ప్రతి తరములోని విశ్వాసల వారి వారి జీవితకాలంలో రెండవ రాకడ వస్తుందనే నిరీక్షణ, ప్రోత్సాహము మరియు ప్రేరణ (మత్తయి 13:33-37).

**బాబ్ అట్లే యొక్క ప్రచురుణాధికారం © 2000**

**మార్షెల్, టి. ఎక్స్. బైబిల్ లెస్సన్స్ ఇంటర్నేషనల్**

**అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.**